Samaj Foundation Chenn

వేటూరి ప్రభాకరశాస్త్రి * వేటూరివారి పీఠికలు

omain. Gurukul Kangri Co

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ ప్రభాకర సంపూర్ణ గ్రంథావళి

వేటూరి వారి పీఠికలు

811

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేటూరివారి పీఠికలు

Forwarded free of cost, and with the compliments of the Department of Education Government of India, New Delhi

DONATION

8115

గ్రంథకర్త:

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

★

శ్రీ ప్రభాకర సంపూర్ణ గ్రంథావళి

సంపాదకులు

డా॥ వేటూరి ఆనందమూర్తి

మణిమంజరి ప్రచురణలు

వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్

హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Sri Prabhakara Sampurna Grandhavali–3
Manimanjari Prachuranalu
VETURIVARI PEETHIKALU
By the late Sri Veturi Prabhakara Sastri

First Edition 1985
Copies 1000

Title Design : Seela Veerraju

All Rights Reserved
Veturi Prabhakara Sastri Memorial Trust
2-2-18/15/D/1, Bagh Amberpet
Hyderabad - 500013

Price Rs. 60/-
(For members Rs. 30/-)

Published by :
Manimanjari Prachuranalu
Veturi Prabhakara Sastri Memorial Trust, Hyderabad

Printed at :
Lakshmi Venkateswara Power Press
Himayatnagar, Hyderabad - 29

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ ప్రభాకర సంపూర్ణ గ్రంథావళి-3

Forwarded free of cost, and with the compliments of the Department of Education Government of India New Delhi

వేటూరివారి పీఠికలు

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय
DONATION

గ్రంథకర్త
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

○

గ్రంథ ప్రశంస
శ్రీ తిరుమల రామచంద్ర
డా॥ అడపా రామకృష్ణరావు

○

మణిమంజరి ప్రచురణలు
వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్
హైదరాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్ వారి

మణిమంజరి ప్రచురణలు

(శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి గ్రంథములు)

1 ప్రబంధ రత్నావళి 15/- సభ్యులకు 8/-
Prabandharatnavali 15/- Proc, Dr. Public Libraries 11550/Te/300/1727.

2. నీతినిధి 18/- 9/-
Neeti Nidhi - 18/– Proc. Dr. Public Libraries R-C-No. 5-E1/84 dt. 4-4-84

3. తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర
9707/తె 900/581 10/- 5/-

4. కామధేనువు కథ
8038/తె 900/6005 10/- 5/-

ఇప్పుడే వెలువడినవి :-

5 కుమార సంభవము 25/- 12/-
వ్యాఖ్య-విమర్శ; పాఠపరామర్శ

6. శృంగార శ్రీనాథము (పునర్ముద్రణము) 50/- 25/-

7. వేటూరివారి పీఠికలు-I 60/- 30/-

[ట్రస్టు సభ్యులకు సగము ధరకే ఎప్పటికప్పుడు అచ్చయిన గ్రంథము లందజేయబడును.]

"మణిమంజరి" విశేష సంచికలు (ఒక్కొక్కటి) 15/- మొత్తము (1 నుండి 10 వరకు) పది సంచికలు.

Manimanjari - 15/– Proc. Dr. Public Libraries.
R-c-No. 2-E 1/82 dt. 21-7-82.
Proc. Dr. School Education, Hyderabad.
R-C-No. 1672/64/82 dt. 28-7-82.
Recommended for Schools & Colleges.

వివరాలకు, ప్రతులకు :

మేనేజింగ్ ట్రస్టీ; వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్
2-2-18/15/D/1, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్-500 013

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖవారొసగిన ఆర్థిక సహాయముతో ఈ గ్రంథము ముద్రింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost,
and with compliments of
the Department of Education
Government of India, New Delhi

మనవి

శ్రీ ప్రభాకర సంపూర్ణ గ్రంథావళిలో మూడవ కుసుమముగా ఇప్పుడు వెలువడుతున్న గ్రంథము 'వేటూరివారి పీఠికలు'. ఇంతకు మునుపు నీతినిధి, శృంగార శ్రీనాథము వెలువడినవి. అంతకును మునుపు ప్రబంధ రత్నావళి వెలువడినది. ప్రస్తుతము 'వ్యాసమంజరి' 'చాటుపద్య మణిమంజరి' అచ్చులో నున్నవి. ఇవికాక తక్కినవానిని కూడ అచ్చుకూర్పునకు దెచ్చి మరి రెండేండ్లలో రానున్న శ్రీ ప్రభాకర శతజయంతి (1988)నాటికి శ్రీప్రభాకర సంపూర్ణ గ్రంథావళిని వెలువరింప జేయవలెనని మా సంకల్పము. ఆంధ్ర పాఠకలోక మందించు సహాయ సహకారములతో మా యీ ఉద్యమము నిర్విఘ్నముగా నెరవేరగలదని ఆశించుచున్నాము.

ఇవేకాక మణిమంజరి ప్రచురణలుగా ప్రభాకరుల మరికొన్ని రచనలను కూడ ఇటీవల ముద్రించితిమి. అవి తంజావూరు ఆంధ్రరాజుల చరిత్ర, కామధేనువు కథ, కుమార సంభవము (వ్యాఖ్య-విమర్శ-పాఠపరామర్శ); అనునవి. నీతి ద్విషష్టిక (సంస్కృతము); భగవదజ్జుకము (సంస్కృతము); అచ్చులో నున్నవి. ఇట్లు మణిమంజరి ప్రచురణలుగా శ్రీ ప్రభాకర సంపూర్ణ గ్రంథావళిని వెలువరింపజేయుటలో శ్రీ ప్రభాకర పరిశోధక మండలి నిర్విరామ కృషి సల్పుచున్నది. లోకము దృష్టిని ఈ కృషివైపు ఆకర్షించుటకై వేటూరి ప్రభాకర శాస్త్రి మెమోరియల్ ట్రస్ట్‌వారు 'మణి మంజరి' అను వాఙ్మయ-యోగ-పరిశోధన షాణ్మాసిక సంచికను గత ఐదేండ్లుగా నిర్వహించుచున్నారు. నేటికి అవి పది సంచికలు వెలువడి ప్రజాదరమును బడసినవి. శ్రీ ప్రభాకర శతజయంతి లోగా (1986-87) లో అవి మరి నాలుగు సంచికలు రానున్నవి.

వందరూపాయలు చందా కట్టి ట్రస్టులో మిత్రవర్గ సభ్యులుగా చేరి మాకు చేదోడు వాదోడుగా నున్న సహృదయ మిత్రులందరికి ఆవిలువగల 'మణిమంజరి' సంచిక (1984-87) లను ఉచితముగా అందజేయుటేకాక మణిమంజరి గ్రంథ ప్రచురణలనన్నిటిని కోరిన వారికి సగముధరకే లభ్యమగునంతవఱకు అందించే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యత్నము చేయుచున్నాము. మా ప్రచురణలన్నియు వేయి ప్రతులకు లోపే అచ్చగుచున్నవి. అవి చెల్లిపోయిన పిదప వానిని పునర్ముద్రించు అవకాశము ప్రస్తుత ముండదు. కనుక సాహిత్యాభిమానులు ఆశాభంగము నొందకుండుటకై వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టులో మిత్రవర్గ సభ్యులుగా చేరి ఈ అవకాశమును గ్రహించి తమకు వలసిన గ్రంథములకు ఆర్డరు పంపవలసినదిగా వేడుచున్నాము.

ప్రస్తుత గ్రంథమున శ్రీ ప్రభాకరుల గ్రంథ పీఠికలు, ఉపోద్ఘాతములు, తొలి పలుకులు మొదలగువాని నన్నిటిని సేకరించి రచనా కాలక్రమము నను సరించి ముద్రించితిమి. ఈ సంపుటమున 1910 మొదలుకొని 1928 వఱకు రచితములైన శాస్త్రిగారి పీఠికలు ముద్రింపబడినవి. 1928 నుండి 1950 వఱకు వెలువడిన గ్రంథపీఠికలతో అచిరకాలముననే మఱియొక సంపుటము రానున్నది సౌకర్యమును ముద్రణ వ్యయమును దృష్టిలో నుంచుకొని వీనినిట్లు కూర్చితిమి

ప్రభాకరుల పీఠికలతో వెలువడిన గ్రంథము లెన్నో ఈనాడు లభించుట లేదు వానిని యథాతథముగా ఆయా గ్రంథములతో పునర్ముద్రించుట వ్యయ సాధ్యము కావున పీఠికలనేని ఒకచో కూర్చి ప్రకటించిన బాగని తలచి పండిత పరిశోధక పాఠకుల ఉపయోగార్థము వీనినిట్లు సంధానించితిమి. ముద్రణలో మేము మార్పులు గావింపలేదు. ఆయా గ్రంథపీఠికలందు వారొసగిన సూచనలున్న తావుల వానిని విడిగా గుర్తించితిమి గ్రంథోదాహరణముల నుద్ధరించిన తావు లందు పాఠకుల సౌకర్యమునకై వాని పూర్తి పాఠముల నిందు గ్రహించితిమి. ప్రధానములైన పెద్ద పీఠికలను. రచనా కాలక్రమమున గ్రంథమునందు ముందు చేర్చి తొలి పలుకులలో తక్కువ పుటలున్న వానిని సంస్కృత భాషలో నాగరా క్షరములలో నున్న వానిని సౌకర్యము నపేక్షించి పరిశిష్టమున గూర్చితిమి. ఈ పీఠికలను ఇట్లు కూర్చి రచనాకాలక్రమమున ముద్రించుటవలన ప్రభాకరుల రచనలలోని మౌలిక కృషిని, బహుముఖ పాండిత్యవైభవమును, పరిశోధనపాట వమును, శైలీరామణీయకమును, భావరచనాపరిణామమును పాఠకులు గ్రహించుట కనువుపడుచున్నది. ఇందు శ్రీ ప్రభాకర పరిశోధకమండలివారి ప్రచురణల నుండియేకాక వావిళ్ల, ఆంధ్రగ్రంథమాల, సరస్వతీ గ్రంథమాల మొదలగు సుప్ర సిద్ధ ప్రచురణ సంస్థలవారు ముద్రించిన గ్రంథములకును మున్ను ప్రభాకరులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలయించిన పీఠికాదులను స్వీకరించితిమి. ఈ సందర్భమున ఆయా సంస్థలవారి సౌజన్యమును, సాహిత్య సేవను కృతజ్ఞతతో స్మరించి సంభావించుచున్నాము.

నీతిద్విషష్టికకు శ్రీ ప్రభాకరులు సంస్కృతమున వ్రాసిన ఉపోద్ఘాతమును డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు తెనుగుచేసి సురభారతి పక్షమున ప్రకటించిన 'ఆర్యా' గ్రంథమున ప్రకటించియుండిరి. మేము వారి సౌజన్యముతో ఆ అనువాదమును శాస్త్రిగారి సంస్కృత రచనతో పాటు ఇందు గ్రహించితిమి. వారికి మా కృతజ్ఞతలు.

మేము కోరిన వెంటనే అంగీకరించి ఈ సంపుటమును గూర్చిన ప్రశంసా పూర్వకమగు పరిచయ వ్యాసములనందించిన సుప్రసిద్ధ సాహిత్యాచార్యులు శ్రీ తిరుమల రామచంద్రగారికిని, డా॥ అడపా రామకృష్ణరావుగారికిని కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాము. రచయితల గ్రంథముద్రణ వ్యయమును భరించుటలో తోడుపడు పథకము క్రింద ఆవశ్యకమెరిగి కొంత ఆర్థిక సహాయమందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలశాఖవారి సౌజన్యమును కీర్తించుచున్నాము. గ్రంథమును అచిరకాలములోనే అందముగా ముద్రించిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర పవర్ ప్రెస్సు వారికిని, నాగరాక్షరములలో గల పరిశిష్ట గ్రంథభాగమును బాధ్యత వహించి ముద్రించి వేళ కందించిన ఆర్కె ప్రింటర్స్ అధినేత శ్రీ కంభంపాటి సీతారామాంజనేయులు గారికిని మా ధన్యవాదములు అందజేయుచున్నాము.

హైదరాబాదు
11-11-85

—ప్రకాశకులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పీఠికార్చన

నాయమాత్మా ప్రవచనేన లభ్యో
న మేధయా న బహునా శ్రుతేన
య మే వైష వృణుతే తేన లభ్యః
తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్.

భగవంతుని పొందడం పాండిత్య ప్రవచనాలతోను, మేధతోను సాధ్యంకాదు. భగవంతుడు ఎవరిని వరిస్తాడో, వారికే లభిస్తాడు; తన స్వరూపాన్ని వివరిస్తాడు- అని ఉపనిషదుక్తి. ఇట్టి భగవదనుగృహీతునికి తక్కినసామాన్య విషయాలు హస్తిపదన్యాయంగా కరతలామలక మౌతాయనడానికి నేను దర్శించిన పలువురు మహనీయుల జీవితాలే తార్కాణ. భగవదనుగ్రహమనే ఆ దివ్యశక్తి ఎక్స్‌రే కిరణాలకన్నా మర్మభేదిని. అది వారికి చర్మచక్షురగ్రాహ్యమైనదానిని, మేధాతీత మైన దానిని తృటిలో భాసింపజేస్తుంది; ఇతరులతో వారికి యోజనాల అంతరం కలిగిస్తుంది. అలాటి శక్తి నిండారిన మహనీయులు గురువర్యులు ప్రభాకరులు.

యోగంలోగాని, యోగేతరవిషయాలలోగాని ప్రభాకరులు సమస్యలను పరిష్కరించడం అపూర్వంగా ఉండేది. ఏదైనా సమస్య వచ్చినపుడు, ఎవరైనా ప్రశ్నించినప్పుడు ఒక్కక్షణం కళ్లు మూసుకొనేవారు. మరుక్షణం వారి ముఖం వేయి బల్బుల కాంతితో వెలిగేది. వెంటనే కళ్లు విప్పేవారు. శాంతి వాత్సల్యాలు కుమ్మరించే ఆ కళ్లనుంచి పృచ్ఛకుడు సమాధానం పొందినట్లే అనుభూతి పొందే వాడు; పరిష్కార మార్గం తనలోనే తోచినట్లు భావించేవాడు. పృచ్ఛకుని ఈ అభిముఖ్యం విచిత్రంగా తోచేది. వారి మనననిదిధ్యాసనలూ కొనసాగేవి ఇలాటి సన్నివేశాలలో వెలువడినట్టివే ప్రభాకరుల వివిధ సారస్వత రత్నసముచ్చయాలు. ఆ సముచ్చయాలలో ఒక భాగమే పీఠికలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పీఠికలను విశ్వనాథ సత్యనారాయణగారు

"వేటూరివారి వ్యాఖ్యలును పీఠికలున్ తెలుగుంబొలంతికిన్
పేటులు రేగు గంధవొడివెట్టిన పూతలు...."

అన్నారు. విషయబాహుళ్యానికి, విస్తృతికేకాక ప్రామాణికతకూ ఈ పీఠికలు పెట్టింది పేరు. ఈ యుగంలో విస్తృత పీఠికలకు పేరు పొందినవాడు సుప్రసిద్ధ ఆంగ్లరచయిత జార్జ్ బెర్నార్డ్‌షా. ఆయన పీఠికలు మూలరచనకు ఇబ్బడిగా ఉంటాయి. దక్షిణ భాషలలో విస్తృత, ప్రామాణిక, విషయ సంభృత పీఠికలకు ప్రభాకరులదే ఒజ్జబంతి అని నా నమ్మకం.

ప్రభాకరులు ఇంతటి విపుల పీఠికలు వెలయించడానికి కారణమూ ఉంది. కలం పట్టినప్పుడెల్లా కలకాలం నిలిచే సత్యాన్ని చెప్పడం వారి ఆశయం. అంత వరకు కాసటబీసటగా వున్న విషయాలను, గాథలను వింగడించి, విమర్శించి చెప్పడానికి హేతువులు చెప్పాలి, ప్రమాణాలు చూపాలి, తాము సత్యమని నమ్మిన దానిని ఎవరికీ బాధాకరం కాని రీతిగా-సత్యంబ్రూయాత్ ప్రియం బ్రూయాత్-గా చెప్పాలి. అయినప్పుడు విస్తృతి తప్పదు. ఇంత విస్తారంగా ఉన్నా అవి విసుగు కలిగించవు. దానికి కారణం, రచనా రామణీయకమేకాక, విషయవైదగ్ధ్యంకూడ. జిజ్ఞాసువు రచనతోను, విషయ భారంతోను సంతృప్తి చెంది, తన్మయతతోతనిసి పోతాడు. అందువలన, వాటిని ప్రత్యేకంగా ప్రచురింపడం జిజ్ఞాసువులకు ప్రయో జనకరమనే దృష్టితో మణిమంజరి ప్రచురణ సంస్థవారు ఆ ప్రయత్నానికి పూను కుని ఈ పీఠికాసంపుటాన్ని ప్రచురించారు. దీనిలో తంజావూరి చరిత్ర, ప్రబంధ రత్నావళి, చారుచర్య, శ్రీకాకుళ శ్రీహరి శతకము, భగవదజ్జుకము, ఉద్భటారాధ్య చరిత్రము, మనుచరిత్రము, ప్రతిమానాటకము, బసవపురాణము, బసవోదాహర ణము, నీతిద్విషష్టిక, కర్ణభారము, మధ్యమవ్యాయోగము, చాటుపద్య మణిమంజరి, భగవదజ్జుకము (సంస్కృతం); నీతిద్విషష్టిక (సం.) పీఠికలు ఉన్నాయి. ఇవి రచనా కాలానుగుణంగా ప్రచురితాలు. ఇలా చేయడం వల్ల పాఠకులకు ప్రభా కరుల పీఠికా రచనా క్రమపరిణామ వికాసాలు తెలుస్తాయి.

తంజావూరి చరిత్ర పీఠిక :- కృష్ణరాయల రాయబారులైన నాయకులు తంజావూరు, మదుర రాజ్యాలను ఏలారు. అప్పుడు తెలుగు సరస్వతి దక్షిణాన ముత్యాల పల్లకి ఎక్కి మురిసిపోయింది. దక్షిణ దేశంలో పుట్టిన తెలుగు ప్రబం ధాలు వందలు వందలు. వాటి ముక్కు మొగం చూడక కొందరు వెక్కిరించారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవి మంచి ప్రబంధాలు కావని. దానికి కారణం పెక్కు దక్షిణాది కావ్యాలు ప్రచారంలో లేకపోవడమే. అలాటి విమర్శకుల "మాటలు మనం పాటించరాదు. మంచికాలం వస్తుంది. అందరూ వాటివల్ల ఆనందిస్తారు" అన్నారు ప్రభాకరులు. కనుకనే ఈ పీఠికలో ప్రభాకరులు తంజావూరు నాయకరాజ్యస్థాపన చరిత్ర మొదలయిన వివరాలతో పాటు సాహిత్య చరిత్ర కూడ తెలుపవలసివచ్చింది.

ప్రమాణంలేంధే పలుకైనా కాయితం మీద పెట్టని నియమం ప్రభాకరులది. కనుక, తాము చెప్పిన ప్రతిచారిత్రకాంశానికీ, సమకాలిక సాహిత్యం నుంచి, శాసనాల నుంచి ప్రమాణాలు చూపారు. అచ్యుతప్పనాయకునిమంత్రి గోవింద దీక్షితులు. ఇతడు మహామంత్రజ్ఞుడు, మహాకవి, మహాగాయకుడు, మహాయజ్వ. అచ్యుతప్ప నాయకుడు సాక్షాత్తు శ్రీరంగేశుడనే వర్ణించాడు చేమకూర వెంకటకవి. వారిద్దరిని గురించి ప్రభాకరులిచ్చిన ఒక అనుష్టుప్పును మాత్రం పేర్కొనక తప్పదు.

"త్రినామాద్యంతనామానౌ మహీక్షిద్దీక్షితా పుభౌ,
శస్త్రే శాస్త్రే చ నిపుణౌ ఆహవేషు హవేషు చ.

అచ్యుత, అనంత, గోవింద అనే నామములకు త్రినామ నామత్రయ సంజ్ఞలు గలవు - (ఆ నామములలో మొదటిది అచ్యుతనామం. అచ్యుతప్పనాయకుడు. చివరిది గోవిందనామం - గోవింద దీక్షితులు) రాజుకు దగిన మంత్రి, మంత్రికి తగినరాజు... ఈయన సాగ్నిచిత్య సర్వతోముఖాతిరాత్ర సాగ్నిచిత్యా ప్తవాజపే యాది యజ్ఞములు చేసినాడు...సంగీతసుధ ఈ మహాత్ముని ఆజ్ఞమీదనే రఘు నాథరాయలు రచించెను. దాని పీఠిక ఈయన రచించినదే. వేద శాస్త్రాలు చదువు కొని యజ్ఞాలు చేసిన శ్రోత్రియ పండితునికి సరస కవిత్వము, సంగీత విద్య యెట్లా అబ్బినవో! మంత్రిత్వం ఎట్లా నిర్వహించినాడో! ఆహా!"

అచ్యుతప్పనాయకుని కుమారుడు రఘునాథనాయకుడు. ఇతడు మహా వీరుడేకాక, నాట్య సంగీతాది సకలశాస్త్రజ్ఞుడు. గోవింద దీక్షితుల జ్యేష్ఠ పుత్రుడు, మహావిద్వత్కవి, సాగ్నిచిత్సర్వక్రతు యాజి యజ్ఞనారాయణ దీక్షితులు తాను రఘునాథరాయల శిష్యుణ్ణని చెప్పుకొన్నాడు. రఘునాథరాయలు మదురనాయకు లను జయించాడు; నేపాళ భూపాలస్థాపనాచార్య అనే బిరుదుకూడ ఇతనికుంది. "మరిన్నీ ఇంతకు ముందే ఈ రఘునాథనాయడు పారశీకరాజుకు, నేపాలరాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓడిపోయి తన్ను శరణువేడగా అభయమిచ్చి యుద్ధంలో ఆ పారశీకుణ్ని ఓడించి నేపాలరాజును తిరిగి రాజ్యమున నిలిపినట్టు బహుగ్రంథాలలో కలదు. ఆ సందర్భంలోనే రఘునాథరాయలు సముద్రంలోని పట్నం ఒకటి సంపాదించినాడట. పారశీకరాజు, నేపాళరాజు అంటే ఎవరో! తురకరాజులయియుందురేమో!" అని ప్రభాకరులు ఆలోచనలో పడ్డారు. అప్పటికి తగినన్ని చారిత్రకాధారాలు లేనందున వారు అలా భావించారు. ఈ నేపాళం ఉత్తరాన హిమాలయోపత్యకాలలో వున్న నేపాళం కాదు; సింహళ ద్వీపంలో వున్న యాళ్పాణం. దీనికి జాఫ్నా అని వ్యవహారం. యాల్పాణరాజు కథ నిజమైనది. తమిళ భాషలోని యాళ్పాణం తెలుగులో నేపాలమయింది.

ప్రభాకరులు రఘునాథనాయకుని వైభవాన్ని, ఆతనికాలంలో తెలుగు సరస్వతి సంతరించుకొన్న కొత్త అందచందాలను తెలిపే సమకాలిక రచయిత్రులు రంగాజమ్మ మొదలయిన వారిని గురించి పెక్కు అపూర్వ విషయాలు తెలిపారు.

నాయకరాజులు తమ దైనందిన చర్యలోను, రాజ్యపరిపాలన చర్యలోను పూర్తిగా విజయనగరసార్వభౌముల సంప్రదాయాన్ని అనుసరించారు. తిరుమల కొండమీద ఆనివర్ ఆస్థానం అనే ఉత్సవం ఏటా జరుగుతుంది. దానిని విజయనగర సార్వభౌములు ప్రవేశపెట్టారు. ఆ ఉత్సవంలో దేవస్థానం ప్రధానాధికారి శ్రీ వేంకటేశ్వరునికి సంవత్సరం ఆదాయ వ్యయం లెక్కలు వినిపిస్తాడు. విజయనగర సార్వభౌములు తమను వేంకటేశ్వర సేవకులుగా భావించడం వల్ల, తమ ఏడాది లెక్కలను పెరుమాళ్లకు వినిపించేవారు. అది కాలక్రమాన దేవాలయోత్సవంలో ఒకటయింది. నాయకరాజులు విజయనగర సార్వభౌమ సామంతులు గనుక ప్రతిదినమూ ఆదాయ వ్యయాలు ఆస్థానంలో వినే పద్ధతిని అనుసరించారు. రఘునాథనాయకుని కుమారుడు విజయరాఘవనాయకుడు రచించిన రఘునాథాభ్యుదయ నాటకంలోని జమాఖర్చు లెక్కలను ప్రభాకరులు ఈ పీఠికలో ఉదాహరించి చరిత్రకారులకు కనువిప్పు కలిగించారు.

"అట్టవణ రంగయ లెక్క వినిపించుట :- చిదంబరనాథ మొదలాగి మీద మూడు లక్షలమాళ్లకు చెల్లు రెండు లక్షలున్నూ, ముప్పై అయిదువేలుగాక పార్శ్వ నిల్వ పదిహేనువేలున్ను, శుద్ధనిల్వ యాభై వేలున్ను, అంతు నిల్వ అరవై వేలున్నూ, కుబుసం లక్ష్మయ్యమీద మణియం మనోవర్తి రెండులక్షలున్నూ, యాభై వేలకు రొక్క చెల్లు లక్షయాభై వేలు. ధాన్యాలచెల్లు యాభైవేలు అంతు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండు లక్షలుగాక నిల్వ యాభై వేలు. నాచమాళిమీద కరతొరలు లక్షవరహాలకు రొఖ్ఖ చెల్లు యెనభై వేలు కాక నిల్వ యిరవై వేలు కోనేటిపిళ్లమీద సుంకం పద్దెనిమిది వేలకు చెల్లు పన్నెండు వేలుకాక నిల్వ ఆరువేల మాళ్లు. అంతు నిల్వ లక్షా యెనభై యొక్కవేల మాళ్లు"

తెలుగును అధికార భాషగా తీర్చిదిద్దదలచుకొన్న పెద్దలు విజయనగర, తంజాపుర, మధుర తెలుగు పాలకుల పరిపాలన వాణిజ్యాది పారిభాషిక పదాలను గ్రహించడం అవసరం. ఈ తొమ్మిది పంక్తుల లెక్కల వక్కాణంలోని పదాలు శుద్ధనిల్వ, రొఖ్ఖచెల్లు, కరతొరలు, అంతునిల్వ ఎంత సహజంగా జనంలో ప్రాకాయో ప్రభాకరులు చెప్పకనే చెప్పారు.

ప్రభాకరులు ఈ పీఠికలో తెలిపిన "ప్రధానులు దిన చర్యలు చదివిన" కమ్మ వక్కాణం ద్విపదలో వున్నా, నిత్యవ్యవహారానికి ఎంత సన్నిహితమో తరచిచూస్తే ఆశ్చర్యమవుతుంది. "ఇటువలె గడచిన దక్కడి కార్య, మటుగాన నెఱిగుండ నవధరించేది" అని ఈ కమ్మ సమాప్తమౌతుంది. ఎంత సరళ సుందరం!

గ్రంథ పరిష్కరణ అసిధారావ్రతం వేయి కళ్లతో చూచి చేసినా, 'తన మతానికి అనుగుణంగా దిద్దేసినాడు పాఠాలను; విషయాన్ని' అని విసుర్లు విసిరేవారు ఉండనే వుంటారు. కనుక ప్రభాకరులు "ఈ ప్రచురించిన అసలు కథా వృత్తాంతం చెన్నపురి లైబ్రరీలో వున్నది. హెచ్చులు తగ్గులు చేయలేదు. కాని, కొత్తచేసినాను. భాషా స్వరూపం పాడు చెయ్యలేదు. ఇందులో కథలవంటి సందర్భములు కొన్ని ఉన్నవి. ముక్కరవృత్తాంతం మొదలయినవి. నేను తీసివేయలేదు..." అని తమకృషిని నిష్కపటంగా చెప్పకొన్నారు.

తెలుగువారు ఎక్కడమెట్టినా తమజాతి కీర్తిని గుట్టలుగా పేర్చారు. దక్షిణాంధ్రుల భాషాసాహిత్య సేవ గొప్పది; రాజుల హృదయం బహుదొడ్డది. ప్రభాకరులు వారి చరిత్రను యథాతథంగా విషయతుందిలమూ మౌలికమూ అయిన విపుల పీఠికతో ప్రచురించి తెలుగు జాతికి ఆనాడు చేసిన మహోపకారం దక్షిణాంధ్రులపై అనంతర కాలంలో పెక్కు పరిశోధనలకు నాందిగా విరాజిల్లింది.

ప్రబంధరత్నావళి పీఠిక :- ప్రాచీన కవుల కావ్యాలు చదువుతున్నప్పుడు, రసవంతమయిన పద్యాలను గుర్తుపెట్టుకోడం, అవి విస్మృతంకాకుండ వాడుకోడం సహృదయుల అలవాటు. ఈ అలవాటు సంధాన గ్రంథాలకు మూలమయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృత వాఙ్మయంలో శార్ఙ్గధరపద్ధతి, జల్హణుని సూక్తిముక్తావళి, వల్లభ దేవుని సుభాషితావళి, సుభాషిత రత్నభాండాగారం మున్నగు సంధానగ్రంథా లున్నాయి. వాటివల్ల పలువురు అపూర్వకవులరచనలు తెలియవస్తాయి. ఆ కావ్యాలు పూర్తిగా లభింపక పోయినా, ఈ సంధానగ్రంథాలలోని భాగాలవల్ల నయినా, ఆ కవులు, కావ్యాలు జనం నాలుకలపై నాట్యమాడే అవకాశమవుతుంది.

తెలుగులో ఈలాంటి సంధానగ్రంథాలను తొలిసారిగా ప్రచురించినవారు సుగృహీత నామధేయులు మానవల్లి రామకృష్ణకవిగారు. అవి ప్రయోగరత్నాకరము సకలనీతి సమ్మతము ప్రబంధమణి భూషణము అనేవి. ప్రభాకరులకు తంజావూరు సరస్వతీమహలు పుస్తకభాండాగారములో ప్రబంధరత్నాకరము అనే సంధాన గ్రంథము-సంకలనగ్రంథం లభించింది. దీని సంధాత పెదపాటి జగన్నాథకవి 1620 నాటి వాడు. కృష్ణాజిల్లాలోని పెదపాడు వాస్తవ్యుడు. సంధాత దీనిని ఐదాశ్వాసాలదిగా రచించాడు. కాని లభించింది మూడాశ్వాసాలవరకే. కాకినాడ లోని ఆంధ్ర సాహిత్య పరిషత్తులో మరొక సంకలన గ్రంథం లభించింది. దానికి మొదలు తుద లేవు. పేరు "ఉదాహరణ పద్యములు" అని వుంది. ప్రభాకరులు ఈ రెండింటినీ కలిపి ప్రబంధరత్నావళి అనే పేర ప్రచురించి తెలుగు సాహిత్యా నికి అపూర్వసేవ చేశారు. ఈ రెండిటిని గుదిగుచ్చడంలో వారు అనుసరించిన పద్ధతిని ఇలా చెప్పుకొన్నారు. "ఈ యిర్వుర కూర్పులందలి పద్యములను గ్రుచ్చి యెత్తి నే నీ ప్రబంధరత్నావళిని గ్రొత్త వెలయించితిని. పై యిరువుర సంధాన ములందుండినను నిప్పటికి ముద్రితములై సుప్రసిద్ధములై దొరకుచున్న నన్న యాదుల భారతాదులలోని పద్యముల నిందు జేకొనలేను. కవులను, గావ్యములందలి పద్యములను గూడ నకారాద్యక్షర క్రమమునకు దార్చితిని. భాషాచరిత్రాన్వే షకుల కీ చేత మిక్కిలి సాహాయ్యక మగునని చక్కజర్చించియే సల్పితిని."

ఈ సంకలన గ్రంథం వల్ల అప్పటికి కవి చరిత్రలో చేరని అన్నమా చార్యులు మున్నగు పలువురు ప్రాచీనకవులు వెలుగులోకి వచ్చారు. కవుల కాలా దులు నిర్ణయించడంలో ప్రభాకరుల నిర్భీక న్యాయప్రవృత్తి స్పష్టమవుతున్నది. "వికృతి వివేకమనియు, త్రిలింగ శబ్దానుశాసనమనియు సంస్కృతమున రెం డాంధ్ర వ్యాకరణ గ్రంథము లితని (అథర్వణుని) పేర గానవచ్చుచున్నవి. ఈ రెండును నథర్వణుని పేర నిటీవల గల్పింపబడినవే యని యూహ శ్లేషే సఖండ నిర్బింద్వో రిత్యాది లక్షణము లుండుటను బట్టి యాయూహ యుక్తమకా దోచుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్నది. అరయగా సంస్కృతముననున్న యాంధ్రవ్యాకరణములన్నియు గొంత యసత్య కల్పనముతోగూడినవిగనే కన్పట్టును" అని వారు చెప్పినది అక్షరాల సత్యం. లిపి పరిణామ దృష్టితో ఖండబిందువు చిహ్నం చాల ఇటీవలిది. శాసనాలలో కనిపించదు.

"రా. బ. కందుకూరు వీరేశలింగము పంతులుగారు ప్రమాణ మకలంకస్య పూజ్య పాదస్య లక్షణం" అని వికృతి వివేకమున బేర్కొనబడిన యకలంకుడు కర్ణాటక వ్యాకరణము రచించిన యకలంకుడనియు, నాతడు క్రీ. శ. 1604 లో నుండెను గావున నది యహోబల పండితుని కాలముననే సృష్టింపబడెననియు గ్రొత్త వెల్వరించిన కవులచరిత్రమున విశేష విషయము చేర్చినారు. ఇది సిద్ధాంతము కానేరదు." అని ప్రభాకరులు వీరేశలింగంగారి వాదాన్ని నిర్ద్వంద్వంగా ఖండిస్తూ ప్రాకృత వ్యాకరణకర్తలలో పూజ్యపాదుడు ప్రాచీనతముడున్నాడని, అతడే అహోబలునిచే పేర్కొనబడిన వాడని నిరూపించారు.

నన్నెచోడడు సోమనకు సమకాలికుడై వుంటాడు. దానికి పండితారాధ్య చరిత్రలోని నన్నెచోడుని కుమారసంభవంలోని పెక్కు ఘట్టాలు సంవదిస్తుండడం ప్రభాకరులు తొలిసారిగా చూపారు. "చన సత్యాశ్రయుని దొట్టి చాళుక్య నృపుల్" అన్న పాఠాన్ని రామకృష్ణకవిగారు "ఎక్కడి ప్రతి నుండి సంపాదించినారో ?" అని ప్రభాకరులు వేసిన ప్రశ్న నేటికీ ప్రశ్నగానే మిగిలింది. నిజానికి నన్నెచోడుని కుమార సంభవం ఏకైక ప్రతే లభించింది; నాటికీ నేటికీ మరొక ప్రతే లభించలేదు.

కవిజనాశ్రయం వేములవాడ భీమకవి కృతం కాదన్న భావాన్ని ప్రభాకరులు ఈ పీఠికలో సుదీర్ఘచర్చలో స్పష్ట పరిచారు. జయంతి రామయ్యపంతులు గారు ముప్పై నలభై కవిజనాశ్రయం వ్రాతప్రతులలో కానరాని, ఒక్క ప్రతిలో మాత్రమే ఉన్న అవతారికా పద్యాలతో పుస్తకాన్ని ప్రచురించి "ఈ యవతారిక యొక్క ప్రతిలో మాత్రముండుటచే ప్రక్షిప్తమని తోపవచ్చునుగాని, కవితా వైఖరినిబట్టి చూడ నది ప్రక్షిప్తము కాదనియే నా నమ్మకము"అని అన్నమాటలను ప్రభాకరులు "పంతులుగారి యీ నమ్మక మసమర్థమని నానమ్మకము. అనంతుని ఛందమందలి మొదటి పద్యమే యీషద్భేదముతో నీ యవతారికకు మొదటి పద్యముగా నున్నది" అని మృదువుగా, గట్టిగా ఖండించడం చాల సమంజసంగా ఉంది. భీమన కవిజనాశ్రయకర్త కానేరదని వారు కంఠోక్తిగా చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిజనాశ్రయం రేచన కృతమనడంలో సందేహం లేదు. రేచన నన్నయకు దాదాపు వంద సంవత్సరాలకు పూర్వుడు. ఇటీవల డాక్టర్ నేలటూరి వెంకటరమణయ్యగారు కనుగొన్న గంగాధర కన్నడ శాసనంలో తొలి కన్నడ కవి పంపని తమ్ముడు జినవల్లభుడు చెప్పిన విషయాలు తెలుగు కన్నడ భాషా సాహిత్య చరిత్రలపై గొప్ప వెలుగును ప్రసారించాయి. పంపసోదరుల తండ్రి భీముడు. జినవల్లభునికి వాచకాభరణుడు మున్నగు బిరుదులున్నాయి. ఇవి కేవలం జైనులవే. ఇవి కవిజనాశ్రయంలోను ఉన్నాయి. భీమ సుతుని సహాయంతో అతని ప్రీతికి నేనీ ఛందస్సు చెబుతున్నానని రేచన చెప్పాడు. అంత్యప్రాసలో భీమ సుతుణ్ని బిగించాడు. కనుక రేచన పంపని సాహాయ్యంతోనో, జినవల్లభుని సాహాయ్యంతోనో ఈ ఛందస్సు రచించాడనడం స్పష్టం. జినవల్లభుడు ఆ కన్నడ శాసనంలో తెలుగు యతినియమంలేని నాల్గైదు తెలుగు కందాలు కూడ రచించాడు. కనుక నన్నయకు వందేళ్లముందే తెలుగునాట తెలుగు కవిత వెలసిందనడం స్పష్టం. ప్రభాకరులు ఆరు దశాబ్దాలకు పూర్వమే కవిజనాశ్రయం భీమన రచన కాదనడం వారి నిశిత పరిశీలనకు తార్కాణ. కవిజనాశ్రయ కర్తృత్వం గురించి సుప్రసిద్ధ ఐతిహాసికులు డాక్టర్ పుచ్చా పరబ్రహ్మశాస్త్రిగారు శాసనాద్యాధారాలు సేకరిస్తున్నారు. దానితో నన్నయకు పూర్వం తెలుగు కవులు ఎవరూ లేరన్న సిద్ధాంతం పరాస్త మవుతుంది. కొందరికిది కష్టమైనా, సత్య జిజ్ఞాసువులకు సంతోషకర మవుతుంది.

"శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు వల్లభరాయడు రచించినట్టున్న క్రీడాభిరామమను వీథినాటకమే శ్రీనాథుని వీథినాటకము కావచ్చుననిరి. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారది యతిసాహస మనిరి. నానిశ్చయము తప్పక యది శ్రీనాథకృతి యగునని; కారణసామగ్రి పుష్కలముగా నున్నది." అని ప్రభాకరులు అన్నారు. శ్రీనాథుడు దానిని సంస్కరించి వుండవచ్చు; లేక వల్లభరాయడే శ్రీనాథుని అనుకరించి వ్రాశాడేమో!

సుప్రసిద్ధ చరిత్రకారులు శ్రీ వేదం వేంకటరాయశాస్త్రి(ఎం. ఏ.) గారు క్రీడాభిరామం వ్యంగ్యకావ్యమన్నారు. వల్లభరాయడు విజయనగరరాజుల మిత్రుడు. రెడ్డిరాజులకు అతనికి పడదు. ప్రతి ఆస్థానానికి తిరుగుతూ, అందరినీ పొగడుతూ రెడ్డిరాజులకు అవచి తిప్పయ్యసెట్టిద్వారా ధనసాహాయ్యం చేయిస్తూన్న శ్రీనాథుని, అవచి తిప్పయ్యసెట్టిని పాత్రలుగాచేసి వారిని వట్టి కాముకులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ఈసడించడానికి క్రీడాభిరామాన్ని శ్రీనాథుని శైలిలోనే వల్లభరాయడు రచన సాగించాడని శ్రీ వేదం వారి వాదం. ఇది కొత్తగా వున్నా పరిశీలించవలసిందే. ఇదే నిజమైతే క్రీడాభిరామం తొలి వీథి కావడంతోపాటు తొలి ఉత్ప్రాసకావ్యమూ అవుతుంది.

చారుచర్యపీఠిక :- అప్పనమంత్రి చారుచర్యను ప్రభాకరులు ప్రచురించినతీరు చాల కుతూహలకరం. తంజావూరు, ముక్త్యాల, ఆంధ్రసాహిత్య పరిషత్తులలో లభించిన వ్రాతప్రతులను పరిశీలించి ఎంతో శ్రమపడ్డారు. అప్పన మంత్రి నన్నయ్యకు అనంతరం పావులూరి మల్లన కాలంవాడు కావచ్చునని సాహిత్య చరిత్రకారులు అభిప్రాయ పడ్డారు. నన్నయ తర్వాత శాస్త్రగ్రంథానువాదం కొంతకాలం కొనసాగింది. వైద్య నీతి ధర్మశాస్త్రాలకు అవిరోధంగా మానవుడు జీవించే విధానాన్ని తెలిపే ఈ చారుచర్యను ప్రచురించి ప్రభాకరులు ఆంధ్రావళికి మహోపకారం చేశారు. దీనిమూలం భోజమహారాజు సంస్కృత చారుచర్య.

శ్రీకాకుళ శ్రీహరి శతక పీఠిక :- కృష్ణరాయలను ఆముక్తమాల్యదా రచనకు ప్రబోధించినవాడు శ్రీకాకుళ విభుడు. ఇతనికి ఆంధ్రవల్లభుడని, తెలుగురాయడని పేర్లున్నాయి. కృష్ణరాయలు కళింగ విజయానికి దండెత్తిపోయి నప్పుడు విజయవాడలో కొంతకాలం విడిసి శ్రీకాకుళ క్షేత్రానికి వెళ్ళి, ఏకాదశి నాడు ఆంధ్రనాయక స్వామిని సేవించుకొని, కైంకర్యము జరిపి శాసనం వేయించాడు. విశిష్టాద్వైత ప్రవర్తకులైన వేదాంత దేశికులకుమారులు వరదాచార్యుల వారు సర్వజ్ఞసింగభూపతి ఆస్థానంలో సన్మానితులైనప్పుడు శ్రీకాకుళం దర్శించి ఆంధ్ర నాయకుని స్తోత్రంచేశారు. రాయల కాలంవరకు ఈ క్షేత్రం మహావైభవంతో విరాజిల్లింది.

ప్రభాకరులు ఈ పీఠికలో అధర్వణాచార్య కృతముగా త్రిలింగ శబ్దానుశాసనమనే పేరుతో ఉపలబ్ధమవుతున్న వ్యాకరణ గ్రంథంలో ఈ క్షేత్రం గురించి వున్న శ్లోకాల సాధుత్వాసాధుత్వాలను, సంస్కృతంలో వున్న శ్రీకాకుళ క్షేత్ర మాహాత్మ్యాలను, పద్యకావ్యాలను చర్చించారు. ఇదెప్పుడూ ఆంధ్ర రాజుల రాజధానిగా లేదని నిర్ధారణగా చెప్పారు. ఆంధ్ర నాయక పదానికి సంస్కృత క్షేత్ర మాహాత్మ్యంలో ఇచ్చిన పెక్కు నిర్వచనాలను చర్చించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీన కాలంలో అంధ్రపదమే కాని, ఆంధ్ర పదంలేదని, కనుక ఈ వ్యుత్పత్తులు "నవీనములని" వారు అన్నారు.

ఈ ఆంధ్ర నాయకుడు స్థానిక దేవత అయి వుంటాడని నా అభిప్రాయం. పెక్కు స్థానిక దైవాలు మత సామరస్యోద్యమంలో వివిధ సంస్కృతి సమ్మేళనోద్యమంలో శివ కేశవరూపాలు దాల్చినట్టే ఈ తెలగన్న - తెలగయ్య - తెలుగు రాయడు విష్ణువయ్యాడేమో! పెక్కు జైన దైవాలు విష్ణువుగాను, బౌద్ధ దైవాలు శైవ మూర్తులుగాను మారాయి. ఉదాహరణకు. బెజవాడ కనకదుర్గను చెప్ప వచ్చు. ఈమె బౌద్ధుల తార. కృష్ణాతీరంలోని పోతలకలో (పోతర్లంకేమో ?) అవలోకితేశ్వర తారల పూజ జరుగుతున్నదని చైనా గ్రంథాలలో వుందట. అవలోకితేశ్వరపూజ తొలిసారిగా ఆంధ్రదేశంలో ఆరంభమై ఇతరత్రా వ్యాపించింది. ఈ తార బౌద్ధమతం క్షీణించిన తర్వాత శాక్తుల దేవత అయి స్థానికుల దేవత అయి వుంటుంది. తారాదేవికి అవలోకితేశ్వరునికి బంగారుపూత పూయడం ఆచారంగా వుండేది. దానినిబట్టి బంగారమ్మ అనో, పైడమ్మ అనో, స్థానిక సామాన్యులు వ్యవహరించి వుంటారు. వామాచార పూజలందుకుంటున్న ఈ దేవతను శంకరాచార్యులో తదనుయాయులో వామాచారపూజ నుంచి తప్పించినట్లు చెబుతారు. అప్పటికి ఆమె దుర్గ అయింది. బంగారమ్మకు సంస్కృతీకరణం కనకదుర్గ. ఇలా స్థానిక దేవతలు మారుతున్నందున తెలుగన సంస్కృత వేషంలో ఆంధ్రనాయకుడయి వుంటాడు.

భగవదజ్జుక పీఠిక :- భగవదజ్జుక మనేది సంస్కృత ప్రహసనం. ఇది క్రీస్తుశకం ఆరవ శతాబ్దినాటిది. దీని కర్త బోధాయనుడు. అప్పటికి ప్రబలముగా నున్న బౌద్ధ మతాన్ని వెక్కిరించి వేద మతాన్ని ప్రచారం చేయడం ఈ ప్రహసనోద్దేశం. ప్రసక్తానుప్రసక్తంగా సాంఖ్యయోగ వైద్యశాస్త్రాదుల వాక్యాలు ప్రస్తావించబడినవి.

బోధాయనులు ముగ్గురున్నారు- కల్పసూత్రకారుడు, రామానుజులు తమ బ్రహ్మసూత్రభాష్యానికి- శ్రీభాష్యానికి - మూలకల్పమని పేర్కొన్న బ్రహ్మసూత్రవృత్తిని రచించిన వాడు, భగవదజ్జుకకారుడు. ప్రభాకరులు ఈ విషయం సుదీర్ఘంగా దర్చించి భగవదజ్జుకకారుడు ఈ ప్రహసనంలో రుద్రుని పేర నాంది వుండడం, యోగ దర్శనానికి ప్రాముఖ్యముండడం, విశిష్టాద్వైత సిద్ధాంతవాసన లేకపోవడం మున్నగు కారణాలవల్ల రామానుజులు ఆదరించిన బోధాయనుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకపోవచ్చునని. ప్రహసనంలో శాంతికపౌష్టిక శ్రౌతకర్మల ప్రాధాన్యం లేనందున కల్పసూత్రకారుడు కాకపోవచ్చునని, బోధాయనుని పలువురు కవిగా పేర్కొనడం వల్ల ఇతడు మరొకడయివుంటాడని అన్నారు.

కాని, రామానుజులు మొదట అద్వైతియేకదా! గురువుగారితో అభిప్రాయ భేదం ఏర్పడి, విష్ణుసర్వోత్తమత్వ, విశిష్టాద్వైత ప్రవర్తకులయ్యారు. బోధాయనుడు ప్రహసనం రచించిన కాలానికున్న భావాలను, మతాన్ని తర్వాత ఎందుకు మార్చుకొని వుండరాదు?

ప్రభాకరులు దీనిని చక్కని తెలుగులో అనువదించారు. వారే అన్నట్లు మూలగ్రంథం మిక్కిలి హృద్యం. అనువాదం మహోదాత్తంగా వుందని చదివిన వాడిని గనుక చెప్పగలను.

ఉద్భటారాధ్య చరిత్ర పీఠిక :- ఉద్భటారాధ్య చరిత్రను తెనాలి రామలింగకవి రచించాడు. రామలింగడు వైష్ణవమతం స్వీకరించిన పిదప రామకృష్ణుడయ్యాడు. ఈ విషయాన్ని ప్రారంభంలో కొందరు నమ్మలేదు. ప్రభాకరులు కూడ ప్రబంధ రత్నావళి పీఠికలో "రామకృష్ణుడు వేఱు, రామలింగడు వేఱుగా మా. రా. కవిగారు వ్రాసినారు సత్యము కావచ్చును" అని సందేహించారు. ఇది 1918 జనవరి 9వ తేదీ నాటి అభిప్రాయం. ఉద్భటారాధ్య చరిత్ర పీఠిక రచనాకాలం 1925. అప్పటికి వారికి ఇద్దరూ ఒకరే ననే ఉపపత్తులు చాల దొరికాయి. కనుక ఒకరేనని సిద్ధాంతీకరించారు.

రామకృష్ణుడు రామలింగడుగా ఉన్నప్పుడు ఉద్భటారాధ్య చరిత్ర రచించాడు. వైష్ణవమతం స్వీకరించిన పిదప పాండురంగ మాహాత్మ్యం, ఘటికాచల మాహాత్మ్యం రచించాడు. ఉద్భటారాధ్య చరిత్ర, పాండురంగమాహాత్మ్యం అవతారికలను ప్రభాకరులు తైపారుచేసి, ఇరువురు కౌండిన్య గోత్రులు, శుక్లయజుర్వేదులు, ఇరువురి తండ్రిపేరు రామయ్యే, తల్లిపేరు లక్ష్మమ్మ. రామలింగడు కుమారభారతీ బిరుదాభిరాముడు. రామకృష్ణుడు శారదాస్వరూపుడని కీర్తితుడు. కాని, రామలింగని గురువు పాలగుమియేలేశ్వరుడు; రామకృష్ణుని గురువు భట్టరు చిక్కాచార్యులు. ఆశ్వాసాంత గద్యాల తీరు భిన్నం. ఇవి రెండూ మతం మార్పు వల్ల కలిగినవేనని ఇద్దరు వ్యక్తులూ ఒక్కరేనని ప్రభాకరులు ఉపపత్తి చెబుతూ, ఇందుమతీ పరిణయ కర్తయయిన తెనాలి రామభద్రకవి గ్రంథావతారికలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పినదాన్ని ప్రమాణాంతరంగా పేర్కొన్నారు తనతాతలు ముగ్గురని, పెద్ద తాత రామకృష్ణకవి పాండురంగ మాహాత్మ్యదులు రచించాడని, తన తాత శ్రీగిరి శ్రీశైల మాహాత్మ్యకృతి రచించాడని, తన పిన తాత అన్నప్ప సుదక్షిణా పరిణయం రచించాడని చెప్పుకొన్నాడు. ఈహేతు బలంతో ప్రభాకరులు ఇద్దరూ ఒక్కరేనని అత్యద్భుతంగా నిరూపించారు.

ఉద్భటారాధ్య చరిత్ర రచనాకాలము 1525 కావచ్చును గనుక "తెనాలి రామలింగకవి కృష్ణదేవరాయల సభలో నున్నాడన్న లోకప్రతీతి సదాధారమయి సంరక్షిత మగుచున్నది" అని అన్నారు ప్రభాకరులు. రామలింగకవి రాయల ఆస్థానంలో ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలు ఇకముందు దొరకవచ్చును.

మనుచరిత్రము పీఠిక :- ఈ పీఠిక ఆరు దశాబ్దాల క్రిందట రచించినది. అప్పటి సాధన సామగ్రితో, ఆధునిక పద్ధతిలో జరిగిన కావ్యసమీక్ష మనకు ఎంతో ఆశ్చర్యానందాలు కలిగిస్తుంది. రచనాచాతుర్యము, శైలీ, ఔచితీ నిర్వాహము; కల్పనాచాతుర్యము, భావప్రకాశనము, స్వభావపరిజ్ఞానము, పూర్వకవుల అనుసరణలో మెలకువలు, కథా సంవిధానము మున్నగు వింగడింపులతో ప్రభాకరుల విమర్శసాగినది. పెద్దన చేసిన కొన్ని సంస్కృతవ్యాకరణ విరుద్ధ ప్రయోగాలనుచెబుతూ ప్రభాకరులు పాణిని పదచర్చను మహోదాత్తంగా నిర్వహించారు. "పణినసూను కణాదబాదరాయణ సూత్ర ఫక్కి విద్వాంసు లుపన్యసింప" అని పెద్దన "పణినాపత్యోక్త శాస్త్రంబులోన్" అనే శ్రీనాథుని ప్రయోగాన్ని అనుసరించాడు. పాణిని పాణిన ముని కుమారుడు కాని పణిన ముని కుమారుడు కాడు. "పణనం పణః-పణోస్యాస్తీతి పణీ. నకారాంతమగు నీ పణిన్ శబ్దముపై గోత్రాపత్యార్థమున అణ్ ప్రత్యయమురాగా, పాణిన అను రూపమేర్పడినది. పదపడి యువాపత్యార్థమున ఇఞ్ ప్రత్యయమురాగా పాణిని యను రూపమేర్పడినది. ఎట్లయినను పాణిని పాణినసూను డగునుగాని, పణినసూనుడు గాడు. ఇది సమర్థింపవెరవు గానరాదు." అని తెగవేసి చెప్పారు. ఈ పీఠిక ఆధునిక పద్ధతి విమర్శకొక మచ్చుగా నేను సంభావిస్తాను.

ప్రతిమా నాటక పీఠిక : తిరువాన్కూరులో భాస నాటక చక్రం లభించింది ఈ శతాబ్దం ఆరంభదశకంలో. లభించడమే తడవుగా శ్రీ మానపల్లి రామకృష్ణకవిగారు వాటిని నకలు చేసుకొని వచ్చారు. కొన్నిటిని అనువదించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభాకరులు ప్రతిమా నాటకం మున్నగువాటిని అనువదించారు. తర్వాత మహా మహోపాధ్యాయ గణపతిశాస్త్రిగారు తిరువనంతపురం సంస్కృత గ్రంథమాలలో ముద్రించారు. ప్రతిమా నాటకం 1910 లోనే ప్రభాకరులు అనువదించారు. 1913 లో కర్ణభారం, మధ్యమవ్యాయోగం అనువదించారు. వాటికి ప్రభాకరులు వ్రాసిన తొలిపలుకులను పరిశిష్టంలో చూడవచ్చును. భాసనాటకానువాదాల శ్రేయస్సు తొలిసారిగా మానవల్లి వారికీ, ప్రభాకరులకూ చెందుతుంది.

బసవపురాణ పీఠిక :- ప్రభాకరుల పీఠికలలో బృహత్తరమయినదీ, ఆంధ్ర సాహిత్య లోకంలో బృహత్కల్లోలం కలిగించినదీ బసవపురాణ పీఠిక. దీనిని గురించి వ్రాయవలసి వస్తే పీఠికంత గ్రంథమవుతుంది. ప్రభాకరులు సోమనకాలదేశవర్తమానాలను గురించి, భాషాచ్ఛందోవ్యాకరణాలను గురించి చెప్పిన సిద్ధాంతాలేవీ మార్చవలసినంత కారణ కలాపం ఇంతవరకు లభించలేదనే నా విశ్వాసం. సోమనాథుడు నన్నయ తిక్కనల మధ్యకాలం వాడనే - 1132 - 1198 నిర్ణయం మారవలసిన అవసరం కానరాదు. ఈ పీఠిక ప్రభాకరుల చరిత్ర జ్ఞానానికి, న్యాయదృష్టికి, విమర్శపాటవానికి, వైదుష్య వైదగ్ధ్యానికి పెద్ద అద్దం.

ఈ గ్రంథ పరిశిష్టంతో ప్రభాకరులు తెలుగులో వ్రాసిన మరి మూడు గ్రంథాల తొలిపలుకులూ రెండు గ్రంథాలకు సంస్కృతంలో వ్రాసిన ఉపోద్ఘాతాలూ చేరినవి. చిన్నవనీ నాగరాక్షరాలలో వున్నవనీ ఉజ్జగించక వాటినీ కాల క్రమాన పరిశిష్టంలో చేర్చడం సముచితమే.

చాటుపద్యమణిమంజరి :- దీని తొలిసంపుటానికి ప్రభాకరులు వ్రాసిన తొలి పలుకు చిన్నదైనా చాటు పద్యాల సేకరణలోనూ కూర్పులోనూ వారి ఆసక్తిని పరిశ్రమను వివరించేదిగా వున్నది. ఏడు దశాబ్దాల క్రిందట తెలుగు పాఠకలోకాన్ని ఉత్తేజపరచి తెలుగుతీపిని చవి చూపిన గ్రంథాలలో ప్రభాకరులు సంధానించిన చాటుపద్యమంజరి ప్రముఖమైనది.

ప్రభాకరుల సంస్కృత రచనలు విరళాలైనా, ప్రభాభాసితాలు సుందర పాండ్యుని నీతిద్విషష్టికకు వారు వెలయించిన పీఠిక వారి సంస్కృత శైలికి మచ్చు. సుందరపాండ్యుడు ఆరవ శతాబ్దానికి ముందున్నవాడని శ్రీ ప్రభాకరులు ఈ కావ్యానికి వ్రాసిన ఉపోద్ఘాతంలో నిర్ణయించారు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి గారు కూడా ఈ గ్రంథానికి వ్రాసిన ఆంగ్ల పీఠికలో ఆ వాదాన్నే సమర్థించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

★

సుందరపాండ్యుని ఆర్యలను పంచతంత్రకారాదులే కాక పలువురు తెలుగు కవులూ గ్రహించారు. సుమతిశతకకారుడు, మంచన, శ్రీనాథుడు మొదలయినవారూ ఈ ఆర్యలను ఉపయోగించుకొన్నవిధం ప్రభాకరులు పీఠికలో తెలిపారు. శ్రీనాథుడు భీమఖండంలో

నికటమున నుండి శ్రుతిపుటనిష్ఠురముగ
నదరి కాకులు బిట్టు పెద్దరచునపుడు
ఉడిగి రాయంచ యూరకయుంట లెస్స
సైపరాకున్న నెందేని జనుట లెస్స.

అనే పద్యానికి మూలం నీతిద్విషష్టికలోని

కటు రటతి నికటవర్తీ
వాచాటష్టిట్టిభో యతస్తస్మాత్,
అపసరణమేవ యుక్తం
మౌనం వా రాజహంసస్య.

అనే ఆర్య. సుమతి శతకకారుడు

మిత్రమపి యాతి రిపుతాం
స్వస్థానాత్ప్రచ్యుతస్య పురుషస్య.
కమలం జలాదపేతం
శోషయతి రవి ర్న తోషయతి:

అనే ఆర్యను పూర్తిగా అనువదించుకొన్నాడు ఇలా :

కమలములు నీట బాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమలినభంగిన్
తమ తమ నెలవులు దప్పిన
తమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ.

ప్రభాకరుల సంస్కృత శైలికి ఈ పీఠికలోని కొన్ని పంక్తులు ఉదాహరిస్తాను :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అపిచాయం నీతిద్విషష్టికాకారః సుందరపాండ్యోఽన్యతమః సుభాషిత గ్రంథసంధాతృభి ర్బహుభి రముష్యగ్రంథః పరామృష్టః, సుభాషితావల్యాం వల్లభదేవోఽస్యాః కృతే ర్బహ్వీరార్యాః పరిజగ్రాహ. శ్రుతానుశ్రవికయైవ సతాస్సమాకలయత్ పరమిమాం కృతి మానుపూర్వ్యా స నైవాపశ్యత్..."

ప్రభాకరులు దీనిని సంస్కృత లోకానికి అందించి మహోపకారం చేశారు. దీనిని సుగృహీతనామధేయులు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు, ఆర్య అనే పేర అతిమనోహరంగా పద్యానువాదం చేశారు. డాక్టర్ పుల్లెల రామచంద్రుడుగారు దీనికి తెలుగులో అర్థతాత్పర్యాలు రచించారు.

సాహిత్య జిజ్ఞాసువులు ఈ పీఠికలతో ఎంతో మనోవికాసం పొంది సత్యాన్వేషణ మార్గంలో ముందంజ వేస్తారు.

యోగివర్యులు, కరుణావరుణాలయులు, మేధామూర్తులు, న్యాయాసి ధారావ్రతులు నయిన గురువర్యులు ప్రభాకరులను ఈ విధంగా స్మరించడానికి అవకాశమిచ్చిన గురుపుత్రులు- ఆ విధంగా సోదరులు అయిన ఆనందమూర్తిగారికి ఎంతో ఋణపడి ఉన్నాను.

హైదరాబాదు
5-11-1985

తిరుమల రామచంద్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Adapa Ramakrishna Rao
Prefessor and Head Department of English
Osmania University,
Hyderabad-500 007

PREFACE

To write a preface to the collected writings of a scholar of Sri Veturi Prabhakara Sastri's stature who set an exacting standard in writing eminently readable and highly illuminating prefaces to the books he composed and edited is no easy task. Yet I have undertaken it only because I wish to avail myself of this opportunity to pay my homage to the venerable litterateur to whom the Telugu people owe a deep debt of gratitude for his services in the fields of literature and culture.

Sri Prabhakara Sastri, whose birth centenary will be celebrated in about three years from now, was a pioneer in many respects, and he was quite active in a variety of fields. First and foremost, he was a sensitive poet who captured the agony and the ecstasy of human existence in a series of neatly drawn Vignettes. He was also an eminent scholar-critic who not only edited many classics already known to the reading public but also discovered unknown masterpieces lying hidden in palm-leaf manuscripts in the libraries in Madras and Tanjavur, and brought them to light after diligently editing them, restoring the texts where necessary, and scrupulously pointing out his own conjectural emendations. In fact it was he who went from one village to another in search of rare manuscripts for the Oriental Manuscripts Library of the Government of Madras, and prepared authentic descriptive catalogues of its collections. It

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

may be mentioned that it was mainly owing to his dedicated efforts to make transcriptions of the devotional lyrics of Sri Annamacharya from copper plates, and his active role in getting them printed and propagated that the saint-poet's name has become today a house-hold word among the Telugu people.

Sri Sastri's study of inscriptions relating to Andhra history and culture have led to significant discoveries in the area of the evolution of the Telugu language as well as the history of the race. He devoted much time likewise to collecting art pieces for the proposed museum at Tirupati, and we owe to him the identification of the idol of Kakatamma, the tutelery deity of the Kakatiya rulers. His interest in archaeology led him to get many excavations of prehistoric mounds made around Muktyala in Krishna District of Andhra Pradesh.

Sri Sastri was also a gifted translator of Sanskrit classics whose translations include three famous plays of Bhasa, **Pratima Natakam, Madhyama Vyayogam** and **Karnabharam,** besides orher works like **Bhagavadajjukam** and **Mattavilasam.** He was, further, a noble teacher who trained a select band of young scholars in the art of emendatory and interpretative literary criticism. And he was, besides, a great mystic with proven yogic powers who brought solace to many a person sick in body and mind. It must be admitted that it is only at rare intervals that we find such a great soul in our midst.

Sri Prabhakara Sassri's learned prefaces are scattered in many books some of which are not easily accessible to readers today, and so an attempt is being made to collect and publish them in a few volumes, and the present book is one of them. It consists of his prefaces to fourteen literary

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

works, ranging from long narrative poems like **Basavapuranam, Manucharitra** and **Udbhataradhyacharitra** to shorter pieces like **Charucharya** and **Basavodaharanam.**

The first (1913) of these prefaces in this Volume deals with the History of the Andhra Nayaka kings who ruled over part of South India from Tanjavur after the fall of Vijayanagara empire. It may be noted here that the discoveries made by Sri Prabhakara Sastri from the palm-leaf manuscripts at Saraswati Mahal Library at Tanjavur were largely responsible for providing the correct perspective to the understanding and appreciation of one of the glorious periods in the Andhra history. The preface makes a judicious appraisal of the contribution of the Nayaka Kings to Telugu literature and culture.

Three of the prefaces, included in this volume, dealing with Palkuriki Somanadha's **Basavapuranam(1926)**, Allasani Peddana's **Manucharitra (1926)**, and Tenali Ramakrishna's **Udbhataradhyacharitra (1925)**, have become classics in Telugu literary criticism and may be justly claimed to have laid the foundations for balanced explicatory and expository critical writing on the lives and works of these three major poets. Sri Sastri's extensive knowledge of socio-political history, archaeology, epigraphy, literature and théology enabled him to shed light on many intricate passages in these poems.

When Bhasa's plays were discovered and published from Trivandrum Sri Prabhakara Sastri's curiosity was roused by the event, and subsequently he translated three of the plays into Telugu. If his rendering of **Pratima Natakam (1910)** is a specimen of an ideal translation of a dramatic work, his preface to the translation is equally praiseworthy

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

for its discussion of Bhasa's motives in introducing innovations into the well-known Ramayana story, especially the dramatist's attempt to redeem the much-maligned character of Kaikeyi.

The other prefaces in the volume too are highly instructive to the general reader and the research scholar alike, containing as they do many flashes of insight and subtle interpretations of abtruse passages. The publishers deserve our praise for making available such a treasure-house to literary criticism in a handy volume.

Hyderabad
25 October 1985 ADAPA RAMAKRISHNA RAO

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

1. తొడిమ - తంజావూరి చరిత్ర పీఠిక (1914) 1- 32
2. ప్రబంధ రత్నావళి పీఠిక (1918) 33- 57
3. చారుచర్య - ఉపోద్ఘాతము (1922) 58- 61
4. శ్రీకాకుళ శ్రీహరి శతక పీఠిక (1923) 62- 69
5. భగవదజ్జుకము - తొడిమ (1924) 70- 78
6. ఉద్భటారాధ్య చరిత్ర పీఠిక (1925) 79- 97
7. మనుచరిత్ర పీఠిక (1926) 98-129
8. ప్రతిమా నాటకము - తొలిపలుకు (1910-1927) 130-133
9. బసవ పురాణము - పీఠిక (1926) 134-293
10. బసవోదాహరణము - తొలిపలుకు (1928) 294
11. నీతిద్విషష్టిక - ఉపోద్ఘాతము
    సంస్కృత (1928) రచనకు తెలుగు అనువాదము (1981) 295-302

పరిశిష్టము 1-18

12. కర్ణభారము - తొలిపలుకు (1913)
13. మధ్యమ వ్యాయోగము - తొలిపలుకు (1913)
14. చాటుపద్య మణిమంజరి - తొలిపలుకు
15. భగవదజ్జుకము [ఉపోద్ఘాతము-సంస్కృతము] (1925)
16. నీతిద్విషష్టిక [ఉపోద్ఘాతము - సంస్కృతము] (!928)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొడిమ

శ్రీకృష్ణదేవరాయలవారు పాండ్యరాజ్యము, చోళరాజ్యము సంపూర్ణంగా స్వాధీనపరుచుకొన్నారు. వారి అనుజ్ఞమీదనే మొదట, విశ్వనాథనాయడు, అక్కడకుపోయి ఆ రెండు రాజ్యములు, ఆలించిపాలించినట్లు కొన్ని చోట్ల వున్నది. కృష్ణరాయల తర్వాత ఆయన సవతితమ్ముడు అచ్యుతరాయలు రాజ్యానికి వచ్చెను. ఈతడే చోళదేశానికి ప్రత్యేకం చెవ్వప్పనాయణ్ణి రాజుగా యేర్పాటు చేసెను. అచ్యుతరాయల వారి భార్య తిరుమలాంబ అనీ, ఆమె చెల్లెలు మూర్తమాంబ అనీ, మూర్తమాంబ భర్త అయిన చెవ్వప్పనాయనికి అచ్యుతరాయలవారు చోళదేశం స్త్రీ ధనంగా అరణం యిచ్చినారనీ కొన్ని గ్రంథాలవల్ల తెలుస్తూవున్నది.

''గీ॥ తీవి నచ్యుతరాయలదేవి యైన
తిరుమలాంబకుఁ జెలియ లై తేజరిల్లు
మూర్తమాంబను బెండ్లియై కీర్తి వెలయఁ
జెవ్వవిభుఁడు మహోన్నతశ్రీఁ జెలంగె.''

—విజయవిలాసము.

కాని యిక్కడ వొక చిక్కు తగులుకొన్నది. కృష్ణరాయలవారి వంశం క్షత్రియవంశం, అని వెనకటి శాసనాలలోను, ప్రబంధాలలోను వర్ణన వుంటుంది. చంద్రవంశపుక్షత్రియులట! చెవ్వప్పనాయనివారి వంశం, శూద్రవంశం, అని కూడా అప్పటి శాసనాలే ప్రబంధాలే చెప్పుతూవున్నవి. అప్పచెల్లెళ్ల క్షత్రియునికి శూద్రుడికి భార్యలు కావడం యేవిధంగా? ఆకాలంలో కులమర్యాదలు చెక్కు చెదరకుండా వుండేవే- అని సందేహం! ఇదే చిక్కు. పై సంబంధం ఆధారం చేసుకొని, కొందరు కృష్ణదేవరాయలవారిని శూద్రులలో కలుపుతున్నారు. రాజు లయినారు గనక, దర్పానికి క్షత్రియులని పెద్దగా వర్ణింపించుకొన్నారే గాని

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిజానికి క్షత్రియులు కారని వారిసిద్ధాంతం. ఈ మాట అంత పొందుబాటుగా లేదు. కృష్ణరాయల వంశం శూద్రవంశం అయితే ఆవెనకటి బుక్కరాయల వంశం, సాళువవారివంశం క్షత్రియవంశాలగునా? గజపతులుమాత్రం క్షత్రియు లెట్లా అవుతారు? ఆకాలంలో కులకట్టు తప్పడమే! విద్యారణ్యులంతవారు మంత్రులు, గురువుగా వుండేవారు! ఆ రాజులు తాము వాణీవిలాసం మొదలయిన ధర్మశాస్త్ర గ్రంథాలు కూడా రచించేవారు. శూద్రులైతే యిట్లా సాగునా ? దర్పానికే క్షత్రియులమని చెప్పుకున్నారు. అప్పుడంతా వొప్పుకున్నారు, సరే, అయితే వారి బంధువులిక శూద్రులమని చెప్పుకుంటారా? చిక్కుగాదా? అచ్యుత రాయల మరదలిని పెళ్లిచేసుకొన్న చెవ్వప్పనాయడు కూడా క్షత్రియుడే అని పించుకోవలెగాదా? లేదే? ఏమి కుదిరింది? పెంచడం యెందుకు? పై సిద్ధాంతం అపసిద్ధాంతంగానే వున్నది.

కొందరంటారు :- "అచ్యుతరాయల మరదలిని పెళ్ళి చేసుకొన్నాడని వున్నది. అంత మాత్రంతో ఆ అచ్యుతరాయలు విద్యానగరం అచ్యుత రాయలనడం యెట్లా ? ఈ అచ్యుతరాయ లింకొకడు కావచ్చు"నని. ఈ యెత్తు గడకూ పొత్తుకుదరలేదు. విజయనగరం రాయలుగాక మరియెవ్వడియ్యగలడు చోళరాజ్యం ? చెవ్వప్పనాయడు సరిగా విజయనగరపు అచ్యుతరాయల కాలంలో వున్నాడు. వీరికి రాజ్యం రావడానికి వేరే కారణం కనబడదు. శౌర్యంతో జయించినట్టు ఎక్కడా లేదు.

నా వూహ యేమంటే :- అచ్యుతరాయలనాళ్లలోనే "అచ్యుతరాయాభ్యు దయమ్" అనే సంస్కృత కావ్యం వొకటి వెలసింది. అందలి విషయం ఆయన చరిత్రమే. ఆ గ్రంథంలో అచ్యుతరాయలకు తిరుమలాంబ అనే భార్య ఉన్నట్టు కానరాలేదు. తిరుమలాంబ పట్టమహిషి గాక పరిగృహీత కావలెను. రాజులకు చాలామంది భార్యలుండేవారు. కొందరు పట్టపురాణులు, కొందరు పరిగృహీతలు. పరిగృహీతలు భిన్నజాతివారుకూడా కావచ్చును. కృష్ణరాయలవంశం క్షత్రియ వంశమే. చెవ్వప్పనాయని వంశం శూద్రవంశమే. కావడమునకు ఇప్పుడు చిక్కేమున్నది ! నిజమేదో నిలకడమీద తేలవలెను.

తొడిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండ్యరాజ్యానికి విశ్వనాథనాయనివారి సంతతిన్నీ, చోళరాజ్యానికి చెవ్వప్పనాయనివారి సంతతిన్నీ రాజులైన నాటి నుండి రెండు రాజ్యాలూ యేలు కొంటూ వచ్చిరి. వారిలో పరస్పరం చుట్టరికమున్నూ మధ్యనడిచెను. చోళ రాజ్యంవారు విజయనగర రాజులకు విధేయులయి సర్వవిధాలా వారికి తోడ్పడుతూ వచ్చిరి. పాండ్యరాజ్యంవారు కొన్నాళ్లయిన తర్వాత తిన్న యింటి వాసాలు లెక్కపెట్టినారు.

చెవ్వప్పనాయడికే చినచెవ్వప్పనాయడనిన్నీ పేరు. వీరి పూర్వులు రాజ్యమేలినట్టు కనపడదు. విజయనగర రాజుల దగ్గిరనే సేనానాయకులయి వుందురు. వారిని గూర్చి విజయరాఘవనాయనివారు రచించిన రఘునాథాభ్యు దయంలో వున్న విధం :—

''ద్విపద. వనజాక్షుపదముల వరలు వాహినికి, ననుజయై మించునాలవజాతి జగతి, ఆ జాతిలోఁ జాల నధికులైనట్టి, రాజులు కొందఱు ప్రఖ్యాతిఁ గనిరి, వారిలోఁ గృష్ణభూవరుఁడు లావణ్య, కారుణ్యగుణముల ఘనకీర్తి గాంచె, నమ్మహామహునకు నాత్మజుఁడైన, తిమ్మభూపాలుండు ధీరత వెలసి, బయ్యాంబిక వరించి ప్రౌఢి వహించె, నయ్యిరువురు గాంచి రాత్మసంభవులఁ, బెదచెవ్వ భూపాలుఁ బినచెవ్వవిభునిఁ, బెదమల్లభూజానిఁ బినమల్లవిభుని, వారిలోఁ జిన చెవ్వవసుధాబలారి, మేరుధీరుఁ డనంగ మేదిని వెలసెఁ, జిరతంబుగ భక్తి శ్రీశైలమందు, నరుణాచలమున వృద్ధాచలమందు, శంకరార్పణముగా శాశ్వతానేక, కైంకర్యములు చేసి ఘనకీర్తి గాంచె, సుగుణ సంతతికి నచ్యుత రాయసతికిఁ దగిన సోదరి కృశోదరి మూర్తమాంబ,యతనికి భార్యయై......'

చోళదేశంలో వీరి రాజధాని తంజావూరు. వీరు తెలుగువారు. ఆ దేశం అరవదేశం. భాష వేరు. అందుకని వీరు తెలుగుదేశమునుండే, మంత్రులు, దండ నాథులు, పండితులు, కవులు, గాయకులు, వేశ్యలు మొదలగువారిని తీసుకొని పోయిరి. ఆ కాలంలో అక్కడకుపోయి నెలకొన్న తెలుగువారి సంతతి యిప్పటి కిన్నీ ఆయా స్థలములలో వున్నారు. ఇప్పటికిన్నీ తంజావూరులో సగం మూడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాళ్ళు తెలుగు మాట్లాడగలరు. తిరువైయారు మొదలయిన స్థలాలలో ఎందరో తెలుగువారున్నారు. అప్పుడు రాజులవల్ల అగ్రహారాలు పొందిన తెలుగు బ్రాహ్మల సంతతి యిప్పటికీ అగ్రహారాలు అనుభవిస్తూ వున్నారు.

చెవ్వప్పనాయుడు తంజావూరులో కోట, అగడ్తలు మొదలయినవి నిర్మించినాడు. శివగంగా తటాకమనే తియ్యనీటి చెరువు తవ్వించినాడు. ఇప్పటికీ ఆ చెరువు చెక్కు చెదరకుండా వున్నది. తంజావూరి కది మహోపయోగం. కోట, అగడ్తలు, కొంత చెడినప్పటికీ యిప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తూ వున్నవి.

రఘునాథరాయలు రచించిన సంగీత సుధ అనే గ్రంథం పీఠికలో గోవింద దీక్షితులవారు (ఈయన యెవరో ముందు తెలుస్తుంది) చెవ్వప్పనాయణ్ణి వర్ణించిన విధం:-

> ''శ్లో॥ కర్ణాటసింహాసన కార్యధుర్యః పరాక్రమాక్రాంత పరావనీపః, శోణాద్రినాథస్య స చెవ్వభూపో నిర్మాయ చత్వార్యపి గోపురాణి. ప్రాకార పఙ్క్తిరథ మంటపాని తటాకదివ్యోపవనాని భూయః, గ్రామా ననేకా నుపకంఠసీమ్ని దత్వావిచిత్రాణి చ భూషణాని. రథా ననేకా న్విరచయ్య రమ్యాంశ్చకేరి మహారాజవిభూతి మస్య, స కేవలం శోణగిరీశ్వరస్య కైఙ్కర్య మేవం కృతవాన్ స భూపః. ఏకామ్రనాథస్య చ దీర్ఘ (?) శైలనివాసినశ్చాపి రఘూద్వహస్య, వృద్ధాచలేశస్య సమస్తమేత త్ప్రాకార ముఖ్యం వ్యతనో ద్విశేషాత్. శ్రీశైలనాథస్యచ వేఙ్కటాద్రినివాసినః పద్మవిలోచనస్య, హైమం విమానం విరచయ్య హర్షా దన్యచ్చ కైఙ్కర్య మసావతానీత్. చోళేషు (?) కిం బహునా నరేంద్ర! స్థానేషు సర్వేషు హరేర్హరస్య, ప్రాకారసౌధప్రముఖా ననేకా న్నిర్మాయధర్మా న్ముముదే నరేంద్రః. మహీసురాన్ కించ మహాగ్రహారై రహర్నిశం సాదర మన్న దానైః, దానై రనేకై రపిభక్తిపూర్వం సంప్రీణయామాస స చెవ్వ భూపః.''

తొడిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ధర్మకార్యాలలో కొన్నిటికి శాసనాలున్నవి. ఈ చెవ్వప్ప నాయకుడు, క్రీ. 1580 ప్రాంతముల వరకు జీవించెను. ఈయన కుమారుడు అచ్యుతప్ప నాయడు. ఈయన యోగ్యత సంగీతసుధ పీఠికలో యిట్లు వర్ణింపబడినది :-

''శ్లో॥ తత్రాద్యశ్శై ర్ధర్మభరై రముష్మా దావిర్బభూ వాచ్యుతభూమిపాలః, మూర్త్యాంబికాయాం జగదంబికాయాం బాలేందుమౌళేరివ బాహులేయః॥ ఆరభ్య బాల్యాదతిభక్తిశాలీ ... రంగనాథం. అవాప్య తంజాపుర మప్రతీపః కౌమార ఏవాభృత రాజ్యభారః. గజై రనేకై స్తురగై ర్భటైశ్చ నిర్జిత్యసామంతనృపాల వర్గమ్ సంపాద్య దత్తేస్మ సమస్త మర్థం శ్రీరంగనాథాయ తథా ద్విజేభ్యః, రంగేశితు ర్దివ్య మసౌ విమానం హైరణ్మయం రత్నమయం కిరీటమ్. మణీమయం వర్మచ నిర్మమీతే సింహాసనం స్మ క్షితిపాల ఏషః, తస్యైవ పూర్వోత్తరపశ్చిమాని సగోపురాణ్యప్రతిమప్రభాని. ప్రాకారమ ప్యష్టమ మాతనిష్ట మహానసంచాపి మహీమహేంద్రః, లక్ష్మ్యాశ్చ సర్వాణ్యపి మండపాని దివ్యాని రత్నాభరణా న్యతానీత్. ఆరోహమార్గంచ మరుద్వరాయా (?) మలంక్రియాభావ ముపేయివాంసమ్, ఆరామసీమామపి రంగభర్తు ర్గ్రామా ననేకానపి స వ్యతారీత్. దానం తులాపూరుష మచ్యుతేంద్రో హిరణ్యగర్భం ప్రతివర్షమేవ, హేమాద్రి కల్పే కథితాని సమ్యక్ సర్వాణి దానాని ముహు ర్వ్యతానీత్. రామేశ్వరస్యాపిచ గోపురాణి తీర్థాని సర్వాణి నవీచకార. సందర్శనం కించ స రామసేతో రసా వకర్షా దనువర్షమేవ, దినేదినే భోజయ దేష లక్షాధికాన్ ద్విజానచ్యుతభూమిపాలః.''

రాజచూడామణిదీక్షితులు రుక్మిణీపరిణయ మహాకావ్యమున కూడ యిట్లే వర్ణించినాడు:

''శ్లో. మాయూరమధ్యార్జునకుంభఘోణ శ్రీచంపకారణ్యముఖస్థలేషు, మహత్తరం మండపమాతతాన భక్త్యామహత్యాపరమచ్యుతేంద్రః. అగ్న్యానసేకానపిచాగ్రహారానసౌ వ్యతారీదవనీసురేభ్యః శౌర్యేచ ధైర్యేఽపిచ దానకేళ్యాం సమోనకశ్చిద్ధరణీభృ దస్య.''

''రంగాజి'' మన్నారుదాసవిలాసమందు వర్ణించిన విధం:-

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సీ. మన్నారునకును మహనీయగోపుర. ముఖములౌ గోపురముల నొనర్చె., రామసేతువునఁ దీర్థము లెల్లఁ బ్రకటించి, యిల మహాదానంబు లెల్లఁ జేసె., రంగధామున కంతరంగ ముప్పొంగఁగా, రత్నాంగియుఁ గిరీటరాజ మొసఁగె, శ్రీముష్ణముఖ్యవిశేష స్థలంబుల సకల వైభవములు సాగఁజేసె., గీ॥ నౌర! నాలుగుదిక్కులయందు శౌరి, కతఁడు సేయనికైంకర్య మవనిఁ గలదె, పాండ్యతుండీరముఖ్యభూపతులఁ గెల్చె, నౌరిది నా ఘనుఁ డసహాయశూరుఁ డగుచు—

ఉ॥ సారభుజాబలంబునను జక్కఁదనంబున సద్గుణంబులన్
ధీరనుతప్రతాపమున దిక్కుల మిక్కిలి నిండుకీర్తులన్
ధారుణిఁ బ్రోచునేర్పున నుదారదయం గవితాచమత్కృతిన్
శ్రీరఘునాథభూమిపరిణీమణికిన్ సములేర్పపాలకుల్ ?"

విజయవిలాసంలో :—

"శా॥ శ్రీరంగేశుఁడు వచ్చి యచ్యుతధరిత్రీభర్తయై భాగ్యరే
ఖారూఢిన్ విలసిల్లి తాన తనకున్ గైంకర్యముల్ చేసెఁ గా
కేరాజైనను జేయఁగా గలిగెనే యి ట్లివిమానం బహో
భూరిస్నిగ్ధముగా, మహామణిమయంబు ల్గాఁ గిరీటాదులన్."

మహానుభావుడైన యీ అచ్యుతప్పనాయనికి, విద్యారణ్యులవంటి మహాత్ముడు గోవిందదీక్షితులు మంత్రిగా వుండెను.

"శ్లో॥ త్రినామాద్యంతనామానౌ మహీక్షిద్దీక్షితా వుభౌ,
శస్త్రే శాస్త్రే చ నిపుణా వాహనేషు హవేషుచ."

(అచ్యుత, అనంత, గోవింద, అనే నామములకు "త్రినామ నామత్రయ" సంజ్ఞలు కలవు). రాజుకు తగిన మంత్రి, మంత్రికి తగిన రాజు. గోవిందదీక్షితులు మహామంత్రజ్ఞుడు, మహాకవి, మహాగాయకుడు, మహాయజ్వ. అప్పయ్య

దీక్షి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీక్షితులవారు మీమాంసాశాస్త్ర విషయమున కొన్ని చర్చలలో వీరితో ఆలోచన చేసేవారట! ఈ మహాత్ముడు చేసిన ధర్మకార్యములు అనేకం ఇప్పటికిన్నీ చోళదేశంలో ప్రసిద్ధంగా చెప్పుకొంటూ వున్నారు. ఈయన మీమాంసా శాస్త్రం మీద స్వతంత్రించి మహాగ్రంథాలు రచించడమేగాక "సాగ్నిచిత్య, సర్వతోము ఖాతిరాత్ర, సాగ్నిచిత్యాప్తవాజపేయాది యజ్ఞములు" చేసినాడు- "పదవాక్య ప్రమాణపారవారపారీణు" దని, "అద్వైతవిద్యాచార్యు"దని బిరుదులు. ఎన్నెన్నో మహాగ్రంథాలు రచించినాడు. ఇదివరకు ఉదాహరించిన "సంగీత సుధ" ఈ మహాత్ముని ఆజ్ఞమీదనే రఘునాథరాయలు రచించెను. దాని పీఠిక యీయన రచించినదే. వేదశాస్త్రాలు చదువుకుని యజ్ఞాలు చేసిన శ్రోత్రియపండి తుడికి సరసకవిత్వం, సంగీతవిద్య యెట్లా అబ్బినవో! మంత్రిత్వం యెట్లా నిర్వహించినాడో! ఆహా!

చెవ్వప్పనాయడు బ్రతికివుండగానే, అచ్యుతప్పనాయనికి రఘునాథ నాయడనే కుమారుడు పుట్టెను. ఈ సంగతి సంగీతసుధ పీఠికలో గోవింద దీక్షి తులవారు చెప్పినారు. రఘునాథనాయణ్ణి విద్యాబుద్ధులు నేర్పి రాజ్యార్హుణ్ణిగా చేయడంకోసం అచ్యుతప్పనాయడు మహామంత్రిశేఖరు డైన గోవిందదీక్షితుల వారికి వొప్పగించెను. ఆయన తనకొమాళ్లతోపాటు, రఘునాథనాయణ్ణి కూడా మహావిద్వాంసుణ్ణి చేసెను. గోవిందదీక్షితులవారు చేసిన యజ్ఞములలో, ఆయన పెద్దకొమారుడు యజ్ఞనారాయణదీక్షితులే అధ్వర్యుడు. ఆ యజ్ఞములలో అచ్యు తప్పనాయనివారి ఆజ్ఞ చొప్పున యువరాజైన రఘునాథనాయడు దీక్షితుల వారికి ముత్యాల వెల్ల గొడుగు పట్టివు దేవాడట! అచ్యుతప్ప నాయని కాలంలో యెందరో మహాపండితులు వుండేవారు. అందులో జగత్ప్రసిద్ధుడు, గోవింద దీక్షితులమిత్రుడు రత్నఖేటదీక్షితులు. ఈయనకు తండ్రి పెట్టిన పేరు శ్రీనివాస దీక్షితు లని.

సంధ్యాసమయవర్ణనలో యీ మహాకవి కల్పించినకల్పనకు అచ్యుతప్ప నాయడే మెచ్చి, ఆ కల్పనలో ఉన్న రత్నఖేటపదం ఆయనబిరుదు పేరుగా పెట్టినాడట! శితికంఠవిజయము, భైష్మీపరిణయము, భావనాపురుషోత్తమ నాట

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కము, విధినిర్ణయము, బౌద్ధతంత్రమథనము, వేదాంతవాదావళి మొదలుగా యెన్నెన్నో మహాగ్రంథా లీమహానుభావుడు రచించినాడు. పండితులందరూ ఈ క్రింది శ్లోకం చదువుతూ రత్నఖేటదీక్షితులవారి ప్రతిభకు ఆశ్చర్యపడుతూ ఉంటారు:—

శ్లో. ''విపశ్చితా మపశ్చిమే వివాదకేళినిశ్చలే
సపత్న జిత్యయత్న మేవ రత్నఖేటదీక్షితే॥
బృహస్పతిః క్వ జల్పతి ప్రసర్పతి క్వ సర్పరా
డసమ్ముఖశ్చ షణ్ముఖశ్చతుర్ముఖశ్చ దుర్ముఖః.''

ఈయన ''సాగ్నిచిత్య విశ్వజిదతిరాత్రయాజి''. అర్ధనారీశ్వర దీక్షితులు మొదలుగా యింకా యెందరో మహా విద్వాంసు లీ ప్రభువు సభలో వుండేవారు.

అచ్యుతప్పనాయడు జీవించి వుండగానే. ఆయనను వొప్పించి గోవింద దీక్షితులవారు రఘునాథనాయణ్ణి రాజ్యాభిషిక్తుణ్ణి చేసినారు. ఈ విషయం గోవిందక్షితులవారి పెద్ద కుమారుడు యజ్ఞనారాయణ దీక్షితులు రచించిన ''సాహిత్య రత్నాకర'' మనే గ్రంథంలో యీ విధంగా వున్నది:-

"శ్లో॥ భుజధామయశోఽపితాదృశం తే భువి నాన్యస్య తదేతదచ్యుతేన్ద్రో! అహమేవ విదితు దిక్షు సీమాస్వపి సర్వాసు చరంశ్చిరాయ జానే. విజితా బహుధా పృథక్పృథక్తైవిమతాః పాండ్య ముఖా స్త్వయా రణేషు, మిలితాశ్శపథై ర్మిథస్సమస్తాః పునరప్యత్ర పురాభిషేణయన్తే అనుజీవ్య చిరా దనన్యమిత్రం పురి కర్ణాటక భూపతిం సబంధుమ్, నిజనాథ మహో నిహత్య కైశ్చిత్స మగా త్పాండ్యనృపేణ జగ్గరాజః పురి తత్ర హతే స్వపుత్త్రి పౌత్త్రైః సహ కర్ణాట నృపే త దావశిష్టమ్, పరిగృహ్య తదాత్మజం స యాచప్రభు రన్యైశ్చ సమా యియాస తీహ! అధిరఙ్గ మమీ మిళ న్తియావద్యుధి మత్తా రిపవః సపాండ్యభూపాః, పుర ఏవతతోఽమునా విధేయం తవ కర్ణాటనృపాత్మజేన సఖ్యమ్ సౌమ్యే భావిని వాసరేశుభదినే శౌణ్డీర్యముఖ్యైర్గుణైః ప్రఖ్యాతం రఘునాథనాయక మముం

రాడిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రౌఢావదానం సుతమ్, క్షిప్రం త్వాం చతురర్ణవీపరివృతక్షోణీతల ప్రాభవే కుర్యాః కౌతుకతోఽభిషిక్త మఖిలై ర్గోవిందయజ్వాగ్రణీః ...... సర్వౌషధైర్ధధి మధుద్రవ సంభృతై స్త ముచ్చార్య మంత్ర ముచితం స్వహుతావశేషైః. గోశృంగకోశనిహితై రఘునాథ భూపం గోవిందయజ్వగురు రభ్యషిచ ద్రయేణ. దూర్వాక్షతప్రసవరత్నసువర్ణ పూతై స్సర్వాంబురాశితటినీసరసాం పయోభిః. గోవిందయజ్వగురుణా కుశలీ స భూయ స్త్రరాభ్యషిచ్యత త తోను పురోహితా భ్యామ్॥ హర్షేణ తం తనుజ మచ్యుత భూ వలారిరత్రాభిషిచ్య వివిధై రుదధేః పయోభిః, కన్యాగణై ర్భటవరైర్గణికాభి రేన మప్యభ్యషేచయ దయం తదను క్రమేణ. భద్రాసనస్థితివిధిప్రథితం విభూత్యా నిత్యాగ్నిహోత్రభవయా నిటలే మహీన్ద్రోః, ఆచన్ద్రతారక మధీశ్వరతానిధానం గోవింద దీక్షితగురుః కురుతే స్మపట్టమ్.''

మీది శ్లోకములలో జగ్గరాజనే దుష్టుడు కర్ణాట రాజకుటుంబమును చంపడం మొదలుగా వచ్చిన సంగతికి సంగ్రహమిది:-

కర్ణాట రాజ్యమున వీరవెంకటపతిరాయలు చనిపోయిన తర్వాత ఘోర కృత్య మొకటి జరిగినది. వెంకటపతిరాయలకు సంతానం లేదు. ఆయన భార్య గొబ్బూరి జగ్గరాజు కూతురు. ఆమె వెంకటపతిరాయలు బతికివుండగానే, ఎవర్తో కన్నకొడుకును తాను కన్నట్టు వెల్లడించి పెంచుకోసాగెను. వెంకటపతిరాయలు తన జీవితకాలంలో అతణ్ణి ప్రేమించలేదు సరిగదా, అవసానకాలంలో సర్దార్లు అందరియెదటా రాజ్యం తన మేనల్లుడైన చిక్కరాయలకు చెందవలసినదేగాని అతడికి చెందరాదని కూడా ఆజ్ఞాపించెను. పాపము! నాకు వద్దు మొర్రో అని మొరపెట్టుతున్నా వినక తన వేలి ఉంగరము మేనల్లుడి చేతికి పెట్టెను. వెంకటపతిరాయలు చనిపోయిన తర్వాత, ఆయన ఆజ్ఞప్రకారం చిక్కరాయలే రాజయ్యెను. దానితో కడుపుమండి గొబ్బూరి జగ్గరాజు కొందరు దుష్టులను చేర్చుకొని ద్రోహంచేసి ఆ రాయలను సకుటుంబముగా చెర పెట్టించెను. తన కూతురి దొంగకొడుకును రాజ్యాన నిలిపెను. చాలా మంది సర్దార్లు జగ్గరాజుపట్టున చేరిరి గాని పాపము! ధర్మాత్ముడు వెలిగోటి యాచమనాయడు, అన్యాయానికి అంజ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేయలేకపోయెను. జగ్గరాజుతో చేరలేదు. కానిరాజుకు కానికలు చెల్లించలేదు. తల్లి యెవరో, తండ్రి యెవరో తెలియరానివాడు, అన్యాయంగా రాజై కూర్చుంటే, కులగౌరవం గలవారు వొడిగివుండరనిన్నీ, వెంకటపతిరాయల ఆజ్ఞప్రకారం రాజు వేరనిన్నీ తెలియజేయడమేగాక, ఖైదీలో వున్న రాయల కుటుంబమును విడిపించేటందుకు కూడా యత్నాలు సాగించెను.

అక్కడ చాకలివాణ్ణి తన వశం చేసుకొనెను. వాడి చేతికి చీటి వ్రాసి యిచ్చి, ఖైదులో వున్న రాయలకు చూపించి యెట్లాగైనా ఆయన కుమారుణ్ణి యెత్తుకురమ్మని పంపెను. రాయలు ఆ చీటి చూచి చాలా సంతోషపడి పన్నెం డేళ్ళ తన రెండో కుమారుణ్ణి తీసుకుపొమ్మనెను. చాకలివాడున్నూ యెవరికీ తెలియకుండా ఆ కుర్రవాణ్ణి మురికిగుడ్డలతట్టలో పెట్టుకుని యాచమనాయడి దగ్గిరకు యెత్తుకువచ్చెను. ఈ సంగతి విని చాలామంది సర్దార్లు యాచమనాయడి పట్టు చేరిరి. జగ్గరాజు గుండెలలో రాయి పడెను. లంచాలిచ్చి సర్దార్లను తన పట్టు నిలుపుకుంటూ ఉండెను. రాయల కుటుంబమును మిక్కిలి ఇబ్బంది కలిగే యిరకటపు బందిఖానాలో బందోబస్తుచేసి జాగ్రత్తగా కాపలాకాయిస్తూ ఉండెను. యాచమనాయడు రాయల కుటుంబమంతా తెప్పించవలెననే యత్నంతో ఆ బంది ఖానా మనుష్యులను కొందరిని వశం చేసుకొనెను. వాళ్ళ ద్వారా ఒక రాత్రి బందిఖానా లోపలికి నేల సొరంగం తవ్వించి దానిగుండా లోపలివారిని బైటికి రప్పించే సందర్భంలో బైట ఫారా కిటాయిస్తూవున్న బంటువాడొకడు ఆ సొరంగంకంతలో దిగబడెను. పదిమందీ గగ్గోలుపడి జగ్గరాజుకు తెలిపిరి. పాపి, పరమచండాలుడు జగ్గరాజు, రాయలను, రాయలభార్యను, కొడుకును, కోడలును చిన్నబిడ్డను అందరినీ చంపెను. ఈ వార్తవిని లోకమంతా అట్టుడికినట్టు ఉడి కెను. జగ్గరాజును అందరు నిందించిరి. యాచమనాయడి పట్టు సేనాసన్నాహం హెచ్చెను. అప్పుడు చోళ పాండ్య రాజ్యాలు మిక్కిలి ప్రబలంగా వున్నవి. వారికి పరస్పరం విరోధం. యాచమనాయడు తంజావూరు ప్రభువైన అచ్యుతప్పనాయణ్ణి దర్శించి, అయన సహాయంవల్ల జగ్గరాజును జయించి తన వద్దవున్న రాయల కొడుకును రాజ్యాన నిలవబెట్టవలెననే కుతూహలంతో కొంత సేన తీసుకొని తంజావూరు ప్రయాణమయ్యెను. ఇది విని జగ్గరాయలు తహ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తహపడి భీతి పుట్ట అప్పుడు తంజావూరివారికి విరోధులుగావున్న పాండ్య రాజులను (తిరుమలనాయకుడో, ముద్దువీరప్పనాయకుడో అప్పటిపాండ్యరాజు) కలుసుకొని తమకు సహాయం చేయవలసినదిగా కోరెను. జగ్గరాజును తోడుచేసుకొని తంజావూరి వారిని జయించవచ్చును గదా అనే దురాశతో పాండ్యులు జగ్గరాజు పక్షం చేరిరి. తంజావూరు వస్తూవున్న యాచమనాయణ్ణి నడితోవలో చీకాకు పరచి హింసించడానికి సన్నాహం చేస్తూవుండిరి. ఈ వార్త మహామంత్రిశేఖరుడు, మహాత్ముడు అయిన గోవిందదీక్షితులవారు ఆలకించి, అచ్యుతరాయలకు యెరింగించి, కొదమసింహమువలె గండుమీరి వున్న రఘునాథనాయణ్ణి త్వరగా రాజ్యాభిషిక్తుణ్ణి చేసి, యాచమనాయడి పట్టు యుద్ధానికి పంపెను. శ్రీరంగ పుణ్యస్థలం ప్రాంతంలోనట ఆ యుద్ధం నడిచింది; రఘునాథరాయలే జయించెను. ఆ జయవార్తలు అనేక కావ్యాలలో వర్ణింపబడినవి. రఘునాథరాయల కుమారుడు విజయ రాఘువనాయనివారు రచించిన రఘునాథాభ్యుదయ మనే నాటకంలోని విధం:-

''అని పలుకు రఘునాథజననాథునకుం బ్రధానులు దినచర్యలు చదివిరట. యెటువలెను-

కమ్మనక్కణ. శ్రీమన్మహాచోళసింహాసనేంది, రామనోహరులైన రఘునాథనాయ, నయ్యవారికి నుత్తరాది గుంటూరి. యయ్యప్పరుసు (?) నారప్ప విన్నపము, లంచితనలవత్సరాషాఢశుద్ధ. పంచమీ పుష్యార్క పరిఘయోగమున, స్వామివా రాపళవానేరినగర, నామతీర్థము పురాణశ్రవణంబు, రామవిగ్రహపూజ రామ జపంబు, శ్రీమూర్తిదానాద్యశేషదానములు, గావించి విజయంబు గలుగ నక్షతలు, శ్రీవైష్ణవు లొసంగ శిరమునం దాల్చి, ఆదిత్య హృదయ జపానంతరమున, నైదాలుగడియలయపు డారగించి, భేరులు వేయించి పెండ్లికింబోవు, తీరునందగినముస్తీబు గావించి, యెదిరిపాళెంబున కెలుక సేయించి, కదలివచ్చి విజయగరుడాద్రినెక్కి, రాజభద్రగజాధిరాజంబు నెక్కి......మతిశాలి పురుషోత్తమయ నరసప్ప, జతగూడి నగరిమదాలసీల్ గనుక, నెదు రెచ్చరించుచు నేకపార్శ్వమున, మదగజంబెక్కి సమ్మదమున నడప, అస్తైప్పయశగప్ప

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యా పుత్రై యొక్క, మస్తేన్గుపై నెక్కి మక్కువ నడప,......చేరువనొకగంధ సింధురం బెక్కి, ఆరామదేవరాయలు చనుదేరఁ, దరతరమ్ములకును దగులైన కతన, నెజనమ్మఁదగిన కోనేటి కొండ్రాజు, కట్టరంగపరాజు కస్తూరిరాజు, మిట్టపాళెంపు సంబెట నాగరాజు, రామరా జలయౌకు రఘు నాథరాజు, మాను యౌబళరాజు మనుబోలురాజు, శ్రీరంగపతిరాజు శ్రీగిరిరాజు, విజయ రాఘవరాజు విట్టలరాజు, నందేల చిట్రాజు నారపరాజు, కందనవోల్ రాజు గడె తిమ్మరాజు, కాలువరాజు నాకడప రాజులును, పాళెల రాజులు పంట రాజులును, శ్రీపతివారు కై జీతంపు దొరలు, జూపల్లివారు దేసురిరెడ్డి తెగలు, మామమూర్తెప్ప కుమారరంగయ్య, పామినాయనివారు బలుమూరివారు, మండువ వారు కంబము కొండవీటి, కొండపల్ రెడ్లు నంకుసరావువారు, సౌదలఁబచ్చిమల్లి పదాళిగట్జి, మాదన— పెరుమా మొదలారి, మొదలయిన గడిదొరల్ ముందఱ నడపఁ, గదనరంగమునకుఁ గదలిపోపుటకు, ...అమ్మలచేతఁ జేయ మ్మలచేత, దుమ్మలచేత దోదుమ్మలచేత .... పోరిలో సమసె గొబ్బురి జగ్గరాజు, పాతె మూఁకల వెంటఁబడి మాకరాజు, ... పిడివడి పాతె రావిళ్లమాదన్న, మధుర వారిని గూర్చి మమ్మిఁతసేసె. విధియంచుఁ దనపాలి విధిదూఱుకొంచు. దొరలెల్ల నవ్వఁగాఁ దుండీరవిభుఁడు పరువెత్తెఁ దన చెంజిపట్ట ణమునకు,......విరిగి పాఱఁదొడంగె పీరపనేఁడు, జయలక్ష్మి చేపట్టి స్వామివార పుడు. దయమీఱఁగా ధర్మదారవట్టించి, బంగారు బొమ్మను బాండ్య భూపాలుఁ, డింగితవేదియై యిచ్చిన మెచ్చి. తంజాపురముచేరి...... ఆ ముహూర్తమునఁ బట్టాభిరామాభి, రామమై మించు శ్రీరామ సౌధమునఁ. జలువ రాజగతిపై జాలువా పసిఁడి. ... పేరోలగంబున్న, ఆరతులెత్తి వారని వ్రాసిరాగఁ, గొలువులోఁ జదివించుకొని స్వామి వారి. బలపౌరుషములెంచి పాచ్చావువారు, సమయోచితోక్తు లఁజాల లాలించి, తమ ముద్రచేఁ గాకితముశిఖాచేసి, ఘనముగా మీకుడుగరలు గట్టించి, హనుమోజిపంతుల నంపించినారు, ఇటువలెఁ దచిన దిక్కడి కార్య, మటుగాన నెజిఁగుండ ననధరించేది.''

మరిన్ని, యింతకు ముందే యీ రఘునాథనాయడు పారసీక రాజుకు, నేపాలరాజు వోడిపోయి తన్నుశరణువేడగా అభయమిచ్చి యుద్ధంలో ఆ పారసీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుణ్ని వోడించి నేపాల రాజును తిరిగి రాజ్యమున నిలిపినట్టు బహు గ్రంథాలలో కలదు. ఆ సందర్భంలోనే రఘునాథరాయలు సముద్రంలోని పట్నం వొకటి సంపాదించినాడట. పారసీకరాజు, నేపాళరాజు అంటే యెవరో! తురకరాజులయి వుందురేమో!

రఘునాథరాయలకు రాజ్యంకట్టి అచ్యుతప్పనాయడు శ్రీరంగంలో వసించి శ్రీరంగేశ్వరస్వామి నారాధిస్తూ క్రై శ. 1616 ప్రాంతమున పరమ పదం పొందెను. గోవిందదీక్షితులవారు రఘునాథరాయల రాజ్యారంభకాలంలో కొన్నాళ్లు జీవించివుండిరి. తన అర్ధాసనమిచ్చి రఘునాథరాయలు గోవిందక్షితుల వారిని ఆరాధించేవాడట. సంస్కృతభాషకు, తెలుగుభాషకు రఘునాథనాయని కాలంలో కలిగినంత మహాదశ, ఆ రెండుభాషలు పుట్టిన తర్వాత మరియెప్పుడూ కలగలేదనడం పొగడి చెప్పడం కాబోదు. బ్రాహ్మలకు, వారి వైదికవిద్యలకు ఆయన కాలంలో కలిగిన గౌరవం ఇంతని చెప్పజాలను. అందరు సోమయాజులే, అందరు కవీశ్వరులే, అందరు శాస్త్రకర్తలే, కవిత్వంలో సంగీతంలో మహాప్రజ్ఞ గల స్త్రీలు ఎందరెందరు వుండేవారు! ఓహోహో! మన విద్యలకు అప్పుడు కలిగినదశ రాబోయే కాలంలో ఇకరాబోదు. అట్టి విద్వాంసులిక పుట్టబోరు. అట్టి కావ్యాలిక వెలయబోవు. పొగడడం పోనిచ్చి నిజమైనా చెప్పేటందుకు నాకు శక్తి చాలదు. ఆ రఘునాథనాయని ఘనత ఆ కాలపు మహాకవులే సరిగా వర్ణింపలేమని చెప్పుకొన్నారు. ఆ మహాప్రభువును గూర్చి ఆ కాలపు కవీశ్వరులు వర్ణించిన వర్ణన కొంత వివరిస్తాను:- గోవింద దీక్షితులవారు ''సంగీతసుధ'' పీఠికలో రఘునాథనాయడు సంగీత శాస్త్రం లక్ష్య లక్షణ సహితంగా నేర్చిన మహా పండితుడనిన్నీ, జయంత సేనాదిరాగములను, రామానందాది తాళములను, క్రొత్తగా సృష్టించినాడనిన్నీ పొగడినారు. ఆయన కోరికమీదనే రఘునాథ రాయలు సంగీతసుధ రచించెను. కవిత్వంలో అసాధారణప్రజ్ఞ గలవాడని ఆ కాలపు కవీశ్వరు లందరూ యేకగ్రీవంగా చెప్పినారు. ఒకరుచెప్పడం యెందుకు? ముద్దులు మూటలుగట్టే ఆయన గ్రంథాలే చెప్పుతూవున్నవి. రాజులనేకులు దొంగ కవులలోనివారేగాని రఘునాథనాయడు అట్టివాడనడానికి నోరాదడం

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదు. ఆయన కాలంలో రచింపబడిన కొన్ని గ్రంథములనుండి కొన్ని భాగములు యెత్తిచూపుదును:-

గోవిందదీక్షితులవారి సాహిత్యసుధ పీఠికలో:—

శ్లో॥. తత్రేందిరామందిర నామధేయే సభానిశేషే సహ మంత్రివర్గైః। కవిప్రకాండై రపి కాళిదాస మయూరసౌమిల్లమురారిదేశ్యైః॥ కర్ణాటకాంధ్రద్రమిళ ప్రబంధనిర్మాణ విద్యానిపుణైశ్చకైశ్చిత్। వాగ్గేయకారప్రముఖై రనేకైర్విచిత్ర గీతాదికళాప్రవీణైః అస్తేఽధిభద్రాసనమచ్యుతేంద్రతనూభవ శ్రీరఘునాథభూపః। ఆజ్ఞప్తి మేనాం శిరసా ప్రగృహ్య ప్రావేశయత్సోఽపి బుధాన్సమస్తాన్। మంత్రాక్షతాలంకృతపాణిపద్మాన్ ఫలోపహారాంచిత పూర్ణకుంభాన్ । విలోక్య దూరే విబుధాన్ ప్రణమ్య మంత్రాక్షతాన్ మూర్ధ్నిముదా విధాయ । క్షోణీసురావః కుశలంనుకచ్చిత్ పుత్రేషుదారేషు తపోభరేషు। అప్యగ్నిహోత్రవ్రతసాధనాని సుఖాని కిం సంప్రతి గోధనాని । ... ఇతీరితంవాక్య మిమే శిశమ్య ముదాఽవదన్ భూమిభృదాశయజ్ఞాః । ఆసేతుభాగీరథిభూమిభాగా దభ్యాగతానా మవనీసురాణాం। అన్నైస్సువర్ణైరపి వస్త్రజాతై స్సంధయానాంచపంసు ప్రదానైః। ఆతన్వతో రక్షణ మాదరేణ తవైవ రాజ్యే వసతాం చిరం నః । భవత్కటాక్షై రభిరక్షితానాం క్షేమం సమస్తీతి కి మత్ర చిత్రమ్ । ....
పూర్వం సమేతా వయ మత్ర యుష్మత్పితామహం చెవ్వమహీ మహేంద్రం। ఆశీర్భి రానందయితుం తదగ్రే త్వయ్యాదదానేఖురశీషు కేళీం। తదా భవంతం సవిలోక్య హర్షాదస్మా న్మదావాచ మిమా మవోచత్ । అస్మాక మేతేన భవే త్ప్రతిష్ఠా ధర్తుంసమర్థశ్చస ఏషరాజ్యం। ఆశీర్విశేషాచ్చినచెవ్వనేతు రాసీరిదానీమధిక స్తతోఽపి । కృపాణికాఖేటక నైపుణేన గజస్యచాకర్షణ చాతురీభిః! సంగీతసాహిత్యకలావిలాసై ర్భాషాప్రబంధేషుభృశంపటిమ్నా। చిత్రానువృత్త్యా చిరమచ్యుతేందు రమందమానందభరం బభార।తదీయధర్మాన్ పరిపాలయం స్త్వం చోళావనీం పాలయసి ప్రకర్షాత్। శ్రీరామసేతా వపికుంభఘోణే శ్రీరంగధామన్యపి రామభద్రం। దేవంప్రతిష్ఠాప్య తదోన్నతాని ప్రాకారసద్గోపురమంటపాని।...
చంపేశితుః పంచనదేశ్వరస్య శ్రీధేనునాథస్య మహేశ్వరస్య। శ్రీ శ్రీనివాసస్థల

తొడిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీమ్నినిష్ఠో శ్రీరంగనాథస్య వరప్రదాతుః। మహత్తరం మండపమాదధాత్త్వం శ్రీకుంభఘోణేశ్వరగోపురాగ్ర్యం। హేమాద్రికల్పప్రతిపాదితాని ముహుస్తులా పూరుషపూర్వకాణి। దత్తైస్త్వయార్థైః పరితుష్టచిత్తాశ్శేషు కాశ్యామఖిలేచ దేశే। భవజ్జయస్తంభ ని (?) ద్విజేంద్రాః కృతాగ్ని హోత్రాః కృతినోజయంతి। నిత్యాన్నదానం కురుషేద్విజానా మసంఖ్యకానామనివారితస్త్వం । సంపాద్యసేనాం బహుధాత్యుదగ్రాన్ జిత్వాసపత్నా నపి భూమిపాలాన్। సముద్రమధ్యాగ్రయిణ స్సమస్తాన్ క్షిప్రాన్నిరాకృత్య సుఖం విధత్సే । శ్రీపారిజాతాహరణప్రబంధం చిత్రంచ వాల్మీకిచరిత్రకావ్యం॥ తథాచ్యుతేంద్రాభ్యుదయం గజేంద్రమోక్షం చరిత్రంచ నళస్య చిత్రం। శ్రీరుక్మిణీకృష్ణవివాహ యక్షగానం ప్రబంధా నపి నైకభేదాన్। నిర్మాయ వాగ్భిర్నిపుణార్థభాగ్భి ర్విద్వత్కపీనాం విదధాసి హర్షం।

గోవిందదీక్షితులవారి కిద్దరు కుమాళ్లు. యజ్ఞనారాయణ దీక్షితులని, వెంకటేశ్వరదీక్షితులని. ఇద్దరూ తండ్రిని మించిన కొడుకులు. యజ్ఞనారాయణ దీక్షితులు సాగ్నిచిత్సర్వక్రతుయాజి. ఈయన రఘునాథనాయని చరిత్రమే సాహిత్యరత్నాకరము, రఘునాథభూపవిజయము, రఘునాథవిలాసనాటకము అనే గ్రంథములుగా రచించెను. రఘునాథనాయని కీ మహాకవి శిష్యుడట! కావ్య నాటకాలంకారసాహిత్యము రఘునాథనాయని దగ్గిర శిష్యుడై నేర్చుకొని తాను గురుదక్షిణ యీయవలసి వుండగా, రఘునాథరాయలే తనకు, కర్ణాలంకారములు, తన పదకము, పాదాంగదము, కంకణము బహుమతి చేసెనని యీతడు సాహిత్యరత్నాకరములో చెప్పినాడు. యీతడు మహాకవి. సాహిత్యరత్నాకరము అద్భుతకావ్యము. ఇట్టి జగజెట్టి పండితుడే రఘునాథరాయల శిష్యుడనని చెప్పుకొన్నాడే! ఆహా!

శ్లో. ''పాతంజలం భాట్టమతంచ తర్క మద్వైతరాద్ధాంత మవైమి కింతైః, ప్రబంధసందర్భభరైః కవిత్వవిద్యా మిదానీం విశదీకరోమి. ఉక్త్యా కియత్యా ప్యయ ముక్తిధాటీపుష్యత్ప్రబంధో రఘునాథభూపః, వ్రజే న్మదం వ్యోమధునీపతంస శ్శంభుర్నకిం హృష్యతి శంఖతోయైః ... అతో యతిష్యే న గుణానశేషానస్యాభిధాతుం రఘునాథనేతుః। కింతు స్థితాం కావ్యకృతిచ్ఛలేన

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్యవిద్యాం సఫలీకరోమి॥ దేవ్యా గిరా మవతరస్య దిశే న్మదుక్తి స్స్వల్పాపి తస్య రఘునాథవిభోః ప్రమోదం। భక్త్యా సుధాసవసుమాభరణస్య శంభోర్దుత్తూరపుష్ప మివ దీనజనోపనీతం। యామద్వయేన యదునేతరి పారిజాత మాజీహర త్సరస మచ్యుతభూపసూనుః॥ కావ్యం తదత్ర విబుధై స్తు కథంకంథ చిదాలేఖి చిత్ర మవధాయ ఫణీంద్రకల్పైః।...కావ్యాలంకృతి నాటకాదికలనాపాండిత్య మత్యద్భుతం సర్వజ్ఞో రఘునాథ భూశతమఖో య స్యోపదిశ్యస్వయం। ఆదాతుం గురుదక్షిణా మభిమతా మర్థ్యే ఽప్యహో దత్తవాన్ స్వంకర్ణాభరణం నిజంచ పదకం పాదాంగదం కంకణమ్.''

వెంకటేశ్వరదీక్షితులు పూర్వోత్తర మీమాంసలలోను, సంగీత శాస్త్రములోను. కవిత్వములోను అఖండుడు. సర్వతంత్ర స్వతంత్రుడు, సాగ్నిచిత్యాప్త వాజపేయయాజి, సాహిత్య సామ్రాజ్య, శుల్బమీమాంసా, కర్మాంతవార్తిక, వార్తికాభరణ, చతుర్దండిప్రకాశికాదులు ఈయన కృతులు. మహాకవీశ్వరుడైన నీలకంఠదీక్షితులవారి గురువు. కావ్యదర్పణము, కర్పూరవర్తిక, తంత్రశిఖామణి, కమలినీకలహంసిక, రుక్మిణీ పరిణయము, ఆనందరాఘవము, మొదలుగా యెన్నెన్నో మహాగ్రంథములు రచించిన రాజచూడామణిదీక్షితులున్నూ రఘునాథరాయల సభాస్థానమం దున్నవాడే. ఈయన రత్నఖేటదీక్షితులవారి కుమారుడు. విశ్వజిద్యాజి, అర్ధనారీశ్వరదీక్షితులవారి శిష్యుడు. వేంకటేశ్వరదీక్షితుల ఆజ్ఞలోనివాడు. గ్రంథవిస్తరభయముచేత యీ దీక్షితకవీశ్వరుల చరిత్ర ఎంత చెప్పవలెనో అంతా చెప్పలేదు.

రఘునాథరాయలు స్వయముగా రచించిన కృతులు:- తెలుగున:- పారిజాతాపహరణము, వాల్మీకి చరిత్రము, అచ్యుతేంద్రాభ్యుదయము, గజేంద్ర మోక్షము, నలచరిత్రము, రుక్మిణీ పరిణయ యక్షగానము, రామాయణము మొదలగునవి. సంస్కృతమున:- రామాయణసార సంగ్రహము, భారతసార సంగ్రహము, సంగీతసుధ, సాహిత్యసుధ, భరతసుధ మొదలయినవి. తెలుగు ప్రబంధములలో వాల్మీకి చరిత్ర, రామాయణము గొప్పవి. ఈయన కవితా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాతుర్యమును గూర్చి యిప్పుడు వ్రాయజాలను. ఒక పద్యము, గద్యము మాత్రము ఉదాహరిస్తాను-రామాయణమునుండి:-

"సీ॥ నా పాలిపెన్నిధి నా కులదైవంబు, ననుఁగన్నతండ్రి నన్ మనుపునేత, నా ముంగిట నటించు కామధుగ్ధేనువు, నా దండనుండు కుందనపుఁగొండ, నను నెల్లెడలఁ గాచికొను మేటివిలుకాఁడు, ననుఁ గృపారసముచేఁ దనుపుఘనుఁడు,...
గీ॥ నాదుసారస్వతాబ్ధి యానందమొందఁ, జలుపుచంద్రుండు శ్రీరామచంద్రుఁ డెలమి, నాదు కలలోనఁ బొడకట్టి మోద మలరఁ, బలికెఁ గృతిసేయు మని కవి ప్రవరులార!"

గద్య॥ ఇది శ్రీరామచంద్ర సాంద్రకరుణాకటాక్ష లబ్ధసిద్ధసారస్వతవిశేష, నిరర్గళవాగ్వైభవశేష, సరస సాహిత్యకళాభోజ, సత్య సంభూషితముఖాంభోజ, సకల సామ్రాజ్య ధౌరేయ, నిత్యవితీర్ణిధారారాధేయ, నిరతాన్నసత్త్రిసంతోషి పంచాశత్సహస్రభూసుర, బహువారాపత్తితమహాదాన వైభవానత్తితకీర్తిభాసుర, నిజనామాంకితాకళంక వస్తుసమగ్రబహుళాగ్రహారభూషిత చోళధరామండల, నిఖిలభోగవిభవవినిర్జితాఖండల, సాధిత సముద్రాంతరద్వీప, పరనృపాల సంస్తుతప్రతాప, నేపాలభూపాల స్థాపనాచార్య, కర్ణాటరాజపూజనీయధౌరంధర్య, రామసేతు, శ్రీరంగ, విజయరాఘవపుర, కుంభఘోణాది దివ్యస్థల ప్రతిష్ఠాపిత రామభద్ర, సర్వజన సంభావిత గాంభీర్యముద్రావినిర్జిత సముద్ర, సదాశ్రితభరణ దీక్షాదక్ష, దక్షిణసింహాసనాధ్యక్ష, రాజాధిరాజ సన్నుతాసాధారణ శౌర్య, దిగంతర ప్రసిద్ధతరౌదార్య, సుజ్ఞానజనక, సతతసంసేవిత జనక, పోషితవిద్వత్క వియూథ, భువనశోభితగుణసనాథ, బలవత్పరిపంథి గృహీత సామంతమహీకాంత విమోచన శ్లాఘనీయబాహాబల, మూర్తమాంబా గర్భశుక్తిముక్తాఫల, చిన చెవ్వయాచ్యుతనృపాలపుత్త్రి, సజ్జనస్తోత్రపాత్ర, రూపరేఖావిజితసుమసాయక, సకల ధర్మసంధాయక, రఘునాథనాయక ప్రణీతంబైన శ్రీమద్రామాయణంబున విబుధజనవినుతవివిధకథా శాఖాప్రకాండంబగు బాలకాండంబునందు ద్వితీయాశ్వాసము."

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృత రామాయణ సంగ్రహము—

"శ్లో. శ్రీచెవ్వయాచ్యుతనృపాలవరాత్మజన్మా రామైకభక్తి నిరతో రఘునాథభూపః, యద్విస్తరేణరచితం మునినా తదేవ రామాయణం నిపుణ మిచ్ఛతి సంగ్రహీతుం. నవ్య కావ్య సమారంభా ద్వరం తస్యైవ సంగ్రహః, తదేవ కిల లోకానాం కల్యాణం కలుషాపహం. రామస్య చరితే చేతో రమతే మమ కేవలం, ఆస్తికిందేవతారత్న మస్య దీదృగ్గుణాన్వితం. పట్టాభిషేకపర్యంతం త్వరయా శ్రోతుమిచ్ఛతాం. హితంభక్తిమతామేతదలసానాంచ సమ్మతం. శ్రీరామభద్రచారిత్ర పారాయణపరాయణైః, ఘటికాత్రయమాత్రేణ ప్రత్యహం శ్రూయతామిదమ్."

ఈ రాజరత్నము తాను రచించిన రామాయణమును మధురవాణి అనే వేశ్యచేత సంస్కృతంలోనికి మార్పించెను. మధురవాణి సంస్కృతాంధ్ర కవిత్వములోను, సంగీత విద్యలోను, మహా నిపుణురాలు. ఆమె వాఙ్మాధుర్యము మెచ్చి రఘునాథనాయకుడే మధురవాణి అని బిరుదుపేరు బెట్టెను. "శ్లో॥ చతుర మధుర వాణీంసమ్య గాకర్ణ్య యస్యాస్సదసి మధురవాణీనామదత్తంత్వయైవ, సరసకృతివిధాయాం సాధుమేధావిశేషా స్వధికపటురశేషాస్వంబుజాక్షీషు సైషా."

రఘునాథరాయల సభకు వీణావాదనములో ఆరితేరినవారు, శాస్త్రము లెరిగినవారు, సరసకవిత నేర్చినవారు, పువుబోండ్లువచ్చి తమతమ నైపుణ్యమును చూపుతూ వుందురని, మహా స్వారస్యముగల కావ్యరచనలో పండబారిన తమ కీర్తిని ప్రకాశింపజేస్తూ వేలకొలది స్త్రీ రత్నములు ఆయన ఆస్థానమున వుందురని ఆమె వర్ణించినది. ఈ క్రింది శ్లోకములు మధురవాణి చాతుర్యము మొదలయిన విషయములు కొంత తెలుపును: "చాతుర్య మేతి కవితాసు చతుర్విధాసు వీణాకలాప్రకటనే భవతి ప్రవీణా, ప్రజ్ఞామియం నిపుణ మంచతి పాణినీయే మేధాం వ్యనక్తి బహుధా వివిధావధానే. వీణాగానకలా వినోదసమయే ధృత్వా సమస్యాశతం సద్యస్సంసది సాధు పూరయతి యా దత్తాః కవీంద్రైస్తయా...విపంచికాయాం చతురాః ప్రగల్భాశ్శాస్త్రేఽతిదక్షా స్స్వరసప్రబంధే, సమీప మేతస్యసమేత్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేఽపి సుభ్రూజనా స్స్వస్వ కలావ్యవృణ్వన్... సర్వోత్తరస్వాదిమసంస్కృతాంధ్ర ప్రబంధ నిర్మాణపచేళిమాని, యశాంసి భూయాం స్యవతారయంత్య స్సహస్రశ స్సంతి సరోజనేత్రాః.''

పై సందర్భములను బట్టి యీ మహారాజు ఎప్పుడూ వేశ్యల ఆటపాటలతో ఆనందిస్తూ శృంగార రస సముద్రములోనే మునిగి తేలుతూ వుండేవాడని తలచరాదు. ఈయన రాజఋషి-మహాత్ముడు, అఖండ రామభక్తిగల భక్తాగ్రేసరుడు. ప్రతిదినము యాభైవేల బ్రాహ్మణులకు అన్నదానముచేసేవాడట కాదా! ఎన్నెన్నిచోట్లనో శ్రీరామమూర్తిని ప్రతిష్ఠచేసి గొప్పగొప్ప దేవాలయాలు కట్టించినాడట కాదా! తెలుగులో యీ మహా ప్రభువు కృతి పొందిన గ్రంథములకు లెక్కలేదు. కృష్ణాధ్వరి అనే కవిశ్రేష్ఠుడు బహు గ్రంథాలు ఈయన పేర రచియించెను. నైషధ పారిజాతీయ మనే ద్వ్యర్థి కావ్యములో యీ విధంగా చెప్పినాడు: — "సీ॥ నవరస శ్రీరఘు నాథభూపాలీయ, నామభామాభీష్ట నాయకుండు। పారిజాతా...హ్వాయకావ్య, పర్యాస్వయంవర వల్లభుండు। కల్యాణ కౌముదీ కందర్ప నాటక, కన్యోద్వహన బద్ధకంకణుండు। అమరు కాహంకార హారి భంగీక శృం,గార సంజీవినీ కాముకుండు। తాళ చింతామణీ వధూతత్పరుండు। మంచిజామాత రఘునాథ మనుజనేత। తెలియ నైషధ పారిజాతీయకృతియు। నేగురకృల చెల్లెలై హెచ్చుననుచు.''

చేమకూర వేంకటకవి సారంగధర చరిత్ర విజయవిలాసములు తెలుగు దేశమునకు చేరి యీవరకే వెల్లడి అయినవిగనుక వాటిని గురించి అందరూ యెరిగే ఉంటారు. యీ పుస్తకం చదివిన తర్వాతనే విజయ విలాసపు పీఠికకు అర్థం స్పష్టంగా తెలుస్తుంది. ఎన్నని ఉదాహరింతును! విజయవిలాసం పీఠికలో మరికొన్ని విశేషాలున్నవి చదివి చూడండి. కర్ణాట రాజప్రతిష్ఠాపన విషయం నిగూఢముగా వర్ణించినాడు. మట్ల అనంతరాజుగారి సంస్థానంలో వుండే కొంటె కోణంగి కవి చౌడప్ప యీ రఘునాథరాయల ఆస్థానానికి వచ్చి ఆ విద్యా విలాసములు దర్శించి ఆశ్చర్యపడిపోయినాడు. చూడండి :— క॥ నేరుతు నని మాటాడను। వారిజభవుసంతవాని వశమా తంజా। వూరిరఘునాథనాయని। గారి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సభను కుందవరపు కవిచౌడప్పా॥ అన్నాడు. రఘునాథనాయని కుమారుడు విజయ రాఘవనాయుడు రచించిన ''రఘునాథనాయకాభ్యుదయ'' మనే ద్విపద కావ్యంలో రాచనగరు వగైరాలు వర్ణింపబడిన విధం :-

''ఘనతరమదగజఘటలచే నలరు। పెనులాగడపుఁ బనిపెద్ద బవంతి।... హురుమంజితేజీల। నిరుపమంబగు పటాని బవంతి సెజ్జ। ప్రతిలేక నగరిసంప్రతికరణములు, జతగూడి వానియు విశాలశాలయును। తరతరంబులు వేణుదండముల్ పూని। గురిగొల్ల లున్నట్టి కోణెవాకిలియు। రాణువలోఁగల రాజులుదొరలు। శ్రేణులై యున్న లక్ష్మీవిలాసంబు। చిసచల్వరాతిచేఁ జెలఁగిసింగంపుఁ। బనివైఖరులఁ గసుపట్టు వాకిలియుఁ। జెంగటిపున్నాగ శీతలచ్ఛాయ। రంగైన యచ్యుతరంగకూటంబు। లలితనాకపురీవిలాసగేహంబు। కులగిరిఁ బోలులాఁగులచప్పరంబు। కవివర్ణనీయ మౌగరడికూటంబు। నవరత్నమయమైన నాటకశాల। మదనావతారుడై మన్నారుఁ డున్న। మదనగోప విలాసమందిరాంగణము। పట్టాభిరామునిభావచిత్రంబు। గట్టి బంగారు చెక్కడపుఁజప్పరము । నీలంపుఁజాయలు నీడలుదేరఁ। జాల విప్పై యొప్పు *చల్వరాజగతి। గలిగిరెండవపుష్పక విమాన మనఁగ। నలరు శ్రీరామ సౌధాధిరాజంబు। విజయ చిహ్నములచే వెలయుచునున్న। విజయభవనరాజవేదికాస్థలిని। కంచుకివర్గంబు గాచియున్నట్టి। కాంచనోరుకవాటఘటిత మార్గంబు। చంద్రకాంతపువింతసంతనపనుల। సాంద్రమై విలసిల్లు జగతిమీఁదటను। పగడాలజగడాలబటుపుకంబములు। మగరాలనిగరాలమదన చేతులును। జిన్నారి దంతంపుఁజేరుళ్ళతుదలఁ। జెన్నారమలఁచినజీని పత్తులును। పైగోవకెంపురా పనులుబోదియలు। బాగైనపచ్చరాపలక పైకప్పు। ఇంద్రనీలంబుల నెసఁగు లోవరియు। చంద్రిక వెదఁజల్లు చలువగోడలను।.........మేలైనపటికంపు మెటికలు గల్గి। కదనంబులోఁ జోళగని (?) గెల్చినట్టి। పోలికల్ నేపాలభూపాల

---

* 16 మూళ్ళ పొడుగు, 13 మూళ్ళ వెడల్పు, $1\frac{1}{2}$ మూర యెత్తు గలిగి నిగనిగలుదేరుతూ, శ్రీరామ సౌధమున నల్ల చల్వరాయి యిప్పటికిన్నీ కలదు. ఇంతకంటె తక్కువది వేరొక మండపమున కలదు. బృహతీశ్వరుని కోవెలమీద యింకొకటి కలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8115

కునకు। దొరతనం బిచ్చినదోర్విలాసములు। దురములో నల్లపాండ్యతుండీర పతుల(। జేరి గెల్చినగెల్పు సింహాసనమున। నారామదేవరాధ్యుల నెల్పుటయును। మొదలైన విజయముల్ ముద్దులుగుల్క(। బదరక వ్రాసిన భావముల్ మెఱయ। నిందిందిరాలక యిందిరారమణి। కంఠించిన వేడుకల(గటారింప। రమణీయ మగునిందిరామందిరంబు। మొదలైన గృహరాజములుగల్గి రాజ। సదన మప్పుర మున(జాల నొప్పారు......రాజమూర్ధన్యు(డారఘునాథశౌరి। రాజితంబగు నిందిరామందిరమున.........బిరుదుపాత్రలు విజృంభించియారాజ। వరుని ముందరనిల్వ వారిలోపలను । బదచాళి గొనియె రూపవతీ వధూటి। గొదలేక పేరణిగొనె చంద్రరేఖ। మిక్కిలికోపుల మెరవడి(జూపి। జక్కిణి వినిపించె శశిరేఖయపుడు। (లోకనాయిక కీరవాణి మొదలగువారు) మురళి రబాబు తంబుర దండెచెంగు। స్వరమండలంబు రావణహస్తమన(గ। విలసిల్లుజంత్రముల్ వేర్వేఱ(బూని, వెల(దులు కొందఱు వినిపించిరపుడు। భువిమెచ్చనచ్యుతాభ్యుదయ కావ్యంబు। నవరసచిత్రంబు నలచరిత్రంబు। హరువైన పారిజాతాహరణంబు। మెరవడి(జూపువాల్మీకి చరిత్ర జానకీకళ్యాణ చాటుకావ్యంబు। తానిర్వహించిన తక్కిన కృతులు। కొందఱు వినిపింప(గొందఱు తగిన। సందర్భముల సమస్యలు సేకరింప। నెదుట సంగీతసాహిత్య నాట్యములు। మొదలైన విద్యలు మూర్తీభవించె......ముద్రికాభరణంబు ముత్యాలయొంట్లు। భద్రమౌ శ్రీరామ భద్రతాళియును। ధరియించి నామతీర్థమునకు వచ్చు। తఱిని...। లక్ష్యమౌలక్ష్మి విలాసంబు చేరి। పావనంబగు గురుపాదద్వయంబు, సేవించి వారిచే సెలవు గైకొంచు(, గపిలధేనువునకు గ్రాసమర్పించి, కపురైనయొకజముఖానము మీ(ద(। జేరి పద్మాసనాసీను(డై యుండి. పౌరులు గొల్వ దర్పణము చూచుచును। తిరుచూర్ణరేఖతో(దిరుమణి నుదుట। ధరియించి మేనద్వాదశపుండ్రములును। సవరించి మౌక్తికజపసరం బూని। ప్రవిమలాష్టాక్షరీపరమజపంబు।......... ప్రకటవైభవ మొప్ప రాజగోపాలు। నకు(దిరువారాధనము సాంగముగను.''

రఘునాథాభ్యుదయ నాటకంలోని జమాకర్చులెక్క : —

అట్టపణరంగయ లెక్కవినిపించుట :— ''చిదంబరనాథ మొదలారి మీద మూడులక్షల మాళ్లకు చెల్లురెండు లక్షలున్నూ, ముప్పైఅయిదువేలుగాక

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పార్శ్వనిల్వ పదిహేనువేలున్నూ, శుద్ధనిల్వ యాభై వేలున్నూ; అంతునిల్వ అరవై అయిదువేలున్నూ, కుబుసం లక్ష్మయ్యమీద మణియం మనోవర్తి రెండు లక్షలున్నూ, యాభై వేలకు రొఖ్ఖచెల్లు లక్షాయాభై వేలు, ధాన్యానచెల్లు యాభై వేలు, అంతు రెండు లక్షలు గాక నిల్వ యాభై వేలు. నాచమాశిమీద కరతౌరలు లక్ష వరహాలకు రొఖ్ఖచెల్లు యెనభై వేలు కాక నిల్వ యిరవై వేలు. కోనేటిపిళ్లమీద సుంకం పద్దెనిమిది వేలకు చెల్లు పన్నెండువేలు కాక నిల్వ ఆరువేలమాళ్ళు. అంతునిల్వ లక్షానలభై యొక్క వేలమాళ్ళు".

ఆ మహాప్రభువుమీద చెప్పబడిన సమస్యలు వందలు! ఒక్కటి:-

''శ్లో॥ కతి కతి నక్షితిపతయః కిం తే రఘునాథనాయకాయంతే। భువి బహవఃకిల తరవః కింతే సంతానపాదపాయంతేః.'' అరవంలో తిరువైయార్ పురాణం మొదలయిన వెన్నో గ్రంథములు యీ రాజేంద్రుని ఆదరణమీద రచింపబడినవి. "తంజావూరిపాట'' అని యిప్పటికి చెల్లుతూవున్న సుప్రసిద్ధి ఆనాడు మనరఘునాథరాయాదులు పుట్టించినదే

రఘునాథనాయనివారి కుమారుడు విజయరాఘవనాయడు. ఈయన సర్వ విధముల తండ్రినిబోలిన మహాపురుషుడు. మహాభోగి, మహాత్యాగి, అతిసుందరుడు. ఈయన చిరకాలం జీవించి యుద్ధంలో మృతిపొందినాడు. ఈయన కాలంలో యెందరెందరో వేశ్యలు సంగీతసాహిత్యములలో, కవిత్వములో బహుప్రసిద్ధి చెందినారు. శతక్రతుశ్రీకుమార తాతాచార్యులవారు ఈయన గురువు. శ్రీరంగవిమానదర్శనార్థమై యీయన, చుక్కలంటేటట్టు కట్టించిన మేడ యిప్పటికీ చెక్కుచెదరకుండా వున్నది. కాని కొన్నాళ్లకిందట గవర్నమెంటువారు కొన్ని అంతస్థులు తీసివేయించినారు. తంజావూరు, దివాణం, నగరు, యీప్రభువు మిక్కిలి పెంపొందించినాడు. రాజగోపాలస్వామికి, మన్నారు దేవునికి అనేక కైంకర్యములు నడిపించినాడు. ఈయన రచించిన రఘునాథ నాయకాభ్యుదయంచివర వున్నవిధం:- ''అని హేమకమలా సహాయుని పేర... తన తండ్రియే కులదైవం బటంచు, ననిశంబు గొల్చు మహారాజయోగి, శత సహస్రాధిక సకుటుంబవిప్రసతతాన్నదాన దీక్షాధురంధరుండు, జీర్ణకర్ణాటక

ఠౌడీమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(శ్రీరంగరాయ, పూర్ణసింహాసనాభ్యుదయప్రదాత) సింహాసనంబు, పూర్ణించి నిలిపిన పురుషరత్నంబు, కమనీయరుక్మిణీ కళ్యాణముఖ్య, సమధిక నాటకసం విధాయకుఁడు॥'' చెంగల్వకాళయ అనే కవీశ్వరుడు ఈయనపేర అనేక కావ్యములు రచించినాడు. రాజగోపాల విలాసమనే కావ్యములో ఉన్న విధం:—

మ॥ చతురంభోధిపరీతభూవలయవాస్తవ్యావనీదేవతా,
తతులభ్యంజనభోజనాదులను మోదంబందఁగాఁబ్రహ్మసం
తతిఁబాలించు నృపాలుఁడీతఁడని నిత్యప్రీతుఁడై బహ్మమ
త్కృతినాథున్ విభవాయురున్నతుల సత్కీర్తుల్గనంబ్రోచుతన్॥

సీ॥ ఒక్కొక్కయెడఁ జీనిచక్కెర పానకం బానిన ట్లాహ్లాదమావహిల్ల, ఒక్కొక్కయెడఁ దావి నెక్కొనవిరవాది సరములెత్తినరీతిఁ బరిమళింప, ఒక్కొక్కయెడఁ జవులుప్పతిల్లఁగ మందమారుతంబులు వీచుమహిమ చెలఁగ, ఒక్కొక్కయెడ మేనఁ జొక్కు సంపాదించు వెలఁదివెన్నెల తేటవిధము మించ॥ గీ॥ గవిత రచియింప విజయరాఘవవిభుండె, నేర్చు నని వాణి నర్తించు నేర్పు మెఱయఁ, జామరానిలకందళ చలితమగుచుఁ, దనరు సభలోన నలశారదాధ్వజంబు॥ సీ॥ తీఁగమెఱుంగులతీరున నిరుగడ వరుస బంగారుపావడలు మెఱయ, పఱపుగా వఁగొన్న భానుమండలముల హరువున నపరంజిహరిగె లమర, మొగులు మొత్తంబులు మోహరించినరీతిఁ బమ్మసాంబ్రాణి ధూపమ్ము లలర, విద్యావిశేషముల్ వేర్వేఱ హవణించుహవణిక బిరుదవాద్యములు మెఱయ॥ గీ॥ వీర వేంకటరాయపృథ్వీ మహేంద్ర. దత్తబహువిధ బిరుదముల్ తనరుచుండ, సముఖమున నిల్చి యాముద్దుచంద్రరేఖ, వివిధవిద్యల వినిపించె వింత యనఁగ॥ సీ॥ చౌపదకేళిక రూపవతీకాంత... చూడామణి చంద్రరేఖ, చెలువగుజక్కిణి చెలువమూర్తిపధూటి కొరము కోమలవల్లి గురునితంబ, నవపదంబులు లోకనాయికాలోలాక్షి యలదేశి శశిరేఖికాబ్జవదన, దురుపదంబులు రత్నగిరిని తంబిని యను బేరణిపిధము భాగీరథియను॥ గీ॥ మదనబలదూత్య నవరత్నమాలికాది, బహువిధాంక్యనాట్య ప్రపంచమెల్ల, ఘనత వెలసిల్లఁ దక్కినకాంత లెల్ల, నభినయించిరి తమనేర్పు లతిశయిల్ల॥ సీ॥ వీణవాయించెను శోణాధరయొకర్తు

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కిన్నరమీటెను కన్నెయొకతె॥... సీ॥ పరిస్తారసంఖ్యను బదుమూఁడుకోటులు నలుబదిరెండు లక్షలు పదేను, వేలునేనూఱును వింశతియును నాఱువృత్తంబులందు నీవృత్తమునకు, నీవర్ణనసమస్య నీవు గూర్పు మటన్న నావృత్తమున సమస్యను రచించి, యందుకు శ్లోకంబు లాశువుగాఁజెప్పి యవి తెనుంగునను బద్యములు చేసి, యిరువదాఱును ఛందంబు లెటిఁగియిట్లు। కవిత చెప్పినవారు లోకమునఁగలరె, యనుచు వినుతింప వినిపించి ఘనతఁ గాంచెఁ, గీర్తనీయగుణాలంబ కృష్ణమాంబ॥ సీ॥ శ్రీవత్సగోత్రుండు శ్రీకరపాక నాడార్వేలబంధుజనాతిశాయి,... పార్వతీ పరిణయ ప్రముఖ ప్రబంధ నిబంధధురంధర ప్రౌఢఫణితి॥ గీ॥ యైన చెంగల్వ వేంకటయ్యయును రావి,నూతుల తిరుమలయ్య తనూజకృష్ణ, మాంబయును గన్ననిధికాళహస్తిగిరిశ, కలితచతురోక్తి భారవి కాళసుకవి॥ గీ॥ అయ్యదినముల రామభద్రమ్మవారు, నేఁడు కృష్ణాజి కవితల నేర్పు మెలసి, వినికిసేయుట లెల్ల మీ ఘనతఁ గాదె, కవివినుతచర్య! చెంగల్వకాళనార్య! సీ॥ శాలివాహన శక సంవత్సరములు వేయేనూఱునేఁబది యేనువరుసఁ, జనఁగ శ్రీముఖ నామసంవత్సరంబున శ్రావణ శుద్ధ పక్షమున ద్వాద, శిని సౌమ్యవాసరంబున దక్షిణ ద్వారకను గృష్ణతీర్థమందు నియమమున, స్నానంబు గావించి సంకల్ప పూర్వంబుగాను షోడశ మహాదానములును, ఘనత మీఱఁ గళావతీ గర్భశుక్తి మౌక్తికఫలంబు రఘునాథ మహిపసుతుఁడు, విజయరాఘవమేదినీ విభుఁ డొసంగె, వేదవేదాంగవిదులైన విప్రులకును......సీ॥ అలసహ్యాజాతటి నగ్ర హారంబులు బహురేఖమించు నుంబళికయూళ్ళు, బంగరువనుసుల పచ్చలపల్లకి పసిఁడికొమ్ముల కట్లభద్రకరులు, పడివాగెతేజీలు బంగరుకాళాంజి హడపంబు కాళాంజి హంసకంబు, తరమైన చౌకట్లు తారహారంబులు నంగుళీయాదిరాజార్హ భూష, లెలమి నపరంజిపుల...ములును గిండ్లు, పెట్టెల కొలంది జాళెలు మట్టు మీఱినట్టి...నుడుగర లాత్మఘనత, కనుగుణంబుగ దయచేసి యపుడు మఱియు॥ క. కేళాకూళులుసజ్జల, కేళీవనములును మించు గృహరాజంబుల్, శ్రీలెసఁగ నొసఁగిలోకులు, మేలని కొనియాడఁగరుణ మీఱఁగ నంతన్॥ ఉ॥ ఎంతటి భాగ్యశాలి యితఁ డెంతటి ధన్యుఁ డటంచు నెంచి శుద్ధాంతమునందుఁ బాంథ్య

తొడిపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వసుధాధిపనందన లాదియైన యా, కాంతలు గొల్వ నన్ను సముఖంబునఁ గన్నుల
గప్పుకొంచు న, త్యంతబహూకృతుల్ సలుపు నవ్విభు వంశము సన్నుతించెదన్॥

రంగాజమ్మ రచించిన ఉషా పరిణయమున :—

''మఱియును ... దానరాధేయుండును ... రాజగోపాల నిత్య కైంకర్య ధుర్యుండును, చతుర్వేదశతక్రతు శ్రీనివాసాచార్య చరణసరసిజసేవా నిష్ఠా గరిష్ఠుండును, ...రఘునాథ నృపాలనందనుండును, రచిత కళావత్యంబికాన యనానందుండును నగునవ్విజయరాఘవేంద్రుండు రామణీయకవిరచిత రాజరాజ సభా విజయంబగు రాజగోపాల విజయంబునందు నతులిత విలాసవతులైన కుల సతులును, విబుధసన్నుతమతియగు విజయవేంకటపతియును, మహితప్రభావుం డగు మన్నారు దేవుండును, తతయశోఘనుండగు తాత ఘనుండును, రంగద్యశో విలాసుండగు చెంగమల దాసుండును మొదలగు నిఖిలజనమిత్రులయిన పుత్త్రులును, నిరుపమచరిత్ర పవిత్రులయిన పౌత్త్రులును, నిరవద్యరూపరేఖా కనకపుత్త్రిక లయిన పుత్త్రికలును నింపువెలయఁ దామరతంపరై నిండియుండఁ జెంగట శృంగారవతులు రంగురక్తులు మీఱ సంగీతమేళంబు గావింప నగ్రభాగంబున న్నాచార్యాగ్రేసరుండగు శతక్రతు శ్రీనివాసాచార్యుండు కృతదురితభంగంబగు హరివంశ కథాప్రసంగంబు గావింప నింపుమీఱ, నేసున శృంగారరసంబు చెన్ను మీఱు మన్నారుదాసవిలాసంబు వినిపించుచున్న సమయంబున. సీ॥ వేంకటేం ద్రుని పుత్త్రి వినుతసద్గుణధాత్రి ఘనయశోరాజి రంగాజి వినుము। మాధుర్య మున మించు మన్నారు దాసవిలాసప్రబంధంబు లలితఫణితిఁ। గావించి మిగుల శృంగారంబు గన్పట్టఁ బదములు మృదురసాస్పదము లగుచు। రాణింప రచి యించి రామాయణంబును భాగవతంబును భారతంబు॥ గీ॥ సంగ్రహంబుగ రచియించి సరసరీతి। మమ్ము మెప్పించితివి చాల నెమ్మదనర। బరఁగ హరి వంశమున నుషాపరిణయకథ। తెనుఁగుఁ గావింపు మిఁక నీవు తేట గాఁగ'' అని సబహుమానంబుగాఁ దాంబూలజాంబూనదాంబర మాల్యాభరణంబు లొసంగిన నే నును బరమానందంబుం జెందుచుఁ బతియును, గతియును, గులదైవంబు నయిన నీదుపాదారవిందంబులు డెందంబున సేవించుచున్న తనకు మీ రానతిచ్చు కథా

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంవిధానంబు సర్వంబును నవగతంబగుఁ గావున నట్లు రచియించెదఁ బంజర శుకంబు మంజువాగ్భణితి రంజిల్లం బలికినం దత్పోషకుండు సంతోషించు తెఱంగున మదీయవచన కుసుమార్చనం బంగీకరించి నన్నుఁ గటాక్షింపుఁడని విన్నవించిన లాలించి యాచార్యచరణంబులకు వందనంబు గావించి యమ్మహా మహుని యనుజ్ఞ గైకొమ్మనుటయు, నట్లన సేవించిన దీవించి గురురాజ పట్ట భద్రుం డిట్లనియె-

క. నీపతి మన్నరుదాసుఁడు । గోపాలుఁడు గనుక నితఁడు కోర్కులు హెచ్చం । జేపట్టి మనుప నెలకొను । నా పలుకుల నెలఁత నీ ముఖాంబుజసీమన్.
॥సీ॥ తనరెడు మన్నారు దాసవిలాసంబు నమర నీ వొనరించునప్పు డేము ।
విజయరామవమహీవిభునివంశావళి వినిపించితిమి గదా విశదముగను...మన్నారు దాస విలాసమున:- కం॥ చతురాస్యుండనఁదగు నీ । పతి యిటు నిను గారవించి బహుమతిదోఁపన్ । గృతిఁ రచియింపుమనెన్ భా । రతికిం బ్రతివత్తువమ్మ రంగాజమ్మా॥ సీ॥ నా విభుండైన మన్నారుదాసునిచేత (విజయరాఘవుఁడే) ముదమున మంజరీముఖ్యకృతులు, పొగడొంద నంకితంబుగఁగాంచు శ్రీరాజగోపాలశౌరికిఁ గోర్కిమీఱ, నే నంకితముసేయు నిటువంటి మన్నారుదాస విలాసంబు ధరణి లోన, బరమభాగవతుని చరితంబు గావున వినిన వ్రాసినఁ జదివిన జనులకు॥ గీ॥ నాయురారోగ్య పుత్రపౌత్రాభివృద్ధి, ధన కనక ముఖ్యవస్తు వాహనసమృద్ధి, నిరుపమాన కవిత్వ పాండిత్య మహిమ, కలుగు నాచంద్ర రవితారకంబుగాఁగ॥

ఈ విద్వాంసురాలి గద్య:-

ఇది శ్రీ రాజగోపాల కరుణాకటాక్ష వీక్షణానుక్షణ ప్రవర్ధమాన సార సారస్వతధురీణయు, విచిత్రతరపత్రికాశత లిఖిత వాచికార్థావ గాహన ప్రవీణయుఁ. దత్ప్రతిపత్రికా శతస్వహస్తలేఖన ప్రశస్త కీర్తియు, శృంగార రస తరంగిత పదకవిత్వ మహనీయమతి స్ఫూర్తియు, నతులితాష్ట భాషాకవితా సర్వంకష మనీషా విశేష శారదయు, రాజనీతి విద్యావిశారదయు, విజయరాఘవ మహీపాల విరచిత కనకాభిషేకయు, విద్వత్కవిజనస్తవనీయ వివేకయు,

ప్రౌఢిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మన్నారుదాస విలాస నామకమహాప్రబంధనిబంధన కృతలక్షణయు, మహనీయ రామాయణ భాగవత భారత కథాసంగ్రహణ విచక్షణయుఁ, బసవులేటి వేంకటాద్రి బహుజన్మ తపఃఫలంబును, మంగమాంబా గర్భశుక్తి ముక్తాఫలంబును, రంగద్గుణ కదంబయునగు రంగాజమ్మ వచన రచనా చమత్కృతిం జెన్నుమీఱు నుషా పరిణయం బను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

*ఈ మహారాజు సదా కాలము వేశ్యలతో సంతోషిస్తూ ఉండగా, పతివ్రత అయిన పట్టపురాణి, వేశ్యను నిందిస్తూ దాసిద్వారా యేమో కబురంపిందట. విద్వాంసురాలైన (రంగాజో, కృష్ణాజో, ఎవరో!) ఆ వేశ్య ఈ పద్యము రచించి తిరిగి పంపినదట :-

ఉ. ఏవనితల్ మముం దలఁప నేమిపనో తమ రాఁడువారుగా
రో వలపించునే ర్పెఱుగరో తమకౌఁగిటిలోన నుండఁగా
రావదియేమిరా విజయరాఘవ! యం చిలుదూఱి బల్మి చేఁ
దీవరకత్తెనై పెనఁగి తీసుకవచ్చితినా తలోదరీ !

ఈ క్రింది పద్యమున్నూ ఆ మహారాజును గూర్చి చెప్పబడ్డదే-

ఉ. రాజనిభాననా! సరసురాలవు జబ్బుగ నల్లినా వదే
మే జడ? యింతకంటె వలెనే? వలెనే బిగియించి యల్లవే
యోజవరాల! వేజె పనియున్నది; దోసమె! దోసమే!! మహా
రాజగునట్టి యవ్విజయరాఘవుమై చిగురాకె కోమలీ!

ఇట్టి పద్యము లెన్నో ఉన్నవి. వేశ్యలు చెప్పినవే! పద్యాలు సరిగదా! పదాలెన్నెన్ని ఉన్నవి! ఆహా! వందలువందలు! యక్షగానాలెన్నెన్ని! ఎంతెంత

*ఈ సందర్భం పొరబాటున పూసపాటి విజయరామరాజుగారిదిగా ''చాటుపద్య మణిమంజరి'' లో వ్రాసినాను. కాదు, ఈ విజయరాఘవనాయణ్ణి గూర్చినదే! ఇంకా కొన్ని పద్యములు ఈ మహారాజు మీదివి అందులో ఉన్నవి చూడండి !.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వారస్యం! రెండు యక్షగానాల నుండి రెండు పద్యాలు, రెండు పదాలు చూపు తాను:- విప్రనారాయణ చరిత్ర:- క. అక్కక్క! చూచితే వీఁ, డక్కట! మన దిక్కు చూడఁడంతటివాఁడా!, చక్కెరవిల్తుని గెల్చిన, ముక్కంటియు నన్నుఁ జూచి మోహింపఁడటే!

క. నీ నటనలు గని చొక్కను, నా నటనలు గాంచి చొక్కనటుఁడో విటుఁడో, యీనారాయణదాసుఁడు, సానులకును మౌనులకును సంగతి గలదే!

పూతనాహరణ నాటకం :-

నల్లనిదేవర నామము సాతిన, బల్లాలరాయడు బసవయ్య కొడుకు, నారదయ్యసుప్పనాతిని పెళ్ళాడి, బారతకత సెప్పె బైరదేవరకు, రంబకుబుట్టినరాబణుడనగాను, కుంబకర్ణుని పెద్ద కొడుకుగాడంట్రా॥ అతికాయుడంగదు డలదర్మ రాజుతో, అతివకై పోట్లాడిరదివింతగాదా!॥ మనకు వరాలిచ్చేమైలారదేవర అను మంతుదేవర కల్లుడుగాడా॥ తన్ను వేసివాడు నన్నెత్తుకొనిపోయె, కన్నగాడుసూడు కాట్రేనితోడు॥ దూడలు మేపుతూ, ఆడనున్ననన్ను, ఈడకుదెచ్చినవాడెవ్వడురా॥ గొంగడిగానము కోపమువచ్చేని, గంగదు సేసినకపటముగాదా! నా ముక్కులోపల నాలికగానము, యేమిసేసిపోయెనెట్టడువచ్చి॥ అక్కలమ్మకు నేడు మొక్కు సెల్లింతాము, వక్కలాకులువేగవండరవోరీ '॥ గొల్లలకెల్లను కొలము దేవరవయి, యెల్లమ్మ యెల్లమ్మ! యేలుకోవమ్మా!॥

పాండ్యరాజులకు, ఈ చోళరాజులకు, అచ్యుతప్పనాయని వారికాలం నుండి తగవులు సాగుతూ వచ్చినవి. తిరుమలశౌరి, భార్యను చంపినాడన్న సంగతి యెంత నిజమో ! సరియయిన గ్రంథ దృష్టాంతములు కానరాలేదు. గొబ్బూరి జగ్గరాజుమూలమున నడిచినయుద్ధం సుప్రసిద్ధం. చొక్కనాథనాయనితో యుద్ధంచేసి వీరస్వర్గం పొందేటప్పటికి విజయరాఘవనాయడు ముసలివాడు. ఆ యుద్ధంలో స్త్రీ బాలసహితంగా అందరూ హతమైనది సత్యము. ఆ నగరిలో ఇప్పటి సరస్వతీ మహలులో ఒక పార్శ్వమందు స్త్రీలందరూ దగ్ధమైరని స్థలజ్ఞులు

తొడిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పుతూ వున్నారు. ఇప్పటికిన్నీ, ఆ పక్కలకు మహారాష్ట్ర రాజస్త్రీలు ఎవ్వరూ వెళ్లరట! అక్కడ కట్టడపుమీదితట్టు నల్లగా మాడిపోయి చెక్కలు చెక్కలు రాలిపోయినగుర్తు యిప్పటికీ ఆ వెనకటి మహాదహనమును జ్ఞాపకపరుస్తూ వున్నది. పరువుమర్యాదలుగల రాజసంబంధులందరూ ఆ మహాయుద్ధంలో మడిసి పోయినారు. నాయకరాజులు పుణ్యలోపంచేత భూమి పై అవతరించిన దేవతలని చెప్పవచ్చును. వారిదశ ఆ విధంగా నడిచినది. భరతఖండములో ఉత్తరమున కాశ్మీరదేశము యెటువంటిదో దక్షిణమున చోళమండలము అటువంటిది. బంగారు పండగల ఆ భూమిని పరిపాలించి నాయకరాజులు సంపాదించిన భాగ్యమంతా దేవతలపాలు, భూదేవతలపాలు చేసినారు. ఇప్పటికి తంజావూరు జిల్లాలో రెండు వేల దేవాలయము లున్నవి. హిందూదేశం అంతటిలో దేవాలయముల శోభ చూడవలెనంటే దక్షిణదేశంలోనే గదా చూడవలెను! వారు దేవాలయములు దేవతాస్థానములుగానే గాక రాజ్యాంగరక్షణస్థానములుగా కూడా కట్టినారు- తంజావూరుబృహతీశ్వరుని ఆలయపుకట్టుదిట్టం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. తంజావూరుజిల్లాలో అగ్రహారములకూ, ధర్మసత్రములకూ మితిలేదు. పంచనదం మొదలైన పుణ్యక్షేత్రముల వైభవం దర్శించి తీరవలెను. ఆ కావేటికాల్వల సొంపు చూచితీరవలెను. విద్యావిశారదులుగనుక ఆ నాయకరాజులు సరస్వతీ భాండాగారం వొకటి నెలకొల్పినారు. అద్భుతగ్రంథములు అనేకం అందులో వున్నవి. పోయినవి పోగా ఆనాడు యజ్ఞనారాయణదీక్షితులు, రంగాజి మొదలైన వారు తమ చేతులతో వ్రాసిన తాటాకుల పుస్తకములు కొన్ని యిప్పటికీ ఆ పుస్తకభాండాగారములో ఉన్నవి. నాయకరాజులు లేరుగాని ఇదివరకు ఉదాహరించిన విధమున రాచనగరు ఇప్పటికీ వున్నది. ఆ కొల్వుకూటములున్నవి. ఆ రామభద్ర విగ్రహాలు ఉన్నవి. ఆలాంగుల చప్పరాలున్నవి. సంగీతశాల లున్నవి. ఆయుధాగారము లున్నవి. ఎన్నెన్నో వున్నవి. అయా భాగములన్నీ గ్రంథ దృష్టాంతముల ప్రకారం పరిశీలించి గుర్తించి కాలవైపరీత్యమునకు కటకటా! అని వగచి కన్నులనీరు కార్చినాను. దక్షిణదేశంలోని ప్రజలు ఇప్పటికిన్నీ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయకరాజుల పుణ్యకథలు ఒళ్ళుపులకరించగా, కన్నుల ఆనందబాష్పములు రాలగా, స్మరిస్తూ వుంటారు! ఈ విషయం ఇంతట నిలుపుతాను-ఫలమేమి ?[1]

చొక్కనాథనాయనివారి ప్రతినిధిగా తంజావూరుకు వచ్చిన "అళగరి" ఆంధ్రభాషపై అత్యంతాదరము కలవాడు కామేశ్వర కవిచేత యితడు సత్యభామాసాంత్వన మనేకృతి చెప్పించినాడు. చొక్కనాథనాయని వారికి అతడు సవతితమ్ముడని సత్యభామా సాంత్వనములో వున్నది. ఇందులో దూదుభాయి అని వున్నది.[2]

ఇంక రాయసం వెంకన్ననియోగిగారి పన్నాగములు పరికించండి; బలే తంత్రగొట్టు. చెంగమలదాసును ఉద్ధరించేటందుకు కంకణం కట్టినాడు. అళగరికి, చొక్కనాథనాయనికి స్నేహం చెడగొట్టినాడు. కావలసిన పరివారం కూర్చుకొన్నాడు. ఎంతెంతో చేసినాడు. చెంగమలదాసుని సింహాసనమెక్కించి నాయకరాజ్యం నిలవబెట్టినాడు. ఈతని చరిత్ర యీవిధంగానే నడచివుండెనా చాణక్యుడు, రాక్షసుడు, యుగంధరుడు మొదలైనవారివలె జగత్పూజ్యుడై వుండేవాడు. ఈ

---

1. చం. చిలుపనితావులుం జవులుఁజిమ్మెడు కమ్మనిపూవుఁ దీవలో । వలగొని గానలక్ష్మినిలువన్ జెలువమ్ములునించు రూపరే । ఖలో యనునట్లు తంజపురిఁగన్నెలు కొందఱు గొబ్బిపాటమె । చ్చులొలుక వీనులంగనులఁ జుబ్బనచూఱలు జుఱ్ఱిపొంగితిన్.

మ. వినునోవీనులు, కాంచునోకనులు, నువ్విళ్ళూరునోజిహ్వ నె । మ్మనమే మయ్యెనొ, తక్కునంగములు నెమ్మోడ్కిం బ్రవర్తించునో । యనుమానింపఁగ రాక తంజపురి దివ్యస్త్రవ్య మార్దంగిక । స్వనగానామృతపానపుందమి మహోత్సాహంబు మాకేర్పడెన్.

2. ఇతడు బింకాలమారి. పొగడితే పొంగిపోయేవాడు. తంజావూరికోట నాలుగు తట్టులనూ యేకోజీని నాలుగు రోజులలో తాను వోడించినట్టు "పెద్దళరి విజయము" అని గ్రంథం చెప్పించుకొన్నాడు. ఉళక్కిగెల్పు చాటించుకొన్నాడు. నాలుగు దిక్కులకూ నాలుగు ఉత్పల మాలికలు పెద్దవి. మొత్తం చరణాలు 530 ఉంటవి. గ్రంథం పెరిగిపోతుంది. కొంచెం కూడా ఉదాహరించలేను.

తొడిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశ్రమ అంతా స్వార్థంకోసం నడచినది. స్వార్థానికి భంగం వచ్చేటప్పటికి, తాకు కోరుకొన్న పదవి తనకు రాకపోయేటప్పటికి, కూడదీసిన రాజ్యం కూల దోసినాడు. అంత ఘనకార్యం నడిపిన వానికి తగదుగదా యింత క్షుద్రపు స్వార్థ వాంఛ! తన నీచబుద్ధికి ఫలం అనుభవించక పోయినాడా! అన్నీ అన్నిగానే యేర్పడినవి. దాసీది రాజ్యాంగ విషయంలో ఆలోచన చెప్పడ మేమిటి? కోమటిబిడ్డ మంత్రిత్వమేమిటి? "కోమటి పిరికి నూతిలో వురికె" అంటారు. చేతగాని దొరతనం సంగతి యీవిధంగానే వుంటుంది. ఇంతకూ, రాయసం వెంకన్నే చేతులారా చెరిచినాడు. తాను చెడ్డాడు. చోళరాజేలినా, పాండ్య రాజేలినా, ఇద్దరూ తెలుగువారే, మనవాళ్ళే. పిట్టతగవుపిట్టతగవు పిల్లి తీర్చిం దన్నట్లు తగవులన్ని చల్లార్చి తానే యేకోజీ రాజ్యంకట్టుకొన్నాడు 1674 సంవ త్సరమున; ఈ యేకోజి జగత్ప్రసిద్ధుడయిన శివాజీకి తమ్ముడు. నాటితోసరి చోళదేశానికి తెలుగు రాజ్యపు సంబంధం; నాటి నుండి నిన్న మొన్నటిదాకా యేకోజీసంతతివారే-మహారాష్ట్రులే పాలించినారు. వీరు నాయక రాజులకీర్తిని నిలిపినారేగాని చెరపలేదు. వీరూ పెక్కుమంది తెలుగు కవులను ఆదరించినారు. తెలుగు భాషను మిక్కిలి పోషించినారు. మహారాష్ట్ర రాజుల చిత్రపటములు ఎన్నెన్నో తంజాపూరునగరిలో వున్నవి. కాని నాయక రాజుల చిత్రపటం వొకటి కూడా కానరాదు. మహారాష్ట్ర రాజులే నాశపరచివుందురు కాలప్రవాహం మహారాష్ట్ర రాజులనూ ముంచివేసినది. భవభూతివర్ణించినట్టు అంతా మారి పోయింది గాని ఆ మేడలు, మిద్దెలు వగైరాలు ఇంకా చెడక, వెనకటి స్థితిగతులను స్మరింపజేస్తూ వున్నవి.

దక్షిణ దేశంలో పుట్టిన తెలుఁగు ప్రబంధాలు వందలువందలు. ముక్కు మొగం చూడక కొందరు వెక్కిరిస్తున్నారు మంచి ప్రబంధాలు కావని; కాని, వారి మాటలను మనం పాటించరాదు. మంచి కాలం వస్తుంది. అందరూ వాటివల్ల ఆనందిస్తారు.

అసలుకు మించిపోయింది కొసరు. అయినా చెప్పవలసిన సంగతులెన్నో చెప్పనేలేదు విడిచిపెట్టినాను. ఈ ప్రచురించిన అసలు కథావృత్తాంతం చెన్న

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురి లైబ్రరీలో వున్నది. హెచ్చు తగ్గులు చెయ్యలేదు. కాని, కొత్తచేసినాను. భాషాస్వభావం పాడుచెయ్యలేదు. ఇందులో కథలవంటి సందర్భములు కొన్ని ఉన్నవి - ముక్కరవృత్తాంతం మొదలయినవి. నేను తీసివేయలేదు. మథుర రాజుల చరిత్ర కూడా వ్రాయవలసినదే. ఆంధ్రులు పూర్వమింత ప్రాభవము అనుభవించినారు.* నాయక రాజులకీర్తిని ఆరాధించవలెననే కోరికను ఈ విధముగా తీర్చుకొన్నాను.

చెన్నపురి.
10-6-1914.

వేటూరి - ప్రభాకరశాస్త్రి.

* సీ॥ చోళ దేశమును చుట్టుముట్టిరి పాండ్య మండలంబున వెన్కనిండి రాంధ్రు। లవలఁగేరళదేశ మాక్రమించిరి మీఁద సింహళంబునకు నంజియలు వైచి। రలనాఁడు తమబాస తెలుఁగుబాసయె రాజభాషగాఁబూజింపఁ బడియె నచట। నాంధ్రు లిప్పటికినయ్యె దేశములయందుఁగల రెంద రెందరో కలదు తెలుఁగు॥ గీ॥ ఆంధ్రులన ద్రావిడులనంగ నన్నదమ్ము। లొక్కఫలమున బీజముల్నిక్కమిప్పు। డెందు నైకమత్యంబునఁ బొందిపొసఁగి। యాత్మహితములనందుట యర్హమ కద!

తొడిమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబంధరత్నావళి పీఠిక

ప్రాచీన కావ్యాలంకారము లిప్పుడు కొన్ని బయల్పడుచుండుట మనయాంధ్రభాషావధూటియదృష్టవిశేష మనవచ్చును. చెల్లాచెదరులై లోకమునం జేకుఱుచున్నయట్టి సుకవితాలంకారములు కాలక్రమమున వంకలుదీరి భాషా సౌభాగ్యమును బరిపుష్టపఱుపఁగలవు. క్రొంగ్రొత్తకవనములఁ గూర్చుటతోఁ బ్రాఁబడిన కవనముల బయల్పఱుచుటయు భాషాసౌందర్యమునకుఁ బోషకమేగదా! గ్రంథరూపమును గైకొనకయ, లోకమునఁ జేకుఱుచున్న యాంధ్రకవితావాఙ్మయమపారముగా నున్నది. అందుఁ గొంత భాషాయోషకుఁ బ్రాణప్రాయ మనఁదగినదికూడను; నాకిట్టి వాఙ్మయమును సేకరించుటయందుఁ గోరిక కొండంత. ప్రాచీనకవీశ్వరరచితము లగుచాటుధారలను బెక్కింటి సమకూర్చి చాటుపద్యమణిమంజరి యనుపేర నింతకుముందు సంతరించితిని.[1] మఱియు నవకము, చవి, చక్కన కలిగి యాంధ్రతావాసనలఁ బరిమళించు మధుర కవితలఁ బెక్కింటి సేకరించి వేఱొక గ్రంథమును వెల్వరింపనున్నాఁడను.[2] ప్రాచీన కవీశ్వర కృతములై యీనాఁడు దొరకకున్న ప్రబంధముల నుండి ప్రాచీనులే సేకరించియుంచిన పద్యసముదాయమును "బ్రబంధరత్నావళి" యనుపేర నిప్పుడు ప్రచురించితిని.

ఇందలి పద్యములను సంకలనము సేసినవా రిర్వురు. ఒకఁడు పెద్దపాటి జగన్నాథకవి; నారాయణస్తుతి, శంకరస్తుతి, త్రిపురవిజయము, అర్ధనారీశ్వరము నని మొదలువెట్టి యిట్టి తెఱఁగునఁ బెక్కువర్ణనాంశముల నేర్పఱుచుకొని యైదాశ్వాసములుగాఁ "బ్రబంధరత్నాకర" మను పేర నీతఁడు గ్రంథము సంధానించెను. పై గ్రంథమున మొదటి మూఁడాశ్వాసములు మాత్రమే తంజాపురపు సరస్వతీ

1. చాటు-ప్రథమ భాగము 1913; ద్వితీయభాగము 1922, 1952 (ప్రకాశకులు).

2. ఇందు 'బాలభాష' అను విభాగము మాత్రమే వెలువడినది. 1930 (భారతి). ఇదే ఆ తరువాత గ్రంథరూపమున వెలువడినది. (ప్రకాశకులు).

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుస్తక భాండాగారమందున్నది. కడమగ్రంథ మెక్కడను గానరాలేదు. వేఱొక్కనిపేరు తెలియరాదు. అతని సంధాన మాంధ్రసాహిత్యపరిషద్భాండాగారమునం దున్నది. ఆ సంధానమునకుఁ బేరు లేదు. మొదలు లేదు. తుద లేదు. పరిషత్తువా "రుదాహరణ పద్యము"లని పేర్కొన్నారు.[1] ఈ యిర్వుర కూర్పులందలి పద్యములను గ్రుచ్చియెత్తి నేనీ ప్రబంధరత్నావళిని గ్రొత్త వెలయించితిని. పై యిరువుర సంధానములందుఁడినను నిప్పటికి ముద్రితములై సుప్రసిద్ధములై దొరకుచున్న నన్నయాదుల భారతాదులలోని పద్యముల నిందుఁ జేకొనలేదు. కవులను గావ్యములందలి పద్యములను గూడ నకారాద్యక్షర క్రమమునకుఁ దార్చితిని. భాషాకవిచరిత్రాద్యపేక్షకుల కీచేఁత మిక్కిలి సాహాయ్యక మగునని చక్కఁజర్చించియే సల్పితిని. ఇర్వురసంధానములు వేర్వేఱుతెఱఁగులవి. ఆరెంటిని జేర్చుటలో విషయానుక్రమణికిఁ జిక్కుకలదు. పూర్వోత్తర సందర్భరాహిత్య మిప్పుడేకాక యప్పుడు నున్నది. ఆ కూర్పులు కూడఁ గథాఘటితములు కావు. కావున నీమార్పు సేఁత కొంత చిక్కును దీర్చుటయే.

ప్రయోగరత్నాకరము[2] రంగరాట్ఛందము మొదలగు కొన్ని లక్షణ గ్రంథములందుఁ బ్రాచీనకవికృతములుగాఁ గొన్ని ప్రబంధముల పేళ్లతోఁ బద్యము లుదాహరింపఁబడియున్నవి. ఆ పద్యములను గూడ నీ కూర్పునందుఁ జేర్పఁజూచితిని గాని యాలోచింపఁగా నం దసత్యతాసంశయము సంఘటిల్లెను. గణపవరపు వేంకటకవి ప్రభృతులు కొందఱు తమకు సమ్మతము లగుకొన్ని ప్రయోగములను నిల్వరించుకొనుటకయి తమ లక్షణ గ్రంథములందు లక్షణ కల్పనముచేసి లక్ష్యముగాఁ బ్రాచీన కవీశ్వరకృతు లైన ట్లేవో గ్రంథనామములను పద్యములను సృష్టించియుందు రని తోఁచెను. నన్నయ ఇంద్రవిజయములోనిదట యీ పద్యము !

క. "అంగజుఁ డనుమాసటి చ
క్కంగను రాయంచయేనుఁగను నూఁకుచుఁ జే

1. ఇది నాకు శ్రీ కె. వి. లక్ష్మణరావు పంతులుగారి మూలమున వచ్చినది.
2. ఇది గణపవరపు వేంకటకవిది. తంజాపుర పుస్తకశాలలో నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెంగలువ నేజచేఁ జెలి
చంగవనడుచక్కిఁ గ్రుమ్మి సరగున నార్చెన్"

విశ్వాస్యమగునా? ఇట్లే భాస్కరుని సునందోపాఖ్యానము, సోముని హర విలాసము, భీముని నృసింహపురాణము మొదలగునవి. కావున లక్షణ గ్రంథము లందలి పద్యముల నందుఁ బొందింప మానితిని. అవియెల్ల వేఱొక కూర్పుగా వెల్లడించెదను.

పెద్దపాటిజగన్నాథకవి కృష్ణామండలమందలి యేలూరునకుఁ జేరువనున్న పెదపాడు నందున్నవాఁడు. తన గ్రంథము నతఁడు నీలాచలమందు నెలకొన్న జగన్నాథస్వామి కంకితము సేసినాఁడు. ఆతని వంశస్థితి మొదలగునది యీ గ్రంథము ననుబంధమును జూచి యెఱుంగునది.[1]

ఇర్వురుసంధాతలును గొంచె మించుమించుగా సమకాలమువారనియే తలఁపవచ్చును. మన మెఱిఁగినంతలో జగన్నాథకవి యుదాహరించినవారిలో మాడయగారి మల్లయ్య, తెనాలి రామలింగయయును, రెండవ సంధాత యుదాహరించిన వారిలో నల్లసాని పెద్దనార్యుఁడును నర్వాచీనులు. జగన్నాథకవి కంటె నిర్వదేండ్లు రెండవ సంధాత ప్రాచీనుఁడయిననుఁ గావచ్చును.

గ్రంథమున నకారాద్యక్షరక్రమమున నుదాహరింపఁబడిన యథర్వణాదులగు కవులను గూర్చియుఁ దత్తత్కృతులను గూర్చియు దెలుపఁదగిన నూత్న విషయముల నిఁక నిందుఁ గొండొక వివరించుచున్నాఁడను. ఇందు నేను బేర్కొనని వారింగూర్చి భావికాలపరిశీలనములవలనఁగాని నేఁడే యింతకంటె హెచ్చు పరిశీలించియుండిన ప్రాజ్ఞలోకము మూలముననఁ గాని విశేషవిషయములు బయల్పడవలయును.

అథర్వణాచార్యుడు :- ఈతని భారతము లాక్షణికు లుదాహరించెదరు. 'తృష్ణాతంతు' అన్నపద్యము లక్షణగ్రంథమందలిదే. ఈతని యాంధ్ర చ్ఛందస్సు నాకు లభింపలేదు. వికృతివివేకమనియు, త్రిలింగ శబ్దానుశాసన మనియు సంస్కృతమున రెం డాంధ్రవ్యాకరణ గ్రంథము లీతనిపేరఁ గానవచ్చుచున్నవి.

---

1. చూ. ప్రబంధరత్నావళి అనుబంధము-౧. పు. 129-134 (1976) (ప్రకాశకులు).

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రెండును నథర్వణుని పేర నిటీవలఁ గల్పింపఁబడినవే యని యూహ. "శ్లేషే సఖండనిర్బంధో" రిత్యాదిలక్షణము లుండుటను బట్టి యాయూహ యుక్తమకాఁ దోఁచుచున్నది. ఆరయఁగా, సంస్కృతమున నున్న యాంధ్రవ్యాకరణము లన్నియుఁ గొంత యసత్యకల్పనముతోఁ గూడినవిగనే కన్పట్టును. రా.బ. కందుకూరు వీరేశలింగము పంతులుగారు :-

"ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణమ్"[1] అని వికృతివివేకమున బేర్కొ(ఁ)బడిన యకలంకుఁడు కర్ణాటక వ్యాకరణమును రచించిన యకలంకుఁ డనియు, నాతఁడు క్రీ.శ. 1604లో నుండెను గావున నది యహోబల పండితుని కాలముననే సృష్టింపబడియె ననియుఁ గ్రొత్తవెల్వరించిన కవులచరిత్రమున విశేష విషయము చేర్చినారు. ఇది సిద్ధాంతము కానేరదు. అకలంకుఁడు ప్రాచీనుఁడున్నాఁడు. ప్రాకృత వ్యాకరణ కర్తలలోఁ బూజ్యపాదుఁడు ప్రాచీనతముఁడు; ప్రసిద్ధుఁడు; క్రై 1490 ప్రాంతమున 'ఔదార్య చింతామణి'[2] యను ప్రాకృత వ్యాకరణము రచించిన శ్రుతసాగరుఁడు వీరిని బేర్కొన్నాఁడు. వికృతివివేకమునఁ బేర్కొనఁబడినవారు వీ రేలకారాదు ? ఆ శ్లోకము లివి :-

"సమంతభద్రై రపి పూజ్యపాదైః కలంకముక్తై రకలంకదేవైః
యదుక్త మప్రాకృత మర్థసారం తత్ప్రాకృతం చ శ్రుతసాగరేణ
శ్రీపూజ్యపాదసూరి ర్విద్యానందీ సమంతభద్రగురుః।
శ్రీమదకలంకదేవో జినదేవో మంగళం దిశతు.

శ్రీ పూజ్యపాదనకలంకసమంతభద్ర
శ్రీ కుందకుందజినచంద్రవిశాఖసంజ్ఞాః
శ్రీ మాఘనందిశివకోటిశివాయనాఖ్యాః
విద్యాదనందిగురవశ్శ మమీ దిశంతు."

సమయ సంకోచముచే నీ విషయమింతట విడిచెదను. బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు,

1. జైనులకు :- శ్లో॥ ప్రమాణకలంకస్య పూజ్యపాదస్యశాసనమ్ । ద్విసంధాన కవేః కావ్యం రత్నత్రయ మిదం స్మృతమ్.

2. ఇది విశాఖపట్టణమున శ్రీ పరవస్తువారి యార్ష పుస్తకాలలో నున్నది.

ప్రబంధరత్నావళి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"క. మగణమ్ము గదియరగణము
వగవక కృతిమొదుటనిలుపు వానికి మరణం
బగునిక్క మంత్రుడు మడియఁడె
యగునని యిడి తొల్లి వెంకణాదిత్యుఁ డనిన్."

అను పద్య మథర్వణాచార్యుని ఛందమందలిదని కుమారసంభవ పీఠికలోఁ జేర్చినారు. వారు దీని నేదేని లక్షణగ్రంథమును జూచి గ్రైకొనిరో యథర్వణ ఛందమును జూచియే గ్రైకొనిరో చెప్పలేదు. ఇది యథర్వణుని దగునాఁ డాతఁడు నన్నిచోడని కంటెఁ దర్వాతివాఁడగును. మఱియు వారే క్రీడాభిరామమును ముద్రించుచు దానికి నాందిగా "అంబరసీమఁ దారలు" అను పద్యము నతకరించి యది 'యథర్వణుని భారత విరాటపర్వమున మొదటి యాశ్వాసము నుండి' యెత్తఁబడినట్లు వ్రాసినారు. వారు దాని నథర్వణభారత విరాటపర్వ ప్రథమాశ్వాసమునఁ జూచిరేమోగాని, యిందు 'దామరాజు సోమయభరత' మందలిదిగాఁ గూర్పఁబడియున్నది. ఏది సత్యమో ?

అన్నమయ్యంగారు, తాళ్లపాక :- ఈతఁడు రా.బ.కం. వీరేశలింగము పంతులుగారి కవులచరిత్ర ప్రథమభాగమునఁ జేరవలసినవాఁడు. పదునాల్గవ శతాబ్దిలో నించుమించుగా శ్రీనాథునికాలమున నున్నవాఁడు. తిరుపతి తామ్రశాసనము నుండి ఈ విషయ మెఱుఁగఁబడును.

అప్పన :- ఈతఁడు భోజమహారాజుచే సంస్కృతమున రచియింపఁబడిన చారుచర్యను దెలుఁగుసేసినవాఁడు. ఏనాఁటివాఁడో తెలియదు. రచనమును బట్టి ప్రాచీనుఁడని యూహించితిని. గ్రంథారంభ మిట్లున్నది.[1]

"క. ప్రత్యూహబహుళతిమిరా
దిత్యుడు శ్రీకీర్తిభారతీసంతతసం
పత్యున్నతుండు శ్రీహరి
నిత్యుఁడు నాగాంబయప్పనికిఁ బ్రియమొసఁగున్

1. ఇది శ్రీ ముక్త్యాల ప్రభువుగు శ్రీ రాజావాసిరెడ్డి చంద్రమౌళీశ్వర ప్రసాద బహద్దరుగారి పుస్తకశాలలో నున్నది. తంజావూరు పుస్తకశాలలో గ్రంథారంభము కొంచె మున్నది. (ముద్రితము 1922; 1957)

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. విద్వన్నుతుండు భారద్వాజగోత్రుఁ డాపస్తంబసూత్రుండు పరమపుణ్య
విమలోజ్జ్వలాంగి గోవిందార్యునకుఁ గులద్వయశిరోభూషణధర్మచరిత
నాగమాంబకుఁ గూర్మినందనుఁ డప్పయమణిమౌళి సింగననామాత్యుమేన
యల్లుఁడు ధార్మికుఁ డనఘుండు శ్రీ వల్లభాచార్యుతమ్ముండు హరిపదాంబు

గీ. జాతషట్పదుఁ డుభయభాషాకవిత్వ
మానవైదగ్ధ్యుఁ డప్పనమంత్రివిదుఁడు
సంస్కృతంబున నొప్పారు చారుచర్యఁ
దెనుఁగు సేసెఁ దా నెంతయుఁ దేటపడఁగ

ఉ. రాజహితంబుపొంటె సుకరంబుగ వైద్యసునీతిధర్మని
ర్వ్యాజపథానుసారమధురంబుగ నిర్జరభాషఁ దొల్లి యా
భోజునిచేతఁ జెప్పఁబడి పొల్పగు నీకృతి నూత్నసత్కళా
భోజుఁడు మంత్రియప్పన ప్రబుద్ధుఁడు చేసెఁ దెనుంగు బాసఁగన్.

ఎఱ్ఱయ, కూచిరాజు :- సకల కథానిధాన మని,[1] కొక్కోకమని యీతని కృతులు రెండున్నవి. కొక్కోకము సర్వత్ర దొరకునదియే. ఇందలి సకల పురాణసారము మూఁడవది. ఇది యింతదనుక లభింపలేదు. సకల కథానిధానపుఁ బీఠికలో నిది పేర్కొనఁబడినది. చూడుఁడు.

'సీ. శ్రీవత్సగోత్రవారిధిపూర్ణశీతాంశుఁ డగుకూచమంత్రికి నాత్మజుఁడవు,
వివిధాష్టభాషాకవిత్వవాచాప్రౌఢిఁ బూర్వకవీంద్రులఁ బోలినాఁడ,
వఖిలపురాణేతిహాసకావ్యస్మృతిచయము రచించినచారుమతివి,
మాపినతండ్రి యామల్లమంత్రికిని గొక్కోకంబు సెప్పినకోవిదుఁడవు,

గీ. రసికు లభినుతి సేయఁ బురాణసార
మనుపమంబుగ నాకిచ్చినట్టి ప్రోడ
వట్లుగావున నొకటి నిన్నడుగఁదలఁచి
యిచ్చటికిఁ బిల్వఁబంచితి నెఱ్ఱనార్య!'

1. ఇది ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో గ్రంథపాతముతో నున్నది. ముద్రింపఁ దగిన యుత్తమ కావ్యము. ప్రత్యంతరము దొరకలేదు.

ప్రబంధరత్నావళి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేతన ప్రెగడ :- ప్రయోగరత్నాకరమందు "భాస్కరుని కేతన కాదంబరి" అని కలదు. దశకుమారచరిత్ర కర్త మానయకేతన కావున నాతఁడు వేఱగును. తిక్కన సోమయాజి పితృవ్యుఁ డొకకేతన కలఁడు. ఆతని తండ్రి భాస్కరుఁడే. దశకుమారచరిత్రమం దీ విషయము గానవచ్చుచున్నది. అందలి వర్ణనమునుబట్టి చూడఁగా నా భాస్కరునికేతనయుఁ గవిగా నెఱుఁగఁ బడుచున్నాఁడు.

'చ. కవితకు ముఖ్యుఁ డీతఁ డనఁ గామితవస్తువు లిచ్చువాఁడునా
నవరసభావకుం డితఁ డనన్ బురుషార్థపరాయణుండునా
నవునన రాజనీతివిషయజ్ఞుఁ డితం డనఁ గీర్తిచంద్రికా
ధవళితదిక్కుఁడై నెగడె ధన్యుఁడు కేతనమంత్రియిమ్మహిన్. (దశకుమార)

కాదంబరీ దశకుమారచరిత్రములందు రసవత్తరమగు కాదంబరిని వీడి రెండవది యగు దశకుమారచరిత్రమునే కేతన తెలిఁగించుటకుఁ గారణము తతః పూర్వమే యది తెలిఁగింపఁబడియుండుట యగునేమో ? తన కృతికిఁ బతియగు చున్న తిక్కన సోమయాజికృతులనే పేర్కొనని యాయభినవదండి యిఁక నాతనికిఁ బెద్దతండ్రి యగువాని కృతిని బేర్కొనక పోవుటలో నసందర్భమేమి యుండును? కాఁబట్టి యీ కాదంబరీకర్త కేతన తిక్కన పెద్దతండ్రి కేతన కాఁగూడును. ఇఁక నా కువలయాశ్వచరిత్రకర్త కేతనప్రెగ్గడ యేతఁడో? ఇదియెల్ల నానుమానికమే.

కొమ్మయ, నిశ్శంక :- ఈతని వీరమాహేశ్వరము దొరకలేదు. శివలీలావిలాసము[1] రెండాశ్వాసములు మాత్రము చేకూఱెను.

గంగరాజు (గంగాధరుఁడు) చిరుమూరి :- రా.బ. వీరేశలింగము పంతులుగారు కవులచరిత్ర ప్రథమభాగ పీఠికలో నైరావతచరిత్ర మీతని కృతిగా వ్రాసినారు. ఐరావతచరిత్ర ప్రతులు రెండు నేనెఱుంగుదును.[2] రెండింటను బీఠికాగద్యములు

1. ఇది నాదగ్గరనున్నది. తప్పులకుప్ప. ఆరంభము రెండు కాగితములు పోయినవి. మచిలీపట్టణములో నున్న యిమ్మానేని వీరేశలింగమునాయని గారి వలనఁ జేకుఱినది.

2. ఒకటి ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో నున్నది. వేఱొకటి విశాఖపట్టణమున శ్రీ వర పస్తువారి యార్షపుస్తకశాలలో నున్నది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేవు. కృతి మంచిది. చిన్నది. కథ భారతేతిహాస ప్రసక్తము. కాని సంస్కృతాంధ్ర భారతములం దాకథ గానరాదు. కర్ణాట భారత మందుమాత్ర మున్నది. ఆంధ్రమున వేఱుగ నున్న యీకృతి యత్కర్తృకమో నాకెఱుఁగరాలేదు. గంగరాజుకృతి యని మీ రెట్లువ్రాయఁగల్గితి రని శ్రీ వీరేశలింగము పంతులవారికి వ్రాసి కనుఁగొంటిని. శ్రీరామకృష్ణకవిగా రపూర్వవాఙ్మయ పరిశోధన మను పేరఁ బ్రచురించిన యుపన్యాసమునఁ జూచి వ్రాసితిమని బదులు వ్రాసిరి.[1] కవిగా రట్లుపన్యసించినచో నాధారమేమో ? తెలియవలసియున్నది.

చిక్కయ, చందలూరి :- నాచికేతూపాఖ్యానము నిర్వురు తెల్గున రచియించినారు. ఈతఁడును, శ్రీనాథుని బావమఱఁది దగ్గుబల్లిదుగ్గనయును; ఈతఁ డేనాఁటివాఁడో ! దుగ్గన నాసికేత (నాసికా + ఇత) పదమును బ్రాసమున 'స' వచ్చునట్లు సవ్యుత్పత్తికముగాఁ బేర్కొనుటచే నట్లే ముద్రించితిని. ఉపనిషత్తులయందు నాచికేతుపదమే కన్పట్టును. దుగ్గనకృతి శివకాంచీమాహాత్మ్యము దొరకలేదు. నాసికేతోపాఖ్యాన[2] మున్నది.

చౌడయ, గంగరాజు :- కసువామాత్యున కంకితముగా నొక సాముద్రిక మున్నది. అది యాతని దగునో? ఈతఁ డేనాఁటివాఁడో ? నంద(న) చరిత్రము దొరకలేదు.

తిక్కన :- విజయసేనము నందలి దని యిందు వైశ్యవర్ణన (156-వ పద్య) మున్నది. ప్రబంధమణిభూషణమున నీ క్రింది పద్యము తిక్కన విజయసేనము లోని దని శ్రీకవిగారు వ్రాసినారు.

"సీ. అమ్మెద ననినఁ బద్మాక్షుకౌస్తుభమైన వెలవక కొనియెడు వెరవు గలిగి,
విలువ యిచ్చెదమని వేఁడినఁ బులిజున్నుఁ గమ్మపసిండియు నమ్మఁ గలిగి,
యేవస్తు వెంతప్రొద్దెందఱు చనుదెంచి యెంతటి గడిగిన నెదురఁ గలిగి,
తమయింట లేనియర్థము లర్థపతియింట నైన వెదకిన లే వనుట గలిగి,

1. శ్రీ వీరేశలింగము పంతులుగా రన్యదీయములగు విషయము లనేకములు స్వకపోల సాధితములట్లు కవులచరిత్రమునఁ జేర్చినారు. అయా విషయముల కాకరము తెలుపకుండుట భావిపరిశీలకులకుఁ జిక్కుఁగల్గించును.

2. ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. తమకులాచారవర్తన[క్రమ]ము కొఱకు
నంగడులయొప్పనకును బేహార మాట
గాని లాభమునకు నాట గాదనంగ
వఱలుదురు పురవరమున వైశ్యవరులు."

ఇదియు వైశ్యవర్ణనమే. రెండు పద్యములును విజయసేనమందలివే యగునా?

తిమ్మయ్య, కుంటముక్కల :- ఈతని శైవాచార సంగ్రహము[1] దొరకి యున్నది.

త్రిపురాంతకుఁడు, రావిపాటి :- ఈ కవీశ్వరునికృతి[2] యుదాహరణము మాత్రమే సమగ్రముగా దొరకియున్నది. తారావళి, అంబికాశతకము, ప్రేమాభిరామము దొరకలేదు. క్రీడాభిరామమునకు సంస్కృతమైన ప్రేమాభిరామమును రచియించుటచేతనే యేమో యీతనిఁ గూచిరాజు-ఎఱ్ఱయ యిట్లు తన కొక్కోకమునఁ బేర్కొన్నాఁడు.

"సీ-గీ మునిసనత్కుమారు ధనదతనూభవు
నాశ్వినుల జయంతు నభినుతించి
పృథివి రావిపాటి త్రిపురాంతకాదిశ్యం
గారకవుల నెల్ల గారవించి."

ప్రేమాభిరామము శృంగారకావ్యమే యగును గదా! రామకృష్ణకవిగారు త్రిపురాంతకుఁడు మదన విజయ మను కామశాస్త్రగ్రంథమును (వాత్స్యాయన సూత్రములకుఁ దెలుఁగఁట) రచియించెనని వ్రాసినారు.[3] దొరకి నంతవఱకుఁ బరికింపఁగా నీతనియాంధ్రకవిత యతిప్రశస్తముగా నున్నది. ఈ క్రింది రెండు పద్యములుగూడ నంబికాశతకమందలివి.[4]

---

1. ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో.
2. తంజావూరు పుస్తకశాలలో నున్నది. శ్రీ రామకృష్ణకవిగారు ముద్రించినారు.
3. క్రీడాభిరామ పీఠికాదులు చూడుఁడు.
4. ప్రయోగరత్నాకరమునం దున్నవి. మా.రా. కవిగారు ఉదాహరణ పీఠికలోఁ గూడ నుదాహరించినారు. మొదటి పద్యము నర్థ మసందర్భముగా నున్నది. తుదువఁగ, కదుగఁగ, ముంపఁగ, తొడరిన తల్లి అని యుండఁగూడును.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చ. బెడఁ గగుఁరత్నదర్పణముఁ బేరిన వెన్నెల పోసి నిచ్చలుం
దుడువక పాలసంద్రమునఁ దోఁచి సుధాకరుమేనికందుఁబోఁ
గడుగక నేరెటేట సితకంజము ముంపక నైజకాంతి తోఁ
దొడరినఁ దల్లి! నీ మొగముతో సరిపోల్పఁగఁ జాలు నంబికా!

ఉ. తెప్పలబోరుఁదల్పు లిసితింతలువాతెడు చూపుఁ గుంచియం
ద్రిప్పి తళుక్కనం దెఱచి తిన్ననిమోమునఁ గాయువెన్నెలల్
ముప్పిరిగొన్న వేడుకలు మూఁగినసిగ్గసియాడఁ బ్రీతి నీ
వప్పరమేశుఁ జూచి తనువర్ధముఁ గొంటి పొసంగ నంబికా!"

నరసింహభట్టు, ఆమడూరి :- ఈతని షోడశకుమార చరిత్రము దొరకలేదు; కాని, వేఱొకకవి, వెన్నెలకంటి సూరనకుమారుఁ డన్నయామాత్యుఁడు రచియించిన షోడశరాజ చరిత్ర మొకటి దొరికినది.[1] శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులుగారు శబ్దరత్నాకరమున షోడశకుమార చరిత్ర మొకటి యెల్లనకృతముగా నుదహరించినారు. వారు పరికించిన యా ప్రతి యెక్కడ నున్నదో!

నాగనాథుఁడు, పశుపతి :- ఈతఁడు వెన్నెలకంటి సూరనకంటెఁ బ్రాచీనుఁడే కావలెను. శ్రీ వీరేశలింగము పంతులుగారు వెన్నెలకంటి సూరన (విష్ణుపురాణ కర్త) కాలము క్రీ.శ. 1480-90 ప్రాంతమని యసమర్థసాధనములతో సిద్ధాంత పఱచినారు. కాని, తత్కృతిపతి యగు బసవయ రాఘవుఁడు[2] క్రీ. శ. 1526-29 ప్రాంతమున నున్నవాఁ డగుటచే నాతఁ డంతకుఁ గొంత తర్వాతివాఁ డగును.

నన్నిచోడఁడు :- ఈ కవి కాలనిర్ణయాదికమును గూర్చి పెక్కురు చర్చించి యున్నారు. అన్ని చర్చల పర్యవసానము నింతే. ఈ కాలమువాఁ డని నిర్ధారించుటకుఁ దగిన సాధనములు లేవు. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారాంధ్రుల

---

1. ఇది నాదగ్గఱ నున్నది. గ్రంథపాతములతో నిండి యందదుకులుగా నించుకమాత్ర మున్నది.

2. బసవయరాఘవుని శాసనము. (బట్టర్వర్తుగారి శిలాశాసనముల వాల్యూము 2 లో, నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా శాసనములలోఁ జూడుఁడు.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరిత్రమున నిట్లు వ్రాసినారు. క్రీ. శ. 925-40 సం. ప్రాంతమున నున్న యీ సత్యాశ్రయుని నన్నెచోడ మహాకవి తన కుమారసంభవకావ్యమున నీక్రింది పద్యములోఁ బేర్కొనియున్నాఁడు.

"క. మును మార్గకవిత లోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్రవిషయమునఁ
జన సత్యాశ్రయునిఁ దొట్టి చాళుక్యనృపుల్."

దీనింబట్టి నన్నయభట్టారకునకు నూఱేండ్లకుఁ బూర్వమే యాంధ్రకవితా సతి వర్ధిల్లుచున్నదని స్పష్ట మగుచున్నది.'

శ్రీ వీరభద్రరావుగారుగాని, మఱియెవరుగాని నన్నిచోడఁడు నన్నయ కంటెఁ బ్రాచీనుఁ డని చెప్పఁజూచుటకును, గావచ్చు నని లోకము విశ్వసించు టకు నీ పద్యమే ప్రధానాధారముగా నున్నది. శ్రీ రామకృష్ణ కవిగారు ప్రచు రించిన కుమారసంభవ ముద్రితప్రతిలో నీపద్య మిట్లున్నది. 1909 సం॥ దీనిని ముద్రించినారు. అప్పు డీ పద్యమునకు వారు పాఠాంతరమును జూపలేదు. వారి యచ్చునకు మాతృక యెక్కడిదో చెప్పను లేదు. కవిగారు కుమార సంభవము రెండవ భాగపుఁ బీఠికలో నిట్లు వ్రాసినారు. "కుమారసంభవ ప్రతులలో నొకటి నాకు నైజాము రాజ్యమునఁ బ్రాచీనశాసన శోధనార్థము పోవుచుండఁగాఁ గర్ణాట దేశముననే లభించెను. తక్కినవి రెండును శుద్ధద్రవిడ దేశముననే యగపడెను" ద్రవిడ కర్ణాటదేశములందు మూఁడుప్రతులు దొరికినను నచ్చులోఁ బెక్కులు గ్రంథపాతములుండుట వింతగా నున్నది. ఆ మూఁడు ప్రతులు నొక్కమాతృ కకే పుత్రికలాయేమి? కాకున్నచో నవి పాఠభేదములు లేకయు సమానగ్రంథ పాతములు గలిగియు నుండుట వింతగదా? పట్టికలో ముఖ్య పాఠభేదములని వారు చూపినవి ప్రాయికముగా ముద్రణమం దర్థానుగుణముగాఁ జేయఁబడిన సంస్కారములకు వ్రాఁతప్రతిలో నున్న తప్పుపాఠములుగా గోచరించుచున్నవి. కుమారసంభవ ప్రతులయొక్కయుఁ బాఠములయొక్కయు రహస్యము లింకను బయల్పడవలసియే యున్నవి. కాని తంజాపురపు సరస్వతీ పుస్తకభాండాగార మునఁ దాటియాకులపై వ్రాయఁబడిన కుమారసంభవపుఁబ్రతి యున్నది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్కడఁ దక్క నింతవఱకుఁ బ్రత్యంతర మెక్కడను మనకుఁ గనరాదు. వినరాదు. ఆ పుస్తకములోఁ బై పద్యమిట్లున్నది.

"క. మనుమార్గకవిత లోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గును నిలిపి రంధ్రవిషయం
బునఁ జనఁ జాళుక్యరాజు మొదలుగఁ బలువుర్."

కవిగారికి "చన సత్యాశ్రయునిఁ దొట్టి చాళుక్యనృపుల్" అన్న పాఠ మెక్కడనుండి వచ్చినదో! వా రింకనెక్కడి ప్రతి సంపాదించినారో! ప్రథమ భాగమును ముద్రించునప్పటికి వా రీ తంజావూరుప్రతి నెఱుఁగనే యెఱుఁగరు గావలయు. ఎఱిఁగియుందురేని యనర్ఘ మగునీపాఠమును జూపకుండుట కేమి కారణము? తంజావూరు పుస్తకశాలలో నన్నిచోడని కుమారసంభవ మున్నదని యెల్లరు నెఱిఁగిన తర్వాత క్రీ.శ. 1914 లో వీరు ప్రచురించిన కుమార సంభవపు రెండవ భాగమున "చాళుక్యరాజు మొదలుగఁబలువుర్" అను పాఠాంతర మున్నట్లు తెలిపిరి. కాని యిప్పుడయినను దంజాపురపుఁ బుస్తకమును వీరు చూచినట్లు వ్రాయలేదు. కావున నీపాఠము మఱియొక ప్రతిలోఁ జూచినారేమో? అత్యూహ లెందులకు? తంజావూరు పుస్తకపాఠము మాత్రమే మనకిప్పుడు గ్రాహ్యము; శ్రీకవిగారి పాఠము గలమాతృక బయల్పడువఱకును. అట్టి ప్రత్యంతరము బయల్పడెనా యది పాఠాంతరముగాఁ గూర్చుకొందము. ఇఁకఁ "జాళుక్యరాజు మొదలుగ" నన్నప్పుడు రాజరాజ నరేంద్రుడే యేలకారాదు? చోడఁడు నన్నయకంటెఁ బ్రాచీనుఁ డనుట కాధారములు తగినవి లేవు. శ్రీ వీరేశలింగము పంతులుగారు నన్నిచోడని భాషాప్రయోగములను గూర్చి చేసిన యాక్షేపములు నిలువఁజాలనివి.[1] వానినెల్ల నిర్వచించుట కిక్కడ స్థలము చాలదు. పాల్కురికి సోమనాథుఁడు 1180 ప్రాంతముల నున్నవాఁ డనుపంతుల వారి సిద్ధాంతము పోలను. నన్నిచోడఁ డంతకు ముందటివాఁడో వెనుకటివాఁడో సిద్ధాంత మేర్పడలేదు గదా! ఈ యిర్వురిలో నొకని పుస్తకము నింకొకఁడు చక్కఁగా సంగ్రహించుకొన్నాఁడు. ఇది చదివి చూడుఁడు:

1. ఆంధ్రకవుల చరిత్రము 1 భాగము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ద్వి. నెట్టన నేలకు నింగికి సూత్ర,
పట్ట ప్రోఁకాళ్లకు బట్టతలలకు
ముడివెట్టఁ దననీడ గడవంగఁ బాలి,
వడి నెండమావుల కడ గళ్లుగట్ట;
పాయక రెండుగాఁ బాతెడునీరు,
వ్రేయఁ బుల్లున్న గోరో యని యమ్మ;
బానార యొలువఁ జత్రాతిపైఁ గ్రుంగ,
నేనుంగుపురు దోమ నిసుము త్రా డ్పేన;
లలిగొన దెసలు తాళములు వాయింపఁ,
జెలఁగుచు రోఁకటఁ జిగుళులు గోయఁ
గలి వెన్న పుచ్చఁ గొండలు దొంతిఁ బేర్చ,
నిలమంచుఁ గుంచానఁ గొలువ రేఁబవలు
సేయ నాకసమునఁ జిత్రరూపములు,
వ్రాయ వాయువుఁ బట్ట వడగళ్లగుళ్ల
గట్ట వెన్నెలగుంపుగాఁ జేయవచ్చి
పుట్టినప్పుడె నేర్చు బుద్ధులప్రోఁక." (పండితా)

సీ. నేలయునింగియుఁ దాలముల్ వాయింప నెండమావులఁ బట్ట బండతలయు,
ప్రోఁకాలు ముడివెట్ట రోఁకటఁ జిగుళులు గోయఁజత్రాతిపైఁ గ్రుంగ నిడుపు,
లేక చిత్రము వ్రాయ నాకాశమునఁ దాఁపరము నిద మంచుఁ గుంచములఁ గొలువ,
నేనుంగుపురు దోమ రానార గొన గాలి గం టిడ నిసుమున గట్టు దాల్ప,

గీ. నీరినడుము దెంప నేలఁ దెన్నుండి చే
వెల్పఁ గలిగియుఁ ద్రచ్చి వెన్న గొనఁగఁ
గడవ నేర్పు గలిగి కందువు మా నెఁడై
కత్తిగంటు లయిన యత్తగంతు." కుమా. భా. 2-135

ఇట్లీ యిర్వుర గ్రంథముల నుండియు వలసినన్ని సంవాదములు చూప వచ్చును. సులువుగా ద్విపదలో సోమనాథుఁడు కూర్పఁగా నన్నెచోడఁ డిట్లు సీస

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యమునఁ జేర్చుకొన్నాఁడేమో! సుసూక్ష్మముగా నీయిర్వురకృతులను బరిశీలించినచో నీ విషయము బయల్పడఁగలదు. భాషావ్యుత్పత్తిలోఁ జోడఁడును, సోమనాథుఁడును గూడ సమధికులేయని యాయాగ్రంథములఁ జక్కంజదివి యెఱిఁగినవారు భావింతు రని నా నమ్మకము.

పెద్దిరాజు, పొన్నాడ :- ప్రబంధమణిభూషణపుఁ బీఠికలో శ్రీ రామకృష్ణకవి గారిట్లు వ్రాసిరి. "విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణియుఁ[1] బ్రద్యుమ్న చరితయు రచియించెను. రెండవ కృతి చాలఁ బ్రౌఢమయినది. దానిలో నుండి 113-వ పద్యము మాత్రమే గ్రహింపఁబడినది." కావ్యాలంకార చూడామణి కర్త యింటిపేరు విన్నకోట గదా! ప్రద్యుమ్న చరిత్రకర్త యింటిపేరు పొన్నాడ యని యిందున్నది. కవిగారట్లు వ్రాయుట కేమి యాధారమో? ప్రద్యుమ్న చరిత్రము వారికడ సమగ్రముగానుండెను గాఁబోలును. లేనిచో నది చాలఁ బ్రౌఢమయినదనియు నన్నూటయేఁబదికిఁ బైపడిన పద్యములు యత్కర్తృకములో, యేకృతులలోనివో తమ కెఱుఁగ రాకపోయిన యాప్రబంధమణిభూషణమున, 113-వ పద్యమొకటి మాత్రమే ప్రద్యుమ్నచరిత్రము నుండి గ్రహింపఁబడినదనియు నెట్లు చెప్పఁగల్గుదురు? కవిగారు ప్రబంధమణిభూషణ మను పేరుతోఁ బ్రచురించిన సంధానమునకుఁ బ్రతులు నాల్గయిదు తంజాపురపుఁ బుస్తకశాలలో నున్నవి. కాని వానియందు లేనిపద్యము లనేకములు వీరి ముద్రణమునఁ జేరినవి. వీ రే యే ప్రతులను బట్టి యాగ్రంథమును ముద్రింపఁగల్గినారో తెలియదు.

పోతరాజు :- ఈతఁడొక బేతాళ పంచవింశతి రచియించెనట! శ్రీ రామకృష్ణ కవిగారు తమకు దొరికిన కవిభల్లటుని విక్రమార్కచరిత్ర బేతాళపంచవింశతి యందలి వని యుదాహరించిన పద్యములు కూచిరాజు ఎఱ్ఱయ రచించిన సకల కథా నిధానమందలి బేతాళపంచవింశతి కథలలోనివే. ఇటీవల నొకబేతాళపంచ వింశతి భాగము దొరికినది.[2] అది యత్కృతియో?

---

1. కావ్యాలంకార చూడామణి 7 ఉల్లాసములు మాత్రము ముద్రింపఁబడెను. ఇంకను మఱికొంత గ్రంథము ముద్రింపఁబడవలసి యున్నది.

2. ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో నున్నది.

ప్రబంధరత్నావళి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లయ, నంది :- ఈతఁడును ఘంటసింగయయును గలసి జంట కవులుగదా! అఘోరశివాచార్య దక్షిణామూర్తి శివాచార్యులకు వీరు శిష్యులు. విద్యానగరమున 'శివాచార్య' పీఠమొకటి యాకాలమున నుండెను. అందు వైరాగ్యశివాచార్యాఘోర శివాచార్య దక్షిణామూర్తి శివాచార్యాదు లధిష్ఠాతలు. అఘోర శివాచార్యాదుల కృతులు శైవాగమ గ్రంథములు శైవతత్త్వామృతాదులు పెక్కులున్నవి. లక్ష ద్వయాధ్యాపకుఁడట యఘోరశివుఁడు. మా.రా. కవిగారు క్రీడాభిరామ పీఠికలో "..అవి రుచ్యములుగావని నందిసింగనయు ఘంట మల్లయయు- (ఇంటిపేర్లుఁ బేర్లును దార్మారు.) గలసి యాశ్వీటి తిమ్మరాజున కంకితముగా షష్ఠస్కంధమును శృంగారషష్ఠ మనుపేరుతో రచించిరి" అని వ్రాసినారు. నందిమల్లయ ఘంట సింగయలు ప్రసిద్ధులు. వారుగాక వీరు వ్రాసిన విధముగాఁగూడ నిర్వురున్నారా? ఏమో? లక్షణ గ్రంథకర్తలు రాచమల్లువారి శృంగారషష్ఠమని యుదాహరింతురు. ఇదియెట్లో? ప్రయోగ రత్నాకరమున శృంగారషష్ఠమందలిదిగా నీపద్య ముదాహృతము.

> "ఉ. చండాంశు ప్రభవీక్ష తిమ్మయతనూజా! తిమ్మ; విధ్వస్తపా
> షండంబైన త్రిలింగభాగవత షష్ఠస్కంధభాగంబు నీ
> కుండక్కెం జతురాననత్వగుణయుక్తు ల్మీఱ వాణీమనో
> భండారోద్ధతి చూఱకారబిరుద ప్రఖ్యాతి సార్థంబుగన్."

ఈ సంధానమున మలయమారుతము సర్వయ షష్ఠస్కంధ ముదాహరింపఁ బడినది.

రామయ్య, ఆంధ్రకవి :- వాసిరాజు రామయ్యయు నీతఁడు నొక్కఁడో? వేఱో? ఈతఁడు ప్రాచీన కవులను మాత్రమే స్తుతియించినాఁడు. అందు "ఛందో నిబంధనచాతురీధౌరేయ వాగ్ధాము వేములవాడ భీము" ననుచున్నాఁడు- లాక్షణి కులు గూడఁ బెక్కురు కవిజనాశ్రయము వేములవాడ భీమకవి రచితమని యుదాహరించెదరు.

> "క. చను నుత్తమగండాధ, ర్వణహనుమదనంతకవి రాక్షస జయదే
> వనుత శ్రీధరగోక, ర్ణనీలకంఠాది భీమునచ్ఛందంబుల్"

అనఁగా "దశవిధచ్ఛందములు." రంగరాట్ఛందస్సు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విషయము మిక్కిలి సందిగ్ధముగానే యున్నది. భీమకవియే రచియించి కోమటియగు మల్లియరేచనిపేరఁ బ్రకటించెనని నానుడి! ఆ కోమటి మిక్కిలిగా నందుఁ బ్రశంసించుకొనఁబడినాఁడు. వేములవాడ భీమకవియో కోమట్లను బడఁదిట్టినాడు; వినుఁడు.

ఉ. "కోమటి కొక్కుటిచ్చి పదిగొన్నను దోసములేద, యింటికిన్
సేమమెఱింగి చిచ్చిడినఁ జెందద పాపము; వానినెప్పుడే
నేమఱుపాటున న్మఱియు నేమి యొనర్చిన లేద దోస; మా
భీమునిలింగమాన! కవిభీముని పల్కులు నమ్మియుండుఁడీ.

చ. గొనకొని మర్త్యలోకమునఁ గోమటి పుట్టఁగఁ బుట్టెఁ దోన బొం
కును గపటంబు లాలనయుఁ గుత్సితబుద్ధియు రిత్తభక్తియున్
ననువరిమాటలున్ బరధనంబును గ్రక్కున మెక్కఁజూచుటల్
కొనుటలు నమ్ముటల్ మఱియు గొంటుదనంబును మూర్ఖవాదముల్.

లేములవాడ భీమన యిట్లు సెప్పఁగా వేఱొకకవి దాని నిట్లు ప్రశంసించినాఁడు.

ఉ. లేములవాడభీమ! భళిరే! కవిశేఖర సార్వభౌమ! నీ
వేమని యానతిచ్చితివి యిమ్ములఁ గోమటి పక్షపాతివై
కోమటి కొక్కుటిచ్చి పదిగొన్నను దోసము లేద యంటివా
కోమటి కొక్కుటీక 'పదిగొన్న'ను ధర్మమె ధర్మపద్ధతిన్"[1]

కోమటి సొమ్మఁదిని కృతినమ్ముకొని యాతని నెంతో పెద్దగాఁ బ్రకటించిన కవినోరే యాకోమటి కొలమువారినిట్టు తిట్టునా? ఏమో? కృతి చెప్పించుకొని వెల్లడించుకొని తుదకుఁ గోమటి ద్రోహము చేయఁగాఁ దిట్టినాఁడేమో? ఏమో ఊహలెందులకు? "ఘనుఁడన్ వేములవాఁడ వంశజుఁడ" నిత్యాది చాటు పద్యములకుఁ బ్రసక్తుఁ డగు భీమకవి కవిజనాశ్రయకర్త కానేరఁ డనియే నాతలంపు. అతఁడు శివభక్తిపరాయణుఁడు. ఐతిహ్యములు, చాటుపద్యములు, నితర కవికృత

1. ఈ పద్యమున లేములవాడ యనియె కలదు. తక్కిన భీమకవి చాటువులన్నిటిలోఁ గూడ లేములవాడ, యను పాఠమున్నది. ఇది ప్రయోగరత్నాకరమున నుదాహరింపఁబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్తుతులు, నీ విషయమును రాద్ధాంత పఱుచుచున్నవి. పార్వతీపరమేశ్వరులే తమకుఁ దల్లితండ్రులనుట శైవుల సంప్రదాయము. "ధర నుమా మాతా పితా రుద్ర యనెడు । వరపురాణోక్తి నీశ్వరకులజుండ... బసవని పుత్త్రిండ బసవ గోత్రుండ"[1] పాల్కురికి సోమనాథుఁడు.

"ఇట్లే భీమకవియు దాక్షారామభీమేశ నందనుఁడ"నని చెప్పికొన్నాఁడు. ఇఁకఁ గవిజనాశ్రయకర్తగా గ్రంథమున నెఱుఁగఁబడు రేచన జైనుఁడు. శైవులకును జైనులకును బ్రచండవిద్వేషము. వీరికి వారికి నాఱుచాళ్లపెట్టు. మతమున విశ్వాసము, పట్టుదల, నెట్టుకొనియున్న యా కాలమున మాఱుమతమువాని పేరఁ గృతిని వెల్లడించుటయేకాక యందుఁ దనకు మిక్కిలి విద్వేషింపఁదగిన యా మాఱుమతపుదేవరను బ్రశంసించుటయు 'భీమేశనందనుఁడ'నని చెప్పుకొను స్వమతాభిమానికి భీమకవివంటివానికి సంభవింపదు. కవిజనాశ్రయమున జిన దేవతాప్రశంసయేకాక స్తోత్రముకూడ నున్నది. శ్రీ జయంతి రామయ్య పంతులు గారు[2] దక్షిణ దేశమున దొరికిన యొక్క ప్రతిలో మాత్రమున్నవని యేడు పద్యము లవతారిక యనుపేర గవిజనాశ్రయమునఁ బ్రకటించినారు. ఇంచుమించుగ ముప్పదినలువది కవిజనాశ్రయపుఁ దాళపత్త్రప్రతు లాంధ్రదేశమునను దక్షిణ దేశమున బరిశీలించితినిగాని యా పద్యములు నాకెందును గానరాలేదు. పంతులుగా రాపద్యములనుగూర్చి యిట్లు వ్రాసినారు. "ఈ యవతారిక యొక్క ప్రతిలోమాత్ర ముండుటచేఁ బ్రక్షిప్తమని తోఁపవచ్చును గాని, కవితావైఖరిని బట్టిచూడ నది ప్రక్షిప్తము కాదనియే నా నమ్మకము." పంతులుగారి యీ నమ్మక మసమర్థమని నా నమ్మకము. అనంతునిచ్ఛందమందలి మొదటి పద్యమే యీషద్భేదముతో నీయవతారికకు మొదటి పద్యముగా నున్నది.

1. కం.పీ. కవులచరిత్రమున, "దీనివిబట్టి సోమనాథుఁడు లింగార్యుని ఛాత్రుఁడయి నట్టును బసవేశుని పుత్రుఁడయినట్టును గనంబడుచున్నాఁడు" అని యుండుట సరికాదు.

2. కవిజనాశ్రయము శ్రీరామయ్య పంతులుగారిచేఁ బ్రకటింపఁబడినది. అందు రెండవ పద్యమున "పరహిత చరితుండ నాంధ్రపదభక్తిమెయన్" అను పాఠమున్నది. ఒక ప్రతిలో 'జితేంద్ర'యని యున్నదనియు, నది కవి సమ్మతమైనచో 'జినేంద్ర' యని యుండవలెననియు వారు వ్రాసిరి. అనేక తాళపత్త్రప్రతులలో 'జినేంద్ర' యన్న పాఠమున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. శ్రీవల్లభు యతిగణసం, సేవితపాదారవిందుఁ జింతితఫలదున్
భావజగురు నలఘుచ్ఛం, దోవినుతు మురారి భక్తితో వినుతింతున్.

లేకపోయినను భీమేశనందనుఁ డగుభీమకవి యిట్లు 'మురారి' నిష్టదైవముగా స్తుతియించు నని నమ్మరాదు. కాన యిది యాతనిది కానేరదు. ఇంక రెండవ పద్యము :

"క. శ్రీకరముగ రేచనపై
లోకంబున సుకవివరులు లోలతఁ బొగడన్
బ్రాకటముగ నీఛందము
లోకం బౌ ననఁగఁ దెలుఁగులో నొనరింతున్.

ఇందుఁ బ్రాసమునకై 'శ్రీకరముగ' 'లోకంబున' 'ప్రాకటముగ' 'లోకంబౌననఁగఁ' నని నాల్గుపడిజాళ్ళు పడినవి. యతికై 'లోలత' వచ్చినది. కవిజనాశ్రయమందలి శైలికి నీపద్యముల శైలికిని బోలికయే లేదు. ఈ ఛందము తెల్గులో నొనరింతునని రచింపబోవువాఁ డెట్లు చెప్పగూడును? రచింపఁబోవు దశలో 'నీఛంద మనుటకుఁ బొసఁగుఁబా టెట్లు? కవిజనాశ్రయమును బఠించినఁ కవితాలుబ్ధుఁ డెవఁడో దాక్షిణాత్యుఁ డిటీవల నీ యవతారిక నైతిహ్యమును బట్టి కూర్చిన ట్టిపద్యమే చెప్పక చెప్పుచున్నది ఇట్టికవితా వైఖరినిబట్టి చూచి యట రామయ్యపంతులుగా రిది ప్రక్షిప్తముకాదని నమ్ముచున్నారు. 5, 6, 7 పద్యములుగూడ నస్వరస మగు కూర్పుతో నున్నవి. మఱియుఁ బంతులుగారు;

క. పరఁగిన విమలయశోభా
సురచరితుఁడు భీమనాగ సుతుఁ డఖిలకళా
పరిణతుఁ డయ్యెను భూసుర
వరప్రసాదోదితధ్రువశ్రీయుతుఁ డై"

క. అసమానదానరవితన
యసమానోన్నతుఁడు వాచకాభరణుఁడు ప్రా
ణసమానమిత్రుఁ డీకృతి
కిసహాయుఁడు గా నుదాత్తకీర్తిప్రీతిన్.

ప్రబంధరత్నావళి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని గ్రంథమం దుండవలసిన పద్యములను సాధుపాఠములుగల సము చితప్రతుల తోడ్పాటు లేమిచేఁ గావలయు, "విమల యశోభాసురనిరతుఁడు" "భూసురవరుఁడు ప్రసాదోదితధ్రువశ్రీయుతుఁడై" 'యాచకాభరణుఁడు' నను నపపాఠములతో గ్రహించి "ఈ పద్యము లనన్వయముగా నుండుటచేత నందుఁ బేర్కొనఁబడిన భీమనకును గ్రంథమునకును గల సంబంధ మిట్టిదని నిర్ణయింప వలను గాకున్న"దని పీఠికలో వ్రాసి ప్రక్షిప్తములట్లు గ్రంథమునఁ జేర్పక క్రిందఁ గూర్చినారు. పైపద్యము లనన్వితములుగావు. గ్రంథమునఁ గూర్చుకొని చూచినచోఁ దేటపడఁగలదు. పాఠము తప్పుగా నున్నప్పుడు సమన్వయ మెట్లేర్పడును?

మఱియు, రామకృష్ణకవిగారు భీమకవిదేశము నైజాంరాష్ట్రిమందలి లేములవాడయగునో యని నీతిశాస్త్రముక్తావళిపీఠికలోఁ దెలిపినతలఁపును రామయ్య పంతులుగారు కొన్ని యుపపత్తులతోఁ బొందించి బలపఱిచినారు. వాస్తవము కావచ్చును. నైజాంరాష్ట్రిమందలి లేములవాడలో వెలసిన యీశ్వరునకు రాజేశ్వరుఁడని సుప్రసిద్ధనామ మయ్యెను. మనభీమకవి తఱచుగాఁ దనయిష్టదైవమును 'భీమేశ్వర' 'భీమలింగ' నామములతోనే పేర్కొన్నవాఁడయ్యెను. ఆ రాజేశ్వరునకుఁగూడ భీమేశ్వరుఁడని సుప్రతీతి కలదా? అక్కడ సుప్రసిద్ధమయిన రాజేశ్వర నామమును విడచి స్థలాంతరమున సుప్రసిద్ధమగు భీమేశ్వర నామమును బేర్కొనుట భీమకవి గోలకొండ రాష్ట్రి వాస్తవ్యత్వమునకుఁ గొంత బాధకము. పద్యములలోనున్న వేములవాడ యన్న పేరు గోదావరీమండల మందలి వేములవాడకుఁ గుదురకపోపుట తత్తత్యత్వమునకు బాధకము. కవినిఁ గూర్చియుఁ గవికావ్యములను గూర్చియు నిద మిత్థ మని నిర్ధారణ మేర్పడని యప్పు డీ స్థలమును గూర్చి యింత చర్చ యెందులకు?

మఱియు, రామయ్యపంతులుగారు 'ఘనుఁడన్ వేములవాడ' అన్న పద్యమున శ్రీరామమూర్తిగారు 'కల్పించిన' 'వెలుంగాధీశ' యన్న పాఠమునకు బదులుగా వీరేశలింగము పంతులుగారు 'తెలుంగాధీశ' యన్న పాఠమును జెప్పి' రనియుఁ 'దెలుంగ్వధీశ' యని కాని, 'తెలుఁగధీశ' యని కాని యుండవలయునే కాని 'తెలుంగాధీశ' యనుట వ్యాకరణ దుష్టమనియు నట్లు భీమకవి ప్రయోగింపఁ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దనియు గర్హించి 'కళింగాధీశ'యని చేర్చుకొని, "కళింగాధీశ యను పాఠ మీ ప్రతీతి కనుగుణము. సర్వవిధముల నిర్దుష్టము; ఇదియే కవిప్రయుక్తపాఠ మై యుండవలయును" అని వ్రాసిరి కాని యీపాఠము వీరి కెట్లువచ్చినదో చెప్ప నొల్లకపోయినారు. కావుననే వీరేశలింగముపంతులుగారు "తెలుంగాధీశ యన్న పాఠము వ్యాకరణదుష్ట మగుటచే నది కళింగాధీశ యని యుండవలెనని యొక రనుచున్నారు" అని యది రామయ్యపంతులుగారు సంస్కరించిన పాఠమయిన ట్లభిప్రాయపడినారు. 'తెలుంగాధీశ' యనుట వ్యాకరణదుష్ట మనెడు వాదము గ్రాహ్యము కాదు. తద్భవ, దేశి, నామములకు డుప్రత్యయము పరమగుచో నకారా దేశము వచ్చును. రంగఁడు, లింగఁడు, మారఁడు, సూరఁడు, గురువఁడు, తిప్పఁడు మొ॥ ఇట్లే తెలుఁగఁడు కూడను. తెలుఁగఁడే తెలఁగఁడని కూడ మాఱెను. 'తెలుఁగుఁడు' అని యుండదు. 'తెలుఁగు' అన్నట్లుకూడఁ గానరాదు. సంస్కృత సమాసఘటిత మగునప్పు డా యకారాంత రూపమే ప్రాతిపదిక మగును. కళింగ గంగు, సాళ్వమంగు అనురూపములున్నను గంగ్వధీశుఁడు, మంగ్వధీశుఁడు, నని యుండదు. పంతులుగారు 'తెలుంగాధీశ' యనుట వ్యాకరణదుష్ట మనునప్పుడు, శ్రీనాథకవిసార్వభౌముని 'యక్షయ్యంబగు' పద్యమును మరచిపోయినారు. వీరేశ లింగము పంతులుగారి పాఠము యుక్తమే. "సుచరిత్రాఢ్యుని వత్సవాయతెలుఁ గున్ క్షోణీశ చూడామణిన్" అని కం. వీ. గారు ప్రచురించిరి గాని యదికూడ "వత్సవాయతెలు(ల) గక్షోణీశచూడామణిన్" అనియే యగునని నానమ్మకము.

ఇఁక నా 'కళింగాధీశ' యన్న పాఠమును రామయ్యపంతులుగారు నా చాటుపద్యమణిమంజరి నుండి గ్రహించియుండవచ్చును. ప్రాచ్యలిఖితపుస్తకశాల లోని యొకతాళపత్ర ప్రతిలోఁ జూచి దానిని జాటుపద్యమణిమంజరిలో 'తెలుంగా ధీశ' యనుటకుఁ బాఠాంతరముగా ముద్రించితిని. లోకమువాకులందుఁ దెలుంగా ధీశ యన్న పాఠమే పాదుకొనియుండుటను బట్టియు శ్రీనాథునకుఁ గస్తూరికాభిక్షా దానము సల్పిన తెలుంగురాయని ఫేరే భీమకవికూడఁ గస్తూరికాభిక్షమే యాచిం చినవాని పేరుగా నుండుటలో సందర్భవిశేష ముండఁ దగియుండుటనుబట్టియుఁ ద్రోసిపుచ్చుటకు సాహసింపక ప్రధాన పాఠముగా దీనినే యుంచితిని. ఈ పాఠము పరిత్యాజ్య మనుటకు వ్యాకరణదుష్ట మనెడుకారణము తగనిది. ఇతర విధములఁ 'గళింగాధీశ' యన్నపాఠము పరిగ్రాహ్యతరము కావచ్చును.

ప్రబంధరత్నావళి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మఱియు వీరేశలింగము పంతులుగారు "సోమ గురువాక్యములు పెట్టి భీమ సుకవి, గరిమ బసవపురాణంబు గణనచేసె"నని పిడుపర్తి బసవన బసవపురాణ పద్యమును గొని వ్యాఖ్యానచాతుర్యముచే 'గణనచేసె' ననుటకుఁ గర్ణాటీకరించుటగా నర్థముఁ గూర్చి, పాల్కురికి సోమనాథుని యాంధ్రబసవ పురాణమునుబట్టి కర్ణాటభాషలో భీమకవిచే రచియింపఁబడిన బసవపురాణము నుదాహరించి యా యర్థమును స్పష్టపఱిచిరి. పిడుపర్తి బసవన బసవపురాణపుఁ దాళపత్రప్రతులలో "గరిమ బసవపురాణంబు కన్నడించె"నని యున్నదిగావున వ్యాఖ్యానశ్రమ మక్కఱలేకయే యయ్యది కంఠోక్త మగుచున్నది. కాని యా భీమకవియే వేములవాడ భీమకవి యని పంతులవారు పల్కుటకుఁ బ్రమాణమో! లేదు. వేములవాడ భీమకవి చాటుపద్యములలోఁ గూడ దాక్షారామ భీమేశ్వరుని స్మరించి యున్నాఁడు. కర్ణాటక బసవపురాణకర్త యాతఁడే యగునాఁ డందలి యెన్మిదాశ్వాసములలో నెక్కడనేని భీమేశ్వరుని స్మరింపకుండునా? తెలుఁగుఁగవీశ్వరులచే స్తుతింపఁబడుట కాతఁ డేవేని తెలుఁగుఁగబ్బములను గూర్చియే యుండవలెను గదా? ఏవో యవి చేకుఱవలసియే యున్నవి. ప్రయోగరత్నాకరమున వేములవాడ భీమకవి నృసింహపురాణమందలివని కొన్ని పద్యము లుదాహరింపఁబడినవి. ఎంత నిజమో! వీరేశలింగముపంతులుగా రితఁ డారాధ్య బ్రాహ్మణుఁ డనిరి. కోవెల గోపురాజు నన్నయభట్టును భీమకవిని వేఱుగా స్తుతియించి, తిక్కనాదులను "మత్కులచంద్రు"లని తర్వాతఁ జెప్పుకొన్నాఁడు. మీఁది చర్చవలన వేములవాడ భీమకవి విషయము సర్వమును సందిగ్ధమే యగుచున్నది.

రామలింగయ్య - తెనాలి :- రామకృష్ణుఁడు వేఱు, రామలింగఁడు వేఱుగా మా. రా. కవిగారు వ్రాసినారు.[1] సత్యము కావచ్చును.[2]

---

1. ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక.1. క్రీడాభిరామపీఠిక చూడుఁడు.

2. ఉ. గ్రాంథిక సన్నుత ప్రతిభఁ గాంచి రసజ్ఞత మించి యాదిమ
గ్రంథము లగ్గడించి ఫణిరాట్పరికల్పితశాస్త్రవీథికిన్
బంధువు లైనసత్కవులఁ బ్రార్థన చేసెద దుష్ప్రబంధ సం
బంధ మహాంధకార ఖరభానుగభీరవచోమరీచికన్.

[మిగతా ప్రక్క పేజీలో]

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వల్లభరాయఁడు :- శ్రీ మా. రా కవిగారు వల్లభరాయఁడు రచించినట్లున్న క్రీడాభిరామ[1] మను వీధినాటకమే శ్రీనాథుని వీధి నాటకము కావచ్చు ననిరి.

సీ. మహిత మూలస్థానమల్లికార్జున శిరస్స్థల చంద్రచంద్రికా ధవళితంబు,
చెదలువాటీపుర శ్రీరఘూద్వహభుజా స్తంభ రక్షణవిధానసంభృతంబు,
వేదండముఖతటాకోదితపద్మసౌగంధిక గంధపాణింధమంబు,
రాజబింబాననారాజిత గాంధర్వ మాధురీసాధురతీధరంబు,

గీ. కరటికటనిర్గళద్దాన నిరవధిక స । మగ్రనూతనవృష్టిజంబాలితాభి
లాపనీ పాలమందిర ప్రాంగణంబు । గురు సమృద్ధుల నైదోడు కొండవీడు

మ. పరగన్ వారిధివేష్టితాఖిలమహీభాగంబునన్ రెడ్డిభూ
వర సింహాసన మై శుభాయతన మై వర్ధిల్లు తత్పట్టణం
బురుబాహాబల సంపదం బెనుచు భద్రోద్యోగి నాదెండ్ల గో
వరసాధీశుఁడ శేషబంధుకుముదప్రాలేయధామాకృతిన్.

గద్యము. ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణ సకలకళాభరణ రామనార్య సుపుత్ర సుకవిజనమిత్ర కుమారభారవిబిరుదాభిరామ రామలింగయ ప్రణీతంబైన యుద్భటారాధ్య చరిత్రంబునం ....

మన్మిత్రులు చల్లా సూర్యనారాయణరావుపంతులుగారు దీనినిబంపినారు. పాండురంగమాహాత్మ్య కర్తయు, నేతత్కృతికర్తయు నొక్కఁడే యనిగాని, వేఱనిగాని నిర్ధారింపఁదేలకున్నది. ఆతఁడు నీతఁడును రామయపుత్రులే. "శైవవైష్ణవ పురాణావళీ నానార్థరచనా పటిష్ఠైక రమ్యమతివి" కావున నాతఁడుకూడ నీ శైవకథ రచియించి యుండఁదగును. అక్కడ రామకృష్ణుఁడని యిక్కడ రామలింగఁడని యున్నది. ఇక్కడఁ దెనాలి ప్రశంసకానరా లేదు. ఈ యుద్భటారాధ్యచరిత్రము కూడ బయల్పడినఁగాని యథార్థము తేలదు. ఇందు ఉదాహరింపఁబడిన పద్యమందు నాదెండ్ల గోపమంత్రి పేర్కొఁబడినాఁడు. ఈ రామ లింగనికిఁ గుమారభారవి యని బిరుదు.

1. మా.రా. కవిగారు, క్రీడాభిరామపుఁబీఠికలోనే యిట్లు వ్రాసినారు. "చంద్రశేఖరుఁ డనునియోగిపుంగవుఁడు నరసింగరాయల మంత్రియని సాళువాభ్యుదయమున నున్నది, కావున "చంద్రశేఖరు క్రియాశక్తిరాయల యొద్దఁ బాదుకొల్పితి సార్వభౌమ బిరుదు" అనునది స్పష్టముగా నర్థమగుచున్నది." సాళ్వాభ్యుదయము ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో నున్నది. అందెక్కడను నరసింగరాయలకుఁ జంద్రశేఖరుఁ డనునియోగిపుంగవుఁడు మంత్రిగా నున్నట్టు కానరాదు. వారు మఱెక్కడి ప్రతిలో నట్టుచూచినారో! ఆచరణమున కట్టి యర్థములేదు. శృంగార శ్రీనాథమందలి "కనకాభిషేకము" చూ.

ప్రబంధరత్నావళి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కం. వీ. పంతులుగా రది 'యతిసాహస' మనిరి. నా నిశ్చయము తప్పక యది శ్రీనాథుని కృతియే యగునని; కారణసామగ్రి పుష్కలముగా నున్నది. ముద్రింపఁబడునా "శృంగార శ్రీనాథ"మను గ్రంథమున నీచర్చ కలదు.

శేషనాథుఁడు :- ఈతని పర్వతపురాణము ముద్రితము.

శ్రీనాథుఁడు :- వల్లభాభ్యుదయ మను శ్రీనాథకృతి యొక్కటి యున్నట్టిందలి యొక్క పద్య మెఱింగించుచున్నది. వల్లభాభ్యుదయమునుగూర్చి శ్రీ మా. రా. కవిగారిట్లు వ్రాసినారు. "వల్లభాభ్యుదయములోఁ గృష్ణాతీరమున నుండు శ్రీకాకుళస్వామి తిరునాళ్ళలో జరుగు నసభ్యములు దీనికంటెఁ బచ్చిగానున్నవి. మఱియు నాంధ్రవల్లభుని తిరునాళ్లలోని విధవాదుర్వర్తనములు శ్రీనాథుఁడు విశదముగా వర్ణించియున్నాఁడు . ... శ్రీనాథుఁడు శ్రీకాకుళాధీశ్వరుఁ డగు తెలుఁగురాయని దర్శించి యతని కంకితముగా వల్లభాభ్యుదయమును జెప్పెను గదా! అప్పుడు 'అక్షయ్యంబుగ సాంపరాయని తెలుంగాధీశ' అని శ్రీనాథుడు చెప్పెను" ఈ వ్రాఁత శ్రీ కవిగారావల్లభాభ్యుదయమును జక్కఁగాఁ జదివి యెఱింగినవా రని చెప్పుచున్నది గదా! ఆ గ్రంథము శ్రీకాకుళాధీశ్వరుఁ డగు తెలుంగురాయని కంకితమఁట! అతఁడేయట సాంపరాయని తెలుంగురాయఁడు. సాంపరాయని తెలుంగురాయఁడు కృష్ణాతీరమందలి శ్రీకాకుళము నేలినాఁడనుట కట్టుకత. ఆధారము లేవియును లేవు. ఈ విషయమునఁగల యసందర్భములు పూర్ణముగా నా "శృంగార శ్రీనాథము"న వెల్లడింపఁబడినవి. ఇప్పటికి నలువది యేండ్లకుఁబూర్వ మొకకవి శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యమును వల్లభాభ్యుదయ మను పేరఁ దెల్గించినాఁడు. అది యున్నది శ్రీనాథుని వల్లభాభ్యుదయమును గూర్చి యిందలి పద్యమొకటి తక్క పనకిఁక నేమియుఁదెలియదు. శ్రీ కవిగారు గ్రంథమును జదివినట్లు వ్రాయుచున్నారు. వారు దానిని వెల్లడింపవలసి యున్నారు.

హరిభట్టు :- ఈతడు బహుగ్రంథకర్తగా నున్నాఁడు. ఈతని మాత్స్యవారాహ పురాణములు దొరకియున్నవి. ఉత్తరనృసింహపురాణము దొరకలేదు. విష్ణుభాగవతము నేకాదశద్వాదశస్కంధము లుగూడ నీతఁడు తెలిఁగించినాఁడు. ఆంధ్రసాహిత్యపరిషత్పుస్తక భాండాగారమున 'హరికభట్ట' రచించినట్టు పై రెండు స్కంధములు నున్నవి. హరిభట్టనుటకు హరికభట్టనుట వ్రాఁత గాని దోషమే.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీతిసారము, పంచతంత్రి, కామందకము[1] మొదలగు కొన్ని గ్రంథములకుం గర్త లెవరో యెఱుఁగరాదు. మఱికొన్ని పద్యము లే గ్రంథము లందలివో కూడ నెఱుఁగరాక యున్నవి. ఇందుఁ బేర్కొనఁబడిన కవీశ్వరులు పెక్కురు ప్రాయికముగా కం.వీ. కవులచరిత్రము ప్రథమభాగమునఁ జేరఁదగినవారగుదురు. ఇంతవఱకు నాంధ్రభాషలోఁ గవిజనాశ్రయముతక్క జైనప్రసక్తమగు కబ్బము కానరాలేదు. ద్రవిడకర్ణాటభాషలలో జైనకృతులు పెక్కులున్నవి. ఇందు జినేంద్రపురాణ మనియు నాదిపురాణ మనియు రెండు జైన ప్రబంధము లుదాహరింపఁబడినవి. కాని వానియందలి పద్యము లెక్కువగాఁ జేకొనఁబడ వయ్యెను. ఉన్న పద్యములం జూడగాఁ బ్రాచీనతరరచనముగాఁ దోఁపకున్నది.

సంస్కృత వాఙ్మయమున శార్ఙ్గధరుని పద్ధతి, జల్హణుని సూక్తిముక్తావళి, వల్లభదేవుని సుభాషితావళి మొదలగు సంధానగ్రంథములమూలమున నిప్పుడనుపలభ్యమానములగు కావ్యములయుఁ గవులయు వృత్తాంతము లెన్నో గుర్తింపఁబడుచున్నవి; అట్లే యీ సంధానములు గూడ నెందఱనో యపూర్వకవులను, నెన్నింటినో యపూర్వకావ్యములను బయల్పఱిచినవి. ఇందుఁ గొన్ని యేని మన భావిపరిశీలన మూలమున బయల్పడఁగలవని విశ్వసింతము. మఱియు నెఱ్ఱాప్రెగ్గడరామాయణము మొదలగు ప్రాచీన ప్రబంధము లిందుఁగూడ ననుదాహృతములు పెక్కులు మనకు దొరకవలసియున్నవి. పేరుకూడ లేకుండఁ గాలప్రవాహమింక నెన్ని మంచికావ్యములను ముంచివైచినదో గదా!

ఈ సంధాతలు ప్రాచీనులే యగుటచే వారి కాయా కవీశ్వరుల కావ్యములు దొరకియే యుండుననియు వారు వానిని బఠించియే పద్యములను సంగ్రహించిరనియు విశ్వసింపఁగూడును. అయినను బ్రతివిలేఖకాదుల మూలమున నిప్పుడు దొరకిన ప్రతులందుఁ గొన్ని కావ్యములపేళ్ళును గవులపేళ్ళును దార్మారయి యుండవచ్చును. కొన్ని పద్యముల విషయమున నీ రెండు సంధానములకును ద్వైవిధ్య మేర్పడెను. ఈ పద్య మీ కావ్యమందలి దగును గాదని నిర్ధారింప నా

1. తంజావూరు పుస్తకశాలలో వేంకటరాజ ప్రణీత మగు కామందకము పద్యకావ్య మున్నది. అది యిది కానట్టున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యములు దొరకినంగాని కుదురదుగదా! ఈ సంధానములకుఁ బ్రత్యంతరము లేని లభింపవయ్యె.

ఈ గ్రంథము చెన్నపురిలో ముద్రింపఁబడుచుండుటయు నే నక్కడ నుండరాక యవిరతప్రయాణములతో దేశాటనము సల్పవలసియుండుటయు సంఘటిల్లుటచే నచ్చుపని చూడనేకాక పీఠిక వ్రాయను వలసిన గ్రంథపరికరము పరికింపను గూడఁ గుదురదయ్యెను. అయినను నారెండు ప్రాచీన సంధానములను జతకూర్చుట మొదలుగా నిట్లు ముద్రితమై వెల్వడుదాఁకఁ జెన్నపురిలో మన్మిత్రులు బ్రహ్మశ్రీ గన్నవరపు సుబ్బరామయ్యగారు సల్పిన తోడ్పాటు, పరిశ్రమము మిక్కిలి పెక్కువ. వారి తోడ్పాటు లేనిచో నే నిప్పుడీ గ్రంథమిట్లు ముద్రింపఁజాలను. మా ముద్రణావసరమునఁగూడఁ గొన్ని పొరఁబాట్లు పొసఁగి యుండవచ్చును. సందిగ్ధము లగు పద్యభాగము లట్లే నిల్పితిమి. ప్రయత్నపూర్వక మగు విపర్యయ మిందేదియు నుండదు. ప్రమాదములు సరిపఱుచుకొనఁ బ్రాజ్ఞులకు నమస్కారము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

9-1-18.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చారుచర్యా ఉపోద్ఘాతము

చారుచర్య యను గ్రంథము సంస్కృత భాషలో భోజమహారాజుచే సంధానింపఁబడినది. భోజమహారాజు బహు గ్రంథకర్త. క్రీ. శ. పదాకొండవ శతాబ్ది (1000-1050) యందున్నవాఁడు. వైద్యశాస్త్రమునకును, నీతిశాస్త్రమునకును, ధర్మశాస్త్రమునకును నవిరోధముగా మానవుఁ డెట్లు జీవితచర్య నడుపుకొనఁదగునో యది చక్కఁగా నా చారుచర్యయందుఁ జెప్పఁబడినది. సామాన్యముగా మానుషానంద మనుభవింపఁ గోరువారందఱుఁ దెలిసికొనవలసిన విషయములెన్నో యందుఁ గలవు. వ్రాఁత ప్రతులలో భోజుని యా సంస్కృత చారుచర్య రెండు దెఱఁగుల నగపడుచున్నది. ఒకటి చిన్నది, వేఱొకటి ఇంచుక పెద్దది, వాని వ్రాఁతప్రతులు మూఁడు మదరాసు ప్రాచ్య లిఖిత పుస్తకశాలలో నున్నవి.

తెలుఁగు చేఁత

ఈ తెలుఁగు రచన మా భోజుని గ్రంథమున కనువాదమేగాని సరియయిన తెలిఁగింపు కాదు. ఆ రెండు దెఱఁగుల సంస్కృత గ్రంథములకును నిది సంగ్రహముగా నున్నది. వానిలోని విషయములన్నియు నిందుఁ గానరావు. దీని రచయిత పేరు మంత్రియప్పన.

మంత్రియప్పన

ఈతఁడు భారద్వాజగోత్రుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. నాగమాంబకును గోవిందార్యునకును గుమారుఁడు. సింగనామాత్యుని మేనల్లుఁడు. శ్రీవల్లభాచార్యుని తమ్ముఁడు. ఈతఁడు తన్ను 'గణకలలామా'యని, 'మంత్రిశేఖరా'యని సంబోధించుకొన్నాఁడు. ఆ మంత్రిత్వమునో గణకత్వమునో ఈతఁ డేరాజుపాలనమునఁ జేసినాఁడో తెలియదు. ఇంతకంటెఁ గవివంశాది వృత్తాంతమునుగూర్చి విశేషము తెలియరాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈతని కాలము

ఈతని కాలముకూడ స్పష్టముగా తెలియరాదు. మడికిసింగన సంధానించినసకలనీతిసమ్మత[1] మను రాజనీతి గ్రంథమునఁ జారుచర్యయందలి పద్యమిది యుదాహరింపఁబడినది:

చ. గొనకొని కొండముచ్చులఁ జకోరములన్ శుకశారికాదులన్
బెనుతురు భూపతుల్ విషము పెట్టినయన్నముచూచి యోలిఁ జ
య్యన సవి వెండ్రుకల్ విడువ నశ్రులుమూయఁగఁ గూయుచుండఁగాఁ
గని కుటిలప్రయోగములు గాంచుటకై నృపమంత్రిశేఖరా.

దీనిచే మడికిసింగనకంటె నీ చారుచర్య రచించిన యప్పనమంత్రి ప్రాచీనుఁడని తేలుచున్నది. మడికిసింగనకాలము స్పష్టముగా మన మెఱుఁగుదుము. ఆతని పాద్మోత్తరఖండమున నీ క్రింది పద్యము కలదు.

మంగళ. ఆకరయుగానల మృగాంక శకవత్సరము
లై పరఁగు శార్వరినిఁ బుణ్య
ప్రాకటిత మార్గశిర పంచమిని బొల్చు నుడు
పాలసుతవాసరమునందున్
శ్రీకరముగా మడికిసింగన తెనుంగున ర
చించెఁ దగఁ బద్మసుపురాణం
బాకమలమిత్ర శశిరాంశువుగఁ గందసచి
వాగ్రణికి మంగళ మహాశ్రీ.

శాలి 1342 (క్రీ. శ. 1420) న నాతఁడు పద్మపురాణము రచించెను. అప్పనమంత్రి యంత కింకను బ్రాచీనుఁడగును గదా! ఆ ప్రాచీనత యెంతదో గుర్తింప నాధారము దొరకలేదు.

కర్ణాటాంధ్ర భాషా ప్రబంధములలోఁ గృతికర్త తన పేరనే సంబోధించుకొనుచుఁ బద్యములఁ జెప్పుకొను సంప్రదాయము కొన్ని ప్రాచీన కృతులందుఁ

---

1. సకలనీతిసమ్మత మముద్రితము. శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారి దగ్గఱ వ్రాఁత ప్రతి కలదు. కాగితముల మీఁద వారు వ్రాసికొన్నారు, దాని నేను జూచినాఁడను. [తర్వాత నిది ముద్రితము-ప్రకాశకులు.]

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గానవచ్చుచున్నది. తెలుఁగున బద్దెననీతి యట్టిది. ఈ చారుచర్యకును నా బద్దెన నీతికిని శైలియందు సాదృశ్యము కొంత యగపడుచున్నది. ఏకకాలరచనము లయియుండునని నా తలఁపు. ఆ బద్దెన, తిక్కన కించుమించుగా సమకాలము వాఁడగునని తలఁపఁబడుచున్నాఁడు. ఈ యప్పనయు నప్పటివాఁడు కాఁదగును. అనఁగా మడికిసింగనకు నూఱేండ్లు ముందున్న వాఁడగు నన్నమాట.

మడికిసింగన సకలనీతిసమ్మతముననే గాక ఈ చారుచర్య పెదపాటి జగన్నాథకవి సంధానించిన ప్రబంధ రత్నాకరమునఁగూడ నుదాహరింపఁబడినది. తాంబూలప్రశంసా పద్యములు సీ కఠినమైదొడ్డ— సీ. లఘుకారికృమిదోష— చ. వదన వికాససౌరభ—, అను నుపక్రమములు గలవి జగన్నాథకవిచే నుద్ధరింపఁబడినవి. నేను ప్రకటించిన ప్రబంధరత్నావళిలో వానిని జూడఁదగును.

వ్రాఁతప్రతులు

ఇప్పటి కాఱేండ్లకుఁ బూర్వము తంజావూరు సరస్వతీ పుస్తక భాండాగారమును బరిశీలించుచు నీ చారుచర్య కృత్యారంభమునుమాత్ర మక్కడ శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారును నేనును జూచితిమి. చెత్తగా నొకమూలఁ జేర్చియుంచిన కొన్ని విడివిడి యాకులలో నాగరాక్షరములతో వ్రాయఁబడిన యొక పీఁచుకాగితమున నాల్గుపద్యములే యక్కడఁ జిక్కినవి. కడమగ్రంథ మెంత వెదకినను గానరాలేదు. అప్పుడే యప్పనయను కవి భోజకృతియగు చారుచర్య యను గ్రంథమును దెనిఁగించెనన్న విషయము మాకుఁ దెలిసెను. ఆ నాల్గు పద్యములను వ్రాసి యుంచుకొంటిమి. పదపడి రెండేండ్లకుఁ బ్రాచీన గ్రంథపరిశోధనార్థము కృష్ణామండలమునఁ బర్యటించుటలో ముక్త్యాల ప్రభువులగు శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీ చంద్రమౌళీశ్వర ప్రసాద బహద్దరు జమీందారుగారి పుస్తక భాండాగారమున సమగ్రముగా నీ చారుచర్య వ్రాఁతప్రతిని జూచితిని. కాని యందుఁ గవికుల గోత్రాది వృత్తాంతమును దెల్పు (సీ. విద్వన్నుతుండు) అన్న పద్యము లేదు. గ్రంథపాతములు వ్రాఁత తప్పులు నుండెను. ఆ గ్రంథగౌరవము నెఱిఁగి శ్రీ ముక్త్యాల ప్రభువులు తామే దానిని ముద్రింప నుత్సహించిరి. ప్రత్యంతరము కొఱకు వారింత కాలము ప్రతీక్షించినను దొరకదయ్యెను. కడకుఁ బ్రత్యంతరాపేక్ష వదలుకొని యెట్లో సంస్కరింపించి ముద్రింప నారంభించి యచ్చుచిత్తులను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీవారు నాకడ కనిపిరి. ఆ సమకాలముననే యానుషంగికముగా నాంధ్రసాహిత్య పరిషత్తువారి లిఖిత గ్రంథపట్టికను (ముద్రితము) నేను జూడఁ దటస్థించెను. అందు ''వైద్యపద్యములు—మంత్రియప్ప'' యని కానవచ్చెను. అది చారు చర్యయే యగునని నిర్ధారించుకొని పోయి పరికించి పరిషత్కార్యదర్శ్యన్యతము లగు బ్రహ్మశ్రీ కే వి. లక్ష్మణరావుగారి తోడ్పాటున నా వ్రాఁతప్రతిని దెచ్చు కొని నాకడనున్న యచ్చు చిత్తులతో సరిచూచితిని. ఈ వ్రాఁతప్రతిలో గడపటి పత్రము పోయినది చూడఁగా ముక్త్యాలప్రతిలో నేయే తప్పులున్నవో, యేయే గ్రంథపాతములు వ్రాఁతలోనే విడఁబడినవో, యాయా తప్పులే యాయా గ్రంథపాతములే యిందును గానవచ్చెను. కవివంశాది వృత్తాంతము గల సీస పద్య మిందును లేదు. ఈ రెండు ప్రతులును నొక్కదేశ మందలివై యొక్క మాతృకనుండి యేర్పడిన పుత్త్రికలో వానివాని పరంపరలోనివో యయి యుండు నను కొన్నాఁడను. ప్రత్యంతరము దొరకినదన్న పరితోషమేగాని పరిషత్పుస్తకము వలనఁ దగినంత లాభము కలుగలేదు. తంజావూరులో దొరకిన పద్యములలోను ప్రబంధరత్నాకరములో నున్న పద్యములలోను గల పాఠభేదములు చూపితిని. కవికుల గోత్రాదిక మెఱిఁగించు సీసపద్యమును తంజాపురమున దొరకినదానిని జేర్చితిని. సంస్కృత గ్రంథమునుబట్టి కొన్ని తప్పులు దిద్దితిని. గ్రంథపాతము లకుఁ జేయఁబడిన పూరణములకు గుర్తులుంచితిని. ఈ విధముగా యథాప్రజ్ఞము సరిపఱిచి ముద్రణార్థ మా యచ్చుచిత్తులను శ్రీవారి కనిపితిని.

శ్రీ ముక్త్యాలప్రభువులగు శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీ చంద్రమౌళీశ్వరప్రసాద బహద్దరుగారు విద్యా వినోదముచే బహు ధనము వ్యయించి ముద్రాయంత్రమును నెలకొల్పి శ్రీకృష్ణ భారతాది బహు గ్రంథములను రచింపించుచు ముద్రింపించుచు భాషకు మహోపకృతి సేయుచున్నారు. లఘుతరమయినను ప్రాచీనతరమై యుప యుక్తాంశములతోనున్న ఈ చారుచర్యను శ్రీవారు ప్రకటించుట యెంతయుఁ బ్రశంసార్హము. వారి చల్లని చేతిప్రాపున మన యాంధ్రభాషాకన్య యింకను మంచి ప్రోపుఁబడసి వర్ధమాన యగుఁగాక యని యర్థించుచున్నాను.

చెన్నపురి,
6-7-22.

వేటూరి ప్రభాకరశాస్త్రి.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీకాకుళ శ్రీహరి శతక పీఠిక

శ్రీకాకుళము కృష్ణా తీరమునఁ గల ప్రఖ్యాత పుణ్యక్షేత్రము. ఇది యిప్పుడు చల్లపల్లి జమీనులో నున్నది. ఆంధ్ర వల్లభ కాకుళేశ్వర నామాంతరములు గల యంధ్రనాయకస్వామి యిక్కడ వెలసియున్న వేల్పు. ప్రాచీన కాలమున నీ శ్రీకాకుళ మంధ్రరాజులకు రాజధానిగా నుండెనని యిప్పటి చరిత్రకారులు కొందఱు వ్రాసియున్నారు. ఆవ్రాత యంత ప్రామాణికముగాఁ దోఁపదు. క్యాంబెలు దొరగా రింగ్లీషున వ్రాసిన తెలుఁగు గ్రామరును విశ్వసించి వారట్లు వ్రాసిరి. అధర్వణాచార్య కృతముగాఁ త్రిలింగశబ్దానుశాసన మను పేర నుపలబ్ధమయిన వ్యాకరణగ్రంథమందలి యీ క్రింది శ్లోకములు పయివారి వ్రాతల కాధారము. బ్రహ్మాండపురాణమందలి వట యీ శ్లోకములు :- "ఆంధ్రనాథో మహావిష్ణుర్నిశుంభ దనుజాపహః। పురా స్వాయంభువమనోః కాలే కలియుగే హరిః, కాకులే రాజవర్యస్య సుచంద్రస్య తనూభవః, ప్రాభవత్సర్వదేవైశ్చ వేష్టితో లోకపూజితః శ్రీశైల కాళభీమేశ మహేంద్రనగ సంయుతమ్, ప్రాకారంతు మహత్కృత్వా త్రీణిద్వారాణి చాకరోత్, త్రిలోచన స్సన్మహేశ స్త్రిశూలం చ కరేధృతః, త్రిలింగ రూపేణ వసన్ త్రిద్వారేషు గణైర్వృతః, ఆంధ్ర విష్ణు స్సురయుతో దనుజేన నిశంభునా। యుద్ధ్వాత్రయోదశ యుగాన్ హత్వాతం రాక్షసోత్తమమ్, అవసత్తత్ర ఋషిభిర్యుతో గోదావరీతటే తత్కాల ప్రభృతి క్షేత్రం త్రిలింగమితి విశ్రుతమ్, తత్రత్యాస్తత్సమాలాపాస్త్రత్కాలీనాహరేర్భవాః, కాలేన మహతాసర్వం తత్సమం స్వల్పబుద్ధిభిః అస్ఫుటేనో చ్చారితాని తద్భవానీతి మే మతిః." ఇది ప్రామాణికమైన చరిత్రాంశము కాదగునో తగదో యర్థము పరికించిన వారికి గోచరింపకపోదు. ఈ కథ స్వాయంభువ మన్వంతరమందలి దట! విస్తరింపను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నడుమ శ్రీకాకుళ క్షేత్ర మాహాత్మ్యమను సంస్కృత గ్రంథమొకటి ముద్రింపఁబడెను. అదియు బ్రహ్మాండపురాణాంతర్గతమే యని కలదు. ఈ శ్లోకము లందున్నవేమో అని పరిశీలించితిని గాని కానరాలేదు. అందలి కథాంశము నకును మీఁది శ్లోకముల కథాంశమునకును సంగతియే లేదు. అందు సుచంద్రాది వృత్తాంతము కానరాదు. ఇటీవల నచ్చునఁ దీర్పబడిన యా స్థలమాహాత్మ్యమున గూడఁ గొన్ని కూర్పులు మార్పులు జరిగినవని తత్రత్యులు స్థలజ్ఞులు చెప్పు చున్నారు. నేనా ప్రాంతములం దాస్థలమాహాత్మ్యపు ప్రాఁతప్రతికయి వెదకి తిని. కాని దొరకినది కాదు. ఇప్పటికి నూఱేండ్లకుఁ బూర్వము వల్లభాభ్యుదయ మనుపేర నీ శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యము ప్రబంధరూపమున దెలిఁగింప బడినది. అది యిప్పుడు దొరకియున్నది. ఆ తెలుఁగుప్రబంధము సంస్కృత గ్రంథమును బట్టి రచింపబడినదే. ఆతడును దనకు దొరికిన సంస్కృత గ్రంథము తార్మారుగా నున్నదని చెప్పుకొన్నాఁడు. అచ్చుపడిన యా సంస్కృత స్థల మాహాత్మ్యమునకును నీ తెలుఁగు గ్రంథమునకును బహుభేదము లున్నవి.

అచ్చుపడిన సంస్కృత గ్రంథమున నాంధ్రనాయకపదములనిష్ప త్తిని గూర్చి యిట్లున్నది :- "యదయం చంద్రవంశీయై ర్నృపై ర్విష్ణు పరా యణైః, నియతం పాల్యతే దేశ స్తదయం చాంధ్ర నాయకః, అకారవాచ్యే నచయ ద్విష్ణునాధ్రియతే సదా, తదాంధ్రో భూదయం దేశ స్తదీశోప్యాంధ్ర నాయకః, ఆ మంగీకార మాచష్టే ధృఞ్ ధాతుర్ధారణార్థకః, ఆ మిత్యాధియతాయం యద్విష్ణు నాంధ్ర స్త దుచ్యతే...ఋషీనగస్త్య ముఖ్యాంస్తాన్ తోషయ న్భక్త వత్సలః అంగీకుర్వన్నధృతయం తమాంధ్రం పరిచక్షతే, ఆంధ్రాణా మిష్టదైవ త్వాత్ స్వధృత్యాధ్ర ఇతీరణాత్, ఆంధ్రాదీ ద్వైపీభూతత్వాత్ శ్రీ శోభూ దాంధ్ర నాయకః, ఆంధ్రదేష మధ్యవర్తిత్వా దాంధ్రలోక శుభార్శ హాత్, ఆంధ్ర సంసేవి తత్వాచ్చ సోఽయ మాంధ్రేశ్వరో హరిః" ఇన్ని త్రోవలతోనున్న యీ నిష్పత్తులు నవీనము లేమోయని నాకు సంశయమగుచున్నది. ప్రాచీన కాలమున "అంధ్ర" పదమే కాని "ఆంధ్ర" పదమున్నట్టు కన్పట్టదు. శాసనము లందేమి ప్రాఁత వ్రాతలందేమి "యంధ్ర" పదమే కన్పట్టుచున్నది. "తయేతేంఽధ్రాః పుళిందాః పుల్కసాః" అని వేదమందున్నదట! ఇక్కడ పదచ్ఛేదము "అంధ్రాః" అనియే యగును.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శైవాని దైవతాన్యత్ర త్రీణి క్షేత్రాణి సంతివై, శ్రీశైల కాలహస్త్యాఖ్య ద్రాక్షారామాభిధాన్యపి." ప్రాచీనులు శ్రీశైల కాళేశ్వర ద్రాక్షారామముల త్రిక్షేత్రములని చెప్పుచుండఁగా నిందుఁ గొంద ఱిటీవలివారు చెప్పుచున్న శ్రీశైల కాళహస్తి ద్రాక్షారామములు బేర్కొనబడినవి.

త్రిలింగ శబ్దానుశాసనోద్ధృత శ్లోకములకు, సంస్కృత స్థలపురాణమునకు, తెలుఁగు పద్య కావ్యమునకు సంగతి లేదంటిని. అట్టి దింకొకటి కూడ నున్నది. శ్రీనాథ కృతియే యని పెక్కురు నమ్ముచున్న క్రీడాభిరామ మను వీధి నాటకమున శ్రీకాకుళ క్షేత్ర వర్ణన సందర్భమునఁగల పురాణ గాథ యొక విధముగా నున్నది. అందలి పద్యములివి :-

గీ. కారవేల్ల మతల్లికా కల్పవల్లి
కడుపు నిండారఁగాంచిన కొడుకుఁ గుఱ్ఱ
జారచోర మహాధూర్త చక్రవర్తి
దేవవేశ్యాభుజంగుండు తెలుఁగుభర్త.

ఆ.వె. పసిడికోర వేఁడి పాలారగించినఁ
బుల్లసిలిన యధరపల్లవమున
విప్ర కన్య చనవు వెలయించుచున్నాఁడు
విశ్వమునకుఁ గాకుళేశ్వరుండు.

ఉ. ఈరసమెత్తువేదములు హ్రీవహియించుఁ బురాణ జాతముల్
సౌరభహీనమౌ. నుపనిషత్తులు వెంబడు నాగమావళుల్
గారవ మల్లసిల్ల సిరికాకుళనాథుడు నాగదేవభ
ట్టారకు నింటఁ బుట్టి ప్రకటంబగు వేడుక నాదరింపఁగన్."

ఇట్టి కథా ఘట్టము మీఁది గ్రంథములలోఁ గానరాదు. పురాణ గాథల విషయ మిట్లుండెను. శ్రీకాకుళ మొకప్పుడాంధ్ర రాజధానిగా నుండెననుటకు నమ్మఁదగిన యాధారము నాకేదియుఁ గానరాలేదు. ఇప్పుడక్కడ నించుమించుగా ముప్పది శిలాశాసనములు గలవు. వానియం దట్టి ప్రశంస కానరాదు. ప్రాచీన కాలమున నీ క్షేత్రము మహావైభవ మనుభవించినది. ఈ విషయము కొన్ని సంస్కృతాంధ్ర గ్రంథములందును, శాసనములందును బ్రస్తావింపఁబడెను. కొన్నింటిని బేర్కొనెదను.

శ్రీకాకుళ శ్రీహరి శతక పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2

కేయూరబాహుచరిత్రమున- "పాటించి కాకుళేశ్వరు తిరునాళ్లలో నర్థుల కేటేట నర్థమిచ్చు" చ. నలువుగ గాకుళేశు తిరునాళుల లోపల గుండమంత్రి నిర్మలమతిఁ బెట్ట వేగమయి (?) మాడలు రత్నచయంబుఁ జల్లఁగా । నలవడు హేమవృష్టి క్రియ నర్థులు చాతకకోటిగాఁగ లోఁ । గలగొనరాలుముత్యములు గానఁబడున్ వడగండ్లకైవడిన్. ఈ గుండమంత్రి పొన్నూరి జేరువనున్న నండూరునం దున్నవాఁడు. వెలనాటి రాజగు రాజేంద్రచోడని మంత్రి.

భోజరాజీయమున- సీ. విలసితంబగు కృష్ణవేణ్ణ మలాపహారిణి భీమరథి నా ధరిత్రియందుఁ । దనరు నదీత్రయాంతర్వేది యగు పావనక్షేత్రమున శోభనముల కెల్ల । ధర నివాసంబైన పెరుమగూరుపురంబునందు విద్వజ్జనానందమైన । జీవన స్థితిచేతఁ జెన్నొందు వంశ కర్తృత్వ సంపత్తిఁ బ్రభుత్వమంది । నెమ్మిఁ బ్రత్యక్ష పరమపదమ్మనంగ । నొప్పు శ్రీకాకుళంబున కొడయఁడైన । యంధ్రవల్లభ హరి సేవ నలరుచుండు । బెక్కు విధముల ముమ్మడి తిక్కవిభుఁడు.

భోజరాజీయ కర్త యనంతామాత్యుని తండ్రి యీఁతడు. ఇందుఁబేర్కొనఁ బడిన పెరుమగూ రిప్పుడు నున్నది. కందుకూరి వీరేశలింగము పంతులుగా రీ పద్యము నుదాహరించి శ్రీకాకుళము నాంధ్రవల్లభుని(తెలుఁగు రాయని)అగు పరి పాలనకాలము స్పష్టపడుచున్నదని కవుల చరిత్రమున దొలుత వ్రాసిరి. ఇప్పటి కొత్త కూర్పునందు పూర్వపువ్రాతను బూర్తిగా దిద్దుకొన నొల్లక యటునిటు గాకుండ నించుక సవరించినారు.

క్రీడాభిరామమున- స్రగ్ధర. గరుడ స్తంభ ప్రతిష్ఠాకలన మొదలుగాఁ గల్పమంత్రోక్తపుష్పాధ్వర పర్యంతంబు కృష్ణాతటిని తటమునన్ ద్వాదశక్రోశ ధాత్రీ పరివేషాభ్యంతర శ్రీ పరమపదమునన్ బర్వకాలంబునందుం... భగవ దనుమతిం బాపముల్ గాకయుండున్- ఇందు శ్రీకాకుళక్షేత్రము చుట్టుకొలత పండ్రెండు క్రోశములని యున్నది. ఈ గ్రంథమున శ్రీకాకుళ ప్రస్తావము మఱి కొంత కలదు. ఉదాహరింపరానిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీకాకుళే స్తవే-

శ్లో. భావస్స్రాష్టా జ్జలధి దుహితుర్భావనా యోగ భాజాం కళ్యాణానా మహమహమికా కాంక్షితం వేదనాద్యైః, సౌభాగ్యస్య ప్రథమ గణనా సన్నివేశః కృపాయాః పారే కృష్ణం వసతి భగవాన్ పావనః కాకుళేశః.

ఈ స్తోత్రమును రచియించిన వరదదేశికుఁడు విశిష్టాద్వైత ప్రవర్తక ప్రవరులగు వేదాంతదేశికుల కుమారుఁడు. ఈయన శ్రీకాకుళేశ్వరుని దర్శించి పై స్తోత్రము రచించియున్నాఁడు.

శ్రీకృష్ణదేవరాయఁడు కళింగదేశ విజిగీషను దండువెడలి విజయవాడలోఁ గొంతకాలముండెను. అప్పుడు శ్రీకాకుళక్షేత్రము వచ్చి యాంధ్రనాయకస్వామి కైంకర్యము జరిపి శాసనమొకటి చెక్కించినాఁడు. ఆ శాసన మిది- హరేర్లీలా వరాహస్య దంష్ట్రా దండ స్సపాతునః । హేమాద్రి కలశాయత్ర ధాత్రీ ఛత్ర శ్రియం దధౌ॥ స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వర్షంబులు ౧౪౪౦ అగు నేటి బహుధాన్య నామ సం॥ ఫాల్గున శుద్ధ ౧౧ శుక్రవారం శ్రీకాకుళపు తెలుంగురాయలకు శ్రీమన్మహారాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప కృష్ణదేవ మహారాయలుంగారు దణ్ణం సమర్పించి యిచ్చిన ధర్మశాసనము. స్వామిని కుంభసంక్రమణ పుణ్యకాలమందున దర్శించి కొండపల్లిసీమకుం జేరి వచ్చిన దేవరపుంగోట స్థలంలోపలి యేర్లగడ్డ గ్రామం ౧న్ని మేడూరు స్థలం లోపలి లంకపల్లి గ్రామం ౧న్ని శ్రీకాకుళానను స్వామి ప్రతిగ్రహలబ్ధముయిన సత్రాల భూమి తోటలు, నిత్యావసరాలు, శ్రీరామానుజకూటము, ద్వావసులు, సహిత మయిన భూమిన్ని, కొత్తలంక, చింతల్లంక, ఉంద్రసలంక, పిరాట్లంక, పురుగుడు లంక, క్రోసూరు, నంజెల్లి వచ్చిన కంభాల దొడ్డిన్ని, కొండవీటి సీమలోని పెద గాడివట్టున్ను, వినికొండ సీమలోని కారుమంచిన్ని, స్వామిసన్నిధిని ధారా పూర్వకముగాను స్వామి నిత్య నైవేద్యాలకున్ను అంగ రంగ వైభవాలకున్ను యెడమడవక జరుగుటకై శ్రీకాకుళని తెలుంగు వల్లభునికి సమర్పిస్తిమి గనుక ఆచంద్రార్క స్థాయిగాను అవధరించేది. స్వదత్తాద్విగుణం (ఇట్టిది కొంత) ఈ అయిదు గ్రామాదులున్ను శ్రీ వల్లభునికి సమర్పించి యీ ఆయిదు గ్రామాదులలో యిందువల్లను వచ్చిన నిత్య నైవేద్యం కట్టడి దధ్యోజనం పళ్యాలు ౪. అలం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార ప్రసాదం పళ్యాలు ౧౪. అప్పాలు ౨౬ పళ్లెం ౧కి, అతి రసాలు పళ్లెం ౧. వడల పళ్లెం ౧. ఇడ్డెనకుడుముల పళ్లెం ౧. పప్పుకూరలు నెయ్యిపచ్చళ్లు...... ఆరగించే పళ్యాలు ౬౦న్ని ఆనప్రావాల ప్రసాద పళ్యాలు ౨ వెరశి ఆరగించే పళ్యాలు ౭౪. ఇంటికి పళ్లెంవారి అమృతపడిని.

ఈ శాసనమునఁ బేర్కొనఁబడిన యేకాదశీతిథియే, యాముక్తమాల్యద రచియింప నాంధ్రనాయక స్వామి కృష్ణరాయలను ప్రబోధించిన యేకాదశీదినముగా మనము తలంపఁదగును. కే.వి లక్ష్మణరావుగా రీ విషయమును పరిషత్పత్రికలో వ్రాసియున్నారు.

శ్రీకృష్ణరాయలవారి యాస్థాన విద్వాంసుఁడును బహుగ్రంథకర్తయునగు లొల్ల లక్ష్మీధర పండితుఁ డొక శాసనమున నీ శ్రీకాకుళాంధ్ర నాయకస్వామి నిట్లు స్తుతియించినాఁడు.

శ్లో॥ ఉరసి నిహితలక్ష్మీ బాహువల్లీయుగేన
స్వకరమేకీకృత్య కేళీవినోదే
కువలయదళదామా నద్ధమందార మాలాం
దధదివవితనోతు శ్రీకలాం కాకులేశః.

ఈ లక్ష్మీధరపండితుని వంశమువా రిప్పటికిని శ్రీకాకుళ క్షేత్రము దగ్గ ఱనే కృష్ణ కద్దరినిగల వెల్లటూరునం దున్నారు.

శ్రీ కృష్ణదేవరాయల వారి నాఁటి వఱకు నీ శ్రీకాకుళక్షేత్రము మహోన్నతదశ నందియున్నది. ఆంధ్రనాయకస్వామి నిత్య కైంకర్యములకు వార్షికోత్సవములకును ననేకగ్రామములు చెల్లుచుండినవి. అనర్ఘరత్నాభరణము లనేకము లీ స్వామికి సమర్పితము లయినట్టు శాసనము లందుఁ దెలియుచున్నది. పద్య రూపమున నున్న శాసన మొక్కటి.

చ॥ వరశకరాజవర్షములు వార్ధివిలోచన విశ్వసంఖ్యలం । బరగు స్వభాను వత్సరము భాసిలు చైత్రము పౌర్ణమాసియం । దురుతర భక్తి బల్లనృపుఁ డుబ్బుల కాకుళ తెల్గురాయలం । చిరముగఁ గాంచి కా, న్కయని దేవరకిచ్చె ధెలుంగు పాలెమున్.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ॥ తెల్గురాయని కళ్యాణ తిరుమహోత్సవాదులకుఁ దెల్గురాయల వారి పేర । గల్గు పాలెంబు నిచ్చెఁ దా ఘనత మీఱ సర్వకర పరిహారమై శాశ్వతముగ.

గీ॥ దీని నెవ్వఁడు కాపాడుఁ దేజముగను స్వామి తిరునాళ్ల సాగించు వారలకును । మొక్కలిడి వారి పాదముల్మోదమునను, శిరమునను దాల్తువారల శిష్యజనుఁడ ।

క॥ ఈ ధర్మ మెవ్వఁడేనియుఁ । గాదని సాగింపకున్న కఠినుండయినన్ । మాధవ పదముల దప్పు నరాధముఁ డాశమనుపురికి నరుగుచు నుండున్.

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౩౭౪ అగు నేటి స్వభాను నామ సంవత్సర చైత్ర శు. పౌర్ణమీ గురువారంనాడు స్వస్తి సమస్త గుణ గణాలంకార శ్రీమదన్నమాంబాదయ సుపుత్రులయిన బల్లమహారాజ శ్రీమత్కాకుళ తెలుంగు రాయలకు తిరుకళ్యాణ మహోత్సవార్థమయి దేవర స్వనామాభిధేయంబైన తెల్గురాయని పాలెము ఆచంద్రార్కస్థాయిగాను ధారాపూర్వకం చేసి యిస్తిమి గనుక యిందుల స్థానాధిపతులు సాగించంగలవారు.

కంచర్ల శరభన కవి రచియించిన యధ్యాత్మరామాయణమున నీ శ్రీకాకుళ క్షేత్ర ప్రశంస కలదు. శా॥ ౧౩౬౧ కాలమున వీర ప్రతాపరాయల పేర, శ్రీకాకుళాంధ్ర నాయకునికి పంద్రెండు పుట్ల విత్తనాల పట్టుభూమి దానము చేయబడిన ట్లుండుఁ గలదు.

శ్రీకృష్ణరాయల యనంతరము, శ్రీకాకుళ క్షేత్రము మిక్కిలి తార్మారయినట్లు తెలియుచున్నది గ్రామసన్నివేశము కొంత కృష్ణామహానదీ ప్రవాహపతితమయినది. ఇప్పుడున్న యాంధ్ర నాయకస్వామి దేవాలయము ప్రాచీనమయినదిగాఁ దోఁపదు. ప్రాచీన దేవాలయము కృష్ణాప్రవాహ పతితము కాఁగాఁ దర్వాత నిప్పటి దేవాలయము కట్టబడినట్టు గోచరించుచున్నది. ఏలనగా, పంద్రెండు పదుమూఁడు శతాబ్దులలోఁ జెక్కఁబడిన శాసనములు గల రాళ్లు కొన్ని యిప్పటి దేవాలయము కట్టడము గోడలోఁ బడియున్నవి. ఇప్పుడున్న యాలయము ప్రాచీనమే యగునాడు శాసనముల కీ స్థితి తటస్థింపదుగదా! నూట యిర్వదేండ్ల క్రిందట నీ శ్రీకాకుళక్షేత్రము ప్రాచీన వైభవము చెడి, తిరునాళ్లు జరుగక, నిత్యోత్సవములకుఁగూడ నభావము తటస్థించి యుండఁగా, కాసుల పుల్లంరాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(పురుషోత్తమ కవి) యను దిట్టడగు బట్టురాజు, నిందాస్తుతితో నిప్పుడు సుప్రఖ్యాత మఱియున్న 'శ్రీకాకుళాంధ్రదేవ' శతకము రచియించినాఁడు.

శ్రీకాకుళ శ్రీహరీ యను మకుటముగల శతకమొకటి ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో నున్నది. వల్లభాభ్యుదయ మను పేరు గల స్థలమాహాత్మ్యపు దెలుగు ప్రబంధమొకటి యున్నది. ఇవిగాక కొన్ని సంస్కృత భాణములలో గూడ నీ శ్రీకాకుళ క్షేత్ర ప్రశంస కలదు.

పదుమూడు పదునాల్గవ శతాబ్దులలో నీ స్వామిపేరు పెట్టుకొన్న ప్రఖ్యాత రాజపురుషులు కొందఱు ఎఱుగవచ్చుచున్నారు. శ్రీనాథునికిఁ గస్తూరి యొసఁగుచున్న తెలుంగురాయఁడును రామగిరిరాజు తెలుఁగురాయఁడును మొదలగు వారు ఇప్పటికిని తెనగన్న, తెలగయ్య అను విధమున బెట్టబడు చుండెడి పేళ్లీ శ్రీకాకుళపు తెలుగురాయని పేరును బట్టి పారంపర్యముగా వచ్చుచున్నవే యని నాతలంపు.

ఈ శ్రీకాకుళస్వామి కిట్లు ఆంధ్రవల్లభుఁడని తెలుగురాయఁడని పేళ్లుండుటలో నాంధ్రదేశముతోను నాంధ్రభాషతోను సంబంధవిశేష ముండఁదగును. ఇప్పుడక్కడనున్న శిలాశాసనము లన్నియును ముద్రితములై వెల్లడి యగునేని మఱికొన్ని విశేష విషయము లేవేని బయల్పడఁ గలవేమో! గవర్నెంటు వారి శాసనములను ద్వరలో వెల్లడింపనున్నారు.

మ॥ కలలోఁ గన్పడి కృష్ణరాయ విభుచేఁ
గబ్బంబు చెప్పించెఁ బే
ర్వెలయన్ మున్నొకనాఁటి సేవగొని యా
శ్రీకాకుళాంధ్రేశ్వరుం
దలరంగా నిపు డంకిసీణ్ణపతి సే
యంబూను నిత్యోత్సవా
కలనన్ దా నిఁకనెన్ని సన్నుత కృతుల్
కావింపఁగాఁ జేయునో!

[1921. దుర్మతి, మాఘ శు॥ ౮. బ॥ ౧౪, శనివారం ఆంధ్ర పత్రిక సారస్వతానుబంధము లందు ప్రకటింపబడిన ఈ రెండు వ్యాసముల విషయమే కొంత సంగ్రహింపబడి భగవద్ధ్యాన ముక్తావళి శ్రీకాకుళ శ్రీహరి శతకములకు పీఠికగా 1923లో కూర్పబడినది- ప్రకాశకులు]

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భగవదజ్జుకము

తొ డి మ

భగవదజ్జుక ప్రహసన పుష్పమున పరిమళము గొనువా రీ తొడి మతో దానిఁ బరిగ్రహింతురు గాక!

గ్రంథకర్త

భగవదజ్జుక మని పేరుగల యీ ప్రహసనమునకుఁ గర్తయెవ్వరో గుర్తిం చుటకు మూలగ్రంథమున నాధారము గానరాదు. కాని దాని వ్యాఖ్యాత (పూర్ణ సరస్వతి కావచ్చును. ఈయన మేఘసందేశమాలతీ మాధవాదులకును వ్యాఖ్యాత) మూలగ్రంథకర్త బోధాయనుఁడని పేర్కొన్నాఁడు. వ్యాఖ్యారంభమున,—

శ్లో. బోధాయనకవిరచితే విఖ్యాతే భగవదజ్జుకాభిహితే,
అభినేయేఽతిగభీరే విశదా నధునా కరోమి గ్రంథార్థాన్.

అంతమున,

శ్లో. ఇతి ప్రహసనాభిఖ్యే పూర్వనాట్య నిబంధనే,
హాస్యగ్రాహిత తత్త్వార్థే టీకా దిక్తత్వదర్శినీ.

శ్లో. యశ్చాసౌ భవభూతి సూక్తి జలధే రర్థౌఘ యాదోగణ
ప్రక్షోభోత్థితభీతిభంజనకరీం వ్యాఖ్యాతరీం నిర్మమే;
తేనేయం విషమేతివృత్తగహనే బౌధాయనీయే పున
ర్నాట్యే గర్భితకావ్య జృంభిత వచో గంభీరగుంభే కృతా.

ఒక మూలగ్రంథము ప్రతిలో నిది కలదు:

శ్లో. బోధాయనకవిరచితం బోధాయతనం విముక్తి శాస్త్రిణామ్;
ప్రహసనరత్నం ప్రత్నం భవతు ముదే భగవదజ్జుకీయం వః.

తొ డి మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరరుచి పాణిన్యాదులగు మునులు కొందఱు శాస్త్రకారులేకాక కావ్యకర్తలు గూడ నయియుండిరి. వారిని బ్రాచీన కవులు కవులనుగా స్తుతించిరి. వారి గ్రంథములనుండి కొన్ని శ్లోకములనుగూడ బ్రాచీనాలంకారికు లలంకార గ్రంథ ములం దుదాహరించిరి. వారి గ్రంథములును గొన్ని యిప్పుడు దొరకియున్నవి. బోధాయనమహర్షి కూడ నట్లు కావ్యకర్తయై యుండవచ్చును. మహర్షి యగు బోధాయనుఁడిట్టి ప్రహసనము రచించెననుట ప్రత్యయితవ్యము గాదని కొంద ఱందురు. వరరుచి రచియించిన యుభయాభిసారికను వా రరయఁదగుదురు. శ్యామిలకుఁడు పాదతాడితకమం దిట్లు చెప్పినాఁడు :

శ్లో. న ప్రాప్నువంతి యతయో రుదితేన మోక్షం
స్వర్గాయతిం న పరిహాసకథా రుణద్ధి;
తస్మా త్ప్రతీత మనసా హసితవ్యమేవ
వృత్తిం బుధేనఖలు కౌరుకుచీం (?) విహాయ.

(యతులై యేడ్చుచుఁ గూర్చున్నందువలన మోక్షమురాదు. పరిహాసకథ స్వర్గలాభమును జెడఁగొట్టదు. ప్రాజ్ఞుఁడు కచకుచాదులపై నభిరుచిని జెందరాదు గాని హసించుచునే యుండవలెను.)

శ్రీ రామానుజులవారు తమ బ్రహ్మసూత్ర భాష్యమునకు మూలకల్పమని పేర్కొన్న బ్రహ్మసూత్రవృత్తిని (ఇది యిప్పుడు కానరాదు.) రచించిన బోధా యన మహర్షియు, గృహ్యసూత్రాది కర్తయగు బోధాయన మహర్షియు (ఇద్దఱు నొక్కరగుదురో కారో !) మనయెఱుక కందియున్నారు. విష్ణుపారమ్యమును, బ్రపత్తి ప్రాధాన్యమును, జెప్పు రామానుజ మతమునకు మూలాధారమయిన యా బ్రహ్మసూత్రవృత్తిని రచించిన బోధాయనుఁ డీ ప్రహసన కర్తయగు ననుట యొప్పిదముగా నాకుఁదోఁపదు. ఈ ప్రహసనమున "త్వాంపాతు... రుద్రస్య సదర్పితః పాదః" అని నాందియున్నది; యోగదర్శనమునకుఁ బ్రాముఖ్యము ప్రతిపాదితమయినది; విశిష్టాద్వైత సిద్ధాంత వాసనకూడఁ గానరాదు. కల్పసూత్ర కారుఁడు గూడ నీ గ్రంథకారుఁడు గాఁగూడదనియే నాతలఁపు. ఆయన ప్రతి పాదించు శాంతిక పౌష్టిక శ్రౌతకర్మ ప్రాధాన్య మిందుఁ గానరాదు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీన కవులు కొందఱు బోధాయనునిఁ గూడఁ గవిగాఁ బ్రస్తుతించిరి. రఘువీరచరితమను నాటకమును రచించిన సుకుమారకవి తన నాటక ప్రస్తావన లోను.

శ్లో. యై ర్బోధాయనసూక్తి పుష్పకలికాః కర్ణావతంసీకృతా
యేషాం బిల్హణ సూక్తిమౌక్తికసరాః కంఠా నలంకుర్వతే;
మాధుర్యైకభువాం మురారివచసామాస్వాదియైస్స్వాదిమా
సంతుష్యంతి తయేవ నూతనసుధా వేణీషు వాణీషు నః.

నాసికేతోపాఖ్యానము రచియించిన దగ్గుబల్లి దుగ్గన కవి (శ్రీనాథుని బావమఱఁది) గ్రంథావతరణికలోను,

"సీ. ప్రణుతింతుఁ బన్నగరాజ వాల్మీకి స
త్యవతీతనూజ బోధాయనులను
ప్రార్థింతు దిఙ్నాగ రాజశేఖర కాళి
దాస సౌమిల్లిక భాసకులను."

అని వినుతించిరి. ఈ బోధాయనుఁడు బ్రహ్మసూత్ర వృత్తికారుఁడును గల్పసూత్రాదికారుఁడునుగాక వేఱొకఁడేనిఁ గావచ్చును.

గ్రంథప్రాచీనత

రేచెర్ల సింగభూపాలుఁడు రసార్ణవసుధాకరమున నీభగవదజ్జుక ప్రహసనమును బేర్కొన్నాఁడు. [1]ఆ రేచెర్ల సింగభూపతి పదునాల్గవ శతాబ్దివాఁడు గావున నీ గ్రంథమంతకుఁ బ్రాచీనమనుట యొక విశేషముగాదు. క్రీ శ. 600లో

1. శుద్ధం కీర్ణం వైకృతంచ తచ్చ ప్రహసనం త్రిధా;శుద్ధం శ్రోత్రియ శాఖాదే ర్వేషభాషాది సంయుతమ్. చేటచేటీజనవ్యాప్తం తల్లక్ష్యంతు నిరూప్యతామ్; ఆనందకోశ ప్రముఖం తథా భగవదజ్జుకమ్, కీర్ణంతు సర్వైర్వీథ్యంగై స్సంకీర్ణం ధూర్తసంకులమ్, తస్యోదాహరణం జ్ఞేయం బృహత్సౌభద్రకాదికమ్, యచ్చేదం కాముకాదీనాం వేషభాషాది సంగతైః, షండతాపస వృద్ధాద్యైర్యుతం తద్వైకృతంభవేత్, కలికేళిప్రహసన ప్రముఖం తదుదాహృతమ్. ఈ శ్లోకములిటీ ల నంతశయనగ్రంథమాలలో ముద్రితమయిన నాగరీలిపి గ్రంథమందు చేరలేదు. పూర్వము శ్రీ వేంకటగిరి రాజాగారిచే ముద్రితమైన తెలుఁగులిపి గ్రంథమందుఁ గలవు.

తౌ డీ మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నున్న మహేంద్ర విక్రమవర్మ యను పల్లవరాజు చెక్కించిన మామండూరు శిలాశాసనమున నీ భగవదజ్జుకముపే రున్నది. ఆ గొప్పశిలాశాసన మిప్పుడు శిథిలమై యక్కడక్కడ కొంతకొంత మాత్రమే చదువఁదగినదిగా నున్నది.[1]

ఈ మహేంద్రవిక్రమవర్మ విద్యావిశారదుఁడు. కిరాతార్జునీయకావ్యకర్తయగు భారవికవి యీయన యాస్థానమున నుండెను.[2] ఈరాజు స్వయము మత్తవిలాస మని యొక ప్రహసనమును గూడ రచియించినాఁడు. అది యీనడుమ దొరకినది. ముద్రితమైనది. శిలాశాసనమున దాని పేరుగూడఁ గలదు. మత్తవిలాసముతో పాటు దీనిఁగూడ నా మహేంద్రవిక్రమవర్మయే రచించియుండవచ్చునేమో యని యూహించుటకు, వ్యాఖ్యాత బోధాయనకృతమనుట, యితరకవులు బోధాయనుఁ గవినిగాఁ బ్రస్తుతించుట, వేఱొకబోధాయన కవికృతియెఱుఁగ రాకుండుట, కొంతబాధకమయినను, నారెండు ప్రహసనము లందును రచనాసామ్యముండుట కొంతసాధక మగుచున్నది. భగవదజ్జుకము పరిహసించునట్టే మత్తవిలాసముగూడ బౌద్ధమతమును బరిహసించుచున్నది. భగవదజ్జుక మందున్న వాక్యములే కొన్ని మత్తవిలాసమందు నున్నవి కాని మత్తవిలాసము భగవదజ్జుకమంత ప్రౌఢముగా లేదు. ప్రాచీనమగు భగవదజ్జుకమును మహేంద్రవిక్రమవర్మ మత్తవిలాసమం దనుకరించెనేమో! మామండూరు శాసనము స్పష్టముగా గుర్తింపఁదగియుండె నేని యనుమానములకు నపోహములకు నవకాశము లేకుండెడిది.

కర్త బోధాయనుఁడో, మహేంద్రవిక్రమవర్మయో, మఱొకఁడో యెవ్వర యినను, క్రీ.శ. 600కుఁ దర్వాతివాఁడు మాత్రము కాఁడని మామండూరుశాసన మిప్పుడుగూడఁ బేరెత్తి చెప్పుచున్నది.

గ్రంథార్థము

ప్రహసనమనఁగానే పాఠకులు సాధారణముగా మన తెనుఁగుదేశమునఁ బ్రకటితమైయున్న లంబోదరప్రహసనమును స్మరించి దానివలె నిదికూడఁ

1. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్సు వాల్యూము IV చూ.

2. దండి రచితమగు అవంతిసుందరీకథను జూడఁదగును. ఈ గ్రంథమును శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు ప్రకటించుచున్నారు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుచ్ఛమును జుగుప్సితమును నగు బండుబూతుపరిహాసముతో నిండియుండునని రోఁత చెందుదు రేమోగదాయని భీతిచెందుచున్నాను. ఇది యట్టిదిగాదు ఇందుఁ గల హాస్యము విందుగూర్చునది. ఆ హాస్యము గూడ నాపాతహృద్యమేకాక యాలోచనామృతమునై యధ్యాత్మతత్త్వబోధక మగుచున్నది. హాస్యచ్ఛలమున నధ్యాత్మ తత్త్వమును బోధించుటలోఁ గవి యిం దసాధారణ చాతుర్యమును జూపినాఁడు. వ్యాఖ్యాత యీ ప్రహసనమునఁ బ్రత్యక్షరము యోగదర్శనపరముగా నంతరార్థముఁ జెప్పుచు వ్యాఖ్య రచించినాఁడు. ఆయన చెప్పిన యంతరార్థమతి రిట్టిది:-

శ్లో. అస్మిన్ నాట్యరసే నిసర్గగహనే యోగీంద్రశిష్యః పుమా
వాత్మాసౌ పరజీవభేదకథితా వన్యా తథై వాజ్జుకా;
మూలాధారసముద్గతా ససుషిరా నాడీ సుషుమ్నా, పరే
చేట్యౌ చోభయ పార్శ్వగే ససుషిరే నాడ్యౌ విడాపింగళే.

శ్లో. అవిద్యా గణికా మాతా మోహో రామిలకో మతః,
వైద్యోహి కల్ప సంకల్పౌ కాలస్తు యమ పూరుషః
ఏవం ప్రేక్షామయం యోగం యుంజన్నత్రకతాపసః,
ప్రత్యంచ మచ్యుతంసద్య స్సాక్షాత్కృత్య సుఖీ భవేత్.

వ్యంగ్యమయిన యీయంతరార్థముమాట యెట్లున్నను వాచ్యమయిన బాహ్యార్థమందే బహుధర్మము లిందుఁ బ్రతిపాదితము లయినవి: ఫలాభిసంధిలేక చేయుకర్మము బంధకముగామి, అంతగాత్మ కర్మాత్మల (పరమాత్మ జీవాత్మల) విభేదము, భోగాస్థైర్యము, ప్రామాణ్యపరిజ్ఞానము, అధ్యయనావశ్యకత, సంగరాహిత్యము, యోగప్రశంస, స్వధర్మజిజ్ఞాస, పరధర్మజిహాస మొదలగునవి.

పయిఁ బేర్కొన్నవానికంటె నీ ప్రహసనమున నింకొక పరమ ప్రయోజనము గలదు. క్రీ. యేడవశతాబ్దికిఁ బూర్వకాలమున భరతఖండమున బౌద్ధమతమునకుఁ బ్రాభవము హెచ్చుగానుండెను. ప్రత్యక్షానుమానములను మాత్రమే ప్రమాణముగా నంగీకరించుచు భూతదయనే పరమార్థముగాఁ జెప్పుచునున్న బౌద్ధసిద్ధాంతములు తేటగా లోకమునఁ బాటికెక్కుచుండెను. శబ్దమునుగూడఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రమాణముగా నంగీకరించి యప్రత్యక్షవిషయముల నందుండి సాధించుచున్న దర్శన మతముల కప్పుడు తగ్గు వచ్చెను. ఇప్పటి కేఁబది యేండ్లకు ముందు క్రీస్తు మతమువారి బోధలు, చర్చలు మొదలగునవి భారతీయుల కెంత వలపు గొలుపునవిగా నుండి యెంతవ్యాప్తి చెందెనో, యా కాలమున బుద్ధమతమువారి బోధలు, స్తూపములు సంఘములు గూడ, నంత వలపు గొలుపునవిగా నుండి యంతవ్యాప్తి చెందెను. బౌద్ధమతమును నిర్మూలించుటకయి యాస్తికు లనఁబరఁగిన వైదికమతములవా రప్పుడు బహుగ్రంథముల రచించిరి; శబ్దప్రమాణ మంగీకరింపని వారిని నాస్తికులని గర్హించిరి; తర్కము లందు దించి యోడించిరి. ఏమి చేసినను నెనిమిదవశతాబ్దిలో శంకరు లుదయించి యద్వైతసిద్ధాంతమును రాద్ధాంత పఱుచునంతదాఁక బౌద్ధమతమునకు నిజముగా బలము క్రుంగలేదు. బౌద్ధమత ప్రచారమును భంగపఱుచుటకై యాకాలమున నీప్రహసన రచన మావశ్యకమయినది. ఇందు శాండిల్యుఁడను శిష్యుఁడు బౌద్ధమత వ్యామోహమునఁబడి చెడినవాఁడు. అప్రత్యక్షముల నాతఁడు నమ్మఁడు; శబ్ద ప్రమాణమును విశ్వసింపఁడు; వేళకు భోజనముఁ జూచుకొనును; అప్రయోజకమయిన యనుతాపముఁ జూపుచు భూతదయ యని యుసురుడుగుచున్న వేశ్య నుపచరింపఁ బోవును; తగదన్న యాచార్యునిఁ దెగఁదిట్టును. వెంగలితనము నిట్లు వెల్లడించుచున్న శిష్యునిఁ బరివ్రాజకుఁ డెంతయు శాంతుఁడై చక్కదిద్దెను. ఈ ప్రహసనముఁ బ్రయోగించునప్పుడు చూచినఁగాని లేక చదివినను గాని, బౌద్ధమతమునెడఁ బెడమొగము పెట్టనివారుండరు. కవి యిందు బౌద్ధమతము నంత సక్కఁగా వెక్కిరించినాఁడు. ఆకాలమున నీ ప్రహసనము బౌద్ధమతవ్యాప్తిని గొంత పడఁగొట్టియు నుండును. ఈ ప్రహసనమందు యోగదర్శనము పరమార్థసాధకముగా నిరూపింపఁబడినది; మహేశ్వరాదులు యోగాచార్యులు స్మరింపఁబడిరి. శంకరాద్వైత మాకాలమునకు జన్మింపనే లేదు. ఇందు "అష్టౌ ప్రకృతయః" - ఇత్యాదిగా సాంఖ్యదర్శనముగా నొకవాక్యమును, "అదిణ్ణాదాణాదో" ఇత్యాదిగా బౌద్ధపిటకపుస్తకములలోనిదిగా నొకవాక్యమును గానవచ్చుచున్నవి. కపిలముని సాంఖ్యసూత్రములలోఁగాని యీశ్వరకృష్ణుని సాంఖ్య సప్తతిలోఁగాని మొదటివాక్యము కానరాదు. అది యేగ్రంథములోనిదో నే నెఱుఁగఁజాలనయితిని. ఈ వాక్యముగల

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథమేదే నాకాలమందుండి యిప్పు డంతరించెనేమో ! రెండవది బౌద్ధపిటక పుస్తకములలోఁ గలదట. "అదత్తాదానా ద్వీరమణం శిక్షాపదం, ప్రాణాతిపాతా ద్వీరమణం శిక్షాపదం, ముథావాదా ద్వీరమణం శిక్షాపదం, అబ్రహ్మచర్యా ద్వీరమణం శిక్షాపదం, అకాలభోజనా ద్వీరమణం శిక్షాపదం, అస్మాకం; బుద్ధం, ధర్మం, సంఘం, శరణం గచ్ఛామి." ప్రాకృతమూలమున కిది సంస్కృతచ్ఛాయ. "మాకు పరవిత్తాపహరణమునుండి తప్పుకొనుట యభ్యసింపవలసినది; ప్రాణిహింస నుండి తప్పుకొనుట యభ్యసింపవలసినది; అసత్యోక్తి నుండి తప్పుకొనుట యభ్యసింపవలసినది; అబ్రహ్మచర్యము నుండి తప్పుకొనుట యభ్యసింపవలసినది; అకాల భోజనము నుండి తప్పుకొనుట యభ్యసింపవలసినది; నేను బుద్ధదేవుని శరణము చొచ్చెదను; బౌద్ధధర్మమును శరణముఁజొచ్చెదను; బౌద్ధసంఘమును శరణము చొచ్చెదను." మొదటి యైదింటికిఁ బంచ శిక్షాపదములని కడపటి మూఁడింటికి శరణత్రయమని వెరసి యెన్మిదింటికి నార్యాష్టాంగములని బౌద్ధులలో వ్యవహారమట.

'రోమాంచోముఖశోషశ్చ' ఇత్యాదిగా నిం దుదాహృతమయిన శ్లోకము చరక సుశ్రుతాదులలోఁ గలదేమో గుర్తింపఁజాలనయితిని. ఆకాలమునఁగూడ నపండితులు చేతఁగానివైద్యముఁ జేయుచుండుట నిందుఁగల వైద్యహాస్యము తెలుపుచున్నది.

పరివ్రాజకుఁడు వేశ్యాశరీరమునఁ బ్రవేశించి కొంతవింత నడపుచుండఁగా వింతపై వింత యన్నట్టు పరివ్రాజక శరీరమున వేశ్యాప్రాణములను యమపురుషుఁడు ప్రవేశపెట్టెను. తన శరీరమున వేశ్యాప్రాణములకుఁ బ్రవేశము కల్గునని పరివ్రాజకుఁడు ముందెఱుఁగఁడు. అది జరిగిన తర్వాత వేశ్యాశరీరమందుఁ గల పరివ్రాజకుఁడు భాషింపనే లేదు. ఆశ్చర్యము చెంది యాలోచించుచున్నాఁడు. శాండిల్యుఁడును ఆలోచనాంబుధిలో మునిఁగినాఁడు. కవి యిక్కడ కడునేర్పు చూపినాఁడు.

కథాస్థానము

అజ్జుక ప్రశ్నింపఁగాఁ జేటి 'బావ ఇదుగో వస్తున్నానని చెప్పి నగరంలోకే వెళ్లాడు' అన్నది. వ్యాఖ్యాత యిక్కడ నగరమనఁగా 'పాటలీపుత్రి'మని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాఖ్యచేసినాఁడు. అది యుక్తమే. యమపురుషుడు యమలోకము దారిని బేర్కొనుటలో గంగ నుండి యుపక్రమించి దక్షిణముగానున్న నదీనగనగరాదులను జెప్పినాఁడు. కావునఁ గథాస్థానము గంగకావల నుండవలసినదే కదా!

తెలుగు చేఁత

ఈ ప్రహసనము ప్రాకృత బహుళము. ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో విచ్ఛాయముగాఁ దప్పులతో దీని వ్రాఁతప్రతి యొకటి కలదు. దానిఁజూచి వ్రాసికొని యెట్లో నేను దెలిఁగించితిని. కాని కొన్ని చోట్లఁ దప్పులు దిద్దఁగుదురనివిగా నుండెను. కథారంభముననే "పరివ్రాజక:- శాండిల్య! శాండిల్య! (పృష్ఠతో ఽవలోక్య) న తావద్దృశ్యతే; సదృశమస్య తమోవ్రతస్య" అని యుండవలసిన వాక్యములోని యేకదేశము 'న తాప ద్దృశ్యతే సదృశమస్య తపోవ్రతస్య' అని యుండెను. ఇట్టి చిక్కులింకను బెక్కులు గలవు. కర్త పేరులేని వ్యాఖ్యానము క్రొత్తగా నపుడు పయి పుస్తకశాలకు వచ్చెను. నే నావ్యాఖ్యానము సాహాయ్యమున సర్వసంశయములఁ దీర్చుకొన్నాను. ఆ వ్యాఖ్యానమునఁ గూడఁ బ్రాకృత వాక్యములకు వ్యాఖ్యయే కలదుగాని సరిగా ఛాయలేదు. అయినను నది సరిగా గుర్తింపదగినదిగానే యుండెను. ఇప్పటి తెలుఁగు పలుకుబడి చొప్పున నేనా ప్రాకృతము నించుక స్వతంత్రించి విడఁబఱిచి యనువదించితిని. నా తెలుఁగుచేఁత యెట్లున్నదో కాని మూలగ్రంథము మిక్కిలి హృద్యమయినదని నే ననఁగలను.

శ్రీభారతీ పత్రికలో నాతెలుఁగుచేఁత ప్రకటింపఁబూనిన సమకాలముననే బీహార్ అండ్ ఒరిస్సా జర్నల్‌లో మూలగ్రంథము విచ్ఛాయముగానే ముద్రితమై వెల్వడెను. చూచితినిగాని యది యనేక లోపములతో నసంగతమై యున్నది. గ్రంథభాగములే యందు విడువఁబడినవి. దానిఁ బ్రకటించినవారు వ్యాఖ్యానము నెఱుఁగరు. నే నిప్పుడు సరిపఱుచుకొన్న మూలము వారి ముద్రణముకంటె నెంతో గుణవంతముగా నున్నది. వారికి దాని కర్తనుగూర్చి కాలమునుగూర్చి యేమియు నెఱుఁగరాలేదు. బౌద్ధమత ప్రశంసనుబట్టి ప్రాచీనమయిన దని మాత్రము వారు భావించిరి.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కడుఁజిన్నదగు నీప్రహసన పుష్పమునకు దొడిమ యింక నెక్కుడుగా నుండరాదుగదా!

శ్రీభారతీపత్రికలోఁ బ్రకటించునప్పుడు కూర్చిన యచ్చు కూర్పును, చెక్కించిన చిత్రమును దర్వాత నే నిట్లు పుస్తకముగా ముద్రించుకొనునప్పుడుచితముగా నొసఁగి యచ్చొత్తించి యిచ్చిన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారియెడఁ గృతజ్ఞుఁడ నగుచున్నాను.

రక్తాక్షి
విజయదశమి
[1924]

వేటూరి ప్రభాకరశాస్త్రి

[1925 లో భగవదజ్జుక సంస్కృత ప్రహసనమును వావిళ్ళ వారిచేత శ్రీ ప్రభాకరులు ప్రకటింపజేసిరి. నాగరి లిపిలో ముద్రింపబడిన ఆ గ్రంథమున శ్రీ ప్రభాకరశాస్త్రి గారి పీఠిక సంస్కృతమున గలదు. అనుబంధమున దానిని చేర్చితిమి- ప్రకాశకులు.]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్భటారాధ్య చరిత్రము

ఉద్భటారాధ్య చరిత్ర మపూర్వ సత్ప్రబంధములలో నొక్కటి. దీనికి

కర్త తెనాలిరామలింగకవి

అనఁగానే దీని సత్ప్రబంధత్వము గొంత సమర్థిత మగును గదా! తెనాలి రామలింగకవి యని తెనాలి రామకృష్ణకవి యని యొక్కనినే యటు నిటు గూడ లోకము పేర్కొనుట గలదు. తొలుత నాతఁడు శైవుఁడనియు, నప్పుడు రామలింగఁడని పేరయ్యె ననియుఁ, దర్వాత వైష్ణవము పుచ్చుకొనె ననియు, నప్పుడు రామకృష్ణుఁడని మార్పుపేరయ్యె ననియుఁ బ్రతీతి దీనిని వీరేశలింగము పంతులుగారు మొదలగువారు గొందఱు నమ్మిరి. మఱికొందఱు నమ్మరయిరి. ఆ రెండు పేళ్లు[1] నొక్కనివే యని నేనును విశ్వసించుచున్నాఁడను. అట్లు విశ్వసించుట కిదివఱకున్న యాయైతిహ్యము మాత్రమేకాక యపూర్వముగాఁ గొన్ని యాధారములును నాకగపడినవి. తెలుపుచున్నాఁడను.

రామలింగఁడే-రామకృష్ణుడు

రామకృష్ణకవి కృతములుగా నిదివఱకు దొరకి ప్రకటితము లయియున్న గ్రంథములు రెండు. అవి పాండురంగమాహాత్మ్యమును, ఘటికాచల మాహాత్మ్యమును. రామలింగకవి కృతిగా నిప్పుడు క్రొత్తగా దొరకి ప్రకటితమయినది యుద్భటారాధ్య చరిత్రము. తొల్త నాతఁడు శైవుఁడుగా నుండి తర్వాత వైష్ణవుఁడుగా మాఱెననియే నేనిందు ముందు నిరూపింపనున్నాఁడను గాన యుద్భటారాధ్య చరిత్రము మునుపటి గ్రంథముగాను తక్కిన రెంటిని దర్వాతివానిఁగాను దెలుపుచున్నాఁడను.

---

1. విశ్వకర్మవంశ్యుఁడు, ధీరజనమనోరంజనకర్త, తెనాలి రామలింగ కవి యొకఁడున్నాఁడు. అతఁడు వేఱు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్భటారాధ్య చరిత్రమున రామలింగకవి స్వవిషయ మిట్లు తెల్పుకొన్నాఁడు:-

సీ. కౌండిన్యమునిరాజమండలేశ్వరవంశపాథోధినవసుధాభానుమూర్తిఁ
బాలగుమేలేశ పదపయోజద్వయీధ్యానధారణ సముదాత్తచిత్తు
మానితాయాతయామానామభావితవిపులమహాయజుర్వేదవేది
రామేశ్వరస్వామి రమణీయ కరుణావిశేషపోషితవిలసిత సమగ్ర

గీ. సహజ సాహిత్య మాధురీ సంయుతాత్మ
లక్కమాంబకు ఘనయశోలక్ష్మి వెలయు
రామధీమణికిని బుత్త్రుఁ రామలింగ
నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయధురీణు.

గద్యమునందును, "ఏకేశ్వర గురువరేణ్య చరణారవింద షట్చరణ సకలకలాభరణ రామనార్య సుపుత్ర సుకవిజనమిత్ర కుమార భారతీబిరుదాభిరామ రామలింగయ్య ప్రణీత" మని యున్నది.

పాండురంగ మాహాత్మ్యమున రామకృష్ణకవి యిట్లు చెప్పుకొన్నాఁడు.

సీ. ....శైవవైష్ణవపురాణావళీనానార్థ
ములు నీకుఁ గరతలామలకనిభము

గీ. లంధ్రభూమికుచాగ్రహారాభ మైన
శ్రీ తెనాల్యగ్రహారనిర్ణేత వగ్ర
శాఖికాకోకిలము వీవు సరసకవివి
రమ్యగుణకృష్ణ ! రామయరామకృష్ణ !

క. కౌండిన్యసగోత్రుఁడ వా
ఖండలగురునిభుఁడ వఖిలకావ్యరససుధా
మండనకుండలుఁడవు భూ
మండలవినుతుఁడవు లక్ష్మమావరతనయా !

"శా-రదనీరూపము రామకృష్ణ కవిచంద్రా ! సాంద్ర
కీర్తీశ్వరా"

ఉద్భటారాధ్య చరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. వాక్కాంతాశ్రయు భట్టరు
చిక్కాచార్యుల మహాత్ము శ్రీగురుమూర్తిన్
నిక్కపుభక్తి భజించెద
నిక్కావ్యకళాకలాప మీడేఱుటకున్.

గద్యమున-ఇది శ్రీమత్పరమపదనాథనిరవధికకృపాపరిపాకపరిచిత సరస కవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన- అని యున్నది.

రామలింగకవి	రామకృష్ణకవి
కౌండిన్యగోత్రుడు	కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది	శుక్లయజుర్వేది
తండ్రి, రామయ్య	తండ్రి, రామయ్య
తల్లి, లక్ష్మమ్మ	తల్లి, లక్ష్మమ్మ
కుమారభారతీబిరుదాభి రాముఁడు	శా-రదనీరూపము రామకృష్ణ కవిచంద్రా !

ఉద్భటచరిత్రము బాల్యమున రచించినది గాన 'కుమార భారతి' యని బిరుదు చెప్పుకొన్నాఁడు. పాండురంగమాహాత్మ్యము ముదివయసున రచించినది గాన 'శారదనీరూపము' అని కృతిపతి తన్ను సంబోధించినట్టు చెప్పుకొన్నాఁడు. కాన యీభేదము సంగతమే. ఇన్ని సరిపడి యున్నను నుద్భటచరిత్రమున రామలింగయ యని గ్రంథకర్తపేరును పాలగుమియేలేశ్వరుఁ డని గురుని పేరును, పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణుఁ డని గ్రంథకర్త పేరును, భట్టరుచిక్కాచార్యులని గురునిపేరును గానవచ్చుట, గద్యములరీతులు భిన్నములుగా నుండుట రెండు నొక్కనిపేళ్లే యను సిద్ధాంతమునకుఁ గొంత బాధకముగాఁ గానవచ్చును. ఈభేదములు మతము మాఱుటచే నేర్పడినవే యని నే ననెదను.

అందుకు సాధకములు

ఇందుమతీపరిణయ మని తెనాలి రామభద్రకవికృతి యొకటి కలదు.[1] అందిట్లున్నది.

1. ఇది తంజాపురపు సరస్వతీ పుస్తక భాండాగారమునఁ గలదు. శ్రీమానవల్లి రామకృష్ణకవి, యం.ఎ.గారు దీని విషయము 1914 సంవత్సరాదిసంచికలో "తెనాలి కవులు" అను వ్యాసమునఁ దెలిపినారు. వారే దీనిప్రతిని చెన్నపురి గవర్నమెంటు లైబ్రరికిని నొసఁగినారు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

....కవితాఘనతామహు మత్పితామహున్
రామయ రామకృష్ణకవిరాజుఁ దలంచి నుతించి మ్రొక్కెదన్

గీ. తదనుసంభవమణిని సుదక్షిణాప
రిణయముఖకావ్యరచనాధురీణు నాంధ్ర
కవికదంబములోనఁ బ్రఖ్యాతి గన్న
యన్నపకవీంద్రు ధీసాంద్రు నభినుతింతు.

*　　　　*　　　　*

సీ. ప్రౌఢి మీ పెదతాత పాండురంగాదిస
త్కృతులు చేసెను రామకృష్ణసుకవి
యనుజుఁ డన్నప్ప మీపినతాత రచియించెఁ
బరఁగ సుదక్షిణాపరిణయంబు
మీతాత శ్రీగిరి చాతురీవిఖ్యాతి
శ్రీశైలమాహాత్మ్యకృతి యొనర్చె
కడిమి మీతండ్రి యిమ్మడి రామకృష్ణాఖ్యుఁ
డనఁ గీర్తి గనె సంస్కృతాంధ్రములను

గీ. నౌర యనిపించె మీయన్న వీరరాఘ
వాఖ్యకవి సర్వకవితామహత్త్వమునను
ని న్ననూచానసంతాను నెన్నఁ దరమె?
ప్రాజ్ఞహృదయాబ్జరవి రామభద్రసుకవి!

దీనింబట్టి చూడఁగాఁ బాండురంగ మాహాత్మ్యాదులను రచించిన తెనాలి రామకృష్ణకవియును, సుదక్షిణాపరిణయము రచించిన తెనాలి యన్నయ కవియును నన్నదమ్ము లని యేర్పడుచున్నది. దీనికి సరిగానే సుదక్షిణాపరిణయమున ;

గీ. నవ్యసుగుణాభిరామ తెనాలిరామ
పండితాగ్రణిసత్పుత్త్రి భవ్యమిత్రు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరపదాంభోజ సౌముఖ్యు నన్నపాఖ్యు
నన్నుఁ బిలిపించి యాదరోన్నతి వహించి.

8115

* * *

గద్యము—"ఇది శ్రీమత్తెనాలి రామేశ్వరశాశ్వతకృపాకటాక్షలక్షిత కవితాభిరామ రామయపండితకుమార సహజశైవాచారసంపన్న ధీమదన్నయ నామధేయప్రణీతం బైన సుదక్షిణాపరిణయమందు" అని యున్నది.

ఈ సుదక్షిణాపరిణయ పద్యముల వలనఁ గూడఁ దెనాలి రామకృష్ణుఁడు, తెనాలియన్నయ, యన్నదమ్ములగుట యితర ప్రమాణనిరపేక్షముగానే యేర్పడుచున్నది. ఇర్వురును రామయ పండితుని కొడుకులే; తెనాలివారే; ఒక కాలమువారే. (అది ముందు తెలియనగును.) అంతేకాక రామలింగఁడే రామకృష్ణుఁడయ్యె ననుటను గూడ నీ సుదక్షిణాపరిణయమే స్వతంత్రముగా సాధించుచున్నది. ఉదాహృతగద్యపద్యములవలన నన్నయ సహజశైవాచారుఁ డనియుఁ దెనాలిలో వెలసిన రామేశ్వరస్వామి యనుగ్రహమునఁ గవిత నేర్చినవాఁడనియు, మఱియు,

గీ. కాళిదాసాది సంస్కృత కవులఁ దలఁచి
యాంధ్రభాషావిశేషభాషాధిపతుల
నన్నపార్యాదులను బుద్ధి సన్నుతించి
పాలగుమిభీమగురుని సద్భక్తిఁ గొలుతు.

అను పద్యమువలనఁ బాలగుమిభీమయశిష్యుఁ డనియు నెఱుకపడుచున్నది. దీనినిఁ బట్టి యన్నయకుటుంబమువారును సహజముగా శైవాచార సంపత్తి కలవారనియు, తెనాలి రామలింగస్వామి భక్తులనియుఁ, బాలగుమివారి శిష్యులనియుఁ దలఁపఁగూడును.[1] మన ప్రస్తుత గ్రంథ మగు నుద్భటచరిత్రమును రచించిన రామలింగకవి యిట్టి లక్షణములు గలవాఁడు. అతని శైవాచార

1. పాలగుమివా రారాధ్యులు గాఁబోలును. రామలింగకవి కింకను నూఱేండ్లకు ముందొకఁ డా యింటిపేరివాఁడు శైవాచార్యుఁడు కొండవీటి రెడ్డి రాజ్యమున నున్నట్టు శాసనమున్నది. శ్లో. పాల్గుమిశ్రీకంఠగురోః పంచాక్షరమంత్రపౌనరుక్త్యస్య; శిష్యాయ శిష్యవరివద్రక్ష దాక్షిణ్యసత్కటాక్షస్య. శక 1336 నాఁటిది, పెదకోమటి మాచారెడ్డిశాసనము. శృంగారశ్రీనాథము ననుబంధము చూచునది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరతి యుద్భటచరిత్రమున స్పష్టముగాఁ గన్పట్టుచున్నది. మఱియు నాతఁడు 'రామేశ్వరస్వామి రమణీయ కరుణావిశేషపోషిత విలసిత సమగ్ర, సహ సాహిత్యమాధురీసంయుతాత్ముఁడ' ననియు 'పాలగుమేలేశపదపయోజ ద్వయీ ధ్యానధారణ సముదాత్తచిత్తుఁడ' ననియుఁ జెప్పుకొన్నాఁడు. పాలగుమి యేలేశ్వ రుఁడును బాలగుమి భీమేశ్వరుఁడును నన్నదమ్ములో తండ్రికొడుకులో యయ్యి యుందురు.

మఱి యన్నయ తన యన్నయని రామలింగనిఁ (లేక రామకృష్ణునిఁ) బ్రస్తుతింపకున్నంతమాత్రాన వారి సౌదర్యవిషయము సందేహింపఁదగి దేమో యనరాదు. తెనాలి రామభద్రకవి తనతాతలన్నదమ్ములు ముగ్గురనియు మొదటివాఁడు పాండురంగమాహాత్మ్యకర్త రామకృష్ణుఁ డనియు, రెండవవాఁడు తన తండ్రి తండ్రి శ్రీగిరి యనియు, మూఁడవవాఁడు సుదక్షిణాపరిణయకర్త యన్నయ యనియు స్పష్టముగాఁ జెప్పినాఁడు గాన యిట్టి సందేహమునకు సందు లేదు.

అన్నయకవి మతము మార్చుకొన్నాఁ డన్నయనాదరముచే నన్నగారి బ్రస్తుతింపకపోయెనేమో! 'సహజశైవాచార' యన్నపద మాయన్న నడుమ దెచ్చుకొన్న వైష్ణవాచారము మీఁది వైమనస్యముచేఁ జేర్చుకొన్నదేమో! రామ కృష్ణకవి తన మతము మార్పును దెలుపుకొనకున్నను, బాండురంగమాహాత్మ్యము 'శైవవైష్ణవపురాణావళీ నానార్థరచనా పటిష్ఠైకరమ్యమతివి', [1] అని తన శైవ ప్రబంధ రచనమును దెలుపుకొన్నాఁడు.

తెనాలిలో నుండుటచేతనే తర్వాత తెనాలివారని యింటిపేరేర్పడిన గాని యంతకుముందు వారియింటిపేరు గార్లపాటి వారని ప్రాఁతవ్రాఁతలలో నున్నది. గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారును వీరేశలింగం పంతులుగారు దీనిని జెప్పిరి. తెనాలిలో నున్న రామయపండితుఁడు శైవాచారపరుఁడు గా యక్కడ వెలసియున్న రామలింగస్వామి పేరే తన ప్రథమ పుత్త్రినికిఁ బెట్టుకొ నని నేను దలఁచుచున్నాఁడను. అన్నయ చెప్పుట చేతనే కాక యీ క్రింది సా

1. 'శైవవైష్ణవ పురాణావళీ నానార్థములు నీకుఁ గరతలామలకనిభము' లని పాఠాం రము కలదు. పాండురంగమాహాత్మ్యమున నీపద్యము పాఠ భేదములతో నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నము చేతఁ గూడ నాతఁడు శైవాచారపరుఁ డని రామలింగేశ్వరస్వామిభక్తుఁ డని యేర్పడుచున్నది.

తెనాలిలో రామలింగేశ్వరస్వామి యాలయమున నొక యుత్సవ విగ్రహము పీఠము మీఁద నీశ్లోక మున్నది.

శ్లో. శ్రీ తెనాలినగరే వ్యరాజయ ద్గార్లపాటిపురరామపండితః
శుక్లమాఘసిత పంచమీ గురౌ రామలింగ ముమయోత్సవాకృతిమ్.[1]

రామలింగని యింటిపేరు గార్లపాటివారని యిదివఱకు వ్రాసినవారెవ్వరు గాని యీశ్లోకము నునికి నెఱిఁగినట్లు తెలియరాలేదు. రామలింగని యింటిపేరు తొల్త గార్లపాటి వారనుట నీ శాసన శ్లోకము స్థిరపఱచుచున్నది. ఉద్భటారాధ్య చరిత్రలో రామలింగఁడు తన యింటిపే రేదో పేర్కొననే లేదు. రామకృష్ణుఁడై పాండురంగమాహాత్మ్యమునను బేర్కొనలేదు. 'శ్రీతెనాల్యగ్రహారనిర్ణేత' నని మాత్ర మందుఁ జెప్పుకొన్నాఁడు. అప్పటికిఁ దెనాలివా రని యింటిపేరు స్థిరపడకుండవచ్చును. అన్నయ సుదక్షిణాపరిణయమునఁ 'దెనాలి' యింటిపేరు చెప్పుకొన్నాఁడు.

మనుమఁ డగు రామభద్రకవి చెప్పుటచేతను, దల్లిపేరు మొదలగునవి సరిపోవుటచేతను రామకృష్ణుఁడును నన్నయయు నన్నదమ్ము లని స్పష్టపడినది. ఉద్భటచరిత్రమందుఁ గానవచ్చు రామ(లింగే)శ్వరస్వామి యనుగ్రహము, పాలగుమివారి శిష్యత్వము, శైవాచారము మొదలగునవి సరిపోవుటచేతను, లోకమందుఁ బారంపర్యముగా వచ్చుచున్న ప్రతీతికిఁ గూడ నిర్వాహ మేర్పడుటచేతను, నుద్భటారాధ్యచరిత్రకర్త యగు రామలింగయయే వైష్ణవమతము పుచ్చుకొని రామకృష్ణుఁడై పాండురంగమాహాత్మ్యము రచియించినాఁ డని, వారు వేఱు పురుషులు గారని, నిర్ణయించుట ప్రమాణదూరము కాదు.

---

1. ఈ శ్లోకమునుగూర్చి గుంటూరిలో శ్రీ మల్లాది సోమయాజులుగారు నాకుఁ జెప్పిరి. పిదపఁ గొంతకాలమునకు దాని నేను జూచితిని. ఇప్పుడొక మిత్రుఁడు చూచి వ్రాసి పంపెను. శుక్ల సం॥ మాఘ శుద్ధ పంచమీ గురువారము స్వామికణ్ణుపిళ్లగారి పుస్తకమును బట్టిచూడఁగా సరిపడకున్నది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోలికలు

రామలింగకవియే రామకృష్ణుఁ డయ్యె ననుట కింకను మఱియొక బలవత్ప్రమాణము చూపెదను. పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవపురాణావళీ నానార్థరచనాపటిమైకరమ్యమతివి' యని చెప్పఁబడుటచే నాతఁ డేవో శైవపురాణ కథల రచియించి యుండవలె ననియు నీ యుద్భటారాధ్యచరిత్రము వానిలోనిది యగు ననియు ననుకొంటిమి. తొలుతఁ దాను శైవుఁడై యున్నపుడు రచియించిన యుద్భటారాధ్య చరిత్రములోని పద్యములే మార్చి మార్చకుండఁ దర్వాత వైష్ణవుఁడై రచించిన ఘటికాచలమాహాత్మ్యమున నాతఁడు చేర్చుకొన్నాఁడు. ఇవిగో చూడుఁడు.

సీ. ఆచలసుతాభర్త కర్పించి మఱి కాని
        మృగములు లేఁ బూరి మేయ వచట
నసమలోచనునకు నర్పించి మఱి కాని
        యళులు క్రొవ్విరితేనె లాన వచట
నంధకధ్వంసికి నర్పించి మఱి కాని
        కోయిల లిగురాకుఁ గొఱుక వచట
నంగజారాతికి నర్పించి మఱి కాని
        చిలుకలు పండ్లు భుజింప వచటఁ

గీ. దక్కుఁ గలజంతువులు శంభుఁ దలఁచి కాని
యుచితవర్తనములఁ గోరి యుండ వచట
వదనములు వేయుఁ గలయంతవానికైన
నాయరణ్యంబుఁ గొనియాడ నలవి యగునె ?

మ. హరిణంబున్ బులి వెంచు సింగ మొగి సయ్యాటంబు లాడున్ గరిన్
బురినీడన్ ఫణిడింభజాలముల నిల్పుం గేకి, చిట్టెల్కలన్
గరుణన్ బిల్లులజాలముల్ బెనుచుఁ గాకంబుల్ నిశావేళ భీ
కరఘూకంబులపొంతఁ గన్ను మొగుచున్ గాంక్షించి తద్భూములన్.

గీ. తబిసి మొత్తంబు తేపాడి తానమాడి
డిగ్గియలచేరువలను బూదియ యలందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలమునఁ బల్కును 'త్రియంబకం యజామ
హే' యటంచును జలపక్షు లెల్లయెడల.

ఉ. సామగుణంబుఁ గ్రోల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్
ప్రేమ నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్
కోమలరీతి శారికలు గూడి పఠించు వినోదలీలలన్
గామవిరోధిఁ బాడు నధికంబుగ నచ్చట భృంగపోతముల్.

సీ. అభ్రగంగాప్రవాహమ్ము లెన్నియొ కాని
తల ధరియింతు రందఱును నదులు
పదినూఱుపడగలపాము లెన్నియొ కాని
యందఱు నురగేంద్రహారయుతులు
డాలొందుచంద్రఖండంబు లెన్నియొ కాని
యందఱు ధరియింతు రమృతకరుని
విషరాశిఁ బుట్టినవిషము లెన్నియొ కాని
యందఱు హాలాహలాంకగళులు

గీ. గంధగజదైత్యు లెందఱో కాని యంద
ఱతులగజచర్మపటధారు లైనవారు
కర్మ బంధంబు..................
గ్రాలుకొనకుండ నిద్రింపఁజాలుఘనులు.

—ఉద్భటచరిత్ర

సీ. మొకరితేఁటులు మూతి ముట్టవు తేనియల్
శ్రీమధుశాసి కర్పించి కాని
కోకిలమ్ములు చివురాకులు గొఱుకవు
శ్రీవనమాలి కర్పించి కాని
లేఁబచ్చికల్ గబళింపవు హరిణముల్
శ్రీనీలమూర్తి కర్పించి కాని
ఫలభుజిక్రియలకుఁ జిలుకలు దలఁపవు
శ్రీమాధవునకు నర్పించి కాని

వేటూరి ప్రభాకరశాస్త్రి 9

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. యితర జంతువులును హరి మతిఁ దలంచి
కాని యేవర్తనమునకుఁ బూన వనిన
నాతపోవనమాహాత్మ్య మభినుతింప
నలవియే వేమొగంబుల చిలువకైన.

మ. పులు లేదున్ మృగశాబకంబుల హరుల్ వోషించు నత్యాదృతిన్
గలభానీకముఁ గాకముల్ మెలఁగు ఘూకశ్రేణితోఁ బిల్లు లె
ల్కలఁ గాచున్ శిఖికోటి లేఁజిలువలన్ లాలించు నుత్ఫుల్లబ
ర్హాలసచ్ఛాయల నుంచి యచ్చటి యరణ్యానీప్రదేశంబులన్.

క. ఒకచిత్ర మచటి జటిపా
శికి మున్ సంజలను గ్రుంకి లేచి సమాధిన్
సకలశకుంతంబులు తా
రకమంత్రోచ్చారణాభిరతి మతిఁ బొదలున్.

మ. శుకముల్ ప్రామినుకుల్ గుణించు గణియించున్ ధర్మమర్మేతిహా
సకథల్ శారిక లీరికల్గాను మనీషన్ శేషభాషావిశే
షకశాశాస్త్ర ముపన్యసించు బకముల్ స్తోత్రాజితిప్రాణనా
యకనామాళి నచుల్ పఠించు సతతోద్యద్గీతికాచాతురిన్.

సీ. నునుగాలిదూడిపానుపు లెన్నియో కాని
యందఱు శయనీకృతాహివరులు
సురలోకవాహినిర్ఝరము లెన్నియొ కాని
యందఱు దివ్యతీర్థాంబుపదులు
నీట జనించుమానికము లెన్నియొ కాని
యందఱు కౌస్తుభహారయుతులు
చలివేఁడివెలుఁగులసాము లెందఱొ కాని
యందఱు నిందుకంజాప్తదృశులు

గీ. ఖగకులాధీశు లెందఱు కలరొ కాని
యందఱును బుల్గురా టెక్కియములవారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారు వోసినరీతి నున్నారు ధీరు
లన్నగరియందుఁ గాపురం బున్నవారు

—ఘటికాచలమాహాత్మ్యము[1]

ఉద్భటారాధ్యచరిత్రపద్యముల ఛాయ గల పద్యములు పాండురంగ మాహాత్మ్యమునఁ గూడ లేకపోలేదు కాని ప్రౌఢతరమయిన రచన మగుటచేఁ బాండురంగమాహాత్మ్యమున నీ విధముగాఁ బాడినపాటయే యనఁదగు పద్యములు గానరావు. ఈ సాధనము లన్నియు రామలింగఁడే రామకృష్ణుఁ డయ్యె నను సిద్ధాంతమును నిర్వివాదముగా నెలకొల్పఁగల వని నానమ్మకము.

ఇంకొక సాధకము

ఇన్ని సరిపడినను నుద్భటారాధ్యచరిత్ర రచనాకాలమును, బాండురంగ మాహాత్మ్యరచనాకాలమును నొక్కపురుషుని జీవితపరిమాణము నందుఁ బొందనివిగా నుండినచో నిఁక నీ వాదమెల్ల వమ్మయి పోవలసినదే యగును. ఆ చిక్కు లేకుండ నదియుఁ గుదురుచున్నది. ఒక్కనికే రెండు పేళ్లను సిద్ధాంతము నిర్వివాదముగా నిల్పుచున్నది.

ఉద్భటచరిత్ర రచనాకాలము

కొండవీడుదుర్గాధ్యక్షుఁడుగా నున్న నాదిండ్ల గోపమంత్రికడ ముఖ్యోద్యోగి యయిన యారెదేచమంత్రి యుద్భటారాధ్యచరితము కృతి గొన్నాఁడు. అదియెల్లఁ గృత్యవతరణికలోఁ జూడఁదగును. శ్రీకృష్ణదేవరాయఁడు క్రీ. 1515 సం॥ కొండవీడు జయించెను. అదిమొదలుగాఁ గృష్ణరాయల యేల్బడి కది లోపడినది. రాయలమంత్రి యగుసాళ్వతిమ్మరసు కొండవీటి పాలనమును దన మేనల్లుఁడగు నాదిండ్ల గోపమంత్రి కప్పగించెను. నాదిండ్ల గోపమంత్రి సుప్రఖ్యాతుఁడు. గోపమంత్రి క్రీ. 1517న దేచమంత్రి కొక యగ్రహారము నొసఁగెను.

1. ఘటికాచలమాహాత్మ్యము తెనాలి రామకృష్ణకవి రచిత మయినను నది యాతని మనుమని కాలమున (ఆమనుమని పేరు లేదు) ఖండోజిరాయఁడను మహారాష్ట్రునకుఁ గృతి యీయఁబడినది. కాన యందుఁ గృత్యవతరణిక రామకృష్ణుని రచనము గాదు. రామకృష్ణుని విషయ మం దేమియు లేదు. అది కలావతీ ముద్రాక్షరశాలలో 1902 సం॥న ముద్రిత మయ్యెను.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేచమంత్రి శైవాచారపరాయణుఁడు ప్రోలనారాధ్యుని వంశమువాఁ డగు చంద్రశేఖరవాచంయముని శిష్యుఁడు. మఱియు మహావిద్వాంసుఁ డగు లొల్లలక్ష్మీధరపండితునకును శిష్యుఁడు. ఆ లక్ష్మీధరుఁడు కటాక్షింపఁగా శివపంచస్తవి కీతఁడు వ్యాఖ్యానము రచించెను.

అందు :-

శ్లో. "నాదిండ్ల గోపనృపతే రూరేదేచ ప్రధానతా
క్వచి దర్థః క్వచి న్మైత్రీ క్వచి ద్ధర్మః క్వచిద్యశః

* * * *

.....యస్మా దస్త్రై మదా దఖిలమనుపతిం దేచయామాత్యవర్య
స్సోఽయం శ్రీచంద్రమౌళి ర్జయతి గురువరః ప్రోలనారాధ్యవంశ్యః.
సచాయం దేచయామాత్యో మహిమ స్తవపంచకామ్
లక్ష్మీధరకటాక్షేణ కురుతే గురుతేజసా."

(ఈగురునిఁగూర్చి యుద్భటారాధ్యచరిత్రమునవతరణికను గ్రంథావసానమును గూడఁ జూచునది.)

దేచమంత్రి గోపమంత్రిచే నగ్రహారాది సమ్మానముఁ బడసి ప్రఖ్యాతుఁడయినపిదపనే యుద్భటచరిత్రము కృతి నంది యుండును. ఆకాల మించుమించుగా క్రీ. 1525 అని తలఁపవచ్చును. దీనిచేఁ దెనాలి రామలింగకవి కృష్ణదేవరాయల సభలో నున్నాఁడన్న లోకప్రతీతి సదాధారమయి సంరక్షితమగుచున్నది.

[1]పాండురంగమాహాత్మ్య రచనాకాలము

పాండురంగమాహాత్మ్యము విరూరి వేదాద్రిమంత్రి కంకితమయినది. ఆ వేదాద్రిమంత్రి కందాళ యప్పలాచార్యుల శిష్యుఁడు. మంగయగురువరాజు

1. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు 'తెనాలి కవులు' అనుపేర 1914 ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో వ్రాసిన వ్యాసమునఁ బాండురంగమాహాత్మ్య రచనాకాలము జక్కఁగా నిర్ణయించినారు. దాని సారమే యిక్కడఁ జూపఁబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుమారుఁ డగు పెదసంగ భూపాలునొద్ద వ్రాయసకాఁడు. చిత్రభారతకృతిపతి తండ్రి పెద్ద తండ్రులును, వైజయంతీవిలాసకర్త యగుసారంగుతమ్మకవియు నీ కందాళ యప్పలాచార్యులకు శిష్యులు. క్రీ. 1542 పరాభవ వత్సరమున గండికోట ప్రభువు కందాళప్పలాచార్యులకు భూదాన మొసగిన శాసనము గలదఁట. దీనిఁబట్టి పాండురంగమాహాత్మ్య రచనాకాల మించుమించుగా క్రీ. 1550,1560 అగునని తలంపవచ్చును. మఱియుఁ బాండురంగమాహాత్మ్యమున రామకృష్ణునిచే

భట్టరు చిక్కాచార్యుఁడు

తన గురుఁడుగా స్తుతింపఁబడినాఁడు. ఈ చిక్కాచార్యునికిఁ బలువు రాంధ్రకవులు శిష్యులయి యుండిరి. చాతుర్వాటికామాహాత్మ్యము, ఆనందకానన మాహాత్మ్యము మొదలగు ప్రబంధములను రచియించిన లింగమకుంట రామకవి (ఈతఁడు తెనాలి రామకృష్ణకవి యల్లుఁడు)యు నాతని తమ్ముఁ డగు లింగమకుంట తిమ్మకవియు నీ చిక్కాచార్యులకు శిష్యులు.

క. గురురాయపట్టభద్రుని
నరిహరు శ్రీరంగనాయకాంశభవున్ భ
ట్టరు చిక్కాచార్యుల మ
ద్గురులఁ దలఁచి యదుగులకు నతుల్ గావింతున్.

—లింగమకుంట రామకవి.

సీ. శ్రీవైష్ణవహితుండ జిక్కయభట్టరు
శిష్యుండ.....................

—లింగమకుంట తిమ్మకవి.[1]

మఱియు రామకృష్ణకవులచేఁ గామందకము కృతిగొన్నవాఁడు కొండ్రాజు తిమ్మరాజుకొడు కగు వేంకటాద్రియు నీ యాచార్యుని శిష్యుఁడే.

క. శ్రీచంచద్భట్టరుచి
క్కాచార్యవరార్యశిష్య యతులితశౌర్య

1. సులక్షణసారకర్త (లింగమకుంట తిమ్మకవి) అప్పకవికంటెఁ దర్వాతివాఁ డని కం.వీ.గారు వ్రాయుట ప్రామాదికము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచుర్యవర్య గుణర
త్నాచల జయలలిత ధైర్యనయతత్త్వనిధీ.
(కామందకము కృతిపతి సంబోధనమున)

మఱియు నీకామందక కృతిపతి, పాండురంగమాహాత్మ్య కృతిపతి యగు విరూరి వేదాద్రిమంత్రి నేలినప్రభు వైనపెదసంగభూపాలునకుఁ జెల్లెలికొడుకు. శా. 1505, క్రీ. 1584 స్వభానువత్సరమున వేంకట రామకృష్ణకవులచే నా కొండ్రాజు తిమ్మరాజు కొడు కగువెంకటాద్రి కామందకకృతి నందుకొన్నాఁడు.

మ. రమణీయంబుగ శాలివాహశకవర్షంబుల్ గతంబై సహ
స్రము నేనూఱును నాఱునై వెలయఁగాఁ బ్రౌఢిం దెనిఁగించి రా
ర మహిం దిమ్మయ వేంకటాద్రివిభుపేరన్ వేడ్కఁ గామందకీ
యము వేంకటరామకృష్ణులు స్వభాన్వబ్దంబునన్ రూఢిగాన్.

పీనిఁబట్టి చూడఁగాఁ బాండురంగమాహాత్మ్య రచనాకాలము క్రీ 1565 ఇంచుమించుగా నగు నని యేర్పడుచున్నది. అనఁగాఁ దెనాలి రామలింగకవి యించుమించుగా క్రీ. 1525 ఉద్భటచరిత్రమును, మఱి ముప్పది యేండ్లకుఁ బాండురంగ మాహాత్మ్యమును రచించి యుండు నని చెప్పనొప్పుచున్నది. మన కవి తమ్ముఁ డగునన్నయకవి సుదక్షిణాపరిణయరచనా కాలము కూడ నిందుకు సరివచ్చుచున్నది. మఱి పెక్కుమార్గములచేఁ గూడ మన కవివర్యుని కాలమును నిర్ణయింపవచ్చును గాని యామార్గములు కొంత డొంకతిరుగుడుగా నుండుటచేతను నిప్పుడు చెప్పిన కాలమునకే చేరునవిగా నుండుటచేతను విడనాడినాఁడను.

కవిస్తుతులు

నేఁ జూచినంతవఱకుఁ గవిస్తుతులలో 'రామలింగకవి' యన్న పేరే కాన వచ్చినది. నడుమఁ దెచ్చిపెట్టుకొన్న రామకృష్ణనామము ప్రాచీనకాలమునఁ బ్రఖ్యాతము కాలేదు కాఁబోలును! పాండురంగమాహాత్మ్యప్రౌఢిమ ప్రఖ్యాత మైన తర్వాత రామకృష్ణనామము గూడ రహి కెక్కినది.

ఉ. రంగుగఁ బాండురంగనితెఱం గలరంగ రచించి వేడ్క మీ
ఱంగ ఫలోక్తులన్ నృపుఁ గరంగ నొనర్చుచొఱంగు నింగి ము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టంగ మెలంగునేరుపుఁ గడంగి చెలంగునభంగసద్యశో
లింగుని రామలింగ శశలింగకళానిధినిన్ గణించెదన్.

(నాగ్నజిత్తీపరిణయము-వల్లూరి నరసింహకవి)

క. శృంగారరసాలింగిత
రంగత్కవితానదీతరంగము హృదయ
త్వంగద్భుజంగ మాంగద
లింగమ్ము తెనాలిరామలింగముఁ దలఁతున్.

(పృథుచరిత్రము-సరస్వతీ సోమయాజి)

పైపద్య మాతఁడు లింగధారి యనికూడఁ జెప్పుచున్నది.

"రంగనాథుని రామలింగకవిని"

(కూర్మపురాణము-రాజలింగకవి)

"రాము, లింగకవి రామభద్రుల లీలఁ దలఁతు"

(అధ్యాత్మరామాయణము-శరభకవి)

"భీమకవి రామలింగని"

(చంద్రరేఖావిలాసము-జగ్గన)

ప్రబంధరత్నావళిలోఁ దెనాలి రామలింగకవి కృతులు కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము ననువాని నుండి కొన్ని పద్యము లుద్ధరింపఁబడినవి. వానిఁగూర్చి ముందుఁ దెలుపుదును. అందును రామలింగనామమే యున్నది. మఱియు నీచాటుపద్య మున్నది.

ఉ. లింగనిషిద్ధుఁ గల్వలచెలింగని మేచకకంధరుం ద్రిశూ
లింగని సంగతాళి లవలింగని కర్దమదూషిత న్మృణా
లింగనిఁ గృష్ణచేలుని హలింగని నీలకచన్ విధాత్రునా
లింగని రామలింగకవిలింగనికీర్తి హసించుదిక్కులన్.

అప్పకవి మొదలగువారు మఱియుఁ బెక్కురు రామలింగఁడనియె పేర్కొనిరి. అయినను ఆతనియల్లుఁ డగు లింగమకుంట రామకవియు, మనుమఁ డగు రామభద్రకవియు రామకృష్ణనామమును బేర్కొనిరి.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతుర్వాటికామాహాత్మ్యము, ఆనందకాననమాహాత్మ్యము ననుకృతులలో:-

సీ. శ్రీరామసేవాప్రసిద్ధుఁ గాశ్యపగోత్రు
        శుభదకాత్యాయనసూత్రపాత్రు
    లలితచారిత్రుఁ గౌశయమంత్రికిని గోన
        మకును దౌహిత్రు సర్వకవిపౌత్రు
    తిరుమలాంబాగర్భపయోవార్ధి పూర్ణేందు
        ధన్యాత్ము లక్ష్మప్రధానపుత్రు
    నిజపాలకజనకనిష్ఠాగరిష్ఠ రా
        మసచివలబ్ధ రామజపధుర్యు

గీ. రామకృష్ణాఖ్యజామాతఁ బ్రకటవిభవు
    శుక్లయజురధ్యయనుఁ బేర సూరిమాచ
    యానుజునిఁ దిమ్మధీనిధి కగ్రజాతు
    ననఘు లింగమకుంట రామార్యునన్ను.[1]

ఇట్లు అల్లుఁడగురామకవియుఁ, బూర్వోదాహృత పద్యమున మనుమఁడగు రామభద్రకవియు, రామకృష్ణ నామము పేర్కొనుటకు వారు వైష్ణవమతమం దెక్కువగా నభినివేశము గలవారగుట కారణము గావచ్చును. వారి వైష్ణవమతాభినివేశ మాయాగ్రంథములఁ జూడవచ్చును.

మఱికొన్ని కృతులు

తెనాలి రామలింగని కృతులు మఱిరెండు తెలియవచ్చుచున్నవి. వానిపేళ్లు కందర్పకేతు విలాసము, హరిలీలా విలాసము. ఆ ప్రబంధము లిప్పుడు కానరావు

1. ఆనందకానన మాహాత్మ్యములో 'నిజపాలకజనక' అనుచోట, 'నిజజనకాగ్రజ'అని యున్నది. దీనిచే నాతఁడు తన పెద్దతండ్రికి దత్తుఁడయ్యెనని తెలియనగును. లింగమకుంట రామకవి తెనాలి రామకృష్ణకవి యల్లుఁడని లింగమకుంటవారెల్లరు నేఁటికిని జెప్పుచున్నారు. నేఁడు లింగమకుంటవారి యల్లురగు శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారివల్ల తొల్తనిదివిని తర్వాత లింగమకుంటలో విచారించి రామకవికృతుల సంపాదించి యందును జూచి నేనిది తథ్యమని నమ్మితిని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాని, వానినుండి కొన్ని పద్యములు ప్రబంధరత్నావళిలో నుద్ధృతము లయినవి. వాని నాగ్రంథమునఁ జూడఁదగును. ఇవిగాక పాండురంగవిజయమని మఱి యేమో అని యీకవికృతు లున్నట్లు కొందఱు పేర్కొందురు గాని వానివిషయము నమ్మఁదగినది గాదు.

కథలు

తెనాలి రామలింగని కథ లని దక్షిణహిందూదేశమెల్లఁ బ్రఖ్యాతికెక్కి పెక్కు కథలున్నవి. వానిగూర్చి మన మేమియుఁ జెప్పఁజాలము. అతఁడు హాస్య చతురుఁడై యుండవచ్చును. నిజముగాఁ గొన్నికథ లాతనికి సంబంధించినవే కావచ్చును. లోకులు మఱియు ననేకాద్భుతకథ లాతని తలకుఁ దగిలించియు సుందురు. పెక్కుగథలు శ్రీకృష్ణదేవరాయల గోష్ఠిలో జరిగినవిగా వినవచ్చును. రామలింగఁడు రాయల సమకాలమువాఁడే. కావున నవి సంభావ్యములుగావచ్చును. చాటుపద్యమణి మంజరిలో నే నాతని కథలకు సంబంధించిన చాటుధారలఁ గొన్ని టిని జేర్చినాఁడను. క్రొత్త దొక్కటి యిక్కడ చూపుచున్నాఁడను.

క. ఓయమ్మలార ! మందులు
వేయేల మకారకొమ్ము విషకవిగానిన్
వాయెత్తకుండఁ జేసిన
వాయెత్తదు రామరాయవసుధేశునకున్.

అళియరామరాయనికి వాయురోగము వచ్చెనఁట ! అంతఃపురస్త్రీ లాతనికి మందుల నిప్పింపఁ దంటాలు పడుచుండగా రామలింగఁ డీపద్యమును జెప్పెనాఁ డఁట. మకారకొమ్ము విషకవిగాఁ దనఁగా మూత్రికవి. ఆతని వాయి = నోరు, ఎత్తకుండఁ జేసినచో రామరాయలకు వాయి = వాయురోగము, తలచూపదని పద్యార్థము. మూత్రికవి విషకవిత్వ ప్రయోగముచే రాయలకు రోగమువచ్చెనని స్త్రీలను నమ్మించి యాతని యుద్యోగ వైభవము నూడఁగొట్టించుట కెత్తిన యెత్తు గాఁబోలు నిది !

ఇఁకఁ గవి విషయమును విడిచి ప్రస్తుత గ్రంథమును గైకొందును. శైవారాధ్యులలో నొక్కఁ డయిన యుద్భటారాధ్యుల చరిత్ర మిందు వర్ణిత మయినది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాల్కురికి సోమనాథకవి రచియించిన బసవపురాణములో సప్తమాశ్వాసమున నీయుద్భటుని చరిత్రము వర్ణితమైనది. ఆ కథనే మనకవి ప్రపంచించి ప్రబంధముచేసినాఁడు. తెలుఁగున మల్లికార్జున పండితారాధ్యుఁడును, నన్నిచోడఁడును నుద్భటుని స్తుతించిరి.

క. హరలీలా స్తవరచనా
స్థిరనిరుపమభక్తిఁ దనదు దేహముతోడన్
సురుచిరవిమానమున నీ
పురమున కుద్భటుఁడు ప్రీతిఁ బోవఁడె రుద్రా!

—శివతత్త్వసారము.

క. క్రమమున నుద్భటుఁడు గవి
త్వము మెఱయఁ గుమారసంభవము, సాలంకా
రము, గూఢవస్తుమయ కా
వ్యముగాహరు (ర?) లీల, చెప్పి హరుమెప్పించెన్.

—కుమారసంభవము.

పయిపద్యములఁబట్టి యుద్భటుఁడు హరలీల, కుమార సంభవము, అలంకారగ్రంథము (కావ్యాలంకార సంగ్రహము) రచించినాఁడని తెలియనగుచున్నది. ఇందుఁ గావ్యాలంకార సంగ్రహ మొక్కటితక్కఁదక్కిన విప్పుడు కానరాకున్నవి. అతని కుమారసంభవమునుండి కొంద ఱాలంకారికులు కొన్నిశ్లోకముల నుద్ధరించిరి. [1]ఉద్భటుఁడు కాశ్మీరరాజగు జయాపీడుని సభలో విద్యాపతిగా నుండెనని (క్రీ. 779 నుండి 813 వఱకు) రాజతరంగిణిలో నున్నది.

ఆంధ్రకవు లీతని శివకవులలోఁ జేర్కొనుట మన కథా నాయకు డీతఁడే యనుటకు సాధకముగాని యీకథలో నాగ్రంథముల స్మరణము లేకపోవుటయుఁ గాలము సరిపడక పోవుటయుఁ గొంతబాధక మగుచున్నది. ఈప్రబంధమున నుద్భటుఁడు ముంజభోజునికి శైవదీక్ష నొసఁగిన గురువుగాఁ జెప్పఁబడినాఁడు. ముంజభోజుఁడు దశమశతాబ్దివాఁడు. ఉద్భటుని గ్రంథము లీభోజుని కింకను బూర్వకాలముననే పుట్టినవి. ఈ యుద్భటారాధ్య చరిత్రలో ముంజభోజుని పే

1. నన్నిచోడని కుమారసంభవము పీఠిక చూడుము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రున్నను దీని కాకరపయిన బసవపురాణమున భోజుఁడని మాత్రమే యున్నది. పలువురు భోజు లున్నారుగాన యాతఁ డాకాలమువాఁ డయినను గావచ్చును. ముంజభోజుఁ డనుట రామలింగకవి స్వకల్పితముగాన యది యప్రమాణమని త్రోసివేయవచ్చును. ముదిగొండవారని యిప్పు డాంధ్రదేశమునఁ బ్రఖ్యాతులుగా నున్న యారాధ్యబ్రాహ్మణుల కీ యుద్భటారాధ్యుఁడు మూలపురుషుఁ డని యీ ప్రబంధమందుఁ గలదు. ఆయుద్భటుని దగ్గఱనుండి ముదిగొండవారి వంశ క్రమముగూడఁ గొంత గ్రంథాంతమున గానవచ్చుచున్నది. ఈ వంశ క్రమము పాల్కురికి సోమనాథుని గ్రంథమునఁ గానరాదు.[1] కర్ణాటభాషలో గూడ నుద్భట చరిత్రములు గలవు. సోమరాజకవి బసవాంకకవి యనువా రిర్వురు వానిని రచించిరి. పాల్కురికి సోమనాథుడు కుమారపాలఘూర్జరునిదిగాఁ జెప్పినకథనే కర్ణాటకకవు లుద్భటుని కథగాఁ జెప్పిరి. ఆ కర్ణాటక కవులకంటె మన సోమనాథుఁడు ...ర్వుఁడు. కుమారపాలున కుద్భటదేవుఁ డని నామాంతరముగా నా యుద్భటదేవచరిత్ర పీఠికలో శ్రీశ్యామాచార్యులుగారు వ్రాసిరి. అదియెట్లో ? మల్లికార్జున పండితారాధ్యుఁడు, సోమనాథుఁడు వారి నిర్వురను వేర్వేఱుగాఁ బేర్కొనిరి. కుమారపాలుని చరిత్రమున నాతని కానామాంతర మున్నట్టు చెప్పరయిరి. పాల్కురికి సోమనకథ చొప్పున రచియింపఁబడిన యీ యుద్భటారాధ్య చరిత్ర మునకును, నా కర్ణాట ప్రబంధములకును నేమియు సంబంధమును గానరాదు.

[ఉద్భటారాధ్య చరిత్రము. ప్ర. ము. 1925 సరస్వతీ గ్రంథమాల. చూ. మఱియు మీఁగడతఱకలు పు. 1251-50 : ప్రకాశకులు]

---

1. చంద్రశేఖరగురునివఱకు నావంశక్రమమున్నది. ఈ చంద్రశేఖరుఁడే దేచయ మంత్రి గురుఁడగునని నేననుకొనుచున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుచరిత్రము

ఉ. తల్లి సమస్తభాషలకు దైవతభాషయ, దేశభాషలన్
పిల్లలలోన నాంధ్రి యను పేరిటి దెంతయు ముద్దులాఁడిరా
ట్తల్లజు లాదరించిన కతంబునఁ బల్కులఁ గుల్కు మీఱి య
ల్లల్లనఁ దక్కు నక్కు సెలియంద్రకు సెక్కుడు కీర్తి చేకొనెన్.

కం. జిలిబిలి పలుకుల బలు ము
ద్దులు గులికెడు తెలుగుబాసతో సరియగునే
తెలిసియుఁ దెలియక పీనుల
నలయించెడు వెట్టిమొట్టి యఱమొఱ బాసల్.

సంస్కృతమని పేర్కొనఁబడిన యార్యభాషయే తొలుదొలుత భర
ఖండమునఁ బెంపొందిన వాఙ్మయము. చాలవఱకు దానివలననే తర్వాతఁ బ్రాకృ
ములును దేశభాషలును బెంపొందినవి. దక్షిణ హిందూదేశమునఁగల దేశభా
లలో నాంధ్ర, ద్రవిడ, కర్ణాట భాషలు ప్రధానమయినవి. ఇందు ద్రవి
కర్ణాటభాష లాంధ్రముకంటెఁ బ్రాచీనములని యూహింపఁబడుచున్నవి.
రెండు భాషలలోను గ్రంథములు రచింపఁబడుచు వచ్చిన కొంతకాలమునకుఁగా
యాంధ్రభాషలో గ్రంథరచన ముపక్రమింపఁబడినట్టు చూపట్టును. గ్రంథర
ముపక్రమింపఁబడుటకుఁ బూర్వ మాంధ్రభాష స్థితి యెట్టిదో మన కించుకయ
దెలియరాదు. ఇటీవల నాంధ్రకవితకుఁ బుట్టిల్లనఁజెల్లిన వేంగీదేశమునం దానా
జన్మించిన నాగవర్మ కర్ణాటభాషకు ఛందోంబుధి యను ఛందశ్శాస్త్ర గ్రంథము
రచించె; కాని యాంధ్రభాష యుబుసైన నెత్తఁడయ్యె. నాఁటి కీభాషకుఁ దిన్న
నిరూ పేర్పడలేదు కావలయు. ఆకాలమున మనదేశమును జాళుక్యులు పాలిం
చుండిరి. ఆర్యధర్మము నిర్వ్యాక్రమముగా సాగింపఁబడుచుండెను. జనులకుఁ బు
ణాదిజిజ్ఞాసయం దాదరము మెండుకొని యుండెను. వారు సంస్కృతభాషాగ్ర
ములైన తత్తద్గ్రంథములను 'గాసటబీసటే' చదివి గాథలు ద్రవ్వుచుండిరి. రా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాను దేశభాషకును గొంత రూ పేర్పడుచుండఁబోలు. అక్కతన నత్తఱి దేశ భాషాకవన మావశ్యకమయ్యెను. అయినను దానికిఁ దగిన సామగ్రిని గూర్చి కవి తను వెలయించువా రవతరింపవలసియుండిరి. ఇట్లు సనఁ జన,

క. మును మార్గకవిత లోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్రవిషయమునఁ
జన సత్యాశ్రయునిఁదొట్టి చాళుక్యనృపుల్.

నన్నెచోడని కుమారసంభవము.

దాదాపు నేఁటికి వేయి సం॥లకుఁ బూర్వము చాళుక్యాన్వయభూషణమును సత్యాశ్రయాది బిరుదాంచితుఁడును రాజమహేంద్రము రాజధానిగా వేంగీ దేశ మను బాలించినవాఁడును నగు రాజరాజనరేంద్రుని యాస్థానమునఁ గల సర్వజ్ఞుఁ డగునన్నయభట్టారకుఁ డను పండితకవియే మన యాంధ్రభాషలోఁ దొలుతఁ గవిత నవతరింపఁజేసినవాఁ డని తలఁపఁబడుచున్నాఁడు. రాజరాజనరేంద్రుని ప్రేరణమున నీతఁడు పంచమవేద మగు భారతమును దెల్గున రచింప దొరఁకొని యరణ్య పర్వములోని కొంతభాగమువఱకును నెఱవేర్చెను. ఈతని కవనమున సంస్కృత మర్యాదలు మెండుకొని యుండును. నుడికారము గల తెలుఁగుఁ బలుకుబడులఁ గూర్చుటయం దీతఁడు తక్కువవాఁడు కాఁడు.

చ. బహువనపాదపాబ్ధికులపర్వతపూర్ణసరస్సరస్వతీ
సహితమహామహీభర మజస్ర సహస్రఫణాళిఁ దాల్చి దు
స్సహతరమూర్తికిన్ జలధిశాయికిఁ బాయక శయ్య యైనయ
య్యహిపతిదుష్కృతాంతకుఁ డనంతుఁడు మాకుఁ బ్రసన్నుఁ
డయ్యెడున్.

గీ. ఎల్లవారు నెఱుఁగ నొల్లనిధర్మవు
టేల! నీకుఁ జెప్ప నేల వలసెఁ
జిఱుతవాని కింత తఱుసంటి పలుకులు
నన్నె వృద్ధజనము లున్నచోట.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదపడి కవిబ్రహ్మ నాఁబడుతిక్కన విరాటపర్వము మొదలు ౧౫ పర్వములభారతమును దెలుఁగు కావించెను. తెలుఁగుఁ బలుకుబళ్లను గుబాళింపఁజేయుటయం దీతని కీడు మఱి లేఁడు. ఈతని కవనమున రసపోషకములు కాని ప్ర... ములు సాధారణముగాఁ జూపట్టవు.

ఉ. చిచ్చఱకన్ను మూసికొని చేత్రిశూలము డాఁచి లీలమై
వచ్చిన రుద్రుచందమున వ్రాలుదు పీ వనిలోన నోర్వఁగా
వచ్చునె నిన్ను నెట్టిమగవారికి నీకృప నాశయింపఁగా
వచ్చితి మెవ్విధిం గెలువ వచ్చు మహాత్మ ! యెఱుంగఁజెప్పవే.

తర్వాత నీ యిర్వురకుఁ దుల్యుఁ డనఁదగు వాఁ డెఱ్ఱాప్రెగ్గడ. ఈతని కృతులం దరణ్యపర్వశేషపూరణ మొకటి.

చ. స్ఫురదరుణాంశురాగరుచిఁ బొంపిరివోయి నిరస్తనీరదా
వరణములై దళత్కమలవైభవజృంభణముల్లసిల్ల ను
ద్ధురతరహంససారసమధువ్రతనిస్వనము ల్సెలంగఁగాఁ
గరము వెలింగె వాసరముఖంబులు శారద వేళఁ జూడఁగన్.

ఈ మువ్వురను గవిత్రయ మందురు. వీరివాక్కు లాంధ్రభాషకుఁ బరమప్రమాణములు. ఇట్లాంధ్రభారతము ముగియునప్పటికి దాదాపు 300 సం... పట్టెను. ఈ నడుమను గొందఱు మేటికవు లితరపురాణాదులను దెలిఁగించుచు వచ్చిరి. ఇట్లు రానురాను గ్రొత్తత్రోవలు త్రొక్కి కవనమున మార్పులు గలిగించినవాఁడు కవిసార్వభౌముఁడు నాఁబడు శ్రీనాథుఁడు. ఈతఁడు తొంటివారివలె జాలమట్టునకు సంస్కృత గ్రంథములనే తెలిఁగించినవాఁ డయ్యును గూర్పునందు మార్పు కలిగించి తర్వాతి ప్రబంధరచనకు మార్గదర్శకుఁ డయ్యెను. [1]సీసపద్యముల యొయ్యారపు నడకలు మొదలగునవి యాతఁడు నెలకొల్పినవే. శ్రీనాథుని తర్వాత నాతని చరణముల నందుకొనక కవితసెప్ప నేర్చినవారు లేరు. శ్రీనా...

1. శ్లోకపద్యముల సమానార్థకము లయ్యు నవి యాంధ్రభాషలో సంస్కృతభాషాగ్రథితమునకును నాంధ్రభాషాగ్రథితమునకును వ్యవహరింపఁబడుచుండునట్లే ప్రబంధపదము భారతాది సర్వగ్రంథవాచకమయ్యు నిటీవల మిశ్రోత్పాద్యాన్యతర మగు నితివృత్తములో నష్టాదశ వర్ణనలఁ గూర్చి రచింపఁబడు కావ్యమునకుఁ బేరుగా వాడఁబడుచున్నది.

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

థుని కాలమునకు ముందే యవనులయలజడి కలుగుచు వచ్చుటచే వారియాచార వ్యవహారములును గొన్ని మన దేశమున నెలకొనఁ జొచ్చినవి. కావున నా కాలము నుండియుఁ గవులు తమ కవనమునఁ గొన్ని యన్యదేశ్యపదములు రుచివిశేషముం బట్టి యందందుఁ బొందుపఱచుచు వచ్చిరి. మచ్చున కొకటి యుదాహరింపఁబడు చున్నది.

ఖుసి మీఱన్ సురథాణి నిండుకొలువై కూర్చున్నచోన్.

శ్రీనాథుని హరవిలాసము.

కొండఱు

సీ. పచ్చని హురుమంజి పనివాగె పక్కెర
పారసీ పల్లంబు పట్టమయము
రాణ నొప్పారు పైఠాణంబు సింగిణి
తళుకులకోరుల తరక సంబు
మిహి పసిండి పరుంజు మొహదా కెలంకుల
ఠావు గుజ్జరి సేఁత కేవడంబు
డాకెలంకున సిరాజీక రా చురకత్తి
కుఱఁగటఁ గ్రొవ్వాడి గౌరకలపోది
పీలికుంచెతలాటంబు బేరజంబు
మణుల మొగముట్టు వన్ని సాహిణి యొకండు
కర్త యెదుటికిఁ గొనివచ్చె గంధవాహ
బాంధవం బగునొక మహాసైంధవంబుఁ

ఆ. 4, ప. 28.

ఈ మొదలగు పద్యములలోఁ బెద్దనయే తొలుదొలుతఁ జొప్పింప మొదలిడె ననిరి.

పదపడి శ్రీనాథుఁడు చూపినత్రోవఁ గొని సంస్కృతగ్రంథములఁ దెల్గించుటయ కాక పురాణకథలఁ గైకొని స్వకపోల కల్పనలఁ గూర్చి చతుర్దశవర్ణనలతో మిశ్రప్రబంధములను దర్వాతికవులు రచింప నారభించిరి. ఆ కాలమున నుత్పాద్య మగు నితివృత్తముతో గృతి సెప్పుట తప్పుగాఁ దలఁపఁబడుటచేఁ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గావలయు నాంధ్రమున నేకవియు దానికి దొరకొనినవాఁడు కాఁడు. అట్లు శ్రీనాథునకుఁ దర్వాత మిశ్రప్రబంధములు రచించినవారిలోఁ దొల్తటివాఁ డనఁదగు పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి యీ విషయము నిట్లు వ్రాకుచ్చెను.

శా. ప్రఖ్యాతం బన మిశ్రబంధ
మన నుత్పాద్యం బనంగాఁ ద్రిధా
వ్యాఖ్యాతం బగు వస్తు,
వందు మఱి యధ్యాహారముం జేయఁగాఁ
బ్రఖ్యాతం బితివృత్త మైనఁ
గృతిసెప్పన్ వక్తకున్ శ్రోతకున్
విఖ్యాతిం గలిగించుఁ బుణ్య
మహిమన్ విశ్వంభరామండలిన్.

ఈతఁడు భారతమందలి శకుంతలోపాఖ్యాన కథను గైకొని దానికిఁ గాళిదాసుని యభిజ్ఞానశాకుంతల నాటకమును దోడుచేసికొని శృంగార శాకుంతల మను ప్రబంధమును రచించెను. శృంగార శాకుంతలము రచింపఁబడిన తర్వాత సర్వోత్కృష్టముగా వెల్వడిన మహాప్రబంధము మన యీ

మనుచరిత్రము

దీనికిఁ బ్రధానముగా గ్రంథకర్త పేర్కొన్న పేరు స్వారోచిషమనుసంభవము. అయ్యును మనుచరిత్ర మనునామము కవిచే 'మనుచరిత్రం బందుకొను వేళ'నని యొకచోఁ బేర్కొనఁబడియున్నది. మఱియు లోకమున రూఢమై యున్నది. ఇది చతుర్దశవర్ణనలు గలిగిన యాఱాశ్వాసముల ప్రబంధరత్నము. దీనికి

కృతిభర్త కృష్ణదేవరాయలు

ఈతఁడు బళ్ళారి మండలములోని యానెగొందికి సమీపమున నుండిన విద్యానగర మను పట్టణరాజము రాజధానిగా దక్షిణహిందూదేశమున కెల్ల నేకచ్ఛత్రాధిపత్యము నిర్వహించిన శూరాగ్రేసరుఁ డగు నృప సార్వభౌముఁడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నృపాలరత్నము జనించిన కాలము సరిగాఁ దెలిసినదికాదు, గాని ౧౫౦౯ సం॥ పట్టాభిషిక్తుఁ డయినట్లు కనుఁగొనంబడినది. కృష్ణరాయలు బహువారములు దండయాత్రలు వెడలి నానారాజుల జయించి రాష్ట్రముల నాక్రమించుకొని తురుష్కుల ముష్కర కృత్యముల నడఁగించి మహారాజ్యవైభవము ననుభవించుటయే కాక సరసకవితావిలాసలాలసుఁడై పెద్దనాదిసుకవీంద్రుల పల్కుఁదేనియలఁ జూఱలఁ గొని సంస్కృతాంధ్రము లందు మే లయినకవనము చెప్పనేర్చిన సుకవిరాజశిఖామణి. ఈతఁడు తెలుఁగున విష్ణుచిత్తీయ మను ప్రౌఢప్రబంధమును రచించెను. సంస్కృతమున మదాలసచరిత్ర, సత్యాప్రీణనము, సకలకథాసారసంగ్రహము, జ్ఞానచింతామణి మొదలగు గ్రంథములను రచించిన ట్లాముక్తమాల్యదలోఁ జెప్పికొనెను గాని యవి నామావశిష్టము లయినవి.

[1]కృష్ణరాయ లీ మనుచరిత్రమునకే కాక ముక్కుతిమ్మన రచించిన పారిజాతాపహరణమునకును, గర్ణాటభాషలోఁ దిమ్మనార్యుఁ డనుకవి రచించిన భారతమునకుఁ గూడఁ గృతిపతియయ్యెను. ఈతఁడు దండయాత్రలకు వెడలునపుడు వెంటఁ గవీంద్రుల సయితము కొంపోయెడువాఁడు.

[2]ఈతనికిఁ జదరంగపుటాటయందు మిక్కిలి కుతూహల ముండినట్లు క్రింద నుదాహరింపఁబడిన ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమందలి ప్రాచీన

---

1. అస్మన్మిత్రు లొకరు జాంబవతీపరిణయ మను పేరి నాటక మొకటి కృష్ణరాయ విరచితము నూత్నముగాఁ దమకుఁ జిక్కిన దని చెప్పుచున్నారు.

2. ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమందలి చారిత్రక సంపుటములలో "నృసింహదేవరాయల కుమారుండు శ్రీకృష్ణదేవమహారాయలు విజయనగరమందు వజ్రసింహాసనారూఢుఁడై పృథివీ రాజ్యం చేయుచుండగాను పై వ్రాసిన (కొప్పోలు) గ్రామ కరణాలు బొడ్డుచర్ల పెద్దతిమ్మన్న చినతిమ్మన్న అనే యిద్దఱు అన్నతమ్ములు, వీరిలో పెద్దతిమ్మన్న అనే ఆయన గ్రామంలో కరిణీకం అనుభవిస్తూ వుండెను. చిన్నతిమ్మన్న అనే ఆయన కవీశ్వరదిగ్దంతి అనిపించుకుని కృష్ణరాయలవారివద్ద పోయి రాయలతో చదరంగం ఆడుతూ వుండేవాఁడున్ను ఆట గెలిస్తే వెయ్యార్లువరకు పందెంచేసి గెలుస్తూ ఉండేవాడున్ను, అప్పుడు శ్రీకృష్ణదేవమహారాయలు చాలాసంతోషించి కొప్పోలు గ్రామం సర్వాగ్రహారంగా ధారవోసి యిచ్చి కొప్పోలుకు ప్రతినామం కృష్ణరాయపురం అని నామం యేర్పరిచిరి. ఈ చిన్నతిమ్మన అనేకరణం కవీశ్వరుఁడు చెప్పిన పద్యం"

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విలేఖనమువలనఁ దెలియుచున్నది. ఆంధ్రభాషను మహోచ్చదశ నందించిన యీ ప్రభుసార్వభౌముఁడు ౧౫౩౦ సం॥ కీర్తిశేషుఁ డయ్యెను. ఆంధ్రభోజుఁ డని ప్రసిద్ధి గన్న యీ కృష్ణరాయల యాస్థానమునం దష్టదిగ్గజములునాఁబడు కవీశ్వరులలో నెల్ల వయసునందును గవితానైపుణియందును బెద్దవాఁడు మన యీ మనుచరిత్రమునకు

కృతికర్త పెద్దనామాత్యుఁడు.

ఈతఁడు నందవరీక బ్రాహ్మణుఁడు. ఇంటిపే రల్లసానివారు. తండ్రి పేరు చొక్కన. బళ్ళారిప్రాంతమందలి దోపాడు పరగణాలోని దోరాలగ్రామ మీతని వాసస్థలము. కృష్ణరాయలు మనుచరిత్రమును గృతి నందుకొనునప్పు డూరేగించుటకై పెద్దనార్యునిఁ బల్లకి నెక్కించి తన చేతితో నద్దాని లేవనెత్తి యాతనియెడఁ గల యాదరాతిశయమును వెల్లడించెనఁట. కృష్ణరాయల యాస్థానమునఁ గల యాకవిపండితమండలిలో నాతనికే గౌరవ మెక్కువ. ఒకప్పుడు కృష్ణరాయలు పసిఁడిపళ్ళెరమునఁ గవిగండపెండేరమును గొనివచ్చి సభాస్థానమున నిడి సంస్కృతాంధ్రములందు సమముగాఁ గవనము చెప్పనేర్చినవారిద్దానిఁ గైకొన నర్హులనఁగా సభ్యులు మిన్నకుండి రనియు దానిపైఁ గృష్ణరాయలు

ఉ. ముద్దుగ గండ పెండియరముఁ గొనుఁడంచు బహూకరింపఁగా
నొద్దిక నా కొసంగు మని యొక్కరుఁ గోరఁగ లేరు లేరొకో

అని సగముపద్యముఁ జదివె ననియుఁ బెద్దనామాత్యుఁ డంతట లేచి

క. శతసంఖ్య లొక్కటైనను
సతతము శ్రీకృష్ణరాయజగతీపతితోఁ
జతురంగ మాడి గెల్చెను
ధృతిమంతుఁడు బొడ్డుచెర్ల తిమ్మన బళిరే.

ఉ. ధీరుఁడు బొడ్డుచర్ల చినతిమ్మన మంత్రికుమారుఁ డంచితా
కారుఁడు సత్కళావిదుఁడు కౌశిక గోత్రుఁడు పద్మ నేత్ర సే
వారతబుద్ధి నందవరవంశ్యుఁడు సత్కవిలోకనాథుఁ డా
చారసమగ్రవర్తనుఁడు చారువచస్స్థితి నొప్పువాఁ డొగిన్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దనఁ బోలుపండితులు పృథ్విని లే రని నీ వెఱుంగవే
పెద్దన కీఁ దలంచినను బేరిమి నా కిడు కృష్ణరాణ్ణృపా !

అని పూరించి

ఉ. పూఁత మెఱుంగులుం బసరుపూప బెడంగులుఁ జూపునట్టి వా
క్రైతలు జగ్గునిగ్గు నెన గావలెఁ గమ్మనఁ గ మ్మనన్వలెన్
రాతిరియుం బవల్ మఱపురాని హొయల్ చెలియారజంపుని
ద్దాతరితీపులంబలెను దారసిలన్వలె లోఁ దలంచినన్
బాఁతిగఁ గైకొనన్వలెను బైదలికుత్తుకలోని పల్లటీ
కూఁత లనన్వలెన్ సొగసుకోర్కులు రావలె నాలకించినన్
జేతికొలందిఁ గౌఁగిటను జేర్చినఁ గన్నియ చిన్నిపొన్ని మే
ల్మూఁతల చన్నుదోయివలె ముచ్చట గావలెఁ బట్టి చూచినన్
డాతొడ నున్న మిన్నులమిటారపు ముద్దులగుమ్మ కమ్మనౌ
వాతెఱ దొండపండువలె వాచవి గావలెఁ బంట నూఁదినన్
గాతలఁ దమ్మిచూలిదొరకైవసపుంజవరాలి సిబ్బెపు
న్మే తెలియబ్బురంపుజిగినిబ్బరపుబ్బగుగబ్బిగుబ్బ పొం
బూఁతల నున్నకాయ సరిబోఁడిమి కిన్నెర మెట్లబంతి సం
గాతపు సన్నతంతిబయకారపుఁ గన్నడగౌళ పంతుకా
సాతత తానతానలపసం దివుటాడెడుగోట మీటుబల్
మ్రోఁతలునుంబలెన్ హరువు మొల్లము గావలె నచ్చతెన్గు లీ
రీతిగ సంస్కృతంబు పచరించినపట్టున భారతీవధూ
టీతపనీయగర్భనికటీ భవదాననపర్వ సాహితీ
భౌతిక నాటక ప్రకరభారతభారత సమ్మత ప్రభా
శీతనగాత్మజాగిరిశ శేఖరశీతమయూఖరేఖికా
పాతసుధా ప్రపూర బహుభంగఘుమంఘుమఘుంఘుమార్భటీ
జాతక తాళయుగ్మలయసంగతి చుంచువిపంచికామృదం
గాతత తేహిత త్తహితహాధితదంధణుధాణుధింధిమి
వ్రాతనయానుకూల పదవారకుహూద్వహహారికింకిణీ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నూతనఘల్లు లాచరణనూపురఝూళఝళీమరందసం
ఘాతవియద్ధునీచకచకద్వికచోత్పలసారసంగ్రహో
యాతకుమారగంధవహహారిసుగంధవిలాసయుక్తమై
చేతము చల్లఁజేయవలె జిల్లునఁ జల్లవలె న్మనోహర
ద్యోతకగోస్తనీ ఫలమధుద్రవగోఘృతవాయసప్రసా
రాతిరసప్రసారరుచిరప్రసరంబుగ సారెసారెకున్.

అను పద్యమాలిక నాశువుగా విరచించి చదివెనఁట! దానిపైఁ గృష్ణ రాయలు తానై యా కవిగండపెండేరము నాతని పాదమునఁ దొడిగెను. ఆశు కవిత్వ మనఁగా నాలోచనము సల్పియు నెట్టిరసము కూర్పనగునో యట్లే యాశువుగను జెప్పనేర్చినది గాని చెత్తకూరుపు కానేరదు. మఱొకప్పుడేదో కృష్ణరాయ లాశువుగా విరచింపుమని కోరఁగా నాతఁడు—

చ. నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక తెచ్చియిచ్చుక
ప్పురవిడె మాత్మ కింపయినభోజన ముయ్యెలమంచ మొప్పుత
ప్పరయురసజ్ఞు లూహ తెలియంగల లేఖక పాఠకోత్తముల్
దొరకినఁ గాక యూరక కృతుల్ రచియింపు మనంగ శక్యమే.

అని నిరాకరించె నని చెప్పుదురు.

పెద్దనార్యున 'కాంధ్రకవితాపితామహుఁ' డని బిరుదనామము కలదు. ఈ బిరుదము "పురాణకథను గొని స్వకపోలకల్పనలు గూర్చి తొలుదొలుత మనుచరిత్రమును ప్రబంధరూపమున రచియించుటచేఁ గలిగిన" దని కొంద అందురు గాని యది సరికాదు.

ఇట్టి ప్రబంధములఁ గూర్చినవారిలోఁ పెద్దనార్యుఁడు తొలుదొలుతటివాఁ డనునది నిలువనేరనిమాట. అంతకుముందే యిట్టి రచనము కలదని తెలిపి యున్నాఁడను. ఒకవేళ తొలుదొలుతటి దనియే యొప్పుకొన్నను నీ బిరుద మీగ్రంథరచనమును బట్టి వచ్చినదనుట పొసఁగనేరదు. మనుచరిత్రమును రచింపు మని కోరునప్పుడే కృష్ణరాయలచే,

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. హితుఁడవు చతురవచోనిధి
వతులపురాణాగమేతిహాసకథార్థ
స్మృతియుతుఁడ వాంధ్రకవితా
పితామహుఁడ వెవ్వ రీడు పేర్కొన నీకున్
మను. పీఠిక, ప. 15.

అని పెద్దన పేర్కొనఁబడియున్నాఁడు.

కృష్ణరాయలు తన యాస్థానకవులలో నెల్ల వయసుచేతను, గవితచేతను బెద్దవాఁ డగుటచేఁ బెద్దనామాత్యున కీ బిరుద మొసంగి యుండును. ఈతఁ డీ మనుచరిత్రమును గాక హరికథాసార మను వేఱొక ప్రబంధమును రచించి తన గురు వగు శఠకోపయతికిఁ గృతి నొసఁగెను. ఆ గ్రంథమునుండి యీ క్రింది పద్యములు రంగరాట్ఛందమున నుదాహరింపఁబడి యున్నవి.

క. అంబరము పగుల నార్చి ప్ర
లంబాసురుఁ డాగ్రహము వెలయఁ గవిసినవే
శం బలరాముఁడు చేముస
లంబున వానితల ద్రుంచె లావు మెఱయఁగన్.

క. ఆదేవోత్తముఁడు సుధాం
భోధి నవై క్రాగిమదళమున బాలుండై
చేదోయిచేత దక్షిణ
పాదము గొని నోటఁ జెప్పెఁ బకపక నగుచున్.

క. శఠకోపయతికి ఘనతరు
కుతారకోపమమతికిని గురుతమహృత్క
ర్మఠనిరతికిఁ జతురాగమ
పఠనాయతనియతికిని జపాసంభృతికిన్

గీ. అఖిలపారి కాంక్షి కాశ్రయపర్ణశా
లోపకంఠమునకు లోకకర్త
చేర నేఁగి యచటఁ బారవంబున డిగ్గి
యధివసించి యుండు నర్థితోడ.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. బాలరసాలకిసాలము
    గ్రోలుచుఁ బలికెడిపికంబు కో యనఁ జాలం
    జాలింబడి యానయమధు
    రాలాపము లనియె నాదరణమున వినఁగన్.

ఇదిగాక కృష్ణరాయలు స్వర్గస్థుఁ డైనపిదప నాతని నిర్యాణమునుగూర్చి సీసపద్యశతక మొకటి రచించె ననియుఁ దా మాపద్యశతకము నొకచోఁజూచి యుంటి మనియు మిత్రు లొకరు నుడువుచున్నారు; కాని యది లభించినది కాదు.

సీ. ఎదు రైనచోఁ దన మదకరీంద్రము నిల్పి
        కేలూఁతయొసఁగి యెక్కించుకొనియె
    కోకటగ్రామాద్యనేకాగ్రహారంబు
        లడిగినసీమలయందు నిచ్చె
    మనుచరిత్రం బందుకొనువేళఁ బుర మేఁగఁ
        బల్లకిఁ దనకేలఁ బట్టియెత్తె
    బిరుదైనకవిగండపెండేరమున కీవె
        తగు దని తానె పాదమునఁ దొడిగె

గీ. 'ఆంధ్రకవితాపితామహ అల్లసాని
    పెద్దనకవీంద్ర' యని నన్నుఁ బిలుచునట్టి
    కృష్ణరాయలతో దివి కేఁగ లేక
    బ్రదికియున్నాఁడ జీవచ్ఛవంబ నగుచు

అనుపద్య మొకటి మాత్రము వాడుకలోఁ గలదు. మఱియుఁ గృష్ణరాయ నిర్యాణానంతరము కన్నడరాజ్యముపైకి గజపతిరాజు దండెత్తిరాఁగా

సీ. రాయరావుతుగండరాచయేనుఁగు వచ్చి
        యారట్లకోట గోరాడునాఁడు
    సంపెటనరపాలసార్వభౌముఁడు వచ్చి
        సింహాద్రి జయశిలఁ జేర్చునాఁడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సెలగోలుసింహంబు చేరి దిక్కృతిఁ గంచు
తల్పులఁ గరుల డీకొల్పునాఁడు
ఘనతర నిర్భరగండపెండెర మిచ్చి
కూఁతు రాయల కొనఁగూర్చునాఁడు

గీ. నాడ తెలుంగవా చచ్చితొ యుర్వి లేవొ
చేరఁజాలక తల చెడి జీర్ణ మైతొ
కన్న డం బెట్లు సొచ్చెదు గజపతీంద్ర !
తెఱచినిలు కుక్క సొచ్చిన తెఱఁగుఁ దోఁప

అను సీసపద్యమును బంపెననియు, దానిపై నాతఁడు సిగ్గిలి తిరిగిపోయె ననియుఁ దెలియుచున్నది. మును మనుమసిద్ధిరాజు ప్రతాపరుద్రునకుఁ దన రాజ్యము నోడిపోఁగాఁ దిక్కనామాత్యుఁడు తన కవితచేతఁ బ్రతాపరుద్రుని మెప్పించి మరల నారాజ్యమాతని కిప్పించెనఁట!

వెలుగోటిరా జయిన మాదయలింగమనేఁ డల్లయవేముని తల నఱికి తన తమ్మపడిగం బొదిగించి నందికంత పోతరా జనుపేరి కఠారిఁ గైకొనఁగా శ్రీనాథ కవిసార్వభౌముఁ డాతనిఁ జేర నరిగి కవనముచే నాతనిఁ బొగడి మెప్పించి మరల నాకఠారిఁ గొనితెచ్చెనఁట! బళిరా కవిత్వమహత్త్వము !

ఇంకను గృష్ణరాయనిచే రచింపఁబడినట్లు గల యాముక్తమాల్యదయుఁ బెద్దనచేతనే రచింపఁబడిన దని యొక యైతిహ్యము బహుకాలమునుండి కలదు. రంగరాట్ఛందమునం దాముక్తమాల్యదలోని పద్యము లుదాహరింపఁబడునెడ 'పెద్దనగారి యాముక్తమాల్యదలో' నని నుడువఁబడియున్నది. మఱియు నాముక్త మాల్యదకుఁ బ్రాచీనవ్యాఖ్యాత యొకఁడు తన వ్యాఖ్యా నావసానమునఁ 'బెద్దన రచించిన యాముక్తమాల్యద' యని పద్యరూపమున వాకొనియున్నాఁడు. ఇంకను గొన్ని యెడల బెద్దనకృత మని కలగు. మనుచరిత్ర మెట్టి హృదయంగమము లగుభావములతో విలసిల్లుచున్నదో యాముక్తమాల్యదయు నట్లే చెల్వు మీఱు చున్నది. కాని రెండిటికిని శైలియందుఁ గొండొక భేదము కలదు. ఇట్టిభేద మొక కవియే కాలభేదముచే రచించిన కృతులందుఁ జూపట్టుచుండుట లేకపోలేదు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇయ్యెడ బాణుని కాదంబరీహర్షచరిత్రములు తార్కాణముగాఁ జూడనగును. 'కవితాప్రావీణ్యఫణీశ' మొదలగు పదములచే సంబోధింపఁబడిన కృష్ణరాయలు కవనము చేయలేక యితరుఁడు రచించినదానిని దనపేరఁ బ్రకటించుకొనె నను టయుఁ బొసఁగుఁబాటు కలదిగాఁ దోఁచుటలేదు. ఈ విషయము సత్యమైనను నసత్యమైనను దాము రచించిన గ్రంథములను దమరాజులు రచించినట్లే వారి పేళ్లతోఁ బ్రకటించునాచారము వెనుకటి కవులకు లేకపోలేదు. ఇవిగాక పెద్దన కృతములని వాఁడబడునవి కొన్ని చాటుపద్యములు గలవు.

తన దివ్యకవితావిలాసముచేఁ గృష్ణరాయల మెచ్చించి యాతని కత్యంత గౌరవనీయుఁడై యీమనుచరిత్రము నాతనికే కృతిసేసి యనేకాగ్రహారములను గొని మహాభోగముల ననుభవించి యైహికేచ్ఛలఁ దనియుటయ కాక వైష్ణవాగ్రే సరుఁడై కోకట మను తన యగ్రహారమునకు శఠకోపపుర మని యాత్మగురుఁ డగు శఠకోపయతిపేరు వెట్టి బ్రాహ్మణులకు సర్వాగ్రహారముగా నొసఁగి యింక ననేక దేవాలయములకు భూదానములు సేసి పారత్రికసౌఖ్యమును సయిత మార్జించుకొనిన యీ యాంధ్రకవితాపితామహుఁడు కృష్ణరాయ నిర్యాణానంత రము సయితము జీవించియుండి ౧౫౪౦ సం॥ ప్రాంతమున నశ్వర మగు భౌతిక శరీరమును ద్యజించి శాశ్వతమగు కీర్తిమూర్తిని గైకొనెను. ఎంతవఱ కీ యాంధ్రభాష ప్రచారము గలదై సుస్థితిని వెలయుచుండునో యంతవఱకును బెద్దనార్యుని యశశ్శరీరమునకు భంగపాటు వాటిల్లనేరదు.

—: గ్రంథవిమర్శనము :—

రచనాచాతుర్యము

మార్కండేయపురాణమునం దీ స్వారోచిషమనుజన్మవృత్తాంతము సమ గ్రముగాఁ గలదు. ఆ పురాణమును మారన యాంధ్రీకరించెను. రెండొండుపట్టుల నౌచితీ పోషణమునకై చిఱుమార్పులఁ గావించెఁ గాని పెద్దనామాత్యుఁ డీప్రబంధ రాజమును దుదముట్ట నామార్కండేయపురాణపు ద్రోవనే పెంపొందించెను. మారన కవిత్వమున ౧౫౦ పద్యములలో ముగిసినకథ యీతని కవనమున ౬౦౦ పద్యములవఱకుఁ బెరిఁగినది. ఈ మనుచరిత్రము 'అల్లసానివాని యల్లికజిగిబిగి'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యను పలుకును బ్రతిపదమునను సార్థకపఱుచుచున్నది. పెద్దనామాత్యుఁ డీ ప్రబంధమును దీర్ఘకాలము పరిశ్రమ చేసి తన సర్వతోముఖపాండిత్యముఁ జతుర్విధకవితావిలాసమును వెలయించి నిబ్బరమైన శైలి సాహోపుట్టించునట్లు ప్రోహళించెను గాని యందదఁకులుగా నెందును ముడిపెట్టలేదు. ఈ గ్రంథము నందుఁ గూర్పునేర్పును భావవైచిత్ర్యమును బిక్కటిల్లని పద్యము కాని గద్యము గాని చూపట్టదు. ఎక్కడఁ బట్టిన నక్కడఁ గవీశ్వరుని లోకజ్ఞానమును భాషా వైదుష్యమును గల్పనాచాతుర్యమును వెల్లివిరియుచున్నవి. పెద్దనార్యుని పద్దెములు ముద్దులొలుకు నిద్దంపుఁబలుకుల నేర్చికూర్చి తీర్చి దిద్ది చికిలిసేసి నును మెఱుఁగు వెట్టి వెల్వరింపఁబడినవి కావుటచే నెక్కడను నొక్కులు వోయి కాన్పింపవు. మఱియు సంస్కృతాంధ్రము ల నందముగాఁ గలయఁగూర్చు కతన నితని కవనమున సంస్కృతప్రౌఢియుఁ దెలుఁగునుడికారమును మిసమిసలు దేఱుచుఁ జెఱలాడుచున్నవి.

శైలి

శా. తావుల్ క్రేవలఁ జల్లుచెంగలువ కేదారంబుతీరంబునన్
మావుల్ క్రోవులు నల్లిబిల్లి గొనుకాంతారంబునం దైందవ
గ్రావాకల్పితకాయమానజటిలద్రాక్షాగుళుచ్ఛంబులం
బూవుందీవెల నొప్పునొక్కఁపవనంబున్ గాఢదోత్కీర్ణమున్.

ఆ 2. ప 22

క. మృగమదసౌరభవిభవ
ద్విగుణితఘనసారసాంద్రవీటీగంధ
స్థగితేతరపరిమళమై
మగువపొలఁపు దెలుపునొక్క మారుత మొలసెన్.

ఆ 2. ప 24

ఈ పద్యపు నాల్గవచరణ మట్టిమారుతము నొలయించుచునే యున్నది.

శా. వాలారుం గొనగోళ్ళ నీ పలసతన్ వాయించుచో నాటకున్
మేళం బైనవిపంచి నిన్న మొదలున్ నీ వంటమింజేసి యా

నేటూరి ప్రభాకరశాస్త్రి 9

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాలాపంబె యవేళఁ బల్కెడుఁ బ్రభాతాయాతవాతాహతా
లోలత్తంత్రుల మేళవింపఁగదవే లోలాక్షి దేశాక్షికిన్.

ఆ. 3. ప 57.

చ. జిలుఁగుల బెట్టుచుం దొడలఁ జెంద్రికపావడ యంట మైతడిం
బెళపెళ లేనిచీరఁ గటి బింకపుఁ జన్నులఁ జేర్చికొంచు వే
జలకము లాడి యాడి యొకచాన కరస్థితకేళ యై నృపు
న్వెలువడి చూచె లోపడితి నీ కని బాసకు నిల్చెనో యనన్

ఆ. 5. ప 68.

ఔచితీనిర్వాహము

క. అల్లదె కంటే పొనపొన
దెల్లనిగట్టులుత మబ్బు దేఱెడుపొలమం
దెల్లెడఁ జూచిన ధరణీ
వల్లభ సీరాముసేన వాలు మెకంబుల్.

ఆ. 4. ప. 16.

క. తిమిరంపుగుబ్బ చన్నుల
కొమరాలవు నీకుఁ దగినగోవాళ్ళ మహిన్
నెమకి నగరాదె ముదిసిన
మముఁ జెనకిన నేమి గలదు మద మేమిటికిన్.

- ఆ. 4. ప. 83.

కల్పనాచాతుర్యము

చ. మరున కొసంగఁ గాలము తమశ్ఛట గాటుక గా నవోదయ
స్ఫురదరుణప్రభాపథికశోణితసిక్తసితోడుభక్తమున్
హరిహయదిఙ్నభస్థలమునన్ బలి చల్లి వటాంకమున్ వసూ
త్కరభరితంబు నై వెలుఁగఁ గాంచి సుధానిధి నెత్తె నత్తఱిన్

ఆ. 3, ప. 21.

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావప్రకాశనము

మ. మునుమున్ పుట్టెడుకొంకు లౌల్యము నిడన్ మోదంబు విస్తీర్ణతం
జొనుపం గోర్కులు గ్రేళ్లు ద్రిప్ప మది మెచ్చుల్ తెప్పలల్లార్ప న
త్యనుషంగస్థితి చిచ్చపాటొసఁగ నాయ్యారంబునం జంద్రికల్
దనుకం జూచె లతాంగి భూసురుఁ బ్రఫుల్లన్నేత్రపద్మంబులన్
ఆ. 2. ప. 30.

స్వభావపరిజ్ఞానము

చ. పలుకులు నేర్చువేళఁ గలభాషిణి నీ విటు లుండఁ బంజరం
బుల నరగన్ను వెట్టి ముఖముల్ చరణాగ్రనఖాళిఁ గ్రోఁకుచున్
నిలుగుచు నావులించుచు వనీవిహగోత్కర మెట్లు వల్కు న
ప్పలుకులె యట్లు లెత్తి విని పల్కెడు వింటివె కీరశారికల్,
ఆ. 3. ప. 58.

సీ. ఏ విహంగముఁ గన్న నెలుఁగించుచును సారె
కును సైకతంబులఁ గూడఁ దారుఁ
దారి కన్గాని యది తనజోడు గాకున్న
మెడ యెత్తి కలయంగ మింట నరయు
నరసి కన్నీటితో మరలి తామర యెక్కి
వదన మెండఁగ సరోవారి నద్దు
నద్ది త్రావఁగ సైఁప కట్టిట్టు గన్గాని
ప్రతిబింబ మీక్షించి భ్రమసి యుఱుకు
నఱికి యెఱకలు దడియ వేఱొక్కతమ్మి
కరుగు నరిగి రవంబుతోఁ దిరుగు తేంట్లఁ
బొడుచు ముక్కున మఱియును బోవు వెదక
సంజఁ బ్రియుఁ బాసి వగ నొక్కచక్రవాకి.
ఆ. 3. ప. 16.

ఈ సీసపద్యము పెద్దనార్యునిభాషాంతరీకరణచాతుర్యమును వెల్లివిరియించుచున్నది. చూడుఁడు.

 వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్లో. ఆయాతి యాతి పున రేవ జలం ప్రయాతి
పక్షాంకురాణి విచినోతి ధునోతి పక్షౌ
ఉన్మత్తవ ద్భ్రమతి కూజతి మందమందం
కాంతావియోగవిధురో నిశి చక్రవాకః.

ఈ శ్లోకమున కాపద్య మనువాద మయ్యు నెంతయేని మనోజ్ఞముగాఁ బెంపొందింపఁబడినది. మఱియుఁ బుంలింగమున కన్న కర్తృపద మత్యంత స్వారస్యాపాదక మగునట్లు స్త్రీలింగముగా మార్పఁబడినది. పెక్కుచోటుల నీతఁ డేదే నాకలోకోక్తినో, ప్రకృతి చిత్రమునో కైకొని దానికి వన్నెలు చిన్నెలు వచ్చునట్లు మే లయినకల్పనఁ గల్పించి పద్యమునఁ బెట్టి బాగు బా గనిపించును.

చ. మదకలకుంభికుంభనవమౌక్తికముల్ గనుపట్టు దట్టమై
వదలక కృష్ణరాయకరవాలమునం దగుధారనీట న
భ్యుదయము నొంది శాత్రవుల పుట్టిమునుంగఁగ ఫేనపంక్తిలోఁ
బొదిగొని పైపయిన్ వెడలు బుద్బుదపంక్తులువోలెఁ బోరులన్.

ఆ. 1. ప. 41.

ఈ పద్యమునందలి కల్పన 'వానిపుట్టి మునిఁగినది' యనులోకోక్తిని బట్టి పుట్టినది.

ఉ. క్రూరవనేభదంతహతకుడ్యపరిచ్యుతవజ్రపంక్తిఁ బొ
ల్పారుమిడుంగుఱుంబురువు లంచు వెసం గొనిపోయి పొంత శృం
గారవనద్రుమాళి గిజిగాడులు గూడులఁ జేర్చుదీపికల్
గా రహిఁ గృష్ణరాయమహికాంతుని శాత్రవపట్టణంబులన్.

ఆ. 1. ప. 36.

ఈ పద్యము గిజగాఁడులు మిడుఁగుఱుఁబుర్వులను దమ గూండ్లలో వెల్తురునకై చేర్చి యుంచుకొను నను ప్రకృతి చిత్రమును బట్టి యందముగాఁ బొందుపఱుపఁబడినది. కృష్ణరాయని వంశాదివర్ణనమున నితఁడు చిత్రించిన ప్రతికల్పనయు ననుపమానమై వెలయుచున్నది.

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దన తనవెనుకటికవులు కూర్చిన కూర్పులలోని మేలేర్చికొని పొదుపుగా నదుకుకొనుచు నొక్కొ-కయెడఁ దొంటికంటె సుతారము మీఱునట్లు హవణించును.

చ. ఉడిగి మడింగి మైమఱచి యున్నతఱిం గలలోనఁ జేరె నె
క్కడి మగవాఁడొకో? యనుచుఁ గందఁగ మేల్కనుచో నతండ యి
ప్పుడు మగఁడంచుఁ గోరుటకుఁ బొందుగఁ జెప్పితి ముల్లు పుచ్చి కొ
ఱ్ఱడఁచినచంద మయ్యెఁ గమలానన యీ విరహానలంబునన్.
ఉత్తరహరివంశము - సోముఁడు.

చ. ఉడుపతిబారికిన్ వెఱచి యూఱట యౌ నని పేరుటామనిన్
మడిపడుకంతు సేనలకు ముయ్యేలగు ట్టయినట్టియిందు రా
నడఁగునె తాపవహ్ని మనమై హరిణేక్షణ ముల్లు పుచ్చి కొ
ఱ్ఱడఁచిన చంద మయ్యెఁ బదమా యెలదోఁటఁ జరింప నేటికిన్
ఆ. 3. ప. 34.

మ. అనుమానింపక యాసుధాంధసులు మాయాకల్పనావంచనం
బున వైశ్వానరునిన్ హరించిరి యవుంబో యింతమాత్రంబులో
నన నాయోగమహానుభావమునకున్ భంగంబు వాటిల్లు నే
సనిక ల్డాఁచినఁ బెండ్లి మానునొకొ దుశ్చారిత్రముల్గంటిరే.
కాశీఖండము - శ్రీనాథుఁడు.

శా. తండ్రీ! నాకు ననుగ్రహింపఁగదె వైద్యం బంచుఁ బ్రార్థించినన్
గండ్రల్ గా నటు లాడి ధిక్కృతులఁ బో కాల్మంటి వోహో మదిం
దీండ్రల్ గ్గిగినవారి కేకరణి నేనిన్ విద్య రాకుండునే
గుండ్రా డాఁచినఁ బెండ్లి యేమిటికిఁ జిక్కుం గష్టముష్టింపచా!
ఆ. 5. ప. 17.

సీ. పులిమల్లఁ డడవిపోతులరాజు గరుడుండు
గాలివేగంబు పందేలపసిఁడి
విష్ణుప్రసాదంబు వెండిగుండులపరి
పచ్చిమిర్యము వెఱ్ఱిపుచ్చకాయ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేఁటమాణిక్యంబు విరవాది మెడబల్మి
పెట్టుగాఁడు వకారి పిడుగుతునుక
జిగురుఁడు చిత్రాంగి శ్రీరామబాణంబు
పులియందు కస్తూరి బొద్దుమల్లె
గీ. యనఁగ మఱియును బెక్కుతోయముల పేళ్ల
దారకులు దేర వచ్చె నుద్దండవృత్తి
వేఁటకుక్కలు మృగరాజ విగ్రహములు
వటుకనాథుని వాహ్యాళివాహనములు

శృంగార శాకుంతలము - పినవీరభద్రకవి.

చ. పులియఁడు బూచిగాఁ దసురపోతులరా జనుమంతిగాఁడు చెం
గలువ సివంగి భైరవుఁడు గత్తెర సంపఁగి వెండిగుండు మ
ల్లెలగుది వాయువేగి చిటిలింగడు సాళ్వుఁడు వత్సనాభి యే
కలములమిత్తి గబ్బి యనఁగాఁ గలవాని గ్రహించి యుద్ధతిన్.

ఆ. 4. ప. 32.

పెద్దనామాత్యుఁడు పిల్లలమఱ్ఱి పినవీరభద్రుని శాకుంతలమునఁ గల వేఁట వర్ణనము మొదలగునది తిన్నగ నెత్తుకొని దానికంటెఁ బెక్కుమడుఁగు లెక్కువ చక్కఁదనము గల్గునట్లు తాను సమకూర్చెను. మఱియు మారన మార్కండేయ పురాణమును బట్టియే యీ గ్రంథము బెంపొందింపఁబడిన దగుటచే నందలి రచన లును గొన్ని యిందుఁ జొచ్చినవి. ఒండు రెండు జక్కనపద్యములఁ బోలిన పద్యములుఁ గలవు. ఇవిగాక గడుసుఁబోకడలకు గనియు, నుడికారములకు విడిదిపట్టును నగు కవిసార్వభౌముని కవితావిలాసములు బహువారములు తఱచి తఱచి చదివి ముదంపడినవాఁడు కావుటచేఁ బ్రౌఢకవనమం దత్యంతాదరము గల పెద్దనార్యుఁడు తన యాదరాతిశయమున కుద్యోతకముగాఁ గావలయు నాయా రచనాచమత్కారములను మనుచరిత్రమునఁ బెక్కుచోటుల నెలకొల్పెను. "మిన్నులు పడ్డచోటు, కులము సాములు, వెన్నతోఁ బెట్టినది, కడుపారఁ గన్న తల్లి, హుటాహుటినడలు, చన్నవిసి పిదుకన్, బండికందెన చాయ" మొదలగు మే లయిన తెలుఁగు పలుకుఁబడులు పెక్కులు శ్రీనాథుని కవనమునుండి మను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరిత్రమునకుఁ గానితేరఁబడినవి. పై గ్రంథములోని పద్యములు పరిమితముగాఁ బెద్దనార్యుని పద్దెములతోఁబోల్చి చూపఁబడుచున్నవి.

సీ. అని యమ్మహాభాగుఁ డాచమన మొనర్చి
నియతుండు శుచియు నై నిలిచి గార్హ
పత్యాగ్నిఁ దనమది భావించి వందన
మొనరించి యిట్లను ననిలమిత్ర
నీయంద యాహవనీయాగ్నియును దక్షి
ణాగ్నియుఁ బ్రభవించె నఖిలదేవ
తలకును దృప్తి నీవలన సిద్ధించును
సకలలోకముల కాశ్రయము నీవ

గీ. నిత్యసత్యమూర్తి నీ ప్రసాదంబున
నినుఁడు గ్రుంకకుండ నిపుడ యింటి
కరుగుఁవాఁడఁ గాక యాగమోదితకర్మ
జాతనైష్ఠికుండ నైతినేని.

మార్కండేయ పురాణము.

తే. గీ. అనిన నేమియు ననక యవ్వనజగంధి
మేనిజవ్వాదిపస గదంబించునొాడలు
గడిగికొని వార్చి ప్రవరుండు గార్హపత్య
వహ్ని నిట్లని పొగడె భావమునఁ దలఁగి.

ఆ. 2. ప. 74.

మ. దివిషద్వర్గము నీ ముఖంబునన తృప్తిం గాంచు నన్నిశుఁగా
స్తవముల్ సేయు శ్రుతుల్ సమస్తజగదంతర్యామివిన్ నీవ యా
హవనీయంబును దక్షిణాగ్నియును నీ యందుద్భవించుం గ్రతూ
త్సవసంధాయక నన్నుఁ గావఁగదవే స్వాహావధూవల్లభా!

ఆ. 2. ప. 75.

ఉ. దానజపాగ్నిహోత్రపరతంత్రుఁడ నేని భవత్పదాంబుజ
ధ్యానరతుండనేనిఁ బరదారధనాదులఁ గోరనేని స

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్మానముతోడ నన్ను సదనంబున నిల్పు మినుండు పశ్చిమాం
భోనిధిలోనఁ గ్రుంకకయమున్న రయంబున హవ్యవాహనా!

ఆ. 2. ప. 76.

తే. అనఘ మందారవిద్యాధరాత్మజన్మ
నే విభావసి యనుదాన...............

మార్కండేయ పురాణము.

తే. అనఘ మందారవిద్యాధరాత్మభవను
నను విభావసి యండ్రు గంధర్వవరులు
తెలిసి యుండుదు నిమ్మహీతలమునందుఁ
బరఁగుమృగపక్షిజాతుల భాష లెల్ల.

ఆ. 6. ప. 17.

ఇట్టులు మార్కండేయపురాణపుఁ బోలికలు కొన్ని గలవు.

సీ. సంపూర్ణపూర్ణిమాసాంద్రచంద్రాతప
విలసితశశికాంత వేదికలను
మంజరీసంజాతమకరందనిష్యంద
మాకందమాధవీమండపముల
శృంగారవనమహాశృంగారమణిశృంగ
హాటక శైలశృంగాటకముల
సంఫుల్లహల్లకసహకారవాసనో
జ్జ్వలదీర్ఘదీర్ఘికా సైకతముల
గీ. గగనగంగాతరంగిణీగంధవాహ
బంధురోదగ్రసౌధాగ్రభాగములను
నవనవోల్లాసరతికళా నైపుణములఁ
బ్రతిదినంబు రమించిరి సతియుఁ బతియు,

జక్కన - విక్రమార్కచరిత్ర.

సీ. గంగాతరంగిణీరంగత్తరంగ శీ
కరశీత సైకతోత్కరములందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మందారమాకందమకరందతుందిలేం
దిందిరానందకృన్నందనములఁ
గాంతనిశాకాంతకాంతవితర్దికా
క్రాంతభూభృద్బృందకందరముల
మసృణబిసాహారమాంసలహింసికా
సంపదాసారకాసారతటులఁ

దమక తమక ప్రియుండని తమక మెసఁగఁ
బడఁతు లుపొ్వంగఁ గ్రీడించెఁ బద్మినీప్ర
భావ ఘటితాన్నపానభూషావిశేష
మాల్యవస్త్రానులేపసామగ్రిఁ జెంది.

అ. 6. ప. 62.

సీ. నలినసంభవువాహనమువారువంబులు
కులముసాములు మాకుఁ గువలయాక్షి
చదలేటిబంగారుజలరుహంబులతూండ్లు
భోజనంబులు మాకుఁ బువ్వఁబోఁడి
సత్యలోకముదాఁక సకలలోకంబులు
నాటపట్టులు మాకు నబ్జవదన
మధురాక్షరము లైనమామాటలు వినంగ
నమృతాంధసులు యోగ్యు లనుపమాంగి

గీ. భారతీదేవిముంజేతిపలుకుఁజిలుక
సమదగజయాన సబ్రహ్మచారి మాకు
వేదశాస్త్రపురాణాదివిద్య లెల్లఁ
దరుణి నీయాన ఘంటాపథంబు మాకు

సీ. చిన్ని వెన్నెలకందు వెన్ను దన్ని సుధాబ్ధిఁ
బొడమిన చెలువ తోఁబుట్టు మాకు
రహి వుట్ట జంత్రగాత్రముల రాల్ గరఁగించు
విమలగాంధర్వంబు విద్య మాకు

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననవిల్తుశాస్త్రంపుమినుకు లావర్తించు
పని వెన్నతోడఁ బెట్టినది మాకు
హయమేధ రాజసూయము లనఁ బేర్పడ్డ
సవనతంత్రంబు లుంకువలు మాకుఁ

గనకనగసీమఁ గల్పవృక్షములనీడఁ
బచ్చరాచట్టుగమి రచ్చపట్టు మాకుఁ
బద్మసంభవవైకుంఠభర్గసభలు
సాముగరిడీలు మాకు గోత్రామరేంద్ర.

అ. 2. ప. 43

సీ. గిరినికుంజములఁ గుంజరపుంజ మనుశంకఁ
గంఠీరవంబు లుత్కంఠ నెగయఁ
బల్వలంబులఁ గిరిప్రకరంబు లనుశంక
నెఱకురాజులు విండు లెక్కవెట్టఁ
గడలిమధ్యంబునఁ గాకోల మనుశంక
జలదేవతలు భీతిసంభ్రమింప
నదములఁ గువలకాననవాటి యనుశంక
నిందిందిరశ్రేణు లెదురుకొనఁగ

గీ. రజతగిరియందుఁ దాండవారంభరభస
భంగిపటితపరశ్వథపాణివికట
కంధరారుద్ధగజకృత్తికంఠశంక
ప్రమథులకుఁ దోఁప నంధకారంబు ప్రబలె.

భీమఖండము—శ్రీనాథుఁడు.

సీ. ఉరుదరీకుహరసుప్తోత్థశార్దూలముల్
ఖురవారి శోణితశంకఁ ద్రావ
వనకుంజమధ్యశాద్వలచరన్మృగపంక్తి
దావపావకభీతిఁ దల్లడిల్ల

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాశ్రమాంతరభూరుహాగ్రముల్ మునికోటి
బద్ధకాషాయవిభ్రాంతిఁ జూడ
ఘనసానుశృంగశృంగాటకంబులఁ గాంచి
యమరులు హేమాద్రి యనుచు వాలఁ
గాసెఁ బేశలరుచిఁ గింశుకప్రవాళ
ఘుసృణకిసలయకంకేళికుసుమగుచ్ఛ
బంధుజీవజపారాగబాంధవంబు
లన్నగంబున జరఠారుణాతపములు.

ఆ. 3. ప. 11

సీ. పతిపాణి పల్లవచ్యుతనీవిబంధన
వ్యగ్రబాలాహస్తవనరుహంబు
ధవకృతాధరబింబదశనక్షతవ్యథా
భుగ్నలీలావతీభ్రూలతంబు......

శృంగారనైషధము.

సీ. సహసానఖంపచస్తనదత్తపరిరంభ
మామూలపరిచుంబితాధరోష్ఠ
మతిశయప్రేమ కల్పితదంతసంబాధ
మగణితగ్లాని శయ్యానిపాత
మతివేలమణితఘూత్కారగల్లచపేట
మతిదీనవాక్సూచితాత్మవిరహ
మంకురత్పులకజాలావిద్ధసర్వాంగ
మానందకృతహారవాసనాబ్జ
మాక్రమక్షీణనుతివర్ణమానిమీలి
తాక్ష మాస్విన్నగండ మాయత్తచేష్ట
మాస్తిమితభూషణారవ మావధూటి
ప్రథమసురతంబు గంధర్వపతిఁ గరంచె.

ఆ. 3. ప. 116.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ. కొసరి వసంతకాలమునఁ గోయిల క్రోల్చినభంగి నేడ్చె న
బ్జసరుహనేత్ర కొండచఱిఁ బెద్దయెలుంగున వెక్కివెక్కి వె
క్కస మగుమన్యు వేగమునఁ గాటుకకన్నులనీరు సోనలై
యుసిరికకాయలంతలు పయోధరముల్ దిగువాఱునట్లుగన్.

కాశీఖండము.

ఉ. పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక నీవు త్రోవ ని
చ్చోటఁ దవన్న ఖాంకురము సోఁకెఁ గనుంగొనుమంచుఁ జూపి య
ప్పాటలగంధి వేదన నెపం బిడి యేడ్చెఁ గలస్వనంబుతో
మీటిన విచ్చుగుబ్బచనుమిట్టల నశ్రులు చిందువందఁగన్

ఆ. 2. ప. 70

ఇట్లనేకముగాఁ జూపఁదగును. పై యేడ్పుపద్దెములఁబట్టి పారిజాతాపహరణమునఁ దిమ్మనయు, వసుచరిత్రమున రామరాజభూషణుఁడును రెండుపద్యములఁ గూర్చిరి.

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చిన శోకదవానలంబుచే
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభుకట్టెదురన్ లలితాంగి పంకజ
శ్రీసఖ మైనమోముపయిఁ జేలచెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయకంఠకలకంఠవధూకలకాకలీధ్వనిన్.

పారిజాతాపహరణము.

శా. ఆజాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక రాకానిశా
రాజశ్రీసఖ మైనమోమునఁ బటాగ్రం బొత్తి యెల్గెత్తి యా
రాజీవానన యేడ్చెఁ గిన్నరవధూరాజత్కరాంభోజకాం
భోజీమేళవిపంచికారవసుధాపూరంబు తోరంబుగన్.

మనుచరిత్రము.

ఈ పద్యములపైఁ దెనాలి రామలింగకవి 'అల్లసాని పెద్దన అటు నిటు నేడ్చెను. ముక్కు తిమ్మన ముద్దుముద్దుగా నేడ్చెను. బట్టుమూర్తి బావురని యేడ్చెను' అని యభిప్రాయ మిచ్చెనఁట!

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దనామాత్యుని తర్వాత మనుచరిత్రమునకుఁ బ్రతిబింబములుగాఁ బ్రబంధములు కుప్పతిప్పలై యుప్పతిల్లినవి. మనుచరిత్రమునందలి పద్యముల పోలిక పద్యములును బెక్కులు పొడసూపినవి.

క. సురగరుడోరగనరఖే
చరకిన్నరసిద్ధసాధ్యచారణవిద్యా
ధరగంధర్వకుమారుల
నిరతము గనుఁగొనమె పోల నేర్తురె పీనిన్.

ఆ. 2. ప. 37.

క. నరఖేచరవిద్యాధర
గరుడోరగసిద్ధసాధ్యగంధర్వతతిన్
నిరతముఁ గనుఁగొందున యీ
నరనాథునిఁ బోలఁగలరె నమ్రనిరూఢిన్.

సకలకథాసారసంగ్రహము.

మ. అనిమేషస్థితి మాన్పె బిత్తరపుఁజూ పస్వేదతావృత్తి మా
న్పె నవస్వేదసమృద్ధి బోధకళ మాన్పెన్ మోహవిభ్రాంతి తో
డనె గీర్వాణవధూటికిన్ భ్రమరకీటన్యాయ మొప్పన్ మను
ష్యుని భావించుట మానుషత్వము మెయిం జూపట్టె నా నత్తఱిన్

ఆ. 2. ప. 33.

మ. అనిమేషస్థితి మాన్పెఁ జంచలపుఁజూ పస్వేదభావంబు గ్ర
ద్దన వారించె వినూత్నఘర్మజలవిస్తారప్రపూరంబు తో
డన దేవాంగన కయ్యెడన్ భ్రమరకీటన్యాయమై యొప్పి య
మ్మనుజేంద్రున్ భ్రమియించునంతనె రహిన్ మర్త్యత్వమున్ సంధిలెన్

సకలకథాసారసంగ్రహము

సీ. వదనప్రభూతలావణ్యాంబుసంభూత
కమలంబు లన పీని కన్ను లమరు

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిక్కివీనులతోడ నెక్కసక్కెము లాడు
కరణి నున్నవి వీని ఘనభుజములు
సంకల్పసంభవాస్థాన పీఠికవోలె
వెడఁదయై కనుపట్టు వీనియురము
ప్రతిఘటించు చిగుళ్ళపై నెఱ్ఱవాఱిన
రీతి నున్నవి వీని మృదుపదములు....

సీ. వదనసౌందర్యవిస్ఫారాంబుసంభూత
కంజంబు లగు వాని కన్నుదోయి
మదన స్సామ్రాజ్యసమ్యక్పీఠిక యనంగ
సరసమౌ వాని వక్షస్స్థలంబు
కర్ణకుండల రత్నకాంతులఁ గొన నిక్క
వగలు మీఱెడు వాని యెగు భుజములు
అతులప్రవాళసంతతి రుచిసంపద
నదలింపఁ జను వాని మృదుపదములు.........

సకలకథాసారసంగ్రహము.

ఈ సకలకథాసారసంగ్రహము నొనర్చిన యయ్యలరాజు రామభద్రకవి కృష్ణరాయల యాస్థానకవియే. ఈతఁడు పెద్దనకు శిష్యుఁ డందురు. సమకాలము ననే యిట్టి ప్రతిపద్యము లేర్పడినవి. ఇట్టివి చూప దొరఁకొన్న నెన్నేనిఁ జూప నగును. పెద్దాద నాగరాజామాత్యుఁడు రచించిన శకుంతలాపరిణయము మను చరిత్రపుఁ బ్రతిరూపమే. ఇట్లనేకులు కవులు మనుచరిత్రమునకుఁ బోలికగాఁ గవనముఁ జెప్పఁబూనుటకు దానియందుఁ గల గుణౌత్కృష్ట్యమే కారణము.

కథాసంవిధానము

సంస్కృత భాషలో దృశ్యకావ్యములయందుఁ దక్క శ్రవ్యకావ్యములందు వస్త్వైక్యము తఱచు కన్పట్టదు. శాకుంతలమృచ్ఛకటికాదులగు రూపకముల లోని యితివృత్తము ప్రధానపాత్రములగు నాయికానాయకుల వృత్తాంతమున కనుబంధియై పెంపొంది తుద కా నాయికానాయకుల వృత్తాంతముతోడనే పర్యవ సించుచున్నది. నాటకములం దితివృత్తమను హారమునకు నాయికానాయకులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రాలికము త్తైమలుగా నుందురు. ఇయ్యది యత్యంత చమత్కారాపాదకమై యింపునింపుచుండును. ఇంక శ్రవ్యకావ్యములందుఁ గొన్నిట నట్లుగాక యెక్కడ కక్కడ కితివృత్తము తెంపు చెందుచున్నది. దిలీపుని వృత్తాంతముతో నారంభింపఁబడిన రఘువంశకావ్య మగ్నివర్ణుని వృత్తాంతముతో ముగింపఁబడినది. ఎక్కడనో యారంభింపఁబడిన కథ యెక్కడనో ముగింపఁబడుటచే వస్త్వైక్యములేదు. ఇఁక మన యాంధ్రభాషలోఁ బ్రాచీనకవులు దృశ్యకావ్యముల రచింపరైరి. మఱియు సంస్కృతమందలి దృశ్యకావ్యములను దెనిఁగించునెడ సహితము శ్రవ్యకావ్యములుగనే తెల్గించుచు వచ్చిరి. యక్షగానములను కొండొక తెలుఁగు రూపక ప్రతిరూపము లుప్పతిల్లినవి గాని వానిని దృశ్యకావ్యముల క్రిందఁ బరిగణింపఁ బోలదు. ఇటీవల మిశ్రోత్పాద్యాన్యతర మగు నితివృత్తముతో గావింపఁబడుచు వచ్చిన పెక్కు శ్రవ్యకావ్యములందు సంస్కృత నాటక క్రమమునఁ గొంత వస్త్వైక్యము కానవచ్చుచున్నది. వీరభద్రుని శృంగారశాకుంతలము, తిమ్మన పారిజాతాపహరణము మొదలగునవి వస్త్వైక్యము గలవియే. కాని యట్టులు వస్త్వైక్యము కలిగి తీరవలయు నను నిబంధ మీ తెలుఁగు ప్రబంధముల పట్టున నున్నట్టు చూపట్టదు. దీనికి నిదర్శకముగా రఘువంశాది కావ్యములవలె మన మనుచరిత్రమును వస్త్వైక్యము లేకయున్నది. ఇందు రసోత్తరముగా రచింపఁబడిన వరూథినీ ప్రవర వృత్తాంతము మూఁడవ యాశ్వాసముతో ముగిసిపోవుచున్నది. నాలవయాశ్వాసములో నుపక్రమింపఁబడిన స్వరోచివృత్తాంత మాఱవ యాశ్వాసములోఁ గొంతవఱకే గలదు. ఆవల స్వారోచిషమనువృత్తాంతముతోఁ ప్రబంధము ముగింపఁబడినది. ఇట్టి విచ్ఛేదము శ్రోతలకుఁ గొండొకపట్టుల నిరుత్సాహము గల్పించుచుండును. అందును నిందు సరిసగమువఱకు గ్రంథమునఁ బెంపొందిన ప్రవరవరూథినీ వృత్తాంతము విచ్ఛిన్నమై వేఱొకకథలో సంక్రమించి పోవుట యెంతయుఁ బాఠకుల యుత్సాహమును వెన్బెదఁజేయుచున్నది. కాని లోకస్వభావమునకు సరిపోవు సంవిధానముతో నయ్యైపాత్రముల నెలకొల్పి యౌచితికెందును భంగము రాకుండఁ దత్తద్రూపచేష్టాదుల నమర్చి యేపట్టునఁ జూచిన నాపట్టున నద్దిరా యనవలయునట్టు లితివృత్తమును నడిపించు నేర్పు పెద్దనకుఁ గుదిరినట్టు మఱియొకకవికిఁ గుదిరినది కాదు. నిగూఢములుగా

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుండు మనోభావములను స్ఫుటపఱచి చప్పున విప్పి చెప్పునట్లు పద్యమున నీతఁడు నిరూపించును.

ప్రవరుని స్వరూపస్వభావాదులను వర్ణించుపట్టును సిద్ధునితోడి సంభాషణముఁ దెల్పెడిపట్టును జదివిన పదపడి జ్ఞానదృష్టికిఁ బ్రవరుని శాంతస్ఫూర్తి లొలుకు స్వరూపము పొడకట్టకపోదు.

ఈ సందర్భమున నీ చిన్నిపద్యమును స్మరించినఁ జాలును.

గీ. మౌనినాథ! కుటుంబజంబాలపటల
మగ్నమాదృశగృహమేధిమండలంబు
నుద్ధరింపంగ నౌషధ మొండుగలదె
యుష్మదంఘ్రిసరోజాతరేణువునకు.

ఆ. 1. ప. 64.

పదపడి ప్రవరవరూధినీసంభాషణమున నీతఁడు శాంతశృంగారరసములకు స్పర్ధ పెంచి నించినహొయలు వర్ణనాతీతము. ఇచ్చో నంకుటాంగ్రడజంకెనలును వలపులును దలఁపులును బసరు పిండినట్లు పిండి వడపోసి తేర్చి చూపించెను. మఱియు బ్రహ్మవాదుల యైహికేచ్ఛావైముఖ్యమును, వైదిక కర్మాదరమును, బ్రహ్మవర్చస ప్రాభవమును వెల్లివిరియించి యద్దిరా యనిపించెను.

ఉ. ఎన్నిభవంబులం గలుగు నిక్షుశరాసనసాయకవ్యథా
ఖిన్నత వాడి వత్తలయి కేలఁ గపోలము లూఁది చూపులన్
విన్నదనంబు తోఁపఁ గనువేఁదుఱునం బయిగాలి సోఁకినన్
వెన్నవలెం గరంగునలివేణులఁ గౌఁగిటఁ జేర్చుభాగ్యముల్

ఆ. 2. ప. 57.

ఈ పద్యము వెన్నవలెఁ గరఁగుచునేయున్నది.

శా. ఈ పాండిత్యము నీకుఁ దక్క మఱి యెందేఁ గంటిమే కామశా
స్త్రోపాధ్యాయివి నా వచించెదవు మే లోహో త్రయీధర్మము
ల్పాపంబుల్ రతి పుణ్యమంచు నిఁక నేలా తర్కముల్ మోక్షల
క్ష్మీపథ్యాగమసూత్రపంక్తి కివె పో మీ సంప్రదాయార్థముల్.

ఆ. 2. ప. 64.

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓహో! వేదాదివిద్యాసంపన్నుఁ డగు ప్రవరుని భాషణ మెట్టికూర్పనఁ గూర్చి యౌచిత్యము నించెను!

ఇట్లౌచిత్యవిచారచర్చ గావించుట కెంతయేని నవకాశము కలదు. కాని యిది యదను కాదు.

ఈ తెఱఁగున సరససంవిధానము గల యీ ప్రబంధరాజమునఁ గొంద ఱొక యసందర్భమును జూపుచున్నారు. ప్రవరుని యింటికి సిద్ధుఁడు కుతప కాలమున నరుదెంచినట్లు కలదుకదా! కుతప మనఁగా బగటి పదునెన్మిది ముహూర్తములలో నెనిమిదవ ముహూర్తము. అప్పు డాసిద్ధున కిష్టమృష్టాన్నకల నచే సంతుష్టిఁ గావించి యింకను దీర్ఘయాత్రావృత్తాంతప్రసంగము కొంత జరపి పదపడి యాతనియొద్దఁ బాదలేపము గొని ప్రవరుఁడు హిమవంతమునకు బయలు దేఱునప్పటికిఁ గొంత సమయము కడచి యుండును. అవ్వల హిమవంతమున కరిగి యందుఁ గొంతతడ వయ్యైవిశేషములఁ బరికించి చూచిన పదపడి ప్రవరుఁడు

మ. తలమే బ్రహ్మకు నైన నీనగ మహత్త్వం బెన్న నే నియ్యెడన్
గలచోద్యంబులు జేపు గన్గొనియెదన్ గాకేమి నేఁడేఁగెదన్
నలినీబాంధవభానుతప్తరవికాంతస్యందినీహారకం
దళచూత్కార పరంపరల్ పయిపయిన్ మధ్యాహ్నమున్ దెల్పెడిన్.
మను. ఆ. 2. ప. 12

అని యనుకొనుట యసంగతము. ఎంత లేదనిన నప్పటి కపరాహ్ణమునఁ జాలవఱకుఁ గడచని యుండును. ఇచ్చోఁ బ్రవరుఁ డాసిద్ధుఁడుచనుదెంచిన నాఁడు హిమాలయమున కరుగక మఱుదినము ప్రొద్దుట నరిగె నని చెప్పి మఱికొంద ఱాయనుపపత్తిని నివారించుచున్నారు. ఈ సమర్థనము మార్కండేయ పురాణా నురోధియే కాని పెద్దన మాత్ర మట్టి వ్యవధి నించుకయేని సూచించినవాఁడు కాఁడు. గర్భితమనవలెను.

ఇదిగాక యొండు రెండు శబ్దదోషములును బొడకట్టుచున్నవి.

'పణినసూనుకణాదబాదరాయణసూత్ర
ఫక్కి విద్వాంసు లుపన్యసింప'

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందుఁ బ్రయోగింపఁబడిన పణినసూనుపద మసాధువు. కవిసార్వభౌముఁడును దనశృంగారనైషధమున

శా. 'ప్రాతఃకాలము వాయసంబు ఫణి నా
పత్యోక్త శాస్త్రంబులోన్.'

అనెను. పెద్దన యాత్రోవనే త్రొక్కెను. అష్టాధ్యాయి మొదలగు గ్రంథముల రచించిన వ్యాకరణశాస్త్రప్రవక్త పాణిని 'పాణిన' మునియొక్క సంతానముగాని పణినముని సంతానము గాఁడు. 'పణనం పణః' 'పణోఽ స్యాస్తీతి పణీ' నకారాంతమగు నీ "పణిన్" శబ్దముపై గోత్రాపత్యార్థమున "అణ్" ప్రత్యయము రాఁగా "పాణిన"యను రూప మేర్పడినది. పదపడి యువాపత్యార్థమున "ఇఞ్" ప్రత్యయము రాఁగా "పాణిని" యనురూప మేర్పడినది. ఎట్లయినను పాణిని పాణినసూనుఁ డగునుకాని పణినసూనుఁడు గాఁడు. ఇది సమర్థింప వెరవు గానరాదు. మఱియుఁ గృత్యవతరణమున

'కొఱఁతం బడున్ గుకవి పృథ్వీభృత్సమీపస్థలిన్'

అనుచో న్యూనత యనునర్థమునఁ "గొఱఁత" యను పదము సరి యగుఁ గాని, 'శూల' మను రెండవ యర్థమున 'కొఱఁత' అను రూపము సరికాదు. కొఱు శబ్దము నుండి యట్టిరూప మేర్పడనేరదు.

'కౌఁగిలిది యెక్కడ హా విధి యేమి సేయుదున్'

కౌఁగిలి అది, అనుచో నికారసంధి కావింపఁబడినది.

'ఆనాశ్వాసితదుఃఖితే మనసి సర్వ మసహ్య మన న్నెఱుంగవే'

ఇచ్చో "అన న్నెఱుంగవే" యని పోతన్నగారు ప్రయోగించెడు తెలుఁగునఁ బ్రయోగింపఁబడినది. ఈ సంధి సమంజసమైనది కాదు.

అమృతరసపూర మగు పెద్దన్నగారి సరసకవితా ప్రసారమున నీ నలుసులు పరిగణనీయములుగావు. ఆ నెఱిఁగి యాంధ్రకవనము నీతఁడు కూర్పఁ గల్గిన టీటీవల నెవ్వరును గూర్పనేరరైరి.

మనుచరిత్ర పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంటె కోణంగి యగు కవిచౌడప్పయును దన వెక్కిరింపు స్వభావమును మాని

క. పెద్దన వలెఁ గృతిసెప్పినఁ
బెద్దనవలె నల్పకవినిఁ బెద్దనవలెనా?
యెద్దనవలె మొద్దనవలె
గ్రద్దనవలెఁ గుందవరపుఁ గవిచౌడప్పా!

అని పెద్దనార్యునిఁగూర్చి తన మెప్పును వెల్లడించెను. కృష్ణరాయలవంటి రాజ చూడామణిని బెద్దనార్యుని వంటి విద్వత్కవిరత్నమును గాంచుభాగ్య మాంధ్రదేశ మున కిఁక నెన్నఁటికైనఁ గలుగఁగలదా!

ఉ. కూర్చినకూర్పులా! స్వరస
గుంభనముల్, కవితాప్రసారమా
తేర్చినతేనె! యంచు విను
తింపఁ బ్రబంధము సంతరించి లో
కార్చితుఁ డైన పెద్దన మ
హాకవి సత్కవితావిలాసముం
గూర్చి విమర్శ సల్ప నొనఁ
గూడునె యొక్కని కల్పబుద్ధికిన్.

ఉ. ముద్దులుమూఁటగట్టు నుడిపొంకమునందును మేల్మికూరుపుం
బద్దెపు బింకమందు రసబంధమునందు గథాప్రకారముం
దిద్దెడు తీర్పునందు గడితేఱిన మాకవితాపితామహుం
బెద్దన నాంధ్రపుంగయితఁబెద్ద ననారతముం దలంచెదన్.

[మనుచరిత్రము-పీఠిక ప్ర. ము. 1923 మదరాసు వావిళ్ల వారి ముద్రణము చూ. మఱియు సింహావలోకనము ద్వి. ము. (1955) పు. 148-189; 1950 -ప్రకాశకులు]

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిమానాటకము

(భాసకృతికి తెనుఁగు)

తొలిపలుకు

ఇప్పటి కించుమించుగాఁ బదునేడేండ్లకుఁ బూర్వము నే నీ నాటకమును దెలిఁగించితిని. మన్మిత్రులు బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగా రప్పుడు తిరువనంతపురమునందుఁ గార్యాంతరమునఁ గొన్ని మాసములు వసించి భాసనాటకములఁ గొన్నింటి నక్కడనుండి వ్రాసికొనివచ్చిరి. అప్పటి కింకను తిరువనంతపుర గ్రంథమాలలో నా నాటకములు ముద్రితములు గాలేదు. ఆ వ్రాఁతప్రతులను బట్టియే కవిగారు కొన్ని నాటకములను దెలిఁగించిరి. నేను గొన్నింటిని దెలిఁగించితిని. పెద్దదగు నీ ప్రతిమానాటకమును నే నప్పుడు ముద్రింపఁ జాలనైతిని. తరువాత తిరువనంతపుర రాజకీయ సంస్కృత గ్రంథమాలాసంపాదకు లగు శ్రీగణపతిశాస్త్రిగా రీ ప్రతిమానాటకమును రెండుమార్లు ప్రకటించిరి. రెండవ తూరి స్వరచిత వ్యాఖ్యాసహితముగాఁ బ్రకటించిరి. నే నిప్పుడు దీనిని బ్రకటించుటలో నా వ్యాఖ్యానముయొక్క తోడ్పాటునుగూడఁ బడసితిని. రెండుమూఁడు చోట్లమాత్ర మా వ్యాఖ్యానరీతిని, పాఠరీతిని విడిచి తొలుత నాకుఁదోఁచిన యర్థమును, నేను జూచినవ్రాఁత ప్రతిపాఠమును బాటించితిని. అవియే యనుగుణముగా నున్న వన్న నమ్మిక నాకుఁ గలదు. పెక్కుపట్టుల గణపతిశాస్త్రిగారి వ్యాఖ్య మిక్కిలి చక్కఁగా నున్నది. భాసనాటకము లని గణపతిశాస్త్రిగారు ప్రకటించిన నాటకచక్రము భాసకృతము గాదని యిప్పుడు గొంద ఱుద్ఘోషించుచున్నారు. కాని యీ యుద్ఘోషములు గణపతిశాస్త్రిగారు చెప్పిన కారణముల నెల్ల ఖండింపఁ జాలినవిగా లేవు. రామాయణ భారత కథలనుబట్టి భాసుఁడు రచించిన నాటకములాతఁడు రామాయణ భారత కథలలోని యనౌచిత్యములను సంస్కరించుటకై యభిమానించి రచించినాఁడేమో యనఁదగిన ట్లున్నవి. ప్రస్తుతమయిన యీ ప్రతిమానాటకమునం దట్టి సంస్కారములను బరికింపఁ దగును. కైకేయీవృత్తమును, సీతావృత్తమును నిందుఁ జక్కఁగా సరిపఱుపఁబడినవి. కైకేయికి దుర్బుద్ధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యీ నాటకరీతిని గానరాదు. సీత హిరణ్యమృగమును గోరుటగాని, లక్ష్మణుని నవాచ్యవచనము లాడుటగాని యిందుఁ గానరాదు. పంచమ షష్ఠాంకములను జూచినచో నీ విషయము తేటపడును.

ప్రథమాంకమున వల్కలకల్పనము, తృతీయాంకమున దశరథప్రతిమా కల్పనము, పంచమాంకమున దశరథ శ్రాద్ధకల్పనము నిందు సరిక్రొత్తవిషయములు. ఇవి మిక్కిలి సరసములై, సంగతములై యున్నవి. ప్రతిమానాటక రచనలు గొన్ని శాకుంతలనాటకరచనలో ననుకరింపఁబడినవి. తృతీయాంకమున రథవేగవర్ణనము, పంచమాంకమున "కసుగందున్" ఇత్యాది సీతావనస్థితివర్ణనము, కాళిదాసుని శాకుంతల రథవేగవర్ణనమును, 'సరసిజ మనువిద్ధ' మిత్యాది శకుంతలా వనస్థితి వర్ణనమును జూడఁదగును. సీత చెట్లకు నీళ్ళు పోయుచుండుటను వర్ణించు "సీ. ఆలవాలముల నిండార నుర్వులు వాటి" అను పద్యము (పంచమాంకము) స్వభావోక్తిసౌభాగ్యముచే నెంతయు హృద్యముగా నున్నది.

స్వప్రయోజనముగా జరిపిన సంస్కారములుగాక వాల్మీకి రామాయణ కథకును, ఈనాటక కథకును భేదములు గొన్ని గానవచ్చుచున్నవి. అట్టి దొక్కటి: ఇందు లక్ష్మణుఁడు పెద్దవాఁడుగాను, భరతుఁడు చిన్నవాఁడుగాను గాననగును. లక్ష్మణుఁడు భరతుని 'వత్స !' యని పిలుచును; ఆశీర్వదించును. భరతుఁడు లక్ష్మణునకు మ్రొక్కును; 'ఆర్య !' యని పిలుచును. ఈ విషయము వాల్మీకిరామాయణమున సంశయగ్రస్తముగా నున్నది. బాలకాండలో— "పుష్యేజాతస్తుభరతః— సార్పే జాతౌతు సౌమిత్రీ" అని కలదు. భరతుఁడు పుష్య నక్షత్రముననును, లక్ష్మణశత్రుఘ్నులాశ్లేషానక్షత్రముననును జన్మించిరి. కాన భరతుఁడే జ్యేష్ఠుఁ డగును. కాని, దీనికి విరుద్ధముగా లక్ష్మణుఁడే జ్యేష్ఠుఁ డగు ననుటకుఁగూడ సాధనములు గొన్ని రామాయణమునందుఁ గలవు. యుద్ధ కాండమున ౧౩౦-వ సర్గము ౩౯-వ శ్లోకము.

> "తతో లక్ష్మణ మాసాద్య వైదేహీం చాభ్యవాదయత్,
> అభివాద్య తతః ప్రీతో భరతో నామ చాఽబ్రవీత్"

అని కలదు. సరళరీతిని జూడఁగా నిక్కడ భరతుఁడు లక్ష్మణుని, సీతను నమస్కరించిన ట్లర్థ మేర్పడును. ఇట్లు చెప్పిననే 'వైదేహీంచ' యనుట సమర్థ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగును. జన్మకాలమునుబట్టి భరతజ్యైష్ఠ్యము ప్రవ్యక్త మగుచుండుటచే రామాయణ వ్యాఖ్యాత లిక్కడ చిక్కుపడిరి. గోవిందరాజు "లక్ష్మణమాసాద్య=కృత నమస్కారం లక్ష్మణ మాలింగనేన సంభావ్య, ఇదంచ లక్ష్మణస్య కనిష్ఠత్వాత్, లక్ష్మణేన చికీర్షితో నమస్కారో రామసన్నిధౌ భరతేన ప్రతిషేధిత ఇతి చాహుః. వైదేహీం చాభ్యవాదయత్ - చకారో రామనమస్కారం సముచ్చినోతి" అని వ్రాసెను. మఱియు నీతఁడు "సీతామాదాయ గచ్ఛత్వ మగ్రతో భరతాగ్రజ" అని స్థలాంతరమునఁ గల వాల్మీకిరామాయణ ప్రయోగము సరళరీతిని లక్ష్మణ జ్యైష్ఠ్యమును జెప్పుచున్నను, జన్మకాలరీతికి విరుద్ధ మగుటచే, "భరతాగ్రజ ఇత్యత్ర బహువ్రీహి రిత్యుక్తమ్" అని క్లిష్టార్థము గల్పించెను. "స సంఖ్యే భరతానుజః" అని యింకొకచో భరత జ్యైష్ఠ్యవ్యంజక ప్రయోగమును గలదని గోవిందరాజు పేర్కొనెను. తిలకవ్యాఖ్యానమున 'తతో లక్ష్మణ మాసాద్య' యను శ్లోకమున లక్ష్మణునకు భరతుఁడు నమస్కరించినట్లే యర్థము చెప్పఁబడినది. కాని, దాని, నాతఁడు వేఱువిధమున సమర్థింపఁబోయెను; — 'యద్యపి లక్ష్మణో భరతా త్కనిష్ఠో వయసా - స్పష్టం చేదం జన్మప్రకరణే తథాఽపి జ్యేష్ఠానువర్తనేన స్వాపేక్షయా అధికగుణత్వేన స్వవ్యవహారేణ జ్యేష్ఠానువృత్తి రేవంకర్తవ్యేతి భరతం ప్రతి ఉపదేశదానేనచ గురుత్వబుద్ధ్యా తస్యనతి రుచితైవ'. ఇది వైష్ణవసంప్రదాయరీతి నున్నది - పాయసప్రదానమునుబట్టి వివాహక్రమమునుబట్టి లక్ష్మణునికే జ్యైష్ఠ్యము గాననగును. గోవిందరాజు దీనిని బేర్కొని యది జన్మకాలరీతిచేఁ బరిహృత మయ్యెననెను. భవభూతి భరతజ్యైష్ఠ్యమునే పాటించెను. అర్వాచీనులు పలువురు భరతజ్యైష్ఠ్యమునే యభిమానించినను, ప్రాచీనుఁడగు భాసునినాఁట లక్ష్మణ జ్యైష్ఠ్యమే లక్షిత మైనట్టి నాటకమునుబట్టి తెలియనగును. లక్ష్మణజ్యైష్ఠ్యము వాల్మీకిసమ్మతము గా దనికూడ స్పష్టముగాఁ జెప్పఁజాలము.

భరతునివృత్త మిందుఁ బరమోత్తమముగాఁ గాపాడఁబడినది. వాల్మీకుల వారుగూడ భరతునివృత్తమును గడుపవిత్రముగఁ జిత్రించిరి. ఈ నాటకమున భరతోక్తి యిది యెంతయు హృద్యము!—

"శా. పాపాత్ముం డగునేని...........దీక్షితన్"

(తృతీయాంకము)

ప్రతిమానాటకము-తొలిపలుకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కొడుకు దుష్టుఁడేని ఘటశ్రాద్ధము చేసి వాని కపుత్త్రిత్వమును గల్పింప వచ్చును. వానికి దాయ మీఁయ నక్కఱలేదు. వానితో నాశౌచాది సంబంధ ముండదు కాని, తల్లి యెంత దుష్టురాలైనను, ఆమెమాతృత్వము తొలఁగదు' అని ధర్మశాస్త్రనిర్ణయము గలదు. ఇతరదోషము లున్నను మాతృత్వము తొలఁగక పోవచ్చును గాని, యామె భర్తృద్రోహము చేయునేని యప్పుడు మాతృత్వము తప్పక తీరిపోవలసినదే యని యా ధర్మశాస్త్రమును భరతుఁడు సంస్కరింతు ననుట హృద్యాతిహృద్యము! ఇట్టి విషయము లనేకము లిందుఁ గలవు. సరసులు గుర్తింపఁగలరు.

బహుకాలమునకు ముందే రచించినను మూలఁబడవైచిన యీ నాటకమును మన్మిత్రులు, విద్వాంసులు, వినీతులు నగు శ్రీజయంతిపురము జమీన్దారుగారు వాసిరెడ్డి శ్రీదుర్గాసదాశివేశ్వరప్రసాద బహద్దరుగారు, ముద్రింపఁ బ్రోత్సాహ పఱిచిరి. వారిచేఁ బ్రోత్సాహితుఁడను గానిచో నే నిప్పుడు దీనిని ముద్రింపఁ బూనను. ప్రకటనమునకు బహురచనములు పయిపయి వచ్చుచున్నను, అప్రౌఢ కృతమయినను నాయీనాటకము నందుకొని ప్రకటించిన భారతిపత్త్రికాధిపతుల సాహాయ్యమును బ్రశంసించుచున్నాఁడను. మధురకవితారచనాప్రథితులగు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము పంతులుగారు గూడ నీనాటకమును దెలిఁగించినట్టును, బ్రకటించినట్టును వింటిని. కాని దాని నే నింతవఱకును జూడ లేదు. గుణదోషవివేచనమునకు సహృదయులు ప్రమాణము.

మదరాసు
౨౪-౧౧-'౨౭ } వేటూరి ప్రభాకరశాస్త్రి

[ప్రతిమానాటకము - భాసకృతికి తెనుఁగు 1910. ప్ర. ము. భారతి నాలవ సంపుటము నుండి పునర్ముద్రితము - 1927 -ప్రకాశకులు]

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బసవపురాణము - పీఠిక

తొలుదొలుతఁ దెలుఁగున ద్విపదరూపమున బసవపురాణమును వెలయించిన కవీశ్వరుఁడు పాల్కురికి సోమనాథుఁడు. బసవపురాణమును బద్యకావ్యముగా రచియించినవాఁడును, సోమనాథుని శిష్యుఁడగు శివరాత్రి కొప్పయ్య కాలవ తరమువాఁడును, సోమనాథుని గ్రంథములను బఠనపాఠనాది రూపమునఁ బ్రచారమునకుఁ దెచ్చుచున్న వంగడము వారిలోనివాఁడును నగు పిడుపర్తి బసవనకవి తన బసవపురాణపీఠికలో సోమనాథుని చరిత్ర మీక్రింది విధముగాఁ జెప్పినాఁడు :

పాల్కురికి సోమనాథుని చరిత్రము

"శివాజ్ఞ చొప్పన భృంగి బసవపురాణమును లోకమున వెలయించుటకై పాల్కురికి సోమనాథకవిగా నవతరించెను. ఆతనిశక్తి యిట్టిది :

"సీ. లిపి లిఖింపకమున్న యపరిమితార్థోక్తి, శక్తి యాతని జిహ్వాజరగుచుండు
ఛందోధికరణాది సరణిఁ జూడకమున్న, మదినుండుఁ గావ్య నిర్మాణశక్తి
భాష్యసంగతులు చెప్పకచూడకయమున్న, రుద్రభాష్యక్రియారూఢి వెలయు
తర్కశాస్త్రాది విద్యలు పఠింపకమున్న, పరపక్షనిగ్రహప్రౌఢి వెలయు

గీ. నతని నుతియింప నాబోఁటి కలవియగునె, జైన మస్తక విన్యస్తశాత శూల
కలితబిజ్జలతలగుండుగండబిరుద, శోభితుఁడు పాల్కురికి సోమనాభిధుండు.

ఒకనాఁడు శివభక్తు లోరుఁగంటిలో స్వయంభూదేవుని యాలయము మంటపమునఁ గూరుచుండి బసవపురాణమును వినుచుండఁగాఁ బ్రతాపరుద్ర చక్రవర్తి యీశ్వరదర్శనార్థమై యక్కడి కరిగి యదిచూచి "ఈసంభ్రమమేమి"యని యడిగెను. వారు "బసవపురాణమును వినుచుంటి"మనిరి. "బసవపురాణమనఁగా నెట్టిది" యని మరల రాజడిగెను. "ఈనడుమఁ బాల్కురికి సోమనాథుఁడను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పతితుఁడు (ప్రాసవళ్లు) వెట్టి ద్విపదరూపమునఁ గల్పించెను. అది యప్రామాణికము. అనాద్యము." అని యొకధూర్తవిప్రుఁడు రాజుతో దానిఁగూర్చి తెగడి పలికెను. రా జంతట నటనుండి యరిగెను. పురాణమును వినుచున్న శివభక్తులా ధూర్తవిప్రునిఁ జంప ననుజ్ఞఁ బడయుటకయి పాల్కురికిపురమున నున్న సోమనాథునికడ కేఁగిరి. వారి యభియోగమును విని సోమనాథుఁడు దా నూరకున్నచో భక్తులకుఁ దలవంపు కాఁగలదని యాగ్రహించి భవులతో సందర్శన సంభాషణ సంబంధము లేనివాఁడయినను విధిలేక వివాదమునకు సిద్ధపడెను. అల్పమానవునిచే నాధూర్త విప్రుని గెలిపించెదనని ప్రతిన పూనెను. లింగముద్రలు గల యెడ్లనుగట్టిన గుడారుబండిలో నెక్కి శిష్యులతో సోమనాథుఁడోరుఁగంటికి బయలుదేరెను.

వీరిరాక నోరుఁగంటిలోని ప్రతివాదు లెఱిఁగి యల్లరిగాండ్ర గొందఱ గుమిగూర్చి లింగముద్రలు దగిలించి సోమనాథు నెదుర్కొనఁ బంపిరి. వాండ్రట్లు వచ్చి సోమనాథునకు మ్రొక్కఁగాఁ గృత్రిమముగాఁ దాల్చినలింగచిహ్నములు వాండ్రకు సహజములయ్యెను. అంత వారును సోమనాథుని శిష్యులై వెంబడించిరి.

సోమనాథాదు లోరుగంటికోటగవనికిఁ జేరవచ్చిరి. బండియెడ్లు గవనిపై గజలక్ష్మివిగ్రహమును జూచి లోనికిఁ జొరవయ్యెను. సోమనాథుఁడు తొలఁగి పొమ్మని పలుకఁగా నావిగ్రహము తునిసి నేలఁబడెను. అది విని ప్రతాపరుద్రుఁడును, ప్రత్యర్థులును భయపడి వచ్చి విధేయులై సోమనాథునకు నమస్కరించిరి. ఆతఁడు వారి నాశ్వాసించెను. కొన్నిదినము లక్కడ భక్తులప్రార్థనమున నివసించెను.

త్రికాలవేదిగాన సోమనాథుఁడు పిడుపర్తి శివరాత్రి కొప్పయ్య మొదలగు శిష్యులఁ బిలిచి "యీదేశ మిఁకఁ గొలఁదికాలమునకుఁ దురుష్కాక్రాంతము గాఁగలదు. మాబోఁటి నియమస్థుల కిక్కడ నుండరాదు. మీకొఱకై యీరాజ్యమున నొకగ్రామము సంపాదించియిత్తును." అని తెలిపి తన శిష్యుఁడును బ్రతాపరుద్రుని మంత్రియు నగునిందుటూరియయ్యన్నను బిలిచి, యాయనమూలమున దోకిపర్తి నగ్రహారముగాఁ బడసి, యందు శిష్యులతోఁ గొంతకాలము వసియిం

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెను. పదపడి యాతఁడు "నాకు వార్ధకము గదిసెను. ఇఁక బాహ్యకర్మములు మాని సమాధిస్థితిని బడయుదు"నని శిష్యులకుఁ దెలిపి యాంధ్రదేశమువీడి కర్ణాటదేశమున శివగంగాక్షేత్రము చేరువను గల 'కలికె'మను నగ్రహారమునకుఁ జేరెను. అక్కడ నొక సమాధి గల్పింపఁజేసికొని యందు దిట్టముగా విభూతిఁ బోయించి దానిపైఁ గూర్చుండి తన శరీరమును గావ శిష్యులను నియమించి యాయతప్రాణుఁడయ్యెను. కొంతకాలమునకు శివుఁడు ప్రత్యక్షమై కైలాసమునకుఁ గొంపోయెద రమ్మనియెను. "సమాధిని దెఱచి యితరు లెఱుఁగకుండఁ గొంపోయెదవేని సమాధిని వీడి సోమనాథుఁ డెక్కడికేని పాఱిపోయె నందురు. సమాధిని దెఱవక కొనిపోయెదవేని సమాధిలో నాతఁడు క్రుళ్లిపోయెనందురు. ఈ రెండపవాదములును బుట్టకుండ నన్నుఁ గొంపొమ్ము. భవిని జూడ నను నానియమము దప్పిపోకుండునట్లును, భూమిజనులు నీరూపులో నారూపును జూచునట్లును, నాకుఁ బ్రియమయిన నందిరూపును స్ఫటికమయముగాఁ దాల్చి తద్గర్భమున నన్నుఁ జేర్చుకొని లోకులకు సందేహము దీఱునట్లు నా సమాధిపైఁ గొంత దడవు కానవచ్చి భక్తజనులు ప్రస్తుతింపఁగా నన్ను నీ లోకమునకుఁ గొనిపొమ్ము" అని ప్రార్థించెను. అంగీకరించి శివుఁ డట్లే యాచరించెను."

పయివిషయములు సోమనాథుని శిష్యున కాఱవతరమువాఁడు చెప్పినవి. ఈ చెప్పినవాఁడు క్రీ. ౧౪౮౦ కిఁ దర్వాతివాఁడు. ఇవిగాక సోమనాథుని కృతులను బట్టియుఁ దత్కాలమువారగు మఱికొందఱు కవుల కృతులనుబట్టియుఁ గూడ సోమనాథుని చరిత్రము గొంత గుర్తింపనగుచున్నది. వాని నిఁకఁ బరిశీలింతము:

సోమనాథుని కాలము

పిడుపర్తి బసవన కాకతీయప్రతాపరుద్రుని కాలమున సోమనాథుఁడు వర్తిల్లెనని చెప్పినాఁడు. ప్రతాపరుద్రుఁడనిపేరు క్రీ. ౧౨౯౨ నుండి ౧౩౨౬ దాఁక నంధ్రదేశమును బరిపాలించిన ప్రతాపరుద్రదేవునకే చెల్లుచున్నది. క్రీ. ౧౧౩౨ నుండి ౧౧౯౮ దాఁక రాజ్యమేలినవాఁడు కాకతీయరుద్రదేవుఁడు వేఱొకఁ డున్నాఁడు. ఈతఁడు ప్రతాపరుద్రదేవుని యమ్మమ్మతండ్రి యగు గణపతిదేవునికిఁ బెద్దతండ్రి. ఈతనిఁ బ్రథమప్రతాపరుద్రుఁడని సామాన్యముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేఁటివారు గొందఱు పేర్కొనుచున్నారు గాని రుద్రదేవుఁ డనియే యాతనిపేరు. పిడుపర్తి బసవన్న పేర్కొన్నవాఁడు క్రీ. ౧౨౯౨ నుండి ౧౩౨౬ దాఁక రాజ్యమేలిన ప్రతాపరుద్రదేవుఁడు కావలెను. "ఇఁక నల్పకాలములో రాజ్యము తురుష్కాక్రాంతము గానున్నది." అని సోమనాథుఁ డన్నాఁడన్న బసవన్నరచన కాతఁడయినచో నిర్వాహ మేర్పడును.

మఱియుఁ బ్రతాపరుద్రుఁ డొసఁగిన దోకిపఱ్ఱగ్రహారము కొంతకాల మయినపిదప సోమనాథుని శిష్య సంతతియగు తమపూర్వులకుఁ జెల్లక పోఁగా సోమనాథుని శిష్యుఁడయిన శివరాత్రి కొప్పయ్య మనుమఁడగు సోమయ్య ప్రౌఢ రాయలచేత నాయగ్రహారమును బునఃప్రతిగ్రహము గాంచెననికూడ స్వవంశ వృత్తాంతమునఁ బిడుపర్తి బసవన చెప్పుకొన్నాఁడు. ప్రౌఢరాయఁడు క్రీ. ౧౪౩౦ వఱకుఁ బరిపాలించెఁగాన యాతనిచే నగ్రహారముఁ బడసినవానితాత క్రీ. ౧౩౨౬ దాఁక రాజ్యమేలిన ప్రతాపరుద్రదేవుని కాలమున నున్నవాఁడే కావలెను.

మఱియు క్రీ. ౧౧౬౮ వఱకు జీవించియున్న బసవేశ్వరునియు, నటు తర్వాతఁ గొలఁదిదినములకు లింగైక్యమందిన మల్లికార్జునపండితారాధ్యులయుఁ జరిత్రములను గథాకోవిదులయిన వృద్ధులవలన విని బసవపురాణమును, బండితా రాధ్యచరితమును నద్భుతోత్తరము లయిన మాహాత్మ్య ప్రశంసలతో రచియించిన సోమనాథకవి బసవేశ్వరునకును, బండితారాధ్యునకును నూఱు నూటయేఁబది యేండ్లకుఁ దర్వాతివాఁడగుననుటయే సంగతముగా నుండును. పయిసాధనము లనుబట్టి చూడఁగా సోమనాథుఁడు ప్రతాపరుద్రదేవుని కాలము (౧౨౯౨-౧౩౨౬) వాఁడే యగుననిపించును. కాని యింతకంటెఁ బ్రబలము లయిన ప్రమాణములు గొన్ని సోమనాథుఁడు (ప్రథమ) రుద్రదేవునినాఁటి (౧౧౩౨-౧౧౯౮) వాఁడే యని నిరూపించుచున్నవి.

కర్ణాటభాషలో సోమరాజనుకవి యుద్భటకావ్యమని యొక ప్రబంధమును రచించెను. అం దాతఁడు :

మ. ప్రమథానీకకథార్ణవేందు హరిదేవాచార్యనం ధైర్యనం
సముదంచద్వృషభ స్తవామరమహీజారామనం సోమనం

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విమలజ్ఞాన సుదీపికాస్ఫురితచేతస్సద్మనం పద్మనం
క్రమదిందం బలగొండు పేళ్వెనొసెదా నీకావ్యమం సేవ్యమం.

అని హరిదేవాచార్యుని, వృషభస్తుతి నెఱపిన సోముని, పద్మరసును స్తుతించినాఁడు. ఈ సోమరాజు తన గ్రంథరచనాకాలము నిట్లు చెప్పుకొన్నాఁడు :

మ. జననాథోత్తమ సోమరాజను సిద్ధీ కావ్యం వలం శాలివా
హన శాకాబ్దమదెద్దె సాసిరదనూఱిం సంద నాల్వత్తు నా
ల్కనె యారంజిత చిత్రభానువ వరాశ్వీజోత్సితైకాదశీ
వనజాతారి తనూజవాసరదొ శాద త్తల్ల మంగర్పితం.

శక. ౧౧౪౪ (క్రీ. ౧౨౨౨)లో నది రచితమయ్యెను. పాల్కురికి సోమనాథుఁ డీ కాలమునకుఁ బూర్వుఁడు గావలసియున్నాఁడు. కర్నాటకవిచే స్తుతింపఁబడిన సోముఁడు వేఱొకఁడు గావచ్చుననఁగాదు. వృషభస్తుతి నెఱపిన సోముఁడీతఁడే కాని వేఱొకఁడు లేఁడు. బసవపురాణాది గ్రంథరచనముచే క్రీ. ౧౨౦౦ నాఁటికి సోమనాథుఁడు ప్రఖ్యాతి కెక్కియుండెనని యిది చెప్పుచున్నది.

సోమరాజకవి సోమనాథుని స్తుతించుటచేతనేకాక మఱికొన్ని సాధనముల చేతఁగూడ సోమనాథుఁడు రుద్రదేవునికాలము (క్రీ. ౧౧౯౭ వఱకు) వాఁడనియే యేర్పడుచున్నది.

"జంగమరత్నంబు శరణసమ్మతుఁడు, లింగైక్యవర్తి గతాంగవికారి
పండితారాధ్య కృపాసముద్గతుఁడు, మండితసద్భక్తి మార్గప్రచారి
విలసితపరమ సంవిత్సుఖాంభోధి, నలిఁ గరస్థలి సోమనాథయ్యగారు."

మొదలగు భక్తులను వేఁడి బసవపురాణ కథావృత్తాంతమును దాను దెలిసికొన్నట్లు సోమనాథుఁడు బసవపురాణమునఁ జెప్పుకొన్నాఁడు. మీఁది ద్విపదలలోఁ గరస్థలిసోమనాథయ్య 'పండితారాధ్యకృపాసముద్గతుఁ'డని కలదు. పండితారాధ్యులవారి శిష్యుఁడనియేని, లేక తదనుగ్రహమున జనించినవాఁడనియేని దాని కర్థమగును. తచ్ఛిష్యుఁడనుటే యుక్తతరము. పండితారాధ్యుఁ డనఁగా మల్లికార్జున పండితారాధ్యుఁడే. ఆయన శిష్యుఁడయిన కరస్థలిసోమనాథయ్యకుఁ బాల్కురికిసోమన సమకాలమువాఁడని దీనిపలన నేర్పడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పండితారాధ్యులవారు బసవేశ్వరుని దర్శింపను గళ్యాణకటకమునకుఁ బ్రయాణమై వచ్చుచుఁ ద్రోవలో వనిపురమను గ్రామమున నుండఁగా నాఁటి కెని మిది దినములకుముందు కప్పడిసంగమేశ్వరమున బసవేశ్వరుఁడు లింగైక్య మందెనన్న వార్త వినవచ్చినట్లును, బసవేశ్వరనిర్యాణమునకుఁ బండితారాధ్యుఁడు మిక్కిలి విలపించినట్లును, వనిపురము శంకరయ్య యను భక్తునితో నక్కడ నుండియే శ్రీశైలమున కరిగినట్లును బండితారాధ్యచరిత్రమునఁ గలదు. శ్రీశైల మున కరుగునాఁటికిఁ బండితారాధ్యుఁడు కడువృద్ధుఁడు. శ్రీశైలము చేరిన తరు వాతఁ గొలఁదిదినములకే శివరాత్రి పుణ్యదినోత్సవము జరపి పండితారాధ్యుఁడు లింగైక్యమందెను. బసవేశ్వరుఁడు లింగైక్యమందినపిదప నల్పకాలమునకే (ఒకటి రెండేండ్లలోనే) పండితారాధ్యుఁడును లింగైక్యమందినట్లు పండితారాధ్యచరిత్ర మునుబట్టి గట్టిగా నిర్ణయింప నగుచున్నది. ౧౧౬౮ లో బసవేశ్వరుఁడు లింగైక్య మందెను. ౧౧౭౦ కే పండితారాధ్యుఁడును లింగైక్యమంది యుండును.

ఇట్టి పండితారాధ్యులవారి శిష్యునితో సంభాషించి బసవపురాణకథార్థ ముల నెఱిఁగిన పాల్కురికి సోమనాథుఁడు ౧౧౯౦ ప్రాంతములకంటెఁ దర్వాతి వాఁడయి యుండఁడు. అది రుద్రదేవుని పరిపాలన కాలమేకదా!

మఱియుఁ బండితారాధ్యులవారు లింగైక్యమందినపిదప వారి శిష్యుఁ డైన దోనమయ్య, వారిప్రథమపుత్త్రుఁడైన కేదారయ్యకు లోకారాధ్యపట్టమును గట్టి తా ననర్గళముగా భక్తి రాజ్యమేలుచున్నట్టును, గేదారయ్యయు నలుగురు పుత్త్రులఁగాంచి వంశాభివృద్ధితో నున్నట్లును బండితారాధ్యచరిత్రమునఁ గలదు. పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర రచనాకాలమునకుఁ బండితారాధ్యుల వారి శిష్యుఁడును బుత్త్రుఁడును, సజీవులై యున్నారని, మనుమలు పేర్వెలయు చున్నారని దీనివలన నేర్పడుచున్నది. సోమనాథుని గ్రంథములలోఁ బండితా రాధ్య చరిత్రము కడపటిది. ఈ సాధనమును బట్టి చూచినను బండితారాధ్యుల లింగైక్యమునకుఁ దర్వాత నిర్వది ముప్పదియేండ్లకే రుద్రదేవుని పాలనకాలము ననే (ఇంచుమించుగా ౧౧౯౦) సోమనాథుఁడు ప్రసిద్ధ గ్రంథకర్త యయి యున్నట్టు స్పష్టమగుచున్నది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోమనాథుని కాలనిర్ణయమున కింకను గొన్ని సాధనములు గలవు. అవి డొంక తిరుగుడుగా నీకాలముననే చేరునవిగా నుండుటచే విడనాడినాఁడను.

ఆఱుపురుషాంతరములకుఁ దర్వాతివాఁడగు పిడుపర్తి బసవన్న గ్రంథము సోమనాథుని గ్రంథములకంటెను దత్సమకాలమువారి గ్రంథములకంటెను బ్రబల ప్రమాణము కాఁజాలదు. బహుకాలమునకుఁ బిదప బసవన్న వినికిళ్లనుబట్టి వ్రాసిన వ్రాఁతలలోఁ గొన్ని తప్పులు దొరలవచ్చును. సోమనాథుఁడు క్రీ.౧౧౯౦ ప్రాంతములవాఁ డనుటయే సిద్ధాంతముగా నిశ్చయింపవలెను.

బసవపురాణ రచనాకాలము

బసవపురాణమున బిజ్జలుఁడు మృతుఁడైన తర్వాత నాతనికుమారులు రాజ్యముకొఱకు యుద్ధముచేసి వారును జనిపోయిరని కలదు.

"అంత రాజ్యార్థమై యని సేసి యతని, సంతానమెల్ల నిస్సంతానమయ్యెఁ
బీఁకఁ గొట్టములలో వెలిఁగె గుజ్జములు, తోఁకల నిప్పులు దొరుగనక్షణమ
కరులును గరులును గన్నంతనెదిరి, పొరిఁబొరిఁదాఁకి జర్ఝరితమై పడియె
బ్రమసి యమాత్యాదిభటవర్గమెల్లఁ, దపులోనఁజచ్చిరి సమరంబు సేసి
బసవని సత్య శాపమునఁగాఁజేసి, పసచెడి కటకంబు వాడయ్యెనంత."

—బసవపురాణము

బిజ్జలునికి సోవిదేవుఁడు, సంకమ, వీరనారాయణుఁడు, సింఘ్గణుఁడుఁ, వజ్రదేవుఁడు అనువారు కుమాళ్లుండిరి. బిజ్జలుని (క్రీ. ౧౧౬౭) తర్వాత పదు నాలేండ్లకే (క్రీ. ౧౧౮౩) వీరెల్లరు రాజ్యభ్రష్టులై చనిపోయిరి. వీరిలో సోవిదేవుఁడు పదియేండ్లును, సంకమ నాల్గేండ్లును, వీరనారాయణుఁడు, సింఘ్ణణుఁడు, మూఁడేం డ్లును, రాజ్యము చిన్నభిన్నము లగుచుఁ జిన్నదగుచునుండఁగాఁ బరిపాలనము చేసిరి. క్రీ. ౧౧౮౩ నాఁటికి రాజ్యము పూర్తిగా నన్యాక్రాంతమయినది. సోమ నాథుఁ డీ విషయమును బేర్కొన్నాఁడు గాన బసవపురాణ రచనము క్రీ.౧౧౮౩ కుఁ దర్వాతిదగుట స్పష్టము.

పిడుపర్తి బసవన ఓరుఁగంటిలో భక్తులు బసవపురాణముఁ జదువుచుం డఁగాఁ బ్రతాపరుద్రుఁడు వచ్చి వినెనని వ్రాసినవ్రాఁత ప్రతాపరుద్రునిఁగూర్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాక రుద్రదేవునిఁగూర్చి కావచ్చును. రుద్రదేవుఁడు క్రీ. ౧౧౯౮ దాఁక రాజ్య మేలినాఁడు గావున నాకథ యప్పుడు జరిగియుండవచ్చును. సోమనాథుఁడు రుద్రదేవునే ప్రతాపరుద్రుఁ డని భేదము తెలియక చెప్పియుండవచ్చును.

ఆకథ జరగినదే యగునేని బసవపురాణము క్రీ. ౧౧౯౩ కుఁ దర్వాత ౧౧౯౮కిఁ బూర్వము రచితమగును. ఇంచుమించుగా క్రీ. ౧౧౯౦ బసవపురాణ రచనాకాలమని నిర్ణయింపవచ్చును.

సోమనాథుని నెలవు

సోమనాథుని యింటిపేరు పాలుకురికి, పాల్కురికి, పాలకురికి అని మూఁడు రూపములును గానవచ్చుచున్నవి. ఈతఁడు నివసించిన గ్రామము పాల్కురికి యగును. అన్యవాదకోలాహలమని సోమనాథుని పేరనే "సోమనాథలింగ" యను సంబోధనముతో సీసశతకమును రచియించిన శైవుఁడొకఁ డీతఁడు పాల్కురికి గ్రామవాస్తవ్యుఁ డని చెప్పెను. పాల్కురికి గ్రామము నేఁటి నైజాము రాష్ట్రమున నోరుఁగల్లు మండలమునఁ గలదట! సోమనాథుఁడు సిద్ధిపొందిన పిదప నాతనిసమాధిపై 'సోమనాథలింగ'మని శివలింగము ప్రతిష్ఠితమయ్యెనని కొందఱందురు. పాల్కురికిలో సోమనాథలింగము గలదేమోకాని యది యీ సోమనాథుని యనంతర మాతని సమాధిపైఁ బ్రతిష్ఠితమయ్యె ననుట విశ్వాస్యము గాదు. సోమనాథుఁడు సమాధిలో బయలయినది పాల్కురికి గ్రామమునఁ గాదు. కర్ణాటదేశమున శివగంగాక్షేత్రము చేరువనుగల కలికెమను గ్రామమున నాతఁడు సమాధిస్థితుఁ డయ్యెను. పిడుపర్తి బసవన బసవపురాణము, పాల్కురికి సోమనాథపురాణము, కర్ణాటకవిచరిత్రము, మొదలగు గ్రంథము లీ విషయమును రాద్ధాంతపఱుచుచున్నవి.[1]

పాల్కురికి గ్రామమున జనించుటచే సోమనాథున కాయూరి లింగమూర్తి పేరే తల్లిదండ్రులు పెట్టియుండవచ్చును. అక్కడ సోమనాథదేవాలయము, సోమనాథుని పుట్టుకకుఁ బూర్వముననే వెలసియుండవచ్చును.

---

1. పిడుపర్తిబసవన బసవపురాణమున నీ విషయము గానరాదని కొందఱనవచ్చును. అందు "శలిమలఠంగచంగ శివగంగకుఁ జెంగటఁ గల్కె- మన్పురిన్"అని యుండవలసినచోట నచ్చుతప్పు- "శివగంగకుఁ జెంగటఁ గల్గుమత్పురిన్ అని పడినది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోమనాథుని కులగోత్రములు

సోమనాథుఁ డారాధ్యబ్రాహ్మణుఁడని పలువురు తలంచిరి. కాని శ్రీ బండారు తమ్మయ్యగా రితఁడు జంగముఁ (జంగమకులమువాఁ) డని వ్రాసిరి.[1]

వారి యభిప్రాయముతో నే నేకీభవింపఁజాలకున్నాఁడను. సోమనాథుఁడు బ్రాహ్మణుఁడే యని నేను దలంచుచున్నాఁడను పండితారాధ్యచరిత్రము, చతుర్వేదసారము, బసవరాజీయము మొదలగు సోమనాథుని గ్రంథములను బరిశీలించినచో సోమనాథుని బ్రాహ్మణత్వము సందేహింపరానిదిగా గోచరించును. మంచి శిష్టాచార సంపత్తిగల బ్రాహ్మణునకే యెఱుకపడఁదగిన విషయములెన్నో పయి గ్రంథములందుఁ గలవు. వానిలో వేదమంత్రము లుదాహృతములయినవి. వేదభాష్యము లుద్ధృతములయినవి. వైశ్వదేవాది శ్రౌతకర్మల రహస్యము లెన్నో విమర్శింపఁబడినవి. ఆనాఁ డిట్టి విషయము లబ్రాహ్మణుల కందరానివిగా నుండెడివి. పండితారాధ్యచరిత్రమున "నలిఁ బాల్కురికిసోమనాథుండనంగ, వెలయువాఁడను జతుర్వేదపారగుఁడ" అనుట యాతని బ్రాహ్మణత్వము నుద్ఘోషించుచున్నది. బ్రాహ్మణేతరుఁడు వేదమును జదువరాదనుటకుఁ బ్రమాణములను సోమనాథభాష్యమున సోమనాథుఁడే యుదాహరించియున్నాఁడు.[2]

పండితారాధ్య చరిత్ర కృతి శ్రోతయగు పాల్కురికి సూరనామాత్యుని సోమనాథుఁ డిట్లు సంబోధించుచున్నాఁడు:

"పరమపవిత్ర! యాపస్తంబసూత్ర!
హరితసగోత్ర! విద్యాపుణ్యగాత్ర!.......
మచ్చికనాముద్దుమఱఁది వీవనియు
నెచ్చెలికాఁడవు నీవె కాకనియు"

---

1. ఆంధ్రపత్రిక యుగాది సంచిక, దుందుభి సంవత్సరము; పుట 144 చూచునది.

2. ప్రసాదస్థలమాహాత్మ్యప్రకరణమున :- అశుద్ధాత్మా శుచిర్లోభా న్మద్భుక్తం పావనం వరమ్, భక్షయ న్నాశ మాప్నోతి శూద్రో హ్యధ్యయనా దివ; శూద్రస్య వేదాధ్యయన మగ్రాహ్యగ్రహణం తథా." ఇత్యాదులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆఱలేని సఖుఁడ ! సూరార్య ! నాముద్దు
మఱఁది ! విన్మిది మహిమప్రకరణము"

సోమనాథునివలె వీర శైవదీక్షితుఁడు గాకుండుటచేఁ గాఁబోలును దన మఱఁదియగు సూరార్యుని యాపస్తంబసూత్ర భారద్వాజ గోత్రము లిట్లు పేర్కొనఁబడియెను. భారద్వాజగోత్రుఁడగు సూరార్యునకు బావమఱఁదియగు సోమనాథుఁడును సూరార్యునివలె బ్రాహ్మణుఁడే యగును. గట్టిగాఁ జుట్టఱికము కానవచ్చుచున్నను నది ఇట్టివరుస కన్నమాటయే యని కొట్టివేయుట సరికాదు. అట్లు కొట్టివేయుటకుఁ జుట్టఱికమునఁ బ్రబల బాధకములు గానరావలెను గదా! ఏమీ ? ఇంటి పేరొక్కటి యగుటచే నిచ్చి పుచ్చుకొను సంబంధ మసంబద్ధమగు ననుట యసంబద్ధము. ఏకగ్రామవాస్తవ్యులగుటచే భిన్నగోత్రులకుఁ గూడ నొక యింటి పేరేర్పడవచ్చును. భిన్నగోత్రు లొకేయింటిపేరు, ఒకేకులము గలవా రసంఖ్యాకులుగా నగపడుచున్నారు. సోమనాథునియు, సూరనార్యునియు నింటిపే రొక్కటగుటచే వారిర్వురు నొక్కవంశమువారే యని నిరూపింపరాదు. ఒక్క వంశమువా రగుదురేని బావమఱఁది వరుసయు దూషితమే యగును.

పలువురు కర్ణాటాంధ్రకవులు సోమనాథుని నారాధ్యనామముతోఁ బేర్కొనిరి. పాల్కురికి సోమనాథపురాణ మాతఁడు బ్రాహ్మణుఁడని, వేమనారాధ్యుని వంశమువాఁడని వాకొన్నది. శైవులయిన బ్రాహ్మణులకే యారాధ్య నామ మానాఁడు చెల్లినది. బసవపురాణ, పండితారాధ్యచరిత్రాదులు పరిశోధింపఁదగునుఁ బెలిదేవి వేమనారాధ్యుఁడు జంగముఁడని (జంగమకులమువాఁడను నర్థమున) వ్రాయుట యవిచారమూలకము. పండితారాధ్యచరిత్రమున బెలిదేవి వేమనారాధ్య చరిత్రము గలదు. వేమనారాధ్యున కొకభూవరుఁడు నమస్కరించెను. ఆతఁ డాశీర్వదింపఁడయ్యెను. ఆ భూవరుఁ డన్న వాక్యము లిట్లున్నవి :

"దండియై నృపకుమారుం డంతఁబోక ...
కొంతభక్తియుఁ దోఁప సంతతాభ్యుదయ
కరులు మహాభక్తవరులు భూసురులు,
హరవేషధరు లఘహరులు చిత్పరులు

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీరన్ని మ్రొక్కఁడు మేలొందుమనక,
యూరకయుండుట యుచితమే పెంపె."

మీఁది ద్విపదలు బెలిదేవి వేమనారాధ్యుఁడు బ్రాహ్మణుఁడని చెప్పుచున్నవిగావా ? 'సోమనాథుని గురువునకుఁ దాతయైన బెలిదేవి వేమనారాధ్యుఁడు జంగముఁడు' అనియు, 'కావున జంగములకు శిష్యుఁడు'......'జంగముఁడుగాక మఱొక్కఁ డెట్లగును ?' అనియుఁ గావించు నాక్షేపము నిలువఁగలదా ? వేమనారాధ్యుఁడు జంగముఁడగుట నిజము కాదుగదా. ఆకారణముచేఁ దత్పౌత్త్రిశిష్యుఁడు సోమనాథుఁడును జంగముఁ డగు ననుటయు దబ్బఱయేకాదా! ఇది 'గజముమిథ్య ; పలాయనమును మిథ్య' యన్న ట్టున్నదిగాదా !

జంగముఁ డయిన పిడుపర్తి సోమన పాల్కురికిసోమనకుఁ గృతిగా బసవపురాణమును జెప్పుటయు, ఆతఁడు సోమనాథునిఁ దనకుఁ గులగురుఁ డనుటయుఁ బాల్కురికి సోమనాథుఁడు జంగముఁ డగుననుట కెట్లు సాధకములో నేనెఱుఁగఁ జాలకున్నాఁడను !

సోమనాథుఁడు బ్రాహ్మణుఁ డయినను శివదీక్షితుఁ డగుటచేఁ దన కుల గోత్రాదికమును జెప్పకొనఁడయ్యెను. తన్నుఁ గన్నతల్లిదండ్రుల పేళ్ల ప్రథమ కృతియగు బసవపురాణమున మాత్రము :

"భ్రాజిష్ణుఁడగు విష్ణురామిదేవుండు
తేజిష్ణువగు శ్రియాదేవి యమ్మయును
గారవింపఁగ నొప్ప గాదిలిసుతుఁడ "

నని చెప్పకొన్నాఁడు. అప్పటికి వారు బ్రదికియుండవచ్చును. వారిప్రోపును సోమనాథుఁడు పడయుచుండవచ్చును. తర్వాతి కృతులలో వారిపేళ్లెత్తనే లేదు.

"ధర నుమా మాతా పితారుద్ర" యనెడు
వరపురాణోక్తినీశ్వరకులజుండఁ
బేరెన్నఁబడిన శ్రీబెలిదేవి వేమ
నారాధ్యులను బరమారాధ్య దేవు
మనుమని శిష్యుండ మద్గురులింగ
ఘన కరుణాహస్త గర్భసంభవుఁడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మును బసవపురాణమున నెన్నఁబడిన,
పెనుపారు జనులకుఁబెంపుడుకొడుక
....
బసవని పుత్త్రిండ బసవ గోత్రుండ."

—పండితారాధ్య చరిత్ర

బసవపురాణమునఁ బేర్కొన్న తల్లిదండ్రుల నిందుఁ బేర్కొనలేదు. వారి యెడ నంతగా గౌరవము గూడఁ జూపలేదు. "పెనుపారు జను" లన్నాఁడు. వారికిఁ "బెంపుడు కొడుక" నన్నాఁడు. ఇట్లు తలిదండ్రులను, గులగోత్రములను బేర్కొనకుండుటకుఁ గారణ మాతనికిఁ దలిదండ్రులు కులగోత్రములు లేక పోవుట కాదుగదా!

ఆకారణము ననుభవసారమున నిట్లు చెప్పినాఁడు:—

"క. భువిలో శివదీక్షితులగు
శివభక్తులపూర్వజాతిఁ జింతించుట రౌ
రవనరకభాజనం బా
శివుఁ బాషాణంబుఁ గాఁగఁ జింతించుక్రియన్.

సీ. "..............................
ధర నుమా మాతా పితా రుద్ర ఈశ్వరః
కులమేవచ" యనియుఁ గలదుగాన
సద్గురుకారుణ్యసంజాతులెల్ల స
గోత్రులనక యన్యగోత్రు లనఁగఁ

ఆ. వె. దగునె యొక్క తల్లిదండ్రుల కుద్భవం
బైన ప్రజలలోన హీనవంశ్యు
లెందుఁ గలుగఁబోదురే శివగోత్రస
త్పాత్ర భక్తిసూత్రపథచరిత్ర."

ఈ పద్యములు శివదీక్షితుఁడగుటచే సోమనాథుఁడు దనజన్మజాత్యాదులఁ బేర్కొన నొల్లఁడయ్యెనని తెలుపుచుండుట లేదా? 'ఈశ్వరుకులజుండ, నీశ్వర పుత్రుండ' నని చెప్పికొన్నను నాతని తలిదండ్రులు వేఱుగాఁ గలరని మనము గ్రహించుచుంటిమి గదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ సంప్రదాయ మొక్కశైవులందేకాక శాక్తులందును గలదు. శాక్తదీక్ష గొన్నవారు పుట్టినప్పుడు తమకుఁ బెట్టినపేరుగాక దీక్షానామమని వేఱొక పేరు ధరింతురు. శైవులకుఁగల గురుకరోదరజనితత్వము వారికిని గలదు. దీక్ష గ్రహణమునాఁటనుండియు జన్మము వే అయినట్లే వారి నిశ్చయమును. వారికిని జాతాశౌచమృతాశౌచాదులు నిషిద్ధములే. ఈ విషయమున శాక్తతంత్రములకు శైవతంత్రములకు సాదృశ్యమే. కాలాముఖపాశుపతాదిశైవు లిట్టినియమములు గలవారే. కాని బసవేశ్వరోపజ్ఞముగా నుద్భూతమయిన వీరశైవము మాత్రము వీరవ్రతముగలదై కొంతవిలక్షణ విధానము గాంచినది. తద్విషయము బసవేశ్వర మతమనుచోటఁ బ్రపంచించి వ్రాయుదును.

సోమనాథుఁడు బ్రాహ్మణుఁడయినను దీక్షితుల సంప్రదాయము చొప్పున జన్మగోత్రసూత్రాదికములను జెప్పకొనకపోయెను. ఇతర విధముల నాతని బ్రాహ్మణత్వము ప్రవ్యక్తమగుచున్నను నీయసమర్థసాధనమును గొని యాతఁడు బ్రాహ్మణుఁడు కాఁడనుట యుక్తమా ?

ఇఁక బసవపురాణమున బ్రాహ్మణులను 'ద్రాటిమాల'లని, 'పచ్చిమాల' లని గర్హింపుటచే సోమనాథుఁడు బ్రాహ్మణుఁడు గానేరఁ డనుటయు నసంగతమే యగును. పయితిట్లు సోమనాథునివిగావు. వీరశైవవివాదములందు బసవేశ్వ రాదుల వాక్కులను సోమనాథుఁ డనుకరించి చెప్పెను. కాని యవి సోమ నాథుఁడు స్వయము నోరారఁ దిట్టినవిగావు. గ్రంథమునఁ బ్రసక్తులగు కథా పురుషుల పనులను, బలుకులను ననువదించినంత మాత్రమున వానిని గ్రంథ కర్త కతకరింపరాదు గదా! బసవపురాణమున బ్రాహ్మణగర్హ యుండఁగాఁ బండితారాధ్య చరిత్రమున బ్రాహ్మణప్రశంస గలదు. మల్లికార్జున పండితా రాధ్యుఁడు బ్రాహ్మణ ధర్మముల నాదరించినవాఁడు గావున నందు సోమనాథున కట్లు వ్రాయవలసెను. బసవేశ్వరుఁడు బ్రాహ్మణధర్మములు గర్హించినవాఁడు గావున బసవపురాణమున నిట్లు వ్రాయవలసెను.

సోమనాథుఁడు బ్రాహ్మణుఁడగుట నిస్సంశయమే. అయినను మనకాలము వారయిన వీరేశలింగముపంతులుగారు, రామమోహనరాయోపజ్ఞముగాఁ బేర్వెల సిన బ్రహ్మసమాజ సిద్ధాంతములమీఁది యభిమానాతిశయముచేతను, తన్మతత త్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానాతిరేకముచేతను వయస్సు చాలఁగాఁ గడచిన పిదప యజ్ఞోపవీతాదికమును ద్యజించినట్లుగా సోమనాథుఁడును బసవేశ్వరోపజ్ఞముగా వెలసిన వీరశైవసిద్ధాంతముమీఁది యభిమానముచే శివభక్తిపారవశ్యముచే గాయత్రీయజ్ఞోపవీతాదికములను, గులమును జాలవయస్సు కడచినపిదప విడనాడినాఁడేమో యని యాతఁడాంధ్రదేశమును విడిచి కర్ణాటదేశమునకుఁ జేరుటనుబట్టి నే నించుక సంశయించితిని. కాని సోమనాథభాష్యమును జూడఁగా నాసంశయమునకు స్థానములేదని యేర్పడెను. గాయత్రీమంత్రము శివపరమనియు ననుష్ఠేయమనియు సోమనాథుఁ డందువ్రాసెను. బసవేశ్వరుని కాలమున వీరశైవమత మాంధ్రదేశమున వేరూన లేదు. బసవేశ్వరునికిఁ దర్వాతఁ జాలఁగాలము గడచిన తర్వాతనే యల్పాల్పముగా నది యాంధ్రదేశము నంటుకొన్నది.

నేఁటి జంగమజాతివారు పాల్కురికి సోమనాథుని కాలమునఁ గూడ నాంధ్రదేశమునఁ గలరన్న నమ్మకము కల్మినిగాఁ బోలును దమ్మయ్యగారు పయివాదముఁ దెచ్చిపెట్టిరి. ఆకాలమున జంగమపదము చరలింగమను నర్థమునఁ గలదేకాని నేఁటి జంగమజాతికి వాచకముగాలేదు. ఈజాతి యప్పటి కింక నేర్పడలేదు.

నన్నిచోడని కుమారసంభవకృతి నందుకొన్న మల్లికార్జునుఁడు పెక్కుచోట్ల జంగమ మల్లికార్జునుఁడని పేర్కొనఁబడెను. కాని, యందే యాతఁడు 'భూసురవంశాద్యుఁడు' ఇత్యాదివిధముల బ్రాహ్మణుఁడనియే ప్రస్తుతుఁడయ్యెను.

బసవపురాణ పండితారాధ్య చరిత్రాదులందుఁ బలుచోట్ల జంగమపదము గానవచ్చును. అది జాతివాచకముగా లేదు. ప్రాచీన శైవగ్రంథములం దెక్కడను జాతివాచకముగా లేదు. ఆకాలమునఁ జరలింగ మను నర్థముననే యది ప్రయుక్తమయ్యెను.

పైఁది చర్చవలన సోమనాథుని బ్రాహ్మణత్వము నిర్వికల్పముగా నిలువఁ గలదని నేను నమ్ముచున్నాఁడను.

సోమనాథుని గురువులు

శ్రియాదేవియు, విష్ణురామిదేవుఁడును నీతనికిఁ దల్లిదండ్రులని యిదివఱకే వ్రాసితిని. ఈతనికిఁ గవితావిద్య నేర్పిన విద్యాగురుఁడు కరస్థలి విశ్వనాథుఁడు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సకృపాత్ముఁడగు కరస్థలి విశ్వనాథు
ప్రకట వరప్రసాదకవిత్వయుతుఁడ.

—బసవపురాణము

"గీ. విమల చిత్రపూర్తి విశ్వేశవరమూర్తి
వినయవర్తి భువన వినుతకీర్తి
విభుకరస్థలంబు విశ్వేశుకారుణ్య
జనిత విమలకావ్యశక్తియుతుఁడ."

—అనుభవసారము

ఈతనికి శివదీక్ష నొసఁగిన గురుఁడు గురులింగార్యుఁడు—

'గురులింగవరకరోదర జనితుండ', 'గురులింగతనూజుండ', 'పే రెన్నఁబడిన శ్రీబెలిదేవివేమ-నారాధ్యుఁడను పరమారాధ్యదేవు, మనుమనిశిష్యుండ మద్గురులింగ-ఘనకరుణాహస్త గర్భసంభవుఁడ.'

పయివాక్యములవలన బెలిదేవి వేమనారాధ్యుల మనుమఁ డయిన గురులింగార్యుఁ డీతని దీక్షాగురుఁడని తెలియనగును. సంస్కృతపండితారాధ్య చరిత్రమునఁగూడ నిట్లేకలదు.

"బెల్దేవి వేమనారాధ్య ప్రశిష్యస్య కృపానిధేః,
గురులింగార్యస్య దయాహస్త గర్భ సముద్భవః."

'మనుమఁ' డనఁగా నాచార్యవంశమున మనుమఁ డని సంస్కృత గ్రంథకర్త గ్రహించెను. కావుననే 'ప్రశిష్యస్య' అనెను.

ఇంకొక గురుఁడు పోతిదేవర—

'కట్టకూరి-పోతిదేవర పదాంబుజ షట్పదుండ'

ఈ కట్టకూరి పోతిదేవర యెట్టివాఁడో యెక్కడివాఁడో యెఱుఁగరాదు.

సోమనాథుఁడు పేర్కొన్న సమకాల భక్తులు

చెన్న రాముఁడు-ఈతఁడు వడగామురామేశుని శిష్యుఁడు; సోమనాథునికిఁ ప్రాణసఖుఁడు. కరస్థలి సోమనాథయ్య - ఈతఁడు పండితారాధ్యుల శిష్యుఁడు;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీశైల త్రిపురాంతకవాస్తవ్యుఁడు. మల్లినాథుఁడు- రెంటాల మల్లినాథుఁడు—ఈతఁడు సీమాలంఘన (పొలమేరదాఁటరాదను నియమము) వ్రతము గలిగి శ్రీశైలముకుమారాచలమునకుఁ దూర్పుదెసను మెట్లు కట్టించి యక్కడనే యున్నవాఁడు. దోచమాంబ—ఈమె శివున కనుదినము నైదు కరవీరపుష్పములర్పించునట్లు వ్రతముపూవి యందొక్కనాఁ డొక్కపుష్పము తక్కువకాఁగాఁ దనకన్నిచ్చి శివునిచే మరలఁ బడసి కీర్తి గన్నదట! గోడగి త్రిపురారి - ఈయన మున్నయదేవయోగికి శిష్యుఁడు; నారయకుఁ గుమారుఁడు; నీలకంఠునికి నన్నగారు; సోమనాథుని యనుభవసారకృతికిఁ బతి. గొబ్బూరి సంగనామాత్యుఁడు—ఈతఁడు మండెఁగ మాదిరాజు (బసవన తండ్రిగాఁడు) శిష్యుఁడు; గొబ్బూరి కధిపతి; బసవపురాణ కృతిశ్రోత. పాల్కురికి సూరనామాత్యుఁడు—ఈతఁడు వీరపోలేశ్వరునికి శిష్యుఁడు; పాల్కురికి సోమనాథునకు ముద్దుమఱఁది; పండితారాధ్యచరిత్ర కృతిశ్రోత.

సోమనాథుని కృతులు

పిడుపర్తి బసవన తన బసవపురాణమున సోమనాథుని కృతుల నిట్లు పేర్కొన్నాఁడు :

"సీ. బసవపురాణంబు, పండితారాధ్యుల
చరితంబు, ననుభవసారమును, జ
తుర్వేదసార సూక్తులు, సోమనాథ భా
ష్యమ్ము, శ్రీరుద్రభాష్యమ్ము, బసవ
రగడ, గంగోత్పత్తిరగడ, శ్రీబసవాఢ్య
రగడయు, సద్గురురగడ, చెన్న
మల్లు సీసములు, నమస్కారగద్య, వృ
షాధిపశతకంబు, నక్షరాంక

గీ. గద్యపద్యముల్, పంచప్రకారగద్య,
యష్టకము, పంచకము, నుదాహరణయుగము
నాది యగు కృతుల్ భక్తహితార్థబుద్ధి
జెప్పె నవి భక్తసభలలోఁ జెల్లుచుండు."

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు బసవపురాణము, పండితారాధ్యచరితము, అనుభవసారము, చతుర్వేదసారము, చెన్నుమల్లు సీసములు, వృషాధిపశతకము, (ఒక) బసవోదాహరణము అనునవి తెల్గుకృతులు. సోమనాథభాష్యము (దీనికే బసవరాజీయ మనియు పేరు), రుద్రభాష్యము, అష్టకము, పంచకము, నమస్కారగద్య, అక్షరాంకగద్య, పంచప్రకారగద్య, (ఒక) బసవోదాహరణము, సంస్కృతభాషలో నున్నవి. కడమవి కన్నడమున నున్నవి. వీనిలో రుద్రభాష్యమిప్పుడు గానరాకున్నది. "సోమనాథ స్తవమని మఱియొకద్విపద స్తవము తెలుఁగుభాషలోనే యీ కవివరుని దొకటి గలదు." అని శ్రీ బండారు తమ్మయ్యగారు వ్రాసిరి. అది యోరుఁగంటిలో ముదిగొండ శంకరారాధ్యులవారిచేఁ బరిష్కృతమై ముద్రితమైన 'మోక్షోపాయ'మను పుస్తకమునఁగల సోమనాథ స్తవమే యగునేని దానికిఁ గర్త పాల్కురికి సోమనాథుఁ డనుట నిరాధారము. దాని ముగింపిట్లున్నది :—

"భక్తులసంగంబు భక్తసద్గోష్ఠి
భక్తులపదసేవ పదపడి చేయ
కరుణ నొసంగవే కైలాసవాస
గురునాథ శ్రీపాలకురికి సోమేశ !"

తద్రచనము సోమనాథుని రచనమువలె లేదు. తమ్మయ్యగారు పేర్కొన్న సోమనాథ స్తవ మింకొకటి కలదేమో ! సోమనాథుని గ్రంథములనెల్లఁ బఠనపాఠనాది ప్రచారమునకుఁ దెచ్చినవాఁడు, తచ్ఛిష్యపరంపరలోనివాఁడు నగు పిడుపర్తి బసవన్న యాగ్రంథమును బేర్కొనలేదు.

కర్ణాటకమున సోమేశ్వరశతక మొకటి యీతనికృతిగాఁ జెప్పఁబడునది గలదు. దోషభూయిష్ఠమగు నా శతకము పాల్కురికి సోమనాథుని కృతిగా విశ్వసింపఁజాలమని కర్ణాటవిద్వాంసు లనుచున్నారు. కర్ణాటకవిచరిత్రకారులును నా శతకము సోమనాథుని రచనమగుటనుగూర్చి సంశయించిరి. అష్టకములను, పంచకములనుగూడఁ బరిగణించిన పిడుపర్తిబసవన యీశతకము సోమనాథుని రచనమే యగునేని పేర్కొనక విడువఁడు. "సోమేశ్వరా"యని సంబోధనము మకుటముగాఁ గల యాశతకము సోమనాథుని శిష్యపరంపరలోనివాఁ డితరుఁడు రచియించినదయియుండవచ్చును. సోమనాథునిఁ బ్రస్తుతించునది అన్యవాదకోలాహల మని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నామాంతరముగల సోమనాథలింగశతకము గలదు. అదికూడఁ గర్తృనామ రహితమే. కొందఱు దానినిగూడ సోమనాథునికృతినిగాఁ దలంచిరి.[1] అదిపొరఁబాటు. మఱియుఁ గర్ణాటకవిచరిత్రమున నీతఁడు 'సహస్రగణనామములు'. 'శీలసంపాదనము' అను కర్ణాటగ్రంథములనుగూడ రచియించినట్లు వ్రాయఁబడెను. పండితారాధ్యచరిత్రలో సోమనాథుఁడు గణసహస్రనామస్తవముఁ జేర్చెను. కర్ణాటకవులు దానిని బేర్కొనుటనుబట్టి కర్ణాటకవిచరిత్రకారు లాగ్రంథము వేఱుగాఁ గర్ణాటమున రచితమైన ట్లూహించిరి. మఱియుఁ గన్నడకవిచరిత్ర మిట్లు చెప్పుచున్నది : "భైరవేశ్వరకావ్యపుఁ గథాసూత్ర రత్నాకరమున నిట్లు గలదు. సోమనాథుఁడు జ్యోతిర్మయ శాంభవీజ్ఞాన దీక్షాబోధలోని పరమరహస్యార్థమును సంగయ్య యను శరణునికి నూటయఱువది వచనములలో సంగ్రహించి యుపదేశించెను" దీని యాథార్థ్యము మన కెఱుఁగరాదు.

కృతుల వివరణము

బసవపురాణము—ఇఁకముందు దీనిఁగూర్చి విపులముగా వివరణముండును.

పండితారాధ్యచరిత్రము—ఇందు మల్లికార్జున పండితారాధ్యుని చరిత్రము వర్ణితమయినది. ఇది బసవపురాణమువంటి ద్విపదకృతి. గ్రంథస్వరూపమునందును, కవితాగౌరవమునందును బసవపురాణముకంటె గొప్పది. బసవపురాణమునఁ జెప్పఁబడని శివభక్తులకథ లిందుగలవు. అందుఁ జెప్పఁబడనిది బసవేశ్వరచరిత్ర మిందుఁ గొంత గలదు. గురురాజకవి దీనిని సంస్కృత భాషలోనికిఁ బరివర్తించినాఁడు. అది కొంత ముద్రితమయినది. శ్రీనాథకవిసార్వభౌముఁడు దీనిని బద్యప్రబంధముగా రచియించినాఁడు. అది నేఁడు గానరాకున్నది.

చతుర్వేదసారము— ఇందు శివపారమ్యము ప్రతిపాదితమయినది. పండితారాధ్య చరిత్రమునను, సోమనాథభాష్యమునను జెప్పఁబడిన యుక్తులే, ఉదాహృతములయిన శ్రుతిస్మృతిపురాణాదులే యిందును సీసపద్యములలోఁ

---

1. కర్ణాటకవిచరిత్ర, దానినిబట్టి కం.వీరేశలింగము పంతులుగారును.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జక్కఁగాఁ బొందికగాఁ జెప్పఁబడినవి. నాలుగువందల సీసపద్యము లిందు గలవు. ప్రతి పద్యమును బసవసంబోధనముతో ముగియుచున్నది. పండితారాధ్యచరిత్ర మున నీకృతి పేర్కొనఁబడినది.

అనుభవసారము—ఇది చిన్న పద్యకృతి; గురుభక్తిమహిమ, శివ పూజా విధానము, భక్తలక్షణము, జంగమసేవ, ఇష్టలింగార్పణము, షట్స్థల వివరణము మొదలగు శైవధర్మము లిందుఁ దెలుపఁబడినవి.

చెన్నమల్లుసీసములు—ముప్పదిరెండు సీసపద్యములు. షట్స్థలవైభవ మిందుఁ బ్రశంసింపఁబడినది. 'చెన్నమల్లు' అను మకుటముతో నీసీసపద్యములు ముగియుచున్నవి.

వృషాధిపశతకము—"బసవా బసవా బసవా వృషాధిపా" అనుమకుట ముతో నిందుఁ బ్రతిపద్యమును ముగియుచున్నది. ఈ వృత్తశతకమున బసవ పురాణకథాసార మెల్లఁగలదు. బసవేశ్వరప్రస్తుతి గలదు. పెక్కు పద్యములు శబ్దచిత్రము గలవి. సంస్కృత ద్రవిడ మణిప్రవాళ కర్ణాట మహారాష్ట్ర భాషల పద్యములు గూడ నిందుఁ గలవు.

ఇవి ముద్రితములైన యాంధ్రగ్రంథములు.

బసవోదాహరణము—ఇది యముద్రితము.

ఆది :

ఉ. శ్రీగురులింగతత్పరుఁ డశేషజగన్నిధి శుద్ధతత్త్వసం
యోగసుఖప్రపూర్తి వృషభోత్తమమూర్తి యుదాత్తకీర్తి ది
వ్యాగమమార్గవర్తి బసవయ్య కృపాంబుధి మాకు భక్తిసం
భోగములం బ్రసాదసుఖభోగములం గరుణించుఁ గావుతన్.

కళిక : వెండియుఁ ద్రిభువన వినుతిసమేతుఁడు
మండిత సద్గుణ మహిమోపేతుఁడు
సురుచిరశివసమ సుఖసంధానుఁడు
పరమపరాపర భరితజ్ఞానుఁడు
విదితానందా న్వితమనస్కుఁడు
సదమలవిపులవిశాలయశస్కుఁడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంతము :

ఉ. నీవు దయాపయోనిధివి నిన్ను నుతించినఁ గల్గు భక్తి నీ
చే వరవీరశైవరతి చేకుఱు నీకయి యిత్తుఁ గబ్బముల్
నీవలనం గృతార్థత జనించును నీకు నమస్కరింతు నా
భావమునందునుండి ననుఁబాయకుమీ బసవయ్య, వేఁడెదన్.

ఇఁక సంస్కృత గ్రంథములు :

సోమనాథ భాష్యము—దీనికే 'బసవరాజీయ' మని నామాంతరము. ఇది యిర్వదియైదు ప్రకరణములు గలది. శైవసంప్రదాయము లిందు వివరింపఁబడినవి. ఇందు గాయత్రీమంత్రము శివపరమని నిరూపింపఁబడినది. లింగార్చనా ప్రాధాన్యము చెప్పఁబడినది. వైదికాచారగర్హణము గానరాదు సరిగదా దాని ప్రాధాన్యముగూడ గూఢ నిందుఁ బ్రతిపాదితమయినది. శ్రుతిస్మృతి పురాణాగమాదులనుండి పెక్కుశ్లోకము లిం దుద్ధృతములయినవి. హరదత్తాచార్యుల చతుర్వేద తాత్పర్యసంగ్రహముననుండి యిందుఁ బెక్కుశ్లోకము లుదాహృతములయినవి.

రుద్రభాష్యము :—యజుర్వేదమందలి రుద్రాధ్యాయమున కిది భాష్యమయి యుండును. నేఁ డిది గానరాకున్నది.

ఇవి ముద్రితములు.

ఈ క్రింది గ్రంథము లముద్రితములు.

బసవోదాహరణము— ఇది బసవేశ్వరస్తుతి రూపమయినది. సరళమయిన రచనతో హృద్యముగ నున్నది.

ఆది :

అపిచ పురాతననూతనశివగణపాటోదకపరిలసదభిషేకః;
క్షపితవిపల్లవపల్లవజంగమ లింగసమర్చననిచితవివేకః.

అంతము :

య స్సంగీతనిధి, ర్యమాహు రభవం, యే నార్చితం సూనృతం,
యస్మై స్వస్తి, యత స్తదీయ ముదభూ, ద్యద్వీరశైవవ్రతమ్;

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యస్యాపాంగసహోదరీచ కరుణా, యస్మిన్ మహత్త్వాదికం
స త్వం త్రీణి జగంతి పాహి బసవామాత్యేశచూడామణే!

నమస్కారగద్యము—ఆది :

శ్లో. శ్రీకంఠోద్భవవేదచోదితలసద్వీరవ్రతప్రక్రియా
చారాదేశకదేశికాయ భువనస్తుత్యాయ సత్యాయచ;
....
సాక్షాచ్ఛ్రీవృషభాధిపాంశబసవాధీశాయ తస్మై నమః
అపిచ శ్రీప్రమథేంద్రాయ నమో
వ్యపగత... . ...

అంతము :

మఘవత్ప్రణుతపదాబ్జాతాయ దాతాయ
విఘసత్రితయసుఖోద్ధరణాయ శరణాయ;
కుసుమశరరిపుభక్తవృషభాయ వృషభాయ
బసవాయ తే నమస్తే నమస్తే నమః.

శ్లో. సరసనమస్కృతి గద్యం వరపదమణిఖచితవాక్సువర్ణాభమ్;
అష్టోత్తర శతకుసుమం రచితం పాల్కురికి సోమనాథేన.

పంచప్రకార గద్యము—ఆది :—

శ్లో. స్వస్తిశ్రీ ప్రమథాన్వయోత్తమ శిలాదశ్రీమునీంద్రాత్మజ
శ్రీకంఠప్రతిబింబమూర్త యనఘ శ్రీనందినాథప్రభో;
తస్యాంశోద్భవ దండనాథబసవ శ్రీనామధేయప్రభో
త్వత్కారుణ్యతరంగితం మయి సదా సంక్షిప్యతా మీక్షణమ్.

జయజయ బసవ శ్రీమన్మహావృషభేంద్రాపరావతార నిసహచిత వీర మాహేశ్వరాచారసార ప్రమథగణాలంకార జగత్త్రియాధార దేవా! బసవా!

అంతము :

జయశివరంజన, జయభవభంజన, జయకరుణాకర, జయసురభీకర, జయగత దూషణ, జయబుధభాషణ, జయగుణరాజిత, జయగణపూజిత, జయజయశ్రీ బసవదండనాథ నమస్తే.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్షరాంకగద్యము—ఆది :

అపిచశివశృంగార, ఆదిపథవిస్తార, ఇహపరసుఖాధార, ఈషణత్రయ దూర, ఉద్ధతగుణోపేత, ఊర్ధ్వరేతోజాత .....

అంతము :

శమితవిషయోద్రిక్త, షడ్వర్గనిర్ముక్త, సహజజంగమభక్త, హరగణహిత చ్ఛత్ర, శలితకీర్తికళత్ర, క్షరవిముఖనిజగాత్ర, అక్షరస్తుతిపాత్ర, శివకరజ బసవదండనాథ నమస్తే.

అకారాదిక్షకారాంత మకరో దక్షమాలికామ్ ;
ప్రసాదీ సోమనాథార్యో బసవస్య కృపానిధేః.

అక్షరాంకశ్లోకములును గలవు.

అష్టోత్తరశతనామగద్యము—ఆది :

శ్రీసద్గురు బసవేశ నమస్తే, సామయభవనిర్నామ నమస్తే,

అంతము :

ఆద్య నమస్తే, వేద్య నమస్తే, తత్త్వ నమస్తే, చిత్త్వ నమస్తే,
భావ నమస్తే, భావి నమస్తే, సద్గురుబసవస్వామిన్ నమస్తే.

వృషభాష్టకమ్—ఆది :

పక్షీంద్రవాహనతపోబలసాధనీయ
సర్వేశ్వరోల్లసిత వాహనలాల్యమాన !
కాపాలిరూప సముపేత పునీతదృష్టే
శ్రీ వజ్రశృంగ వృషభాధిపతే నమస్తే !

అంతము :

పాల్కుర్కి సోమరచితం వృషభాష్టకం యః
స్తోత్రం శృణోతి పఠతే హరినిశ్చితార్థమ్;
సోఽథాశుయాతి వృషభాధిపతేః ప్రసాదా
ల్లబ్ధాద్ విశుద్ధపదభక్తిఫలా దభీష్టమ్.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచరత్నములు—ఆది :

ప్రియతమశివభక్తా బిందునాదానురక్తా
మయి భవ శివయుక్తా హారహీరప్రభాక్తా ;
నియమితసకలాంగా నీలకంఠప్రసంగా
నయతు బసవలింగాధీనభక్తిక్రియాంగా.

అంతము :

శ్రీమతే వృషభేంద్రాయ సోమనాథేన ధీమతా,
పంచరత్నం కృతం స్తోత్రం జ్ఞానవైరాగ్యభక్తిదమ్.

బసవాష్టకము—ఆది :

జయజయ బసవాంశా సత్యసద్భక్తివాసా
జయజయ శివగోత్రా సత్ప్రసాదైకపాత్రా ;
జయజయ భవదూరా శాశ్వతైకాంగవీరా
జయజయ బసవాఖ్యా సంవిదాశ్చర్యసౌఖ్యా.

అంతము :

బసవాష్టక మిదంపుణ్యం సర్వపాపప్రణాశనమ్;
యః పఠే చ్ఛృణుయా ద్వాపి శివలోకే మహీయతే.

కడమ కన్నడ రగడల కాద్యంతములు చూపకుండెదను.

సోమనాథుని పేరఁ గల కృతులు

పిడుపర్తిబసవన పద్యబసవపురాణమును సోమనాథునిపేర నంకితముచేసినాఁడు. దానిఁగూర్చి యింతకుముందుఁ గొంతప్రస్తావము జరగెను. అన్యవాద కోలాహలమని పేరుగల సోమనాథలింగశతక మీతనిపేరనే కలదు. అందు సోమనాథస్తుతియును, శివపారమ్యప్రతిపాదనమును, మతాంతరగర్హణమును గలవు. అది కర్ణాటకమనను గలదట. వీరశైవకవులెల్లరు సోమనాథుని స్తుతించిరి. కర్ణాటకభాషలో వీరశైవకృతులు పెక్కులు గలవు. కావునఁ నందుఁ బలువురు కవు లీతనిఁ బ్రస్తుతించిరి. వీరశైవు లీతని మతప్రవర్తకులలోఁ బ్రస్తుతింతురు. ఈతఁడు భృంగీశునియవతారమని వారినమ్మకము. ఈతఁడు బసవేశ్వరునియుఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బండితారాధ్యునియుఁ జరిత్రముల రచించినట్లే యీతని చరిత్రమును బాల్కురికి సోమనాథపురాణ మనుపేరఁ గర్ణాట భాషలో విరక్తతోంటదార్యుఁడనుకవి రచియించినాఁడు. ఆతఁడు క్రీ. ౧౫౬౦ ప్రాంతములవాఁడు.

పాల్కురికి సోమేశ్వర పురాణము — ఇందు సోమనాథుని చరిత్రమును బ్రధానముగాఁ జేసికొని సోమనాథుని సమకాలమువా రగు రెంటాల మల్లినాథుఁడు, పాల్కురికి సూరామాత్యుఁడు మొదలగువారియు, నింకను బ్రాచీనులగు మఱిపెక్కురయుఁ జరిత్రములను, శివలీలలను గ్రంథకర్త వర్ణించినాఁడు. సోమనాథచరిత్ర మిం దల్పముగానే కానవచ్చును. ఉన్నదానిసార మిది :

"సోమనాథుఁడు వేమనారాధ్యవంశమువాఁడు; పాల్కురికి గ్రామవాస్తవ్యుఁడు; గురులింగార్యునకు మంగళాంబకుఁ బుత్త్రుఁడు (ఈతఁడు దీక్షావంశమునఁ దలిదండ్రులపేళ్లు చెప్పినాఁడు.) ఓరుఁగంటి ప్రతాపరుద్రునిచే నారాధితుఁడయినాఁడు. (పిడుపర్తిబసవన చెప్పినకథనెల్ల నీతఁడును జెప్పినాఁడు). అప్పుడు చక్రపాణి రంగనాథుఁ డనువైష్ణవునితో సోమనాథునకు మతవిషయమునఁ దగవు వాటిల్లెను. ఆశైవుని దర్శింపఁడుగాన సోమనాథుఁడు తెరచాటుననుండి వాదముచేయ నంగీకరించెను. కాని యావైష్ణవుని జయించుటకు సోమనాథుని పుత్త్రుఁడగు చతుర్ముఖబసవేశ్వరుఁడే తలపడెను. వా రిర్వురకును గొప్పవాదము జరగెను. రంగనాథుఁ డోడిపోయెను; పరాజయదుఃఖముతో నా రంగనాథుఁడు శ్రీశైలమార్గముననే తిరిగిపోయెను. శ్రీశైలమల్లికార్జునునిఁ జూడక ద్వేషబుద్ధితోడనే యరిగెను. ఆశివద్వేషముచే నాతనికిఁ గన్నులు గ్రుడ్డివయ్యెను. అహోబలమున కరిగి యాతఁడు నరసింహస్వామిని బ్రార్థించెను. ఆ స్వామివలన స్వప్నమున శివాధిక్యబోధమును బడసి లజ్జితుఁడై తిరిగి శ్రీశైలమునకు వచ్చి మల్లికార్జునుఁ బ్రార్థించెను. ఒక్కకన్ను వచ్చెను. పరమానంద భరితుఁడై శ్రీశైలమల్లికార్జునుని బహువిధములఁ బ్రస్తుతించెను. పదపడి పాలుకురికికి వచ్చి సోమనాథుని దర్శించి యపచారము క్షమింపఁ బ్రార్థించెను. సోమనాథుఁ డనుగ్రహించెను. రెండవకన్నును వచ్చెను. రంగనాథుఁడు శైవదీక్షనొసఁగుమని సోమనాథునిఁ బ్రార్థించెను. పుత్త్రుఁడగు చతుర్ముఖ బసవేశ్వరునిచేత సోమనాథుఁ డాతని శివదీక్షితుని జేయించెను. రంగనాథుఁ డప్పుడు వీరభద్రవిజయ శరభ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరిత్రాదులను రచియించి గురుపాదముల కర్పించెను. తరువాత సోమనాథుఁడు కర్ణాటదేశమునఁ గలికె మను నగ్రహారమునకుఁ బోయి సమాధిస్థుఁడై లింగైక్య మందెను.

ఇందుఁ బ్రధానము, నపూర్వముగాఁ గానవచ్చుచున్నది చక్రపాణి రంగ నాథుని విషయము.

ఈపాల్కురికి సోమనాథపురాణమే కాక కర్ణాటకృతి యగు గురురాజ చరిత్రముగూడ నీచక్రపాణి రంగనాథునిచరిత్రమును జెప్పుచున్నది. ఈ తొంటె దార్యకవి చెప్పినట్టే యాగురురాజచరిత్రకర్త సిద్ధనంజేశకవియు రంగనాథుని యోటమిని జెప్పినాఁడు. 'పీఠభద్రవిజయము' 'శరభలీల' యను గ్రంథములనే కాక యాతఁడు శ్రీగిరినాథవిక్రమ మని యేనూఱు సీసపద్యముల తెలుఁగు గ్రంథ మునుగూడ రచించెనట! దానినే సంస్కృతమునఁ గూడ రచించెనట! ఆ కవి యిట్లు చెప్పుచున్నాఁడు :

శ్రీశైలభర్తకును సీసంబులేనూఱు
లేసప్పపద్యంగ ళెంటుసావిరగళుం
భాసురద దండకం సాహస్ర తారావళియు నాల్కు లయగ్రాహియు
ఆశతకవృత్తగళు దోధకం సావిరవు
భాసురదతోటకం నూఱు రగళెగ ళెదు
ఘాషిసిద మత్తకోకిల మూఱు సాసిరం గీతియం తాఱునూఱు.
సరసమంజెర వెంటు కందంగళైనూఱు
విరచిసిదకృతియు మూవత్తాఱు గద్యగళు
నిరువ మూవత్తాఱు పుభయశతకం వొప్పు మిగిలు సర్వేశనిమగె.

ఈతని తెలుఁగు కృతియగు శ్రీగిరినాథ విక్రమముగాని, తక్కిన కర్ణాట కృతులుగాని నేఁడుగానరాకున్నవి. కాని యీతనికృతియే యనఁదగినదిగా 'నయన రగడ'యని నామాంతరముగలది 'శివభక్తిదీపిక'యనుకృతి కలదు. పరిశీలింపఁగా నాకృతి సోమనాథపురాణ గురురాజచరిత్రములు చెప్పినకథనే నిరూపించునదిగాఁ గానవచ్చినది. ఆకృతిలోని పట్టులను గొన్నింటిని జూపుచున్నాఁడను. అదికొన్ని వందల చరణములుగల రగడ.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. శ్రీపార్వతీశుఁ జూడక
పాపాత్ముఁడ నగుచుఁబోవఁ బథమునఁ జక్షుల్
దీపించు దృష్టి దొలఁగిన
శ్రీపతి నడఁగంగఁజెప్పె శివుఁ గర్తనుగాన్.

౮౯ ద: శ్రీశైలవల్లభుని శిఖరంబుఁ బొడగంటి
కాశీపురాధీశు గౌరీశుఁ బొడగంటి
మహినొప్పు శ్రీశైలమహిమ నేఁ బొడగంటి,
బహువేద శాస్త్రముల్ ప్రణుతి సేయుటఁగంటి
భూలోకకైలాస పురమనఁగఁ గనుఁగొంటి
ఫాలాక్షుఁ డిచ్చోటఁ బాయకుండుటఁగంటి
ధృతిఁ దూర్పుమొగసాలఁ ద్రిపురాంతకముఁ గంటి

....

పర్వతలింగంబుఁ ప్రాణేశుఁ డని కంటి
పర్వతేశ్వరుహృదయ పద్మనిలయునిఁ గంటి

....

భక్తు లప్రతిహతప్రతిభమతులని కంటి
భక్తులకుఁ బ్రత్యర్థిపరులు లే రనికంటి
భక్తు లాపదలచేఁ బట్టుపడరని కంటి

....

శివభక్తిదూషకులు చిరపాపులని కంటి,
శివభక్తిదూషకులు చెడిపోదురని కంటి

....

త్రిభువనము భక్తులకుఁ దృణకణంబని కంటి
సభలందు భక్తులకుఁ జయవాదమని కంటి

....

గౌరీశుఁడే సర్వకర్తగాఁ బొడగంటి
కారుణ్యమున శివుఁడు గనిపించెనని కంటి

....

బహుపాపములు నన్నుఁ బట్టువిడుచుట గంటి
నయముగా నయనములు నాకీయఁ బొడగంటి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భయభక్తులను భర్గుపాదములు పొడగంటి
నిది పుణ్యమని కంటి నిది గణ్యమని కంటి
నిది యోగమని కంటి నిది భోగమని కంటి
నిడి ధర్మమని కంటి నిది మర్మమని కంటి
నిది నిత్యమని కంటి నిది సత్యమని కంటి
నింక శ్రీగిరిఁజేర నేఁ గందునని కంటి
శంకరుని కృపవడయు సమయ మిదియని కంటి
నింక నాయెత్తు కృతు లిత్తునని పొడగంటి
నింకఁ గృతిసెప్ప నాకేమి భరమనికంటి
వడిఁ గృతుల్ నాయెత్తు వచ్చునని పొడగంటి
తనర శ్రీరంగకవి దాతయని పొడగంటి
భువిలోపలఁ బ్రసిద్ధ పుణ్యుఁడని పొడగంటి."

*　　*　　*　　*

సోమనాథపురాణ గురురాజచరిత్రములందు రంగనాథుఁడని పేరుండఁగా నీ రగడలో 'శ్రీరంగకవి' యని పేరున్నది. రెండు నొక్కనిపేళ్లే కావచ్చును; ఇది వైష్ణవము వీడినతర్వాతిపేరు గావచ్చును. మల్లికార్జునస్వామిని దర్శింపక పోవుటచేఁ గనులుపోవుట, అట్లు పోవుటకుఁ గారణ మడుగఁగా శ్రీపతి (అహో బలనృసింహుఁడు) శివుఁడే కర్తయని తెలుపుట కృత్యాదిపద్యమునఁ గలదు. సభ లందు భక్తులు జయించుట, శివానుగ్రహమునఁ బోయినకన్నులు మరల వచ్చుట రగడలోఁగలదు.

మఱికొన్ని గాథలు

మఱియు ప్రాచ్యలిఖిత పుస్తకశాలలోని స్థానిక చరిత్రములందును గర్ణాట కవిచరిత్రమునను గూడ నీ క్రింది విషయములు గలవు :

సోమనాథుఁ డోరుఁగంటిలో నుండఁగాఁ బెరుగుకురికిశాస్త్రి, నేతికురికి శాస్త్రియని యిర్వు రాతనితో వివదించిరట; పాలకురికిలోనుండి వచ్చినవారేగదా పెరుగురికి నేతికురికి శాస్త్రులని యవహేళనముచేసి సోమనాథుఁడు వారిని జయించెనట !

గణపుర ప్రభువయిన జగదేకమల్లునిచే సోమనాథుఁడు లింగముద్రతో గొంతభూమిని బడసెనట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోమనాథుని నిష్ఠలు, నియమములు

ఈతఁడు చతుష్షష్టిశీలసంపన్నుఁ డని పలువురు చెప్పిరి చతుష్షష్టిశీలముల వివరణమున కిది చోటుగాదు. 'భవిజన దర్శన స్పర్శ నాలాప వివిధ దానాదాన విషయదూరగుఁడ'నని యీతఁడు చెప్పకొన్నాఁడు. శైవేతరుల (భవుల) మొగములఁ జూడమని శైవులును, వైష్ణవేతరుల మొగములఁ జూడమని వైష్ణవులును వ్రతములు పూనుట గలదు! అట్టివారు నేఁడు నున్నారు!

సోమనాథుని వైదుష్యము

సోమనాథుని పాండిత్యవిశేషము చతుర్వేదసారమునను, పండితారాధ్య-చరిత్రమునను, బసవరాజీయము (సోమనాథభాష్యము) నను గాననగును. వేదములనుండి, పురాణములనుండి శివపారమ్యప్రతిపాదకము లయినవాక్యముల నీతఁడు హెచ్చుగాఁ జూపినాఁడు. వేదములు, వేదభాష్యములు (కొన్నిచోట్ల వేద భాష్యముల ప్రతీకముల నిచ్చినాఁడు. ఆ భాష్యము లెవ్వరివో? విద్యారణ్యభాష్య మప్పటికి పుట్టలేదుగదా!), పూర్వోత్తరమీమాంసలు పురాణములు మొదలుగా మతాచారవిధులకు సంబంధించిన సంస్కృత గ్రంథములనెల్ల నీతఁడు శోధించినాఁడు. శైవమతవ్యాపకులలో నాంధ్రులలో మల్లికార్జున పండితారాధ్యుఁడు, నీతఁడు గొప్ప విద్వాంసులు. ఇతర మతఖండనాదుల పట్టులందు మల్లికార్జున పండితారాధ్యులు శివతత్త్వసారమునఁ జెప్పినయుక్తులనే యీతఁడు వివరించి తన పండితారాధ్యచరిత్రమునఁ జేర్చినాఁడు. బసవేశ్వరుఁడు పరమశైవుఁడై శివభక్తిరసామృతసింధువున నోలలాడిన భక్తాగ్రణియు, గేయకవితా విశారదుఁడును నగును గాని యీ యిర్వురంత గొప్పవిద్వాంసుఁడు గాఁడేమో!

పాండిత్య మిట్లుండఁగా నీతఁడు సంస్కృతాంధ్ర కర్ణాటద్రవిడ మహారాష్ట్రభాషలలోఁ గవితఁ జెప్పనేర్చినవాఁడు. సంస్కృతాంధ్ర కర్ణాట భాషలలో నీతఁడు రచించిన గ్రంథములే కలవు. కాని యీతని సంస్కృతకవిత యంత రసవంతమయినది గాదు. సంస్కృతవచన రచనయు నంత మేలయినదిగాదు. ఆంధ్రదేశమునను, ఆంధ్ర వాఙ్మయమునను గడించిన గౌరవమున కంటె

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోమనాథుఁడు కర్ణాటదేశమునను, గర్ణాటవాఙ్మయమునను హెచ్చు గౌరవము గడించెను. కాని యాతని కర్ణాటరచనములు నంతగొప్పవిగావు. బసవపురాణ పండితారాధ్య చరిత్రలలోఁ బ్రస్తుతులయిన పలువురు భక్తుల చరిత్రము ద్రవిడ మహారాష్ట్ర దేశములందుఁ బ్రఖ్యాతము లయినవి. ఆ భాషల నాతనికిఁ బరిచితి లేకున్నచో నాయాచరిత్రముల నాతఁడు సంధానింపఁజాలఁ బోవును. బసవపురాణమున నొకచోట బ్రౌఢమయిన ద్రావిడకృతినే ప్రపంచి నాఁడు. ఈతని యాంధ్రకవితా నైపుణ్యము, ఆంధ్రభాషా వైశారద్యము, గ్రం విమర్శన ప్రకరణమునఁ బ్రస్తుతింతును. ఈతనికిఁ 'దత్త్వవిద్యాకలాపకవి సార' 'అన్యవాదకోలాహల' 'ప్రత్యక్షభృంగీశావతార' బిరుదములు గల కర్ణాటకవి చరిత్రకారులు వ్రాసిరి. ఆంధ్రగ్రంథములందు బిరుదములు గా రావు. కాని పద్యబసవపురాణమం దీతఁడు 'జైనమస్తకవిన్యస్త శాతశూలకలిత బిజ్జలతలగుండు గండబిరుదశోభితుఁ'డని ప్రశంసింపఁబడినాఁడు.

బసవపురాణము

ఈ గ్రంథము ప్రధానముగా బసవేశ్వరుని జీవిత చరిత్రమును జెప్పు చున్నది. బసవేశ్వరుఁడు లింగైక్యమందినపిదప నల్పకాలముననే (ముప్పది యేండ్లకే) రచితమగుటచే నిది తచ్చరిత్రమును దెలుపు సాధనములలో ముఖ్య మయిన దనవచ్చును. బసవేశ్వరుని చరిత్రమును దెలుపునవి, తజ్జీవితకాలము ననే వెలసినవి, శాసనములు మొదలగు సాధనము లింతకంటె బలవంతము లింత వఱకుఁ గానరాలేదు.

ప్రధానముగా నిందు బసవేశ్వరచరిత్రమే వర్ణితమయినను, అనుప్రసక్తి ములుగా నుపాఖ్యానములుగా నింకను బలువురు భక్తులచరిత్రములు వర్ణితము లయినవి. సోమనాథుఁ డేతద్గ్రంథరచనమునకుఁ గథావస్తుసామగ్రిని గణ కోవిదులగు వృద్ధులవలన నుండియుఁ, బ్రాచీనులగు భక్తులును, బసవేశ్వరుఁ డును, జెప్పిన పాటలు పదములు మొదలగు గేయరచనములవలన నుండియు గ్రహించినట్లు చెప్పుకొన్నాఁడు.

ఆతతబసవపురాతనభక్త
గీతార్థసమితియే మాతృక గాఁగఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బూరితంబై యొప్పు పూసలలోన
దారంబుక్రియఁ బురాతనభక్తవితతి
చరితలలోపల సందిల్ల బసవ
చరిత మేవర్ణింతు సత్కృతి యనఁగ......

ప్రస్తుతింపంగ సద్భక్తివిస్ఫురణఁ
ప్రస్తుతికెక్కినబసవని చరితఁ
జెప్పితి భక్తులచే విన్నమాడ్కిఁ
దప్పకుండఁగను యథాశక్తిఁ జేసి."

బసవపురాణము సోమనాథోపజ్ఞమేయగుటను బయిద్విపదలు స్పష్టపఱుచుచున్నవి. కాని యీ సోమనాథుఁడే పండితారాధ్య చరిత్రమున రెండుచోట్ల నిట్లు చెప్పినాఁడు :—

బసవన్నగీతముల్ వచరించువారు
బసవపురాణమొప్పఁ జదువువారు......

అరుదగు దాసయ్యయఱువత్తుమువుర
చరితంబులను శ్రీబసవపురాణంబు
నేలలువెట్టంగ నింపుసొంపారు
శైలిమైఁగ్రాలుచుఁ జదివెడువారు
చాతుర్య మెసఁగ బసవదండనాథు
గీతంబు లాదిగా గీతాఢ్యులయిన
సకలపురాతన చారుగీతములు
ప్రకటించి ప్రకటించి పాడెడువారు.

—పండితారాధ్య చరిత్రము.

ఈ ద్విపదలు పండితారాధ్యులవారు శివరాత్రి మహోత్సవమును శ్రీశైలమున జరప నేఁగినప్పుడు శ్రీశైల మధిరోహించు భక్తులచేష్టల వర్ణించు పట్టుననున్నవి. వీనినిబట్టి చూడఁగా బసవపురాణ మాకాలమునకే యున్నట్టుగా నేర్పడును. సోమనాథుఁడు, శైవగ్రంథసంచయమునఁ దనబసవపురాణము పేరుగూడఁ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జేర్చుకొనుట నభిలషించియుఁ దనబసవపురాణ రచనానంతర మది శ్రీశైల మధిరోహించు భక్తులచేఁ బఠింపఁబడుచుండుట నభిమానించియుఁ గాలదోషము గలుగుటను బాటింపక యట్లు చెప్పియుండవచ్చును. అంతేకాని వాస్తవముగా నాకాలమునకు బసవపురాణము పుట్టలేదు.

బసవ పురాణమున బసవేశ్వర చరిత్రముగాక మఱి మహారాష్ట్రులు, ఆంధ్రులు, కర్ణాటకులు, ద్రవిడులు నగుభక్తుల చరిత్రములుగూడఁ బెక్కులు వర్ణితము లయినవి. అం దాంధ్రకర్ణాట మహారాష్ట్ర దేశభక్తులలోఁ బ్రాయిక ముగాఁ బలువురు బసవేశ్వరుని సమకాలము వారగుదురు. కావున వారి కథలు బసవేశ్వరుని కథవలెనే వృద్ధశైవులు చెప్పుటచేతను, కొన్నిగొన్ని గేయములలో (బసవేశ్వర ప్రభృతులు రచించినవి) ప్రస్తుతము లగుటచేతను దెలిసికొని పెంపొందించి వర్ణించియుండును. కాని ద్రమిళభక్తుల కథలు కొన్ని మిక్కిలి ప్రాచీనము లగుటచేతను, ద్రవిడ భాషలో నా కథలు గ్రంథరూపమున రచితము లయి యుండుటచేతను, హెచ్చుగా నాకథలే బసవపురాణమున వర్ణితములయి యుండుటచేతను, అందును నట్టిద్రవిడ భక్తుల చరిత్రములను దెలుపునదియు మిక్కిలి ప్రాచీనమైనదియునగు 'తిరుత్తొండర్ తొగై' అను గ్రంథము బసవ పురాణమునఁ గొంత ప్రపంచితమై యుండుటచేతను సోమనాథుఁ డా కథల నేదేని ద్రవిడగ్రంథమున నుండి గ్రహించి తెలిఁగించెనేమోయని సందేహింపఁ దగును. బసవపురాణమున వర్ణితములగు ద్రవిడభక్తుల చరిత్రములనే వర్ణించు ద్రవిడగ్రంథములలో 'పెరియపురాణ'మను గ్రంథము మిక్కిలి ప్రఖ్యాతమయి నది. శివభక్తుల కథల కది నిధానము. ఆ గ్రంథమునకు ద్రవిడ భాషలో గొప్ప గౌరవము గలదు. అది 'శేక్కిౙ్ఞార్' అను శివకవిచే రచితమయినది. ఆతఁడు సోమనాథుని కంటె నించుకపూర్వుఁడు. అనపాయుఁడను కులోత్తుంగచోడుని యానతిచే నది రచితమయ్యెనని యందుఁ గలదట! రెండవ కులోత్తుంగచోడు నకే యనపాయుఁడని పేరుగలదు గావునను, ఆతఁడు క్రీ. 1145 నాఁటివాఁడు గావునను దత్కృతమయిన పెరియపురాణమున నుండి సోమనాథుఁడు కథల గ్రహించియుండఁగూడును. కాని చదివిచూడఁగాఁ నాపురాణమునఁ జెప్పఁబడిన కథారీతులకును, బసవపురాణమునఁ జెప్పఁబడిన కథారీతులకును సంబంధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంతగాఁ గానరాకున్నది. స్థూలదృష్టినే సోమనాథుఁడు వానిని గ్రహించియుండ వచ్చును.

మల్లికార్జున పండితారాధ్యుని శివతత్త్వసారమున సూత్రప్రాయముగాఁ గొందఱు శివభక్తుల కథలు చెప్పఁబడినవి. సోమనాథుఁ డాకథలనెల్ల నిందు వివరించినాఁడు. ఇందుఁ దిన్నగా వివరింపకున్నవానిఁ గొన్నింటిని బండితారాధ్య చరిత్రమునఁ జెప్పినాఁడు. బసవ పండితారాధ్య చరిత్రములను రచించు ఫలమునఁ బ్రాక్తనభక్తుల చరిత్రముల వర్ణించి తన వాక్కును బవిత్రపఱుచుకొందునని యాతఁడే చెప్పుకొన్నాఁడు. బసవపురాణ రచనమున కించుక ముందుగాఁ (క్రీ. 1165) హరీశ్వరుఁడను కవిచేఁ గర్ణాటకమున 'శివగణదరగళె' యను గ్రంథము రచితమయినది. అందును శివభక్తుల చరిత్రములే వర్ణితము లయినవి. అదికూడ నీతని గ్రంథరచనమునకుఁ దోడ్పడి యుండవచ్చును. మఱియు సంస్కృతమున శివభక్తుల (అఱువదిమూవుర) చరిత్రములఁ జెప్పుగ్రంథములు గలవు. అవి సోమనాథునికిఁ దర్వాతివి కానిచో వానిని గూడ నీతఁడు చూచి యుండవచ్చును.

బసవపురాణ గౌరవము - దాని పరివర్తనములు

సోమనాథోపజ్ఞముగా వెలసినదైనను బసవపురాణము శైవులలో మత గ్రంథముగా బహుప్రఖ్యాతిని బడసెను. ఆంధ్రదేశముకంటెఁ గర్ణాటదేశమున దీనికి గౌరవము మిక్కిలి యెక్కువ. బసవేశ్వరుఁడు పెంపొందించిన వీరశైవము (దీనిస్వరూపము ముందు తెలియును.) హెచ్చుగాఁ గర్ణాటదేశమునఁ బెంపొందెను గాన తచ్చరిత్రమునకుఁగూడ నక్కడ గౌరవమెక్కువ. తనఘనకృతులు తెనుఁగుననే వెలయించినవాఁ డయినను, సోమనాథుఁడుగూడఁ గర్ణాటదేశముననే హెచ్చుగా గౌరవముఁ బడసెను. ఆంధ్రదేశమునఁగూడ నారాధ్యబ్రాహ్మణుల కంటె వీరశైవులగు జంగములు లింగబలిజెలు మొదలగువారు దీనిని మిక్కిలి గౌరవముతో నారాధింతురు. శుభాశుభసమయములం దీ గ్రంథమును వారు పారాయణము చేయుచుందురు. ఇందలి యుపాఖ్యానము లనేకప్రబంధములుగా నితర కవులచే రచితములగుటేకాక యీ గ్రంథమే యనేక కవులచే ననేక విధరచన

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లతో ననేక భాషలలోనికిఁ బరివర్తితమయినది. కర్ణాటకమున భీమకవి దీనిని షట్పదివృత్తములలో ముక్కకుముక్కగాఁ బరివర్తించెను. రాఘవాంకకవి 'వృషభేంద్రవిజయ' మనుపేర వృత్తములలో రచియించెను. ఇంకను గన్నడమునఁ బెక్కు గ్రంథములు గలవు. సోమనాథుని తెలుఁగుకృతిని, భీమన కర్ణాటకృతిని ననుసరించి యరవమున నొకకవి బసవపురాణమును బద్యకృతిగా రచియించెను.

తెలుఁగునఁ బిడుపర్తి బసవన పద్యకృతిగాక యింకను బెక్కులు బసవపురాణములు గలవు. బెజవాడ వాస్తవ్యుఁడు, శ్రీపతి పండితారాధ్య సింహాసనారూఢుఁడు నగు మహాదేవారాధ్యుఁ డొక బసవపురాణమును, బద్యకృతిని రచియించెను. మఱియు నాపస్తంబసూత్రుఁడు, హరితసగోత్రుఁడు నగు తుమ్మలపల్లి నాగభూషణకవి వేఱొక బసవపురాణమును బద్యకృతినే రచియించెను. ద్విపదలుగా, యక్షగానములుగా బసవపురాణమును రచియించినవా రింకను బెక్కురు గలరు. బసవపురాణము సంస్కృతమునకుఁ గూడఁ బరివర్తితమైనది. కాని యాసంస్కృత గ్రంథమునుజూచి పలువురది మిక్కిలి ప్రాచీనమైనదనియు, దానిఁబట్టియే భాషాగ్రంథములు పుట్టెననియు, నది వ్యాసప్రణీతమనియు భ్రమింతురు. ఆ గ్రంథమం దట్లే కలదు. గద్య మిట్లున్నది:

"ఇతిశ్రీ బాదరాయణమహర్షి ప్రణీతే శ్రీబసవేశ్వర పురాణే స్వరూపగ్రంథే పరమరహస్యే స్కందాగస్త్య సంవాదే త్రిచత్వారింశోఽధ్యాయః."

ఇది ప్రాచీనమయినదిగాని వ్యాసప్రణీతముగాని కాదనియుఁ గృష్ణామండలమందలి యేలూరిలోఁ గాపురమున్నవారు కందుకూరివారు దీనిని దెనుఁగు బసవపురాణమునుబట్టి సంస్కృతమునకుఁ బరివర్తింపఁజేసిరనియు దానిలోని ద్విచత్వారింశాధ్యాయమందలి కథనబట్టి మనము గ్రహింపవచ్చును. అం దిట్లున్నది :—

"కృష్ణాగోదావరీనదుల నడిమిదేశమున హేలాపుర (ఇది యేలూరికిటీవలివారు పెట్టినపేరు) మని నగరముగలదు. ఆ నగరమున 'పేరలింగ'మని నీతిశాస్త్రవిశారదుఁ డొకఁడు పుట్టఁగలఁడు. అతఁడు లింగధారి; శివార్చనపరుఁడు. ఆయన భార్య వీరమ్మ. వారికి అమృతలింగమని కుమారుఁడు పుట్టును. అతఁడు శ్రీశైల

1. ఇది నాగరాక్షరములతో ముద్రితమయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మందు మల్లికార్జున దేవునిఁగూర్చి తపమాచరించును. మల్లికార్జునస్వామి ప్రత్యక్షమై నీకుఁ బుత్రుఁడనుగాఁ బుట్టుదునని వరమిచ్చును. అట్లే పుట్టును. అతనిపేరు మల్లికార్జునుఁడే. అతఁడు మహాప్రాజ్ఞుఁడు; లింగార్చన వ్రతుఁడు. ఆయన జ్యేష్ఠపత్ని గురవమ్మ. వారికి వీరలింగమని కొడుకు పుట్టును. తర్వాత అమృతలింగము వీరేశ్వరుఁడు, సాశ్వేశుఁడు, మూర్తిరాజు, కూడలిసంగయ్య అనువారుజనింతురు. పిదప నొకనాఁడు స్వప్నమున పాలంకి సదాశివుఁడను తమ గురువు రూపముతో శివుఁడు ప్రత్యక్షమై మల్లికార్జునున కిట్లు చెప్పును. "నీగర్భమున నీకు బసవేశ్వరుఁడు జన్మించును. ఆతనికి బసవేశ్వరుఁడని పేరిడుము. మీకు గురువయినపాలంకి సదాశివాఖ్యుఁడగు నాచే నీ పుత్త్రులందఱకు లింగధారణముఁజేయింపుము" అని. ఆస్వప్నముచొప్పుననే కొన్నాళ్లకాతనికిఁ గుమారుఁడు కలుగును. ఆతనికి బసవేశ్వరుఁడని పేరిడుదురు. వారియింటిపేరు కందుకూరివారు. ఆతఁడుమహావిద్వాంసుఁడు, మహాదాత, అనేక రాజసమ్మానితుఁడు నగును. ఆతనికి గంగమ్మయని వీరమ్మయని యిర్వురు భార్యలగుదురు. అందు వీరాంబాబసవేశ్వరులయోగము గౌరీశంకరుల యోగమువలె శాశ్వతమైవెలయును" అని యాయధ్యాయము కథాసారము.

ఏలూరిలో కందుకూరివారని ప్రఖ్యాతులగు నారాధ్యబ్రాహ్మణులు నేఁడున్నారు. అత్తలూరిపాపకవి చెన్నబసవపురాణమును గృతినందినవా రాయింటివారే. సోమనాథునిద్విపద బసవపురాణము నింతకుముందుఁ జక్కఁగా నచ్చునఁ గూర్పించినవా రావంశమువారే. ఆ గ్రంథముచివర వారు తమవంశావళినిగూడఁ జేర్చిరి. ఈ సంస్కృతబసవపురాణమున వర్ణితుఁడగు బసవేశ్వరుని నావంశావళిని బట్టి గుర్తింపనగును.

శంకరకవికృతిగా సంస్కృతబసవపురాణమును గర్ణాటకవి చరిత్ర పేర్కొనుచున్నది. అది యిదిగాక వేఱొకటి కావచ్చును. ఏలనగా నిదివ్యాసప్రణీతమని కలదు.

బసవేశ్వర చరిత్రము

[బసవపురాణమునుబట్టి]

శ్రీశైలమునకుఁ బశ్చిమభాగమునఁ గర్ణాటదేశమున హింగుళేశ్వరభాగవాటియను నగ్రహారముగలదు. (ఇది యిప్పటి బిజపూరు జిల్లాలో నున్నది).

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందు మండెఁగమాదిరాజను బ్రాహ్మణుఁడు గలఁడు. ఆయనభార్య మాదాంబ. నందీశ్వరుఁ డామెగర్భమునఁ బుత్త్రుఁడై జనించెను. ఆ బాలుని జననవేళకుఁ గూడలిసంగమేశ్వరదేవుఁడు తాపసవేషమున వచ్చి లింగానర్పిత మాతనికిఁ గుడుపవలదని మాదాంబకు బోధించిచనెను. తల్లిదండ్రులు బసవఁడని యాశిశువునకుఁ బేరిడిరి. గర్భాష్టమవర్షమున నాతనికిఁ దండ్రి యుపనయనముచేయ యత్నించెను. భక్తివేఱు, బ్రాహ్మ్యమువేఱు గావున భక్తుఁడగు తనకు బ్రాహ్మ్య మక్కఱలేదని చెప్పి తండ్రితో వాదించి బసవన యుపనయనము చేసికొనఁడయ్యెను. తలిదండ్రులతో వేర్పడి తనసహోదరి నాగమాంబతో నాతఁ డిలువీడి వెలికిఁజేరెను. మాదాంబసోదరుఁడును, కళ్యాణకటకము నేలుచున్న బిజ్జలుని దండనాయకుఁడును నగు బలదేవుఁడు వారి నాదరించెను. భవికిఁ బుత్త్రిక నీయనని పూనిక గల్గియున్నవాఁడు గావున నాబలదేవదండనాయకుఁడు తనకూఁతురగు గంగాంబను బసవని కిచ్చి పెండ్లిచేసెను. ఆవింతపెండ్లికి లోకు లాశ్చర్యమందిరి. పిదప బసవన్న, గంగాంబ, నాగాంబ ముప్వురును గూడలిసంగమేశ్వరుని దర్శింప నేఁగిరి. సంగయదేవుఁడు మునుపటివిధమునఁ దాపసవేషముతో గుడిముందు ప్రత్యక్ష మయ్యెను. బసవన యారాధించెను. శివభక్తులదుశ్చరిత్రములు మేలుగానే గ్రహింపుమనియు, శత్రులయినను లింగవంతులను మిత్రులనుగానే చూడుమనియు ప్రాణాపాయము వచ్చినను బూనినవ్రతము విడువకుమనియు, భక్తులజాతుల విచారింపకుమనియు, శివద్వేషులను జంపుమనియు, వేదశాస్త్రార్థసంపాదితమైన భక్తిని లోకమున నెలకొల్పుమనియు,—ఇత్యాది విధముల సంగయదేవుఁడు బసవనికి హితోపదేశము చేసి గుడిఁజొచ్చి యంతర్ధానమయ్యెను. భక్తులెల్లరు నబ్రమంది బసవనను బ్రస్తుతించిరి

బలదేవదండనాయకుఁడు శివలోకమున కేఁగెను. ఆతని దండనాయకపదమును బిజ్జలుఁడు బసవని కొసఁగెను. బసవన కళ్యాణకటకమునకుఁ జేరెను. ఆతని యాదరువున నసంఖ్యాకులుగా శివభక్తులు కళ్యాణమునకుఁ జేరుచుండిరి. అప్పుడు కళ్యాణముననున్న శివభక్తులసంఖ్య లక్షయు నెనుబదివేలని పండితారాధ్యచరితమందుగలదు. మిండజంగములే పండ్రెండువే లుండెడువారట! ఇందఱకును బసవన యీప్సితార్థములు సంఘటించుచుండెడివాఁడు. బసవనసోదరియగు నాగాంబకుఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జెన్న బసవన్న యని కొడుకు గల్గెను. ఆతఁడు బసవన తర్వాత బసవన యంత వాఁడు. మేనమామ నాతఁడెంతయుఁ నారాధించుచు శిష్యుఁడై యాతని యాజ్ఞలో మెలఁగుచుండెను.

అల్లమప్రభువను శైవాచార్యుఁ డొకనాఁడు బసవనియింటికి వచ్చెను బసవన యామహనీయునకు విందువెట్టెను. ఆతఁడు బసవనికి బెక్కువరము లొసఁగెను. అప్పటనుండి బసవన యనేకాద్భుతకృత్యములఁ జేయఁజొచ్చెను.

ఒకనాఁడు దొంగతికము చేయుటకయి కొందఱు దొంగలు భక్తులువోలె వంగకాయలు లింగములుగాఁ గట్టుకొని బసవనయింటి కరుదెంచిరి. బసవనచూచి వారిని గుర్తించి దయచేయుఁడని యాహ్వానించి "లింగభక్తులు గానివారు నా యిల్లు సొరరాదుగాన మీరు మాహేశ్వరులే. లింగార్చనలు సేయుఁ" డని వేఁడెను. దొంగలు జడిసి కూర్చుండిరి. బసవన వారికి వాంఛితార్థ మొసఁగెను. వారి మెడలోని వంగకాయలు నిజముగా లింగము లయ్యెను.

ఒకభక్తుఁడు బసవనికడకువచ్చి నిత్యలింగార్చనమున ముగ్గువెట్టుటకుగాను పదిపుట్లముత్తెములు కావలె ననఁగా బసవన చూచిన మాత్రనే జొన్నలరాశి ముత్యములుగా మాఱెను. దాని నాభక్తున కొసఁగెను. ఈవిధముగా నెడలేక శివభక్తుల కాతఁడు దానము సేయుచుండుట నెఱిఁగి సంగయదేవుఁ డొకనాఁడు జంగమరూపమునవచ్చి 'నాకు మూఁడవకన్నొసఁగు' మనికోరెను. లింగపారాయితమను ఖడ్గమునుబూని 'నీమాయ నేనెఱుఁగనా? యిదె చూచుకొ'మ్మని యద్దమున నాయనకు ముక్కన్నుఁ జూపెను. లజ్జించి సంగయదేవుఁడు మాయమయ్యెను. 'ఇసీ! పాఱిపోయితివా? వారు వీరు వలె నిన్ను, నేను వరమడుగువాఁడ ననుకొంటివా? నీ భక్తులారగింపఁగా మిగిలిన ప్రసాదమే కలకాలము నాకుఁ గలదు. నీకేమైనవలయునేని కోరుము; నేనొసఁగెదను. మాట తప్పవాఁడనుగాను; నీయాన! నీప్రమథులయాన!' యని గద్దించి యాదేవు నోడించి బసవన గెలిచెను.

ఒకనాఁడు బిజ్జలునికొల్వునఁ గూర్చుండి వ్యవహారము నడపుచు బసవన నడుమ నసందర్భముగా "వెలవకు వెలవకు" మనుచుఁ గడువఁ బైకెత్తువిధమునఁ జేతులు పైకెత్తెను. బిజ్జలుఁడు నవ్వి! 'ఏమయా నీకు భక్తిరసము తలకెక్కెనా? శైవపుఁబిచ్చియెత్తెనా? అదియేమి అట్లసందర్భముగా మాటాడితివి? చేతులెత్తి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తివి ?' అని యడిగెను. 'త్రిపురాంతకుని గుడికిఁ దూర్పున (ఇది కళ్యాణ కటకమునఁ గలదే.) గపిలేశ్వరమున నొకతపస్వి యనుదినము నాఱుపుట్లపాలతో శివు నభిషేకించుచున్నాఁడు. ఆపాలు వీథివీథులను గాలువలుగట్టి పాఱుచున్నవి. చల్లమ్మ గొల్లది యొకర్తె నెత్తిపైఁ గడువఁబెట్టుకొని యటపోవుచుఁ గాలుజాఱి పడఁబోవుచు "బసవయ్యా" అని పిలిచెను. ఆమెకుఁ దోడ్పడితిని. ఆ గొల్లదాని రూపిట్టిది; దాని యిల్లిట్టిది; విచారించి కనుఁగొనుము' అనెను. రాజు విచారింపగా నదియట్లే జరగినట్టు తెలిసెను. అబ్బురపడి రాజు బసవన నారాధించెను.

సౌన్నలికపురమున శ్రీశైల మల్లికార్జునిని వెలయించి లక్షతొంబదివేల శివలింగములఁ బ్రతిష్ఠించి మర్త్యములోని యన్నపానముల ముట్టక, సహజమకుటము, నొసలికన్నుగలిగి, మేనినీడ, అడుగుజాడ, గానరాకుండఁ గైలాసము దాఁకఁ జరించువానిని సిద్ధరామయ్య యను మహనీయుని నడిగి యొకప్పుడు శివభక్తులు కొందఱు బసవన యిహముననేకాక శివలోకమునను గూడఁ గానవచ్చుట నెఱిఁగిరి.

మిండజంగముల మిండతీకపు ముచ్చట్లకుఁగాను బొక్కసమునఁగల ధనమెల్ల బసవన వెచ్చపెట్టుచుండఁగా నుద్యోగులు బిజ్జలున కెఱిఁగించిరి. బిజ్జలుఁడు బసవనిఁ బిలిచి 'యట్లుచేయుట పాడియా' యని యడిగెను. 'ఒడయల సొమ్మే యొడయల కిచ్చితిఁగాని నీధనముగా'దని బసవన యనెను. లెక్కలు చూపెను. బొక్కసపుఁదాళములు దెఱచి చూచుకొమ్మనెను. చూడఁగా లెక్కకు మిక్కిలియై బొక్కసమున ధనముండెను. బిజ్జలుఁడు నివ్వెఱ చెందెను.

బసవనభార్య గంగాంబ కట్టుకొనిన చీరఁ దెచ్చియిచ్చినఁ గాని చేరనియ్యనని వేశ్య యొకమిండజంగమున కానవెట్టఁగా నాతఁడు వచ్చి యడిగినంతనే బసవన తన భార్యచేత నాచీర నిప్పించెను. ఇట్లు పలువురు మిండజంగములకు వాంఛితార్థము లొదఁగూర్చెను.

జాతిభేదముఁ బాటింపక బసవన భక్తులయినచో మాలమాదిగలనుగూడ నారాధించుచుండెను. వారు కుడిచి డించిన యుచ్ఛిష్టమును భుజించుచుండెను. వారితోఁ జెయిచెయిఁగలపి తిరుగుచుండెను. ఇది సయిపఁజాలక రాజపురో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హితులు రాజుతో విన్నవించిరి. 'కళ్యాణకటక మెల్ల బసవనిమూలమునఁ జెడు చున్నది. వర్ణాశ్రమధర్మము లిఁక నిలుచునట్లులేవు. ఆతఁడు మాలమాదిఁగలతో భుజించుచున్నాఁడు; మరల నీనగరిలోనికి మర్యాదగా వచ్చుచున్నాఁడు. శివ నాగుమయ్య యనుమాలనితో నిప్పుడు దిరుగుచున్నాఁడు చూడు'మని యాతనికిఁ జూపిరి. రాజు కోపించెను. బసవన వాదించెను. వీరమాహేశ్వరులకు జాతి భేదము పరికింపరా దనెను. బ్రాహ్మణులకంటె, భక్తులే యధికు లనెను. శివ నాగుమయ్య హస్తమునుబట్టి యొత్తి దాననుండి పాలు చిమ్మిరేఁగుటను బిజ్జ లాదులకుఁ జూపెను. బ్రాహ్మణు లోడిపోయిరి. బసవనివాదమునకు లోఁగి బిజ్జలుఁడు శివనాగుమయ్యకు మ్రొక్కెను. ఏనుఁగు నెక్కించి యూరేఁగించి బసవయ్య శివనాగుమయ్యను దనయింటికిఁ గొంపోయెను.

కళ్యాణపురమున నప్పు డీపేళ్ళవారు భక్తులుండిరి
(బసవ. ౨౨౬ పుట చూడు.)

రుద్రునిమాఱట రూపంబు లనఁగ - భద్రేభసంహరు ప్రతినిధు లనఁగ
కళ్యాణమున నిత్యకల్యాణభక్తి - లౌల్యనిరర్గళ లాలిత్యమునను
మడివాలుమాచయ్య మాదిరాజయ్య - బడవర్బహ్మయ్య బాచిరాజయ్య
కిన్నర్బహ్మయ్య గేశిరాజయ్య - కన్నడబ్రహ్మయ్య గల్లిదేవయ్య
మోళిగమారయ్య ముసిఁడిచౌడయ్య - శూలదబ్రహ్మయ్య సుఱియచౌడయ్య
కలికేతబ్రహ్మయ్య గక్కయ్యగారు - తెలుఁగేసు మసనయ్య తెలుఁగుజొమ్మయ్య
శాంతదేవుండును జమ్మయ్య బాస - పంతుకేసయ్య యేకాంతరామయ్య
యుత్తమాంగదకేశి హొన్నయ్య గండ - గత్తెరనాచయ్య గాలాగ్నిరుద్రి
శృంగిబొప్పయగారు [1]సిగురుచందయ్య - డింగరిమల్లయ్య సంగమేశ్వరుఁడు
కదిరెరెమ్మయ మహాకాళయ్యగారు - పదుమరసును బురాణదమాయిభట్టు
సుదరదరామయ్య యోగిదేవయ్య - యుదయమరసుగారు హొన్నయ్యగారు
ధవళయ్యగారు బొంతాదేవిగారు - సవరద[2]చిక్కయ్య సారెనాయండు
శివముద్దుదేవుండు సిక్కదేవుండు - శివరాత్రి సంగయ్య యవిముగతయ్య
చండేశుచామయ్య ముండబ్రహ్మయ్య - బండి[3]యరేవణ్ణ [4]యిండెసోమన్న

1. శివకుమారుండు, 2. చక్కయ్యగారు, 3. యుదే, 4. మిండ.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హాటకేశ్వరుని బ్రహ్మయ మహాబలుఁడు - కోటేశుచామయ్య గొగ్గయ్యగారు
దుమ్మద బ్రహ్మయ్య ధూర్జటికేశి - యెమ్మెసంగయ గపిలేశు విస్సయ్య
నాణిషేశుచిక్కయ నులుకచందయ్య - గణదాసిమాదన్న [1]గంటిమల్లయ్య
మురహాటకేతయ్య హరవిహొల్లయ్య - గిరిగీఁటుసింగయ్య గురజకాళవ్వ
బానసభీమయ్య భాస్కరయ్యయును - గోనియమల్లయ్య గొగ్గయ్యగారు
అల్లయ్యమధుపయ్య యనిమిషకేశి - హొల్లయ్య గోడలమల్లయ్యగారు
ఓలె బ్రహ్మయ కరహాళమల్లయ్య - బాల బ్రహ్మయగారు పణిహారిబాచి
కవిలె బ్రహ్మయ బంటికారమల్లయ్య - యవకరకేతయ్య శివనాగుమయ్య
నిజలింగచిక్కయ్య నిర్లజ్జశాంతి - నిజభావుఁడును నిత్యనేమదమైలి
యంక బ్రహ్మయ గరహాళ బ్రహ్మయ్య - సుంకేశుబంకయ్య లెంకమంచయ్య
యేలేశు బ్రహ్మయ్య యీడె బ్రహ్మయ్య - మైలన బ్రహ్మయ్య మాయిదేవయ్య
చక్కెర బ్రహ్మయ్య శరణయ్యగారు - చిక్క బ్రహ్మయ్యయు సిరిగిరయ్యయును
వీరమారయ్యయు వీరలింగయ్య - వీర బ్రహ్మయ్యయు వీరభావయ్య
వీరనాగయ్యయు వీరకల్లయ్య - వీరభోగయ్యయు విమలదేవయ్య
[2]కక్కయ్యగల్లయ్య గాటకోటయ్య - చిక్కయ్య వీరయ్య శ్రీసూరసాని
కొండగుడ్కేతయ్య గుండయ్యగారు - చండేశు బ్రహ్మయ్య శంకరయ్యయును
అమృతదేవయ్యయు ననిమిషయ్యయును - విమలదేవుండును వీరాదిగాఁగ
శివభక్తిసంపదల్ సిలివిలివోవ - సవిశేషభక్తి దృష్టప్రత్యయములఁ
జూపుచుసద్భక్తి సురుచిరమహిమ - నేపారువీర మాహేశ్వరావలికి.

కల్యాణపురమున బసవని బలఁగమును జూచి శివార్చకులు, పాశుపతులు మొదలగువా రనేకు లంతకు ముందు లింగము లేనివా రయినను నప్పుడు లింగ పంతులయి వీరమాహేశ్వరులు కాఁజొచ్చిరి. అంతకుముందు శివాలయములందు దేవలకులు బోయలకు శివప్రసాద మొసఁగుచుండెడివారు. బసవన్న మతము వచ్చిన తర్వాత వారు శివప్రసాదమును దామే భుజింపఁజొచ్చిరి. బోయల కియ్య రయిరి. పెద్దతగ వేర్పడెను. బోయలు బిజ్జలుని దర్శించి మొఱపెట్టుకొనిరి.

1. శరియ, 2. చిక్కబ్రహ్మయ్యయు శ్రీగిరయ్యయును - శక్కయ్య నల్లయ్య కాట కోటయ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బిజ్జలుఁ డిదియేమి యన్యాయ్యమని బసవనిఁ బిలిచి యడిగెను. బసవన వానిం చెను. "శైవులవలనఁ బ్రసాదము బోయలకుఁ బోవచ్చునుగాని వీరమాహేశ్వరులవలన బోయలకుఁ జెల్లఁగూడ"దనెను. "కాదందురేని, నేను సంగమేశ్వరదేవునకు నేఁడు విష మర్పింతును. బోయ లారగింతురుగా" కనెను. "వివిధ పక్వాన్నము లారగింప మీరును, విషమారగింప మేమునా"యని బోయలు మొఱపెట్టిరి. "శివున కర్పించి విసము బసవన యారగించునది. అతఁడు చావకున్న నిఁకమీఁదఁ బ్రసాదము మాకక్కఱలేదు. చచ్చిన మాకీయవలయు"నని బోయలనిరి బిజ్జలుఁ డంగీకరించెను. బసవన్న యట్లే సంగయదేవునకు విషనైవేద్యము పెట్టి తానును దక్కినభక్తులుఁ నారగించిరి. బోయలు తగవు విడిచి శరణాగతులయిరి. బసవఁ డనుగ్రహించెను.

జగదేవుఁ డను దండనాయకుఁడు (ఈతఁడును బసవనగోష్ఠిలోనివాఁడే కాని యప్పటి కింకను, వర్ణాశ్రమధర్మముల విడనాడలేదు) తన యింట శుభ కార్యముఁ జేసికొనుచు, బసవన్నను భోజనమునకు రమ్మని ప్రార్థించెను. అతఁడు శరణులరాక కోర్వఁగలవేని వత్తు ననెను. జగదేవుఁడు వంటకము కాఁగానే బసవన రాకకుఁ బూర్వమే బ్రాహ్మణ సమారాధనము గావింపఁజొచ్చెను. పరిచారకుఁ డొకఁ డీవార్త బసవనకుఁ జెప్పెను. అతఁడు గోపించి తాను భోజనమునకుఁ బోవకుండెను. తర్వాత నాజగదేవుఁడు బసవనను బిలుచుకొనిపో వచ్చెనుఁ బసవన తెర యడ్డము గట్టించెను. భక్తజనాళినుండి తొలఁగిపొమ్మని జగదేవునిఁ దెగడెను. "ఈశ్వరభక్తుఁడవై యుండి కర్మచండాలురతోఁ గలసి కుడిచితివి; పాపివి; పో పొ"మ్మనెను. పెక్కు దెఱఁగుల గర్హించెను. జగదేవుఁడు "కర్మబద్ధుఁడనైతిని; పాపిని. నా కిఁకఁ బ్రాయశ్చిత్తము లేదు. ప్రాణము విడుతును" అని మొఱపెట్టెను. భక్తుల యనుమతిని బసవన్న యిట్లు చెప్పెను. "ఇఁకఁ గొలఁది దినములలో నీ కళ్యాణకటకమున శివద్రోహము పెంపొందఁగలదు. అప్పుడు శివద్రోహిని జంపుదునని నీ విప్పుడు మాటయిత్తువేని నీ యీ తప్పిదమును శివుఁడు మన్నించును." జగదేవుఁ డందుల కంగీకరించి వీరతాంబూలము గొనెను. బసవన భక్తులతో జగదేవు నింటికిఁబోయి భోజనము చేసెను.

బసవనిమాహాత్మ్య మెఱిఁగియుఁ గాలము సమీపించుటచేఁ గొన్నాళ్లు సన్న పిదప, బిజ్జలుఁడు బసవమతమునఁ జేరినయల్లయ్య మధుపయ్య లనువారి నిద్ద

వేటూరి ప్రభాకరశాస్త్రి 9

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యును బిలిపించి కారణమేదో తెలుపకుండనే కన్నులు పెఱికించెను. బసవన మొదలగువారిఁక నీయూర నిలువరాదని నిశ్చయించుకొని జగదేవునిఁ బిలిచి 'యిదిగో, నీబాస చెల్లించుకోవలసిన సమయము వచ్చిన'దని చెప్పి కళ్యాణ కటకము పాడగునట్లు శపించిరి. అప్పుడు మడివాలుమాచయ్య, చౌడరాయఁడు, ఏకాంతరామయ్య, కిన్నరబ్రహ్మయ్య, కేశిరాజయ్య, కన్నడ బ్రహ్మయ్య, కక్కయ్య మొదలగువారితో బసవన కప్పడి సంగమేశ్వరమున కేఁగెను. కటకము పాడుపడెను. అపశకునము లనేకములు దోఁచెను. జగదేవుఁడు మల్లయ బ్రహ్మయలనువారిర్వురు దోడురాఁగా నొకనాఁటిరాత్రి బిజ్జలునిఁ బొడిచి చంపెను. తర్వాత నాతఁడు దన్నుఁ దాఁ బొడుచుకొని మరణించెను. పిదప బిజ్జలుని బిడ్డలు రాజ్యార్థమై యుద్ధముచేసి మృతిఁజెందిరి. బసవన కూడలి సంగమేశ్వరమున సంగయదేవునిలోఁ జేరెను.

బసవన చరిత్రము

[చెన్నబసవపురాణమునుబట్టి]

చెన్నబసవపురాణము ప్రధానముగా బసవన మేనల్లుఁడు చెన్నబసవని చరిత్రమును దెలుపుచున్నది. కాని బసవనిచరిత్రముగూడ నిందుఁగలదు. బసవని చరిత్రము విషయమున నిది బసవపురాణముతోఁ గొంత వేర్పడుచున్నది. అందుఁ జెప్పఁబడని క్రొత్త విషయములను ముఖ్యభేదములను మాత్ర మిక్కడఁ జూపుచున్నాఁడను.

బసవని తోఁబుట్టువగు నాగమ్మకుఁ బెండ్లి కాలేదు. భర్తలేకయే యామెకుఁ జెన్నబసవన్న పుట్టినాఁడు. బహుకాల ప్రయత్నమున బసవన కక్కయ్యయను భక్తువరుని ప్రసాదమును బడసి దానిని దన యుత్తరీయము కొంగునఁ గట్టికొని యింటికి వచ్చెను. ఆతని పరోక్షమున నాగమ్మ దానిఁజూచి కక్కయ్యగారి ప్రసాదమును దనకొఱకై సహోదరుఁడు దాఁచితెచ్చెనని తలఁచి యారగించెను! తర్వాత బసవన దా నారగించుటకై వెదకి నాగమ్మ యారగించుటను దెలిసికొని తన కా భాగ్యము లేకపోయినందుకుఁ జింతిలి తన సహోదరి భాగ్యవిశేషమున కబ్బురపడెను! తత్ప్రసాదాస్వాద మాహాత్మ్యముచే నాగమ్మ గర్భమునఁ గుమారస్వామి యంశమునఁ జెన్నబసవన్న పుట్టెను! బసవన్నకంటె మిక్కిలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందగాఁ దగుటచే నీతనికిఁ జెన్నబసవన్నయన్న పేరేర్పడెను.[1] బిజ్జలుఁడు నీల లోచనయని పేరుగలదానిఁ దనచెల్లెలిని బసవనకిచ్చి పెండ్లిచేసినట్లు చెన్నబసవ పురాణమునఁ గలదని కొందఱు వ్రాసిరి. తెలుఁగు చెన్నబసవపురాణమున నాకది గానరాలేదు.

బిజ్జలుని జగదేవాదులు చంపిన పిదప బిజ్జలుని పుత్రులు మొదలగువారు కొన్నాళ్లకు బసవనను, చెన్నబసవనను, దదాప్తులను జంపుటకై దండుః వెడలిరి. అప్పటికి బసవన కూడలి సంగమేశ్వరమున సంగయదేవునిలోఁ జొచ్చెను. చెన్న బసవాదులను వా రరణ్యమధ్యమున నడ్డగించిరి. చెన్నబసవేశ్వరుని మాహాత్మ్య మున నందు నంధతమసము క్రమ్ముకొనఁగా యాదవులు పరస్పరము పొడుచు కొని చచ్చినట్టుగా నా సేనయెల్ల గొట్టికొనివచ్చెను. పిదప భక్తులతోఁ జెన్న బసవన్న హుళికపట్టణముఁ జేరి యక్కడి రాజుచే సమ్మానితుఁడై కొన్నాళ్ల కక్కడనే లింగైక్యమందెను.

బసవనచరిత్రము

[బిజ్జలరాయనిచరిత్రమునుబట్టి]

బిజ్జలుఁడు జైనుఁడు. బసవనకుఁ బద్మావతియని పేరుగలది తోఁబుట్టువు గలదు. ఆమెను బిజ్జలుఁడు పరిగ్రహించెను. పద్మావతిమీఁది వ్యామోహమున బిజ్జలుఁడు జాగ్రత్తగొనక రాజ్యభారమును మంత్రియగు బసవన కప్పగించెను. మాలలు మాదిఁగలు మొదలగు తక్కువ జాతులవాండ్రకు లింగములుగట్టి మాహేశ్వరులని పేరుపెట్టి కులమర్యాదలను సదాచారములను పీటఁబుచ్చి బసవన

---

1. బిజ్జలుని సోదరి నీలలోచనయనుదానిని బసవన పెండ్లాడెనని, శివావతారమయిన యల్లమప్రభువు కల్యాణము విడిచి శ్రీశైలమున నరఁటిచెట్టులో లింగైక్యమందె నన్నవార్త విని కూడలి సంగమేశ్వరమున బసవన లింగైక్యమందెనని, అది శక ౧౦౭ లో నని, చెన్న బసవపురాణము చెప్పుచున్నట్లు, ఫ్లీటు మొదలగువారు వ్రాసిరి. తెలుఁగున బసవపురాణమునఁ గాని, చెన్నబసవపురాణమునఁగాని యీ విషయములు గానరావు. కన్నడ చెన్నబసవపురాణ మున నుండియుండును. తెలుఁగు చెన్నబసవపురాణకారుఁడు (అత్తలూరి పాపకవి) పాల్కు రికి సోమనాథుని బసవపురాణమునకు విరుద్ధములుగానుండు విషయములను గొన్నింటిని గుర్తించి తన కృతిలో వానిని విడిచినట్టున్నాఁడు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొప్ప సాంఘికవిప్లవము గలిగించెను; రాజు ప్రాభవమును గుంచించెను; అకృత్యము లనేకములు గావించెను; జైనులను జంపించెను. బిజ్జలున కీతని దుష్పరిపాలనము దుస్సహముగా నుండెను. పరస్పరము వారిలో వైమనస్య మేర్పడెను. కొల్లాపురపు శిలాహారరాజయిన మహామండలేశ్వరుని జయించి కల్యాణమునకుఁ దిరిగివచ్చుచుండఁగా బసవన పంపిన జంగమొకఁడు జైనవేషముతో వచ్చి దర్శించి బిజ్జలునకు విషఫల మొసఁగెను. దానిని వాసనచూచి యాతఁడు మృతిఁజెందెను. చనిపోవుచుఁ దనకుమారుఁ డయిన యిమ్మడి బిజ్జలునితో "బసవన చేయించిన పని యిది! కావున వానిని జంపుము" అని చెప్పెను.

బిజ్జలుని తర్వాతఁ దత్పుత్త్రుఁ డయిన యిమ్మడిబిజ్జలుఁడు రాజయి బసవన్నను బట్టుకొనుటకయి తన దండనాయకులను నియోగించెను. జంగముల ననేకులను బాధించెను. కేరళ దేశమునకుఁ బారిపోయి బసవన్న యక్కడ నిమ్మడిబిజ్జలుని సైనికుల రాకకు జడిసి బావిలోఁ బడి మృతిఁ జెందెను. ఆతని భార్య నీలమ్మ విషము తిని చచ్చెను. "మరణాంతాని వైరాణి" గనుక నిమ్మడి బిజ్జలుఁ డంతతో శాంతుఁడయ్యెను. చెన్నబసవన్న తన మేనమామయగు బసవన్నకున్న ధన కనకవస్తు వాహనాదులను రాజున కిచ్చివేసెను. రాజనుగ్రహింపఁగాఁ జెన్నబసవన్న రాజమంత్రి యయ్యెను.

ఏది విశ్వాస్యము ?

ఇట్లు బసవని చరిత్రము మూఁడు గ్రంథములందును భిన్నవిధములతో నున్నది. వీనిలో విశ్వాస్య మేది యని యించుక విచారింపఁదగును. బసవపురాణము బసవని లింగైక్యమునకుఁ దర్వాత ముప్పదినలువదియేండ్లకు రచిత మయినది. చెన్నబసవపురాణము మఱి నన్నూఱేండ్లకుఁ దర్వాత (క్రీ. ౧౫౮౦) ను, బిజ్జలరాయచరిత్ర మంత కింకను దర్వాత (క్రీ. ౧౬౦౦) ను రచిత మయినవి. కావున వీనిలో బసవపురాణమే మన కెక్కువప్రమాణముగా గ్రహింపఁదగినది. ఫ్లీటు మొదలగువారు, తెలుఁగు బసవపురాణమును దాని ప్రాచీనతను గుర్తింపమిచే మూఁడు గ్రంథములను సమానదృష్టితోఁ జూచిరి. దేనికిని వా రంతగాఁ బ్రామాణ్యము నంగీకరింపరయిరి.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బసవపురాణమునఁ జెప్పఁబడిన విషయములకును, బిజ్జలుని శాసనములఁ బట్టి యెఱుఁగ నగుచున్న విషయములకును విరోధ మేమియుఁ గానరాదు గాని బిజ్జలునిశాసనము లెన్నేని వెలసియుండఁగా నం దొక్కదానియందేని బసవనిఁ గూర్చి కాని, వీరశైవమును గూర్చి కాని యే విధమయిన ప్రశంసయుఁ గానరా కుండుట కొంత వింతగాఁ దోఁచును. బసవపురాణమునుబట్టి చూడఁగా బిజ్జలుని యొద్ద బసవనిమంత్రిత్వ మానాఁడు పశ్చిమచాళుక్యరాజ్యమున గొప్పయలజడిని మత సంక్షోభమును గలిగించినట్టు కన్పట్టును. ఇంత యలజడి కలిగినప్పు డది బిజ్జలుని శాసనములలోని కే విధముగానేని యెక్కి యుండఁదగును.

బసవపురాణమున వర్ణితములయిన కథలెల్ల నవి యట్లే జరిగినవని చెప్ప నలవిగాదు. మడివాలు మాచయ్య, తాను పూర్వదినమునఁ జంపిన మనుష్యుని మర్నాడాకాశమున నుండి యవతరింపఁజేయుట, బసవన జొన్నల ప్రోవును ముత్యాల ప్రోవునుగాఁజేయుట మొదలగువాని నీకాలము వా రెవ్వరు నమ్మ దురు? అవి యసంభావ్యములు కా వనుటకుఁ దగ్గకాల మింకను రాలేదు. చరిత్ర పరిశోధనమున మన మిట్టివాని నర్థవాదములనుగాఁ గొట్టివేయుచుందుము. ఇట్టి యద్భుతకథలు; మతముతో భక్తితో సంబంధించిన సర్వస్థలములందును గలవు. కాని బసవనను గూర్చి పాల్కురికి సోమనాథుఁడు చెప్పిన యద్భుత కథలలో నొక్కదానిని మాత్రము బసవన సమకాలమువాఁడే యగు మల్లికార్జున పండితా రాధ్యుఁడు గూడ శివతత్త్వసారమున మూఁడు పద్యములలోఁ గొండాడినాఁడు.

క. అసమేక్షణ! శివభక్తుం
దసమశ్రేష్ఠుఁ డని పలికి యన్యులతోడన్
బొసపోరై బందారువు
బసవన విసమెత్తి త్రావి బ్రదుకఁడె రుద్రా!

క. వసుధ నుమేశుఁడె దైవము
ప్రసాదమె పవిత్ర మీశుభక్తులె కులజుల్
పొసపో రని బందారువు
బసవన విస మెత్తిత్రావి బ్రదుకఁడె రుద్రా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. కుసుమశరారీ! శివలిం
గసమేతులు దక్కఁ బొందఁగా నిది నిర్మా
ల్యసుఖం బని బండారువు
బసవన విష మెత్తిత్రావి బ్రదుకఁడె రుద్రా!

ఇది జరిగినను జరగియుండవచ్చును. పరతత్త్వము శివుఁడే యని త్రికరణశుద్ధిగా నమ్మిన మహాభక్తుఁడు, బసవేశ్వరుఁడు నిర్భయముగా నిస్సంశయముగా నిబ్బరించి లింగమూర్తిపై భారమువైచి నిజముగా విషము ద్రావి యుండవచ్చును. సంకల్ప బలమున నీశ్వరానుగ్రహమునఁ జెక్కు చెదరక నిలిచి యుండవచ్చును. అది యసంభావ్యమని నేఁడు మన మనుకొనఁ బనిలేదు. ఉత్తమయోగ్యత లేవియు నుండకయే సీతారామనామకుఁ డొకయొడ్డీఁడు నేఁడు విషమును, గరఁగించిన సీసమును, నింక నెన్నింటినోకూడఁ దినుచు సర్వభక్షకుఁడని పేరంది నిరపాయముగా నుండుటను మనము వినుచుంటిమి; కనుచుంటిమి.

బసవన తోఁబుట్టువును బిజ్జలుఁడు పరిగ్రహించుటను గాని, బిజ్జలుని తోఁబుట్టువును బసవన పరిగ్రహించుటను గాని సోమనాథుఁడు వాకొనలేదు. అవి నమ్మఁదగినవిగా నాకుఁ దోఁపవు. బసవన తోఁబుట్టువగు నాగాంబ భర్త లేకయే కొడుకును గనె నని చెన్నబసవపురాణము చెప్పుచున్నది గాని, యదియు నేఁటి కింకను మన కసంభావ్యముగానే తోఁచుచున్నది. బసవపురాణమున నామెకుఁ జెన్నబసవన్న యని కొడుకు గల్గినట్టు కలదే కాని యామెకుఁ బెండ్లి జరగినదో లేదో, యామె యాకొడుకు నెట్లుగనెనో తెలియవచ్చుట లేదు. బసవన్న తండ్రితోఁ దగవులాడి యిలువీడి వచ్చునప్పుడే యామెయు సోదరునితో నిలు వీడినది. బసవన యుపనయనము చేసికొననట్లే యీయామె వివాహమును జేసికొనలేదా? ఈ సంశయమే కక్కయ్యగారి ప్రసాదపుఁగథకుఁ గారణమై యుండును. జైనులు శైవులు పరస్పరము ద్వేషము గలవా రగుటచేఁ జెన్నబసవపురాణమున నీ రొకకథను గల్పింపఁగా బిజ్జలరాయ చరిత్రమున దీనికిఁ బ్రతికూలముగా వా రొకకథను గల్పించిరి. చెన్నబసవపురాణమున నీలలోచన యను బిజ్జలుని సోదరిని బసవన పరిగ్రహించిన ట్లుండఁగా, బిజ్జలరాయ చరిత్రమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బసవనసోదరి యగు పద్మావతిని బిజ్జలుఁడు పరిగ్రహించిన ట్టున్నది. మఱియుఁ జెన్నబసవపురాణమునఁ జిత్రకన్యకథ యని యసభ్యపుఁగథ యొకటి గలదు. అది యిది :— బిజ్జలునికి సౌందర్యవతియగు సోదరి గలదు. ఆమె గుజ్జాల కాపరిని గూడెను. బిజ్జలున కది తెలిసెను. "బసవని సోదరియగు నాగమ్మ పెండ్లి లేకుండనే చెన్నబసవన్నను గన్నందుకు నేను బరిహరించితిని. దానికిఁ బ్రతిగా నాకే యిట్టి యవమానము దాపరించెను." అని దుఃఖించి యాతఁ డా గుజ్జుపుఁ గాపరిని జంపించెను. చిత్రకన్యను జిత్రవధచేయఁ దలారుల కాజ్ఞాపించెను. వా రట్లు చేయుటలో నామె హస్తములు దెగి చెన్నబసవన్న యింటివాకిటఁ బడెను. అతి సౌందర్యవంతములుగా నున్న యాహస్తములను జూచి మిండజంగము లచ్చెరు వందిరి. ద్వారపాలకులు జరిగిన వృత్తాంతమును జెప్పిరి. మిండజంగము లంత సౌందర్యవంతురా లగు నాచిత్రకన్యను జూడ మైతిమిగదాయని వగచిరి. ఆమెను బ్రదికించి మాకుఁ జూపు మని బసవనను బ్రార్థించిరి. ఆమె శరీరశకలము లెల్ల నేఱి తెప్పించి బసవన యామెను బ్రదికించెను. మిండజంగముల బులుపులు మెండయ్యెను. బసవన యామెను మిండజంగము లెల్లరకును భోగార్థమై నియోగించెను. అందఱు మిండజంగముల యాసలను దీర్పఁగాఁ దగ్గ సత్త్వము నామె కొసఁగెను. ఆమిండగీండ్రామెను కోడ్కానిపోయిరి."

ఈ రోఁతకథను జెప్పుటకుఁ జెన్నబసవపురాణకర్త వెనుకాడఁ డయ్యెను. బసవనసోదరి యగు నాగమ్మ చరిత్రమునుగూర్చి జైను లాక్షేపింపఁగా వారికిఁ దలవంపుగా నుండుటకై శైవు లీ కథను గల్పించియుందు రనియే నేను దలంచుచున్నాఁడను. తెలుఁగు చెన్నబసవపురాణమున నంతగాఁ జరిత్రవిషయమే లేదు.

చరిత్ర విషయమునఁ జెన్నబసవ పురాణము, బిజ్జలరాయ చరిత్రము నంతగా విశ్వసింపఁదగినవి కావని నా తలంపు. బిజ్జలరాయచరిత్రము బిజ్జలుఁడు జైనుఁడని చెప్పుచున్నది. కాని బసవపురాణమున నెక్కడను బిజ్జలుఁడు జైనుఁ డనుట కాధారము కానరాదు. అతఁడు జైనుఁడనుటగూడ యవిశ్వాస్యమేయని నా తలంపు. బిజ్జలునియుఁ దత్పుత్త్రులయు శిలాతామ్రశాసనములు పెక్కులు నేఁడు దొరకియున్నవి. అందుఁగూడ వారు జైను లనుట కాధారములు గానరాక పోవుటేకాక శివభక్తు లనుటకే యాధారములు గానవచ్చుచున్నవి. వారు శాస

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నములందు సువర్ణవృషభధ్వజులుగాఁ దెలియవచ్చుచున్నారు. ఇది వారి శివభక్తిను సూచించుచున్నది. బసవన నెలకొల్పిన వీరశైవమున బిజ్జలుఁ డభినివిష్టుఁడు గాకపోవచ్చును. కాని యాతఁడు శివద్వేషము గలవాఁడు మాత్రము గాఁడు. బసవపురాణమున నట్లెక్కడను లేదు. మఱియు,

క్రీ. ౧౧౮౫ నాఁటి యబ్లూరుశాసనము (ఏకాంతరామయ్య విషయమీదీనఁగలదు. అది ముందు దెలియఁగలదు. ఇదేకథ బసవపురాణమునను గలదు.) నుబట్టి చూచినను గూడ బిజ్జలుఁడు జైనుఁడుగాఁడనియే యేర్పడును.

"ఏకాంత రామయ్యయును, జైనులును శివుఁడు పరదైవమని జినుఁడు పరదైవమని తగవులాడిరి; ప్రతిజ్ఞాపత్రముల వ్రాసికొనిరి. ఏకాంతరామయ్య ప్రతిన నెగ్గించుకొని జినదేవుని శిరసు విఱుగఁగొట్టించెను. జైనులు బిజ్జలుని కడకుఁబోయి మొఱవెట్టిరి. ఆతఁ డేకాంతరామయ్యను బిలిపించి యడిగెను. రామయ్య తన ప్రతిజ్ఞానిర్వహణమును నిరూపించెను. పునఃప్రతిజ్ఞ సలిపి నెగ్గుదుననెను. జైనులందుకుఁ దూఁగరయిరి. బిజ్జలుఁడు వారిని గర్హించి పంపెను. ఏకాంతరామయ్య నారాధించెను. ఆతఁ డారాధించు వీరసోమనాథదేవున కగ్రహార మొసఁగెను" అని యాశాసనమునఁ గలదు.

బిజ్జలుఁడు జైనులను గర్హించెననియు శివుని కగ్రహార మొసఁగెననియు నుండుటచే శాసనకారుని యెఱుకలో నాతఁడు జైనుఁడుగాఁడనియే యున్నట్లేర్పడుచున్నది. ఈ శాసనము సరిగా బసవపురాణ రచనమునాఁటిది.

బసవనికాలమున గళ్యాణమునఁగల మిండజంగముల మిండఱికపుఁగథలు గొన్ని బసవపురాణమునఁ గలవు. సత్యముగా నట్టివి కొన్ని జరగినను జరగి యుండవచ్చును. భక్తులు పరమేశ్వరులే యని, భక్తులుచేయు తప్పులు తప్పులే కావని, భావించు పరమభక్తు లున్నప్పు డట్టిచర్యలు జరగుట కభ్యంతరమేమి? శైవభక్తుల కథలను బోలినవి వైష్ణవభక్తుల కథలు నిట్టివి యున్నవిగదా!

ఇట్లు చూడఁగా, మాహాత్మ్యములను బొగడు కథలు కొన్నిపోను, బసవపురాణమునఁ గానవచ్చు బసవనిచరిత్రమునఁ దక్కినదెల్ల దథ్య మనియే తలఁపఁ గూడును. శాసనములందు బసవేశ్వరుని విషయము లేకున్నను దత్సమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలమువాఁడగు నేకాంతరామయ్య విషయము గలదు గదా! ఆ శాసన మానాఁటి జైన శైవమతముల స్పర్థలను స్పష్టపఱుచుచున్నది గదా! శాసనాదు లెందుకు? పన్నెండవశతాబ్ది యుత్తరార్ధమునుండి నూఱేండ్లలోఁ గల్యాణ ప్రాంతము లందుఁ గర్ణాటదేశమున బసవమతానుయాయు లసంఖ్యాకులుగా నతిశయించుట యొక్కటే బసవేశ్వరమతప్రాబల్య ప్రాభవములకు బలిష్ఠమగు సాక్షి గాఁజాలును!

బిజ్జలుఁడు కలచురి వంశమువాఁ డగుట శాసనాదుల మూలమున స్పష్టముగా మనకుఁ దెలియవచ్చుచున్నది. కాని సోమనాథుఁ డాతఁడు చాళుక్య వంశమువాఁడని చెప్పినాఁడు.

అల్లయ్య మధుపయ్య యనుభక్తవరులఁ
బ్రల్లదుఁడై రాజు వఱపుడు నతని
యాయతైశ్వర్యంబు నతుల ప్రతాప
మాయుష్యమును భవిష్యద్రాజ్యరనుయు
నవనిలోఁ జాళుక్య లనుపేరు హరుని
కవిలెను దుడిపించి కల్యాణకటక
మీఁడితభక్తి మహిష్ఠతపేర్మిఁ
బాడుగా శపియించె బసవనమంత్రి

—పండితారాధ్య చరిత్ర

ఈ వ్రాఁత ప్రామాదికము. బిజ్జలుఁడు చాళుక్యుఁడు గాఁడు. కలచుర్యులు వేఱు. చాళుక్యులు వేఱు. చాళుక్యులనుగొట్టి వచ్చినవాఁ డీ బిజ్జలుఁడు కలచుర్యుఁడు.

బసవేశ్వరుఁడు కప్పడి సంగమేశ్వరునకు భక్తుఁ డనియుఁ, దుది కాతఁ డాకప్పడి (కూడలి) సంగమేశ్వరమునకే యేఁగి యాదేవునితో నైక్య మందె ననియు, బసవపురాణమునఁ గలదుగదా! కర్ణాటదేశమున సంగమేశ్వర క్షేత్రములు రెండు గలవట! సర్ వాల్టరు ఇలియట్ దొరగారు, బిజాపూరు జిల్లా హన్గాండ తాలూకాలో కృష్ణామలాపహానదులు సంగమించు స్థలమునఁ గల సంగమేశ్వరమే బసవేశ్వరుఁడు లింగైక్య మందిన స్థలమనియుఁ దత్రత్యు లక్కడి సంగమేశ్వర

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లింగమునకు నడుమ నొక గుంటను జూపుచు నది బసవేశ్వరుఁడు లింగములోనికి దూరినచోటి చిహ్నమని చెప్పుదు రనియు, వ్రాసిరి. ఫ్లీటుదొరగారీ విషయమునుగూర్చి సందేహించిరి. బసవపురాణమునఁ గూడలి (కప్పడి) సంగమేశ్వరమే పేర్కొనఁబడినది గావునను, కృష్ణా తుంగభద్రానదుల సంగమస్థలమునఁ గల సంగమేశ్వరమునకే పయిపేరు గలదు గావునను, బసవేశ్వరుఁడు లింగైక్యమందిన స్థలముగాఁ దలఁపఁబడినది యిదియే యగునేమో యని వారు వ్రాసిరి. కూడలి సంగమేశ్వర మనికాని, కప్పడి సంగమేశ్వర మనికాని కృష్ణామలప్రభానదుల సంగమస్థలమునకుఁ బేరులేకుండుట నిశ్చితమే యగునేని, కృష్ణా తుంగభద్రానదుల సంగమస్థలమే బసవేశ్వరుఁడు లింగైక్య మందినస్థలమని నిశ్చయింపవలయును.

బిజ్జలుని చరిత్రము

బసవ పురాణాదులను విడిచి శాసనాదులను గొని యీతని చరిత్రమును దెలిసికొందము.

చేదిదేశము (జబల్పూర్) నేలినకలచుర్య (కలంజర) రాజులశాఖలలో నొకశాఖవారు కళ్యాణను నేలుచున్న చాళుక్యులయొద్ద నుద్యోగులుగా నుండిరి. అందు బిజ్జలుఁడు మూఁడవ తైలపదేవునియొద్ద నుద్యోగిగా నుండి క్రమముగా స్వతంత్రుఁడై పశ్చిమ చాళుక్యరాజ్యమున కేకచ్ఛత్రాధిపతి యయ్యెను. ఆతని కిర్వురు భార్యలు, పెద్దభార్యకు నలుగురు పుత్త్రులు, చిన్నభార్యకొక పుత్త్రుఁడు నొక పుత్త్రికయు జనించిరి. బిజ్జలుఁ డార్జించిన పశ్చిమచాళుక్యరాజ్యము తత్పుత్త్రులకాలమున యథాయథ లయినది. సరియయిన వంశానుక్రమణి తెలియరాదు గాని, పల్నాటిలో రాజ్యమేలినవారును, పల్నాటివీర చరిత్ర కథానాయకులునగు నలుగురాజ ప్రభృతులును, విద్యానగరరాజబంధువులై ౧౫ శతాబ్ది నుండి యాంధ్రదేశమునఁ బ్రఖ్యాతిగడించిన వారగు నార్వీటి బుక్కరాయాదులును నీ బిజ్జలునివంగడమువా రగుదురు. బిజ్జలునివంశవృక్ష మిట్టిది:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జోగమ
|
పెరుమాడి (క్రీ. ౧౧౨౮)
|
(త్రిభువనమల్ల బిజ్జలుఁడు (క్రీ. ౧౧౪౫, మఱి ౧౧౫౬ నుండి ౧౧౬౭ వరకు)
|
- భుజబలమల్ల రాయమురారి సోమేశ్వరదేవిదేవుఁడు క్రీ ౧౧౬౭ నుండి ౧౧౭౭ వఱకు
- నిశ్శంకమల్ల సంకమ క్రీ. ౧౧౭౭ నుండి ౧౧౮౧ వఱకు
- వీరనారాయణ ఆహవమల్లుడు క్రీ. ౧౧౬౧నుండి ౧౧౮౩ వఱకు
- సింహుఁడు క్రీ. ౧౧౮౩
- వజ్రుఁడు

పశ్చిమ చాళుక్యరాజులకు మనబిజ్జన తొలుత సామంతుఁడుగా నుండెను. క్రీ. ౧౧౪౬ ప్రాంతములనుండి యీతని శాసనములు గలవు. తొలుతటి శాసనములనుబట్టి యీతఁడు మూఁడవతైలపదేవుని సామంతుఁడని యెఱుఁగనగుచున్నాఁడు. బిజాపురమునఁగల క్రీ. ౧౧౫౧నాఁటి శాసనమున నీతఁడు మూఁడవ తైలపుని సామంతుఁ డనియు, మహాప్రధానదండనాయక సేనాధిపతి బిరుదాంకుఁడైన మైలారయ్య తర్దవాడి ౧౦౦౦ ని నీతనికి సామంతుఁడై పాలించుచున్నాఁడనియుఁ గలదు. బలగామి (బెల్గాం)లోఁ గల (క్రీ. ౧౧౫౫ నాఁటిది. అది తైలపుని యాఱవపాలనవత్సరము) శాసనమున బిజ్జలుఁడు సర్వదేశములను బాలించుచున్నట్టు గలదు. బిజ్జలుని మూఁడవతైలపదేవునకు సామంతునిఁగాఁ జెప్పు శాసనములలో క్రీ. ౧౧౫౫ నాఁటి దగు నీ బెల్గాంశాసనమే కడపటిది. అప్పటనుండి బిజ్జలుఁడు శాసనములలోఁ దనస్వతంత్ర పరిపాలనము వ్యక్తమగునట్టు తన యేల్బడివత్సరములను జెప్పుకొన నారంభించినాఁడు. కాని ౧౧౬౨ వఱకు బిజ్జలుఁడు పశ్చిమచాళుక్య రాజ్యముపై సంపూర్ణాధిపత్యమును బడయలేదు. అయినను ౧౧౫౬ నుండి సామంత స్థితిని మీఱి స్వతంత్ర స్థితికి వచ్చినాఁడు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రీ.౧౧౬౨ బిజ్జలుని యేడవ పరిపాలనవత్సరము. అప్పటి శాసనములలో నాతఁడు "కలచుర్య చక్రవర్తి" "సమస్త భువనాశ్రయ శ్రీ పృథివీవల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర పరమభట్టారక" బిరుదములఁ జేర్చుకొన్నాఁడు. ఆతని కప్పుడు శ్రీధరదండ నాయకుఁడు, పద్మరసు, అమ్మణ, సోమదేవయ్య, విజయాదిత్యుఁడు (మహామండలేశ్వరుఁడు) కార్తవీర్యుఁడు, ఈశ్వరయ్య, సిద్ధలయ్య, కలియమ్మరుసు, పెర్మాడి యనువారు సామంతరాజులుగాఁ బేర్కొనఁబడిరి. క్రీ. ౧౧౬౮ శాసనములో బిజ్జలుఁ డేకచ్ఛత్రాధిపత్యముగా రాజ్యమేలుచు రాజ్యభారమును దనకొడుకయినసోవిదేవునిమీఁదఁ బెట్టినట్టున్నది. ఆ శాసనము సోవిదేవునిదే. ౧౧౬౭ నాఁటిదే బిజ్జలుని కడపటి శాసనము. అది యాతని పంద్రెండవ పాలనవత్సరము. సోవిదేవుని తర్వాత నాతని తమ్ములు సంకమ, ఆహవమల్లుఁడు, సింఘణుఁడు కూడఁ గొలఁది దినములు రాజ్యమేలిరి. ఏచలదేవి యనుభార్యవలన బిజ్జలునికి వజ్రదేవుఁడు, శ్రీయాదేవి యనుకుమారుఁడును గుమార్తెయుఁ గలిగిరి.

క్రీ ౧౧౮౨లో బిజ్జలుని కొడుకులను వీడి పశ్చిమ చాళుక్యరాజ్యలక్ష్మి మరలఁ జాళుక్యరాజేయగు నాల్గవ సోమేశ్వరునిఁ జెందినది. కలచుర్య వంశ్యుల పరిపాలన మంతతో నంతరించినది—శాసనములవలన బిజ్జలవృత్తాంత మింత మాత్రమే తెలియవచ్చుచున్నది.

బసవన కృతులు

కర్ణాటకభాషలో బసవన్న "లాలితంబుగ నాల్గులక్షల మీఁద, నోలినర్వది నాల్గువేలగీతము"ల రచియించినట్లు బసవపురాణము చెప్పుచున్నది. పయి సంఖ్య యాగీతముల గ్రంథసంఖ్య కావచ్చును. పండితారాధ్యచరిత్రమున బసవనిగీత మొకటి మొదలెత్తి యుదాహృతమయినది.

> అక్కజం బక్కజం బని బాసగీత
> మొక్క టానతియిచ్చె........."

బసవన్నగీతములు గొన్ని నేఁడును గర్ణాటభాషలోఁ గానవచ్చుచున్నవి. షట్ స్థలవచనములు, కాలజ్ఞానవచనములు, మంత్రగోప్యము, శిఖారత్నవచన[1]

1. ప్రాచ్యలిఖితపుస్తకశాలలోఁ జూడనగును. అవి యింకను ముద్రితములుగాలేదు. ఇందుదాహృతములయిన గేయములు కర్ణాటకవిచరిత్రలో నుదాహృతములయినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములు అను పేరుగలవి యిప్పుడు దొరకుచున్నవి. వీనిలో కూడలి సంగమ దేవుని సంబోధన ముండును. బసవన కాయన యిష్టదైవముగదా! బసవేశ్వరుని కర్ణాట గేయములను మచ్చునకుఁ జూపుచున్నాఁడను.

"నరెకెన్నెగె తెరెగల్లకె శరీరగూడవగదమున్న
హల్లుహోగి బెన్నుబాగి అన్యరిగె హంగాగదమున్న
కాలమేలె కయ్యనూరి కోల హిడియదమున్న
ముప్పిందొప్పవళియదమున్న మృత్యుముట్టదమున్న
పూజిసు నమ్మ కుడలసంగమదేవరా!

అరగిన పుత్తళియ నురియ నాలగె హొద్దుమాతాడువ సరసబేడ.

బెణ్ణెయ బెనకంగె కెండదుండలిగెయ మాడి
చిల్లవాడిదరె హల్లు హోహుదు
కుడలసంగయ్యన శరణరొడనె
సరసవాడిదరె అదు విరస కాణిరయ్యా
ఉళ్లవరు శివాలయ మాడిసీయరు
నానే మాడువె బడవనయ్యా

ఎన్న కాలేకంభ దేహవే దేగుల శిర హొన్నకళస నోఁవయ్యా
కుడల సంగమదేవయ్యా కేళయ్యా స్థావరక్కటివుంటు జంగమక్కటివుంటె.

ఆడి కాలు దణియదు నోడి కణ్ణు దణియదు మాడి కైదణియదు హాడి నాలగె దణియదు సుడి తలె దణియదు బేడి మనం దణియదు ఇన్నువే నా నిమ్మ కైయార పూజిసి భజిసదె మనదణియలొల్లదు కుడల సంగమదేవా నిమ్మదరవ బగిదాను హోగువ బరవెనగె.

మడకెయె దైవవు మరదల్లియె దైవవు బీదియకల్లె దైవవు బిల్లనారియె దైవవు కాణిరైయ కొళగవె దైవవు గిణియెదైవవు కాణిరైయ దైవ దైవవెందు కాలిడలింబిల్లవు దేవనొబ్బనె కుడలసంగమ దేవ.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాతివిడిదు సూతకవ నరసువరె, జ్యోతివిడిదు కత్తలెయ నరసువరె, ఇదె తకొ మరుళు మానవా జాతియల్లి అధిక వెంబె విప్రశతకోటియొ శిర్దల్లి ఫలవేను భక్తశిఖామణియెందుదు వచన నమ్మ కుడలసంగన శరణర పరుషవ నంబుకెడ బేడ మనుజా."

సంగీతకళలో బసవన గొప్పనేర్పుగలవాఁ డని పెక్కుచోట్ల సోమనాథుఁడు ప్రశంసించినాఁడు.

చ. విరచితశుద్ధ సాళవ నవీన మృదుస్వరమంద్ర మధ్యతా
రరుచిర దేశిమార్గ మధురస్వరగీత సుధాతరంగిణీ
తరలతరంగజాల సముదంచితకేళి విలోల సంగమే
శ్వర శరణయ్య నీకు బసవా బసవా బసవా వృషాధిపా !

సంగీతమున నింతనేర్పు గలవాఁడు గావుననే యన్ని గేయకృతుల నాతఁడు రచియింపఁగల్గెను. భక్తిరసప్లుతముగా నాతఁడు గేయముల రచించి మధురతరముగా స్వయము గానముచేయుటచే నాకాలమున ననేకులను స్వమతమునకుఁ ద్రిప్పుకొనఁ గల్గినాఁడు.

బసవనకు బాలసంగయ్యయని కొడు కొకఁడు జనియించెననియు బసవనకంటెముందే యాతఁడు లింగైక్య మందె ననియు, నప్పుడు బసవన :—

పుష్ప విద్దంతె మొగ్గెయ నర్పిసికొంద శివను
పక్వవాద ఫల విద్దంతె కసుగాయ కోయ్ద శివను"

అని ప్రలాపించెననియు, భైరవేశ్వరకావ్యము కథాసూత్ర రత్నాకరమునఁ గల దని కర్ణాటకవిచరిత చెప్పుచున్నది.

బసవనకృతులలో షట్స్థలవచనములను నేను జదివి చూచితిని. తెలుఁగున శంకరవచనములు, వేంకటేశ్వరవచనములు నున్నవిధమున నవి భక్తిరసభరితములై తేటగాఁ జదువఁదగినవిగా నున్నవి.

కర్ణాటాంధ్రభాషలలో బసవనమీఁద రచితములయిన స్తుతిగ్రంథములకు మితిలేదు. ఆతఁడు నందీశ్వరునియవతార మని వీరశైవుల విశ్వాసము. పాల్కు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రికి సోమన తన బసవపురాణకథాసారము నెల్లఁ దెలుఁగున వృషాధిపశతకము నను సంస్కృతమున బసవోదాహరణాదులందును వెలయించినాఁడు. అతఁడు రచియించిన గ్రంథములెల్ల బసవస్తుతిరూపములే. బసవేశ్వరు నుపాస్యదైవ తముగాఁ గొల్చిన వారిలోఁ దొల్తటివాఁ డాతఁడే. బసవేశ్వరునియెడ నాతనికిఁ గలభక్తి యింతంతనరానిది. వృషాధిపశతక, బసవోదాహరణాదులఁ జదివిన నది తెలియనగును.

బసవనసమకాలమువారు

బసవపురాణమున బసవనకు సమకాలమువారుగాఁ బేర్కొనఁబడిన వారిని గూర్చి తెలియఁదగినవిశేషములు గొన్ని గలవు. కావున సంక్షిప్తముగా వారి చరిత్రముల నిక్కడ వివరించుచున్నాఁడను.

మడివాలు మాచయ్య (పుట ౧౦౦)

ఈతఁడు చాఁకలి. మహిమగల భక్తుఁడు. ఈతఁడు శివభక్తులమడుఁగుల నుదికి తెచ్చునప్పుడు భవి లడ్డు రాఁగూడదు. వచ్చెనేని చంపును. ఒకనాఁ డొక బాటసారి యడ్డురాఁగా వానిని జంపెను. బిజ్జలుఁ డందుకుఁ గోపించి యీతనిఁ జంపుటకై యేనుఁగును బంపెను. దానినిగూడ నీతఁడు చంపెను. బసవన తెలుపఁగ బిజ్జలుఁ డీతని మాహాత్మ్యమును విని యచ్చెరువంది యీతనికి శరణాగతుఁ డయ్యెను. ఈతఁడు చచ్చినమనుజుని, నేనుఁగును మరల బ్రతికించెను.

ఈతఁడు కాలజ్ఞానవచనములను, ఇతరవచనములను రచియించినట్లు కన్నడకవిచరిత చెప్పుచున్నది. సాధారణముగా నాకాలపు వీరశైవు లందఱుపేర "కాలజ్ఞాన"మని యేదేదో భవిష్యద్విషయముఁ జెప్పునవిగా గొన్ని గ్రంథములు కన్నడమునఁ గలవు. అవియెల్లను వారువారు రచియించినవే యనుటను గూర్చి నేను సంశయించుచున్నాఁడను.

అల్లమప్రభువు (పుట ౩౬)

బసవపురాణ మీతని నతిలోకచరిత్రునిఁగాఁ జెప్పుచున్నది. కర్ణాటకవి చరిత్రమున నీ మహనీయుని చరిత్ర మిట్లు వ్రాయఁబడినది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఈతఁడు శూన్యసంపాదనము, మంత్రమాహాత్మ్యము, షట్‌స్థలవచనములు, మంత్రగోప్యపదములు, సృష్టివచనములు బెడగినవచనములు, (ప్రభుదేవర) కందములు, కాలజ్ఞానవచనములు నను గ్రంథముల రచియించెను.

ఈతఁడు వీరశైవగురువులందు బహుప్రఖ్యాతుఁడు "శ్రీమద్దేశికషట్‌స్థలచక్రవర్తి, బ్రహ్మానంద, పరమశివమూర్తి, విరక్తశిఖామణి, మాయాకోలాహలప్రభుదేవుఁ"డని శైవగ్రంథకర్తలీతనిఁ బేర్కొనిరి. ఈయన విషయమునఁ బ్రభులింగలీలలు, అల్లమప్రభుసంగీతపదములు మొదలగు గ్రంథములు పుట్టినవి.

ఈతఁడు శ్రీశైలమున నరఁటిచెట్టులో శివైక్యమందె నన్నవార్త వినియే బసవేశ్వరుఁడు కూడలి సంగమేశ్వరునిలోఁ జేరెనని (కన్నడ) చెన్నబసవపురాణమునఁ గలదట.

సిద్ధరామయ్య (పుట ౪౮)

బసవపురాణ మీతఁడు సొన్నలిక పురవాస్తవ్యుఁ డనియు, నభినవ శ్రీగిరి యని యాగ్రామమును బెంపొందించి శ్రీశైలమల్లికార్జును నక్కడికిఁ గొని వచ్చి ప్రతిష్ఠించి యింకను బెక్కుశివలింగముల నెలకొల్పి మేనినీడయు, నడుగుజాడయుఁ గానరాకుంతఁ జరించువాఁడనియు, సమాధియోగమున శివలోకమునకుఁ బోయివచ్చుచుండువాఁ డనియుఁ జెప్పుచున్నది. ఆ గ్రామమున నాతఁడొక తటాకము ద్రవ్వించి విద్యాసముద్రుఁడని బిరుదుగల కర్పరుఁ డనుయోగి నోడించి తాను గట్టుకొన్న యాతటాకము నడుమను సమాధిని గల్పించుకొని యందే బయలయ్యె నట. నిజజననమును సుగ్గళవ్వకు రేవణసిద్ధుఁడు సూచించినట్టును, చెన్నబసవన్నకడ లింగదీక్షను, దత్త్వోపదేశమును బొందినట్లును గొన్ని వీరశైవగ్రంథములు చెప్పుచున్నవి.

యోగినాథవచనములు, మిశ్రస్తోత్రత్రివిధి, సిద్ధరామేశ్వరత్రివిధి, అష్టావరణస్తోత్ర త్రివిధి, మంత్రగోప్యము, కాలజ్ఞానము, అను గ్రంథముల నీతఁడు కన్నడమున రచియించెను. రాఘవాంకకవి (క్రీ. ౧౧౬౫) ఈతని చరిత్రమును సిద్ధరామపురాణ మనుపేర రచించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సకలేశ్వరు మాదిరాజయ్య (పుట ౮౯)

ఈయన శ్రీపర్వతమున వసించు శివయోగీంద్రుఁడు. ఏడువందల యేండ్లీతఁడు శివానుగ్రహమున జీవించెనట. బసవనను జూచునాఁటి కీతఁ డార్నూఁట యేఁబది యేండ్లవాఁ డట! మల్లికార్జున పండితారాధ్యుఁ డీతని నిట్లు ప్రస్తుతించినాఁడు.

క. భూతలమున నిది యెంతయు
నూతనమని పొగడ నేఁడునూఱేండ్లు మనం
దే తనరుభక్తిఁ ద్రిపురా
రాతీ, సకలేశు మాదిరాజయ్య శివా!

ఈ మాదిరాజయ్య కళ్యాణకటకమును శపించి బసవేశ్వరుఁడు వీడివచ్చినప్పు డాతనితోడ నుండినట్లు బసవపురాణమునఁ గలదు. మల్లికార్జున పండితారాధ్యుఁడు (శివతత్త్వసారమును) బసవేశ్వరాదులు లింగైక్యమందిన పిదప శ్రీశైలమునకుఁ జేరి తానును లింగైక్య మందఁబోవుచుఁ గడకాలమున రచియించెను. తద్రచనాకాలమునకు మాదిరాజయ్యయు లింగైక్యమందెనని యెఱుఁగనగును. మాదిరాజయ్య కృతిగాఁ గన్నడమునఁ గొన్ని రచనములు గలవట! కెరెయ పద్మరసున కీతఁడు పితామహుఁడట.

మఱియుఁ గిన్నరబ్రహ్మయ్య (పుట. ౧౪౨) కన్నడ బ్రహ్మయ్య, ముసిఁడి చౌడయ్య, సురియచౌఁడయ్య, తెలుఁగు జొమ్మయ్య, శివనాగుమయ్య యనువారు బసవనసమకాలమువారు. వీరినిగూడ మల్లికార్జున పండితారాధ్యుఁడు శివతత్త్వసారమున స్మరించినాఁడు. కలకేతబ్రహ్మయ్య, మోళిగమారయ్య, ఏకాంతరామయ్య, కక్కయ్య, భోగయ్య, గుడ్డవ్వ, జగదేవదండనాయకుఁడు, పదుమరసు, పురాణదమాయిభట్టు, అల్లయ్య, మధుపయ్య, మొదలగువా రింకను బసవన్న సమకాలమువారు గలరు. వారినిగూర్చి (పుట. ౨౯) చూడఁదగును. మల్లికార్జున పండితారాధ్యుఁడు శివతత్త్వసారమున వీరినిఁ బేర్కొనలేదు. ఇందీక్రిందివానిని గూర్చి యించుకచరిత్ర మెఱుక కందుచున్నది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోళిగమారయ్య

నేఁటి బందరుదేశమందలి మాండవ్యపురమును[1] పాలించుచు శివభక్తుల నారాధించుచు నుండెను. బసవన్న యతనియొద్ద నున్న శివభక్తులను దనతోఁ బిలుచుకొనిపోఁగా ఆతనిని జంపుట కిద్దఱు సేవకులను బంపెను. వారు జంగమ వేషమును వేసికొని బసవనియింటియందు శివభక్తులనడుమఁ గూర్చుండిరి. బసవని మహిమచే వారిమెడలందున్న వంగకాయలు లింగకాయ లయినవి. ఇది విని మారయ్య వైరాగ్యమున నిట్లు పాడెను.

హిరియరదర్శన నయనక్కె చెలువు;
సత్పాత్రక్కీడువుదు హస్తక్కెచెంద;
సత్యవనుడివుదు వాక్యక్కెభూషణ;
శివస్తుతికేళువుదు కర్ణక్కె అలంకార;

శరణరకూడె సంభాషణెప్రాణక్కె శృంగార
ఇంతిల్లదనరన బాళుహోలెయజోగిక్కెయ పాత్రదిందకడె

156 పుట. కన్నడ కవిచరిత్ర

అనిపాడి రాజ్యమును బరిత్యజించి కళ్యాణమున కేగి కట్టెలుకొట్టి అమ్ముకొనుచు జంగమార్చన చేయుచుండెను.

మోళిగమారయ్యవచనము లని కర్ణాటగ్రంథము గలదు.

ఏకాంతరామయ్య (పుట. ౧౨౦)

బసవపురాణమునఁ జెప్పఁబడిన విషయమే యీషద్భేదముతో నొక శాసనమునఁ గలదు. దాని సారార్థమును జెప్పుచున్నాఁడను.

1. గోదావరి మండలమందు గల యీ మాండవ్యపుర మేదో ?

శా. శ్రీమద్రాజమహేంద్రనామనగరీ శ్రీదుర్గపర్యస్థితా
సామాన్యస్ఫురమాణ దక్షపురపశ్చాద్భాగతుల్యా నదీ
గ్రామణ్యంతిక పూర్వదిక్ప్రథితతీర ప్రాంత దివ్యోదిత
శ్రీమాండవ్య పురీవరం బలరె ధాత్రీనూతన స్వర్గమై.

—శ్రీ గుణరత్నకోశము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హనగల్లు కదంబులలోనివాఁ డగుకామదేవ మహామండలేశ్వరుని దా శాసనము. అందు శాసనసంవత్సరము పేర్కొనఁబడలేదు. కాని యీ కామదేవుఁడు క్రీ. 1181 నుండి 1203 దాఁక రాజమేలినాఁడు గాన శాసనమును దన్మధ్యకాలపు దయియుండును. బసవపురాణ రచనాకాలము శాసనరచనాకాలము నించుమించుగా నొక్కటే యగును.

"కుంతలదేశమున సోమనాథశివాలయము గల యలందిపట్టణమున వేద వేదాంగవేత్త శ్రీవత్సగోత్రుఁడు పురుషోత్తమభట్టను బ్రాహ్మణుఁడు గలఁడు, అతని భార్య పేరు పద్మాంబిక. వారికిఁ జిరకాలము సంతానము లేదయ్యెను. పుత్రార్థమై వారు శివు నారాధించిరి. సపరివారుఁడై కైలాసమున శంకరుఁడు సభదీర్చి యుండగా నారదుఁడరుదెంచి 'సిరియాలాదులు బొందితోఁ గైలాసమునకు వచ్చుటచేతను, కేశిరాజాదులు శివసాన్నిధ్యము నపేక్షించి భూలోకమును వీడుటచేతను భూలోకమున జైన బౌద్ధమతములు ప్రేలేగుచున్నవి.' అని నివేదించెను. 'తన్మత నాశనార్థమై భూమిలో నవతరింపుము. అని శివుఁడు వీరభద్రు నాజ్ఞాపించెను. శివాజ్ఞ చొప్పుననే వీరభద్రుఁడు పురుషోత్తమభట్టు గర్భమునఁ బ్రవేశించెను. పురుషోత్తమభట్టు కలలోఁ గనుపడి "మీకుఁ గొడుకు గల్గును. రాముఁడని పేరిడుఁడు. ఆతఁడు దక్షిణాపథమున జైనమతస్థుల నోడించి తన్మతనాశనము చేయును" అని తెల్పెను. అట్లే కొడుకు గల్గెను. రాముఁడని పేరిడిరి. శివభక్తిని బోధించిరి. ఏకాంత భక్తినిబట్టి యాతని కేకాంత రామయ్యయని పేరయ్యెను. త్రికరణశుద్ధిగా నాతఁడు శివతన్మయుఁడై దక్షిణదేశమునఁగల సోమనాథదేవాలయములకెల్ల నేఁగి యాయాసోమనాథదేవుల నెల్ల నారాధించెను. ధార్వార్ మండలమున లక్ష్మేశ్వర్ అనే హులగ్గేరియొద్ద సోమనాథదేవాలయమున స్వామిలింగమూర్తిని గొలుచుచుండఁగా నాస్వామి ప్రత్యక్షమై "అబ్లూరి కేఁగి నీ వక్కడనేయుండి తలయయిన నొసఁగి జైనుల నోడఁగొట్టుము" అని యాజ్ఞాపించెను. అట్లే అబ్లూరి కేఁగి సన్న్యాసివలె బ్రహ్మేశ్వర దేవాలయము కడ నాతఁడు శివు నారాధించుచు నుండెను. సంకగౌండుఁడని పేరు గల గ్రామాధికారితోఁగలసి యాయూరిజైనులు జినదేవుఁడే భగవంతుఁడని యా శివాలయముఁజేరి జినుని మ్రొక్కసాగిరి. 'శివుఁడే పరదైవ'మని యేకాంతరామయ్య

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాదించెను. సృష్టిస్థితిలయ కారణము శివుఁడే యని రాద్ధాంతపఱచి వారి యారాధనమును నిరాకరించి గర్హించెను. "వట్టిమాట లెందుకు ? శివుఁడే పరదైవ మగునేని నీతల నాయన కప్పగించి మరలఁ బడయుము. అట్లుచేసెదవేని నీవాదము నెగ్గెనని మే మొప్పుకొందుము. జినవిగ్రహమును బాఱవైచి శివలింగమునే యారాధింతుము" అని వారనిరి. ఏకాంతరామయ్య యంగీకరించెను. తాటాకులమీఁదఁ బంతములు వ్రాసికొనిరి. శివగీతములు పాడుచు నేకాంతరామయ్య తన తలఁ దఱుఁగుకొనెను. ఏడవనాఁటి కాతనితల మరల వచ్చెను. జైనులు చలచల్లఁగా జాఱిరి. తమమాట చెల్లించుకొనరయిరి. జైను లెంతో జాగ్రత్తతో రక్షించుచున్నను గూడ నేకాంతరామయ్య వా రారాధించు జినదేవుని తల పెఱుఁగఁగొట్టి దానిని దా నారాధించు శివదేవునకుఁ గానికగాఁ గొనితెచ్చెను. (ఆ శాసనమున సంకగౌండఁడు సేనతో ఒంటరియగు నేకాంతరామయ్య పయికి యుద్ధమున కేఁగినట్లు ఓడినట్లు శివానుగ్రహమున నేకాంతరామయ్య గెల్చినట్లు చిత్రముగూడఁ జెక్కఁబడియున్నది.) జైనులు తమ మతనాశనమునకుఁ గోపించి కళ్యాణమునకు వచ్చి దేశాధీశ్వరుఁడగు బిజ్జలుని యొద్ద మొరపెట్టుకొనిరి. బిజ్జలుఁడు వారిమాట విని యేకాంత రామయ్యపైఁ గోపించి యాతనిఁ బిలిపించి యడిగెను. ఆతఁడు జైనులు వ్రాసి యిచ్చిన ప్రతిజ్ఞాపత్రమును జూపెను. జైను లింకను బందెమునకు వత్తురేని వారి జినాలయము లేడ్నూఱును దనతలఁ దగులఁబెట్టియయిన వచ్చివైపింతు ననియెను. బిజ్జలుఁ డప్పుడు నానా దిక్స్థలములనుండి ప్రఖ్యాతులయిన జైనాచార్యులను బిలిపించెను. ఏకాంతరామయ్యతోఁ బందెమునకు నిలుఁడనెను. వారు నిలువ రయిరి. బిజ్జలుఁడు వారి నపహసించి యిఁకమీఁద శైవులతో వివాదములు పెట్టుకొనకుఁడని మందలించెను. ఏకాంత రామయ్యకు సభలో జయపత్రము వ్రాసియిచ్చెను. ఆయన కాళ్లు గడిగి యారాధించెను. అప్పటినుండి యాసోమనాథునికి వీరసోమనాథుఁడని పేరయ్యెను. ఆ స్వామికి బనవాసి పన్నెండువేలలో సత్లెజి డెబ్బది గ్రామములలోని దగుగోగేలి గ్రామమును బిజ్జలుఁ డప్పుడు దానము చేసెను. పిదప నాల్గవ చాళుక్య సోమేశ్వరుఁడు తన సేనాపతియగు బ్రహ్మనితో శెలయావచియకొప్పయందు సభ చేసినప్పుడు శివభక్తుల కథలలో రామయ్య కథకూడ వినెను. ఉత్తరము వ్రాసి యేకాంతరామయ్యను బిలిపించి యాతఁడు తన యంతఃపురమున నాతని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళ్లు గడిగి యారాధించెను. ఆ వీరసోమనాథదేవునకే బనవాసి పంద్రెండు వేలలోనే నాగరఖండము డెబ్బది గ్రామములలో నొక గ్రామము సమర్పించెను.

పిదప మహామండలేశ్వర కామదేవుఁ డక్కడి కరిగి యాకథ లెల్ల విని యేకాంతరామయ్యను హానుగల్లు అను గ్రామమునకుఁ బిలిపించి కాళ్లుగడిగి యారాధించి (యావీరసోమనాథ దేవాలయమునకే హానుగల్లు ౫౦౦ లలో హోసనాథ్ డెబ్బదింటిలో) ముండాగోడు దగ్గఱ మల్లిహల్లి యను గ్రామము సమర్పించెను.

ఈ శాసన మప్పటిది. బిజ్జలుఁడు దేవాలయమునకు దానము చేసినప్పుడు మహామండలేశ్వరుఁ డని పయిశాసనమునఁ గలదు. కావున నప్పటి కాతఁడు మూఁడవ తైలపదేవుని నోడించి స్వతంత్రుఁడు గాలేదు. అనఁగా నాకాలము క్రీ. 1162 కుఁ బూర్వమగును.

పద్మరసు

ఈతనితాత శివయోగి మల్లికార్జునుఁడు. మల్లర సని యాతని నామాంతరము. కర్ణాటదేశమందలి కల్లకురికియం దాతఁడు ప్రభువై యుండి విరక్తుఁడై శ్రీశైలమున కరిగెను. తత్పుత్రుఁడు సకలేశమాదరసు కొంతకాలము కల్లకురికిని బాలించి విరక్తుఁడై శ్రీశైలమున కరుగుచుఁ ద్రోవలో శిష్యప్రార్థనమున 'అంబ' యను గ్రామమునఁ గొంతకాలము వసించి పిదప శ్రీశైలమున కరిగి తండ్రి యయిన మల్లరసును జూడఁగా నాతఁడు, "నీ వింకను నేనూఱేండ్లు భూలోకమున వసించి కల్యాణకటకమున ధర్మస్థాపనార్థమై పుట్టిన బసవనితోఁ గలసి వర్తింపుము" అని నిబోధించెను. ఈతని పుత్త్రుఁడు అంబగ్రామమం దుండెను. ఆతనికి నరసింహబళ్ళాళుని దండనాయకుఁడును కమ్మకులవల్లభుఁడును నగు గౌరప్ప యక్కయగు మంగళనిచ్చి పెండ్లిచేసిరి. వీరి పుత్త్రుఁడే కెరెయపద్మరసు. ఈతనిభార్య దండనాథగౌరప్ప పుత్త్రియగు మాదేవి. నరసింహ బళ్లాళుఁడు గౌరప్ప కనంతర మాదండనాయకపదమును పద్మరసు కొసఁగెను.

పద్మరసు గురుపరంపగకుఁ జేరినవాఁడు; చతుశ్శాస్త్రపండితుఁడు. ఈతఁడు బేలూరిలో నొకచెరువును ద్రవ్వించుటకై రాజధనాగారమునుండి పంద్రెండువేల పొన్నులను దీసికొని యొకమిండజంగమున కొసఁగెను. అది

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజు విని పద్మరసును బిలిపించి యడిగెను. చెరువు సర్వసిద్ధమయ్యెను వచ్చి చూడవచ్చునని పద్మరసనెను. రాజును బిలుచుకొనిపోయి చూపెను. ఆ చెర్వునకుఁ బిట్టసముద్రమని పేరు. ఈ చెరువును గల్పించుట చేతనే యీతనికిఁ గెరెయపద్మరసని పేరయ్యెను. కెరె యనఁగాఁ గన్నడమునఁ జెఱువు.

ఈ పద్మరసు మంత్రిపదమును విడిచి బేలూరిలోనే వసించుచుండెను. త్రిభువన తాతాచార్యుఁడని యొక యాంధ్రదేశబ్రాహ్మణుఁడు విష్ణువే పరదైవమని స్థాపించుటకై యనేకస్థలముల కేఁగి వాదార్థములు నెఱపి జయమందుచుండెను. దోరసముద్రము (బల్లాళరాజుల రాజధాని)నకు వచ్చి బల్లాళ రాజును దర్శించి శాస్త్రార్థము చేయింపఁగోరెను. రాజు పద్మరసును బిలిపించెను. త్రిభువన తాతాచార్యునకును, బద్మరసునకును శాస్త్రార్థము జరిగెను. వాదమునఁ బద్మరసు గెలిచెను. వాదనిర్ణయ ప్రకారము త్రిభువన తాతాచార్యుఁడు వైష్ణవమతము వీడి పద్మరసునకు శిష్యుఁడై వీరశైవదీక్షఁ గొనెను.

పిదపఁ పద్మరసు తనకుమారుఁ డయిన కుమారపద్మరసుకు జ్ఞానోపదేశమును జేసి కాశీయాత్రవెడలి మార్గమునఁ బంప (హంపి)కు వచ్చి హరిదేవకవిని జూచి "ఉమాపతి నిన్ను నేఁటి కెనిమిదవనాఁడు తనలోఁ జేర్చుకొనును, అంతలో నీవు రచించు కావ్యమును ముగింపుము." అని చెప్పి కాశి కేఁగి యక్కడ విశ్వేశ్వరునితో నైక్యమందెను.

కెరెయపద్మరసు త్రిభువనతాతాచార్యులతో శాస్త్రార్థము నెఱపునప్పుడు నరసింహబల్లాళుని యాస్థానమున నీక్రింది కవీశ్వరు లుండిరి. దోరసముద్రపు రామన్న, ఉభయకవిశరభభేరుండుఁ డనఁబడు కవీంద్రరాఘవుఁడు, హులిగెర మాయిదేవ పురాణభట్టు, గురుభక్త కామన్న, విశ్వన్న, ఉద్ధతశాస్త్రి, నికరభంజన నాగనాథార్యుఁడు, అతిరసికకర్ణాభరణ బుధవరుఁడు పదవాక్యప్రమాణజ్ఞ దేవరస పండితుఁడు, అనేకకళావేత్తహంపి రావి తందె, జగదారాధ్య నాగిదేవుఁడు, అష్టభాషాకవీశ్వర శివదాఁడు, శైవవిరుద్ధమతదావ దాదరసుశరణకవి-ఇత్యాదులు.

పద్మరసు నరసింహబల్లాళుని సభలో శ్రీశివాద్వైతసాకార సిద్ధాంతసానంద చరిత్ర మనుసంస్కృతగ్రంథమును రచియించి, త్రిభువనతాతాచార్యులను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జయింపఁగా సభలోని విద్వాంసులెల్లరును నీ క్రిందివిధముగా నాతనిఁ బ్రశంసించిరి.

ద్వారసముద్ర వెంబ హెసరిం కరమొప్పువ రాజధానియొళ్
ధీరనృసింహభూవర నహోమహియం పరిపాలిసుత్తిర
ల్కారసియాణ్మ నోలగకె బందనగుర్విసు తాంధ్రదేశదిం
శౌరియ భృత్యనోపు భువనత్రయతాతన నిప్పనోర్వవం.

శివనిల్లా శివభక్తియిల్ల శివసిద్ధాంతంద లిల్లా మతం
సువిచారస్థితిగిల్ల నాడె వనజాక్షం దైవవా వైష్ణవం
సువిశాలం నిజభక్తిగెం దెనుతె పక్షాలంబనం గెయ్యెత
ద్భువియం పద్మరసార్యరోడిసిదరీసానందచారిత్రదిం.

పిందె సమస్తనీలపటసాంఖ్యర బౌద్ధర జైనభేదవొళ్
సందరభాట్టతార్కికర కూడతివాదిసి, సోర్కిసూక్తియ
ల్లొందదబద్ధవాదియెనిపుద్ధతవైష్ణవనంవిభాడిసు
త్తిందుధరప్రతిష్ఠయగపద్మరసర్ నెగళ్దర్ ధరిత్రియొళ్.

ఇవిగాక యొక్కొక్క కవీశ్వరుఁడును వేర్వేఱుగా సంస్కృత కర్ణాటభాషలలోఁ బద్మరసుమీఁద రచించిన పద్యములును గలవు. పద్మరసుకు సకల శాబ్దిక సార్వభౌమ, ఉద్ధతవాది నికరవేశ్యాభుజంగ, తార్కికచక్రవర్తి, శ్రీశివాద్వైత సాకార సిద్ధాంతప్రతిష్ఠాపనాచార్య, శరణకవి, భవిదూరాది బిరుదులు గలవు.

ఈతఁడు సానందచరిత్రమునుగాక దీక్షాబోధమని వేఱొక గ్రంథమును గూడ రచియించెను.

పద్యబసవపురాణకర్త యగు పిడుపర్తి బసవన తండ్రి సోమనాథుఁ డీ దీక్షాబోధను దెనిఁగించెను. వీరశైవమత వ్యాపనమున కీ గ్రంథ మెంతేని యా కాలమున నుపకరించి యుండును. గురుశిష్యసంవాదరూపమున సులువుగా వీరశైవ సంప్రదాయమునెల్ల నీగ్రంథము నిరూపించుచున్నది. తత్కాలపు వీరశైవ మత స్వరూపము దెలుపు గ్రంథములలో నిది ప్రధానమయినది. మతవిమర్శము పట్టున నే నెక్కువగా నీగ్రంథమును గ్రహింతును.

వేటూరి ప్రభాకరశాస్త్రి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాయిదేవుఁడు :— ఈతఁడు పద్మరసుపయిఁ బ్రశంసారూపముగాఁ జెప్పిన పద్య మొకటి గలదు.

జగదేవ దండనాయకుఁడు :— ఈతఁడే బసవేశ్వరుని నిదేశము చొప్పన బిజ్జలుని సంహరించినవాఁడు. మల్లయ్య, బ్రహ్మయ్య యనువా రిద్ద రీతనికిఁ దోడయిరి.

అనుపకొండ రాజధానిని జయింప సైన్యసమేతుఁడై వచ్చి యరికట్టి కాకతి ప్రోలరాజు ప్రతాపప్రదీప్తి ముందు నిలువనేరక క్షణములో జగద్దేవుఁడాకఁ దోఁది పాఱెనని యనుమకొండ శాసనము చెప్పుచున్నది. ఆ జగద్దేవుఁడు పట్టిపొంబుచ్చ పురాధీశుఁ డని, సంతాన రాజులలో నొక్కఁడని, మహామండలేశ్వరుఁ డని, క్రీ. ౧౧౪౯ లో నాతఁడు కుందూరుగ్రామము దానము చేసినట్లు శాసనము గలదని, యాంధ్రుల చరిత్రము చెప్పుచున్నది. బిజ్జలునిఁ జంపిన జగదేవుఁ డీతఁడు కావచ్చును.

ప్రాచీన భక్తులు

బసవ పురాణమునఁ బ్రస్తుతులయిన ప్రాచీన భక్తులలోఁ బెక్కు 'రఱువత్తుమూర్' అనుపేర నఱవమునఁ బ్రఖ్యాతులయిన యఱువది మూగురు భక్తుల లోనివారు. ద్రవిడమున వారికి 'నయనార్ల'ని పేరు. నైనార్లు, నాయనార్లు అని కూడఁ దెలుఁగునఁ గలదు. అఱువదిమూవురలో బసవ పురాణమునఁ గొంద ఱును, పండితారాధ్యచరితమున మఱికొందఱును బ్రస్తుతు లయిరి. కాని, యానుపూర్వితో వారినెల్లరును సోమనాథుఁడు స్తుతింపలేదు.

అఱువదిమూవుర పేళ్లను మన సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రము చతుర్థ ప్రకరణమున సహస్రగణనామ సంఖ్యానమున నిట్లు పేర్కొన్నాఁడు:

తిరునీలకంఠుండు తిరునీలనక్క
తిరుమూల దేవుండు తిరునాళ్లపోవ
మానకంజారుండు మంగయక్కరసు
ఆనయనార్ మొన్నయధరుండు పిట్ట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నంగ రోహిణి పిళ్లనయనారు నంగ
సంగచండుండు పూసలనయనారు
పరమనాచియరు దీపదకళియారు
కరిగణనాథుండు గరికామదేవుఁ
డమరనీతి యిరువదాండారి మురుఘు
నమినంది యేణాధినాథుండు సాంఖ్య
తొండభూపతి చిరుతొణు తిరుకురిపి
తొండండు నంబి సిర్తొండండనంగ
సీరాలదేవుండు సేదిరాజయ్య
గారికాళవ్వ యేకాశి సోమాసి
మారుండు వీరపెర్మాణిదేవుండు
వీరచోడఁడు జడయా రిరిత్తాండి
యెల్వాచలంది వాగీశనైనారు
కొళ్ళువ్వళి యెళయదంగుళియ నైనారు
చిఱుపులియా రులచ్చిరియారు నారు
మిఱుమిండయారు నమిత్తండయారు
కరియంబ యరిపాలు కడమలనంబి
కళియంబ గుగ్గుళ కఁయనైనారు
కన్నప్పతాపసి కరయూరచోడు
చెన్నయ్య చోడండు చేరమరాయఁ
డిడుగుడిమారయ్య నిడుమారదేవుఁ
డడిభ త్రయణుమూర్తి యఱువత్తుమూరు.

సంఖ్య కఱువదిమూగురే యయినను సంస్కృత కర్ణాటద్రవిడ గ్రంథములలో వారిపేళ్ల గొన్ని భేదించుచు నెక్కువగుచున్నవి,[1] ఒక గ్రంథమున

1. కన్నడమున—'అఱువత్తుమూవుర పురాతనచరితె' 'త్రిషష్ఠి పురాతనచరితె' 'అఱువత్తుమూరు పురాతనశరణరచరిత్రె'; సంస్కృతమున—స్కాందోపపురాణ, శివరహస్య, శివభక్త మాహాత్మ్యములు; తమిళమున—పెరియపురాణము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బేర్కొనఁబడినవారిని గొందఱను వేఱొక గ్రంథము పేర్కొనకున్నది. ఒకనికే యొక గ్రంథమున నొకపేరు, వేఱొక గ్రంథమున వేఱొక పేరును గలదు. వానిని సరిచూచి బసవ పురాణమునఁ బ్రస్తుతులయిన వారిని గూర్చి యించుక వివరణము చేయుచున్నాఁడను.[1]

సుందరనాయనారు—(పుట ౧౨౮)[2] నంబినాయనారని ఒడయనంబి యని యీతని నామాంతరములు. సుజ్ఞానిని, జటీశ్వరుఁడు ఈతని తలిదండ్రులు. నదిపురపు నరసింహవర్మ (నరసింహమునయర్) ఈతనిఁ బెంచుకొన్నాఁడు. ద్రవిడ భాషలో నీతఁడు గొప్పకవి. తిరుత్తొండర్‌తొగై యని యీతఁడు రచియించిన శైవస్తోత్రమును బ్రపంచించి సోమనాథుఁడు (౧౩౪ పుట) కొంత తెలిఁగించినాఁడు. ఒడయనంబివిలాస మని యీతని చరిత్రమే తెలుగునఁ బ్రబంధముగా రచితమయినది.

మిఱుమిండఁడు— (పుట ౧౨౮) మెఱెమిండర్, విఱన్‌మిండర్, వీరమిండ, శంగునాయనార్ అని యీతని పేళ్ళితర గ్రంథములఁ గలవు.

చేరమచక్రవర్తి— మహాగోదుఁడని యీతని నామాంతరము. పయి ముగ్వురును సమకాలమువారు.

కుమ్మర గుండయ్య— (పుట. ౧౩౯) తిరునీలకంఠర్ అని నామాంతరము

దంగుళి **మారయ్య**— (పుట ౧౩౮) ఇళయాంగుడిమారన్ అని యఱవమున, 'భక్తోదంగుళిమారాఖ్యః' అని సంస్కృత బసవపురాణమున, 'ఎళయ దంగుళిమారన్' అని కన్నడమునఁ గలదు.

1. మైసూరు ప్రాచీనవస్తు పరిశోధక సంఘమువారు ఈ సంవత్సరపు కార్యనివేదన ప్రకటనమున 'అఱువత్తుమూవరు' చరిత్రమునుగూర్చి కొంతపరిశోధనము నెఱపినారు. ఇక్కడ నాకది కొంత యుపకరించినది. వీరినిగూర్చి ద్రవిడవిద్వాంసులే యింకను సరియైన పరిశోధనము జరపఁజాలకున్నారు. నేనిక్కడ మైసూరు రిపోర్టులోనున్న క్రమము ననుసరించుచున్నాఁడను.

[2. ఇందలి ఈ పుటసంఖ్యలు బసవ పురాణము ఆంధ్ర గ్రంథమాల-౨, 1926 ముద్రణము ననుసరించినవి.] —ప్రకాశకులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేదివల్లభుడు— (పుట. ౧౩౭) సిద్ధిరాజని నామాంతరము.

ఇఱువదాండారి— ఇరువత్తుఁడు (పుట ౧౦౪), ఇళిపత్తనాయనార్, ఎళిపత్తనాయనార్ అని ద్రవిడకర్ణాటములందుఁ బేరు. సంస్కృత బసవ పురాణమున ఇరువత్తుఁడని కలదు.

కరయూరిచోడఁడు— (పుట. ౧౩౭) కరపూరిచోడఁడని కన్నడము. పొగ్గాళ్ చోళఁడని యఱవము.

ఏణాధినాథుఁడు— (పుట. ౧౩౬) ఏణాదినాథుఁడని యఱవము సంస్కృత బసవపురాణమున ఏణాధినాథుఁడనియే కలదు.

ఉడుమూరి కన్నప్ప— (పుట. ౨౮) కణ్ణప్పన్. శ్రీకాళహస్తివాఁడు.

గుగ్గులుకళియారు—(పుట. ౧౩౫) కంకుళినాయనార్ అని యఱవము.

మానకంజారుఁడు— (పుట. ౫౭) చోళరాజు.

అరివాళునాయనారు— (పుట. ౧౩౫) సంకులాదాయుఁ డని నామాంతరము. శూద్రుఁడు.

రుద్రపశుపతి— (పుట. ౬౩) తెలుఁగు బసవపురాణమున నున్న కథ వేఱు; అఱవముననను, గన్నడముననను నున్నకథ వేఱు. తెలుఁగుకథలో 'ఆదిపురాణ'మని ద్రవిడ శివపురాణము పేరున్నది. అఱవమున నట్టిగ్రంథము తెలియరాదు.

చండేశుఁడు— (పుట ౨౨౮).

తిరునావుకరశు— (పుట. ౧౭౨) అప్పర్ అని నామాంతరము. ఈతఁడు తిరుజ్ఞానసంబంధి కుబ్జపాండ్యుల సమకాలమువాఁడు. ద్రవిడమున గొప్పకవి.

కరికాళవ్వ— (పుట. ౬౯) పూతవతి నామాంతరము.

నక్కనైనారు— (పుట. ౬౫) తిరునీలనక్కనైనార్, నీలనగ్న, మురుగర్ నామాంతరములు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నమినంది— (పుట. ౧౨౮) నేమినంది నామాంతరము.

పిళ్లనైనారు— (పుట. ౧౨౪) తిరుజ్ఞానసంబంధి నామాంతరము. సౌందర్యలహరిలో శంకరాచార్యులవారు 'ద్రవిడశిశు'వని యీతనినే ప్రశంసించిరి. వాగీశ, నక్కనైనార, హరదత్తాచార్యాదుల కీతఁడు సమకాలమువాఁడు. వైష్ణవుల పన్నిద్దఱాళ్వారులలో నొకఁడగు తిరుమంగైయాళ్వారుతో నీతఁడు భాషించెనట.

కలికామదేవుఁడు— (పుట. ౧౩౨).

తిరుమూలదేవుఁడు— (పుట. ౧౪౦).

నాట్యనమిత్తండి— (పుట. ౭౬) దండియడిఘళ్. బసవపురాణముననున్న కథ వేఱు. పెరియపురాణకథ వేఱు.

సాంఖ్యతొండఁడు— (పుట ౧౭౯) తెలుఁగున సర్వత్ర 'సాంఖ్య' అనియే యున్నదిగాని యాతఁడు శాక్యుఁడగుటచే శాక్యతొండఁడని యుండఁదగును. అఱవమున నట్లే కలదు.

చిఱుపులి— (పుట ౧౪౦) శిఱుపులి, నిరోధిశార్దూలుఁడు అని నామాంతరములు.

చిఱుతొండఁడు— (పుట ౧౪౦) సిరియాలుఁడు, ద్రభభక్తుఁడు నామాంతరములు ఈతఁడు రెండవపులకేశిని జయించి, వాతాపికోటను బట్టుకొని, తన రాజున (మొదటి నరసింహవర్మ ?) కొసఁగెను. ఈతఁడు సేనాధిపతి. కాంచీపుర వాస్తవ్యుఁడు. క్రీ. శ. ౬౩౦ నాఁటివాఁ డగును. ఈతని కొడుకు సీరాలుఁడు; భార్య తిరువెంగాణి; దాసి చంద(న) నంగ.

అడిభర్త— (పుట ౧౩౬) ఆదిపత్తర్, అతిభక్తర్ నామాంతరములు

కళియంబనైనారు — (పుట ౧౩౭) కలికంపఁడు, కలికంబఁడు నామాంతరములు.

సుందరపాండ్యుఁడు— (పుట ౧౭౬) కుబ్జపాండ్యుఁడు కూనపాండ్యుఁడు, గూనిపాండ్యుఁడు నామాంతరములు. జినసేన భట్టాకలంకాదు లీతని జైనునిఁ జేసిరి. పిదపఁ దిరుజ్ఞానసంబంధి శైవునిఁ జేసెను.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నరసింగమునయర్— (పుట ౧౨౧) శిరత్తుణెనాయనార్, రణమిత్రుఁడు అని కర్ణాట సంస్కృత గ్రంథములందు నామాంతరము లున్నవి. అందు నరసింగమునయర్ కథ వేఱుగా నున్నది.

కొట్టరువుచోడఁడు— (పుట ౧౨౧) కుట్టులినాయనార్.

పూసలనాయనారు— (పుట ౧౪౦) పోసల నాయనార్.

మంగయక్కరశి— (పుటలు ౧౭౬, ౧౭౭) సుందర పాండ్యుని భార్య. పొగ్గ్వాళ్ కరయారి) చోడనికూఁతురు.

అఱువదిమూగురలో ద్రవిడకర్ణాట గ్రంథములందు వర్ణితులలో బసవ పురాణమునఁ గానవచ్చినవారిని బయిఁ బేర్కొంటిని. ద్రవిడ కర్ణాట గ్రంథములందుఁ గానవచ్చువారు కొందఱు మన బసవపురాణమునఁ గానరాకున్నారు. బసవపురాణమునఁ గానవచ్చువారు గొందఱు ద్రవిడకర్ణాట గ్రంథములందుఁ గానరాకున్నారు. కథలలోఁగూడఁ గొన్ని భేదములుగలవు. ఆయా విషయములు సమగ్రముగాఁ జర్చించుట కిది చోటుగాదు.

మ ఱి కొం ద ఱు

శంకరదాసయ్య, తేడరదాసయ్య, సుగ్గళవ్వ— వీరు ముప్పురును సమకాలమువారు (పుటలు ౧౧౧, ౧౧౪, ౧౮౧, ౧౯౯). పశ్చిమ చాళుక్య రాజయిన జగదేకమల్లుఁడు (ఈతఁడె రెండవజయసింహవల్లభుఁడు. దేసింగుఁడు, సింగబల్లహుఁడు అని పేర్కొనఁబడినవాఁడు నీతఁడే), కళ్యాణకటకమునఁ బంచలోహములతోఁ బోఁతపోయించి నెలకొల్పిన విష్ణుప్రతిమను దృష్టించి జడయ శంకరస్థానవాస్తవ్యుఁడైన శంకరదాసయ్య తుత్తునియలు చేసెను. ఈ సింగబల్ల హునిభార్యయే సుగ్గళదేవి. ఈమె శైవమతస్థురాలు. తేరదాసయ్య యీమె గురుఁడు. తన మాహాత్మ్యమును ప్రకటించి తేడరదాసయ్య సింగబల్లహుని శైవునిఁగాఁ జేసెను. పొట్లచెరువు, కొలిపాక యనుపురము లాతని రాజ్యస్థానములుగా శాసనములందుఁ గలదు. పొట్లచెరువులోనే తేడరదాసయ్య మాహాత్మ్యమును బ్రకటించి యక్కడి జైనమతముల నేణ్ణూటింటిని జెడఁగొట్టించెను. అప్పుడు

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజుతో నక్కడి జైనులెల్లరుగూడ శైవమత మవలంబించిరి. పొట్లచెఱువు బళ్లారి మండలమందుఁ గలదు. కొలిపాక యెక్కడిదో యెఱుఁగరాదని ఫ్లీటుదొర గారు వ్రాసిరి. కాని యది నిజాం రాష్ట్రాంధ్ర దేశమున నున్నది.

హలాయుధుఁడు— ఈతఁడు చిఱుతొండనికి సమకాలమువాఁడని కలదు. చిఱుతొండఁడు క్రీ. శ. ౬౩౦ వాఁడని గుర్తించితిమి గాన యీతఁడు నాకాలమువాఁడగును. హలాయుధ స్తవమని యీతఁడు రచియించిన శివ స్తవము (పంచ స్తవిలో నొకటి) కలదు. హలాయుధనిఘంటు వీతనిదగునో కాదో ?

ఉద్భటుఁడు— (పుట ౨౧౯) శైవులెల్లరు నీతని స్తుతింతురు.

క. హరలీలా స్తవరచనా
స్థిరనిరుపమభక్తిఁ దనదుదేహముతోడన్
సురుచిర విమానమున నీ
పురమున కుద్భటుఁడు ప్రీతిఁ బోవఁడె రుద్రా !

శివతత్త్వసారము.

క. క్రమమున నుద్భటుఁడు గవి
త్వము మెఱయఁ గుమారసంభవము సా(నా?)లంకా
రము గూఢవస్తుమయకా
వ్యముగా హరలీలఁ జెప్పి హరుమెప్పించెన్.

నన్నిచోడ కుమారసంభవము.

ఉద్భటారాధ్యచరిత్ర[1]మని తెనాలి రామలింగకవి యీతని చరిత్రమునే తెలుఁగునఁ బద్యకావ్యముగా రచియించెను. తెలుఁగుదేశమున నుద్భటారాధ్య పరంపరవా రారాధ్యులు పలువురున్నారు. ముదిగొండవా రుద్భటారాధ్య పరంపరవారని యుద్భటారాధ్య చరిత్రమునఁ గలదు. ఆతఁడు ఘూర్జరదేశమునఁ గల బల్లకిపుర వాస్తవ్యుఁడని బసవపురాణాదులందుఁ గలదు. కాశ్మీరరాజగు జయాపీడునిసభలో విద్యాపతిగా నుండెనని (క్రీ. శ. ౭౭౯ నుండి ౮౧౩ వఱకు)

1. ఇది సరస్వతీ పత్రికలో (ముక్త్యాల) ముద్రితమయినది. విశేష విషయములు విపులముగా దానికి నేను వ్రాసిన పీఠికలోఁ జూడదగును.

[చూ. పుటలు 79-97. ప్రకాశకులు]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంశవృక్షము

- [1] శ్రీపతి పండితుఁడు
  - గోకర్ణుఁడు (పంచముని ద్విజునిఁగాఁ జేసెను.)
    - మల్లికార్జునుఁడు (శిష్యార్థమై కృష్ణాజలము నింకించెను.)
      - చినమల్లికార్జునుఁడు (ఎనుఁబదేండ్ల సువాసినికిఁ బుత్త్రినిఁ బుట్టించెను)
        - పండితుఁడు
          - గోకర్ణుఁడు
            - మల్లికార్జునుఁడు (తత్పరంపరలో)
              - లింగన
                - అనంతన
                  - కాశీనాథుఁడు
                    - పెదసోమేశ
                      - కాశీనాథ
                      - తిమ్మన
                        - అనంతుఁడు
                        - గౌతముఁడు
                      - పండితుఁడు
                    - పినసోమేశ
                    - లింగయ్య
                    - బసవన్న
                    - కోడెపల్లీశ్వరుఁడు

1. శ్రీపతిపండితుని యనంతరము బహుపురుషాంతరములదాఁక నీ వంశమువారు బెజవాడ వాస్తవ్యులు గానే యుండిరి. ధర్మగుప్తాభ్యుదయాదిప్రబంధకర్తకాలమునఁ గాఁబోలును ఎలకుర్తి నగ్రహారముగాఁ బడసి వారు బెజవాడ వీడి తమ యగ్రహారమున వసింపఁజొచ్చిరి. శ్రీ నాగేశ్వరరావు గారు నేఁడు బెజవాడలో దివ్య సౌధమును గట్టించి తత్స్థానవాస్తవ్యులై యెనుబదివందల యేండ్లకంటె నెక్కువకాలము నుండి తమవంశము వారికిఁ జెల్లుచున్న ప్రాచీనపుఁగాణాచిని మరల నిలుపుకొన్నారు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

- మల్లికార్జునుఁడు
  - లింగన
    - కాశీనాథుఁడు
      - అనంతుఁడు
        - గౌతముఁడు
          - గౌతముఁడు
            - అనంతుఁడు
            - చంద్రశేఖరుఁడు
              - అఘోరమూర్తి
                - శరభ
                  - వీరమల్ల
            - వీరభద్రుఁడు
              - [1] వీరేశ
              - గౌతమ
              - చంద్రశేఖరుఁడు
                - నాగయ్య
                - సాళ్వపతి
                  - బ్రహ్మయ్య
                  - బాపయ్య
                  - మల్లయ్య
                    - బుచ్చయ్య
                      - నాగలింగం
                      - నాగేశ్వరరావు
                      - సాంబశివరావు
                        - బుచ్చయ్య
                    - వియ్యన్న
              - కాళహస్తీశ్వరుడు.
            - గౌతముఁడు
      - గౌతముఁడు
        - శరభ
          - నాగ
            - శరభ
              - కాశీనాథ
              - అయ్య
                - వీరభద్ర
                  - నాగేశ
                  - అయ్య
                  - సదాశివ
                  - చంద్రశేఖర
                  - బుచ్చ
        - అయ్యన

1. ఈతఁడు భద్రాయుశ్చరిత్ర, ధర్మగుప్తాభ్యుదయ ప్రబంధకర్త. ఈ తరముదగ్గఱనుండి సమగ్రమయిన వంశవృక్షము గలదు. కాని యిందు శ్రీ నాగేశ్వరరావుగారి శాఖయే కైకొనఁబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజతరంగిణిలోఁ గలదు. కర్నాటకవులు కుమారపాల ఘూర్జరు చరిత్రమునే యుద్భటచరిత్రమునుగాఁ జెప్పిరి. అది ప్రామాదికమేమో! ఇర్వురకథలకుఁ గొంత సామ్యముగలదు. దానిఁబట్టి వారు పొరఁబడియుందురు. ఆ కర్నాటకవులకంటెఁ బూర్వుఁడయిన పాల్కురికి సోమనాథుఁడు వారిర్వుర కథలను వేర్వేఱుగా వర్ణించినాఁడు.

పండితత్రయము

శ్రీపతి పండితుఁడు, శివలెంక మంచెనపండితుఁడు, మల్లికార్జునపండితుఁడు పండితత్రయమని పాల్కురికి సోమనాథుఁడు చెప్పినాఁడు.

హరభక్తియుత్పత్తి కధిపతి నాఁగఁ
బరగెను దొల్లి శ్రీపతి పండితయ్య
చెనసిభక్తిక్రియాస్థితికర్తయనఁగఁ
జనియెను లెంకమంచెనపండితయ్య
దూరాన్య సమయసంహారుఁడై చనియె
శూరుండు మల్లికార్జున పండితయ్య
ఖ్యాపితభక్తికిఁ గారణపురుషు
లై పండితత్రయంబన భువిఁజనిరి.

—పండితారాధ్య చరిత్ర.

శ్రీపతిపండితుఁడు— (పుట ౨౧౦) ఈయనయాంధ్రుఁడు; బెజవాడ వాస్తవ్యుఁడు.

పశ్చిమచాళుక్యరాజగు నాఱవ విక్రమాదిత్యుని యొద్ద దండనాయకుఁడై పెక్కు రాజ్యములను జయించిన యనంతపాలుఁడు కొండపల్లినాడు పాలించుచు బెజవాడలో నుండఁగా నీ శ్రీపతిపండితుఁ డాతనికి గురుఁడై యుండెను. అనంతపాలుని శాసనము బెజవాడకుఁ జేరువగానున్న చేబ్రోలఁగూడఁ గలదు. ఆతఁడు క్రీ. శ. ౧౦౯౪-౧౧౧౮ లో నుండెను. శ్రీపతి పండితుని మల్లికార్జున పండితారాధ్యుఁ డిట్లు ప్రశంసించినాఁడు.

క. ఒక్కఁడె దైవము శివుఁడని
నిక్కము సేయుటకు ముడిచె నిప్పులు సీరన్

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసుక్కక శ్రీపతి పండితుఁ
దక్కజముగ విజయవాడ నలజమ్మి శివా !

మన సోమనాథుఁడుగూడ నీ కథనే పేర్కొన్నాఁడు. [1]శ్రీపతి పండితుని వంశమువాఁడగు కాశీనాథుని వీరారాధ్యుఁడు తన ధర్మగుప్తాభ్యుదయమున నీకథ నిట్లువివరించి చెప్పినాఁడు.

గీ. అరయఁ దత్పండితేంద్ర నిజాంశభూతి
భవులు శ్రీపతి మంచెనపండితులును
మల్లికార్జునపండితుఁ డెల్ల జనులు
వినుతు లొనరింప వెలసి రుర్వీతలమున.

గీ. వారు భువి వీరశైవ ప్రవర్తనంబు
బ్రాహ్మణాచారమగునంచుఁ బత్యమాన
వేదవేదాంత సిద్ధాంతవిశ్రుతముగఁ
దెలియఁజేయుచు విలసిల్లి రలఘుమహిమ.

క. ధీరుఁడు శ్రీపతిపండితుఁ,
డారయఁ బ్రాచీనదేశికాహ్వయుఁడు మహో
దార దివాద్వయమార్గ
స్ఫారధురంధరుఁడు లోకపావనుఁ డెన్నన్.

క. ఆగురుఁడు విజయవాటిని
భోగోజ్జ్వలమందిరమున బుధయుతుఁడై శై
వాగమ నైగమబోధా
యోగమునఁ జరింపుచుండి యొకనాఁ డనియెన్.

1. శ్రీపతి పండితవంశమువారే తర్వాత 'కాశీనాథుని' వారయిరి. కాశీనాథుని వీరారాధ్యులు రచియించిన ధర్మగుప్తాభ్యుదయ భద్రాయుశ్చరిత్ర కృతులనుబట్టియు, తచ్ఛిష్యుఁడగు సిద్ధరామయ్య రచించిన సంస్కృతోదాహరణ స్తవాదులనుబట్టియు నీ విషయము గుర్తింప నగును. కాశీనాథుని నాగేశ్వరరావుగారి కీ వీరారాధ్యుఁడు ౧౨వ తరమువాఁడు. శ్రీపతి పండితోప క్రమముగా వీరారాధ్యులవఱకు వంశక్రమము, పయిగ్రంథములందుఁ గలదు. అది యిట్టిది.—

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. శివుఁడే దైవము ధరలో
శివభక్తులె సత్కులీన సిద్ధాంతపరుల్
శివమంత్రమె మనురాజము
శివుని ప్రసాదంబె భోగశేఖర మరయన్

వ. అని శపథంబుగా బలుకుచు ననంతపాలదండనాయక మహీధవాది శిష్య తతి సేవాయత్తచిత్తంబులం బ్రవర్తింపుచుండఁ బరవాది కోలాహలుండై జయవాటీపురంబున విజయధ్వజంబెత్తి మహోత్తర శైవాచార్యుం డనఁ జెలంగుచుండి యొక్కనాఁడు.

సీ. సరవిఁ గృష్ణానదీ స్నానంబుగావించి
నిత్యకృత్యంబులు నెఱయఁ దీర్చి
వచ్చుచోఁ బురవీథి వసుధేశు మదగజం
బరుదేరఁ దొలఁగుచు నచట నొక్క
గొడగరి వాకిలిఁ గడుఁజొచ్చినిలిచిన
నంతఁ దద్గృహమేధి యరుగుదెంచి
శరణార్థి, గురురాయ, సతతంబు నా వ్రతం
బార్వు రయ్యలకు శివార్చనంబు
దగసలుపుచుంట నొకయయ్య తక్కువయ్యె
నేఁడు లింగైక్య మిఁకనాకు నిక్క మనిన
మంచిదని వాని వ్రత మొనరించి వేడ్క
వచ్చు దేశికుఁ గని పరవాదులుదరి.

క. ఓహో, బ్రాహ్మణుఁడట యితఁ
డాహా యగ్గొడగరింట నారోగిణ మి
ట్లీహి యొనరిచివచ్చెను
ద్రోహంబని చుట్టుకొనిరి దుర్మతు లగుచున్.

గీ. పరగ నీరీతిఁ బరవాదు లరవడించు,
గతికిఁ దామున్న జేసిన కడుఁ బ్రతిజ్ఞ

వేటూరి ప్రభాకరశాస్త్రి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిగమసమ్మతి రూఢిగా నెఱపఁదలఁచి
వారు గొనిపోవ నృపసభఁ జేరె గురుఁడు

వ. ఇట్లు పరవాదు లప్పండితేంద్రు ననంతపాల దండనాయక భూవరా స్థానంబునకు గొనిపోయి యిట్లనిరి.

క. గొడగరి మల్లయయింటను
గడుపారఁగఁ గుడిచిరాఁగఁ గాంచితి మితఁడే
ర్పడ మీగురు వెట్లగునని
కడుఁడోఁచకయుంటి మిపుడు కలఁగుచు నధిపా!

సీ. అని యిట్లు విప్రులాడిన నలంకుచు సభ్యు
లా పండితునిఁ జూచి యనఘచరిత!
యిది యెట్టిదగునని మఁదలింపఁ జిఱునవ్వు
సెలవులఁదై వాటి చెలువుదనర
నింతయు నిజము మేమెనయమున్నొనరించు
ప్రతినయిట్టిది యసద్రత్నాజ్ఞులార,
మొనసి యాత్మాద్వైతమున శివాద్వైతంబు
ననుఁజెందువారలఁ గినిసిజాతి

గీ. భేద మెంచఁగరాదని పృథులశాస్త్ర
రీతులును మౌనివర్గంబు నీతి దెలియుఁ
డరసిజాబాలశతరుద్రి యాదులందుఁ
బలుకు పలుకులు వినుఁడు విభ్రమముమాని.

(పౌరు లంగీకరింపక పండితుని బహిష్కరించిరి-పచనాదులకగ్ని
నొసఁగరయిరి—అంత.)

సీ. వేదవేదాంతార్థ విధులచే సాధింపఁ
గాలేక మూర్ఖులై కదిసి మీర
లగ్ని మీకిడమని యార్చుట లది మీకుఁ
గలిగియుండినఁగదా కడమమాట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లని కోపశిఖివీక్షణాగ్ర ప్రచారియై
గరిగొని విస్ఫులింగములఁ దనుప
బొమలు గంటిడ ధర్మాభమణంబుచే దిశల్
కుమ్మరిసారె చందమ్ము నెఱప

గీ. గగనభాగంబునం దిరుల్ గ్రమ్ముకొనఁగ
సర్వజీవౌఘమును సభాసదులు మూర్ఛ
నొంద నప్పండితేంద్రుఁ డత్యుగ్రవేగ
సరణి లంఘించెఁ దన్మహాస్థాన వీథి.

వ. అప్పండితేంద్రుండు జయవాటికాపురమల్లికార్జునాగ్నేయభాగంబున నున్నశమీశాఖిసమీపంబునకు నరిగి యద్దేవున కభివందనంబును ప్రమథగణ స్తోత్రంబును గావించి వీతిహోత్రు నాకర్షింపుచుఁ దనమీఁది పట్టుపచ్చడంబునం గట్టి యిట్లనియె.

మ. వినుమీ పావక, శైవగేహములలో విశ్రాంతి దక్కన్ బురం
బున నెందున్ వసియింప కీకుజనవిస్ఫూర్జన్మదంబున్ హరిం
పు నగేంద్రాలయునాజ్ఞ దప్పి యనయంబున్ మీఱినన్ వీరభ
ద్రునిచే నీకగు బన్నమున్ దెలియుఁగా దొడ్డాడ నింకేటికిన్.

(అట్లు శ్రీపతిపండితుని యానచొప్పున గ్రామమున నగ్నికరవయ్యెను. అనంతపాలదండనాథాదులతో నెల్లరునువచ్చి శరణార్థులయిరి. వారము దినములయిన పిదప శ్రీపతిపండితుఁడు శమీవృక్షపుఁ గొమ్మను వ్రేలఁగట్టిన పచ్చడపు మూటను విచ్చి యగ్నిదేవుని విడిచిపుచ్చెను. పండితుని మాహాత్మ్యమున కచ్చెరువంది యనేకులు తచ్ఛిష్యులయిరి. తదాది శ్రీపతిపండిత సంప్రదాయమువారికి బెజవాడ యాస్థానమయ్యెను.)

శివలెంక మంచెనపండితుఁడు (పుట. ౧౯౭.)

శివలెంక యింటిపేరివా రారాధ్యబ్రాహ్మణులు నేఁడును ప్రఖ్యాతులుగా నాంధ్రదేశమందుఁ గలరు. శ్రీపతిపండితారాధ్యుని వంశవృక్ష మున్నట్టే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంచెనపండితుని వంశవృక్షమును నేఁటి శివలెంకవారియొద్ద నెందేని కలదేమో! మంచెనపండితుఁడు శ్రీపతిపండితున కించుక తర్వాతికాలమున నుండెను.

మల్లికార్జున పండితుఁడు

ఈయన చరిత్రము ప్రసిద్ధమే. ఈ పీఠికలో నింతకుముందక్కడక్కడఁ గొంత ప్రస్తుతము నయ్యెను. గోదావరీతీరమందలి దాక్షారామ మీయన జన్మదేశము. ఈయన పెక్కుగ్రంథముల రచియించెను. అందు శివతత్త్వసారమను తెల్గుకృతి నొకదాని నేను ప్రాచ్యలిఖితపుస్తకశాలకై సేకరించితిని. ఇప్పుడు మఱియొక 'శ్రీముఖదర్శనగద్య' మనుదానిఁ గనుఁగొనఁగల్గితిని. దాని యాద్యంతము లిట్టివి :—

ఆది :—

శ్లో. త్రైలోక్యస్య భవానేవ నిగ్రహానుగ్రహక్షమః;
శ్రీవిశ్వేశ్వర మాం పాహి మహేశ్వర ! నిరీశ్వర !

జయజయ రుద్ర, వీరభద్ర, విరించపంచమశిరఃఖండన, యజ్ఞపురుష శిరఃఖండన !—

అంతము :—

మల్హాణప్రియ, బల్లాణప్రియ, కుమ్మరగుండయ్యప్రియ, అఖిలభువన భక్తజనప్రియ, దేవా ! సురపతిప్రముఖ నిఖిలప్రార్థితప్రథన పరమేశ్వర, దేవా నమస్తే నమస్తే నమః.

శ్రీమాన్ మాహేశ్వర శ్శిష్టో మల్లికార్జునపండితః;
శ్రీముఖదర్శనగద్యం హృద్యం గ్రథితవాన్ (?)

శైవమతము

క్రీస్తు పుట్టుకకుఁ బూర్వమున నుండియు, అనఁగా రెండువేల యేండ్లకుఁ బూర్వమున నుండియు దక్షిణాపథమున శైవవైష్ణవ మతములు పేర్వెలయుచున్నవి. ప్రధానముగా వైష్ణవమతమునకు ద్రవిడ దేశమందును, శైవమతమునకుఁ గర్ణాటాంధ్రదేశములందును ప్రచారము గలదు. శ్రీరంగక్షేత్రము వైష్ణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వులకును, శ్రీశైలము శైవులకును, దీర్థములుగా నుండెడివి. ద్రవిడదేశమునఁ గూడ మధురాదిక్షేత్రములు, శైవులకుఁ దీర్థములుగా నున్నవి గలవు. శ్రీశైలము కర్ణాటాంధ్ర దేశముల కూడలిలోఁ గలదు గావునను, ప్రాయికముగాఁ గర్ణాటాంధ్ర దేశములకుఁ బాలకు లొక్కరే యయిరి గావునను, లిపిలో మాత్రమే కాక భాషలోఁగూడ నంతగా భేదములేదు గావునను గర్ణాటాంధ్రు లా కాలమునఁ బరస్పరము మిక్కిలి సన్నిహితులుగా నుండెడివారు. శ్రీశైలము చతుర్ద్వారములు[1] (త్రిపురాంతకము, సిద్ధవటము, అలంపురము, మాహేశ్వరము) గలదై యా కాలమునఁ గర్ణాటాంధ్రశైవాచార్యులకు నిత్యనివాసముగా నుండెడిది. ఎడతెగక శైవులు శ్రీశైలమునకు రాకపోకలు జరపుచుండెడివారు. నిత్యముగా నక్కడ ననేకులు నివసించుచుండెడివారు. సామాన్యముగా నిక్కడ శైవులని నేను పేర్కొన్నను నాకాలపు శైవులలోఁ గొన్ని భేదములు గలవు. ఆ భేదములు పాశుపతము, కాలాముఖము, కాపాలికము మొదలగు పేళ్లుగలవి. శివుఁడే పరతత్త్వమని విశ్వసించువా రయినను వీరిలోఁ బరస్పరము మతస్పర్థలు, విరోధములు గూడ నుండెడివి.[2] వీరికెల్లరకు నైకకంఠ్యము లేకుండెడిది. వీరెవ్వరుగాని వర్ణాశ్రమ భేదములను విడనాడినవారుగారు. పయిశైవమతముల సూక్ష్మభేదములను స్పష్టముగాఁ గనుఁగొనుటకు బలవత్తరములయిన యాధారములు నేఁడు దొరకకున్నవి. శైవగ్రంథములం దుద్ధృతములయిన యాగమతంత్ర శ్లోకములనుబట్టి యాయామతముల స్థూలస్వరూపములను మాత్రము గనుఁగొన సాధ్యమగును. ఆ కాలపుఁ దంత్ర గ్రంథములును, నాగమగ్రంథములును, నాయా

---

1. శ్రీశైల సంకల్పము: "పూర్వద్వార త్రిపురాంతక దక్షిణద్వార జ్యోతిస్సిద్ధవట, ప్రతీచీద్వారా అలంపురీ బాలబ్రహ్మేశ్వర ఉత్తరద్వార మాహేశ్వరాఖ్య చతుర్ద్వారోపశోభితే"

2. శ్లో॥ వామాః పాశుపతా శ్చైవ కాలాముఖ మహావ్రతాః ;
కాపాలా భైరవా శ్శాక్తా స్స్రావకా యోగధారణాః
శైవా బహువిధా శ్చైవ వైష్ణవాః పాంచరాత్రికాః ;
వైఖానసాః కులాః కౌలా స్తత్సంభేదా స్తథా ఉమే ;
సాంఖ్యాశ్చలాకులా శ్చైవ తథా హంసపరాయణాః ;
ఏతే సమయిన స్సర్వే అన్యోన్యకలహప్రియాః ;
ఏతాన్ సర్వాన్ పరిత్యజ్య వీరశైవం పదస్వమే.—వీరాగమము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతములవారి యనుష్ఠాన నిబంధములును నేఁడు పర్యాప్తముగా మనకు దొరకుటలేదు. విద్యారణ్యులవారి సర్వదర్శనసంగ్రహమునఁ బాశుపత శైవమతములు నిర్వచింపఁబడినవి. బ్రహ్మసూత్రములకు శ్రీకంఠశివాచార్యులు రచియించిన భాష్యము విశిష్టాద్వైతసిద్ధాంతమును దెలుపుచున్నది. రామానుజ మతసిద్ధాంతమునకును దీనికిని బరతత్త్వము వాసుదేవుఁడని, శివుఁడని యనుటలోఁ దక్కఁ దక్కిన విషయములం దంతగా భేదములేదు. అప్పయదీక్షితులవారి కాలమున నుండియే యీ గ్రంథ మెక్కువ వ్యాప్తిఁజెందినట్టు గానవచ్చుచున్నది. కావున నిది యంతగాఁ బ్రాచీనమయినది గాకపోవచ్చుననియు నప్పయ దీక్షితులవారి కాలముననో యంతకించుక పూర్వకాలముననో, రచితమై యుండవచ్చుననియుఁ గొంద అనుచున్నారు. రామానుజులవా రీ శ్రీకంఠభాష్యమునే వరవడిగా నుంచుకొని తమ శ్రీభాష్యమును రచించిరనియు, నీశ్రీకంఠ శివాచార్యులు శంకరులనాఁటి వారనియుఁ గొంద ఱనుచున్నారు. ఈ విషయ మిట్లుండఁగా నీనడుమ బ్రహ్మసూత్రములపయి శ్రీపతి పండితారాధ్య రచితముగా శ్రీకరభాష్యమని యొక గ్రంథము బయల్పడినది. ఇది శ్రీపతిపండిత రచితము గాదనియే నా నమ్మకము. శంకరాద్వైతము ప్రబలిన పిదప నాగమతంత్రమతములవారు గూడ, దమ మతములు బ్రహ్మసూత్రాభిప్రేతములే యని నిరూపించుటకు యత్నించిరి. స్వసిద్ధాంతానుసారముగా బ్రహ్మసూత్రములకు భాష్యముల రచించిరి. ఈ పూన్కి శంకరులకుఁ బూర్వకాలమున నున్నట్టు గానరాదు.

శ్రీకంఠభాష్యమునఁగాని, శ్రీకరభాష్యమునఁగాని పాశుపత కాలాముఖాది శైవమతభేదముల స్వరూపములు గానరావు. వీరాగమ వాతూలాగమాదులు కొన్ని శైవమతములను నిరూపించునవి గలవు.

శ్రీశైలము శైవమతస్థుల కునికిపట్టుగా నుండి తత్తన్మతముల కభ్యుదయము గల్గించుచుండుట యాకాలమున దక్షిణాపథమునఁ జైనబౌద్ధమతముల వ్యాప్తికిఁ గొంత యడ్డంకిగా నుండెను. ఈ యడ్డంకిని దొలఁగఁ ద్రోసికొనుటకై బౌద్ధులయిన సిద్ధనాగార్జునాదులు శ్రీశైలము మీఁదనే నెలవుకొని యక్కడనే స్తూపములఁ గట్టుకొని స్వమతములను వ్యాపింపఁజేయ మొదలిడిరి. జైన బౌద్ధ మతములు అహింసాతత్త్వమును బోధించుచు జాతిభేదమును బాటింపక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యనుష్ఠాన సౌకర్యము గలిగి సర్వసమ్మతములుగా నుండుటచే ననేకు లా మతములందుఁ జేరఁజొచ్చిరి. బహుభేదములతోఁ బరస్పర స్పర్థలతో నున్న శైవమత మలానాఁడు సన్నగిలఁజొచ్చెను. శంకరులవారి యద్వైతసిద్ధాంతము మహోదయముగలదై జైనబౌద్ధమతములనే కాక శైవమతములను గూడఁ జిదుకఁ గొట్టసాగెను. ఇట్లు కాలము గడవను గడవను, శైవమతములు చాల సన్నగిల్లుటయు, జైనబౌద్ధ మతములు సమధిక వ్యాప్తిగలవగుటయు, తర్వాత నద్వైత మతము సర్వాధిక వ్యాప్తిగలదగుటయు, దటస్థించెను. ౧౦, ౧౧, ౧౨, శతాబ్దుల నాఁటి కాంధ్రకర్ణాటదేశములందు మతముల స్థితి యిట్లున్నది. అప్పుడు జైన బౌద్ధాద్వైత మతముల తళ్లుననుండి స్వమతమును రక్షించుకొనుట శైవమతముల వారి కావశ్యకమయ్యెను. అందుకై యాంధ్రకర్ణాట దేశములందుఁ గొందఱు మహనీయులు వెలసిరి. ఆంధ్రదేశమున వెలసిన మహనీయులు పండితత్రయము. వీరి విషయ మింతకుముందే వ్రాసియున్నాఁడను. శివలెంకమంచెన పండితుఁడును, శ్రీపతి పండితుఁడును రచించిన గ్రంథములేవో మనకు దొరకకున్న విగాని మల్లికార్జున పండితారాధ్యుఁడు రచించిన గ్రంథము, శివతత్త్వసారము, నేఁడు దొరకియున్నది.[1] అందు ముందుగా నద్వైతమతమునే యాయన ఖండించెను. చందవోలు మొదలగు స్థలములం దీ పండితారాధ్యులవారు జైనబౌద్ధమతముల నెట్లు విధ్వంసపఱిచిరో పండితారాధ్య చరితముఁ జదివినఁ దెలియఁగలదు. ఈయన పాశుపతశైవమత ప్రవర్తకుఁడు. ప్రాచీన సంప్రదాయానుసారముగా శైవమతమును వైదికముగా నీయన నిలువరింపఁబూనెను. ఇట్టు ప్రాచీనసంప్రదాయములను బరిపోషించుట వలన లాభ మంతగాఁ గానరాదని యెఱిగి యింతకంటెఁ దీవ్రముగాఁ గర్ణాటదేశమున బసవేశ్వరుఁడు, ఏకాంతరామయ్య, పద్మరసు మొదలగు వారు వర్ణాశ్రమాచార కలితములై యున్న ప్రాచీన శైవమత భేదముల నెల్ల నడచిపుచ్చి వానిలోనుండి వీరశైవమని క్రొత్త శైవమును సర్వశైవమత సార

1. ఈ గ్రంథమును దొలుదొలుత నరసాపురమున నొక జంగమదేవరయింటనుండి నేనే దొరతనము వారి ప్రాచ్యలిఖిత పుస్తకశాలకై సేకరించితిని. పుస్తకమునఁ గానరాకున్నను నది శివతత్త్వసారమని మల్లికార్జున పండితారాధ్య రచితమని తొలుత గుర్తించి, కీర్తిశేషులయిన కె. వి. లక్ష్మణరావుగారికి దాని యుత్కృష్టతను దెలిపి ముద్రింపఁగోరఁగా వారాంధ్ర సాహిత్య పరిషత్కార్యాలయమునఁ బ్రశస్తమయిన పీఠికతోఁ బ్రకటించిరి.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముగా నుద్ధరించి నెలకొల్పిరి. దీనిచే ప్రాచీన శైవమతములతోఁ దగవులు చల్లారి యైక్య మేర్పడెను. నూతనోత్తేజముఁ గాంచి శైవమతము బలముగలదై నెలకొనెను. వర్ణభేదమును విడుచుటచే నీశైవము జైనబౌద్ధమతములవలె సర్వసాధారణమై సులువుగా నందఱచే నాదృతమయ్యెను. ఒక ప్రక్క నిట్లు వీరు స్వమతమందు సౌలభ్యసౌకర్యములను గల్పించి పలువుర నందుఁ జేర్చుకొనుటతోపాటు, తమకు మతమునఁ బ్రబలప్రాతికూల్యము గలిగియున్న జైనబౌద్ధమతములను దండనీతి నుపయోగించి చెండాడి కూడ స్వమతమును బ్రబలపఱచుకొనిరి. ఇంత గొప్ప కార్యమును సాగించుట సాధారణులకు శక్యముగాదు గదా! పశ్చిమచాళుక్య రాజ్యమును గైవసపఱచుకొని యేకచ్ఛత్రాధిపతిగాఁ గళ్యాణమున రాజ్య మేలుచున్న బిజ్జలుని మంత్రియు, దండనాథుఁడును మహనీయుఁడునగు బసవేశ్వరుఁ డీ సంఘమందు ముందు నిల్చెను. ఈతఁడు స్వయము మహాభక్తుఁడు. శివుని వాహనమగు నందీశ్వరుని యవతారమే యీతఁడని శైవులెల్లరు విశ్వసించిరి. ఆజానజమయి శివభక్తి యీ మహనీయునందుఁ గుదురుకొనెను. శివుఁడే పరతత్త్వమనియుఁ దదన్యదేవతారాధనము తగదనియు నీతఁడు పసిప్రాయమందే నిశ్చయించుకొనెను. వర్ణాశ్రమాచారధర్మములను దదభిమానులయిన తలిదండ్రులను వర్జించెను. తానును దనతోడి శివభక్తులును సుదృఢముగా నేర్పఱచుకొన్న మతధర్మముల నిర్వహించుటలో నిర్భయతతో మెలఁగెను. ఆ కాలమునఁ బశ్చిమచాళుక్యదేశమున నీతఁడు మతరాజ్యమేలె ననవచ్చును. తన మతము ననువర్తింపనివారిని జంపించెను. అట్లు చంపవలసినదిగా సంగమేశ్వరదేవుఁ డీతని బాల్యముననే శాసించెనట. ఈ శాసనము ననుసరించి యీతఁడు తన యేలికయగు బిజ్జలునిఁగూడఁ జంపించెను!

బసవేశ్వరుని మత మొక్క నూతేండ్లలోఁ గర్ణాటదేశమెల్ల వెల్లివిరిసినది. ఈ వీరశైవమతమున వేలకొలఁది జనులు ప్రవేశించిరి. బ్రాహ్మణుల దగ్గఱనుండి చండాలురదాఁక నాకాలమున నీ కుల మా కులమని భేదములేక యెల్లరు నేకాకారమై యేకజాతియై యందుఁజేరి యామతమునకు బలుపుగూర్చిరి. అట్లు కూడిన సంఘమువారే నేఁడు లింగాయతు లనుపేరఁ గర్ణాటదేశమున నున్నారు. బసవేశ్వరుని యనంతరము గొంతకాలమున కాంధ్రదేశమునఁ గూడఁ దన్మతమువారు, జంగములు, వ్యాప్తి చెందిరి.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బసవేశ్వరునకుఁ బూర్వమున్న శైవమతములను గూర్చియు, బసవేశ్వర ప్రవర్తితమైన వీరశైవమును గూర్చియుఁ గొంత వివరింతును.

పాశుపతము

ఈ వ్రత మధర్వశిర ఉపనిషత్తునందుఁ జెప్పఁబడినది. శ్రీ కంఠభాష్యము గూడ దానినే పేర్కొనుచున్నది. బ్రహ్మ ప్రణవపంచాక్షరీ ప్రాసాదాది మంత్రములు, పశు, పతి, పాశాది వస్తువ్యవహారము, భస్మోద్ధూళన త్రిపుండ్రధారణ లింగార్చన రుద్రాక్షధారణాది ధర్మములు పాశుపతులకుఁ గలవని శ్రీ కంఠభాష్యమువలనఁ దెలియనగును. ఈ విషయములనే మల్లికార్జున పండితారాధ్యులవారి శివతత్త్వసారము గూడఁ బ్రపంచించి చెప్పుచున్నది. పాశుపతు లద్వైతమతము మిక్కిలి గర్హించిరి. వారు జీవేశ్వరులకు భేదము చెప్పుదురు. పశువులగు జీవులు పతియగు రుద్రుని యనుగ్రహముచే పాశమయిన సంసారమునుండి ముక్తులై మోక్షసుఖము ననుభవింతురు. జీవులకుఁ బాశబంధము తొలఁగును గాని పశుత్వము తొలఁగదని మల్లికార్జున పండితుఁడు చెప్పెను.

క. గోపతి కృతమున భవపా
శాపేతములయిన పశువులట్టులు భవపా
శాపేతులైన పశువులు,
ప్రాపింతురు మోక్షసుఖము పశుపతి నీచేన్.

మఱియు, వారు సన్న్యాసమును గర్హింతురు;

క. ప్రాజ్ఞులు వేదజ్ఞులు లో
కజ్ఞులు చేకొంద్రె గతశిఖా గాయత్రీ
యజ్ఞోపవీతనాస్తికు
లజ్ఞులు చేకొంద్రుగాక యద్వైత మజా!

శ్రీకంఠభాష్యము గూడ సన్న్యాస మావశ్యకమనుటలేదు. పాశుపతులు విశిష్టాద్వైత సిద్ధాంతమువారు. మల్లికార్జున పండితారాధ్యులవారి శివతత్త్వసార మీ విషయమును స్పష్టముగాఁ దెలుపుచున్నది :

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. వేదోక్త సదాచారా
పాదనమున నెగడునట్టి పశువులకుఁ బురా
పాదిత దురితక్షయమై
యాదరమున ధర్మ మధికమగు నీశానా!

క. ధర్మాధిక్యంబున నతి
నిర్మలబోధయు విరక్తినిష్ఠయుఁ గలయ
క్కర్మలకు నీప్రసాదము
పేర్మిని శివభక్తి వుట్టుఁ బృథుభావమునన్.

క. మానితశివభక్తి శివ
జ్ఞానధ్యానముల నీ ప్రసాదాతిశయా
నూనతఁ గర్మక్షయమై
యానందప్రాప్తి ముక్తుఁడగు నీశానా!

విశిష్టాద్వైత సిద్ధాంతమునకు జీవగట్టయనఁదగిన శ్రుతి (నాయ మాత్మా ప్రవచనేన లభ్యో నమేధయా నబహునా శ్రుతేన, యమైవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్) ప్రతిపాదితమయిన యర్థమునే పయిపద్యములును జెప్పుచున్నవి

విశిష్టాద్వైతులవలె వీరును శ్రౌతస్మార్తకర్మలతో సమానముగా నా(శైవా)గమోక్తములయిన కర్మములను గూడ నాచరింతురు.[1]

కాలాముఖులు

వీరి సిద్ధాంతమేదో స్పష్టముగాఁ దెలియరాదు. కాని వీరు శక్తిపూజను గూడఁ జేయువారుగాఁ దెలియవచ్చుచున్నారు. మండలార్చనాదులు శాక్తసంప్రదాయములు గొన్ని వీరికిఁగలవు. లింగార్చనము శక్తిశివ సంయోగరూపమయి

1. వేదోఽపి శివాగమ ఇతి వ్యవహారో యుక్తః, తస్య తత్కర్తృత్వాత్; అతశ్శివాగమో ద్వివిధః; త్రైవర్ణికవిషయస్సర్వవిషయ శ్చేతి; వేద స్త్రైవర్ణిక విషయః; సర్వవిషయ శ్చాన్యః; ఉభయో రేకఏవ శివఃకర్తా; ఈశాన స్సర్వవిద్యానామ్........అతః శ్రుతిసామాన్యా దుభావప్యేకార్థపరం ప్రమాణమేవ.— శ్రీకంఠభాష్యమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నదే. శక్తిచిహ్నము పానవట్టము, శివచిహ్నము లింగము నగును. శక్తిరహితుఁ డగు శివుఁడు చేష్టింపఁజాలఁడనియు, శక్తిసహితుఁడగు శివుఁడే సర్వశక్తుఁ డనియుఁ బ్రాచీన శైవసిద్ధాంతము. ఈ విషయమునే శంకరాచార్యులవారు సౌందర్యలహరిలో 'శివశ్శక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుం - నచే దేవం దేవో నఖలు కుశల స్స్పందితు మపి' అని చెప్పిరి. మఱియు జీవాత్మ శక్తిపీఠమనియుఁ, బరమాత్మ లింగమనియు, లింగపీఠములు జీవాత్మైక్యబోధకము లనియు నాగమములందుఁ గలదు: 'జీవాత్మా శక్తిపీఠం స్యాత్ పరమాత్మాతు లింగకమ్'.

కాలాముఖులు శక్త్యర్చనముగూడఁ గావింతురు. వారు నిత్యబ్రహ్మచారులు. గార్హస్థ్యము వారికిఁ దగదు. నన్నిచోడని కుమారసంభవమునఁ గాలాముఖ శైవసంప్రదాయములు కొన్ని గాననగును.

పాశుపతాదులు లింగధారులుగారు

దేవలకులు మంత్రదీక్షాన్వితులును
శైవపాశుపతాది శాసనధరులు
వారివారిక లింగవంతులై చూచి
వారివారిక లింగవంతులై కూడి

—బసవపురాణము, (౨౨౫ పుట)

ఈ ద్విపదలు బసవేశ్వరుని యుద్బోధమువలన లింగధారణములేని పాశుపతాదులుకూడ లింగధారులయి వీరశైవమునఁ జేరఁజొచ్చిరని చెప్పుచున్నవి.

వ్రతం పాశుపతం చైవ కాలాముఖ కపాలికే,
లింగాంగసంగహీనత్వా త్తచ్ఛిష్యో నరకం వ్రజేత్.

—వీరశైవాచార సంగ్రహము.

శ్లో. శైవాన్ పాశుపతాన్ వామాన్ కాలాముఖమహావ్రతాన్,
అతిరిచ్యతి దేవేశి! ప్రాణలింగార్చనో బుధః.

—వీరాగమము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై శ్లోకములు పాశుపతులు, కాలాముఖులు, కాపాలికులు లింగధారులు గారనియు, అట్టివారికి శిష్యుఁడగువాఁడు నరకము నందుననియుఁ జెప్పుచున్నవి. ఇట్టి శ్లోకములు పెక్కులు గలవు.

తెలుఁగునాటి యారాధ్యులు వీరశైవులు గారు; పూర్వకాలమున వీరు లింగధారులు గారు

ఈ విషయము తగవులకుఁ దానకమగు నని నే నెఱుఁగుదును. అయినను నాకు వాస్తవముగాఁ దోఁచినదానిఁ దెలుపుచున్నాఁడను. ప్రాజ్ఞులు పరిశోధింపఁ దగుదురు. తెలుఁగుదేశపువారగు పండితత్రయము (శివలెంకమంచెన పండిత, శ్రీపతి పండిత, మల్లికార్జున పండితులు) లింగధారు లనుటకు బలవదాధారములు నాకుఁ గానరాలేదు. మల్లికార్జున పండితారాధ్యుల గ్రంథమున నెక్కడను లింగ ధారణ ప్రశంసయే లేదుగదా! ఆంధ్ర దేశమున నాకాలమునఁ గాలాముఖులు గూడఁ బలువు రుండిరి. నన్నిచోడని గురువయిన మల్లికార్జునుఁడు కాలాముఖ మతమువాఁడు. ఆతఁడుగూడ లింగధారి గాఁడు. కుమారసంభవమం దెక్కడను లింగధారణ ప్రశంస గానరాదు. వీరశైవులు గర్హించు వర్ణాశ్రమాచారవిధులు, వైదికకర్మలు వీరికి సమ్మతములు. మల్లికార్జున పండితారాధ్యులకు బ్రాహ్మ ణ్యముమీఁద నాస్థ గలదు. వర్ణాశ్రమధర్మనిబంధనముమీఁదఁ దాత్పర్యము గలదు. శివభక్తియందుఁ దన్మయత్వమును గలదు. బసవేశ్వరుఁడు మహాశివ భక్తుఁడని యాయనయెడల నద్భుత గౌరవమును, వైదిక కర్మలను గర్హించి వర్ణాశ్రమాచారములను రూపుమాపుచున్నాఁడని యతృప్తియుఁ గాంచినవాఁడై బసవేశ్వరుని దర్శించి వాదించుటకై పోవుచుండఁ ద్రోవలోఁ దన్మృతివార్త విన వలసెననియు, "భక్తిమీఁది వలపు బ్రాహ్మ్యంబుతోఁ బొత్తుఁ బాయలేను నేను బసవలింగ"యని యాతఁడు చెప్పెననియుఁ బ్రతీతి గలదు. దీనిఁబట్టికూడ నాతఁడు బసవేశ్వరుని మతమువాఁడు కాఁడని స్పష్టముగా నెఱుఁగనగును. లింగ మును ధరించిన వీరమాహేశ్వరుఁడు (వీరశైవుఁడు) వర్ణాశ్రమ ధర్మములను, వైదిక కర్మములను నాచరింపరాదని కలదు. ఇట్లు విడుచుటే వీరవ్రతము. వీరశైవులు జంగములయిన (చరించునట్టి) శివలింగములేయని వీరశైవ గ్రంథ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములు పలుకుచున్నవి. శివత్వమును బొందినవారు మరల వైదిక కర్మాచరణము నకుఁ బాల్పడరాదు. కర్ణాటదేశమునఁగల లింగాయతులు సరిగా నట్టివీర శైవ సంప్రదాయమువారు. వారికి లింగధారణము గలదే కాని, యజ్ఞోపవీతాదులు లేవు. వారు బ్రాహ్మణులవలె విశుద్ధమయిన సదాచారము గలవారే కాని, బ్రాహ్మణులతోఁగాని, తదితరులతోఁ గాని సహభోజనము నొల్లరు. వారు బ్రాహ్మణాదివర్ణధర్మముల నభిమానింపరు. ఆంధ్రదేశపు టారాధ్యులు సంపూర్ణముగా బ్రాహ్మణ ధర్మములు గలవారు. తక్కిన బ్రాహ్మణులతో వీరు సహభోజనము గావింతురు. బ్రాహ్మణ్యము నభిమానింతురు.

దశమశతాబ్ది కింకను బూర్వకాలముననుండి గౌడదేశమున గోళకీమఠ మనుపేర గొప్ప శైవాచార్యమఠము ప్రఖ్యాతిగాంచెను. భావశంభు, సోమశంభు ప్రభృతులు తన్మతాధిష్ఠాతలు. సోమశంభువు తనపేర నొకపద్ధతిని రచియించెను. శివలెంకమంచెన పండితుఁ డీసోమశంభువు మనుమఁడట! ఈ పరంపర వారు 'కలచురిక్ష్మాపాలదీక్షాగురువు'లని పలుచోట్లఁ బ్రస్తుతింపఁబడిరి. కలచురి క్ష్మాపాలుఁడగు బిజ్జలునకుఁ గూడ వీరు గురువు లయియుందురని నేను దలంచుచున్నాఁడను. బిజ్జలుని కాలమునఁ బశ్చిమ చాళుక్యరాజ్యమున నీ పరంపరవారు పలువురు శివాచార్యు లుండిరి. బసవపురాణము ౨౨౮-వ పుటలో వారి పేర్లు చూడఁదగును. ఏతన్మఠపరంపరవారు వేలకొలఁది మహనీయులు దక్షిణాపథమెల్ల వ్యాపించిరి; కేరళమునకుఁగూడ నరిగిరి; మఠముల నెలకొల్పిరి. కృష్ణలీలాశుకుని గురువగు నీశానశివాచార్యుఁడు కేరళమం దుండినవాఁడు. ఆయన చోళరాజగు రాజరాజచోళునకును గురువై యుండెను. ఈశానశివగురుదేవపద్ధతి యని యాతఁడు గొప్ప తంత్రగ్రంథము రచించెను. కేరళముననుండి విమలశివ, ధర్మశివ, విశ్వేశ్వరశివాదులు తెలుఁగుదేశమునకుఁ జేరిరి. విశ్వేశ్వర శివాచార్యుఁడు కాకతీయగణపతి చక్రవర్తికి శివదీక్షాగురుఁడై, తండ్రియై (దీక్ష నొసఁగుట చేతనా ?) యాంధ్రదేశమునఁ గృష్ణాతీరమున మందరగ్రామమున గొప్పమఠము నెలకొల్పెను. తా నందు నెలకొనెను.

శ్లో॥ శ్రీ చోళేశ్వర మాలవక్షితిపతీ రాజన్యచూడామణీ
యచ్ఛిష్యౌ కిమతః పరం గణపతి క్షోణీపతి ర్యత్సుతః,

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నస్యా త్కస్య ముదే స దేశికవర శ్శైవాగమాంభోనిధి
శ్రీవిశ్వేశ్వరదేశికః కలచురిక్ష్మాపాలదీక్షాగురుః.

త్ర్యంగత్తుంగ జటాకిరీట ముదయ స్మేరారవిందాననం
ముక్తాకుండలమండితాంసశిఖరం హారై ర్మనోహారిణమ్,
విద్యామంటపవర్తినం గణపతిక్ష్మాపాల దీక్షాగురుం
శ్రీవిశ్వేశ్వరశంభు మీక్షితవతాం తే చక్షుషీచక్షుషీ.

—మల్కాపుర శాసనము.

కాళేశ్వరము, పౌన్నగ్రామము, మంద్రకూటము, మానేపల్లి, ఊటుపల్లి, చంద్రవల్లి, కంభంపల్లి, ఆనందపురము, కొమ్మూరు, శ్రీశైలము, వెల్లాల, ఉత్తరసోమశిల మొదలగు గ్రామములందు శివాలయములను, మఠములను నీతఁడు నెలకొల్పెను. వీరి పరంపరవారు తెల్గుదేశమున కృష్ణదేవరాయల తర్వాతికాలము దాఁకఁ గూడఁ బలువురు ప్రఖ్యాతులై యుండిరి. శ్రీనాథునిచే నోడింపఁబడిన డిండిమఁ డీ పరంపరవారికి సంబంధించినవాఁడే. నేఁ డద్వైతమతాచార్యపీఠములుగా నున్న విరూపాక్ష, పుష్పగిరిపీఠము లానాఁడు వీరు నెలకొల్పిన శైవమఠములే. పెదకళ్లేపల్లిలో శివాలయము నీ సంప్రదాయమువాఁడును, బుష్పగిరి మఠాధిపతియు నగు సోమశివాచార్యుఁడే కాకతీయ ప్రతాపరుద్రుని పాలనమున క్రీ. శ. ౧౨౭౨ నాఁడు కట్టించెను. ఆయన విగ్రహముగూడ నక్కడఁగలదు. పెక్కుగ్రామములందు వారి ధర్మప్రతిష్ఠలు గలవు. కృష్ణరాయల కాలమున నున్నవారును, ముక్కుతిమ్మనాదులకు గురువులు నగు నఘోరశివాచార్యదక్షిణామూర్తి శివాచార్యులు, వీరి సంప్రదాయమువారే. సూత్రభాష్యకారుఁడు, శ్రీకంఠశివాచార్యుఁడు గూడ నీ పరంపరలోనివాఁడే యగుననుకొందును. వీరి యుద్బోధముచేతనే కాఁబోలును బ్రతాపరుద్రుని కాలమున నాంధ్రదేశ శివాలయములలోఁ బెక్కింటఁ దమ్మళ్లు తొలఁగింపఁబడి, వెలనాటివారు పూజారులుగా నిలుపఁబడిరి. ఈశానశివాఘోరశివాదులు రచించిన దీక్షాప్రతిష్ఠాది నిబంధనముల ననుసరించియే నేఁడాంధ్ర దేశ శివాలయములలో నుత్సవాదులు నడిపింపబడు చున్నవని నేఁదలఁచుచున్నాఁడను. శైవాగమసమ్మతమయిన వైదిక ప్రక్రియ చేతనే యారాధ్యు లాయుత్సవాదుల నేఁడును నడుపుచున్నారు. ఆంధ్రారాధ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సం|ప్రదాయము పూర్వకాలమున నీశివాచార్య పరంపరవారి సం|ప్రదాయముగానే యుండెనని నేను దలఁచుచున్నాఁడను. పెక్కువిధములఁ జూడఁగా నాం|ధ్రారాధ్య సం|ప్రదాయ మిట్టిదిగాఁ గానవచ్చుచున్నను, లింగధారణము, కరపీఠార్చనము, షట్‌స్థల వివేకము మొగలగునవి వీరశైవ సం|ప్రదాయోద్భూతములు గొన్నిగూడఁ గలసియుండుటచే వీరును వీరశైవులేమో యనియు సంశయము గల్గును. వీరశైవులకు ముఖ్యమయిన వైదిక కర్మత్యాగము, కులా|శమాచార త్యాగము, అన్యదేవతారాధన త్యాగము మొదలగు వీర|వతములు వీరికి లేకుండుట యట్టి సంశయమునకుఁ |ప్రబల బాధకముగాను నున్నది. |ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో ౧౧-౩-౧౬ అని సంఖ్యగల |ప్రాచీన తాళప|త్రి |గంథమున గోదావరీ తీరమున నొకస్వాములవారు |ప్రాచీన |గంథములను శైవసం|ప్రదాయములను జక్కఁగాఁ బరిశోధించి, యక్కడి |బాహ్మణులకు |వాసిన ప|త్రిక యొకటి గలదు. అది యిప్పటి కిన్నూతేండ్ల |క్రిందట |వాయఁబడినదై యుండును. ఆనాఁటికి రెండువందల యేండ్లకుఁ బూర్వము ఆం|ధదేశమువారు ౬౬ కుటుంబములవారు |బాహ్మణులు శ్రీశైలమున కేఁగి యక్కడ లింగధారణదీక్ష గొనిరనియు, కొందఱక్కడనే వీరశైవులై యుండిరనియుఁ, గొందఱు వైదిక ధర్మముతో లింగధారణమును గూడఁ నాం|ధదేశమందుఁ బాటించుచుండిరనియు నందుఁ గలదు. ఇది వాస్తవమేమో పరిశోధింపవలసియున్నది. |ప్రాచీనాం|ధ్రారాధ్య సం|ప్రదాయ |గంథములలో లింగధారణాది విషయములు గానరాకుండుట చేతను, నాం|ధారాధ్యులలో నిప్పటికిఁ గొన్ని కుటుంబములవారు లింగధారణము లేకయే యుండుటచేతను మీఁదివిషయము విశ్వాస్యమే యగునని నేఁ దలంచుచున్నాఁడను.

|క్రీ. శ. ౧౩౨౦ నుండి ౧౪౨౦ దాఁక సు|ప్రఖ్యాతులుగానున్న కొండవీటిరెడ్లు, తన్మం|తులు శైవమతాభినివిష్టులుగా నుండిరి. వారికిని వారి మం|త్రి యగు మామిడి |పెగ్గడయ్యకును శంకరారాధ్యు లనువారు గురువులుగా నుండిరి. ఆ శంకరారాధ్యులకే పెదకోమటి వేమారెడ్డి పినపాడను |గామము న|గహార ముగా నొసఁగెను. దానికి శాసనము గలదు. తెనాలి దగ్గఱఁ బినపాటిలో నేఁడా శంకరారాధ్యులవారి వంశమువారు మృత్యుంజయారాధ్యులు గలరు. వీరిది

వేటూరి |ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్భటారాధ్య వంశమట! కాని వీరికి లింగధారణము లేదు. బహుకాలమున నుండి సుప్రఖ్యాతమయియున్న యీ వంశమువారు లింగధారులు గాకుండుట వింతగాదా! మఱియు నాంధ్రదేశపు టారాధ్యుల కుటుంబములలో మిక్కిలి గౌరవము గడించినవారు లింగధారణము లేనివా రింకను గొందఱు గలరు. గోదావరీ మండలమున నయ్యగారివా రని యారాధ్యులు గలరు.[1] వారికిని లింగధారణములేదు. ఉద్భటుఁడు భోజునకు దీక్షాగురువని పండితారాధ్య చరిత్రమునను, నుద్భట చరిత్రమునను గలదు. భోజుఁడు రచించిన శైవతంత్రము తత్త్వప్రకాశము నేఁడు సుముద్రితమై యున్నది. అందు నేఁటి యారాధ్య సంప్రదాయ విషయము తెలియఁ గానరావు. గోళకీమత సంప్రదాయమువారు తమ గ్రంథములందు భోజుని గ్రంథములను బ్రమాణముగాఁ గొనియున్నారు. ఉద్భటుఁ డీ భోజునకు గురువేయగునేని యాతఁడు నేఁటి యారాధ్య సంప్రదాయమువాఁడు గానేరఁడు. ఆ యుద్భటుని వంశమువారగు నాంధ్రారాధ్యులుగూడ భోజగ్రంథ, గోళకీమతాచార్యకృత గ్రంథోపదిష్టమగు వైదిక శైవసంప్రదాయమువారే యగుదురు. బసవేశ్వరుని కాలముననుండి యాంధ్రదేశారాధ్యులు వీరశైవులై లింగధారులై యుందురేని కర్ణాటదేశమునఁబోలె వీరికిని మఠములు, గురుపరంపరలును నుండెడివి. ఆంధ్రదేశమున గోళకీమత సంప్రదాయము వారి మఠములే యుండెడివిగాని, నేఁటి యాంధ్రారాధ్య సంప్రదాయము వారి మఠము లెన్నఁడు నున్నట్టు దెలియరావు. పండితత్రయోద్భటారాధ్య వేమనారాధ్యాది వంశపరంపరలవారాభిజాత్యముగలవా రారాధ్యవంశములవారు పలువురు వెలయుచున్నను, లింగధారణాది దీక్షలు గొనుటలో గురువంశములు, శిష్యవంశములు నను భేదము లేక వీరిలో నెల్లరును సమానసమ్మానమునే పడయుచున్నారు. బహుకాలమున నుండియు నిట్టి సంప్రదాయమే సాగుచున్నచో నిప్పుడు లేకున్నను బూర్వకాలమున నేని యట్టిమఠము లుండకపోవునా యని సంశయము.

దహనసంస్కారము నేఁడాంధ్రారాధ్య సంప్రదాయమున లేదు. కాని తావన్మాత్రమున వీరు వీరశైవు లనఁగాదు. ఇటీవల వీరు లింగధారణముతోపాటు

---

1. వీ రార్వేలనియోగులుగాని యారాధ్యులు గారని కొందఱనుచున్నారు. "కూచిమంచి తిమ్మకవ్యాదుల గురువైన దెందులూరి లింగనారాధ్యుని శిష్యులందఱు 'అయ్యగారు' అనుటచే నాయన తర్వాతివా రయ్యగారివారైనారు" అని బ్రహ్మశ్రీ నడుకుదుటి వీరరాజు పంతులుగారు వ్రాసిరి. రక్తాక్షిచైత్ర భారతి చూడుఁడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖననసంస్కారమునుగూడ పరిగ్రహించియుండవచ్చును. గోళకీమఠ సంప్రదాయమువారు కూడ నుత్తములైన శివదీక్షితులకు నాశౌచముగాని, శ్రాద్ధాదికముగాని యక్కఱలేదనిరి. 'నిర్వాణదీక్షితానాంతు సూతకం నైవవిద్యతే' — 'దీక్షితానాంచ శైవానాం శ్రాద్ధం స్యాచ్చైవమేవహి, నవైదికం కృతం౦ శైవం శివలోకం స గచ్ఛతి '—ఆశౌచదీపిక, అఘోరశివాచార్యుఁడు.

ఆంధ్రారాధ్య సంప్రదాయము వారి దీక్షపేరు చిన్మయదీక్ష. వీరశైవుల దీక్షపేరుత్తరదీక్ష. రెండు సంప్రదాయములు వేఱనుటకిదియు నొక తార్కాణ. కృష్ణదేవరాయలకుఁ బూర్వకాలమున నాంధ్రదేశమున నారాధ్యబ్రాహ్మణులు లింగధారులయి యుండిరనుటకుఁ బ్రబలాధారములు గలవేమో యింకను బరిశోధింపవలసి యున్నది.

వీరశైవము బసవేశ్వరా ద్యుపజ్ఞమే

లింగధారణమును జెప్పుశ్లోకములు గొన్ని యాగమములలోనివిగాను, బురాణములలోనివిగాను నిటీవలి వీరశైవ గ్రంథములందుఁ గలవు. ఆ శ్లోకములే కాక కొన్ని యాయాగమములుగూడ వీరశైవమతము వెలసిన కాలమునను, నటు తర్వాతికాలమునను నేర్పడినవని నేను దలఁచుచున్నాఁడను. వీరశైవసిద్ధాంతమును దెలుపు నాగమము వీరాగమమని యొకటి గలదు. అది యిట్టిదే. ఏలనఁగా నందుఁ బెక్కుచోట్ల నాల్గుశైవమఠములు పేర్కొనఁబడినవి. నల్గురు శైవాచార్యులు పేర్కొనఁబడిరి.

శ్లో. రేవణో మరుసిద్ధేశో రామదేవో మునీశ్వరః,
పండితారాధ్య ఇత్యేతే చతుర్మఠమునీశ్వరాః.

ఇందు నాల్గవవాఁడగు పండితారాధ్యుఁడు శివలెంకమంచెన పండితుఁడయినను, శ్రీపతిపండితుఁడయినను, మల్లికార్జున పండితుఁడయినను బసవేశ్వరుని కించుమించుగా సమకాలమువాఁడే యగును. తక్కినవారు గూడ బసవేశ్వరుని నాఁటివారే. ఈ యాగమమున వీరశైవ సంప్రదాయములెల్ల వివరింపఁబడినవి. ఇది పురాతన గ్రంథమనుట నే నంగీకరింపఁజాలనయ్యెదను. మఱియు రేణుక (రేవణ) సిద్ధరచితము సిద్ధాంతశిఖామణియు, మాయిదేవరచితము శివానుభవ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూత్ర (విశేషార్థప్రకాశన)మును, పద్మరసుదీక్షాబోధయుఁ, నీలకంఠాచార్యుని క్రియాసారమును గలవు. వీరశైవ సిద్ధాంతమును నిరూపించు గ్రంథములలో మూఁలభూతము లివి. ఈ గ్రంథముల రచించినవారు బసవేశ్వరుని కాలమువారును దర్వాతికాలమువారును నగుట విస్పష్టవిషయము. బసవ పురాణమును బట్టి, అబ్లూరుశాసనమునుబట్టి యీ మతము క్రీ. శ. ౧౧౫౦ ప్రాంతమున నేర్పడినదిగానే తెలియనగుచున్నది. ప్రాచీనాగమగ్రంథములం దక్కడక్కడ వీరశైవ సిద్ధాంతానుకూలములగు శ్లోకములు గొన్నియున్నను, వానినెల్ల నుద్ధరించి కులాచార నియమములను ద్రెంచి వీరశైవమని క్రొత్తసిద్ధాంతము నెలకొల్పినవారు మాత్రము బసవేశ్వరాదులే యనుటకు సంశయింపఁబనిలేదు. ఈ యర్థమునకు సాధకములయిన విషయములు పెక్కులు బసవపురాణమునఁ గూడఁ గలవు.

వీరశైవము

వీరశైవులు "శివలింగం కరాద్యంగే వీరశైవస్తు ధారయేత్" అను విధి చొప్పున లింగధారణము చేయుదురు. ధరించిన యాలింగమునకుఁ బ్రాణలింగమనియు, నిష్టలింగమనియుఁ బేరు. అది లోపించెనేని గండగత్తెఱ వేసికొని చనిపోవలసినదే కాని వారు జీవించియుండరాదు.

ప్రాణలింగవ్రతే లుప్తే ప్రాయశ్చిత్తం న విద్యతే,
ప్రాణత్యాగాత్పరం తస్మా త్సావధానేన ధారయేత్.
ప్రాణలింగేచ విచ్ఛిన్నే లింగే ప్రాణాన్ పరిత్యజేత్,
ప్రతిదీక్షాం ప్రాప్యతిష్ఠే ద్రౌరవం నరకం వ్రజేత్.

సిద్ధాంతశిఖామణిలోఁ బ్రాణలింగమనఁగా నంతర్లింగమనియు, నిష్టలింగమనఁగా బాహ్యలింగమనియు, కరపీఠార్చన ముత్తమమనియుఁ గలదు. 'ఇష్టలింగ మిదం స్థూలం యద్బాహ్యేధార్యతేసదా, ప్రాణలింగంతు తత్ సూక్ష్మం యదంతర్భావనామయమ్. బాహ్యపీఠార్చనా దేత త్కరపీఠార్చనం వరమ్.'

వీరశైవ మద్వైత సిద్ధాంతము ననుసరించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివేనసహ సంబంధా చ్ఛైవమి త్యాదృతం బుధైః,
ఉభయో స్సంపుటీభావా ద్వీరశైవ మితిస్మృతమ్.
వీ శబ్దే నోచ్యతే విద్యా శివజీవైక్య బోధికా,
తస్యాం రమంతే యే శైవా వీరశైవా స్తు తే స్మృతాః.
స్వయం లింగాంగసంబంధీ శివ ఏవ నచాపరః.

ఇట్లు చెప్పియు సిద్ధాంతశిఖామణికారుఁ డద్వైతమతమును గర్హించెను. అద్వైతమునఁ జేరినచో బాహ్యలింగార్చనము మానివేయు టగును గాన యా మతము పనికిరాదనెను. సర్వాద్వైతమని, యీశ్వరాద్వైతమని భేదముఁజెప్పి యీశ్వరాద్వైతమే తగును కాని సర్వాద్వైతము తగదనెను. మల్లికార్జున పండితారాధ్యుఁడుగూడ నీయద్వైతభేదముఁ జెప్పెను.

వీరశైవులు జాతిభేదము పాటింపరాదు.

శ్లో. ఏకపీఠం జగత్సర్వ మేక మాకాశమాలయమ్,
ఏకతోయం సదా పీత్వా జాతిభేదం నకారయేత్.

అమరంగ నటుగాక యఖిలమర్త్యులకు
సమముధాతువులును సమముపిండములు
సమము సూతకములు సమము జన్మములు
సమము నిద్రాహార సంగకృత్యములు
సమము మోహభయాభిషంగలోభములు
సమమింద్రియ విషయసముదాయములును
సమములీభూతపంచకములు నవయ
వములును సుఖదుఃఖవాసనల్ సమము
లదిగాక ధరయేక మఖిలజీవులకు
తుద నాకసంబు పొత్తు సమస్తమునకు
తోయమొక్కటి జగత్తునకుఁ ద్రాపింప
నైయుండుఁ గులభేదమైనలాగెట్లు.

* * *

 వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్రదతి బ్రాహ్మణక్షత్రియ వైశ్య
శూద్రకులీను లంచును బల్కెదీవు
ఎక్కడ వారికి నేతెంచెఁ గులము
టక్కరు లాడుమాటలుగాక యనిన.

—దీక్షాబోధము.

ఇట్లు వీరు జాతిభేదమును గర్హించి యాకాలమున ననేకుల లింగధారులఁగాఁజేసి వారినెల్లర నొక్క పొత్తునకుఁదెచ్చి తమ మతమున కభ్యుదయమును గూర్చుకొనఁగల్గిరి. కాలక్రమమునఁగూడ నాపూన్కి యట్లేసాగుచుండఁగల్గెనేని యాంధ్రకర్ణాటదేశములందు జాతిభేదము సమసిపోయి కూడ నుండవచ్చును. కాని దానిఁ బ్రబలముగాఁ బ్రతిఘటించిన యద్వైతాది మతముల యధికవ్యాప్తిచే, నానాజాతులనుండి క్రొత్తక్రొత్తవారు నాఁటనాఁట వీరశైవులగుచుండుటగాని తన్మూలమున జాతిభేదములు సమయుటగాని సందర్భింపదయ్యెను. తర్వాతికాలమున నక్కడక్కడఁ గొందఱు కొందఱు కొలఁదికొలఁదిగా మాత్రమే వీరశైవ దీక్షగొని యాసంఘమునఁ జేరిరి. దానిచే బసవేశ్వరాదుల కాలమున వేర్పడి యేర్పడిన శైవదీక్షితుల వంశపరంపరలును దర్వాతివారు కొలఁది మందియు మాత్రమే కూడి నేఁడు లింగాయతు లనుపేరఁ బ్రత్యేక సంఘమై వెలయుచున్నారు.

ఇటీవలి కాలమున నా మతమునఁ గ్రొత్తగాఁ జేరినవా రంతగా లేకపోవుటచే జాతిభేదమును బాటింపరా దను సిద్ధాంతమును స్థాపింపఁబూనిన యా సంఘమే సంకుచితమై తాను నొకజాతియై తనకు ముందున్న జాతులకంటె నింక నొక్కజాతిని హెచ్చింపఁగల్గెనేకాని జాతిభేదమును సమయింపఁజాలదయ్యెను.

వీరశైవమత స్వరూపము, వీరాగమము, వీరశైవాచార సంగ్రహము మొదలగు గ్రంథములందుఁ గానవచ్చును. బసవేశ్వరుని సమకాలమువాఁడగు కెరెయ పద్మరసు రచియించిన వీరశైవదీక్షాబోధలోఁ బ్రధాన విషయములెల్లఁ జక్కఁగా స్పష్టపఱుపఁబడి యున్నవి. పిడుపర్తి సోమనాథుని తెలుఁగుదీక్షాబోధను జదివి వీరశైవమత స్వరూపమును జక్కఁగాఁ దెలిసికొనవచ్చును.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివకవులు

వీరశైవులలోఁ గవీశ్వరులగువారు శివునిమీఁదను దద్భక్తుల మీఁదను దక్క నితరులగు భవులమీఁద నెప్పుడును గృతులఁ జెప్పెడివారుగారు. కావున వారికి శివకవు లని పేరు గల్గెను. కర్ణాటాంధ్రగ్రంథములలో శివకవుల ప్రశంస పెక్కుచోట్లఁ గలదు. శివకవులు భవికవుల గర్హించిరి. కవితలోఁగూడ వారు వేఱుమతము వారయిరి.

ఐనను లోకహితార్థంబు గాఁగ
నానేర్చు కొలఁది వర్ణన సేయువాఁడ
నవరసరసికత భువిని బేర్కొన్న
శివకవి ప్రవరుల చిత్తంబు లలర
నిప్పాట నితరులఁ జెప్పెడిదేమి
తప్పులు దారులఁ దడఁబడఁబలికి
వెలసిన చదువులు వీటిఁబో రిత్త
పొలిసిపోయిరి దమపురులు దూలఁగను
మృడుమహత్త్వముగానమినిబొంకులనఁగఁ
బడుఁ 'గవయః కిం నపశ్యన్తి'యనుట
యనుచుఁగుకవులఁగీటునఁ బుచ్చిపేర్చి

—బసవపురాణము.

సోమనాథుఁడు బసవపండితారాధ్యచరిత్రములందును, అనుభవసార మందును, శివకవులను స్తుతించెనే కాని యాంధ్రకవితాగురుఁడనఁబడిన నన్నయ మొదలగు నితరకవులను వేరిని స్తుతింపలేదు.

శివకవుల గ్రంథములు

మల్లికార్జున పండితారాధ్యుని శివతత్త్వసారమును, నన్నిచోడనికుమార సంభవమును, మన సోమనాథుని కృతులును, నిప్పుడు మన కులపబ్ధము లయిన శివకవుల గ్రంథములలోఁ బ్రాచీనములు. మల్లికార్జునపండితుని కృతులు మఱి కొన్ని దొరకవలసియున్నవి. మల్లికార్జునపండితునికంటెఁ బూర్వుఁడు శ్రీపతి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పండితుఁడుగూడఁ గవియట! ఆయన బెజవాడలో నుండినవాఁడు. ఆయన తెలుఁగుకృతు లేమేని రచియించెనేమో యెఱుఁగరాదు. పండితారాధ్య చరిత్రలో నీక్రింది గ్రంథములు పేర్కొనఁబడినవి.

అంచితబాణగద్యాక్షరగద్య
పంచగద్యాదులు వటుగణాడంబ
రంబు వర్ణాడంబరంబు వ్యాసాష్ట
కంబును శ్రీనీలకంఠ స్తవంబు
శ్రీరుద్రకవచంబు శారభంబును మ
యూర స్తవము హలాయుధ మనామయము
మలహణమును మహిమం బను స్తవము
మలయరాజీయంబు మౌనిదండకము
స్తుతిమూలమగు మహాస్తోత్ర సూత్రములు
శతకంబు శివత త్త్వసారంబు దీప
కళిక మహానాటకము నుదాహరణ
ములు రుద్రమహిమయు ముక్తకావళులు
గీతసూక్తములు భృంగి స్తవంబులు పు
రాతనముని ముఖ్యరచితాష్టకములు
హరలీల—

* * *

ఆనందగీతంబు లర్థిఁ బాడుచు శి
వానందలీలల నలరి యాడుచును
శంకరగీతముల్ సరవిఁబాడుచును
శంకరలీలల జతుల కాడుచును
బరమశివానందభరితమై మఱియు
హరగణాగ్రణు లున్న యవసరంబునను

* * *

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మదినుబ్బి సంసారమాయా స్తవంబు
పదములు దుమ్మెదపదముల్ ప్రభాత
పదములు పర్వతపదము లానంద
పదములు శంకరపదముల్ నివాళి
పదములు వాలేశుపదములు గొబ్బి
పదములు వెన్నెలపదములు సెజ్జ
వర్ణన మఱి గణవర్ణనపదము
లర్ణవఘోషణ ఘూర్ణిల్లుచుండఁ
బాడుచు నాడుచుఁ బరమహర్షమున
....

—పండితారాధ్యచరిత్రము.

పయివానిలోఁ బెక్కులు సంస్కృతగ్రంథములు. శివతత్త్వసారము తెల్గుకృతి. శతకము, దీపకళిక మొదలగునవికూడఁ దెల్గుకృతులు గావచ్చును. ఆనందగీతములు, శంకరగీతములు, తుమ్మెదపదములు, ప్రభాతపదములు మొదలగు గేయరచనలుగూడ తెల్గువే. కాని యవి మన కిప్పుడు దుర్లభములుగా నున్నవి. దీనినిబట్టి చూడఁగా నీశివకవుల తెలుఁగుకృతులు పద్యరచనము గలవి మల్లికార్జునపండితారాధ్యుని కాలమునకంటెఁ బూర్వము లేవేమో యని సంశయము కలుగుచున్నది. ఉన్నచో సోమనాథుఁడు పేర్కొనియుండును గదా! శివకవుల రచనారీతులను బరిశోధింపఁగా వీరిగ్రంథములకును, నన్నియాదు లగు (భవి) కవులగ్రంథములకును బెక్కుభేదములు గానవచ్చుచున్నవి. అవి ముందు వివరింతును :

జానుఁదెనుఁగు

శివకవులు పలువురు జానుఁదెనుఁగును బ్రశంసించిరి :

చ. సరళముగాఁగ భావములు జానుఁదెనుంగున నింపు పెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధుమృదుత్వరసంబునఁ గందళింప న
క్షరములు సూక్తులార్యులకుఁ గర్ణరసాయనలీలఁ గ్రాలఁగాన్.

—నన్నిచోడఁడు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉరుతరగద్య పద్యోక్తులకంటె
సరసమై పరగిన జానుఁదెనుంగు
చర్చింపఁగా సర్వసామాన్యమగుటఁ
గూర్చెద ద్విపదలు గోర్కిదైవాఱఁ

—బసవపురాణము.

....

ఒప్పదు ద్విపద కావ్యోక్తి నావలదు
ఆరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరితసంస్కృత భూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబు గామి
జానుఁదెనుఁగు విశేషము ప్రసన్నతకు

—పండితారాధ్యచరిత్రము.

సోమనాథుఁడే జానుఁదెనుఁ గనఁగా నిట్టిదని వృషాధిపశతకమున జెప్పినాఁడు:

చ. బలుపొడతోలుసీరయును బాఁపసరుల్ గిలుపారుకన్ను వె
న్నెల తల సేఁదుఁ గుత్తుకయు నిండిన వేలుపుటేఱు వల్గుపూ
సలు గలతేని లెంక వని జానుఁదెనుంగున, విన్నవించెదన్
వలపు మదిన్ దలిర్ప బసవా బసవా బసవా వృషాధిపా!

ఆకాలమున నీజానుఁదెనుఁగు మిక్కిలి ప్రసన్నమై సర్వసామాన్యమై యుండెను. తర్వాతి మన కవీశ్వరులు సంస్కృతప్రాయమైన రచనను దెలుఁగునఁ జొప్పించి జానుఁదెనుఁగును సన్నగిలఁజేసిరి. ఇటీవలి తెలుఁగురచనలలో నెక్కువ రుచ్యములయిన నానుళ్లను బలుకుబళ్లను మిక్కిలి తక్కువ కాఁ జొచ్చెను. సోమనాథుని గ్రంథములలోను, నన్నిచోడని గ్రంథములోను మన కిపుడర్థము గాని జానుఁదెనుఁగుఁబలుకు లనేకము లున్నవి. సంస్కృతప్రాయమగు రచనలకు మన మలవడుటయు, దేశితెలుఁగురచనలఁ ద్రోసిపుచ్చుటయు నిట్టగుటకుఁ గారణములు. ఈవిషయము నించుక వివరింతును.

దేశిరచన

తెలుఁగునకుఁ దోడిభాషయగు ద్రవిడభాషలో దేశిరచన లెక్కువగా నెక్కొన్నవి. ద్రవిడదేశీయులగు జైనులయు, శైవులయు, వైష్ణవులయు దేశిర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రములు ద్రవిడభాషాసహజములగు దేశివృత్తములలో సంస్కృత సంపర్క మంతగా లేని ద్రవిడదేశిభాషలో రచితములై వెలసియున్నవి. కర్ణాటకమున నంతగా నట్టిరచనములు లేవుగాని తెలుఁగునకంటెఁ గొంతహెచ్చుగా నున్న వనవచ్చును. ఆదికాలమునఁ దెలుఁగు గ్రంథములు ప్రాయికముగా సంస్కృత భాషలోనున్న పురాణాద్యార్యగ్రంథముల కనువాదములుగానే వెలయుటచే నాంధ్రసహజములయిన దేశిరచనముల కాదరువు సన్నగిల్లెను. మన పూర్వులు పౌరాణికములయిన యార్యకథల మీఁదను, సంస్కృతచ్ఛందస్సు మీఁదను, సంస్కృతప్రాయమయిన తత్సమభాషమీఁదను నభిమానముగలవారయి దేశీయేతి వృత్తములను,దేశీయచ్ఛందస్సులను,దేశిభాషను జిదుకఁద్రొక్కిరి. నేఁడు మనము స్త్రీపామరాదుల గేయరచనములని యనాదరమునఁ జూచు పదరచనము వరుసలే ద్రవిడభాషలోని ప్రౌఢకావ్యములందలి వృత్తములుగా నెలకొన్నవి. తరువోజ, ద్విపద, రగడ, అక్కర, గీతి, సీసము మొదలగు పరిమిత జాతులే దేశిచ్ఛందో జనితములు మన గ్రంథములం దాదృతములయ్యెను. ఈ దోషముచే మన తెలుఁగు ప్రబంధములం దాంధ్రతాముద్ర యంతగాఁ గానరాకున్నది. కొంతవఱ కాంధ్రతాముద్ర నచ్చొత్తి ప్రబంధముల రచించినవారిలో నగ్రగణ్యుఁ డీ సోమ నాథ కవియే. ఈతఁడు దేశీయ కథలను దేశిచ్ఛందో జనితమగు ద్విపదమున దేసితెనుఁగు బాసలో రచించినవాఁ డగుటచే నీతని కవితలో నాంధ్రతాముద్ర సక్కఁగా నత్తికొనెను. ఈతఁడు తన కవితారచనము నిట్లు ప్రశంసించు కొన్నాఁడు.

....

సత్కృతియన నూత్నసంగతి దనరఁ
దొమ్మిదిరసములు దొలఁకాడ వాని,
యిమ్మడి వర్ణన లెసఁగఁ దద్ద్విగుణ
మగు నలంకారంబు లసలార వాని
ద్విగుణార్థభావనల్ దీటుకొనంగఁ
దేటతెనుంగున ద్విపదరచింతుఁ
బాటిగాఁ దత్కథాప్రౌఢి యె ట్లనిన
జాతులు మాత్రాను సంధానగణ వి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీతులు గాన 'యనియతగణై'ర
నియను 'బ్రాసోవా'యనియు 'యతిర్వా'య
నియుఁ జెప్ప ఛందోవినిహితోక్తిగాన
బ్రాసమైనను యతిపై వడియైన
దేసిగా నిలిపి యాదిప్రాసనియతి
దప్పకుండఁగ ద్విపదలు రచియింతు
నొప్పదు ద్విపదకావ్యోక్తి నావలదు.

ఆరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబు గామిఁ
జానుఁ దెనుఁగు విశేషము ప్రసన్నతకు.

అట్టునుగాక కావ్యము ప్రౌఢిపేర్మి
నెట్టన రచియింప నేర్చినఁజాలు
నుపమింప గద్యపద్యోదాత్త కృతులు
ద్విపదలు సమము భావింప నెట్లనిన.

సరళతసరణి ప్రసన్నతచెన్ను
పరిణతగణపదపద్ధతి శబ్ద
శుద్ధి ప్రయోగప్రసిద్ధి గళాస
మృద్ధి నానుడి వడి మితి యతి యర్థ
పుష్టినైజము రసపుష్టి వినూత్న
సృష్టి విశేష్య విశేషణశ్లేష
సొంపు గుమారత పెంపు మాధుర్య
మింపు మృదుత్వంబు గుంపోజు సదువు
యమకంబు గమకంబు యతిగతి గార
కము పూరకము గ్రియ గాంతి విశ్రాంతి
రంగుబెడంగు మెఱుంగు సమాన
సంగతి యక్షరశయ్య సంఘటన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిపుణత రసికత నెఱి సమాసార్థ
ముపమాన మవధాన ముత్ప్రేక్ష లక్ష్య
లక్షణవ్యక్తి యలంకార యుక్తి
దక్షతసుమతి విచక్షతయనిన
జాతుల రచనాప్రణీతులఁగావ్య
నీతుల రీతుల నేతు లుట్టంగ
వరకవుల్ గొనియాడ వర్ణన కెక్క
ధరఁజెప్ప కృతియ యుద్యత్కృతిగాక
జల్లి పూరక మపశబ్ద మ్మక్రమము
వొల్లు వ్యుత్క్రియ జడ్డు వాం దసంఘటన
కాకు వ్యర్థం బసంగతి విరసంబు
వైకల్య మత్యుక్తి వైరిపదంబు
తలవిరు పసమగ్రత శిథిలబంధ
ములుదబధంబు గ్రామ్యోక్తి గంటకము
ద్రాఘ ఛందోవిరుద్ధం బాదియగు న
లాభప్రలాపోక్తి లాఘవం బనక
వసిగూర్చు కృతులు నా వడ్లును బెరుగు
బిసుకుచందము బిలిబిలికృతుల్ గృతులె
అటుగాన యభివినుతానందితోక్తి
పటుగద్యపద్య ప్రబంధసామ్యముగ
కావ్యకళాప్రౌఢిఁ గల్పింతు ద్విపద
కావ్యంబు భావ్యంబుగాఁగ నట్లయ్యు
నవికలవేదవేదాంతేతిహాస
వివిధాగమపురాణవిహిత సూక్తముల
నిదమిత్థమనుచోట నివియె ప్రామాణ్య
పదములు గాఁగ ద్విపదలు సంధింతు
సొట్టైనరత్నంబు చుట్టును బసిఁడి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గట్టిన భావన నెట్టణఁ దెనుఁగు
సంధిపూర్వాపరసంఘటనముల
బంధురచ్ఛందోనిబద్ధముల్ గాఁగ
వేదసూక్తములకు వెరవైనమాట
లాదటఁ గన్పింతు నది జల్లి యనక
వలనెఱింగియు వేదవాక్యంబు ద్విపద
కొలఁదినే పలుకుటకును మది మెచ్చి
కేలిముద్రిక రత్నకీలన సేయు
చో లేశమైనవచ్చునె రత్నమొత్త
సొ త్తైనరత్నంబు చుట్టునుబసిఁడి
గట్టుట యతివివేకం బిట్లయయ్యు
దేసిగా వచియింతు ద్విపదకు వళ్లుఁ
బ్రాసంబులునుఁ బొందుపడఁగఁ దావలయు
ననుచుఁ దదీయసూక్తాక్షరపంక్తి
జెనకకయింతొప్పఁ జెప్పనేయనుచు
సన్నుతిఁజేయుచు సత్కవు లలరఁ
దిన్ననిసూక్తుల ద్విపద రచింతు
నదియునుగా కైహికాముష్మికద్వి
పద హేతువవుట ద్విపదనాఁగఁబరగు
ద్విపదాంబురుహముల ధృతి బసవేశు
ద్విపదాంబురుహము లతిప్రీతిఁ బూన్తు

—పండితారాధ్య చరిత్రము

తనగ్రంథములు సుగ్రహములుగా నుండవలెనని యీతఁడు తలంచెను. సంస్కృతభాషలో ననుష్టుప్పు సులువుగా రచింపఁదగినదై, యక్షరబాహుళ్యము లేమిచే సులువుగాఁ జదువఁదగినదై, యన్వయక్లేశము లేమిచే సులువుగా నర్థము చేసికోఁదగినదై పురాణాదులందు లక్షలకొలఁది గ్రంథసంఖ్యతో వెలసియుండుట యెఱిఁగి దానివలెఁ దెలుఁగున వెలయఁదగినది ద్విపదయని గుర్తించి సోమ

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాథుఁడు తన ప్రధాన గ్రంథములగు బసవపురాణ పండితారాధ్య చరిత్రములను ద్విపదరచనములందే నెలకొల్పెను. ఆరూఢ గద్యపద్యాది ప్రబంధపూరిత సంస్కృత భూయిష్ఠ రచన సర్వసామాన్యము గాదనియు, జానుఁదెనుఁగు మిక్కిలి ప్రసన్నముగానుండుననియు, నది ద్విపదరచనమున మిక్కిలి పొసఁగి యుండు ననియుఁ బయిద్విపదలందు సోమనాథుఁడు సూచించినాఁడు. మఱియు సులువయిన రచనముగలదని ద్విపదను దక్కువగాఁ జూడవలదనియు, సర్వసామాన్య మగుట ద్విపద కొకగుణవిశేషమనియు, గద్యపద్యోదాత్తకృతుల కది తీసిపోదనియు, గావ్యగౌరవమును బోషించునది, దోషరాహిత్యమును గుణసాహిత్యమునుగాని, ఛందః ప్రయాసాతిశయము గాదనియుఁ జెప్పినాఁడు.

ద్విపదరచన సర్వసామాన్యమే

వర్తమాన నాగరకలోకము గొంత వర్జించుచున్నను నాఁడు నేఁడు నాంధ్రలోకము నాలుకలపై నాట్యమాడుచున్న పాటలు, పదాలు మొదలగు దేశి రచనలలో నూటికిఁ దొంబదివంతు రచనములు ద్విపదలును, దద్వికారములునై యున్నవి. ఒక్క ద్విపదమే విషయభేదమునుబట్టి, స్థలభేదమునుబట్టి, పాఠకభేదమునుబట్టి పఠించు తీరులలో బహుభేదములను బొందుచున్నది. తోలుబొమ్మలవాండ్ర యాటలలోను, స్త్రీల పాటలలోను, పంబవాండ్రయు, బవనీండ్రయు సుద్దులలోను, మఱియుఁ బెక్కువిధము లగు పామర రచనములలోను బహుళముగా ద్విపదయు, మంజరియుఁ గానవచ్చును. కాని వారివారి పాటతీరులు వేరుగానే యుండును. ప్రాచీన లేఖకు లిట్టిరచనములను దాటియాకులపై వ్రాయునప్పుడు వారు చదువు ఫణితిలో నేర్పడు దీర్ఘస్వరాదులతోనే వానిని వ్రాయుచుండెడివారు. మన బసవపురాణముగూడఁ గొన్ని ప్రతులలో నట్టితీరున వ్రాయఁబడియున్నది.

కైలాసమునఁ దొల్లి గటకంతుగొలూవ
శైలేంద్రకన్యక సనుదెంచు నెడాను.

ద్విపద రచనమున వెలయించుటచేఁ దన గ్రంథములు పండితులకే కాక పామరులకుఁగూడ నుపాదేయములు కాఁగలవని, యట్లు కావలయునని సోమనాథుఁ డభిమానించెను. అవి యట్లే వెలయఁగల్గెను.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఛందస్స్వాతంత్ర్యము

ఈ యభిమానముచే సోమనాథుఁ డితరాంధ్రకవులు పాటించిన ద్విపద చ్ఛందోనిబంధమునఁ గొంత స్వాతంత్ర్యము వహించి మాఱుపాటు గావించెను. తాళ్లపాక చిన్నన్న ప్రాచీన సంప్రదాయానురోధమున ద్విపదలక్షణము నిట్లు నిర్వచించినాఁడు.

వాసవుల్ మువ్వురు వనజాప్తుఁ డొకఁడు
భాసిల్ల నది యొక్కపదము శ్రీకాంత
క్రమమున నవినాల్గు గణముల నడచుఁ
గ్రమదూరముగఁ బ్రయోగము సేయరాదు
ఆ పాదమునకు మూఁడవగణం బాది
దీపించు యతి యంబుధిప్రియతనయ
యుపమింప నవి ప్రాసయుతములై రెండు
ద్విపదనా విలసిల్లె వికచాబ్జపాణి
ద్విపదకు ద్విపదకుఁ దెగఁజెప్పవలయు
నెపుడు సంస్కృతమున నితర భాషలను
యతుల లోపలఁ బ్రాసయతి దక్క సకల
యతులుఁజెల్లును బ్రయోగానుసారమున
ద్విపదతో ద్విపద సంధిల నేకశబ్ద
మపుడు ప్రయోగింప నది యయుక్తంబు
మఱియు సంస్కృతపు సమాసరూపమున
నెఱయ నెన్నిటినైన నిర్మింపఁదగును
....
అనులక్షణమ్ముల ననువొంది సుకవి
జన సుప్రయోగైక శరణమై...

—అష్టమహిషీకళ్యాణము.

రంగనాథ రామాయణాదు లీ లక్షణము ననువర్తించుచున్నవి. కాని సోమనాథుని రచన మిట్లు లేదు. ద్విపదమున నితరకవు లెవ్వరును బాటింపని ప్రాస

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యతి నీతఁడు చేర్చెను. రంగనాథ రామాయణమునఁగాని, గౌరన హరిశ్చంద్ర చరిత్రమునఁగాని ప్రాసయతి యెక్కడను గానరాదు. ఈతఁడును నీతని కను యాయు లగు శివకవులు మఱికొందఱును మాత్రమే యీ ద్విపదప్రాసయతిని జేర్చిరి. 'అనియతగణైః' 'ప్రాసోవా' 'యతిర్వా'యని మూఁడు సంస్కృత సూత్రముల నుదాహరించి సోమనాథుఁడు మాత్రాగణఘటితము లగు జాతులందుఁ బ్రాసయతి చెల్లునని నిర్ణయము చేసినాఁడు. ఈ నిర్ణయము సంగతమే యనఁ దగియున్నది. అయినను రంగనాథాదులు దీని నంగీకరింపమికి హేతువేమో : మఱియు ద్విపదయు ద్విపదయుఁ గలయునప్పు డొక్కపదమే యిటు గొంతయు నటు గొంతయునై యుండునట్లు రంగనాథాదు లెక్కడను గూర్పరయిరి. 'ద్విప దతో ద్విపద సంధిల నేకశబ్ద-మపుడు ప్రయోగింప నది యయుక్తంబు' అని చిన్నన్న స్పష్టముగా నీవిషయమును నిరూపించినాఁడు. అయినను మన సోమ నాథుఁ డీనిర్ణయమును బాటింపలేదు.

జాతులుమాత్రానుసంధానగణవి
నీతులుగాన యనియతగణైర
నియునుబ్రాసోవాయనియు యతిర్వా య
....
అతిశయప్రీతిబ్రహ్మాండపురాణ
మతమహోమోహస్యమాహాత్మ్యమనమొ
దలఁద్రిపుండ్రం మోక్షదం త్యక్త మనవి
రళ మేతధన్యత్ర రమతే యనఁగను
చితసూక్తి యట్ల వాసిష్ఠలైంగంబు.

—పండితారాధ్యచరిత్రము

ఇట్లుగూర్చుట పండితారాధ్యచరితమందే హెచ్చుగాఁ గానవచ్చును. బసవ పురాణమున నేద్విపద కాద్విపద విడఁబడియేయున్నది.

ఇది యి ట్లున్నను నీతఁడు, దర్వాతికవు లంతగాఁ బాటింపనిదియు, నన్నయరచనమందుఁ దిన్నఁగా నెన్నఁదగియున్నదియు నగు నీసరచనా వైలక్ష

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ణ్యమును అనుభవసారమునను, జతుర్వేదసారమునను జక్కఁగాఁ బాటించినాఁడు. మఱియు క్రౌంచపదవృత్తమున, నన్నిచోదనికంటె నెక్కువ నియమమును బాటించినాఁడు.

చంచల నాస్వాదించుచు లేఁదూం డ్లకరువు ప్రియలకు నలఁదుచు మైరో...

—నన్నిచోడఁడు

భక్తివినీతుల్ యుక్తిసమేతుల్ భవభయనిపతిత పశుగణపూతుల్...

—సోమనాథుఁడు

ఇందు నన్నిచోడని రచనమున చరణము రెండుదళములై మొదటిదళమునఁ బ్రాసయతియు, రెండవదళమున వేఱుగా యతియుఁ గల్గియున్నది. సోమనాథుని రచనమున నింత కెక్కువగా ద్వితీయదళమున యతి ప్రథమదళ ప్రథమాక్షరమున కనుగుణమైనదిగా నున్నది. అర్వాచీనకవులెల్లరు నీవిధానమునే యనుకరించిరి.

ప్రాసవిశేషములు

సోమనాథుని గ్రంథములలో నితర (భవి) కవికృతులం దంతగాఁ గానరానివి ప్రాసవిశేషములు గొన్ని గానవచ్చుచున్నవి. నన్నయాదుల కృతులలోఁ బ్రాసములందు హల్సామ్యము తప్పక కాననగును. అనఁగాఁ బ్రథమచరణ ద్వితీయాక్షరమున నెన్నిహల్లులు సంయుక్తములుగా నున్నవో యన్ని సంయుక్త హల్లులును దక్కిన మూఁడుచరణములందును గూడ ద్వితీయాక్షరమునఁ గూడి యుండును. మల్లికార్జునపండితుఁడు మొదలగు శివకవు లీనియమము నంతగాఁ బాటింపరయిరి. కతిపయహల్సామ్య మున్నఁజాలునని వీరు దలంచిరి.

క. నమ్మినభక్తుఁడు గన్నడ
బమ్మయసద్భక్తిమహిమ వరికింపఁగ లో
కమ్ములఁ జోద్యముగాదె య
ధర్మంబును ధర్మమయ్యెఁ దత్త్వాతీతా !

ప్రాఁతవ్రాఁతలలో "ధమ్మ్రు" యని యుండును.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. ఇవ్వసుమతిఁ గడుఁగమ్మని
పువ్వులలోఁబుట్టినట్టి పువ్వులుగొఱయే
సర్వజ్ఞభక్తి విరహితుఁ
డెవ్వఁడు నుత్కృష్టజాతుఁ డేటికిఁగొఱయే.

—శివతత్త్వసారము

"మర్త్యలోకమునకు మఱివేఱె యొకఁడు
కర్త యున్నాఁడె లోకత్రయవరద !"
"మధ్యాహ్న మగుటయు మారయ్య లింగ
తద్ధ్యానసుఖ నిరంతరవర్తియగుచు."
"అక్షణంబునఁ బంచభక్ష్యముల్ గుడిపి."
"కర్జంబునావుడు బిజ్జలుఁడంత
లజ్జయు సిగ్గును బుజ్జగింపంగ."
"బుజ్జగించుచు వెడ్లుబుడ్లునుబెట్టు
నిర్జీవిక్రియఁ బడు నివ్వెఱఁగందు."
"తత్త్రిపురాంతకస్థానవాస్తవ్యుఁ
డై త్రిపురాంతకుం దభినుతిఁబేర్చు."

—బసవపురాణము

ప్రయోగరత్నాకరమున వేములవాడ భీమకవి నృసింహపురాణమందలి దని యీ క్రిందిపద్య ముదాహృతము.

క. ఈక్షితికివచ్చి వేగమ
దాక్షారామమున వారతరుణుల నృత్తం
బీక్షించి యంతకంటెను
దత్ క్షణమున నేర్చి రంభ తగివేర్పడఁగన్.

రేఫాధిక్యమునుమాత్ర మితరాంధ్రకవులు గొందఱుగూడ నంగీకరించిరి. ఈ సంప్రదాయము మల్లికార్జునపండిత సోమనాథాదులచేఁ గ్రొత్తగా నెలకొల్పఁ

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడినదిగాదు. కర్ణాటభాషలో నిట్టిప్రాసము గలదు. ఆభాషలో దీనికి శాంతప్రాస మని పేరు.

క. బెరసిరె ముంసంయోగా
క్షరంగళేకస్వరంగళిం సుప్రాసం
నెరెదు విపర్యాస్తక్రమ
దిరె సతతం శాంతపూర్వమక్కుం ప్రాసం

క. పత్తిప్రపమాదఫలకమ
నత్యుగ్రగ్రాహనివహ సంక్షోభితదోశ్
మత్తీరత్నాకరదోళ్
పుత్త్రికెయెనెబిళ్దళింతు బాప్పుదెచోద్యం

క. శాంతప్రాసదభేదమ
దిం తక్కుం...

—కవిరాజమార్గము.

వర్గాక్షరములు పరస్పరము ప్రాసములుగా నుండవచ్చుననియు వర్గప్రాస మని దానిపేరనియు, శషసలు, పరస్పరము ప్రాసముగా నుండవచ్చుననియు దానిపేరు సమీపప్రాసమనియుఁ గవిరాజమార్గమునఁ గలదు. శివకవు లీ ప్రాస ములఁ గూడఁ బ్రయోగించిరి. అర్వాచీనాంధ్ర లాక్షణికులు ప్రాచీనకవుల ప్రయోగములఁ బెక్కింటిని సాధనాంతరములచే సమర్థించి పయిప్రాసములక్రిందఁ బరిగణింపఁ బనిలేకుండఁ జేసికొనిరిగాని కొన్నిపట్టుల నెట్టును సమర్థింపఁజాలక పోయిరి. శసప్రాసము, థధ ప్రాసము, డథప్రాసము పెక్కు తెనుఁగు కృతు లలోఁ గానవచ్చును. మన సోమనాథుఁడును బ్రయోగించెను. తెలుఁగునఁగూడ శాంతప్రాసములు, వర్గప్రాసములు సమీపప్రాసములు గలవు. ప్రాచీన లాక్ష ణికులు వానిని బరిగణించిరి. శివకవులు ప్రాచీన సంప్రదాయమును జక్కఁగా బాటించిరిగాని యితర కవులు నిర్బంధముల హెచ్చించుకొనిరి.

మఱియు, నన్నిచోడఁడు సోమనాథుఁడును, బూర్ణబిందువునకు నర్ధ బిందువునకుఁ బ్రాసముఁ గూర్చిరి.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. పోఁడిగ నగజతపశ్శిఖి
మూఁడుజగమ్ములను దీవ్రముగఁ బర్విన బ్ర
హ్మాండముఁగాఁచిన కాంచన
భాండముక్రియఁదాల్చెఁ దత్ప్రభాభాసితమై.

—కుమార సంభవము.

పాండురాంగంబైన పడఁతిగర్భమునఁ
బోఁడిగా వెలుఁగుచుఁ బుత్త్రిఁడీ క్రియను.

—బసవపురాణము

వర్గప్రాసమును, సమీపప్రాసమును నంగీకరించునప్పుడు పూర్ణార్ధబిందు ప్రాసమునుగూడ నంగీకరించుట సంగతమే యగును. అయినను నన్నయాదులగు కవు లీ ప్రాసము నంగీకరింపరయిరి. వారి గ్రంథములలో గానరాదు. ఇప్పు డర్ధబిందువులుగా నెఱుఁగఁబడుచున్న పదములు పోఁడి, మూఁడు మొదలగునవి యానాఁడు పూర్ణబిందువులుగనే యెన్నఁబడుచుండవచ్చుననియు, నిది పూర్ణ బిందుప్రాసమే కావచ్చుననియుఁ గొందఱందురు. అది యట్లు గాదు. పోఁడి, మూఁడు పదములను మరల నీకవులే యర్ధబిందుప్రాసమునఁగూడఁ గూర్చిరి గావునను నాకాలపుఁగవు లెల్లరు నా పదముల నర్ధబిందు విశిష్టములఁగనే ప్రయో గించిరి గావునను నది పూర్ణార్ధబిందుప్రాస మనియే తలఁపవలెను.

నాఁడు నావిందిగెనాఁ బురవీథిఁ
బోఁడిగా గుడ్డవ్వ నోవభూసురులు

—పుట. ౨౨౩

ఇత్యాదులు పెక్కుఁలు ప్రయోగము లర్ధబిందు విశిష్టతానిర్ణాయకములు గలవు. మఱియు నన్నయ భారతకృతిపతియగు రాజనరేంద్రుని కూఁతురు సోమలదేవి (ఇంచుమించుగా నన్నయకాలమున) చెక్కించిన దాక్షారామశిలాశాస నమునఁగూడ నొకపద్యమం దీప్రాసము గానవచ్చుచున్నది.

సకలవసుమతీశ మకుటలసద్రత్న
కిరణరుచివిరాజి చరణుఁడయిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిజభుజప్రధాని బెజయితదేవని
కూఁతుసరియె పోల్పఁ గాంతలెందు.

ఈ పద్యము నాల్గవ చరణమున 'కూఁతు' పదము 'కాంత' పదము ప్రాస యతిలోఁ జేర్పఁబడినవి. ఇందుఁ 'గూఁతు' పద మర్ధబిందు విశిష్టముగా నెన్నఁ బడవలసినదే. అది పూర్ణబిందూచ్చారణముతో నుండవలసినదే యగునేని శాసనమున "కూంత్తు" అని చెక్కింపఁబడియుండును.

వేములవాడ భీమకవి నృసింహపురాణములోనిదిగా నీక్రింది పద్యము లక్షణగ్రంథములందుఁ గలదు.

ఉ. వాఁడిమి నల్లసిద్ధి జనవల్లభుఁడోర్చిన రాజుభీతితో
నాంధ్రదనుఁగావకుండ వృషభాంకము వెట్టికొనంగఁజూచితో
నేఁడిది యేమి నీవనుచు నెచ్చెలులెల్ల హసింప నంతలో
మూఁడవకంటితోడి దొరమూర్తివహించిన మొక్కిరంగనల్

ఇందు రెండవ చరణమున 'ఆఁడుర' అని కాని, 'ఆండుర' అనికాని యుండునేమోయని నా సంశయము. ఆంధ్రదురు, నీళ్లలు ఇత్యాది విధముల బహువచన ప్రత్యయములపై మరలఁ బహువచన ప్రత్యయములు గల రూపములు భారతాదులలో నేఁడు గానవచ్చుచున్నవి. అవి యట్టివి కాకపోవచ్చునని 'ఆఁడురు, నీళులు' ఇత్యాది విధములనే యుండియుండవచ్చునని నా తలఁపు. 'వెలయాంధ్రదురకలుపు' అనుచో 'వెలయాఁడురకలుపు' అని కాని లేక 'వెలయాండురకలుపు' అనికాని యుండవచ్చును.

కవిజనాశ్రయమునఁగూడ 'ప్రగీతి' లక్షణములో 'మూఁడు సేసి నగణములు రెండు నలములు, మూఁ డినగణనులును మొగినహంబు, పోఁడిగాఁగ నర్థమున కగు మీఁద ని, ట్లుండఁ జెప్పవలయు నాగిఁ బ్రగీతి' అని కలదు. అదియు పూర్ణార్ధబిందు ప్రాసమే.

మఱియు నీతఁడు సబిందునిర్బిందుప్రాసమును రేఫద్వయప్రాసమును గూడఁ గూర్చినాఁడు.

జగతిఁ బద్మపురాణసంహితలం దె
సఁగె శంభురాఘవసంవాదమునను

—పండిత,

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రాఁతిగా నాదివరాహదంష్ట్రంబు
ఖ్యాతమీశ్వరుచేతఁగాదె యున్నదియు

—బసవ పు. ౨౦౩.

బూది డా రాఁజదు వొగయదు దాను
నూఁదండు ముట్టించె నొక్కదీపంబు

—బసవ. పు. ౧౫.

షోడశపండువు సూడఁబోదండు
పోఁడిగా నీపాలు పురహర! కొనుము!

—బసవ. పుట. ౭౧.

ఈఁదు సార్ధానుస్వారముగా శబ్దరత్నాకరమునఁ గలదు. అది సార్ధానుస్వారమే యని నిర్ణయించుటకుఁ ప్రబలప్రమాణము కావలెను.

చీరచించుచు విప్రు లాఱడి వైచి
కారించుతఱి నుదకము లేదు గంట.

—బసవ. పు. ౮౩౦.

ఆఱిముఱిఁ జన్నుఁబా లర్థించివేఁడఁ
జిఱుతచే నొకపిండికరు డిచ్చితల్లి

—పు. ౧౨౦.

తారొండె శివుఁ బంపఁదగదన్న వారు
గారొండె నంబికి వేఱొక్కభృత్యు.

—బసవ. పు. ౧౩౩.

'ఆరడి' యని సాధురేఫముగాఁ గూడఁ గొందఱు ప్రయోగించిరె.

యతి విశేషములు

మూఁకకు నెగయుచు ముసుసుముసునుచు —బసవ. పు. ౧౬౦.

అనుచోట నేఁటి వ్యవహారము చొప్పున "బుసుసుబుసునుచు" యని యుండఁదగుననియు నదియప్పకవ్యాదులు పేర్కొన్న 'ముకారయతి' యగుటచే సాధువే యగుననియుఁ దలఁపఁదగియున్నదికాని వ్రాఁతప్రతులలో "ముసుసుముసునుచు" అని యుండుటచే నట్లే యుంచితిని. అప్పకవి చెప్పిన చొప్పున ముకార యతి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీనకృతులందు నా కెక్కడను గానరాలేదు. అప్పకవి ముకారయతికి లక్ష్యముగా నాచన సోముని వసంతవిలాసములోనిదిగా నీక్రింది పద్యము నుదాహరించినాఁడు.

క. అత్తఱి విటనాగరకులు
చిత్తమున వసంతకేళి సిగురొత్తంగా
మొత్తములు గట్టితెచ్చిరి
ముత్తెపుఝల్లరులతోడి బుజ్జుట కొమ్ముల్.

ఈ పద్యమందలి 'బుజ్జుటకొమ్ముల్' అను పదమును ప్రాచీన కవులు 'ముజ్జుటకొమ్ముల్' అనియే వాకొనిరి. కుమారసంభవమునఁ బెక్కుచోట్ల నన్నిచోడకవి యట్లే ప్రయోగించెను. రామాయణమం దయ్యలార్యుఁ డట్లే ప్రయోగించెను. 'ముజ్జుటకొమ్ములు' బుజ్జుటకొమ్ములుగా మాఱిన పిదప లాక్షణికు లీ ముకారయతిని గల్పించిరి. దానిఁబట్టి యర్వాచీనకవు లాయతిని బ్రయోగించుచు వచ్చిరి. 'ముస్సు' ధ్వన్యనుకరణ మైనట్టే ముజ్జుటకొమ్ములో 'ముజ్జు' కూడ ధ్వన్యనుకరణమగునని నా తలఁపు. ప్రాచీనకాలమున 'ముస్సు' 'ముజ్జు' అని యున్న ధ్వన్యనుకరణము లర్వాచీనకాలమున 'బుస్సు' 'బుజ్జు'లుగా మాఱి యుండవచ్చును.

నన్నయాదులు విభక్తిముకారముతో 'పుఫుబుభు'లకును యతినిగూర్చిరి. కాని యితర ముకారముతోఁ గూర్పరయిరి. లాక్షణికులు దానికి మువిభక్తిక యతి యని పేరిడిరి. "పుణ్యుఁడు రాఘవుండు వనముం గనియెన్" అను విధమునఁ బ్రయోగించిరిగాని 'పుణ్యుఁడు రాఘవుండు మునిముఖ్యులతో' నను విధమునఁ బ్రయోగింపరయిరి. సమానోచ్చారణముగల 'ము'కారముల కిట్లు యతిలో భేదము గల్పించుట నేఁడు వింతగా గాన్పించును గాని యాంధ్రమున నట్టి యతివ్యవస్థ యేర్పడిన కాలమున నీవిభక్తి ముకారము వేఱువిధముగా నుండెడిది. నేఁడును విభక్తిముకారమునకు 'మ్ము, ంబు' అని రూపాంతరము లున్నవి. వనము, వనమ్ము, వనంబు అనియు రూపములు గలవు. నన్నయకుఁ బూర్వకాలమున 'ఁబు' అను రూపముకూడ నుండెడిది. ఆకాలమున వనమ్బు, వనఁబు, రూపములే ప్రధానముగా నుండెడివి. వనమ్ము, వనము రూపములు పయి రూపములకంటె నర్వాచీనములు. ప్రాచీనశాసనము లీ విషయమును నిరూపించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చున్నవి. ద్రవిడభాషా శబ్దస్వరూప మిందుకుఁ దోడువలుకుచున్నది. 'క. ఎట్టి విశిష్టకులంబునఁ బుట్టిన । సదిసద్వివేకములుగల్గిన 'ఇత్యాది విధముల నన్నయాదు లీ యతిని బ్రయోగించిరి. వసఁబు రూపమున్న కాలమున నేర్పడిన దగుటచే నీ మువిభక్తికయతి ముకారయతివంటిది గాదయ్యెను. ప్రాచీనులు ముకారయతిని బ్రయోగించిరనుట కప్పకవి యుదాహరించిన వసంతవిలాసపద్య మప్రయోజకము. తక్కిన పద్యము లర్వాచీనకృతుల లోనివి.

శివకవు లఖండయతిని బ్రయోగించిరి. పండితారాధ్యుఁడు 'వేదోక్తముగ నెఱుంగవలయుఁ దుదిని మహేశా' అనెను.

సోమనాథుఁడు నామాఖండయతినిగూడఁ బ్రయోగించెను.

మఱియు నేకాంతరామయ్యనా నొక్క —బసవ. పుట. ౧౭౦.

మఱియును శివనాగుమయ్యనా నొక్క-
-ఖండమైతనరునాగయ్యహస్తమున —పండితా. ప్రథమప్రకరణము.

అనియు గలదు.

చేయుడు లెంకమంచెన పండితులకు
శ్రీరమణుండు మంచెన పండితయ్య } —బసవపు. పుట. ౧౯౮.

ఇందు 'మంచెన' పదము నేఁడు 'మంచన'యని ప్రయుక్తమగును. ఆనాఁడిట్టి నామపదములలోఁ గొన్నింట అన, అయ, అను విధమునఁ బదచ్ఛేదము కానరాదు. నన్నియ, మల్లియ, మంచెన, కూచెన, ఉదాహరణములు. నేఁడివి నన్నయ, మల్లయ, మంచన, కూచనలుగా మాఱినవి. నన్నయకూడ నొకవిధమున నామాఖండయతిని బ్రయోగించెను.

ఉ. పాయకపాకశాసనికి భారతఘోరరణంబునందు నా
రాయణునట్లు [1]వాణసధరామరవంశవిభూషణంబు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁ డీకృతి కిష్టుఁడున్ సహా
ధ్యాయుఁడు నైనవాఁ డభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగాన్.

ఇందు మూఁడవ చరణములోనిది నామాఖండియతి యనఁదగినదియే కాని యది సంస్కృతసమాసమధ్యగతము. సోమనాథుని ప్రయోగములకును దీనికిని

1. తానును - పాఠాంతరము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిక్కిలి భేదము గలదు. అఖండయతిని నిర్వచించినవాఁడు పాల్కురికి సోమ నాథుఁడని 'మానుగ వి|శమాక్షర' పద్య మాతని దని కొందఱు లాక్షణికులు పేర్కొనిరి. మఱియు,

|ప్రేమంబెలర్పంగ "భృత్యా(త్యే?)పరాధ
స్స్వామి నోదండ" యన్పదువు నిష్ఠించి. —బసవ. పుట. ౧౦౬.

పాయక|శుతి "రసా న్భక్తస్య జిహ్వా
|గే"యని యే|ప్రొద్దు |మోయుఁగాపునను. —బసవ. పుట. ౧౬౪.

పయి ద్విపదలలో 'రాధ' 'జిహ్వా' యనునవి 'గగ'ములుగా నున్నవి. ద్విపదలక్షణము చెప్పున నక్కడ "గల"ము లుండవలసి యున్నవి. "వాసవుల్ ముప్పూరు వనజాప్తుఁడొకఁడు భాసిల్ల నది యొకపదము" అని తల్లక్షణము. సంస్కృతమునఁ జరణాంతమందలి లఘువు గురువు గావచ్చునని 'పాదాంతస్థం వికల్పేన' అని విధియుఁ |బయోగములును గలవు. కాని పాదాంతమందలి గురువు లఘువగుట కానరాదు. ఈ రెండు గణభంగములును సంస్కృత భాషానుకరణ మునఁ బడినవి. వీనిని సమర్థించుట యెట్లో! 'శ్లో॥ లఘు ర్భవే ద్గురుః కు|త చిద్గురుశ్చ లఘు స్తథా, ఉచ్చారణస్య కల్ప్యత్వాన్నిదానంత|త సద్వచః' అను నథర్వణకారిక గతి కావలెనేమో! మఱియు,

శునకగార్దభమ్లేచ్ఛ శుకదర్దు రాది
అంధకకరి దైత్యవ్యా|ఘులాలాజ

—బసవ. పు. ౨౦౪-౨౨౫.

పయి రెండు చరణములందును 'సల'ముగా నుండవలసిన ద్వితీయగణము లలో 'త్య' 'ఘ'లు గురువులుగా నగుటచే గణభంగ మేర్పడుచున్నది. అన్ని |పతులందును నీపాఠములే కలవు. వీనిని సమర్థించుట యెట్లో!

ద్విపదమునఁ |బాసయతిని జేర్చుట, రేఫద్వయసాంకర్యము నంగీకరించుట మొదలుగా సోమనాథుఁడు చూపిన ఛందస్స్వాతం|త్యమును శివకవు లంగీకరించిరిగాని యితరులు గర్హించిరి. కాకతి|పతాపరు|దుని కాలముననే యిట్టి గర్హ యేర్పడినట్టు పద్యబసవపురాణము తెలుపుచున్నది. అర్వాచీనుఁడగు నొక శివకవి యిట్లు చెప్పినాఁడు :

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

....
ఇలఁబాలకురికి సోమేశుండు మున్ను
తాలఁగక ప్రాసయతుల్ ద్విపదలను
లలి రచించుట యది లక్ష్యంబుగాను
నెలమి రేఫఱకారములు శివకావ్య
ముల యందుఁ జెల్లుఁ దప్పులు గావు గాన
ఆ పాల్కురికి సోమునను మతి నేను
దీపిత ప్రాసయతిచ్ఛందసరణి
నా మహాగురు దేవు ననుమతియట్ల
శ్రీమెఱయంగ రచించితినిట్లు.

—మఱి బసవపురాణము.

ఛందోవిషయముననేకాక వ్యాకరణ విషయమునఁగూడ నన్నిచోడ సోమనాథాదులగు శివకవులకును నితరులకును బహుభేదములు గలవు. నన్నిచోడనియు, సోమనాథునియు శబ్దప్రయోగములు గొన్ని యసాధారణములై యితర కవి కృతులందుఁ గానరానివై యున్నవి. అట్టివానిని గొన్నింటిని బేర్కొనుచున్నాఁడను.

అసాధారణ ప్రయోగములు

కర్ణాటాంధ్రలాక్షణికులు కావ్యదోషములలో గణించిన 'వైరిపద'మను శబ్దదోషము వీరి కృతులలోఁ బెక్కుచోట్లఁ గానవచ్చుచున్నది. వైరిపదము దోషమని గర్హించిన ప్రాచీన కవులే కొందఱు వానిని దఱచుగాఁ బ్రయోగించుట వింతగా నున్నది. సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రమున 'వైరిపదము'ను గర్హించెను. కవిజనాశ్రయము, ఆంధ్రభాషాభూషణము, కావ్యాలంకారచూడామణి, ఛందోదర్పణము మొదలగు గ్రంథము లీ దోషమును బేర్కొన్నవి. అయినను, నన్నయాదుల కృతులలోఁ గూడ నిట్టి వైరిపదములు కొన్ని గానవచ్చుచున్నవి. అర్వాచీనలాక్షణికు లనింద్యగ్రామ్యములని యట్టివానిని గొన్నింటిని గణించిరి. ప్రాచీను లట్టివానిని వైరిపదము లనియే పేర్కొనియు ప్రయోగించిరి.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైరిపద మనఁగా సంస్కృతాంధ్రపదముల విరుద్ధసమాసము. సోమనాథుఁడు బసవపురాణమున మాత్రము ప్రయోగించిన వైరిపదములఁ జూపుచున్నాఁడను.

పుట ౬ - 'దీపగంభంబులు', పుట. ౧౫ - 'చౌదశాబ్జంబు', పు. ౨౬ - 'ముల్లోకవంద్య', పు. ౩౦-'ముల్లోకనుతుఁడు', పు. ౨౪౦ - 'ముల్లోకనాథుని', పు. ౪౪-'నిత్యనేమంబు', పుట. ౫౫-'నిత్యపడి', పు. ౧౩౪-'నిత్య', (ఇట్టివి పెక్కుమార్లు), పుట. ౫౫-'పుడమీశ', పు. ౬౦, ౬౨-'సర్వాంగ కచ్ఛదము', పుట. ౧౨౪-'భక్తకూటువలు', పు. ౧౭౮-'మజ్జనబావి', పు, ౨౦౧-'ఇతర వేల్పులు', పు. ౪౪, ౨౦౫-'తవనిధి', పు. ౨౪౯-'తవరాజు', పు. ౧౮౫-'తవరాజవల్లభుఁడు', పు. ౨౦౧-'సిరిమహాదేవాదిసురలు' ౧౪౦ ధర్మకవిలె, ఇత్యాదులు. పరిశోధింపఁగా నీపదములు, సోమనాథుని కాలమున బాహాటముగా నాంధ్రశైవ కావ్యములందుఁ బ్రయోగింపఁబడుచుండినట్లు గానవచ్చుచున్నది. ద్రవిడకర్ణాట భాషలలోను, దత్కాలపుఁ గృతులలో నిట్టివి కొన్ని గానవచ్చుచున్నవి. ఆకాలపుఁ దెలుఁగు శాసనములందుగూడ నీప్రయోగములు గానవచ్చుచున్నవి. కొన్నింటిని బేర్కొనుచున్నాఁడను—

దీపగంభములు : కంభమని సంస్కృత శబ్దము లేదు గావునను, ఉన్న దనుకొన్నను, దెనుఁగుసంధి చొప్పున క, గ యగుట యసంగతముగావునను నిది వైరిసమాసమే. తెనుఁగు పలుకులలోఁ గొన్నింట, వర్గద్వితీయ చతుర్థాక్షరములు గలవు. ఆంధ్రవ్యాకరణకర్త లవి లేవనుట యసంగతమని నా తలంపు. ప్రాచీనలేఖనములందు వర్గద్వితీయ చతుర్థాక్షరములుగా నున్నవానిని నేఁటి పరిశోధకు లాంధ్రమున నవి లేవనునమ్మకముచే వర్గప్రథమ తృతీయాక్షరములుగా సంస్కరించుచున్నారు. ద్రాఘ, జఱభి, వజ్ఝలు మొదలగువానిఁ జూడఁదగును. సోమనాథుఁడే :

కంభకట్లను మేలుకట్లను బొలుచు - గంభీరపుష్పకాగారంబునందు. — పు. ౫౬. అని 'కంభ' పదమును బ్రయోగించెను. మఱియుఁ బెక్కు శాసనములలోను గలదు.[1]

ద్రాఘఛందోవిరుద్ధం బాదియగున-లాఘప్రలాపోక్తిలాఘవంబనక.—పండితా.

1. దక్షిణ హిందూదేశ శాసన సంచయము. వాల్యూం iv నెం. 1378 శాసనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చౌదళాబ్జము :— ఇది చౌసీతిబంధములు, చౌషష్టికళలు, చౌపదము, చౌపుటము అను పదములవంటిది. ముల్లోకవంద్యుఁడు ఇత్యాదులు — అసంతుఁడు :-

"గీ. మొదలి తెలుఁగుపై సంస్కృతపద మొకండుఁ
జరగ లోకరూఢిని సమాసంబు చొరదు
పూని ముజ్జగంబులు ననఁబోలుఁగాని
యతఁడు ముజ్జగద్వందితుఁ డనఁగఁ జనదు"

అనెను. కాని సోమనాథుఁ డిట్టిపదములను బలుచోట్లఁ బ్రయోగించెను. తత్కాలపు శాసనకావ్యము లందును నిట్టివి గానవచ్చుచున్నవి. "ముల్లోకవిభుండు సత్రి" ఓపిలి సిద్ధిశాసనము,[1] నిత్యనేమము, నిత్యపడి మొ. ఈపదములను మఱికొందఱు కవులును బ్రయోగించిరి. 'నిత్య' వేఱుగాఁ గూడఁ గలదు. నాఁటి శాసనములందును 'నిత్యపడి, దివసపడి' ఇత్యాదులు గలవు.[2] పుడమీశ-దీనిఁగూడఁ బలువురు కవులు ప్రయోగించిరి. 'పుడమిపుఁడున్ ధనాఢ్యుఁడును' - నన్నిచోడఁడు; 'పుడమీశ్వరగొంకనృపతి భోగసురేంద్రా' - మంచిభట్టు నశ్వశాస్త్రము; 'పౌడగాంచి యిదియుఁ గఱచెన్ । బుడమీశ్వర దేహమనుచు'—నారాయణకవి పంచతంత్రము; ఇత్యాదులు పెక్కులున్నవి. కర్ణాటభాషలోఁగూడ నిది కలదు. 'తవనిధి, తవరాజు' (తపోనిధి, తపోరాజు అనుటకు) మొ. తెలుఁగు కృతులలోఁ గాని శాసనములలోఁగాని నా కిది గానరాలేదు. ద్రవిడకర్ణాట ప్రబంధములలో నిట్టివి తఱచుగాఁ గలవు. తక్కిన ప్రయోగములు నా కన్యత్ర కానరాలేదు. జీవగట్టు - ఈ పదమును చతుర్వేదసారమున సోమనాథుఁడు ప్రయోగించెను. ఇది 'యనింద్యగ్రామ్య (వైరిసమాస)మని పలువు రందురుగాని నా కట్లుదోఁపదు. శ-ర-లో దీనికి జీవనౌషధము జీవాతువు' అని యర్థము వ్రాయఁబడినది. ఈ యర్థమును సరిగాఁ దోపదు. జీవ=వీణమొదలగువాని తంతి చక్కఁగా మ్రోఁగుటకుఁగాను దానిక్రింద నుంచెడు కంబళిపీఁచు లోనగునది. దాని నుంచుటకుఁగాను బెట్టినకట్టుకు 'జీవగట్టు'యని పేరు. 'విపులతరంబగు వీణ దా నది యెంత కారణంబగు జీవగట్టు యెంత' చతుర్వేదసారము. "శ్రుతికి నుత్కర్షంబు సూపఁగవలయుచోఁ జెవిత్రాడు బిగియించు జీవగట్టు" క్రీడాభిరామము.

1. చూ. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.
2. దక్షిణ హిందూదేశ శాసన సంచయము. IV నెం. 1020 చూ.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పు. ౧౪౪—అభిమానకత్తె ఈ పదము క్రొత్తగాఁ గానవచ్చినది. శ్రీనాథుఁడుగూడ నిట్టిపదములఁ బ్రయోగించినాఁడు. 'అన్న మీయన్న కోపగాఁ డౌనా కాఁడొ',—కాశీఖండము; 'కొడుకుఁ గాంచినట్టియ కోపకత్తె' - క్రీడాభిరామము.

పు. ౧౯౯—'సద్భక్తసమూహి' ఇత్యాదులు. నన్నిచోడఁడు నిట్లు ప్రయోగించెను. 'శారదనీరద సమూహిచాపున(బోలెన్', 'సితచ్ఛదసమూహి';- కుమార సంభవము; దశమాశ్వాసము.

కర్మధారయమున మహచ్ఛబ్దము—పు. ౧౨—'ఇదిసుమహత్తత్త్వము', పు. ౨౨౫—'ప్రోద్గతసూత్రమహద్గుణపుత్రి, మండలి లోభవన్మహదాజ్ఞ'—'పండితా.—ఇట్టి వింకను గలవు. కర్మధారయసమాసమున 'మహత్' 'మహా' అని మాఱవలసి యుండఁగా నీతఁడు 'మహత్' అనియే షష్ఠీసమాసమందుంబోలె నుంచినాఁడు. ఈ దోషము నన్నిచోడని కుమారసంభవమునఁ గూడఁ బెక్కు చోట్లఁ గలదు. 'దళితాంభోరుహసప్తపత్ర సుమహత్కాశాసనౌఘంబు' (-షష్ఠాశ్వాసము) ఇత్యాదులు.

పు. ౩౭—'వచ్చు వహిత్రంబు వడువునుబోలె' పు. ౧౧౦—'వఱలఁగఁ దాల్చిన తెలుఁగును బోలె.' నన్నిచోడఁ డిట్టివానిని దఱచుగాఁ బ్రయోగించినాఁడు. 'బలసికొలువున్న సురగిరిభంగివోలె,' 'వనముగాపు వచ్చు వడువువోలె.'

పు. ౮౪—'ఊరకో నాయన్న యూరకో తండ్రి' 'ఊరకుండు' అని ప్రయుక్తమగు శబ్దపల్లవధాతువునకు "ఊరకొను" అని యేకధాతురూపము క్రొత్తగా నున్నది. ఇట్టిధాతువు నేఁడు వ్యవహారమునఁ గూడ వినవచ్చుచున్నది.

ఇల్లః-పు. ౨౩—'ఇల్లకప్పడిసంగమేశ్వరంబందు.' పిడుపర్తి బసవన పద్యకృతిలో దీనిని 'ఇల్లికప్పడి సంగమేశ్వరమునం'దని మార్చినాఁడు. ఆ స్థలమునకుఁ గప్పడిసంగమేశ్వరమని పేరు. తెలుఁగులో 'ఇల్ల' పద మిక్కడనే కాని యితరత్ర ఇల్ల. ఇల్లిది, ఇల్లిక్కడ మొదలగు ప్రయోగములు గలవు గాని వానిని వ్యాకర్తలా మ్రేడితమున వచ్చిన యాదేశరూపములఁగా నను గ్రహించిరి. అల్లి, ఇల్లి, ఉల్లి, ఎల్లి పదములు స్థలవిశేషవాచక సర్వనామపదము లని కర్తాప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాకర్తలు పేర్కొనిరి. తెలుఁగునఁ గూడ నీ పదములు గలవు. అల్లది, ఆల్లి వాఁడు మొదలగు విధముల నామ్రేడితమున వచ్చిన యాదేశరూపము లని సరి పుచ్చుకొనఁదగిన స్థలములలోఁ గాక 'అల్ల'కు స్వతంత్రప్రయోగములు గూడఁ దెలుఁగునఁ గలవు. పు. ౧౭౫—'దివి నల్లవోయెడు దేవదేవేశు' ఇత్యాదులు. 'అల్ల' తత్రార్థకము; 'ఇల్ల', అత్రార్థకము; 'ఉల్ల' సమీపప్రదేశార్థకము; 'ఎల్ల' కుత్రార్థకము. ఇక్కడ ప్రయుక్తమయిన 'ఇల్ల' 'ఇక్కడనున్న' 'చేరువగా నున్న', యనునర్థము గలది. ఇది యామ్రేడితమున వచ్చిన యాదేశరూపము గాదు. 'ఉల్ల'కుఁ గూడఁ బ్రాచీనప్రయోగములు గలవు. 'ఉల్ల తెల్లనితుర గోత్తము వాలంబు'-నన్నయ, ఆదిపర్వము. 'ఉల్ల కాంచన రథముపై నున్న వాఁడు', 'దానికుల్ల తెరువు'—అరణ్యపర్వము. 'ఎల్ల' సర్వార్థకము కలదు గాని, కుత్రార్థకము తెలుఁగున మృగ్యము.

పెండిండ్లు: పుట. ౨౩—నేఁడు 'పెండ్లిండ్లు' అని యెల్లరు వ్యవహరించుచున్నారు. పెండిలికి బహువచనము 'పెండిండ్లు' అగుటయే సరి. ఈ రూపము నీ కవి 'పెండిండ్ల నోములఁ బేరంటములనుఁ - బండువుదినముల' అని ప్రాసలోఁ బ్రయోగించినాఁడు.

పు. ౮౦—'ఒల్వువడు'—'ఒలుచు' ధాతువునకుఁ గృద్రూపము నేఁడు 'ఒల్పు'గాఁ గానఁబడును. చువర్ణాంతములయిన ధాతువులకుఁ బెక్కింటికి నేఁడు కృద్రూపమున 'పు'వర్ణము గానవచ్చుచున్నది. ఊదుచు-ఊదుపు, గెలుచు-గెలుపు, తాలుచు-తాలుపు, ఇత్యాదులు. సోమనాథుని కాలమున నివి 'వు' వర్ణాంతములుగా నుండెడివి. 'తారకుం బోరగెల్వుగ', 'చిరముగ నొల్వువడ్డ,'-కుమారసంభవము ౧, ౨ ఆశ్వాసములు. మనసోమనాథుఁడే 'బిల్వపత్రిని నెల దాల్వుఁ బూజించి' అని పండితారాధ్యచరిత్రమునఁ బ్రయోగించినాఁడు. ఇది లేఖకప్రమాదమని దిద్దరానిది. 'అరియవట్టనమున ఊఁదిచ్చిన ఊఁదువ్వునేల,-క్రీ. శ. ౧౧౨౧ నాఁటి శాసనము.[1] ఇట్టివి పెక్కులు.

క్త్వార్థకసంధులు:—పు. ౩౧—'ఏవేళ వెలుచుండుము.' (నిర్వచనోత్తర రామాయణమున 'వెలిచిట్లంబుధినాథనందనులు' అని తిక్కన ప్రయోగించెను.

1. చూ. దక్షిణ హిందూదేశ శాసన సంచయము, IV వాల్యుం. ౪౭౯ పుట.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పు. ౭౬—'ఊచవోయున్న భావమున' పు. ౧౦౫—'ఎలుఁగు వి నేతెంచి,' పు. ౧౫౩.—'ఏ తెంచారగించె,' గలిగున్న దనుచు' పు. ౧౬౦—'కట్టెగసల్లంత,' 'పులుగఅచుమియుచు' 'ఏటువడీల్గఁడే'; పు. ౨౦౨—'కలిగుండువాఁడు,' పు ౧౮౫—'అంజలిముంచెత్తు నమ్మాత్రలోన,' పు. ౨౧౫—ఇట్టివి క్త్వార్థకేకారసంధులు పెక్కు లీకవి గ్రంథమునఁ గలవు.

ఇకారసంధులు :- పు ౪౪—'పత్తిరీగొడ్డునందు', పు ౬౧—'పడఁ తర్ఘ్య పణ్యమల్', పు. ౧౧౬—'కంచేడువాడలు' ఇత్యాదులు గలవు.

షష్ఠీసమాసము:—పు ౪౫—'సత్యమాహేశ్వరులిండ్ల', పు ౧౧౬—'గతిహీనులిండ్ల,' పు. ౧౫౫—'ఇతరులిండ్లైన', పు. ౧౭౧—'వేల్పులొడయండు, జినభక్తులిండ్ల,' పు. ౨౪౦—'మాభక్తులొద్ద'-బడుగులాదరువ', పు.౧౦౨-'పురోహితులను మతము', ఇత్యాదులు. షష్ఠీసమాసమున విభక్తిలోపమును, అకారముపై సంధియు సర్వప్రాచీనకవి సమ్మతము. ఇట్టి ప్రయోగముల ననేకులు ప్రయోగించిరి.

కుషష్ఠి : పు. ౨౦౩—'ఈశుకు బసవఁడు,' 'కంతుసంహరుకెన', పు. ౨౦౯, ౨౨౬—'కరికాల చోడుకు', 'పుడమీశుకొల్వుకు,' ఇత్యాదులు. ఇట్టివి క్వాచిత్కముగాఁ బ్రాచీన కృతులలో నున్నవి.

సంబోధనమున సంధి :- పు. ౧౮౪, ౨౧౫—'ఎఱుఁగరెజైనులా రెన్నఁడు మీరు,' 'ఓడులారేటికి'. పండితారాధ్యచరిత్రమునను నిట్టిసంధులు గలవు. ఇవి యితరకవుల కృతులలో నాకుఁ గానరాలేదు.

మహత్తులపై 'రో':—పు.౬౪. 'వీరభద్రయ్యరో,' పు. ౬౮—'వీరెవ్వరయ్యరో యనుచు, దేవరో, బసవరో, ఇత్యాదులు. "రో" మహతీ వాచకముల మీఁదనే యుండు ననుట సరికాదు. ఇతర కవులు గూడ మహద్వాచకములపై 'రో' చేర్చిరి.

నెట్టణ :—'ఇట్టి నెట్టణభక్తి యిట్టి ముగ్ధత్వము',—'నెట్టణ భక్తికి నిలుకడయగుచు,' 'నెట్టణశరణుండ నిర్మలాంగుండ,'— ఇట్టివి పెక్కులు. 'నెట్టన' పెక్కుగ్రంథములందుఁ గలదు. అది క్రియావిశేషణముగాఁ గానవచ్చు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చున్నది. ఇక్కడ విశేష్యముగా నున్నది. ప్రాచీనకృతులలో నిది విశేష్యముగాఁ గూడఁ బ్రయుక్తమయినట్టున్నది. శబ్దరత్నాకరమున 'నెట్టన' చూచు నది. 'నెట్టనము' అని రూపాంతరమును గలదు.

మహ. మా :— పు ౧౮౦ —'మహలింగమూర్తి', పు. ౨౧౩—'ఈమా (మహా) జనము' ఇత్యాదులు పెక్కులున్నవి. మహచ్ఛబ్దము'మా' అగునని కర్ణాట వ్యాకర్తలు చెప్పిరి "మహచ్ఛబ్దక్కుద్భవిక్కుం మాదేశం బోషవిల్ల సంస్కృత పదంపరక్కొదవలోడం" శబ్దమణిదర్పణము. దీని కుదాహరణములు మాదేవ, మాకాళి, మాదాని, మాశౌర్య పదములు. ఇవియు నట్టిదే.

యుష్మదస్మత్సమాహారసంప్రార్థనాద్యర్థకక్రియ :- పు. ౧౪౯ - 'చెప్పుదండు', పు. ౧౭౪- 'చెఱుపుదండు', పు ౧౬౯-'పోదంతుగాక', పు. ౨౧౫- 'చూతండు' పండితారాధ్యచరిత్ర ౨వ ప్రకరణమున'పడుదంతు','ఉండుదండు', 'తీర్తండు' ఇత్యాదులు పెక్కులు. ఇవి యితర కవుల కృతులలో చెప్పుదుము, చెఱుపుదము, పోదము, పొదము, పదము, పదండు, చూతము, పడుదము, ఉందుదము తీర్తము అనురూపములతో వ్యవహృతము లగుచున్నవి. ఒక్క 'పోవు' ధాతువునకు మాత్ర మీకవి ప్రయోగించిన 'పోదండు, పొదండు,' 'పొదరు'రూపము లితర కవులును బ్రయోగించిరి. తక్కిన ధాతువులపై నాకిట్టి రూపములు శివకవుల కృతులలోనే తక్క నింక నెక్కడను గానరాలేదు. ఈ రూపములు క్రొత్తగా నున్నవి.

పదాంతాజ్లోపము:—పు. '౧౨-'వెల్విరియ', పు. ౨౮-'ఎదురుకొన్వేడ్క,' పు. ౧౦౧-' నేఁ డ్వింతవాఁ డొకఁడు,' పు. ౧౬౯-'భాషాప్రణీత మన్బడు జల్లగోల,' 'త్రాడ్వెన',—'నేలఁబడి పొరల్ కూయిడు,' గుడిసొచ్చు గుడివెడల్'—పండితా. —ఇత్యాదులు. కొన్ని శబ్దముల తుదియచ్చు లోపించుట ప్రాచీన గ్రంథములలోఁ బెక్కింటఁ గానవచ్చును. 'వసివాళ్వాడు', 'కడివోయినవాక్ ముడువంగ,' 'గ్రుక్కిళ్మ్రింగు' ఇత్యాదులు. ను, లు, రు, వర్ణాంత శబ్దములకు నువర్ణాంతధాతువులు క్రియాజన్యవిశేషణములుగా నున్నప్పుడు వాని యుకారమునకును గూడ లోపముగలదు. కాని 'వెలివిరియు' 'వెల్విరియు' గాను, 'అనఁబడు' 'అన్బడు'గాను, 'పొరలును కూయిడును' పొరల్కూయిడు' గాను, 'వెడలును' 'వెడల్'గాను మాఱుట క్రొత్త. ఇట్టిదే 'విప్రసతికి నూఱు

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేఁడఁ జన్ వరములు'—నన్నయ, సభాపర్వము. నేఁడు, ౘాడు శబ్దములు తొలుత 'నేఁక్' 'ౘాక్'గా నుండినవి గావున నవి 'వాళ్వాడు'వలె మాఱుట సంగతమే. మఱియు 'తివ్యు' 'కుర్వ్వ' 'నుస్లు' ఇత్యాదులఁగూడ నీతఁడు ప్రయోగించెను.

'అంబుజనేత్రి' పు. ౮-ప్రాచీనకృతులలో నిట్టిరూపములు శాసనములలోఁ దఱచుగా నున్నవి. 'అబ్జనేత్రి', 'కోమలి', 'కుసుమకోమలి', 'వల్లభి' 'నయనవల్లభి' 'పల్లవాధరి', 'బాలకి' ఇత్యాదులు యతిస్థలములందు దిద్దరానివై కూడఁ గలవు.

అవధారణార్థకము:—పు. ౯-'పరమతత్త్వామృతంబయ చన్నుఁబాలు,' ఇక్కడ 'అమృతంబు'పై నవధారణమున 'అమృతంబ' యగును గాని దానిపై మరల 'అ' వచ్చుట క్రొత్తగా నున్నది. యతికూడ హల్లుతోనే కలదు. తిక్కన గూడ నిట్లు ప్రయోగించినాఁడు. 'దరికొని తెగఁగాల్చునట్టిదయ యగుఁజుమ్మీ;' (ఉద్యోగ ౨ ఆశ్వా). పు ౨౦౩-'నలిగొన బొందితో ననకొనిపోఁడె', ఇట కూడ పీఁదిదానివంటిదే. ఈ'తోనన' పలువురు ప్రాచీనకవులు ప్రయోగించిరి.

పసిబిడ్డ:—పు. ౧౯-ప్రాఁత వ్రాఁతప్రతులలోఁ గొన్నింట 'పసుబిడ్డ' కలదు. అఱవమున 'పసుఁబిళ్లై' కలదు. పసరు, కసరు, శబ్దములకు, పసు, కసు, పసి, కసి, రూపము లేర్పడినవి. పసరుఁబిందె, కసరుఁగాయ, పసిపిందె, పసుఁబిందె, కసిగాయ, కసుఁగాయ, అని రూపములు గలవు. అట్టే యిదియును.

శిథిలద్విత్వము: — పు ౧౪౪ - 'అట్టము నీడ్పించి యగడ్తవైపించె.' కర్ణాట వ్యాకరణమున 'శిథిలద్విత్వము'ను గూర్చి యొకప్రకరణమే కలదు. తెలుఁగున శిథిలద్విత్వప్రశంస గానరాదు. శిథిలద్విత్వమనఁగా సంయుక్తాక్షరము తేలఁబలుకఁబడుట. దానిచేఁ తత్పూర్వాక్షరము లఘువగును. తెలుఁగున 'అ్రదుచు, వ్రిదుచు, చి్రదుపలు,' అనుపదములు మాత్రమే యిప్పుడు శిథిలద్విత్వము లనఁదగినవి గానవచ్చుచున్నవి కర్ణాట శిథిలద్విత్వములలోఁ గొన్నియైనను, దెలుఁగునఁ గూడఁ బ్రాచీనకాలమున శిథిలద్విత్వములుగా నుండియుండవచ్చును. 'యగడ్తవైపించె' నను నీప్రయోగ మందుకు స్ఫోరకము. తెలుఁగున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిప్పుడు 'డ'గా మాఱిపోయిన ఱ (ఞ) అక్షరముగలపద మది. 'ఈ అగ్గ్లి' కర్ణాటకమున శిథిలద్విత్వముగలదే. "అగడితవైచె" అనుపాఠము పరిగ్రాహ్యముగా నాకుఁదోఁచుచున్నది. 'ఈడ్పించి'యుండుటచే 'వైపించె' అనియే తర్వాత నుండఁదగును. నన్నిచోడఁడు కూడ నిట్టి ప్రయోగముఁ జేసినట్టున్నాఁడు. 'శ్రీరామేశకవీశ్వరాదు లెడ్డనీ శ్రీపాదముల్'; 'ఎడ' 'ఎద' అను రూపములను గొన్నచో నిక్కడ సరిపోవను గాని వ్రాఁతప్రతిలో 'ఎడ్డ' అనియున్నది గావున నట్లే గ్రహింపఁదగును. కన్నడమున నదియు 'ఎడ్డ' అని శిథిలద్విత్వము గలపదము. 'మొగుచు' ధాతువు; 'మొగుడు' ప్రేరణరూపమని శబ్దరత్నాకర కారు లనిరి. అట్లే యగునేని యదియు 'మొగుడుచు, మొగుడ్చు' అని యేర్పడి దానిపై శిథిలద్విత్వమై 'మొగుడ్చు' కొన్నాళ్లుండి యిప్పుడు మొగుచు రూపముగా మాఱినదనవలెను. 'మొగుపు' అని కృదూపముగూడఁ గలదు. బూది, బూడిదనుండి యేర్పడిన దనుటకంటె బూతినుండి యేర్పడినదనుట యుక్తము.

షష్ఠీసమాసమున 'పుం.పు.'లు :— పు. ౩౨-'ధీరంబుకట్ట', 'గంభీరంబు దిట్ట.' ఇత్యాదులు. ప్రాచీనకృతులలో షష్ఠీసమాసమున ముకారమునకు 'పు', 'ంపు'లు గానరావని కొందఱందురు గాని యది సరికాదు. బసవపురాణపు వ్రాఁతప్రతులలో రెండురూపములును గానవచ్చుచున్నవి. 'ధీరంపుఁగట్ట గంభీరంపుఁదిట్ట.' ఇత్యాదిగాఁ గూడఁ గలదు. తిక్కనాదులు దఱుచుగా నిట్టు ప్రయోగించిరి. ప్రాఁత వ్రాఁతప్రతులు చూడఁదగును. ప్రాసస్థలములలోని ప్రయోగము లనివార్యములు, వానినిఁ జూపుచున్నాఁడను. 'చ. తపమును – గల్గు క్రీడిక, య్యపు వెరవెక్కుడై గెలుచునట్లుగ'—కర్ణ. ౩ఆశ్వా. 'లావు సేవక'య్యపు వెరవేపుదాల్మి — శల్యపర్వము. 'కృపఁ దిలకింపఁ బెంపఁ బరికింపఁగలాఁడుదయించు నంచు వే, దపుగని వేల్పు సెప్పిన'-సోమనహరివంశము, ౨ ఆశ్వా. 'కపటముపన్ని జానకి నకల్మషఁదెచ్చినయట్టి పాపక । ర్మపుఁబొడువన్.'— భాస్కర రామాయణము, యుద్ధకాండము. ఇత్యాదులు. కవిలోకచింతామణిలో వెల్లంకితాతంభట్టు గూడ షష్ఠీసమాసమున సీయాదేశము గలదని వచించెను.

తదియ్యము: పు ౧౨౯—'అయ్యా యనఁగ నేమి యయ్యా యనెడు త-దియ్యవాక్యంబునజ్ఞియ్య యదంచి' ఇందు 'తదియ్య'పదము సంస్కృత

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాకరణ విరుద్ధము. 'తదీయ' ఉండవలెను. అట్లు దిద్దినచోఁ బ్రాసభంగ మగును. 'జియ్య'కు 'జీయ' రూపాంతరము గలదు. దీర్ఘములమీఁది య వ, లు కొన్ని ద్విత్వమును జెందుట, పూర్వదీర్ఘము హ్రస్వమగుట ప్రాకృతముననను, దెనుఁగునను గలదు. 'హైయంగవీనము'ను 'హయ్యంగవీన' మని వ్రాయుట, యుచ్చరించుట గలదు. ఐయన్న అయ్యన్న యని యౌవనము జవ్వనమని యయినట్టు తదీయము తదియ్యము కావచ్చును. ప్రకృతులకే కాక ప్రత్యయములకుఁ గూడ వికృతిరూపములు గలవు. కాని యిది సంస్కృతసమాసమున నున్నది. నన్నిచోడఁడును ననంతామాత్యుఁడును నిట్టి ప్రయోగములఁ జేసిరి. 'మహేశుఁడయ్యుమా, యవ్వనవారి పూర్ణసురతాభివివర్ధితుఁడై' - కుమారసంభవము ౯ ఆశ్వాసము. 'వ్వ' ప్రాసలోనున్నది. 'నవ్వుచు—నీ యవ్వనలక్ష్మికిన్ భటుఁడు.' భోజరాజీయము ౨ ఆశ్వాసము.

ప్రథమాదులమీఁద గసడదవాదేశము :— ప్రాచీనకృతులలోఁ బ్రథమావిభక్తిమీఁదను, ద్రుతాంతముగాని క్రియారూపములమీఁదను, కొన్ని యవ్యయములమీఁదను, సంఖ్యా పరిమాణవాచకములమీఁదను, కొన్ని సమాసములలోను నుండు కచటతపలకు గసడదవ లాదేశము లగుట కానవచ్చును. ప్రథమాంతములమీఁద నీయాదేశము నిత్యమని యాంధ్రభాషాభూషణాదులు పేర్కొన్నవి. క్రియావ్యయముల విషయ మనిశ్చితముగా నున్నది. ప్రాఁతవ్రాఁతలలోఁ దఱచుగా నీయాదేశము కానవచ్చునుగాని యదిలేని వ్రాఁతలును గొన్ని గలవు. ప్రాసస్థలములఁ జూచి వీనిని నిర్ణయింపనగును. అట్లు చూడఁగాఁ గొన్ని యవ్యయములపై నిత్యముగా రాకపోవుట కానవచ్చును. కొన్ని క్రియలపై నవ్యయములపైఁ గొందఱు కవు లాదేశముచేసియుఁ, జేయకయును బ్రయోగించిరి. సంఖ్యాపరిమాణ వాచకములపై మాత్ర మీ యాదేశము నిత్యముగాఁ గానవచ్చును. ప్రథమాంతముల మీఁదఁగూడఁ గొందఱు వికల్పముగా నీ యాదేశమును బాటించిరి. ఆంధ్రశబ్ద చింతామణ్యాదుల విశ్వసించి వ్యాకరణకర్తలు గొందఱాచ్ఛికములమీఁది తత్సమములకుఁ గలదని, తత్సమములమీఁది యాచ్ఛికములకుఁ గలదని, ఇంకేమో యని వ్రాసిరి గాని యది యెల్లఁ ద్రోసిపుచ్చఁదగినది. పరిశీలింపఁగా కళలపై నుండు పదాది కచటతపలకు, గసడదవలు బహుళముగా వచ్చుననుటయే చిక్కులేని నిర్వచనముగాఁ గానవచ్చుచున్నది. ప్రాచీనకాలమునఁ బ్రథమమీఁదను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రియలమీఁదను గసడదవాదేశము బహుళముగానే కలదనుటకుఁ గొన్ని ప్రయోగములఁ జూపుచున్నాఁడను. 'పా।త్రతగలిగెనేని నాకొస।గుతదీయాలోకనంబగు తెఱంగుగృపన్। — 'తే।డుదలంప నశ్వమేధము' శాంతిపర్వము; కన్యాత్వమే నాకులే। దుగదా। నిర్వ-రామా - ప్లౌ।మ్ముకపివరేణ్య నీ వనిన మోదితులై, 'మదీయం బైన మర్మంబుపే।డుకృతఘ్నుండయిచెప్పెఁ గూలునని యాటోపంబు దీపింప', 'వికృతములైన...నీవు బ్రతుకుడచివచ్చినోరికొలఁదుల్'-భాస్కరరా. యుద్ధకాండము.

క. ఆపద్వినీతులగుదురు
కాపురుషులు పరమ పురుషకారుణికగుణుల్
శ్రీపాటింపవినీతులు
నాపద్దశకంటె దశదిశాంకాభరణా!

—బద్దెన నీతిసారముక్తావళి

ఇవియెల్లఁ బ్రాచీన ప్రయోగములు. క్రియల పయిని ప్రథమాంతముల పయిని నాదేశము లేకున్నందు కర్వాచీనకవిప్రయోగముల నెక్కువగాఁ జూపవచ్చును. 'వయ। శ్రీచన రెంటికిం జెడిన రేవఁడనౌదునె నీరజేక్షణా' మనుచరిత్రము.— ఇఁక నవ్యయములపై నీయాదేశము నానావిధములఁ గలదు. అట్లు, ఏమి, అవధారణార్థకము, క్త్వార్థకము మొదలగువానిపైఁ గానరాదు. అన్ని యవ్యయముల మీఁదను మొదలగువానిపై నిత్యముగాఁ గానవచ్చును. ఇతరస్థలముల విషయము వ్రాఁత ప్రాసస్థానప్రయోగములు దొరకకున్నవి. ప్రాచీన కాలముననే యీ యాదేశములలో నిరుదెఱఁగులను నుండును. శాసనములు గూడఁ గొంతవఱకు వీనియనిశ్చితతను సునిశ్చితముగా నుండలేదు. ప్రాచీనతరశాసనములరీతి ననుసరించి తొలుత నీయాదేశము నిరూపించుచున్నవి. ప్రాచీనతరశాసనములరీతి ననుసరించి తొలుత నీయాదేశము నీ గ్రంథమునఁ బూన్కితోఁ బాటింపఁ దలఁచితినిగాని, భారతాదిప్రయోగముల ద్వైవిధ్యమును, దాళపత్ర గ్రంథము లంతగా నీ నియమమును బహుకాలమున నుండియే పాటింపకుండుటను, వర్తమాన పాఠకలోకమున కీవిధ మపరిచిత మగుటను, గొన్ని యెడల నర్థక్లేశమును గలిగించుటను, అచ్చులో నపూర్వమయిన మార్పగుటచే నెంత జాగ్రత్తగాఁ జూచినను గన్నువంచించి కొన్నిపట్టులు గానరాకుండుటను, బర్యాలోచించి, యాపూన్కిని వీడి నేనును బహుళముగానే యీ యాదేశము నిందుఁ బాటించితిని.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౩౧ పు. ఏనువోయెద,—తాను నేను శబ్దములు ద్రుతాంతములుగా వ్యాకరణములందుఁ బరిగణితములగును. 'ముందరదముడిగుమే। ను విడప దీగి యెద.' శల్య ౨ ఆశ్వా—అని తిక్కన 'ఏను' కళగాఁ బ్రయోగించెను. 'ఏనవి దప' అను సంస్కారము తప్పు. 'ఏనువెనుక' అని పాఠము కలదందురు గాని యది నా కే ప్రతిలోను గానరాలేదు. ఆ శబ్దములను బ్రాచీనులు కళలనుగానే ప్రయోగించిరని నా నమ్మకము. కళలు గనుకనే 'ఏను' పై 'పిదప' 'విదు' అయినది. మఱియు, నే। నుగరంబుత్సుక వృత్తితో-నిర్వచనో, ౪ ఆశ్వా. ఈ ప్రయోగము ద్రుతాంతత్వమునకును సాధకమే. కాని ప్రాచీన ప్రతులలోఁ బెక్కింటఁ దాను, నేను శబ్దములమీఁది క చ ట త ప లు గ స డ ద వ లు గాఁ గాన వచ్చినవి. బసవపురాణపు వ్రాఁతప్రతులలోనున్న పాఠమును నేను పూర్వఁజాల నయితిని.

కాన కళయే:—బసవపురాణపు వ్రాఁతప్రతులలోను భారతాదుల వ్రాఁత ప్రతులలోను, ఎక్కడఁజూచినను కాన కళగానే కానవచ్చును. ధృతరాష్ట్రుం డును,—కా। నతగంబొందుట' యని తిక్కన ప్రయోగము గలదు. వందల కొలఁది స్థలములలో నది కళగానే వ్రాయఁబడి యున్నది. ప్రాచీనగ్రంథములలో నెక్కడను నది ద్రుతాంతముగాఁ గానరాదు. ౧౭వ శతాబ్దినుండి రచితము లయిన గ్రంథములలోనే యది ద్రుతప్రకృతికముగా మాఱినది. ప్రాచీనగ్రంథము లలో 'కాన' అనియే 'న' లఘువగునట్లు వందలకొలఁది పట్టుల నున్నదిగాని 'కానన్' అని గురు వగునట్టుగా నెక్కడను ద్రుతముతోఁ గానరాదు. అది కళ యనుట కిదియొకటియే ప్రబలసాధనము కాఁదగును.

స్త్రీ, పుం వాచకములు :—పు. ౧౦౮, 'సడిసన్నదాసి' (పుం.) పు. ౧౩- 'కొడుకులులేమికిఁ గడుదుఃఖియగుచు' (స్త్రీ), పు. ౬౦-'వనితయపూర్వలాంఛన ధారిగాఁగ' (స్త్రీ), ఇత్యాదిస్థలములఁ బుంలింగరూప ముండవలసినచోట స్త్రీలింగ రూపమును స్త్రీలింగరూపముండవలసినచోటఁ బుంలింగరూపమును నీకవి ప్రయో గించినాఁడు. (పుట ౬, ఫుట్‌నోటు చూచునది.)[1]

1. దాసుఁడు అనవలసినచోట నీతఁడు 'దాసి' యని ప్రయోగించుచు 'విష్ణుఁదాని వ్యాసుఁడు శివదాసిగాఁడె', 'నుతికి మెచ్చిచ్చెఁగన్నులు' 'గాళిదాసికి' 'నీ దాసి నీ వెంక నీ సింగ రీఁడ' చతుర్వేదసార సూక్తులు. చెన్నారఁ గాళిదాసియు శివుచేతఁ। గొన్న (కాళిదాస కవిని గూర్చి) పండితారాధ్య ౪ ప్రకరణము ౩౧ పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శత్రర్థకములు :— పు. ౭. 'వీక్షింపుచున్న', ఇత్యాదులు. ప్రాంత వ్రాంత ప్రతులం దన్నింట శత్రర్థమగు 'చున్' పరమగునపుడు ఇంచు, ఇంపుగా మాఱుట సర్వత్ర గానవచ్చుచున్నది. ఈ బసవపురాణము ప్రతులన్నింటను నిట్టిరూపములే కానవచ్చుచున్నవి. కొందఱు వ్యాకరణకర్త లీ రూపములఁగూడఁ బరిగణించిరి; కొందఱు సరి కాదనిరి. వ్రాంత ప్రతులందు వందలకొలఁది పట్టు లందున్న 'యింపు' రూపములను, మార్ప సాహసింప నయితిని. కాని యతి ప్రాసములలో నీరూపములు ప్రాచీన గ్రంథములందు నాకుఁ గానరాలేదు. ఈ బసవపురాణమున పు ౨౩౮ 'శుభకార్య మాచరించుచు నొక్కనాఁడు,' పు. ౩౨ అంచు వెండియుఁ బ్రస్తుతించుచు—ఇత్యాదులు 'ఇంపు' రాని ప్రయోగము లున్నవి. ప్రాంతవ్రాంత లన్నింట నుండుటచే నుంచితినిగాని యీ 'యింపు' సోమనాథునికి సమ్మతమే యనఁజాలను.

అర్ధానుస్వారములు :— తిక్కనాదుల కాలమునఁగూడ నర్ధానుస్వార పరిజ్ఞాన మస్పష్టముగా నున్నట్టే కానవచ్చును. ఒకరు సానుస్వారముగాఁ దలఁచిన దానిని వేఱొకరు నిరనుస్వారముగాఁ దలఁచుటే దీనికిఁ దార్కాణము. 'ప్రోక'ను నన్నిచోడఁడు నిరనుస్వారముగాఁ బ్రయోగించెను.

క. కోకనదంబులు మొగుడం
గోకంబులు విరిసి దెసలకుం జన మెఱుఁగై
ప్రోకలుగాని మౌక్తికనిక
రాకరమనఁ దారలెసఁగె నంబరవీథిన్

—అష్టమాశ్వాసము

శబ్దరత్నాకరమున నిది నిరనుస్వారముగానే గ్రహింపఁబడినది గాని లక్ష్యము సానుస్వార మనఁదగినదిగా నున్నది. (చూ. శ.ర.) మఱియు భాస్కర రామాయణ యుద్ధకాండమున 'ప్రాఁకుదుమా - 'ఊఁకున-మ్రాఁకులు,-ప్రోఁకలు' అని సానుస్వారముగా గ్రహింపఁబడినది. మన సోమనాథుఁడును,

పు. ౧౪౪ - 'మ్రోఁకు వెంటన యెడతాఁకుచుఁ జుట్టి । ప్రోఁకగాఁ బోయుచుఁ బ్రొద్దులు పుచ్చ'

పు. ౩౨, - సారార్థముల ప్రోఁక జ్ఞానాగ్నికాఁక' అని, సానుస్వారము గానే గ్రహించెను. కుమారసంభవమును, శబ్దరత్నాకరమును, నమ్మి దీనిని నేను

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరనుస్వారముగానే తలఁచి, యీ ముద్రణమునఁ దొలుతఁ గొన్నిపట్టుల నను స్వారమును (?) అని కుండలీకరించి యుంచితిని. ఇట్లే మఱిపెక్కు శబ్దములఁ గూర్చి సంశయము గలదు. కొన్ని ప్రాచీనశాసనములలో 'పెరుగు' నిరను స్వారముగా నున్నది. 'తనకు నసముపెరుగ' సోమలదేవి దాక్షారామశాసనము.[1] మార్కండేయ పురాణముననుండి సానుస్వారమనుటకు లక్ష్యముగా శ. ర. లో నీక్రింది పద్య ముదాహృతము.

క. అనఘ మదాలసకడుపున
జనియించియు యోగిమాతచనుగుడిచి పెరిం
గిన తనయు లితరవనితల
తనయులు చనుఁ్రతోవఁ జనఁగ దగియెడువారే

ఇది యిట్లుండవలెను.

జనియించియు యోగిమాతచనుగుడిచియుఁ బె
ర్గినతనయు................ ...

మార్కండేయపురాణమున నుండియే,

'ఉత్తముఁ డనఁగంబరంగు నుర్వి నని మునుల్'

అని పద్యము నుదాహరించి, శబ్దరత్నాకరకారులు 'పరగ' సానుస్వార మనిరి.

'ఉత్తముఁ డనుపేరఁ బరగె నుర్వి నని మునుల్'

అని వ్రాఁతప్రతుల పాఠము. పరగ నిరనుస్వారమే, 'చాగు' లో నరసున్న లేదేమో! కొన్ని వ్రాఁతలలోఁ గలదు. ప్రాచీన కవులెల్లరును, సానుస్వారముగాఁ బ్రయోగించిన 'ఏఁగు' నిటీవలివారు నిరనుస్వారముగాఁ గ్రహించిరి. ప్రాచీనులు, పీపు, చీకటి, తీగ. తూగాడు నిరనుస్వారముగాఁ బ్రయోగించిరి. ఇటీవలివారు సానుస్వారముగాఁ బ్రయోగించుచున్నారు. 'నాడు' దేశార్థమునఁగూడ శాసనములందు సానుస్వారముగాఁ గానవచ్చును. నూఱు

1. రాజనరేంద్రసంచిక, దక్షిణ హిందూదేశ శాసన సంచయము IV చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీఁది యాపవిభక్తికమగు నూటిలో శ్రీనాథుని శాసనమునను, మఱిపెక్కిం టను ననుస్వారము గానవచ్చును. 'ఏటికి' నిరనుస్వారముగాఁ గొందఱును సానుస్వారముగాఁ గొందఱును బ్రయోగించిరి. పు. ౧౩. నాఁటు (ఫుట్‌నోట్ చూ.) దీర్ఘములమీఁది యాపవిభక్తికటకారములకుఁ బూర్వ మర్ధానుస్వారము పెక్కుప్రాఁతలందుఁ గానవచ్చును. 'గోచి'కి నిరుదెఱఁగుల వ్రాఁతలుండును. తొరుగు సానుస్వారమని శ. ర. లోఁగలదు. అట్లనుటకుఁ బ్రమాణము నాకుఁ గానరాలేదు. అది నిరనుస్వారమే యని నాతలఁపు. 'మావిడి' సానుస్వారముగా బహుశాసనములందుఁ గానవచ్చును. 'మావిణ్డి' అని కూడ నున్నది. ఎనుబది, ఐదు, శబ్దములలో ననుస్వారముండు ననుకొనెదను. 'మాదిఁగ'లో ననుస్వారము గలదు. అది మాతంగశబ్దభవము. 'లింగులుగాక మాదింగలున్నారె'-పండితా. 'తూపు'లో ననుస్వారము గలదని కొంద ఱందురు. భారతమున నది నిరనుస్వారముగాఁ బ్రయుక్తము. 'కోపించి మూఁడుబల్‌దూపుల-' కర్ణపర్వము. అఁట, అంట, రూపములు గలవని చిన్నయసూరి ప్రభృతు లందురుగాని ప్రాచీన కృతులలో 'అంట' రూపమే కానరాదు. 'అట'లో సున్నయుఁ గానరాదు. అట, అటె, అట్టె, అనియే ప్రాచీన ప్రయోగములు. 'పోతు' హరివంశమున నెఱ్ఱాప్రెగడ నిరనుస్వారముగాఁ బ్రయోగించెను. కొన్ని వ్రాఁతలలో సానుస్వారముగాఁ గానవచ్చును. కొన్ని యువర్ణాంతధాతువులకు భావార్థమున సానుస్వారమయిన 'త' వచ్చుటచే (చేఁత, రోఁత ఇత్యాదులు.) తత్సదృశమయిన (చేతులు, గోతులు, పోతులు మొదలగు) శబ్దములకుఁగూడఁ బరిజ్ఞానములేని లేఖకు లనుస్వారముల నుంచుచు వచ్చిరి. అట్లే యనుడు, నావుడు, ఆరగించుడు మొదలగు శబ్దములందుఁ గొన్ని తాటాకు ప్రతులలో ననుస్వారములు గానవచ్చును. రాముఁడు, బాలుఁడు మొదలగు శబ్దముల కుంచినట్లే యపరిజ్ఞానముచే లేఖకు లట్లు వానికిని సున్నఁ జేర్చియుందురు. వానినిజూచి కొంద ఱవి సానుస్వారములే యనుచున్నారు. అది సమ్మతముగాదు. అట్లగుచో నవి నిండుసున్నలుగాఁ గూడ మాఱవలెను గదా! ఎక్కడను నట్టిరూపములు గానరావు. అవి నిరనుస్వారములనుట కనేక ప్రయోగములఁ జూపనగును.

పు. ౪౭ - కడుఁదొంపిఁ గాలుజాఱుడు—

పు. ౭౨ - 'మృడుఁడు వా లారగించుడు రిత్తకుడుక—

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్టి ప్రయోగములు భారతాదులలోను పెక్కులున్నవి. విస్తరభీతిచే విడుచుచున్నాఁడను. 'కలఁగుఁడు' అను పదమే 'కలగుండు'గా రూపాంతరమును జెందినదనియు నావుడు మొదలగువానిలో ననుస్వారముగలదనుటకిది జ్ఞాపకమనియు నొకవాదము గలదు. ఇది సరికాదు. కలఁగుడు మొదలగు శబ్దముల తుది 'డు' ధాత్వర్థకము. ఇది ప్రాచీనకృతులలోనే హెచ్చుగాఁ గానవచ్చును. నావుడు, అనవుడు మొదలగు శబ్దముల తుది 'డు' ఆనంతర్యార్థకము. ఒకటి కళ, వేఱొకటి ద్రుతాంతము. ఈ రెండింటనుగూడ నరసున్నలేదు. 'కలఁగుడు' నుండి కలగుండు వచ్చెనేని యది ధాత్వర్థకమగు 'డు' సానుస్వారమనుటకు జ్ఞాపకము గావలెనుగాని యానంతర్యార్థకమగు 'డున్'కుఁ గారాదు. అప్పుడు రెండు నొక్కటే యనవలెను. ఒకచోట ద్రుతమును ద్రోసిపుచ్చుటో రెండవచోటఁ జేర్చుటో చేయవలెను. అప్పుడు సంధులలోని చిక్కులను సమర్థింపవలెను! ఈ కల్పనము తగదు. ఇంత యంగీకరించినను సర్వధాతుసాధారణమైన 'డు' ఎక్కడను బూర్ణానుస్వారమును బొందఁజాలక యొక్క 'కలగుండు'లో మాత్రము చెందఁగల్గెననుట యుక్తముగాదు. అదియట్లే యగునేని కలఁగుఁడు 'కలఁగుఁడు' 'కలంగుండు' రూపము లుండఁదగునేకాని 'కలగుండు' అని యుండఁదగదు. 'కలగుండు' శబ్దమునకు నే నిట్లు నిష్పత్తి చెప్పుదును. కల్హారము, కహ్లారము నున్నట్లు, 'హిసి' నుండి 'సింహ' మయినట్లు పారువము, పావురము నయినట్లు వర్ణవ్యత్యయముచే 'కలంగుడు' అని 'గు'కుఁ బూర్వముండవలసిన యనుస్వారము 'గు'కుఁ దర్వాతఁబడి 'కలగుండు' అయినది. (కలఁగుడు శబ్దార్థ మాశబ్దమునకేపట్టి కలగుండు అయినది.) అనుస్వారవ్యత్యయమేర్పడుటచేతనే 'కలగుండు'లో 'ల' తర్వాత నర్ధానుస్వారము లేదయ్యెను. మంచెళ్ళ వాసుదేవపండితుని వైకృతిచంద్రికను, పట్టాభిరామపండితుని పట్టాభిరామపండితీయమును బ్రమాణముగాఁ గొందుమేని ప్రాచీనభాషాస్వరూపము పటాపంచ యగును. ప్రాచీనతాళపత్రపుఁ బ్రతులలోఁ గొన్నింట మాత్రమే అనవుడు, నావుడు మొదలగుశబ్దములం దనుస్వారము కానవచ్చును. కాని, పెక్కుప్రతు లనుస్వారము లేకుండఁగూడ నున్నవిగదా! ఆ శబ్దములలో సున్న యుంచివ్రాసిన ప్రతులకంటె, ఉంచకుండ వ్రాసినప్రతులే యెక్కువని నేను రూపింపఁగలను. ఇఁక నీ విషయము విడిచెదను.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శకటరేఫములు :- తిక్కనాదులకాలముననే ఱ-ర-భేదజ్ఞానము తార్మాఱు కాఁజొచ్చినట్లున్నది. అప్పటి శాసనములలోను గ్రంథములలోను గూడఁ గొన్ని శబ్దము లటు నిటు గానవచ్చుచున్నవి. ఱ, ర, భేదమును బాటించి వ్రాసినతాళ పత్రపుఁబ్రతు లరుదుగానుండును. కాఁబట్టి తత్పరిజ్ఞానము మనకు యతి ప్రాసములను బట్టియు, శాసనములను బట్టియు, సాధ్యము. కూఁతుఱు అని శాసనములలో సర్వత్ర ఱ కాననగును. నేఁ డందఱు 'కూఁతురు' అనియే తలంతురు. చేకుఱు, సమకుఱు, చేకూఱులు, బండిఱాతోను, సమకూరు, సాదురాతోను శ. ర. లోఁ గలవు. ఇది సరియా? శాసనములలో 'తేపు' బండి ఱాగా నుండును. భారతమున నది రేయితో యతిలోనున్నది. తేపు బండిఱా యగుచో నేఁడు సాదు రా లుగాఁ దలఁపఁబడునవి పెక్కులు బండిఱాలు గావలసి యుండును. తీగగదల్చినఁ బొదయెల్లఁ గదలును. 'సగము' అను నర్థమున గొందఱు ప్రాచీనులు 'అఱ'గాను మఱికొందరు 'అర'గాను బ్రయోగించిరి. 'అఱచందురుని క్రొత్తమెఱుఁగులు' హరివంశము ౭ ఆశ్వా. (చూ. శ. ర.) అరచందురుడెందములోఁ, జొరఁబాఱి - నరకుండు - హరినిటల ఉత్తర హరి వంశము ౧ ఆశ్వాసము. మనసోమనాథుఁడును—

పు. ౧౪౬. 'దరహసితాస్యుఁడై తలుపులదిక్కు। నరగంట నొక్కింత యఱలేక చూచి' అని సాధురేఫముగాఁ బ్రయోగించెను. నెఱియ,యని శ. ర. కారులు-

పు. ౧౩౫. నెరియల పాలైనఁ బురహరనీకు- సోమనాథుఁడు. శ-ర-కారులు, ఏర్పడు, ఏర్పఱుచు, ఏర్పరించు, వెల్వడు, వెల్వఱుచు, వెల్వరించు- ఇత్యాదివిధముల 'పఱుచు' రూపాంతరమగు 'వరించు'ను సాధురేఫముగా గ్రహించిరి. యుద్ధమల్లుని శాసనము మూఁడవ యక్కరలో 'వెల్వఱించిన నశ్వమేధంబు' అని బండిఱాకలదు. 'తిపురు' శ. ర. 'తివుఱు' అని యుద్ధమల్లశాసనము. ముందర, ముందఱ- లు భారతముననే కలవు వేఱువేఱు కాదు. పేరు + పేరు, పేరు వేరు; పేర్వేరు. వేర్వేరు, అని ప్రాచీనుల ప్రయోగములు. ఎరఁగు ఎఱఁగు కలదు, పడుమర పడుమఱ, రెండు దెఱఁగులను గలదు. రేఫద్వయ పరిజ్ఞాన మీ తెఱఁగున నఱవఱలై (అరవర లనియుఁ గొందఱనిరి) యున్నది.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పర్యాప్తమయిన పరిశీలనమున కిది పట్టుగాదు. ఈ గ్రంథము ముద్రణమున నిట్టి చీకాకుగలశబ్దములు గొన్నింటిని గొన్నిపట్టుల నటునిటుగాఁగూడ నుంచితిని. మఱియు బండిఱా సంయుక్తమైనపుడు నన్నయనాఁట బండిఱాగానే వ్రాఁత యుండెడిది. మన సోమనాథుఁడు మొదలగువారు సంయుక్తమయిన సాదురాతో దానిని ప్రాసములం దుంచిరి. నేఁటిలిపిలో సంయుక్తమయిన బండిఱా సాదురా గానే యున్నదిగాన నేనట్లే యుంచితిని.

అవగాగమము—నన్నయభారతమున పూరణార్థమున 'అవ' కానరాదు. 'అగు'కలదు. 'మూఁడగు పర్వము, ఇత్యాదులు. ఆ కాలపు శాసనములలో హెచ్చుగా 'అవు' కాననగును. 'మూఁడవునదపున, రెండవుకొడుకు' ఇత్యాదులు. అగు, అవులకు భేదములేదుగదా! తర్వాత, 'అవ' 'ఔ' అను రూపములు గూడ నేర్పడినవి[1]. సోమనాథుని కాలముననే 'అవ' రూప మేర్పడినది.

పు. ౧౨౩. ఇచ్చమైఁ బదుమూఁ డవేటి యంత్యమున'అని కలదు. 'అగు అవు'లున్నచో 'అగునేటి, అవునేటి' అని యుండును. 'అవ' రూపముమీఁదనే 'మూఁడవది' అయినట్టు 'మూఁడవేఁడు' అయ్యెను. పెక్కుచోట్లఁ బూరణార్థమున సోమనాథుఁ 'దవ' ప్రయోగించెను. ఏవ్రాఁతప్రతిలోను 'అగు' 'అవు' రూపములు గానరాలేదు. లిపికారులు కవిప్రయుక్త రూపములను మార్చి తమ కాలపురూపములను లిఖించిరనఁగూడదు. కొన్నిచోట్ల నట్లు జరిగియుండ వచ్చును గాని సర్వత్ర యట్లగుట యసంభవము. నన్నయభారతమునఁ బెక్కు ప్రతులందు 'అగు' పాఠమే కానవచ్చుచున్నదిగదా!

మఱికొన్ని

పు. ౧౪౩. 'ఇగ మెడదునిమెదవు'—ఇందలి 'ఇగ' అరసున్న లేనిది. చిన్నయసూరి ప్రభృతు లిది సానుస్వార మనిరి—

పు. ౧౫౫ '[ప్రెబ్బొంత] పెయ్యలపెద్ద'- పెరు- బొంత- పెద్దబొంత గలవాఁడు- పెర్బొంత- ప్రెబ్బొంతయయినది. పెర్గడ ప్రెగ్గడ అయినట్టు—

పు. ౧౪౭ 'కల్లోలంబునొందె'- ఇత్యాదులు పెక్కులు—

1. దక్షిణహిందూదేశ శాసనములు 4 సంపుటము. చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పు. ౧౭౯. 'అర్ఘ్యపణ్యములు' - ఇది పెక్కుచోట్ల; 'అర్ఘ్యపాద్యము' లనుటకు,

౨౪౨ పు. అర్ధరాత్రి, అర్ధరాత్రమనుటకు

౧౪౭ పసిఁడి మయము, తమమయము,

౧౩౬ పరస్వేదులు,

౨౯, ౩౧, కట్టనిచ్చు, కట్టఁగనిచ్చి—

ఇట్టి వ్యవహారమునేఁడు లేదు. నేఁడు 'కట్నమిచ్చుట' యనియే కలదు. సోమనాథుఁడు 'కట్నమిచ్చుట' గూడఁ బ్రయోగించెను. సత్కరించి యొసఁగెడు వస్త్రమునకుఁ గట్నమని తొలుతఁ బేరై నేఁడది వస్త్రములేకపోయినను, సత్కరించి యొసఁగు భూమ్యాభరణాదులకుఁగూడ వాచకమయినది. సోమనాథుఁడు కట్నము వస్త్రసామాన్యవాచకముగాఁ గూడ వాడినాఁడు—

పు. ౧౦౧. 'ఎట్టి కట్నంబైన నిచ్చి మ్రొక్కుచును'- ఇక్కడ కట్నమనఁగా 'ఉదికిన గుడ్డ'యే; కట్టునది (వస్త్రము), కట్టము, కట్టనము, కట్నము, అనురూపములఁ జెందినది. కొట్టము, కొట్టనము, కొట్నము=ధాన్యము; రాటము, రాట్టము, రాటనము, రాట్నము=నూలియంత్రము- ఈ శబ్దము లిట్టివే.

పు. ౧౪౩. 'ఈఁజుమ్మర' (తుమున్నంతముగాదు.)

పు. ౬౩. 'లేనెత్తి'

పు. ౧౧౪. 'ఏనుంగుగోల్పడె' కోల్పడె=పోయె,

పు. ౧౯౪. అతఁడదృశ్యముగ=అదృశ్యముకాఁగా,

పు. ౧౯౩. చోళవాళి వేళవాళి,-

ఈపదముల కర్థమెఱుఁగరాదు. 'చోళవాళికకాకక్షోణీతలేశ- వేళవాళికిఁ గర్తవే' అని పండితారాధ్య చరిత్రమునను గలదు. దీనిఁ గూర్చి శివతత్త్వసార పీఠికలో శ్రీ కె.వి. లక్ష్మణరావుగా రిట్లు వ్రాసిరి. "చోళవాళి=చోళపాళి, చోళ రాజ్యము. వేళవాళి=వేళపాళి=కాలపాళి=కాలునిరాజ్యము. అని నే నర్థము చేసి కొంటిని. కాని అర్థము స్పష్టమనుటకు వీలులేదు." కన్నడ కవిచరిత ౧ వాల్యం.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౨౪ పుటలో 'చోళవాళి'ని గూర్చి చర్చకలదు. అది యిట్టిది :- ఈ (చోళవాళి) శబ్దమును రైస్ చోళ రాజ్యమని భ్రమించినట్లు తోఁచుచున్నది. ఈ శబ్దమునకు ఋణము లేక బాధ్యత అని యర్థమని యీ క్రింది ప్రయోగములఁబట్టి స్పష్టమగుచున్నది. "జోళదపాళియంపగెకు దిల్లా ద్రోణసుంద్రౌణియుం- రన్నకవి. జోళదపాళిగెన్న సువనిత్తాఖ్యాతియం తాళ్దువెం-కర్ణపార్యుఁడు. సలహిదొడయన చోళవాళిగె తలెయ మారువుదొండుపుణ్య- కుమారవ్యాసుఁడు"— ఈ ప్రయోగముల నన్నింటిని జూడఁగా నా కిట్లర్థము తోఁచుచున్నది. చోళవాళి=జొన్నల కయిన నిర్ణయము. వేళవాళి- జీవితకాలమున కయిన నిర్ణయము. అనఁగా, 'జీతము (తిండికి జొన్నలు) ఇచ్చినందులకుఁ జేయవలసిన సేవకే నీ వధికారివి గాని, జీవితకాలపు విధానమున కెల్ల నధికారివి కా' వని యర్థము. చోళ మనఁగా జొన్నలు. వాళి=వతను, ఏర్పాటు, నిర్ణయము. కన్నడమున 'చోళదవాళి' యని యుండుటచేత నది షష్ఠీసమాసము. ఆకాలమున రాజసేవకులకు జీతము జొన్నలిచ్చుచుండి రనుటకు నన్నిచోడని ప్రయోగము— మునుమిడి వైరివాహినుల ముట్టి...... జొన్నలు గొన్న ఋణంబు నీఁగుదున్. కుమారసం. ౧౧ ఆశ్వా.

పు. ౨౪౦ వదరు— 'ఒదవంగ వట్టేట నోడయుండంగ- వదరూఁదినట్లు' వదరు=సొఱకాయబుఱ్ఱ, నన్నయ ప్రయోగ మిది చూడఁదగును. 'అందు వైదర్భికి నొక్క యలాబూఫలంబును శైబ్యకు నసమంజసుండను కొడుకునుం బుట్టిన ఆ॥ 'వరదుఁడైన యీశువరమున నిది యొక్క। వదరు వుట్టె నెట్టి వరమొ యనుచు। దానిఁ బాఱవైవఁగానున్న'— ఆరణ్య. ౩ ఆశ్వా.

౨౧౯ పు. బ్రహ్మపురులు=దేవాలయములలోని స్వస్తివాచక బ్రాహ్మణులు. "సోమేశ్వరదేవర బ్రహ్మపురుల సానుల వృత్తులు ఒక్కొకళ్ళకు ఖ ౩" ఇది శక. ౧౦౭౫ నాఁటి నన్నిచోడ శాసనము[1]- మఱియు చేఁబ్రోలి శాసనమున 'దేవరబ్రహ్మపురి బ్రాహ్మలు ౧౪ కు' ఇత్యాది.

౪౦ పు. క్రైకొనిపి (క్రైకొనఁజేసి) 'మేలుకొనిపి' - శ్రీనాథుఁడు.

'౨౦౭ పు. కూఁతురివరియింప' కూఁతురు శబ్దము ప్రథమేతర విభక్తులలో

1. ౧౯౧౫ సం. గవర్నమెంటువారి శాసన సంచయము. నెం. ౩౭౩.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'రు'లోపించుననని కేతన యనెను. 'పరగ(గూ(తురు శబ్దంబుపై రుకార । మొక్క పలుకున పైనైన నుండు(బాయు' నని విన్నకోట పెద్దన చెప్పెను.

పు. ౧౨౧ మఱియట్లనేమెచ్చి— అట్లన్ అనికూడ(బ్రాచీన ప్రయోగములు గలవు గా(బోలును! ౨౨౮ మల్లజియ్య, బొల్లజియ్య—దేవళములం దర్చకులుగా నుండు తమ్మళ్లకు 'జియ్య'లని వ్యవహారము. పెక్కు శాసనము లందు(దమ్మళ్ల 'జియ్య'లని పేర్కొన(బడిరి.

౩౦ పు. దృష్ట్లు - ఈ రూపమును నన్నయకూడ(బ్రయోగించెను. దృష్ట్లు భ్రష్ట్లు, రూపములు ప్రాచీనతరకవి సమ్మతములు.

౯౫ పు. కొల్చురగ సంఘములు ('కొల్చునురగ') అని యుండవలసినది.

౬౯ పు. అనియొండె వేసరనాసర(గన్న జనని(గదా యని - వేసరను, ఆసరను అని ఛేదము. 'కుక్షింభరిత్వంబున క్షుత్క్షాములై వేసరియొసరి దాసరి గుంపు (శర-చూ) అని యాముక్తమాల్యదలో(గలదు. బసవపురాణమున 'ఆసరు' అవి యతిలో 'ఆ' కలదు. ఆముక్తమాల్యదలో(గూడ 'వేసరి యాసరి దాసరిగుంపు' అని యుండవలయునేమో! ౧౨౧ - నాసికము. దీని ముకారాంతముగా(బలువురు ప్రాచీనకవులు ప్రయోగించిరి.

పు. ౧౦౯ అదిగొమ్మనుచు = అదిగో + అనుచు; అదిగో, ఇదిగో, వీడు(గో, వా(డుగో అను రూపములు గలవు. 'కొనుము' కు, కొమ్ము, కో, అను రూపములు గలవు. అదిగొనుము = దానిని గ్రహింపుము, చూడుము' అని యర్థము, 'కొనుము' రూపాంతరమగు 'కో' అగుటచే నాపదము కళగాని ద్రుతాంతము గాదు. 'అదిగో కానంబడియె(డెల్లగొల్లెనభంగిన్' అని వరాహపురాణమున(గలదు. పింగళిసూరన దాని ద్రుతాంతముగా(బ్రయోగించుట చింత్యము. 'మనసు(ముచ్చిలి చొచ్చిన మత్తికా(డు । వీడుగొమ్మని-ఉత్తరహరివంశము. అదిగో ఇత్యాదులున్నట్టే అదివో, ఇదివో, వా(డువో, వీ(డువో రూపములును గలవు. ఇక్కడ, 'వో' వొమ్ము రూపాంతరము. వా(డుగో, వీ(డుగో రూపముల యునికిని గొందఱు సందేహించుచున్నారు. పిల్లలమఱ్ఱి పీరన శాకుంతలమునను, జైమిని భారతమునను దానిని బ్రయోగించెను. వా(డుగో మాయన్న వంశవర్ధను(డు । నేడేల మది దప్పెనెల(తరోనీకు, పల్నాటి వీరచరిత్ర - 'పేరు నేతి బీరకాయ విలుచుకొందురుగాని । చేరిచూడ(బోతె నెయ్యి చిక్క దందులో । ఈరీతి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రాహ్మణుల వద్దు నెన్నఁగా నేమియుగద్దు। వాఁడుగో మాదరచెన్నవరుఁడె బ్రాహ్మణుఁడు' - చిలుకపాటివారి వచనములు—

పు. ౧౨౪, ౧౭౮ 'పశువరించు' ఈ పదము నన్నయ రచనలోఁగూడఁ గలదు. 'నీయట్లు క్రూరులై నృపతులఁ జెఱఁబెట్టి పశువరించుచుఁ బశుపతి నుమేశు। వరదుఁ బూజించినవారును గలరె' సభాపర్వ. ౧ ఆశ్వా. 'తనయుఁ బశువఱిచి తద్వప। గొనివేల్చినఁ జూచి' ఆరణ్య. ౩ ఆశ్వా. మొదటి ప్రయోగమున హింసించు బాధించు అనియు, రెండవదాన యజ్ఞపశువునుగాఁజేసి చంపు అనియు నర్థము పొందుచున్నది. పశువఱుచు, 'పశువరించు' రూపాంతరములు గావచ్చును.[1] 'పశువడు' కలదో లేదో! సోమనాథుని ప్రయోగములకు మొదటి యర్థమే పొందుచున్నది. 'పశువరింపఁగఁ జంప' — 'పశువరించుచుఁ గొర్లపాలు సేయుచును' అనుచో హింసించు బాధించు అనియే యర్థమగును.

పు. ౮౩ విగుర్వణము. నన్నయ 'విగుర్వించు' అనియు నన్నిచోడఁడు 'గర్వవిగుర్వణంబులన్' అనియు నీపదమును బ్రయోగించిరి. 'గుర్వీ ఉద్యమనే' అని ధాతుపాఠమునఁ బరిగణితమయిన ధాతువున నుండి పయిపదములు పుట్టినవి. గుర్వీధాతువుననుండి 'గూర్వణ'మని రూపమేర్పడునుగాని 'గుర్వణ'మని యేర్పడదు గావున నిది కర్ణాటదేశి పదమని కొందఱందురు. గుర్వు, గుర్వించు, అగుర్వు, అగుర్వించు అనునవి తద్భవరూపములగునని నేఁదలంతును. 'విగుర్వించు' 'విగుర్వణము' తత్సమము లనియే నా తలఁపు. కావుననే నన్నిచోడఁడు 'గర్వవిగుర్వణంబులన్' అని సంస్కృత సమాసమునఁ జేర్చెను. గుర్వు, గుర్వించు మొదలగు తద్భవశబ్దముల సంబంధముచే 'విగూర్వించు, విగూర్వణము అని యుండవలసిన తత్సమశబ్దములను లేఖకులు 'విగుర్వించు' 'విగుర్వణము' అని లిఖించియుందురు. 'గు' ఎట్లును గురువేకాన 'గుర్వణ'మన్నను 'గూర్వణ' మన్నను బద్యములందుఁ జిక్కులేదయ్యెను. ఈతలఁపు తోడనే నేను 'గు(గూ?)ర్వణ'మని యుంచితిని.

పు. ౬౭ తొంగిళ్ళు - శ. ర. లో నీ పదమునకు నీటిబొట్లు, నూనెబొట్లు, అని యర్థము కలదు. భల్లాణ చరిత్రలోనివిగా బసవపురాణములోని యీ ద్విపదలే యపపాఠములతో నం దుద్ధృతములయ్యెను. (శబ్దరత్నాకరమునఁ బెక్కు

1. 'పశువఱుచు' రూపాంతరమే యగునేని యుద్ధమల్ల శాసన లిపిరీతివి 'పశువఱించు' అని శకటరేఫముతో నుండవలెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టుల బసవపురాణ పండితారాధ్యచరిత్రములలోని ద్విపదలే భల్లాణచరిత్ర ద్విపద భాగవత పతివ్రతాచరిత్రములలోనివిగా నుద్ధరింపఁబడినవి. ఆయా ద్విపద లాయా గ్రంథములందు నాకుఁ గానరాలేదు. శ. ర. లో గ్రంథ సంకేత వివరణ పట్టికలో భల్లాణచరిత్రము వాలేశ్వరునిదిగాఁ జెప్పఁబడినది. వాలేశ్వరు నిది పద్యకృతి.) ఇక్కడ ముద్రితమయిన పాఠమును శ.ర. పాఠమును జూచినఁ దెలియఁగలదు. తలంటునప్పుడు పసిబిడ్డలఁ బండుకొనఁబెట్టుటకయి చాఁచిన యూరుద్వయమునకుఁ దొంగిళ్ళని పేరు. 'తొంగిళ్ళపై నిడి లింగమూర్తికిన। నంగన గావించు నభ్యంజనంబు' అనుద్విపదను గన్నడకృతిలో భీమకవి యిట్లు పరివర్తించినాఁడు. 'ఎరడుతొడగళమేలె పరమన । నిరిసిసలె యభ్యంగనవనా । చరిసు' మఱియు 'అంగిటి ముత్తొత్తునందంద్రవేలఁ - దొంగిళ్ళఁ గార్నీరు బో నెత్తిమిడుచు' అనుదానికి 'అంగుళియ ముళ్ళం సుదతితం నంగుళది నొత్తువకు తుంగో । త్సంగదిం సురిదంబువనితం నెత్తి యొళెరెవకు.'

శబ్దరత్నాకరకారులు మన సోమనాథుని గ్రంథములను స్వయముగాఁ దలస్పర్శముగాఁ బరిశోధించినట్టు గానరాదు. అట్లు శోధించియుందురేని బసవ పురాణ పండితారాధ్యచరిత్రములలోని ద్విపదలనే యన్యగ్రంథములలోని వానిఁగా నుద్ధరించుటగాని యనేకశబ్దములను విడుచుటగాని సంభవింపదు. సోమనాథుని గ్రంథములు మొదటితరగతిలోఁ జేరవలసినవయినను వారై దవతరగతిలోఁ జేర్చిరి. ఇంతవఱకు నేఁజూపిన శబ్దములు గొన్ని శబ్దరత్నాకరమునఁ జేరనివే. నిఘంటువులలోఁ జేరనివి నూర్లకొలఁదిగా శబ్దము లీ సోమనాథుని గ్రంథములలో నింకనుగలవు ఈ బసవపురాణమున స్థూలదృష్టిని నాకు గోచరించిన వానిని గొన్నింటి నకారాద్యక్షరక్రమమునకుఁ దార్చి యిక్కడఁ జూపుచున్నాఁడను. శబ్దరత్నాకరమున కందనిశబ్దములు, అందినను దప్పురూపముతో నున్నశబ్దములు తప్పు టీకతోనున్న శబ్దములు, సందిగ్ధరూపసందిగ్ధార్థములతో నున్నశబ్దములు నిందుఁగలవు.

శ బ్ద వి శే ష ము లు

పు. ౪౬. అంకంబువాఁడు = ముద్రాధారి,
పు. ౨౩౪. అక్కిలించు = అక్కలించు,
పు. ౭౧. అచ్చన = అర్చన,
పు. ౧౨౦. అడఁకు = ఒదుఁగు,
పు. ౨౩౪. అ(?)డచాళ్లు = రాజ్యాంగోద్యోగులు,

నేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పు. ౧౫౩. అడుకు = దాఁచు,

పు. ౨౫. అడువరి = ఆడువరి, వ్రపము,

అడ్డాయుధము = ఆయుధభేదము.

పు. ౧౬౭, అరసు = రాజు, 'రాజన్' శబ్దము, అఱవమున 'అరశన్' కన్నడమునను తెనుఁగునను అరసు 'దేవ-రసునిర్ధనయ్య నిరాశదేవయ్య' పండితా. పు. ౩

పు. ౨౩. అరివియగు = బయలగు, (అఱివి = శిథిలము చూ. కాశీఖండము)[1]

పు. ౧౧౩. అరుచు = చెల్లించు,

పు. ౧౪౬ అఱగొడ్డెతనము = (చూ. శ. ర.) అఱగొండెతనము,

పు. ౬౮. అఱిమి = అజీర్ణవ్యాధి, అఱుకువ రూపాంతరము అఱు + ఇమి శ. ర. అఱిమి చూచునది.

పు. ౭౭౦. అఱప = చేని మంచె,

పు. ౧౦౫, ౧౩౪, అఱిముఱితనము = తొందర,

పు. ౧౩౮, ౧౩౯. అలుకు = చల్లు,

గీ. నెగడు పేర్బిందు లనువిడినీరఁ[2] బ్రియుఁడు ।
గరజ హలముల మైపూఁతగలయఁ గలఁచి
కామబీజము లలుక వేగమున మొలచు
మొలకలన మేని నిండ ముత్పులక లెసఁగె.

—కుమారసం. ౮ ఆశ్వా.

పొం। గా రెడు నేతికిఁ బయిపై నీ రలికినయట్లపోలె నిష్ఫలమయ్యెన్. దశ కుమారచరిత్ర, ౩ ఆశ్వా. 'పరువంపుఁ బుఫ్పొడి బాగుగాఁ దీర్చిన యలకలపైఁ బొలుపార నలికి', ఎఱ్ఱన హరివంశము.

పు. ౬౯. ఆదట = తృప్తి.

---

1. బసవ. పు 73 లో ఈ అంశమును శాస్త్రిగారిట్లు వ్రాసికొనిరి (ప్రకాశకులు)

2. నిడి నీరు = వాననీరు. తిరుపతి ప్రాంతముల వాడుక ఉన్నది. శాసనములు చూ. పీఠికలో ఈ పట్టున శాస్త్రిగారీ విషయమును గుర్తించిరి (ప్రకాశకులు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పు. ౮. ఆదరికము = ఆదరము, (కిట్టెల్ కన్నడనిఘంటువు చూచునది)

పు. ౯౯. ౧౯౧ ఇబ్బంది = అజ్ఞాని

పు. ౧౦౯. ఇఱివిరి (ఈపాఠమే యుక్తము) = ఇఱియుట విరియుట- సంకోచ వ్యాకోచములఁ జెందుట, మినుకుమినుకు మనుట,

పు. ౧౩౭, ౨౨౯. ఇలుపుట్టు = ఇలువరుసను వచ్చినది.

పు. ౮౦. ఉడుపనేయి = ఉడుమునేయి,

పు. ౭౨. ఉద్దేసించు = ఉద్దేశించు,

పు. ౧౫౫. ఉనుపరి = స్వతంత్రుఁడు,

పు. ౧౩౦, ౧౯౮, ౧౯౦, ౨౦౦, ౨౦౨. ఎగుదు=ఎగిసి వచ్చు, దూఁకివచ్చు,

పు. ౧౩౩. ఎడయునుఁ బుచ్చు,

పు. ౪౫. ఎడవుచ్చు,

పు. ౬౮, ౧౨౯. ఎడవోవు=కుంటెనతనమునకుఁ బంపు, కుంటెనతనమునకుఁ బోవు,

పు. ౧౬. ఎరివు = బాధ,

పు. ౪౩. ఏట = గొట్టె.

పు. ౧౧౪. ఏటము = సమృద్ధము,

పు. ౧౮౯. ఐదవెట్టు = ముట్టు.

పు. ౮౦. ఒడిపిలిపాసెము=(శ.ర. లో నిది యప్రయుక్తమని కలదు.) పండఁబాఱినను బచ్చిగానున్న ధాన్యమును దంచిచేసిన బియ్యముతో వండిన పాయసము,

పు. ౭౪. ఒడ్డణము = ఒడ్డాణము,

పు. ౧౩౯. ఒమ్మ = ప్రియమగు,

పు. ౧౬౫. ఒఱగోయు = ఒఱనుండిలాఁగు,

పు. ౧౪౬. ఓజు = అధిపతి, గురువు, ఒజ్జ,

౩౨ కంభకట్టు = స్తంభములకుఁగట్టి చేయు నలంకారము. మీఁదఁ గట్టి చేయు నలంకారము మేలుకట్టు;

౧౨౫. కట్టిల్లు = అంటుకొను,

౭౨. కట్టుగ్రము = కడు + ఉగ్రము,

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౦౩. కట్టుగ్రుఁడు,

౧౦౦. కట్నము = వస్త్రము,

౧౧౬. కడయింటి పొడువ = అతిసంసారుఁడయిన పోటుమానిసి.

౧౦౨. కనుమరి = కమ్మరి,

౭. కన్నెఱుఁగు = జాడయెఱుఁగు,

౧౫౦. కలకేత విద్య,

౧౪౯. కలకేత వేషము = ఇంద్రజాల విద్య,

౧౧౨ కల్లచ్చులు = తప్పటచ్చులు,

౧౦౧. కల్లవెల్ల = గజిబిజి,

౧౮౮. కవణము = పొర, అడ్డు,

౧౮౩. కసిమసి గజిబిజి (గసియుమసియు)

౧౦౨. కాకఅపులు = వదరులు,

౧౨౦. కింగాణము = నైచ్యము,

౭౨, ౧౬౩, ౨౩౨ కుడుక = కోర, గిన్నె,

౧౭౮. కుతగులు[1] = కుతజ్ఞులు, దుర్విజ్ఞానులు,

౧౦౭. కాయకము = వర్తకము, పనిపాటు, ఇది సంస్కృత సమాసమున 'కాయకలబ్ధి' ఇత్యాదివిధములఁ గలదు. 'ప్రాయపుఁ గాయకుల్‌వలె' విజయ విలాసము,

౧౧౨. కొట్నము = ధాన్యము.

౧౩. కొత్తడి = స్త్రీ సమూహము, "పుణ్యచరిత్ర గులాగ్రగణ్య గొత్తడి సకలంబు." ఉద్యో. ప.

౨౧౦. కొత్తి = స్త్రీ, (కొత్తి, గోఁతికూడా ఉన్నది. హరివం)[2]

౧౪౫. కొయ్యనగాండ్రు = మూర్ఖులు,

౧౧౨ కొసనక = కొసనక్క (దేవతపేరు)

౮౪, కోడితెప్ప = తెప్పలో దుర్మాంసము పెరుగునేత్రవ్యాధి,

౧౨౪, ౨౩౦. కోలాస = రిత్తకోరిక, దురాశ,

---

1. కించిజ్జ్ఞులు, అతజ్జ్ఞులు, కుతజ్జ్ఞులు అని నేనన్నాను, సూర్యరాయవారు సితగులు, అతగులు, కుతగులు-ఇన్నీ ఉన్నవి గాన అతగులు = హతకులు అన్నారు, చేయు దిగం డిట్టి సితగుండుగలడె పుట, 69 కన్నడమున సితగుడు = వ్యభిచారి. తెలుగున-ధూర్తుఁడు.

2. ఈపట్టున శాస్త్రిగారిట్లు గుర్తించుకొనిరి (ప్రకాశకులు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౦౫ క్రిగ్గాలి = క్రిక్కుగాలి, తప్పుగాలి.

౨౪౫ క్రియగొను = పనిగొను.

౮౯౧ క్రుమ్ముడి = కుఱుముడి (క్రొమ్ముడి శబ్దములేదు)

౮౫ క్రేకన్ను = క్రేవకన్ను, కడచూపు, కటాక్షము ('క్రే' తర్వాత అరసున్న లేదు. క, గ, కాలేదు).

౨౩౭ క్షణియించు = అర్చించు.

౩౦, గజ్జెపరువు = ?

౨౧౬ గడ్డిగ బావులు = ఏతపుసూతులు.

౩౨, ౧౪౬ గనియ = గని ? కండపట్టు ? 'అన విని మేటి ధర్మ మగు నట్టిది యెయ్యది, యెట్టిదెప్పుడున్ । గనియగఁ బండియుండు' ఆరణ్యపర్వము ౭ ఆశ్వా. శ ర. లో 'కనియు = మాఁగబండు' అని యీ ప్రయోగమే యాధారముగాఁ గలదు. ఇక్కడను 'గనియ' కాఁ దగునని నాతలఁపు. 'ఆ చేను గని వలెఁ బండినది' అనుట కలదు.

౧౮౩. గఱిగొను = ముత్తెపుఁజిప్ప జలబిందువును దాల్చు.

౯౭. గామిడి = గడుసరి.

౭౧ గుడగుడలు = సంశయము.

౩౨. ౨౨౪ గుడ్డ = గుట్ట.

౧౦౨ గెలిగొను = గేలిగొను.

౬౫ గొంతి = కాంత.

౨౪౦ గొఱుపదము = కంబళి.

౭౪ గోరంతప్రొద్దు = ఓరంతప్రొద్దు.

౨౩౪ చక్కిలించు = చక్కిలిగింత చెందు.

౧౬౦ చిఱులువాడుచు = (పశువులు) నేలగోరాడుచు రేఁగిపరువెత్తు.

౨౦౯ చెరలు = ఉప్పొంగు.

౬౯ చేకళ్లు = చేతిముద్దలు.

౨౨౨ జంగెత = జంగమురాలు.

౬౧ జక్కొల్పు = సమకూర్చు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౨౨౪ జరగడుగు = జలగడుగు, (నేఁడు జలగడుగుజాతివా రనఁబడు వారికిఁ బూర్వము 'జరగడుగువా'రనియే పేరయి యుండును.)

౧౦౭ జాడము = తుండము ?

౧౩౪ జాణత = చాతురి.

౭౧ జాత్ర = జాతర, ఉత్సవము.

౧౦౭ ఝూళి సేయు = జాడించు.

౭౪ టెంకణము = గోపురము ?

౨౧౫, ౨౨౬ తండు = నిస్సారము.

౧౯౫ తండె = అయ్యా.

౭౬ తథ్య = సత్యము.

౬౮, ౧౧౯ తలుచంటి = దుడుకువాఁడు. శ-రలో తలుసలియని యీ పదము గ్రహింపఁబడినది. తలుసలి పై నౌపవిభక్తిక ప్రత్యయముచే తలుసంటి మాటలు' అని నన్నయ ప్రయోగించెనని సీతారామాచార్యులవారు దలంచిరి. కుమారసంభవమున 'తలుచంటి దన్ను నెదిరిని నెఱుఁగఁడు' అని 'తలుచంటి'యే ప్రకృతిగాఁ గానవచ్చుచున్నది. సోమనాథుని ప్రయోగములు నన్నిచోడ ప్రయోగరీతినే సమర్థించుచున్నవి.

౨౩ బగుతులు=భక్తులు, బగితియుఁ గలదు.

౨౬ బట్టకబయలు = బట్టబయలు.

౧౦౯ బడగు=వెడఁగు, పొగరుఁబోతు.

౭౦ బదరుఁడు = ఈశ్వరుఁడు.

౧౬౦ బడిసివైచు = చేతులార్చు.

౧౧౨ బడుగుపనులు=దాస్యము.

౨౦౯ బరులు = చిఱుదొక్కలు.

బనత=నొసలు ? దౌడ ?

౨౦, బహురూపులు=వేషములు, వేషగాండ్రు.

౧౦౫ బుగ్గరించు=విచ్చు.

౧౧౧ బులుసరితనము = దంభము.

౭౦ బెడంగు = మూతి వెడల్పయినది ?

౭౦ బొత్తిస = ముసుఁగుపైఁట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౬౮, ౧౪౩ బొప్పఁడు, బొప్ప = బాబు

౧౭౮ మజ్జనబావి = జలకమాడుబావి

౨౨౯, ౭౪ మట్టగించు = క్రుళ్లగించు.
మడిగూడు = ప్రసాదము.

౧౩౦ మదుకు = వణఁకు.

౧౮౪. మర్గడము = మలవిసర్జనము ?

౧౩౩. మర్మమేలము = రహస్యపుఁజనవు.

౧౭౨ మఱపడు = చాటుపడు, మఱుపడు-రూపాంతరము.

౧౧౨ మసనక = దేవత పేరు.

౨౧౬ మాదర = మాదిఁగ, (మేదరకాదు) మాదర చెన్నయనుగూర్చి-

క. చెన్నయ మాలఁడుగాఁడే
మున్ను మహాదేవుఁగొలిచి ముక్తుండయ్యెన్
జన్నమున శివుని దక్షుఁడు
మన్నింపమిఁజేసి పచ్చిమాలండయ్యెన్

—శివతత్త్వసారము

౧౦౧. ముట్టుపాటు = స్పర్శము.

౨౦౯ మున్నుడుక = ?

౧౯౮. ముట్టము, తిరుముట్టము = ప్రతిష్ఠాపితము.

౧౭౨ మేడెముఁవొడుచు = మేడము వొడుచు శ. ర. చూ.

౧౧౩, ౨౧౫ మొగవాడ = దేవాలయాదులలో దేవుఁడు మొదలగువారికి ముందుగట్టెడు నడ్డుతెర, ముఖపటము.

౧౫౮. మోహణము = ఖడ్గపుఁబిడి.

౧౩౪ మ్రింగనఁగొండి = మ్రింగివేయువాఁడు.

౭౪ తాటనవుచ్చు = ?

౧౧౬, ౧౧౮ తాపసి = తపస్వి.
తుల్కాడు = దైవాఱు, తుల్కాడు, తొల్కాడు, రెండు రూపములును వ్రాఁతలలో గలవు.

౯౭ తొంగిళ్లు = బిడ్డఁ బండుకొనఁ బెట్టుకొనుటకై చాఁచిన యిరుదొడలు.
తొరుగు = స్రవించు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౮౯ త్రట్లు = కళలు.
౧౫౮ త్రస్తరులు = పరిహాసములు.
౧౫౧ దయపడు = కరుణించు.
౧౧౨ దారలువట్టు = బాకాలూఁదు.
ధర్మకవిలె = అనుగ్రహపాత్రుఁడు.
నంగ = స్త్రీ.
౧౪౪ నంజు = సందేహించు.
౨౩౪ నడబాళ్లు = రాజ్యాంగోద్యోగులు.
౨౦౦ నిట్టపాటు = నిలువునఁబడుట.
౧౭౦ నిత్రించు = నీల్గు.
౧౦౭, ౧౪౭ నెట్టోడు = భయపడు, గజిబిజిపడు.
౧౨౪ నెఱవణి = ప్రశస్తి.
౮౪ పక్కిళ్లు = ప్రక్కలు.
౧౩౫ పటవలి = వస్త్రము.
౧౬౪ పడికివల్చు = దుర్గంధముగొట్టు.
౬౧, ౧౫౨ పడిగము = పళ్లెరము, పాత్రము (తమ్మయుమియునదేకాదు)
పడిహారి = పణిహారి, పడితెచ్చువాఁడు, వేత్రహస్తుఁడు.
౨౧ పదకవాదము = కల్పితవాదము, కవితాకల్పనము.
౨౧౨ పదరు = దబ్బనము?
౨౩౮ పదువ = తృణభేదము.
౬౪ పనువు = పనవు.
౧౪౦, ౧౦౮ పన్న = అధముఁడు, సేవకుఁడు.
౨౨౮ పన్ను = పల్లము, చౌడోలు, (ఏనుంగు పన్నగునే గాడిదలకు)
౬౬ పరిచ్ఛేది = శిరశ్ఛేదసన్నద్ధు(ఁడు)రాలు.
౪౬ పరిసెనమువాఁడు = స్పర్శచేయువాఁడు.
౧౨౪, ౧౭౮ పశువరించు = హింసించు.
౩౮, ౨౩౨ పసిగ = పసి (పసిక అనియు)
ప్రామిఁడి = గయ్యాళి, ధూర్తుఁడు.
౫౫ పాదిగ = పాతిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౮౬ పాయగొమ్మలు = చెట్టు పంగటికొమ్మలు 'పాయగొమ్మల నల్లఁబట్టు దగిల్చి యక్కొన యాకుపై వెండికోరవెట్టి' -ఉత్తరహరివంశము.

౧౭౯ పిట్టపిడ్గలు = పిట్టపిడుగు.

౨౪౨ పుప్పించె=పుచ్చఁజేసెను.

౧౮, ౨౦ పురులు = సౌందర్యము, కీర్తి, ధనము.

౮౨ పూన్చు=పూజించు

౪౩ పెంట్టుక=పెంట్రిక.

౩౧ పెంట = పేఁట.

౪౩ పెఱికసెట్టి=శాసనములందు 'పెఱుకసెట్టి' కలదు.

౨౨ పేయ = పెయ్య.

౨౪౦ పొట్టపొర్వు = కడుఁజేరువ.

౧౨౮ పోలగు = ఒప్పు.

౧౦౩ పోడేర్చు = భూమిని గృష్యనుకూలముగాఁ జేయుటకై పుట్ట పొదరు మొదలగువానిఁ గొట్టి తగులఁబెట్టు.

౭౧ పోలెలు = పోశీలు.

౬౦. మనికులు = స్థిరులు.

౧౮౯. ప్రేలగింపులు = ప్రేలుటలు.

౮౨ పాదొ (డు) ట్టు = సాలెపట్టు.

౨౦౨ భ్రమరించు = చుట్టివచ్చు.

౨౨, ౨౨౬ లింగపసాయితము = లింగప్రసాదితము. వీరశైవులు చేత ధరించు ఖడ్గము.

౭౪ వంపుడుగట్టు = కరకట్ట.

౧౯, వట్టిపాటు=వ్యర్థము.

౧౨౩ వదిగొను = వరుసపెట్టు.

౨౦౪ వయ్యు = వైచు.

౧౩౬ వ ఫుట్‌నోటు చూచునది. (వలయెత్తి నీటిలో వయ్యంగఁదడవ; వలఁగొని మఱునాఁడు వయ్యంగఁదొలుత.)

వరువుడు, వరుపుడము, వరువు, వర్వు=దాస్యము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౪౯ వలివేగము (వలవేగము, అనియుఁగలదు) = కడువేగము.
౨౪౫ వర్షాఫలము = వడగల్లు (వర్షోపలమనుటకు వర్షాఫలమనెను.)
౧౭౧, ౧౯౦ వసది = జైనమఠము (నేఁడు 'బస్తి' యనఁబడును).
౩౩ వాతపూరణములు = గాలి గుమ్మటములు.
౬౨ వాళ్రగోలు = పిల్లన్రగోవి ?
౧౫౩ విడియలు = రొక్కపుజాలెలు.
౧౯౧ విసమాల్చు = మాయించు.
౧౩౮ లెంగిలిబంటు = అధమభృత్యుఁడు.
౪౬, ౧౦౩ వెండీఁడు = బొమ్మలాడించువాఁడు.
౮౧ వెడ్లుబుడ్లువెట్టు = నిశ్చేష్టమగు.
౨౨౪; వెరవిండి = వెరవెఱుంగనివాఁడు.
౪౨, లెంగులు = అధములు.
౧౮౦ వేఁడివెల్ల = వేఁడిబూడిద.
౬౯ వేసరు + ఆసరు = ఆయాసముచెందు, ఉజ్జగించు.
౨౨ శివమరులు = సివమెత్తుట.
౧౧౨ శివశరణులు = శివుఁడు శరణముగాఁ గలవారు.
౭౪ సువిధానులు = సువిధానమనుచు హెచ్చరిక చేయువారు.
౨౧౪ సడగరంబు = సంభ్రమము, ఉత్సాహోద్రేకము.
౧౨౨ సుళువు = తిరుగాటము.
౧౨౫ సూనెగాఁడు = కటికవాఁడు.
౧౩౦ సొకనాసి = దేవళములో గర్భాలయపు ముందటిపట్టు, 'సుకనాసి' యని శాసనములు.
౨౪౦ సోడంబు = ఖడ్గము ?
౪౬ హేళగీఁడు = కథలు చెప్పువాఁడు ?
మఱియు
౬౨ పుటలో ధూకళి, ఝుంకళి మొదలగు నృత్యపరిభాషా పదములును,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౯౦ పుటలో మొగచాళము, నవతాణము, సాళి, పెల్లాపెల్లి మొదలగు సంగీత పరిభాషాపదములు పెక్కులును దుర్జ్ఞేయములుగా నున్నవి. వాని నెల్ల నే నిక్కడఁ బేర్కొన నయితిని.

మఱియు,

అనుగులము - అనుగలము, కొమ్ము - కొమ్మకసువు - కసపు, కడువ - కడవ, వరువుడు-వరవుడు, కుఱుఁగలి - కుఱఁగలి, చనువు - చనవు, పనువు - పనవు, గొడగు - గొడుగు, పెంట్రుక - పెంట్రిక, రూపములు గలవు. ఇందుఁ దొలిరూపములు ప్రాచీనములు. మోఁకాలు, మోఁచేయి, శబ్దములకు, శ-ర-లో మోఁద + కాలు, మోఁద + చెయి, యని నిష్పత్తులు గలవు. మ్రోఁకాలు, మ్రోఁచెయి, యని ప్రాచీనరూపములు. మ్రొగ్గు + కాలు, మ్రొగ్గు + చెయి, అని వాని నిష్పత్తులు. మ్రాను - మాను, మ్రోడు - మోడు, మ్రబ్బు - మబ్బు, స్రడ్డ - సడ్డ, మొదలగు రూపములు నున్నవి. ఇందును దొలివి ప్రాచీనములు. అట, ఇట, ఎట, ఆడ, ఈడ, ఏడ, అచట, ఇచట, ఎచట, అక్కడ, ఇక్కడ, ఎక్కడ, శబ్దములు, కళలుగాను ద్రుతప్రకృతికములుగాను గలవు. పయి శబ్దములు వ్రాఁతలలో నిరుదెఱఁగులను గలవగుటచే నేను నిరుదెఱఁగులను నుంచితిని.

ఇప్పుడు పేర్కొన్నవిగాక యింకను బెక్కుశబ్దములు శబ్దరత్నాకర సంస్కారమున కుపకరించునవి యిందుఁగలవు. విస్తరభీతిచే నింక విడుచుచున్నాఁడను.

ప్రాఁత పలుకుబళ్లు

అర్వాచీనకవుల కృతులలో నంతగాఁ గానరాని వానిని బ్రాఁతపలుకు బళ్లను గొన్నింటి నిక్కడఁ జూపుచున్నాఁడను.

ప్రవేశింపఁదడవ (ప్రవేశింపఁగానే) ౪౨ బాహుయుగ్మముఁ జాపఁదడవ (చాఁపఁగానే) ఇత్యాదులు పెక్కులు. ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశమునఁగూడ నిట్టి పలుకుబడి గలదు.

౬౬ పుట. కాన నాతప్పునఁ గాఁజేసి (నా తప్పువలన) తలఁచు తలంపుఁ-బలుపునఁ గాఁజేసి - (బలుపువలన).

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౫ వెండియు నక్షిరోగంబో (వేఱొక యక్షిరోగమో)

౨౩౬ అరుగుము భక్తజనాళిలో వెడలి (లోననుండి వెడలి).

౧౭౭ ఆమటఁ బదిట, (పదియామడల దూరమున)

౧౭౧ ఆటవార్తగలిగి (అని వినికిడి యేర్పడి)

౭౫ కొఱడుగొ్రట, ్రమానుమ్రట, బడియబ్రట, కట్టెగిట్టె, సదస్రట, నలినర్రట, కస్పుగ్రట, ఈ జంట పలుకులలో ద్వితీయముల కర్థము లేదను కొందును. శ-ర-లో 'మ్రట' టీక చూచునది.

౭౦ పు. తల్లివి గలుగంగఁ దనకు రోగంబు (తనకు=నాకు)

౧౧ పు. నందీశ్వరుఁడు సేయు నవ్యతపంబు—ఇచ్చోఁ బ్రాఁతపలుకుబడి చొప్పున 'నందికేశ్వరుచేయు' అని యుండుననియు నా పాఠమే గ్రాహ్యమనియుఁ దలఁచితినిగాని పెక్కు ప్రతులలోఁ దొలిపాఠమే యుండుటను 'మీరు సెప్పినయట్లు మృడునకుఁబాలు, - నీవు దూపొడిచిన తాపుదక్కఁగ, ఇత్యాదులగు బహుప్రయోగము లుండుటను జూచి యిదియు గ్రాహ్యమే యనుకొంటిని. ఇట క్రిందిమాటలకేఁ దప్పుపట్టు। నిటమీఁద సిరియాలు నీశ్వరు వార్త । మఱచి యాడితిరేని మాభక్తు లెడకు । మఱి మీరు హరునికోమటి తోడివారు (సిరియాలుని యొక్కయు నీశ్వరునియొక్కయు, వార్త, హరుని తోడివారు కోమటి తోడి వారును—

౨౦ పుట, భక్తియు నీవును బడ్డట్లు పడుము,— ఇత్యాదు లనేకములు గలవు. సోమనాథుఁడు తన గ్రంథములం దుపయోగించిన భాష, ప్రాచీనత చేతను, గర్ణాటాంధ్రదేశముల కూడలిపట్టున వాడిక కలదగుటచేతను, మఱియు సోమనాథుని బహుదేశభాషా పరిజ్ఞానముచేతను, వైలక్షణ్యముగాంచి నేఁడు మధ్యాంధ్ర దేశవాస్తవ్యులయి, కర్ణాటద్రవిడభాషాపరిచయ మించుకయుఁ బొందని వారికిఁ గొంత వింతగొల్పుచుఁ గొన్నిపట్టులఁ గొఱుకఁబడనిదై యుండును.

అనుకరణములు

సోమనాథుఁ డొండు రెండు పట్టులందు నన్నిచోడని ననుకరించెను. నన్నిచోడకవి సోమనాథకవికంటెఁ బ్రాచీనుఁ డగును.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. నేలయు నింగియుఁ దాళముల్ వాయింప
నెండమావులఁబట్ట బండతలయు
మ్రోఁకాలు ముడివెట్ట రోఁకటఁ జిగుళులు
గోయఁ జ్రటాతిపైఁ గ్రుంగ నిడుపు
లేకచిత్రము వ్రాయ నాకాశమునఁ దాఁప
రమునిడ మంచుఁ గుంచమునఁ గొలువ
నేనుంగు పురుడోమ ఊా నారగొన గాలి
గంటిడ నిసుమున గట్టుదాల్ప

గీ. నీరినడుమఁ ద్రెంప నేలఁ దెన్నుండి చే
వెల్పఁ గలియుఁ ద్రచ్చి వెన్నగొనఁగఁ
గడవనేర్పుగలిగి కందువుమానెఁడై
కత్తిగంటు లయిన యత్తగంతు? —కుమా.

ద్వి. నెట్టణ నేలకు నింగికి సూత్ర
పట్ట మ్రోఁకాళ్లకు బట్టతలలకు
ముడివెట్టఁ దననీడ గడవంగఁబాఱఁ
వడి నెండమావుల కడ గళ్లగట్ట
పాయకరెండుగాఁ బాఱెడునీరు
వ్రేయఁ బుల్లున్న గోరో యని యమ్మ
ఊా నారయొలువఁ జ్రటాతిపైఁ గ్రుంగ
నేనుంగు పురుడోమ నిసుము త్రాడ్వేన
లలిగొనదెసలు తాళములు వాయింపఁ
జెలఁగుచు రోఁకటఁజిగుళులు గోయఁ
గలివెన్న పుచ్చఁగొండలుదొంతిఁబేర్చ
నిలమంచుగుంచానఁగొలువరేఁబవలు
సేయ నాకసమునఁ జిత్రరూపములు
వ్రాయ వాయువుఁ బట్ట వడగళ్ల గుళ్ల

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గట్ట వెన్నెల గుంపు గాఁజేయ వచ్చి
పుట్టినప్పుడె నేర్చు బుద్ధులఁబోఁక

—పండితారాధ్యచరిత్రము.

ఇట్టి వింక నొండు రెండు పట్టులందుఁ గలవు. మల్లికార్జున పండితారాధ్యుల శివతత్త్వసారపుఁ బద్యములు పెక్కులు పండితారాధ్యచరిత్రమున ద్విపద రూపమును దాల్చినవి. అది యసంగతము గాదు. మఱియు నాగమగ్రంథములలోని శ్లోకములు పెక్కులు బసవపురాణ పండితారాధ్య చరిత్రములందుఁ దెలిఁగింపఁబడినవి. ద్రవిడభాషలో 'తిరుతొండర్‌తొఘై' యను పేరఁగల లఘుస్తుతి కిం దనువాదము గలదు.

"పరగు మహాభక్తచరితలు నాద
భరితమై చనఁ దిరుపాటలు సేసి
పాడుచు నొక్కొక్క భక్తుని చరిత
వేడుకఁ బొగడునవ్విధ మెట్టు లనిన.

—౧౩౩ పు.

ఇది దాని యుపక్రమము. కర్ణాటభాషలో బసవేశ్వరుఁడు మొదలగువారు రచించిన గేయ వచన రూపగ్రంథములనుండి కూడ నీతఁడు గొన్నిపట్టులను దెలిఁగించి యుండవచ్చును. ఆ గ్రంథము లప్రఖ్యాతము లగుటచే వానిని గుర్తింపఁగాదు.

ఇఁక మన సోమనాథుని రచనములను బలువురనుకరించిరి. శివకవు లెల్లరు ననుకరించినవారే. బమ్మెరపోతరాజు, శ్రీనాథుఁడు మొదలగువారి గ్రంథములలోఁగూడ నప్రయత్నముగా సోమనాథుని రచనములు దొరలినవి.

క్షీరాబ్ధిలోపలఁ గ్రీడించుహంస
గోరునే పడియల నీరుద్రావంగఁ
జూతఫలంబులు సుంబించుచిలుక
భాతిఁ బూరుగుమ్రానిపండ్లు గన్గొనునె
రాకామల జ్యోత్స్నఁ ద్రావుచకోర
మాకాంక్ష సేయునే చీకటిఁద్రావ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరిదమ్మివాసన విహరించుతేఁటి
పరిగొని సుడియునే బబ్బిలివిరుల
నెఱుఁగునే యలదిగ్గజేంద్రంబు కొదమ
యెఱపందిచనుసీక నెఱుఁగవు గాక!

౨౩ పు.

సీ. మందార మకరందమాధుర్యమునఁ దేలు
మధుపంబు వోవునే మదనములకు
నిర్మలమందాకినీ వీచికలఁదూగు
రాయంచ సనునే తరంగిణులకు
లలితరసాలపల్లవ ఖాదియై చొక్కు-
కోయిల సేరునే కుటజములకు
పూర్ణేందుచంద్రికా స్ఫురితచకోరకం
బరుగునే సాంద్రనీహారములకు

—భాగవతము

పండితారాధ్య చరిత్రమును బద్యకావ్యముగా రచించినవాఁ డగుటచే శ్రీనాథుని యితర రచనలలోఁగూడఁ గొన్ని పద్యభాగములు పలుకుబళ్లు నీతనివి చేరినవి. 'పాక మింతయు వృథాపాకంబుచేసె - ఆవగింజంతబూది మైనలఁది కొనిన। వెలఁది గుమ్మడికాయంత వెట్టివుట్టు' ఇత్యాదులు—

పరివర్తనముల తీరు

ఈ బసవపురాణమును బద్యకృతిగా రచించిన పిడుపర్తి బసవన కడు నేర్పరి. ఆతఁడు ద్విపదలను నిపుణముగాఁ బద్యములం దట్లే పొందించినాఁడు. ఈ గ్రంథమున కది కొన్నిపట్టులఁ డిప్పణిగాఁ గూడ నుపయుక్తమగును. కాని యా రచనము చాల సంగ్రహముగా నున్నది కొన్నిపట్టు లాతఁ డర్థముకాక విడిచినాఁడు. భీమకవి కన్నడింపు మిగుల నెన్నఁదగినదిగా నున్నది. ఆతఁడు దీనిని తూ-చ-తప్పకుండ ముక్కకు ముక్కగాఁ గన్నడించినాఁడు. కొన్ని పట్టులనించుక పెంచినట్లును గానవచ్చును. మిక్కిలి చిక్కుగా దుర్జ్ఞేయము లుగానున్న పట్టులు గొన్ని యా కన్నడకృతిద్వారమునఁ దెలిసికొన నా కనువు

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడెను. శబ్దరత్నాకరాదులలోఁ గానిరాని యనేకాపూర్వశబ్దములకుఁ గన్నడ కృతి తోడ్పాటున నేనర్థము గ్రహింపఁగల్గితిని. ఈ తెల్గుకృతి కది ప్రశస్తమయిన టీకయనఁదగును.

రచనా సౌందర్యము

మన సోమనాథుని రచన మసాధారణ సౌందర్యము గల్గియున్నదనుట యతిశయోక్తిగాదు. ఛందస్సు, భాష, విషయము మూఁడును దేశీయములే యగుటయు, కవి శివతత్త్వానుభవమున నోలలాడుచుఁ దన్మయుఁడై కవితావేశము వొందియుండుటయు నట్టి యసాధారణ సౌందర్యమునకుఁ గారణములు.

వడిఁబాఱు జలమున కొడలెల్లఁగాళ్లు
పడిఁగాలు చిచ్చున కొడలెల్ల నోళ్లు
వడివీచుగాడ్పున కొడలెల్లఁదలలు
పడిఁజేయు బసవన కొడలెల్ల భక్తి.

అని బసవనిఁగూర్చి సోమనాథుఁడు భావప్లుతములుగాఁ బలికిన పలుకులు స్వవిషయమునఁగూడ సమన్వితము లయ్యెను. ప్రతిపదమునను శివభక్తి పరవశుఁడై యుండి సోమనాథుఁడు గ్రంథముల రచియించెను. ముగ్ధభక్తుల కథలు మొదలగు వానిలోఁ గొన్నిపట్టులు చదువునప్పుడు మనసు ద్రవించితీఱును. బెజ్జమహాదేవి కథయు గొడగూచి కథయుఁ గన్నప్పనికథయు జదువునప్పుడు నేను బెక్కు తడవలు కరఁగితిని. మాయమర్మలు లేని విశుద్ధముగ్ధభక్తిని ప్రకటించుటలో సోమనాథుఁ డక్కడ మధురమధురములయిన జానుఁదెనుఁగుఁ బలుకుల జాలువార్చి ముద్దులు గురిపించెను. శబ్దాలంకారములకయి, యర్థాలంకారములకయి, సోమనాథుఁ డెక్కడను బాధపడలేదు. తనకుఁ దెలియక యప్రయత్నముగాఁ బొందుపడినవే కాని యాలంకారికులు పేర్కొన్న కావ్యగుణముల ననుధ్యానించి పనిపూని చొప్పించినట్టు కన్పట్టుపట్టు లీ గ్రంథమున నెక్కడను గానరావు. సులువుగా రచింపఁదగిన ద్విపద మగుటచే సోమనాథుని చూపు కథాకల్పనమందును, విషయవిన్యాసమందును భావ ప్రపంచమందును బరుగులువాఱినదే కాని యతిప్రాసచ్ఛందోభాషా బంధములందుఁ జిక్కుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెక్కడను ద్రొక్కటపడలేదు. అట్లు పరుగువాఱుటలోఁ బెక్కుపట్టులం దీతఁడు పాఠకుఁడు సరిగాఁ దన్నువెన్నాడఁగలఁడా యనికూడఁ జూడఁబోఁ దయ్యెను. పదులకొలఁది ద్విపదలుగడచినను బయికిఁబయికి వాక్యము పొడుగు వాఱుచు సాగుచుండుటేకాని ముగియకుండుట నీగ్రంథమునఁ బెక్కుపట్టులఁ జూడఁగలము. అట్టు ముగియకుండుటలోఁ గర్తృపదము రెండుమూఁడు తడవలు గూడ మరల మరలఁ గానవచ్చుచుండును. ఇట్టి యిక్కట్టు పండితారాధ్య చరిత్రమున మఱింతగలదు.

శివభక్తిస్మరణము వచ్చినప్పు డీతఁ డొడలు మఱచును.

"పొరి మజ్జనోదకంబులకట మున్న
పరముపై నానందబాష్పముల్ దొరుగఁ
బూజించు నవపుష్పరాజికి మున్న
రాజాంకుపై హృత్సరోజంబు విరియ
ధూపవాసనకు మున్ ధూర్జటి మ్రోల
వ్యాపితాంతర్గతవాసన దనర
వెలుఁగు నీరాజనంబుల కటమున్న
మలహరునంద యాత్మజ్యోతి ప్రబల
వినివేదితపదార్థవితతికి మున్న
తన ప్రాణపద మీశ్వరున కర్పితముగ
లింగార్చనము దాను బొంగి చేయుచును
నంగచేష్టలకు నంతంతఁ బాయుచును
సుభగలింగముఁ జూచి చూచి క్రాలుచును
నభవామృతం బాని యాని ప్రాలుచును
సురుచిరోక్తుల సోలిసోలి పాడుచును
స్థిరసుఖాంబుధిఁ దేలి తేలి యాడుచును
మంగళోన్నత బహిరంగంబు నంత
రంగంబుఁ దనప్రాణలింగస్థ మగుచు."

మఱియు,

"పరగు చతుర్వర్గఫలము లావిగను
వరసుతు నడుగుము వాంఛితార్థమ్ము

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లనవుడు మందస్మితాననుండగుచు
ననుషక్తి ముకుళితహస్తుఁడై మ్రొక్కి
యెఱుఁగ మోక్షములపేరెఱుఁగ వాంఛితము
లెఱుఁగవేఁడెడు మార్గమెఱుఁగ నేమియును
నెఱుఁగుదు నెఱుఁగుదు నెఱుఁగుదు మఱియు
మఱియును మఱియు ముమ్మాటికి నిన్నె
కావునఁ గోరికకడమయుఁగలదె
దేవమూలస్తంభ దివ్య లింగాంగ
నీయతులిత దయాన్విత దృష్టి యిట్లు
నాయందు నాఁటి కొనలు పసరింప
నాదగు సంస్పృహోపాదితదృష్టి
నీ దృష్టిలోనన నెక్కొని పొదలఁ
గరుణింపు దక్కినవరము లే నొల్లఁ
బరమాత్మయని విన్నపంబాచరింప. పు. ౮౦

మఱియును,

"బాపురే నిర్వాణి! బాపురే తపసి!
బాపురే బాపురే కోపపుంజంబ!
పాపంబుఁ బొందెడు కోపించువాఁడు
పాపిగా కేనేల పాపి నయ్యెదను
స్ఫులియించు కోపాగ్నికణములఁజేసి
కలఁగదే మానసఘన సరోవరము
ఎసఁగెడు కోపాగ్ని నింకదే చెపుమ
మసలక హృదయాబ్జమకరందధార
వెలుపడు కోపాగ్ని వేఁడిమిఁజేసి
నలఁగదే సచ్చిదానందపద్మంబు
జ్ఞానంబు సొంపౌ? విచారంబు పెంపౌ?
ధ్యానంబు ఫలమొ? యీ తామస గుణము!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా కేమి సెప్పెద వీకాననమున
లేకున్నవే చెట్లు నీకుఁ గూర్చుండ
నిట్టి శాంతాత్మకు లెచ్చోటఁగలరు !
పుట్టుదురే నినుఁబోల సంయములు !
వఱదవోవు నెలుఁగు గొఱుపదం బనుచు
నెఱుఁగక యీఁతకాఁ డేఁగిపట్టుడును
వడిఁ బాఱునెలుఁ గంత వానినపట్టఁ
గడనున్నవాఁ 'డోరి ! విడువిడు' మనుడు
'విడిచితి నది దన్ను విడువ'దన్నట్టి
వడువున విడిచిన విడుమనే మాయ
పొంగి చిచ్చుఱకంగఁ బోవుచుఁ జీర
కొం గోసరించు పెన్వెంగలియట్ల
చెల్లుఁ బొమ్మని సన్న్యసింపఁ బోవుచును
నిల్లప్పగించు నయ్యెబ్బందియట్ల
పదపడి నూతిలోఁ బడఁబోయి తాప
వెదకుచు మెట్టెడి వీఱిఁడి యట్ల
జ్ఞానాత్ముఁడై సర్వసంగముల్ విడిచి
తా నాశ్రయచుఁగోరు తపసిచందమున
నిల మరు ల్వోయె రోఁకలిగొనిరండు
తలఁ జుట్టుకొనియెదఁ దా నన్నయట్లు
పానలేల చెఱకుపందెమం దొక్క
యీనె సిక్కిన నోడుటేకాదె తలఁప
రోసి సంసారంబుఁబాసి యొక్కింత
యాసించెనేనియు నది వెఱ్ఱి గాదె ?"

ఇక్కడ 'కోపగర్వ'ను బలుదెఱఁగులఁ బ్రపంచించి కోపిని సిగ్గునఁ గూరునట్లు చేసినాఁడు. భావోద్రేకముగలపట్టు లిట్టివీగ్రంథమునఁ బెక్కులు గలవు. కవిత్వ రచనాశౌండీర్య మిట్టిది పండితారాధ్యచరిత్రమం దింక నెక్కు

వేటూరి ప్రభాకరశాస్త్రి 9

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డుగా నిండారి పండఁబాఱి యున్నది. అది యపూర్వము లగు ప్రయోగములకు, శబ్దములకు, విషయములకు, గనియ. ఆకాలపు టాంధ్రదేశ ప్రజాచరిత్రమున నది యనేక విషయములఁ దెలుపుచున్నది. ద్విపదలు జడవాఱి పొడుగులై సాగియుండుటచే నది యన్వయక్లేశమునఁగూడ దీనిని ఓటియున్నది. ఆ గ్రంథమునుండి యెత్తిచూపవలసిన యపూర్వవిషయము లనేకములు గలవు. విస్తర భీతిచే నిక్కడ విడిచితిని.

ముద్రణ విధానము

ఏలూరిలోఁ గందుకూరివారు బసవపురాణమును జాగ్రత్తతోఁ బ్రకటించిరి. దాని నాధారముగాఁ గొని ప్రాచ్యలిఖితపుస్తకశాలలో సి. పి. బ్రౌనుదొర గారు సేకరించిన ప్రతులలోని పాఠములను దోడుచేసికొని యీ ముద్రణము సాగించితిమి. శ్రీ గిడుగు వెంకటరామమూర్తి పంతులుగా రొకతాళపత్ర ప్రతి నొసఁగిరి. ముద్రణ సమయమునఁ గ్వాచిత్కముగా దానిని గూడఁ దోడుచేసికొంటిని. భీమకవి కన్నడకృతియుఁ, బిడుపర్తి[1] బసవన పద్య బసవపురాణమును నాకు మిక్కిలిగా నుపకరించినవి. కన్నడ బసవపురాణము తీరు తిన్నన లేని ప్రాఁతకాలపు రోఁతయచ్చులో నుండుటచేఁ బ్రతిపదము దానిని బరికించుట యసాధ్యమయ్యెను. ఆవశ్యకము గల్గినపట్టులమాత్రమే దానిఁ జూడఁగల్గితిని. అది సుముద్రణమున నుండెనేని నాకింక నెన్నో యపూర్వవిషయములు తెలియఁదగియుండెడి వని నమ్ముచున్నాఁడను. ముద్రితమైన సంస్కృత బసవపురాణము నిష్ప్రయోజనమే. అది మిక్కిలి సంక్షిప్తమైనది. కొందఱు భక్తుల పేళ్ళు మొదలగువాని నొకవిధముగా దానినిబట్టి నిర్ణయించుకొంటిని. అఱువత్తు మూవుర పేళ్ళు, ద్రవిడ కర్ణాటాంధ్రసంస్కృత గ్రంథములలో భిన్నభిన్న రీతులతో నున్నవి. తాళపత్రప్రతులలోని పాఠములను సాహసించి సంస్కరింపరాద నుతలఁపుతో నుండుటచేతను, నవి యిదమిత్థమని నిర్ణయింపఁ గుదురనివై యుండు

1. పద్య బసవపురాణకర్త పిడుపర్తి సోమనాథుఁడని కవుల చరిత్రము మొదలగు గ్రంథములు పేర్కొన్నవి. ఆ గ్రంథమున గద్యములందుఁగూడ నట్లే కాననగును. కాని కృత్యవతరణికలోఁ జూడఁగాఁ దత్కర్త పిడుపర్తి బసవనయని యేర్పడును. పరిశోధించియే నేనీమార్పును జేసితిని. గద్యములందు సోమనాథుఁడని యుండుటకుం గారణము మృగ్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టచేతను నక్కడక్కడ మిక్కిలి త్రొక్కటపడితిని. తొలుత నీ గ్రంథమును భాషాతత్త్వపారంగతులగు శ్రీ గిడుగు వెంకటరామమూర్తిపంతులుగారును నేనును గలసి పరిశోధింపఁ దలఁచుకొంటిమి. కాని, వారు సుదూరదేశమున నుండుటచే నట్లు ఘటింపదయ్యెను. ఈ ముద్రణమున దొరలిన దోషములతో నాకే కాని వారికి సంబంధము లేదు. వారి తోడ్పాటుండినచో నింకను నిది గుణోత్తరముగా సాగియుండెడి దనుకొనెదను.

కృతజ్ఞత

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు తాళపత్ర ప్రతుల పాఠములను సేకరించుటలో మిక్కిలి వ్యయమునకుఁ బాల్పడిరి. మఱియు నేను దఱచుగా మద్రాసులో నుండకపోవుట మొదలగు కారణములచే గ్రంథముద్రణమునకుఁ జాలఁగాలము పట్టినను సైఁచిరి. ఆంధ్రదేశోపకార కార్యము లెన్నెని వారి హస్తముననుండి యవతరించుచున్నవి. 'ఉదారచరితానాం తు వసుధైవ కుటుంబకమ్' అన్నసూక్తికిఁ దార్కాణమైనవారు వారు! శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు చెన్నపురి చిత్రవస్తు ప్రదర్శనశాలలో సేకరమైయున్న శైవాచార్య శిలాచిత్రమునకుఁ జక్కఁగాఁ బ్రతిబింబము నెత్తియిచ్చిరి. మైసూరు వాస్తవ్యులగు శ్రీ బి. బసవారాధ్య బి. యె. బి. యెల్. గారు బసవపురాణము మొదలగు కర్ణాట గ్రంథముల నేతద్ గ్రంథముద్రణము ముగియుదాఁక మాకెరవుగా నొసఁగి యెంతయు నుపకరించిరి. భారతీ కార్యనిర్వాహకులును, నందును, శ్రీ గన్నవరపు సుబ్బరామయ్యగారును, ఆంధ్రపత్రికా ముద్రణాలయమున ముద్రణాధికృత ముఖ్యుఁడగు నావుల పార్థసారథినాయఁడు గారును, ముద్రణమున సౌకర్యము గూర్చిరి. వీరికెల్ల గడుఁగృతజ్ఞుఁడను. పీఠికారచనాదులలోఁ గర్ణాటకవిచరిత్రము రెండు సంపుటములును, ఫ్లీటుదొరగారి బొంబై గెజిటియరును, నాకుఁ బెక్కు విషయముల నెఱిఁగించినవి. అందులకుఁ దత్కర్తలయెడఁ గృతజ్ఞుఁడను.

అనేక పాఠభేదములవలని యలజడియుఁ దెకతెంపులేక యేకధారగా నున్న ద్విపదల దీర్ఘగతియు నాయపరిజ్ఞానమును గారణములుకాఁగా నక్కడక్కడ తప్పులు దొరలినవి. వానిని పరిశోధన పత్రమునఁ జేర్చితిని. పునర్ముద్రణమున దిద్దుకొందును. ఇంకను నాకంటి కందనివి యుండవచ్చును. ఎఱిఁగిన వారు దెలిపినచో దిద్దుకొందును. ప్రాజ్ఞులకు మ్రొక్కుచున్నాను.

ప్రభవ,
వ్యాసపూర్ణిమ.
మదరాసు.

విద్వద్విధేయుఁడు,
వేటూరి ప్రభాకరశాస్త్రి

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఇది పాలకురికి సోమన
విదితకృతి ప్రభాకరుండు వేటూరి కొల
మ్ముదివియ చక్కని పీఠిక
పొదిగించి పరిష్కరించెఁజోఁ దెనుఁగొలయన్"

—త్రిశూలము నాంది నుండి :
కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బసవపురాణ పీఠికలో ప్రభాకరులు గుర్తించిన

కొన్ని మార్పులు - సూచనలు

పుట - పంక్తి

219-21 కేరళద్రవిళదేశముల నుండి (కేరళమున నుండి)

220-21 [పీఠి యుద్భోధ....నిలుపబడిరి]
ఇది యప్రామాణిక మనుకొందును.

243-10 మూఁతి-మూంది, మూంజి, (అ); తెల్గున 'మూఁతి'లో అరసున్న ఉన్నది.
ఊదిమట్టిన పాదయుగముచే బయలు (ఊఁదు)
పాదైన ధరణిలోపలి శేషుఁడులుకు.

రథంబు। మీఁదఁ గూర్చుండఁబడియెఁ జేయూదికొనుచు- భీష్మ 1-188

256-28 ప్రథమ మీఁది గసడదవ గూర్చి - కవి చింతామణి చూ. వికట్రశుతి లేనిచోట్ల ఉండునన్నాడు.

259-23 క. ఆఁకరముతోడ నప్పెను
మూఁకలపై కుఱికి కఠిన ముష్టినిహతులన్
ప్రాఁకులను శిలలఁ బీనుఁగు
ప్రోఁకలు గావించిరపుడు పొడవడఁగ వడిన్
రా. యు. కాం.

260-20 మూపు - అరసున్న లేదు. రంగనాథరామాయణము. తాచు-అరసున్న లేదు. "తాచినఁ బోన బిట్టాడిసి తత్పదయుగ్మము - వీచి - వైచె" హరి. పూ. భా. 7-85, మఱియు పూచిన, ఏచిన - తాచు వన దేవతలచరణాచలితములైన యందియల మ్రోఁతయనన్ - నృసింహ పురాణము. 2ఆ. 70ప.

269-9 యభ్యంజ(?)నవనాచరిసు — (యభ్యంగనవనాచరిసు)
నెవము 16 పు. చూ. (పూ. ము. నెవమునఁ గనుమూసి నిద్రఁబొందు దును-నువిదకు గలవోలెమషవల్ల భుఁడు)ప. వ ప్రాసవిషయమున చూ.
థాప - అరసున్న లేనట్టున్నది. తాచులో లేదు.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

274-1 జరగడుగు - సూర్యరాయవారు గ్రహింపరయిరి.

274-24 పణత, పడఁత - శ. ర. హనువు అని శ్రీనాథ ప్రయోగం సరిగాదు. పణె = నెత్తి/ఫాలము; కణతవలె పణత, పణెతలె నుండి ఏర్పడి యుండును. పణత అనఁగా ఫాలము అర్థము. శ్రీనాథ ప్రయోగమునకు సరిపడును.

274-28 కోరబెడంగనో - బసవ - గొడగూచికథ
బెడంగు + అని + ఓ కాదు. బెడంగను + ఓ
బెడగు = కడుగు. శుభ్రపఱుచు.

తెలుపెక్కఁగఁబోవ బెళగిన పునుకమించిన వెండికోరగాఁ జేతఁబట్టి (తాళ్లపొద్దుటూరు శాసనము) ఇందు బెళగిన నిరనుస్వారముగా నున్నది.

బెడంగనో=శుభ్రపఱుపనో- ఇక్కడ బెడంగు పూర్ణానుస్వారముతో నున్నది. "కోరను బెళ(డ)గనో" అని యుండునా? లేక శాసనమున సున్న ఉన్నదా?

[శాస్త్రిగారి నోట్సు నుండి]

276-8 అడబాళ్లు?

278-23 పణ్డిదమదాంధగంధసింధురంగళ్ మేటి-విక్రమార్జున విజయము. 3-48
పణ్ణు - సజ్జీకరణే - పణ్డిదజాత్యశ్వరథాశ్వసంకుళ 10-31

278-23 సోడంబు - నాసాస్థి

బసవ. పూర్వముద్రణము

పు. 40 దివ్యామృతంబునఁ దివుటఁ దాలించి - తాలించు = తాలింపువెట్టు.

పు. 62 బాలరుద్రమ యొత్తుపట్టఁగవాళ - ఒత్తుపట్టఁగ = సుతిపోయఁగా.

పు 73 యడమ మంటపమును నటివియైనయది - అటివి = శిథిలము
చూ. కాశీఖండము

పు. 73,79. బెనసి తమ్మళి భజించిన చొప్పులేదు- తిమ్మళి-ఈ నాటికే తమ్మళ్ళు ఏర్పడిరి.

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పు. 79 ఎక్కుడు గోద నిన్నిక్కడ వైచి-ఎక్కుడు గో(?)ద

పు. 108 పక్షికిఁ దొడనేల పాశుపతంబు-కుమారసంభవము 'బలిమిఁ బిట్ట కలిగి పాశుపతము దొడుగనేల 1. ఆ.

పు. 134 కడమల నంబికథ - అరవంలో చూడవలెను.

పు. 145 ఇగ మెడ దునిమెద విది యేమి పుట్టె -జగములలో...ఇఁగకాదు

పు. 149 వ్రస్సియెంతయును శ్రవంపడి యిట్లు-రంగనాథ రామాయణమునను శ్రవము - ఉన్నది.

పు. 152 పద్య బసవపురాణములో 'అర్ఘ్యపాద్యములు' అని ఉన్నది.

పు. 161 కంపరంబవనిపై దింపించి మహిమ - కంపరము =

పు. 176 పొంటటి పాండ్యేశుడు వొటుపారమున్న
పొటడువోయిన వీఁపు పొటడుమానుటయు. } పొటడు = గూను.

పు. 178 సడిసన్నలెఱుఁగవే జైనకష్టుండ - సడిసన్నలు =

పు. 115
179
210
241 } తమదాసియర్ఘ్యపణ్యములకుఁబోవు - పద్యబసవపురాణము.
303 పు. చూ. అర్ఘ్యపణ్యములు-నీళ్లు.

పు. 226 యొత్తుడుఁ బింజించి యుడువీథిఁదాఁకి - పింజించు =

పు. 230 జాలిఁబడి కనక సాములు దమక-
వేలిచికొన్నయావిధమగుఁదమకుఁ } ?

బగవారిబిడ్డల నగవులఁ జంపు-
పగిదిఁ జేసిన బో(?)దు బసవన మంత్రి.

కనకన బేశ్వెతగుల్లుదు
కనకన నెంబొందు మాత ధరగెనయె, సుయో
ధనన పురోహితనప్పా
కనకస్వామియనె మునిదు కృత్తిగె తిందక్.

—విక్రమార్జున విజయము 8-44

పు. 234 గొట్టరువులవారిఁ గుంచెలవారి
గొట్టుబోయల నాలవట్టాలవారి - గట్టుబోయల ?
త్రాటఁ గట్టు బోయ - పాండురంగ మాహాత్మ్యము.

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పు. 228 బసవమతము క్రొత్తది అనుటకు;

...నిర్మలశివులును నిష్కల శివులు
మొదలుగాఁగల శైవముఖ్యులందఱును
నిదియేమి మతములో యెఱుఁగంగరాదు
బసవయ్యతోయంపు భక్తులఁ జూచి
వసుధఁ దారును లింగవంతులమనుచు
దొడఁగి ప్రసాదంబుఁ గుడుచుచున్నారు....
నిప్పరి వీరమాహేశ్వరులనఁగ
నిప్పుడేలా చెల్లనిచ్చెదమనుచు
బసవయ్య యంత్రముల్వన్నుటఁ జేసి
ఘొసపరి మాతోడఁ బోరుచున్నారు.

[ఆంధ్రగ్రంథమాలలో ద్వితీయకుసుమముగా వెలువడిన బసవపురాణమునకు పరిష్కర్తలైన శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు కూర్చిన పీఠిక యిది. ప్రకాశకులు శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు. తొలి ముద్రణము 1926. 1948-50 ప్రాంతములలో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు బసవపురాణము పునర్ముద్రించునపుడు చేయదలచిన మార్పులను కూర్పులను మార్జినల్ నోట్సులో కొంత సూచించియున్నారు. ఆంధ్రగ్రంథమాలవారీ గ్రంథమును పునర్ముద్రించునపుడు గ్రంథ(మూల)మున శాస్త్రిగారు గావింపదలచిన సంస్కారములనువారి పర్యవేక్షణముననే వారి శిష్యులు శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు మద్రాసులో నుండి నిర్వహించిరి. కాని దుర్విధికారణమున బసవపురాణము పునర్ముద్రణము తుది దాకక మునుపే ప్రభాకరు లస్తమించిరి. లేనిచో వారే తమపీఠికలో చేయదలచిన మార్పులను కూర్పులను జేర్చి దానిని క్రొత్త వెలయించియుండెడివారు. అది జరుగలేదు. ఆంధ్రగ్రంథమాల వారి బసవ పురాణము మలికూర్పున శాస్త్రిగారి యీ పీఠికయు తదుపరి ముద్రింపబడలేదు. దాని స్థానమున శ్రీనిడుదవోలు వేంకటరావుగారి పీఠిక క్రొత్తగా చేరినది.

శాస్త్రిగారి బ. పు. తొలి ముద్రణమునందలి పీఠిక నిందు చేర్చి యెడనెడ వారందు గావించి యుండిన సంస్కారములను అనుబంధముగా మేమిక్కడ చేర్చినాము - ప్రకాశకులు]

[పీఠిక తొలి ముద్రణము 1926]

బసవపురాణ పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బసవోదాహరణము

(తొలిపలుకు)

పాల్కురికి సోమనాథకవీశ్వరప్రణీతములయిన తెల్గు గ్రంథములలో నేఁటి చరిత్ర పరిశోధకు లింతదాఁక దీనిఁ దాఁకలేదు. బసవపురాణ పీఠికలో నేను దీని యాద్యంతములఁ జూపితిని. సంబోధనముతో నెన్మిదియగు విభక్తులతో నెన్మిది పద్యములును, కళికలును, నుత్కళికలును నెల్లవిభక్తులతోఁ గదపటి పద్యమును గల స్తుతిప్రశంసాపర మయిన గ్రంథమున కుదాహరణ మని పేరు. సంస్కృతాంధ్ర కావ్యలక్షణకారులు దీని లక్షణమును నిర్వచించిరి. తెలుఁగునఁ గల యుదాహరణములలోనికెల్ల నిదియే ప్రాచీన మయినది. రావిపాటి త్రిపురాంతకుని త్రిపురాంతకోదాహరణము దీనికంటెఁ దర్వాతి దయినను, దీనికంటె హృద్యతరము. ఇందుఁ గదపటి పద్యమున సప్తమీవిభక్త్యంతపదము బసవవాచకముగా లేదు. 'నీ యందు' అని యా పద్యమునఁ జేర్పఁ గుదురదు. పద్యపాఠము సరిగాదేమో! చతుర్థీవిభక్తిరూపము లిందుఁ బర్యాలోచింపఁదగినవి. ప్రాఁతకాలపుఁ దెల్గుకృతి గాన యభిమానమున దీనిని బ్రకటించితిని. సంస్కృత కర్ణాట భాషలలో నీకవి రచియించిన లఘుకృతులను శ్రీ బండారు తమ్మయ్య గారు ప్రకటింపఁ దలంపుగొన్నట్లు నాకుఁ దెలిపిరి. అట్లు వారు ప్రకటించినచో సోమనాథుని కృతులెల్ల వెల్లడియయిన ట్లగును.

[భారతి - ఫిబ్రవరి 1928. ప్రభవ సంవత్సర మాఘమాస భారతి
నుండి పునర్ముద్రితమైన లఘుకృతి కిది వేటూరివారు
కూర్చిన తొలిపలుకు —ప్రకాశకులు]

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీతిద్విషష్టిక - ఉపోద్ఘాతము*

'నీతిద్విషష్టిక' అనే ఈ కృతి సుందరపాండ్యుడు రచించి నట్లు మొదటి శ్లోకం ద్వారాను, చివరి శ్లోకం ద్వారాను, గ్రంథాతంలో ఉన్న పుష్పిక ద్వారానూ తెలుస్తూన్నది. పాండ్యదేశానికి రాజధానియైన మధురలో వెలసి ఉన్న పరమేశ్వరుని పేరు సుందరపాండ్యస్వామి అనే విషయం ప్రసిద్ధమే. ఆ పరమేశ్వరుని అనుగ్రహానికి చిహ్నంగా ఆ దేశంలోని రాజులు తదితరులూ కూడా ఆ పేరు పెట్టుకొనేవారు. ప్రాచీన పాండ్యరాజులలో సుందరపాండ్యుడు అనే పేరు కలవారు ఎంతోమంది ఉన్నట్లుగా ఐతిహాసికులు చెపుతున్నారు. శాసనాదులలో పేర్కొన్న రాజులైన సుందరపాండ్యులు చాల మంది ఉంటూం డగా, గ్రంథకారులైన ఎంతో మంది సుందరపాండ్యులు కూడా ఉన్నారు. ఇంతవరకూ గ్రంథపరిశీలకు లెవ్వరూ గుర్తించని ఒక గొప్ప మీమాంసా పండితుడైన సుందరపాండ్యుని గూర్చి మహామహోపాధ్యాయ యస్. కుప్పుస్వామిశాస్త్రిగారు ఇదం ప్రథమంగా తెలిపి ఉన్నారు.[1] శ్రీ శంకర భగవత్పాదులు, ఈ సుందరపాండ్యుడు రచించిన ఏదో గ్రంథంలో ఉన్న రెండు కారికలను, సమన్వయాధికరణం చివర ఉదాహరించారు. ఐతే ఈతని పేరు నిర్దేశించలేదు. భగవత్పాదులు సుందరపాండ్యుని పేరు చెప్పకపోయినా, వారి కంటె అర్వాచీనులు, మనకంటె చాలా ప్రాచీనులూ అయిన కొందరు అద్వైత విద్యాచార్యులు ఈ కారికలను ఉదాహరించి, ఇవి సుందరపాండ్య విరచితము లని చెప్పి ఉన్నారు. ఇలా చెప్పినవారు- పంచపాదికా వివరణానికి వ్యాఖ్య

---

* ఇది 1928 వ సంవత్సరంలో శ్రీ కే. మార్కండేయశర్మగారు ప్రచురించిన నీతిద్విషష్టికకు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు సంస్కృతంలో వ్రాసిన భూమికకు హైదరాబాదు సురభారతీ సాంస్కృతిక గ్రంథమాల సంపాదకులైన డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడు గారు కావించిన తెనుగుసేత.

1. See Journal of Oriental Research, March Quarterly, Vol. I. No. 1. January 1927. Pages 5-15.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యైన 'ప్రబోధపరిశోధిని' రచించిన ఆత్మరూపాచార్యులు, సూతసంహితకు వ్యాఖ్యానం వ్రాసిన మాధవాచార్యులు. అమలానందుడు బ్రహ్మసూత్రభాష్య వ్యాఖ్యలో (3-3-25) "ఆహ చాత్ర నిదర్శనమాచార్యసున్దరపాణ్డ్యః"(ఇందుకు నిదర్శనంగా సుందరపాండ్యుడు ఇట్లు చెప్పుచున్నాడు) అని అంటూ కొన్ని కారికలు ఉదాహరించినాడు. తంత్రవార్తికంలోని బలాబలాధికరణంలో, కుమారిల భట్టు కూడా, ఈ కారికలనే ఉదాహరించి ఉన్నారు. దీనిని బట్టి మీమాంసాగ్రంథ కారుడైన ఒక సుందర పాండ్యుడు శంకరాచార్యులకంటె, కుమారిలభట్టుకంటె కూడా పూర్వం ఉండేవాడని తెలుస్తూన్నది. అందుచేత ఈ సుందరపాండ్యుడు క్రీ.శ. సప్తమ శతాబ్దికి పూర్వం ఉండేవాడనే విషయం స్పష్టం అవుతున్నది.

కేరలదేశీయు డైన కృష్ణలీలాశుకముని, తను రచించిన "పురుషకారము" అనే వ్యాకరణగ్రంథంలో, ఒక సుందరపాండ్యుని పేర్కొంటూ ఆతని వాక్యం అన్నట్లుగా— "నిక్షతి చుమ్బతి నింస్తే తన్వాః ముఖపఙ్కజం ప్రేయాన్" అనే శ్లోకార్థాన్ని ఉదాహరించాడు. కృష్ణలీలాశుకముని-రాజరాజచోళుని గురువూ, "ఈశానదేవగురుపద్ధతి" అనే గ్రంథం రచించినవాడూ ఆయిన ఈశానదేవునికి శిష్యుడు. ఈశానదేవుడు తన "పద్ధతి"లోను, కృష్ణలీలాశుకుడు 'పురుషకారం' లోను భోజుని గ్రంథాలను పేర్కొన్నారు. అందుచేత వీరిద్దరూ క్రీ.శ. పన్నెండవ శతాబ్దిలో ఉండి ఉంటారు. ఈ విధంగా 'పురుషకారం'లో పేర్కొన్న సుందర పాండ్యుడు క్రీ. శ. పన్నెండవ శతాబ్దానికి పూర్వమే ఉండి ఉండాలని తెలుస్తూ న్నది.

ఐతే ఇక్కడ ఒక చిక్కు ఉన్నది. "నిక్షతి చుంబతి" ఇత్యాది శ్లోకార్థం సుందరపాండ్యవిరచితం అన్నట్లుగా 'పురుషకారం'లో చెప్పబడినా, ఇది వీర పాండ్య విరచితంగా ప్రసిద్ధమూ ముద్రితమూ అయిన క్రియా నిఘంటువులో కనబడుతున్నది. ఆ గ్రంథప్రారంభం ఈ విధంగా ఉన్నది :-

"తిజన్తరూపపర్యాయాః కేచిత్కావ్యోపయోగినః
వీరపాణ్డ్యక్షితీశేన వక్ష్యన్తే శిక్షితుం శిశూన్."

ఈ విధంగా ప్రారంభించిన గ్రంథంలో—

వేటూరి ప్రభాకరశాస్త్రి 9

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కక్షతి కఖతి ప్రహసతి గగ్ఘతి ఘగ్ఘతి చ తక్కతి స్మయతే.
నిక్షతిచుమ్బతి నింస్తే తన్వ్యా ముఖపఙ్కజం ప్రేయాన్."

అనే శ్లోకం ఉన్నది. ద్వాదశ శతాబ్దిలో ఉన్న లీలాశుకుని వాక్యమే ప్రమాణం అని అంగీకరించిన పక్షంలో, వీరపాండ్యుని పేరు ఉన్న క్రియా నిఘంటు ప్రారంభశ్లోకం ప్రక్షిప్తమనేనా అనాలి; లేదా ఇది అపపాఠ మనేనా అనాలి. ఐతే-క్రియానిఘంటువు క్రమబద్ధంగా ఉండడంచేతనూ, వీరపాండ్యుని పేరు శ్లోకనిబద్ధమై ఉండడం చేతనూ ఈ ముద్రితగ్రంథమే ప్రామాణిక మని అంగీకరించడం యుక్తం అని మా అభిప్రాయం. 'పురుషకారం'లో కూడా వీర పాండ్యుడనే వ్రాసినా, మీమాంసాపండితుడైన సుందరపాండ్యు డొకడు ప్రసిద్ధుడుగా ఉండడంచేత, లేఖకుడు వీరపాండ్యునికి బదులు సుందరపాండ్యుని పేరు చేర్చి ఉంటాడని ఊహించడానికి కూడా అవకాశం లేకపోలేదు. ఏమైన ఈతడు సుందరపాండ్యుడా తద్భిన్నుడా అనే సందేహం అలాగే ఉండిపోతున్నది.

ఈ నీతిద్విషష్టిక రచించిన కవి సుందరపాండ్యులలో ఒకడు. సుభాషిత సంకలనకర్తలు చాలామంది ఈతని శ్లోకాలు సేకరించారు. వల్లభదేవుడు ఈ కృతిలోనుంచి చాలా ఆర్యలను తన "సుభాషితావళి" లోనికి గ్రహించాడు. ఐతే- ఇతడు శ్రుతానుశ్రవికమీదనే (వినికిలి) మీదనే ఈ ఆర్యలను గ్రహించాడు. అసలు గ్రంథాన్ని చూచినట్లు లేదు. ఇందులోని ఆర్యలను కొన్నింటిని ప్రకాశ వర్షుడివనీ, కొన్ని రవిగుప్తునివనీ, కొన్ని అమృతవర్ధనుడి వనీ. ఏవేవో క్రొత్త పేర్లన్నీ కల్పించి వారికి అంటకట్టి ఉన్నాడు. వల్లభదేవుడు ప్రసిద్ధులవో, అప్రసిద్ధులవో ఎవరో కొందరు కవుల పేర్లు కల్పించి, వారు రచించినట్లుగా ఉదాహరించిన శ్లోకాలు తద్భిన్నులైన కవులు రచించిన కొన్ని కావ్యాలలో లభించడం పండిత లోకానికి తెలిసిన విషయమే. చాలామంది సుభాషిత సంకలన కర్తలు ఇలాగే కనిపిస్తున్నారు. జల్హణుడు కూడా"సూక్తిముక్తావళి"లో ఈ ఆర్యలను ఈ విధంగానే గ్రహించి రవిగుప్తుడు మొదలైన వాళ్ళని రచయితలుగా పేర్కొన్నాడు. శార్ఙ్గధరుడు కూడా అంతే. ఒక్క ఆర్యను తీసుకొని, ఈ ముగ్గురూ ముగ్గురు వేర్వేరు కవులకు దానిని సంబంధింపచేశారు. పోతయార్యుడు "ప్రసఙ్గరత్నావళి" లోను, పెద్దిభట్టు "సూక్తివారిధి"లోను, రచయిత పేరు చెప్పకుండగా ఈ ఆర్యలను ఉదాహరించారు. సుభాషితసంకలనకర్త లందరూ పదమూడవ శతాబ్దికి పూర్వులు గారు.

నీతిద్విషష్టిక - ఉపోద్ఘాతము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జల్హణుడు 2६7వ సంవత్సరంలో సూక్తిముక్తావళి రచించాడు.

వల్లభదేవుడు 'సుభాషితావళి'ని

శార్ఙ్గధరుడు 'పద్ధతిని'ని 1400 సం ప్రాంతంలో రచించారు.

పోతయార్యుడు 'ప్రసజ్గరత్నావళి'ని 1460 సం. లో రచించాడు.

పెద్దిభట్టు 'సూక్తివారిధి'ని 1500 సం.లో రచించాడు.

వీరిలో ఏ ఒక్కరికీ కూడా ఈ సుందరపాండ్యుని కృతినిగూర్చి తెలియక పోవడం ఆశ్చర్యకరంగానే ఉన్నది. ఐతే వీరి అందరికంటే ప్రాచీనుడైన ఒక పండితునికి ఈ కృతిని గూర్చి యథార్థంగా తెలిసి ఉండడం ముదావహమైన విషయం.

క్రీ.శ. 1200 ప్రాంతంలో కలింగరాజు అనే నామాంతరం గల సూర్య విబుధుడు "కులశేఖరసూక్తిరత్నహారం" అనే పేరుతో ఒక సుభాషిత సంకలన గ్రంథం గ్రథించాడు. ఈ ఆర్యలు సుందరపాండ్య రచితాలని ఆతడు ఆ గ్రంథంలో సరిగానే చెప్పి ఉన్నాడు. అందుచేత ఇది సుందరపాండ్యుని కృతి అని చెప్పడంలో తప్పులేదు. అతడు క్రీ.శ. పన్నెండవ శతాబ్దానికి పూర్వుడనే విషయం కూడా స్పష్టం అవుతుంది. ఐతే, ఇదొక చెప్పకోదగిన విషయంకాదు. ఎందుచేతనంటే ఈ సుందరపాండ్యుడు షష్ఠశతకం కంటె కూడా ప్రాచీనుడని నిరూపించనున్నాము.

ఈ సందర్భంలో గుర్తింపదగిన విషయం ఇది :- పంచతంత్రం రచించిన విష్ణుశర్మ ఆరవ శతాబ్దానికి అర్వాచీనుడు కాడు అని విమర్శకుల అభిప్రాయం. ఆతడు కూడా ఈ గ్రంథం నుంచి కొన్ని ఆర్యలు (29, 30, 48 శ్లోకాలు) తీసుకున్నాడు. అందుచేత ఈ సుందరపాండ్యుడు షష్ఠశతకం కంటె ముందుగానే ఉండేవాడని తేలినది.

ఈ గ్రంథానికి చివర ఉన్న—

"ఇమాం కాఞ్చనపీఠస్థాం సమేత్య కవయో భువి
ఆర్యాం సున్దరపాణ్డ్యస్య స్నాపయన్తి వధూమివ"

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనే శ్లోకం కూడా పై నిర్ణయానికి ఉపోద్బలకంగా ఉన్నది. "భూలోకంలో, కవులందరూ కలిసి, సుందరపాండ్యుని కృతియైన, కాంచన పీఠంపైన ఉన్న ఈ ఆర్యను మధురానగరంలో సుందరపాండ్య డనే పేరుతో వెలసిన పరమేశ్వరుని వధువైన ఆర్యను వలె, అనగా మీనాక్షీదేవిని వలె, కనకాభిషేకం చేసి పూజిస్తున్నారు" అని ఈ శ్లోకానికి అర్థం క్రీ.శ. ఆరవశతాబ్దానికి పూర్వం నుంచే, ద్రవిడదేశంలోని మధురానగరంలో "ద్రవిడ సంఘం" అనే పేరుతో ఒక విద్వత్సమితి ఉంటూండేది. ఆ సమితిలో సభ్యులైన విద్వాంసులు ఉత్తమ కవినీ, అతని కృతినీ ఆ సంఘం పూజించే ఒక బంగారు పీఠం మీద ఉంచి కనకాభిషేకం చేస్తూండేవారు. బహుశా సుందరపాండ్యుని కృతికి అలాంటి సత్కారము జరిగి ఉంటుంది. దానినే కవి ఇక్కడ సూచించి ఉంటాడు. అందు చేత ఇది "ద్రవిడ సంఘం" ప్రచారంలో ఉన్నప్పుడు రచించబడిన కృతి అయి ఉంటుందని చెప్పవచ్చును.

కుమారిలభట్టు తంత్రవార్తికంలోను, శంకరభగవత్పాదులు శారీరక భాష్యంలోనూ ఉదాహరించిన మీమాంసాగ్రంథం రచించినవాడు ఈతడే అయి ఉంటాడు. ఇతడు భగవత్పాదాచార్యులకంటె ప్రాచీనుడై ఉండడమే ఈ విధంగా (ఈ సుందరపాండ్యుడూ ఆ సుందరపాండ్యుడూ ఒకడే అని) ఊహించడానికి కారణం. మరొక కారణ మేమిటంటే- ఈ కవి కృతి ప్రారంభంలో "శ్రీమాన్ సున్దరపాణ్ద్యః శ్రుతిస్మృతిప్రసృతసత్పదార్థజ్ఞః" అని వ్రాస్తూ- తాను శ్రుతిస్మృతి ప్రోక్తాలైన సత్పదార్థాలు తెలసినవాడు అని చెప్పుకుంటున్నాడు. "శ్రుతిస్మృతి ప్రసృతసత్పదార్థజ్ఞః" అనే విశేషణాన్ని బట్టి ఈ కవి మీమాంసాశాస్త్రంలో నిష్ణాతుడనితెలుస్తున్నది. ఈ ప్రమాణాలన్నింటినీ పట్టి చూడగా మీమాంసా శాస్త్రగ్రంథం రచించినవాడూ, ఈ 'ఆర్య'ను రచించినవాడుకూడా ఒక్కరే అనీ, ఇతడు క్రీ.శ. షష్ఠశతాబ్దికి పూర్వము ఉండేవాడనీ స్పష్టం అవుతున్నది.

అనేకమైన పంచతంత్రాదిగ్రంథాలలో ఈ ఆర్యలను ఉదాహరించడాన్ని పట్టి చూస్తే పూర్వకాలంలో ఇది ఎంత బహుళప్రచారంలో ఉండేదో విశదం అవుతున్నది. ఈ ఆర్యలకు మూలగ్రంథం ఏదో తెలియకపోయినా, చాలామంది ఆధునికపండితులు కూడా పంచతంత్రభోజప్రబంధాదులలో పరిచయం ఉండ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దంచేతనూ శ్రుతాన్వ్రశవికచేతనూ కూడా సహృదయగోష్ఠులలో ఈ ఆర్యలను ఉదాహరిస్తూ ఉంటారు. వజ్రపు తునకల వలె ఊర్జస్వలాలైన ఇందలిపద్యాలు తేనెలో ఊరబెట్టిన అల్లపు ముక్కల వలె కటు-మధురాలుగా, పథ్యంగా హృద్యంగా- ఉంటాయి. అందుచేత ఇవి సహృదయ హృదయావర్జకాలుగా ఉంటాయని సంతసిస్తున్నాము.

కొందరు ప్రాచీనాంధ్రకవులు కూడా ఈ ఆర్యలను అనువదించి తమ గ్రంథాలలో పొందుపరచుకొన్నారు. క్రీ.శ. 1300 ప్రాంతానికి చెందిన మంచన కవి, రాజశేఖరుని 'విద్ధసాలభంజిక'ను అనుసరించి రచించిన 'కేయూరబాహు చరిత్రం' అనే రసభరితమైన ఆంధ్రప్రబంధంలో ఇందులోని రెండు ఆర్యలను రెండు పద్యాలుగా అనువదించాడు.

క్రీ.శ. 1400 ప్రాంతానికి చెందిన కవిసార్వభౌముడు శ్రీనాథుడు కూడా ఒక ఆర్యని అనువదించి భీమఖండంలో ఉపయోగించుకున్నాడు. అతని పద్యం ఇది:-

తే. నికటమున నుండి శ్రుతిపుటనిష్ఠురముగ
నదరి కాకులు బిట్టు పెద్దరచునపుడు
ఉడిగి రాయంచ యూరక యుంట లెస్స
సైపరాకున్న నెందేని జనుట యొప్పు.[1] (చూ. శ్లో. 113)

---

1. నాఉపోద్ఘాతాన్ని పరిశీలించిన తరువాత, మా మిత్రులు బ్రహ్మశ్రీ మా. రామకృష్ణ కవి మహాశయులు వ్రాసిన ఆంగ్లోపోద్ఘాతంలో, ఈ సుందరపాండ్య కృతి షష్ఠశతాబ్దికి పూర్వమే రచింపబడినది అని చెప్పడానికి మరొక ప్రమాణంగా జనాశ్రయుని "జానాశ్రయి" అనే ఛందో గ్రంథంలో పథ్యాలక్షణంలో, "చారిత్రనిర్మలజల" అనే (ఈ గ్రంథంలోని) ఆర్యను (24) ఉదాహరించడం చూపబడినది. మా మిత్రుని ఊహ సత్యమే. ఆ జనాశ్రయుడు కృష్ణాతీరాంధ్ర దేశాన్ని పాలించిన మాధవవర్మ అనే నామాంతరం గల విష్ణుకుండిన వంశీయుడైన రాజై ఉంటాడు. అతడు క్రీ.శ. 580కి పూర్వం ఉన్నవాడు. ఈ 'జానాశ్రయి' ప్రారంభంలో ఉన్న—

"స భూపతిరుదారధీర్జయతి సమ్పదేకాశ్రయో
జనాశ్రయ ఇతి శ్రియా వహతి నామ సార్థం విభుః
మహై రురుభి రద్భుతైర్మఘవతో జయశ్రీరపి
జితా విజితశత్రుణా జగతి యేన రుద్ధా చిరమ్."

(మిగతా ప్రక్క పేజీలో)

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'నీతిద్విషష్టిక' అనే పేరుతో 116 ఆర్యలు ఉన్న పుస్తకం ఒకటి చెన్నపురప్రాచ్యలిఖిత పుస్తకశాలలో ఉన్నది. అందులో లేఖక ప్రమాదాలూ, గ్రంథపాతాలూ కూడా చాలా ఉన్నాయి. దానికి ఒక ప్రతికను (కాపీ) సంపాదించి, దానిని యథామతిగా సంస్కరించి, ప్రచురించడానికై, మా మిత్రుడు, బహు సంస్కృతాంధ్రగ్రంథప్రకటన ప్రఖ్యాతకీర్తి, శ్రౌతస్మార్తగ్రంథాలసంధానమూ, వాటికి టీకావివరణాదిరచనమూ, సంస్కరణము, ప్రకటనమూ మొదలైన సత్కార్యాలలో ఆరితేరినవాడూ అయిన బ్రహ్మశ్రీ కనుపర్తి మార్కండేయశర్మ ప్రారంభించాడు. ముద్రణకార్యం సగం పూర్తి అయింది. ఇంతలో మిత్రుల ద్వారా ఈ విషయం తెలిసి, చెన్నపురరాజకీయశాసన పరిశోధకశాలాధికారులలో ఒకరైన శ్రీ ఏ. యస్. రామనాథయ్యర్ మహాశయులు తమకు తిరువనంతపూర్ రాజకీయ పుస్తకశాలలో లభించిన, వేరే మాతృక గల మరొక పుస్తకం మాకందజేశారు. దీనిపై అక్కడి అధికారులు 'ఆర్యావళి' అనే పేరు వ్రాసి ఉన్నారు. ఇందులో 33 ఆర్యలు అధికంగా ఉన్నాయి. లేఖకప్రమాదాలూ, పాఠాలూ కూడా చాలా వరకూ (మాకు అంతకు పూర్వం లభించిన ప్రతితో) సమంగానే ఉన్నాయి. "కులశేఖరసూక్తిరత్నహారాన్ని" గూర్చి, అందులో సుందరపాండ్యుని ఆర్య

అనే శ్లోకాన్ని బట్టి ఈ ఛందో గ్రంథం రచించిన జనాశ్రయుడు ఎన్నో మహాయజ్ఞాలు చేసినట్లు తెలుస్తూన్నది. పులిబూరు శాసనం కూడా ఈ విషయానికి సమర్థకంగా ఉన్నది— "క్రతుసహస్రయాజీ, హిరణ్యగర్భప్రసూతః, ఏకాదశాశ్వమేధావభృథస్నానవిగతజగదేనస్కః, సర్వభూతపరిరక్షణచుఞ్చుః, విద్వజ్జనతపస్విజనసమాశ్రయో, మహారాజశ్రీమాధవవర్మా.... జనాశ్రయ మహారాజః గుద్దవాద విషయే" ఇత్యాదికము. ఈ శాసనాన్ని బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ప్రకటించారు. ఈతామ్రశాసనం కాలం క్రీ.శ. 609 అవుతుంది. ప్రసంగ రత్నావళిలో ఈ క్రింది శ్లోకం ఉన్నది.

("నీలః) శ్రీమచ్ఛకాబ్దేబ్ది శశిసాయక (514 శతాబ్దం. 592 క్రీ.శ.) సమ్మితే[1] రాజా మాధవవర్మాభూ ద్విఖ్యాతో ధరణీతలే"

(సుమతి శతకంలోని "కమలములు నీట బాసిన" అన్న పద్యం అనుబంధంలోని 15వ పద్యానికి అనువాదం అనికూడా కవిగారు వ్రాసినారు. సంపాదకుడు)

1. సంస్కృతోపోద్ఘాతంలో (514 A D 192) సమ్మితే అనేది ముద్రణ దోషమై ఉంటుంది (సంపాదకుడు).

నీతిద్విషష్టిక - ఉపోద్ఘాతము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదాహరింపబడడాన్ని గూర్చి వారి ద్వారానే మాకు తెలిసినది. అధికంగా లభించిన ఆర్యలను గ్రంథాంతంలో అనుబంధంగా చూపించి ఉన్నాము. గ్రంథాద్యంత శ్లోకాలలో ఈ కృతికి "ఆర్యా" అనే పేరు మాత్రమే కనబడుతూన్నది. చెన్నపుర పుస్తకశాలలోని తాలపత్రపుస్తకానికి, ఎవరోలేఖకుడు, తన కెక్కడో అరవైరెండు శ్లోకాలు మాత్రమే లభించడంచేత "నీతిద్విషష్టికా" అనే పేరుపెట్టి ఉంటాడు. అందుచేత అనుబంధంగా ముద్రింపబడిన ఆర్యలు కూడా సుందర పాండ్యుని గ్రంథంలో చేరినవే అయి ఉంటాయి. తలవని తలంపుగా లభించిన ఈ సహాయానికి, ఉపోద్ఘాతం వ్రాస్తున్న నేనూ, ఈ గ్రంథాన్ని ప్రచురిస్తూన్న మామిత్రుడూ కూడా సుహృద్వరులైన బ్రహ్మశ్రీ రామనాథఅయ్యరుగారికి, సంతోషంతో, కృతజ్ఞతను తెలుపుకుంటున్నాము. మా మిత్రుడైన మార్కండేయ శర్మ, ఇంతకు పూర్వం చాలా అవసరమైన అనేక గ్రంథాలు ఆంధ్రలిపిలో ప్రచురించి ఉన్నాడు. ఇటుపైన ప్రఖ్యాతులైన ఆంధ్రులు రచించిన గ్రంథాలను ప్రప్రథమంగా నాగరీలిపిలో ప్రచురించడం జరుగుతుంది. ముద్రించడంలో అవకాశం (Space) ఇచ్చే పద్ధతిని ఆంధ్ర ముద్రణ సంప్రదాయం ప్రకారం అనుసరించినాము. సహృదయులు ఈ పద్ధతిని మెచ్చుకొనే పక్షంలో ఇటుపైన కూడా ఈ పద్ధతినే అనుసరిస్తాము. దీన్ని నిర్విఘ్నంగా నిర్వహించేటట్లు సర్వేశ్వరుడు అనుగ్రహించుగాక అని అభిలషిస్తూన్న :

విద్వద్విధేయుడు

చెన్నపురి — వే. ప్రభాకరశాస్త్రి

[నీతిద్విషష్టిక-ఉపోద్ఘాతము (1928 - సంస్కృతము)
శ్రీ ప్రభాకరుల రచన (సంస్కృతోపోద్ఘాతమునకై చూ. పరిశిష్టము).
అనువాదము- డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు (1981).
— సంపాదకులు]

వేటూరి ప్రభాకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వేటూరివారి వ్యాఖ్యలును పీఠికలున్ దెనుఁగుం బొలంతికిన్
బేటులురేగు గందవొడివెట్టిన పూఁతలు నంతయయ్యు వా
రేటికొ వట్టి పేదతనమే భజియింతురు నెంతయయ్యు నో
నాటకు నెక్కుటో తెలుఁగునాటికి నాఁటికి నాఁటి కక్కటా!

తెలుఁగును బహుమార్గంబుల
వెలిఁగించెడు నట్టిదొరలు పిండీకృతశా
టుల వోలె బండ లెక్కఁగఁ
గొల నీదును బాతు లంచకొలములభాతిన్

—కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ
"త్రిశూలము" నాంది నుండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశిష్టము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్ణభారము

తొలిపలుకు

పూవును మీఱి తొడిమ యుండరాదు. ఇంత కొంచిక రూపమునకు మెండగు పీఠిక యందగింపదు.

ఈ కర్ణభారమున యందలి వస్తుసంవిధానము, భాసునకుఁ దరువాత వెలసిన కాళిదాస భవభూతి ప్రభృతుల రూపకము అందలి యేకాంక వస్తుసంవిధానమునకు సరి వచ్చుచున్నది. ఈ రూపక మొక్క యంక మనియే నుడువనగు. భాసుని రూపకములం దిట్టివి మఱి నాల్గు గలవు. నాల్గును వెనువెంటనే ప్రచురింపనున్నాఁడను. అవి యింత కంటెఁ గొంత పెద్దవి. జామదగ్న్య శాపప్రకారము, కవచకుండలహరణము, నిం దతినిపుణముగా నవరింపఁబడినవి. కాని తగినంత కథాసంవిధానము కానవచ్చుట లేదు. కొంత గ్రంథభాగము లోపించియుండునో !

మదరాసు

వేటూరి ప్రభాకరశాస్త్రి

[1913]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్యమవ్యాయోగము

తొలిపలుకు

ఈ కొండికరూపమునఁ జమత్కృతి మెండుగనే కలదు. ఘటోత్కచుడు, హిడింబ, భీముఁడు, నను భారతకథలోని పాత్రములఁబట్టి యీ కథ వింతగా సంతరింపఁబడినది. కడపట, భీముని "హిడింబా! ఏ మిది?" యను ప్రశ్నముపై హిడింబ ''దీనికోసమే'' అని కర్ణమునఁ బల్కినపల్కు, ఈ రూపకమందలి సంవిధాన చమత్కారమునకుఁ జీవగఱ్ఱ. సహృదయులు సర్వము గుర్తింపఁగల్గుదురు ఇట్టి లఘుసంవిధానమును, జమత్కారమును, గల రూపకములను దత్వాతి కాళిదాసాదికవు లేల యుజ్జగించిరో గదా! ఇందు స్వారస్యమునకు భాసమహాకవిని మెచ్చుఁడు; వైరస్య మొదవెనే నాయడి నాయది;

క్షమింపుఁడు.

మదరాసు

వేటూరి — ప్రభాకరశాస్త్రి.

[1918]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాటుపద్య మణిమంజరి

తొ లి ప లు కు

(ప్రథమ భాగమున)

తీరుతీయములుగల భాషా వాహినియందు సుకవుల కవితామృతము ప్రబంధరూపమున కాక చాటురూపమునను జాలువాఱును. వీనులకు విందులై డెందమును దనుపార్చుచుఁ జాటురచనము లొక్కొకయెడఁ బ్రబంధరచనముల సయితము మీఱియుండునని చెప్పుట భాషావేదుల కనుభవపునరుక్తమగును. గ్రంథములుగా నేర్పడమిచేఁ దొల్లింటి యాంధ్రకవీశ్వరులు రచించిన చాటుపద్యము లెన్నేని యునికితప్పినవి. పరంపరాగతములగుచుఁ గొన్ని పల్లెటూళ్లలో ముదుసళ్ల నోళ్లయందును మఱికొన్ని పురువులకు భుక్తులువెట్టు ప్రాచీనతాళపత్రసంపుటములందును జీర్ణించుచున్నవి. ఇంపారు నిట్టిపద్యముల సంపాదించి గ్రంథరూపమున వెల్వరింపఁ దలంపుగొని యెఱిఁగినవారినెల్ల నడిగియు దొరకిన తాళపత్ర సంపుటమెల్లఁ బరిశీలించియు నానాఁటఁ గొన్నిచాటువులఁ గూర్చితిని. హైందవసారస్వతమునకు గని యనఁదగు చెన్నపురపు లిఖితపుస్తక భాండాగారము పెక్కుపద్యరత్నముల నొసఁగినది. మఱికొన్ని ముద్రిత గ్రంథములనుండియు సేకరించితిని. రాజులనుగూర్చి, రాజమంత్రులనుగూర్చి, కవీశ్వరులనుగూర్చి, నీతి శృంగార హాస్యాదివిషయములం, దింక ననేకవిషయములందుఁ, బలుదెఱఁగుల సమకూఱిన పద్యములలోఁ బెక్కింటి నేఁటి కాలపు మర్యాద నతిక్రమింపకుండ సవరించియు వీడనాడియు రత్నము లనఁదగినవాని కథాసందర్భములఁ జేర్చి గ్రంథరూపమున సమకూర్చితిని. శృంగారవిషయము మిక్కిలి మెలఁకువతో నిర్దుష్టపఱిచితిని. కొన్ని పద్యములు సందిగ్ధార్థములయినను జరిత్రకారులకుఁ జిక్కుకల్గునని మార్పుసేయకయ ముద్రించితిని. నేఁటికవుల చాటువులఁ జేకొనలేదు. ప్రాచీనకృతులందలిపద్యము లేవేని యిందుఁ జేరినచో గుర్తింపలేని నా యపరిజ్ఞానమును క్షమింపవేఁడెదను. కొన్ని శతకములందలి పద్యములిందుఁ జేర్చితిని. ప్రాచీనములగు నా శతకము లిప్పుడు కొన్ని దుర్లభములు. సహృదయుల కియ్యది యింపు నింపు ననియే నాతలంపు.

చెన్నపురి }
13-8-13 }

వేటూరి ప్రభాకరశాస్త్రి

[1913]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వితీయభాగము

ప్రథమభాగమును గూర్చినప్రకారముననే యీ ద్వితీయ భాగమును గూడఁ గూర్చి సహృదయులకు సమర్పించుకొన్నాఁడను. ఇట్లే మఱికొన్ని భాగములనుగూడఁ గూర్పఁగల్గుదునో !

చెన్నపురి
దుందుభిజ్యేష్ఠము

వేటూరి ప్రభాకరశాస్త్రి

[1922]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

भगवदज्जुकम्

।। उपद्घातः ।।

भगवदज्जुकनामकस्यास्य प्रहसनस्य प्रणेता कविः स्वनाम नैवावेदयति। परं त्वस्य व्याख्याता कश्चन (अयं कोऽपि केरलदेशीयः स्यात् पूर्णसरस्वती ? उत, नारायणः ?) मूलकार इव स्वनाम नावेदयन्नपि तं मूलकारं बोधायनं व्याचष्टे । यथा आदौ—

बोधायनकविरचिते भगवदज्जुकाभिहिते ।
अभिनेयेऽतिगभीरे विशदानधुना करोमि ग्रन्थार्थान् ।।

अन्ते,

इति प्रहसनाभिख्ये पूर्वनाटयनिबन्धने ।
हास्यग्राहिततत्त्वार्थे टीका दिक्तत्त्वदर्शिनी ।।

क्वचिदेवमपि,

बोधायनकविरचितं बोधायतनं विमुक्तिशास्त्राणाम् ।
प्रहसनरत्नं प्रत्नं भवतु मुदे भगवदज्जुकीयं वः ।।

कोऽयं बोधायनः ?

पाणिनिवररुच्यादयो मुनयः केचन न केवलं शास्त्रकारा एव । परंतु काव्यकर्तारश्चेति निश्चीयते विमर्शकैराधुनिकैः । कवयश्च प्राचीनाः कतिचन तान् कवीनस्तुवन् । तत्तद्ग्रन्थेभ्यश्च कांश्चन श्लोकान् प्राचीनालङ्कारिकाः समुदाहरन् । तत्तद्ग्रन्थांश्च कति चनाधुनोपलभामहे वयम् । यथा वररुचिरचितमुभयाभिसारिकमधुना सम्पादितं प्रकटितं च । महर्षिबोधायनोऽप्येवं प्रहसनकर्ता भवितुमर्हति ।पादताडितके श्यामिलक एवं वक्ति—

न प्राप्नुवन्ति यतयो रुदितेन मोक्षं
स्वर्गायतिं न परिहासकथा रुणद्धि ।
तस्मात् प्रतीतमनसा हसितव्यमेव
वृत्तिं बुधेन खलु कौरुकुचीं विहाय ।।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

भगवद्रामानुजार्यैः स्वकृतब्रह्मसूत्रभाष्यस्य मूलभूततया प्रस्तुताया वृत्ते रचयिता बोधायनः, कल्पसूत्रादिकर्ता बोधायनः, इति द्वौ बौधायनौ श्रूयेते । तयोः पार्थक्यमैक्यं वा वक्तुं वयं न पारयामः । तत्र विष्णुपारम्यं प्रपत्तिप्राधान्यं च निरूपयतो भगवद्रामानुजस्य सिद्धान्तमुज्जीवयन् वृत्तिकरो बोधायनः प्रहसनस्यास्य कर्ता न भवेदिति मम निश्चयः । यदस्मिन् प्रहसने "त्वां पातु.., रुद्रस्य सर्दचितः पादः" इति ग्रन्थोपक्रमः । न चास्मिन् ग्रन्थे शान्तिकपौष्टिककर्मप्राधान्यमपि प्रतिपादितम् । तदयं बोधायनः पूर्वोक्ताभ्यां महर्षिभ्यामन्य एव स्यादिति वक्तुमुचितम् । कवयः कतिचन बोधायनं कविमस्तुवन् । यथा रघुवीरचरितनाटके सुकुमारकविः—

यैर्बोधायनसूक्तिपुष्पकलिकाः कर्णावतंसीकृता
येषां बिल्हणसूक्तिमौलिकसराः कण्ठानलङ्कुर्वते ।
माधुर्यैकभुवां मुरारिवचसामस्वादि यैः स्वादिमा
सन्तुष्यन्ति त एव नूतनसुधावेणीषु वाणीषु नः ॥

ग्रन्थप्राचीनता

रेचर्लसिङ्गभूपालो रसार्णवसुधाकरे भगवदज्जुकस्यास्यास्मरत्★।

★ शुद्धं कीर्णं वैकृतं च तच्च प्रहसनं त्रिधा ।
शुद्धं श्रोत्रियशाखादेर्वेषभाषादिसंयुतम् ॥
चेटचेटीजनव्याप्तं तल्लक्ष्य तु निरूप्यताम् ।
आनन्दकोशप्रमुखं तथा भगवदज्जुकम्
कीर्णं तु सर्वैर्वीथ्यङ्गैः सङ्कीर्णं धूर्तसङ्कुलम् ।
तस्योदाहरणं ज्ञेयं बृहत्सौभद्रकादिकम् ॥
यच्चेदं कामुकादीनां वेषभाषादिसङ्गतैः ।
षण्डतापसवृद्धाद्यैर्युतं तद्वैकृतं भवेत् ॥
कलिकेलिप्रहसनप्रमुखं तदुदाहृतम् ।

श्लोका इमे अनन्तशयनग्रन्थमालायां प्रकटिते रसार्णवसुधाकरे न दृश्यन्ते । सिंगभूपालवश्यैर्वेङ्कटगिरिराजभिः पूर्वमान्ध्राक्षरैः मुद्रिते पुस्तके तालपत्रकोशेषु च दृश्यन्ते ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

स च सिङ्गभूपालश्चतुर्दशतम (१४) शताब्द्यामासीत्। न तत्र कश्चिद्विशेषः। यदिमं ग्रन्थं काञ्चीपुरे क्री - सप्तमशताब्द्यारम्भे महेन्द्रविक्रमवर्माख्यः पल्लवराजः मामण्डूरुशिलाशासने नाम्ना पर्यजीगणत्। + तच्च शिलाशासनमधुनाऽतिशिथिलमस्पष्टंचोपलभ्यते।

महेन्द्रविक्रमवर्मा विद्याविशारदः स्वयं मत्तविलासं नाम प्रहसनमरीरचत्। तस्मिन् शिलाशासने मत्तविलासोऽपि नाम्ना परिगणितो दृश्यते। उपलब्धं तच्च प्रहसनमनन्तशयनग्रन्थमालायां प्रकटितमधुना। महेन्द्रविक्रमवर्मणैव मत्तविलासवदिदमपि प्रहसनं प्रायो रचितं स्यादित्यूहितुमप्यस्त्यवकाशः। यतः, प्रहसनद्वये रचनासाम्यम्, बौद्धमतपरिहासश्च परिदृश्यते। तथापि व्याख्यात्रा मूलग्रन्थस्य बोधायनकर्तृकत्वोक्तिः, सुकुमारकविप्रभृतिभिः कविभिर्बोधायनस्य कविषु प्रस्तुतिश्च तमूहं बाधयतः। बोधायनो वा, महेन्दविक्रमवर्मा वा, अन्यो यः कोऽपि वा भवत्वस्य प्रहसनस्य कर्ता। स तु क्री-सप्तमशताब्द्यारम्भात् प्रागेवाऽसीदिति मामण्डूरुशासनं सम्यङ्निरूपयति।

ग्रन्थार्थ

प्रहसननाममात्रश्रवण एव तुच्छैर्जुगुप्सितैर्ग्राम्योक्तिभिः कलुषितं लम्बोदरप्रहसनादिकमनुस्मृत्य प्राज्ञा अस्मात् पराङ्मुखा भवेयुर्वेत्यूहं बिभेमि। नैतत् प्रहसनं तथाविधम्। हास्यमस्मिन् हृदयहारि। तच्च हसायमगातमात्रहृद्यमेव न। आलोचनामृतमध्यात्मतत्त्वबोधकं च सन्मोहान्तमानन्दमुत्पादयदास्ते, हास्यच्छलेनाध्यात्मतत्त्वबोधने कविरिहासाधारणं चातुर्यमदर्शयत्। व्याख्याता च प्रहसनमिदं प्रत्यक्षरं योगदर्शनपरतया आन्तरार्थसहितमाचष्टे। यथा च

अस्मिन् नाट्यरसे निसर्गगहने योगीन्द्रशिष्यावुभा-
वात्मनो परजीवभेदकथितावन्या तथैवाज्जुका।
मूलाधारसमुद्गता नाडी सुषुम्ना परे
चेट्यौ चोभयपार्श्वगे ससुषिरे नाड्याविडापिङ्गले॥

+ सौत iv वाल्यूम्। तत्र "भगवदज्जुकम्" इति परिशोधकैः पठितम्। शासनशोधकशालायामधिकरणाग्र्यतमः श्रीमान् सरस्वती-रंगस्वाम्याचार्यः 'भगवदज्जुकम्' इत्येव पठितव्यमिति वक्ति—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

अविद्या गणिका माना मोहो रामिलको मतः ।
वैद्यो हि कल्पसङ्कल्पौ कालस्तु यमपूरुषः ॥
एवं प्रेक्षामयं योगं युञ्जन्नर्तकतापसः ।
प्रत्यञ्चमच्युतं सद्यः साक्षात्कृत्य सुखी भवेत् ॥

व्यङ्गयोऽयमान्तरार्थस्तथास्ताम् । वाच्ये बाह्यार्थ एव बहवो धर्मा अत्र प्रतिपादिताः । फलाभिसन्धिरहितकर्मणामबन्धकत्वम्, अन्तरात्मकर्मात्मभेदः, भोगास्थैर्यगर्हणम्, प्रामाण्यनिरूपणम्, अध्ययनावश्यकतास्थापनम्, योगप्रशंसा, स्वधर्मजिज्ञासा, परधर्मजिहासा, इत्यादि। अन्यदपि महत् प्रयोजनमस्य प्रहसनस्य क्री- षष्ठशताब्द्याः प्राग्भारतवर्षे बौद्धमतस्य महानासीत् प्रचारः । प्रत्यक्षानुमाने एव प्रमाणतयाङ्गीकृत्य भूतदयामेव परमार्थतया प्रतिपादयद्बौद्धमतमक्लेशेन लोकानावर्जयति स्मा शब्दमपि प्रमाणमङ्गी कृत्याप्रत्यक्षानाध्यात्मिकार्थान् निरूपयतां दर्शनमतानां तदा महानुपप्लव आसीत । इतः पञ्चाशद्वत्सरेभ्यः प्राक् क्रैस्तवीयाः प्रवचनरीतयः प्रासादाश्च यथा भ्रामयन्ति स्म पामरान् तथा तदा बौद्धानां प्रवचनानि स्तूपाः सङ्घारामाश्चाभ्रामयंस्तादात्विकान् । बौद्धमतनिर्मुलनाया स्तिका नाम वैदिका बहून् ग्रन्थांस्तदारचयन् । नास्तिकानिति शब्दप्रमाणमनङ्गीकुर्वाणान् बौद्धानगर्हयंश्च । तदा प्रहसनमिदं प्रवृत्तमासीत् । अस्मिन् शाण्डिल्यो नाम शिष्यो बौद्धमते व्यामोहेन प्रविष्टो भ्रष्टः संवृत्तः । अप्रत्यक्षानर्थानयं न विश्वसिति । शब्दं प्रमाणं नाङ्गीकरोति । मृष्ट भोजनमेव चिन्तयति । भूतदयेत्यप्रयोजकमनुतापं दर्शयन् म्रियमाणां वैश्यामुपचरितुमुत्साहते । निवारयन्तमाचार्यं च निन्दति । एवमादिविधां बालिशतां प्रकटयन्तं शिष्यमतिशान्तः परिव्राजकः समबोधयत् । प्रहसनमिदं पठन् प्रयोगे वा पश्यन् जनो बौद्धमते पराङ्मुखो नूनं भवेदिति वक्तुं शक्नुमः । कविरिह बौद्धमतं तथा सम्यक् पर्यहसत् । योगदर्शनमिह परमार्थसाधकं प्रतिपादितम । महेश्वरादयो योगाचार्या इह स्मृताः । अत्र "अष्टौ प्रकृतयः" इत्यादिकमेकं वाक्यं साङ्ख्यदर्शनगतमिति समुद्धृतम् । तदधुनोपलभ्यमानेषु साङ्ख्यदर्शनग्रन्थेषु द्रष्टुं न पारयामः । बौद्धपिटकपुस्तकेभ्यः "अदण्णादाणादो" इति च वाक्यमेकमुदाहृतम् । तदधुनाऽपि बौद्धैः प्रत्यहं पठ्यमानमस्तीति श्रूयते । अपि च " रोमाञ्चो

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

मुखशोषश्च" इति श्लोक एकोऽत्रोदाहृतः। तं च चरकसुश्रुतादिषु द्रष्टुं न शक्नुमः। तदानीमप्यप्राज्ञा वैद्या आसन्नित्येतदत्रत्यं वैद्यहास्यमवगमयति वेश्याशरीरे परिव्राजकप्रवेशमारभ्य प्रहसनमतिचतुरं निर्व्यूढमितीह स्वारस्यग्रहणे सहृदयाः प्रमाणम्।

कथास्थानम्

अज्जुकाप्रश्ने चेटी 'णअरं एव्व पविट्ठो आवुत्तो' इति वक्ति। तत्र व्याख्याता नगरं पाटलिपुत्राख्यामिति व्याचष्टे। युक्तं च तत्। यतो यमलोकमार्गवर्णने यमपुरुषो गङ्गामुत्तीर्येत्युपक्रमते।

ग्रन्थोपलब्धि

अस्य च चेन्नपुरीस्थप्राच्यलिखितपुस्तकशालायां विच्छायं दीपजुष्टं पुस्तकमेकमास्ते। तदहमवलोक्य वर्षद्वयात् प्रागान्ध्रभाषयान्ववदम्! तच्च गते वत्सरे प्राकटयं च। तदानीमिदं मूलं। यथाशक्ति निर्दुष्टं साधितम् कथारम्भ एव "परिव्राजकः - न तावद्दृश्यते। सदृशमस्य तमोवृत्तस्य" इति वर्तितव्यस्थले "न तावददृश्यते सदृशमस्य तपोव्रतस्य" इति वर्तते। एवमादीन् बहून् दोषान् संस्कर्तुं प्राकृतस्य छायां च संकलयितुं तदानीमेव नूतनतया चेन्नपुरप्राच्यलिखितपुस्तकशालायां सम्पादितं पूर्वोक्तं व्याख्यानमत्यन्तमुपाकरोन्मह्यम्।

कार्तज्ञ्यम्

प्रकटितं मदीयमान्ध्रानुवादमवलोक्य प्रहृष्टमना मन्मित्रं बहूनां संस्कृतान्ध्रग्रन्थानां प्रकटनेन प्रख्यातयशाः सुगृहीतनामा ब्रह्मश्री वाविळ्ळ वेङ्कटेश्वरशास्त्री संस्कृतग्रन्थमपि प्रकटयितुं पर्युत्सुको मामचूचुदत्। तदुत्साहानुरोधेन ग्रन्थमिममित्थं सोपोद्घातं बहिरवातारयम्। चेन्नपुरे नागराक्षरैरपि बहून् संस्कृतग्रन्थान् प्रकटयितुं प्रयतमानस्य मन्मित्रस्यास्य सर्वदा सङ्कल्पसिद्धिं सङ्घटयतु सर्वेश्वर इत्याशासानः॥

विद्वद्विधेयः

1925. वेटूरि प्रभाकरशास्त्री।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

॥ नीतिर्द्विषष्टिका ॥

॥ उपोद्घातः ॥

नीतिद्विषष्टिकाख्येयं कृतिः सुन्दरपाण्ड्यप्रणीतेत्याद्यन्तपद्याभ्यामवसानगद्येन चावगम्यते । पाण्ड्यदेशराजधान्यां मधुरापुर्यां कृतावतारस्य परमेश्वरस्य सुन्दरपाण्ड्य इत्येतन्नाम प्रसिद्धम् । तत्प्रसादस्मारकतया तद्देशीयै राजभि रन्यैश्च तन्नाम बहुशो ध्रियतेस्म । तथा च प्राचीनेषु पाण्ड्यराजेषु सुबहवः सुन्दरपाण्ड्यनामानः परिगणिता श्चारित्रपरिशीलकैस्सहृदयैः । सन्तु नामैवं शासनादिषु परिगणिता बहवो राजानः सुन्दरपाण्ड्याः, परं ग्रन्थकारा अपि सुन्दरपाण्ड्या बहव इव लक्ष्यन्ते । महामहोपाध्यायाः एस्. कुप्पुस्वामिशास्त्रिमहाशयाः मीमांसाग्रन्थकारं बहुप्राचीन मेतावता कालेन ग्रन्थपरिशीलकैरपरिज्ञात मपूर्वतयाऽस्माभ्यजिज्ञपन्★ । तस्य चास्य सुन्दरपाण्ड्यस्य कृतेः कारिकाः श्रीशङ्करभगवत्पादाचार्यैः समन्वयाधिकरण भाष्यान्ते विना कर्तृनामोल्लेख मुदाहृता लक्ष्यन्ते ।

भगवत्पादै रकृतेऽपि सुन्दरपाण्ड्यनामोल्लेखे ता एव कारिका उदाहरद्भि राचार्येभ्योऽर्वाचीनै रप्यस्मदपेक्षया बहु प्राचीनै रद्वैतविद्याचार्यैः आत्मस्वरूपाचार्यैः पञ्चपादिकाविवरणभूतप्रबोधपरिशोधिन्यां, माधवमन्त्रिभिः सूतसंहिताव्याख्यायाञ्च स्पष्टं सुन्दरपाण्ड्यनाम समाकलितमासीत् । अपि चामलानन्दः ब्रह्म (३-३-२५) सूत्रभाष्यव्याख्यायाम् "आह चात्र निदर्शनमाचार्यसुन्दरपाण्ड्यः" इति काश्चन कारिका उदाजहार । एता एव कारिकाः तन्त्रवार्तिके बलाबलाधिकरणे कुमारिलभट्टै रप्युदाहृता दृश्यन्ते । तदिह मीमांसाग्रन्थकारः कश्चित् सुन्दरपाण्ड्यः शङ्करकुमारिलभट्टाभ्यां प्राचीनो बभूवेति सिद्धम् । तथा च स सुन्दरपाण्ड्यः क्रीस्तुसप्तमशतका त्प्राक्कालीन इत्यपि च ज्ञातं भवति ।

★ See Journal of Oriental Reserch Madras, quarterly Vol. 1 No. 1 January 1927 pages 5—15,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

अपि च केरलवास्तव्यैः कृष्णलीलाशुकमुनिभी रचिते पुरुषकारनाम्नि व्याकरणग्रन्थे सोदाहरणं स्मृतः कश्चित्सुन्दरपाण्ड्यः। तदित्थम्—

"निक्षति चुम्बति निंस्ते तन्व्या मुखपङ्कजं प्रेयान्" स च कृष्णलीलाशुकमुनी राजराजचोलगुरो रीशानदेवगुरुपद्धतिकारस्येशानदेवस्य शिष्य आसीत्। ईशानदेवः कृष्णलीलाशुकमुनिश्च स्वग्रन्थयोः पद्धतिपुरुषकारयो र्भोजग्रन्था नुदाहरतः। तदिमौ क्रीस्तुद्वादशशतकवर्तिनौ स्याताम्। पुरुषकारस्मृतः सुन्दरपाण्ड्यः क्री. द्वादशशतकात्प्राचीन इत्यनेन निश्चितं भवति।

अस्त्यत्र महान् संशयः– यद्यपि "निक्षति चुम्बती" त्यार्यार्धं सुन्दरपाण्ड्यरचिततया पुरुषकारे दृश्यमान मप्यानुपूर्व्या वीरपाण्ड्यकृतत्वेन

प्रसिद्धे मुद्रिते च क्रियानिघण्टौ दृश्यते। तदेवम्—

तिङन्तरूपपर्याया: केचित्काव्योपयोगिनः।
वीरपाण्ड्यक्षितीशेन वक्ष्यन्ते शिक्षितुं शिशून्॥ इत्युपक्रमः
कक्खति कखति प्रहसति गग्धति घग्घति च तक्कति स्मयते।
निक्षति चुम्बति निंस्ते तन्व्या मुखपङ्कजं प्रेयान्॥

इति पुरुषकारोदाहृतस्यार्धस्य पूर्वसन्दर्भः। क्री॰ द्वादशशतकरचित-कृष्णलीलाशुकमुनिग्रन्थोक्तिरेव यदि प्रमाणतयाऽङ्गीक्रियते तर्हि क्रियानिघण्ट्वारम्भश्लोको वीरपाण्ड्यनामाङ्कितः प्रक्षिप्तो भ्रष्टपाठो वा भवितु मर्हतीति वक्तव्यं स्यात्। क्रियानिघण्टोरानुपूर्व्या विद्यमानत्वात् वीरपाण्ड्यनाम्नश्च श्लोकघटितत्वादेतस्यैव मुद्रितग्रन्थस्य प्रामाणिकत्व-मङ्गीकर्तव्यमित्युत्प्रेक्षयामः। कदाचित् पुरुषकारे वीरपाण्ड्यनामैव न्यस्तमपि मीमांसाग्रन्थकारं सुन्दरपाण्ड्य मनुस्मरता केनापि लेखकेन तथा सुन्दरपाण्ड्यनाम तत्र निवेशितमपि भवितु मर्हतीत्यपि युज्यते वक्तुम्। ततोऽयमन्यस्सुन्दरपाण्ड्यो वा न वेत्यत्र संशयः।

अपि चायं नीतिद्विषष्टिकाकारः सुन्दरपाण्ड्योऽन्यतमः। सुभाषितग्रन्थसन्धातृभि र्बहुभि रमुष्य ग्रन्थः परामृष्टः। सुभाषितावल्यां वल्लभदेवोऽस्याः कृते र्बह्वी रार्याः परिजग्राह। श्रुतानुश्रविकयैव स ता-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

स्समाकलयत्, पर मिमां कृति मानुपूर्व्या स नैवापश्यत् । यतः सोऽस्यां कृतौ विद्यमाना आर्याः प्रकाशवर्षस्येति रविगुप्तस्येति अमृतवर्धनस्येति कस्यापीति बहुधा मृषोद्यैर्नामभिस्समुदाहरत्, एवमेवाधुना आनुपूर्व्या समुपलभ्यमानेषु ग्रन्थेषु दृश्यमाना ननेकान् श्लोकान् स वल्लभदेवः कस्यापीति प्रसिद्ध मप्रसिद्धं वा कविनाम निर्दिश्य तस्येति समुदाहरतीत्येतत् विदुषां विदितचरमेव । सुभाषितग्रन्थसन्धातारो बहव एवंविधा एव लक्ष्यन्ते । सूक्तिमुक्तावल्यां जल्हणोऽप्येवमेवास्याः कृते रार्याः पर्यग्रहीत् । सोऽपि रविगुप्तस्येत्यादिविधयैव कर्तृनामाकलयत् । शाङ्र्गधरोऽप्येवमेव । एकामप्यार्या मेते त्रयो भिन्नैः कर्तृनामभि रुदाहरन्ति । विना नामनिर्देशं पोतयार्यः प्रसङ्गरत्नावल्यां, पेद्दिभट्ट स्सूक्तिवारिधौ चेमा आर्याः समुदाहरताम् । एते सर्वेऽपि सुभाषितग्रन्थ-सन्धातारः क्री· त्रयोदशशतककालान्न प्राचीनाः ।

जल्हणस्सूक्तिमुक्तावलिं क्री	१२५७	सन्दधौ
वल्लभदेवस्सुभाषितावलिं (		
शाङ्र्गधरः पद्धतिं (	१४००	,,
पोतयार्यः प्रसङ्गरत्नावलिं	१४६०	,,
पेद्दिभट्टस्सूक्तिवारिधिं	१५००	,,

एतेष्वेकोऽपि सुन्दरपाण्ड्यकृति मेनां नाज्ञासी देवेत्येतच्चित्रम् । तथाप्यस्त्येक स्तथ्यवि देतेभ्यः सर्वेभ्योऽपि प्राचीन इति नूनमिदं प्रमोदस्थानम् ।

क्री· १२०० काले कलिङ्गराजापरनामा सूर्यविबुधः कुलशेखरसूक्तिरत्नहारनामानं सुभाषितग्रन्थं सञ्जग्राह । स एता आर्याः सुन्दरपाण्ड्यस्येति तथ्यनाम्नैव निरदिशत् । ततः सेयं कृतिः सुन्दरपाण्ड्य-प्रणीतैवेति सुवचम् । स च क्री· १२०० कालात् प्राचीन इत्यपि सिद्धम् । नात्र विशेषः। यतोऽयं सुन्दरपाण्ड्यः षष्ठशतकादपि प्राचीन इत्यपि निरूपयिष्यते ।

इदमत्रावधेयम्-पञ्चतन्त्रसन्धातारं विष्णुशर्माणं विमर्शकाः क्री· षष्ठशतकादनर्वाचीनं पर्यजीगणन् । तेना प्येतत्कृते रार्याः सङ्गृहीताः । ततोऽयं सुन्दरपाण्ड्यः क्री· षष्ठशतकादपि प्राचीनः ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ग्रन्थावसानिकश्चायं श्लोकः पूर्वोक्तकालवर्तित्वं व्यञ्जयति–

"इमां काञ्चनपीठस्थां समेत्य कवयो भुवि।
आर्यां सुन्दरपाण्ड्यस्य स्नापयन्ति वधूमिव ॥"

भुवि कवय स्समेत्य काञ्चनपीठस्था मिमां सुन्दरपाण्ड्यस्य कवेः कृतिमार्यां मधुरानगरकृतावतारस्य सुन्दरपाण्ड्यनाम्नः परमेश्वरस्य वधूमार्यां मीनाक्षीदेवी मिव स्नापयन्ति कनकाभिषेकेन पूजयन्ति अर्चयन्ति च इत्यस्य श्लोकस्यार्थः सङ्गच्छते । अत्रेयं सङ्गतिः । क्री. षष्ठशतकादनर्वाचीनो द्रविडदेशे मधुरायामेव "द्रविडसङ्घः" इति काचन विद्वत्समितिः प्रवर्ततेस्म । अभ्यर्हितं कविं तस्य कृतिं च तत्रत्याः विद्वांसः तत्सङ्घपूजिते काञ्चनपीठे निवेश्य कनकेनाभिषिञ्चन्ति स्म च । तथाविध स्सङ्घसत्कारः सुन्दरपाण्ड्यस्यास्याः कृतेश्च प्रायः प्रवृत्तः स्यात्। स इह ज्ञापित इव प्रतिभाति । ततोऽयं कवि र्द्रविडसङ्घप्रचलनकालवर्तीति वक्तुं युक्तम् ।

श्रीभगवत्पादाचार्यैः कुमारिलभट्टैश्च शारीरकभाष्ये तन्त्रवार्तिके चोदाहृतस्य मीमांसाग्रन्थस्य कर्ताऽप्ययमेव भवितुमर्हतीत्यप्यूहितु मस्त्यवकाशः । तत्रायं श्रीभगवत्पादाचार्येभ्योऽपि प्राचीनो भवतीत्येत देकं साधकम् । अन्यच्चैतत्कृत्यारम्भश्लोके

"श्रीमान् सुन्दरपाण्ड्यः श्रुतिस्मृतिप्रसृतसत्पदार्थज्ञः ।"

इत्यात्मान मयं सुन्दरपाण्ड्यः श्रुतिस्मृतिप्रसृतसत्पदार्थज्ञं विशिनष्टि । इदं च विशेषणं तस्य मीमांसाशास्त्रपाण्डित्यं निरूपयत् कारिकाग्रन्थकर्तृत्वं च ध्वनय दास्ते । मीमांसाकृतिकर्ता चैतन्नीतिकृतिकर्तु रभिन्न इति स च क्री. षष्ठशतका त्प्राचीनश्चेति समुपलब्धै रुपन्यस्तैश्च साधनै स्साधितं भवति ।

पञ्चतन्त्रादिग्रन्थेषु बहुषूदाहृति रस्याः प्राक्काले महान्तं प्रचारं ज्ञापयति । आधुनिकैरपि पण्डितै राकरमजानद्भिरपीमा आर्या बह्वचः रश्रुतानुश्रविकया भोजप्रबन्धपञ्चतन्त्रादिग्रन्थपरिचयेन च धृता स्सहृदय-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

गोष्ठीषु संप्रयुज्यन्ते।वज्रशकलानी वोर्जस्वलानि मधुमिक्ता न्यार्द्रकखण्डा नीव मधुरकटूनि पथ्यानि चात्र पद्यानि सन्ति हृद्यानि,तदियं कृति स्सहृदय सम्मोदावहैव भवेदिति मोमुदीमि ।।

अपि चैता आर्याः प्राचीनै रान्ध्रकविभि रान्ध्रप्रबन्धेष्वनूदिता अपि दृश्यन्ते । क्री(१३००)वर्तिना मञ्चनकविना राजशेखरविद्धसालभञ्जिक मनुसृत्य रचिते केयूरबाहुचरित्रनाम्नि रसवत्यान्ध्रप्रबन्धे पद्यद्वयेन आर्या-द्वय मनूदित मस्ति

क्री· १४०० वर्तिना कविसार्वभौमेन श्रीनाथेनाप्येका आर्या भीमखण्डे अनूदिता दृश्यते । तदिह प्रदर्श्यते —

तेटगीतिः :— निकटमुन नुंडि श्रुतिपुटनिष्ठुरमुग ।
नडरि काकुलु बिट्ट पेद्दरचनपुडु ।
उडिगि राथत्र यूरक युंट लेस्स ।
सैपराकुन्न नेन्देनि जनुट योप्पु * ।।

---

*मदीय मिम मुपोद्घात माकलय्य मन्मित्रैः ब्रह्मश्री मा. रामकृष्ण कविमहाशयै विलिखिते आङ्ग्लोपोद्घातेऽस्ति सुन्दरपाण्ड्यकृते रस्या क्री· षष्ठशतकादपि प्राक्कालीनतां निर्वाह्य अय मधिको विषयः,जानाश्रय्यां छन्दोग्रन्थे पथ्यालक्षणे 'चारित्रनिर्मलजल' इत्याद्यार्याऽस्मा द्ग्रन्था-दुदाहृतेति ।

उचितै वेयं च सम्भावना मन्मित्रस्य स च जनाश्रयः कृष्णातीरान्ध्रा-देशाधीश्वरो विष्णुकुण्डिनवंश्यो माधववर्मापरनामा क्री ५८० कालवर्ती भवितु मर्हतीति । जानाश्रय्यारम्भे-

श्लोः "सभूपति रुदारधी र्जयति सम्पदेकाश्रयो
जनाश्रय इति श्रिया वहति नाम सार्थं विभुः ।
मघै रुरुभि रद्भुतै र्मघवतो जयश्री रपि
जिता विजितशत्रुणा जगति येन रुद्धा चिरम्" ।।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

चेन्नपुरप्राच्यलिखितस्पुतकशालायां षोडशोत्तरशतार्यासम्मितं नीतिद्विषष्टिकेति नामाङ्कितं पुस्तकं दृश्यते । तत्र च लेखकप्रमादा ग्रन्थपाताश्च बहव स्सन्ति । सम्पाद्य तस्य पुत्रिकां यथामति संस्कृत्यास्मन्मित्रं बहुसंस्कृतान्ध्रग्रन्थप्रकटनप्रख्यातयशाः श्रौतस्मार्तग्रन्थसन्धानटीकाविवरणादिविरचन संस्करण प्रकटन प्रथितप्रतिमः ब्रह्मश्री कनुपर्ति मार्कण्डेयशर्मा मुद्रापयितुं प्रारभत । अर्धनिर्वृत्ते च मुद्रणकार्ये मित्रमुखे नैत दाकलय्य चेन्नपुरराजकीयशासनपरिशोधकशालाधिकार्यन्यतमा स्सुगृहीतनामानः ए. एस्. रामनाथय्य महोदयाःतिरुवनन्तपुरराजकीयपुस्तकशालायास्समानीतं भिन्नमातृक तच्छालाधिकृतै रार्यावलीति नाम्नाचिह्नितं अधिकाभिरपि त्रयस्त्रिंशदार्याभिरन्वितं प्राय स्समानलेखकप्रमादं समानपाठञ्च पुस्तकमस्मभ्यं प्रादुः। त एव च कुलशेखर सूक्तिरत्नहारविषयं तत्रसुन्दरपाडण्यार्योदाहृतिं चाकथयन् । अधिकमुपलब्धा आर्याः अनुबन्धतया ग्रन्थान्ते प्रदर्शिताः । ग्रन्थाद्यन्तश्लोकयो रस्याः कृते रार्येत्येव नाम न्यस्तम् । चेन्नपुर पुस्तकशालास्थित तालपत्रपुस्तक लिखितमपि नीतिद्विषष्टिकेति नाम कदाचि त्केनापि लेखकेन तावत्य एवार्या दृष्टवता कल्पितमपि भवितुमर्हति ।तर्हि अनुबन्धतया मुद्रिता अपि ता आर्या स्सुन्दरपाण्ड्यग्रन्थान्तर्गताश्चैव भवेयुः ।

इत्यनेन श्लोके नायं ग्रन्थकर्ता जनाश्रयोऽद्भुतमहायज्ञकर्तेति ज्ञायते।इममेव विषयं संवदति पुलिबूरुशासनमपिः—क्रतुसहस्र याजी हिरण्यगर्भप्रसूतः एकादशाश्वमेधावबृथस्नानविगतजगदेनस्कः सर्वभूतपरिरक्षणचुञ्चुः विद्वज्जनतपस्विजनसमाश्रयो महाराजश्रीमाधववर्मा ,,,, जनाश्रय महाराजः गुद्दवाडविषय इत्यादि (शासनमिदं ब्रह्मश्री पेण्डचाल सुब्रह्मण्यशास्त्रिभिः प्रकटितम्) एतत्ताम्रशासनकालः क्री ६०९ भवति प्रसङ्गरत्नावल्या मयमस्ति श्लोकः (नील?)श्रीमच्छकाब्देऽब्धिशशिसाय। ५१४ A.D. 592 सम्मिते । राजा माधववर्माभू द्विख्यातो धरणीतले क॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేటూరి ప్రభాకరశాస్త్రి

अचिन्तितोपनतायामुष्मै साहायकाय तुष्यन् उपोद्घातरचयिता ऽहं मुद्रापको मन्मित्रं च सुहृद्वर्यान् ब्रह्मश्री रामनाथार्यान् कार्तज्ञयेन सम्भावयाव: । इत: पूर्वं मन्मित्रेण मार्कण्डेयशर्मणान्ध्राक्षरै रनेकग्रन्था: अत्यावश्यका: प्रकटिता: ।इत: पर मिदंप्रथमतया नागराक्षरैरपि प्रख्या-तान्ध्रकविप्रणीता: ग्रन्था: प्राय: प्रकटयिष्यन्ते।मुद्रणे अवकाशविन्यासरीति (Space) रिहान्ध्रमुद्रणसम्प्रदाय मनुसरति । यदि सहृदया रीति मिमा मनुमन्वते तर्हीत: परमप्येषैव रीति रनुस्रियेत । निर्विघ्न मेतन्निर्वाहाय सर्वेश्वरोऽनुगृह्णात्वित्येव मभिलषन्

विद्वद्विधेय:

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

चेन्नपुरी॰ वे॰ प्रभाकरशास्त्री

8115

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Accession 21913
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్
హైదరాబాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar